C SYMROLC112

శ్రీహర్షనైషధము

వ్యాఖ్యాత
శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రి, ఎం. ఏ.



ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవనము, సైఫాబాదు, హైదరాబాదు-4

C1

SYMR01C112
A

శ్రీ హర్షనైషధము

(ప్రథమ భాగము-టీకాతాత్పర్య సహితము)

వ్యాఖ్యాత

శ్రీ ఉదాలి సుబ్బరామశాస్త్రి, ఎం. ఏ.

ప్రిన్సిపాలు, వైదిక సంస్కృత కళాశాల, నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

కళాభవనము, సైఫాబాదు, హైదరాబాదు-4

ప్రథమ ముద్రణము. 1,000 ప్రతులు
జూలై, 1971

కాపీరైటు.
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
హైదరాబాదు.

వెల రూ. 8-00

ముద్రణ:
దక్షిణ భారత్ ప్రెస్,
ఖైరతాబాదు, హైదరాబాద్-4

తొలిపలుకు.....

ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమి చేపట్టిన గ్రంథప్రచురణ కార్యక్రమములో సంస్కృత గ్రంథాలుకూడ ఒక భాగము. ఆంధ్ర విద్వాంసులు, కవులు సంస్కృతీకరించిన తెలుగు గ్రంథాలు కొన్ని యిప్పటివరకు అకాడమి పక్షాన ప్రకటితమైనవి. ఇందులో శ్రీ యస్. టి. జి. వరదాచార్యులవారు సంస్కృతీకరించిన ఏడు శతకాల సంపుటము. శ్రీ సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారు పరివర్తించిన "కళాపూర్ణోదయము", శ్రీ కుంటిమద్ది శేషశర్మగారు అనువదించిన "మనుచరిత్ర" చేరియున్నవి.

అకాడమి పక్షాన సంస్కృతములో కొన్ని స్వతంత్ర రచనలు కూడ ప్రకటించనైనవి. వీనిలో డా. బి. రామరాజుగారి సంపాదకత్వమున శ్రీ కృష్ణరాయలు వ్రాసిన జాంబవతీ పరిణయము, అభినవ కాళిదాసు, వెల్లాల ఉమామహేశ్వరుడు రచించిన శృంగారశేఖర భాణము, సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగారి ఆంధ్రదేశ హాస్యకథలు యిప్పటివరకు అచ్చయిన పుస్తకాలు. త్వరలోనే యీ వరుసలో మధుర వాణి విరచిత రామాయణసార తిలకము డా. బి. రామరాజుగారి సంపాదకత్వమున వెలువడనున్నది. కాకతి రుద్రదేవుడు వ్రాసిన ఉషా రాగోదయ నాటిక భవిష్యత్తులో అకాడమి పక్షాన ప్రకటితము కానున్నది.

అకాడమి పక్షాన తెలుగు - సంస్కృత నిఘంటువు డా. రామచంద్రుడు శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగార్ల సంపాదకత్వమున ప్రకటితమైనది. ఈ వరుసలోనే శ్రీహర్షుని నైషధమును టీకాతాత్పర్య సహితముగా ప్రకటించవలెనని అకాడమి సంస్కృత సలహాసంఘము నిశ్చయించి యీ కార్యము శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రిగారికి అప్ప

గించినది. ఈ సంపుటమున నైషధములోని మొదటి మూడు సర్గలు మాత్రమే చేరియున్నవి. త్వరలోనే రెండవ భాగముకూడ ప్రకటితము కాగలదు.

ఈ పనిని చక్కగా నిర్వహించిన శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రి గారికి అకాడమి పక్షాన కృతజ్ఞతా వందనములు.

ఈ గ్రంథ ముద్రణమును పర్యవేక్షించిన ఉస్మానియా విశ్వ విద్యాలయ సంస్కృత శాఖాధ్యక్షులు డా. బి. ఆర్. శాస్త్రిగారికి అనేక ధన్యవాదాలు.

ఆంధ్ర పాఠకలోకానికి యీ గ్రంథము ఆదరపాత్రము కాగల దని విశ్వసించుచున్నాను.

దేవులపల్లి రామానుజరావు.
కార్యదర్శి

హైదరాబాదు
1-7-71

శ్రీ హర్ష నైషధము

(ప్రథమ సర్గ)

శ్లో॥ నిపీయ యస్య క్షితిరక్షిణః కథా
మ్తథాద్రియన్తే న బుధాస్సుధామపి।
నలస్సితచ్ఛత్రితకీర్తిమణ్డల
స్స రాశిరాసీన్మహసాం మహోజ్జ్వలః॥ ౧

ప॥ వి॥ నిపీయ । యస్య । క్షితిరక్షిణః । కథాః ।
తథా । ఆద్రియన్తే । న । బుధాః । సుధామ్ । అపి।
నలః । సితచ్ఛత్రితకీర్తిమణ్డలః,
సః । రాశిః । ఆసీత్ । మహసామ్ । మహోజ్జ్వలః।

టీక॥ యస్య = ఏ. క్షితిరక్షిణః = భూపాలకుడగు నలుని యొక్క. కథామ్ = కథను నిపీయ = చక్కగా ఆస్వాదించి. బుధాః = పండితులు, దేవతలు. సుధామపి = అమృతమును సైతము. తథా = ఆ నలకథను ఆస్వాదించునట్లు, నాద్రియన్తే = ఆదరించుటలేదు. సితచ్ఛత్రిత = శ్వేతచ్ఛత్రముగ చేయబడిన. కీర్తిమండలః = యశోమండలముగల. మహసామ్ = తేజస్సులకు. రాశిః = రాశియైన సూర్యునివలె నొప్పుచు. మహోజ్జ్వలః = మహా = ఉత్సవములచే. ఉజ్జ్వలః = ప్రకాశించువాడగు. సః = ఆ. నలః = నలుడు. ఆసీత్ = ఉండెను.

ఇచ్చట నలునియందు తేజోరాశిత్వమును కీర్తిమండలమునందు శ్వేతచ్ఛత్రత్వమును ఆరోపించుటవలన రూపకాలంకారమును, నలకథకు అమృతము కంటెను ఆధిక్యము చెప్పుటవలన వ్యతిరేకాలంకారము నేర్పడు చున్నవి. ఈ రెంటికిని సంసృష్టి. ఈసర్గయందు వంశస్థ వృత్తము. జగణ తగణములు, జగణ రగణములు ప్రతిపాదమున క్రమముగనున్నచో వంశస్థ వృత్తమగును.

భావము :

నలమహారాజుయొక్క కథను చక్కగా నాస్వాదించిన బుధులు అమృతమునుగూడ నాదరించరు ఆ నలుడు శ్వేతచ్ఛత్రముగ జేయబడిన కీర్తిపుంజము గలవాడై తేజోరాశియగు సూర్యునివలె ప్రతాపముతో ప్రకాశించుచు ఉత్సవములచే నుజ్జ్వలుడై వెలుగుచుండెను.

సమాసములు :

క్షితిరక్షిణః :- రక్షతీతి = రక్షీ. క్షితేః రక్షీ = క్షితిరక్షీ తస్య క్షితిరక్షిణః

సితచ్ఛత్రిత కీర్తిమణ్డలః:- సితం చ తత్ ఛత్రం చ = సితచ్ఛత్రమ్. సితం ఛత్రం కృతం = సితచ్ఛత్రితమ్. కీర్తేఃమణ్డలమ్ = కీర్తిమండలమ్. సితచ్ఛత్రితం కీర్తిమణ్డలం యస్య సః = సితచ్ఛత్రిత కీర్తిమణ్డలః

మహోజ్జ్వలః : మహ్యాః ఉజ్జ్వలః = మహోజ్జ్వలః

శ్లో॥ రసైః కథా యస్య సుధావధీరిణీ
నలస్స భూజానిరభూద్గుణాద్భుతః।
సువర్ణదండైక సితాతపత్రిత
జ్వలత్ప్రతాపావళి కీర్తిమణ్డలః॥ ౨

ప॥ వి॥ రసైః। కథాయస్య। సుధావధీరిణీ। నలఃసః। భూజానిః। అభూత్। గుణాద్భుతః। సువర్ణదండైక సితాతపత్రితజ్వలత్ప్రతాపావళికీర్తిమణ్డలః।

టీక॥ యస్య = ఏ నలునియొక్క. కథా = కథ. రసైః = రుచులచే. సుధావధీరిణీ = అమృతమునుసైతము ధిక్కరించుచున్నదో. భూజానిః = భూమిని జాయగగల్గిన అనగా భూపతియగు. సః = ఆ నలుడు. గుణైః = శౌర్యాదిగుణములచే. అద్భుతః = లోకోత్తరుడై. సువర్ణదండైక సితాతపత్రితజ్వలత్ప్రతాపావళి కీర్తిమణ్డలః:- సువర్ణదండ = క్రమముగా బంగారుదండముగను. ఏకసితాతిపత్రిత = అద్వితీయమగు తెల్లని గొడుగుగను జేయబడిన జ్వలత్ ప్రతాపావళి = ప్రకాశించెడిప్రతాపరాశియు కీర్తిమండలః = యశస్సమూహముగల్గినవాడై. అభూత్ = ఉండెను.

ఇచ్చట ప్రతాపావళియందు సువర్ణదండత్వమును కీర్తిమణ్డలమందు ఏకసితాతపత్రత్వము ఆరోపింపబడుటవలన రూపకమును, నలకధ యమృతమునుసైతము ధిక్కరించుచున్నదనుటచే వ్యతిరేకమును ఏక్పడి రెండలంకారములకును సంసృష్టి ఇచ్చట కీర్తియందు శ్వేతచ్ఛత్రమును ఆరోపించుట పూర్వశ్లోకమందు చెప్పబడినదే మఱల నిట చెప్పుట పున రుక్తికాజాలదు. ఏలయనగా ఆ ఛత్రమునకు సువర్ణదండత్వ వైశిష్ట్యమట చెప్పించపబడుటవలనను, నలునకు లోకోత్తరగుణత్వము చెప్పఁబడుటవలనను, పునరుక్తి దోషము పరిహరింప బడినది.

భావము :

ఆ నలభూపాలుని కధ రుచులచే అమృతమును ధిక్కరించుచున్నది. అట్టి నలభూపాలుడు తన ప్రతాపమును సువర్ణదండముగను, తన కీర్తి మండలమును శ్వేతచ్ఛత్రముగను చేసికొనినవాడై, శౌర్య ధైర్యాదిగుణములచే లోకోత్తరుడై వెలసియున్నాడు.

శ్లో॥ పవిత్రమత్రాతనుతే జగద్యుగే
స్మృతా రసజ్ఞాలనయేవ యత్కథా।
కధం న సా మద్గిరమావిలామపి
స్వసేవినీమేవ పవిత్రయిష్యతి॥ 3

ప॥ వి॥ పవిత్రమ్, అత్ర । ఆతనుతే । జగత్ । యుగే,
స్మృతా । రసజ్ఞలయా । ఇవ । యత్కథా।
కధమ్ । న । సా । మద్గిరమ్ । ఆవిలామ్ । అపి ।
స్వసేవినీమ్ । ఏవ । పవిత్రయిష్యతి ।

టీక॥ అత్ర యుగే = ఈ కలియుగమందు. యస్య = ఏ నలునియొక్క. స్మృతా = స్మరింపబడినదై. జగత్ = లోకమును. రసజ్ఞలనయాఇవ = నీటిలో కడుగుటచేతనో యన్నట్లు. పవిత్రమ్ = శుద్ధముగ. ఆతనుతే = చేయుచున్నది. సా = అట్టి నలకధ. ఆవిలామపి = మలినయైనను. స్వసేవినీమేవ = తననే సేవించుచున్నదానిని, కధమ్ = ఎట్లు. న పవిత్రయిష్యతి = పవిత్రము చేయదు. తప్పక పవిత్రము చేయునని యర్థము.

స్మరించినంతమాత్రమున పవిత్రముచేయు నలకధ తన్నే సేవించు నప్పుడు ఎట్లు పవిత్రముచేయదని చెప్పుటచే నిచ్చట అర్థాపత్త్యలంకారము—

సమాసములు :

రసజ్ఞాలనయా:—రసేన జ్ఞపనా = రసజ్ఞాలనా = తయా = రసజ్ఞపనయా.

స్వసేవినీమ్:— స్వస్య సేవినీ = స్వసేవినీ = తామ్, స్వసేవినీమ్

భావము :

ఈ కలియుగమునందు నలకధ స్మరించినంతమాత్రముననే నీటితోకడిగిన విధముగ ప్రవిత్రముచేయుచున్నది. "కర్కోటకస్య నాగస్య దమయన్త్యా నలస్య చ। ఋతుపర్ణస్య రాజర్షేః కీర్తనం కలినాశనమ్॥" అని నలకథాస్మరణము పాపహరమని చెప్పబడినది. ఇట్టి నలకధ నలునిగూర్చి వర్ణించుచున్నది. ఈ కావ్యమందు నలునికే యన్వయించుచున్నదిగాన తప్పక కవియగు నన్ను ఎట్లు పవిత్రపరచదు. తప్పక పవిత్రపరచునని భావము.

శ్లో॥ అధీతిభోధాచరణప్రచారణైః
దశాశ్చతస్రః ప్రణయన్నుపాధిభిః।
చతుర్దశత్వం కృతవాన్ కుతః స్వయం
న వేద్మి విద్యాసు చతుర్దశస్వయం॥ ౪

ప॥ వి॥ అధీతి భోధాచరణ ప్రచారణైః-దశాః। చతస్రః-ప్రణయన్। ఉపాధిభిః। చతుర్దశత్వమ్। కృతవాన్-కుతః। స్వయమ్-న। వేద్మి-విద్యాసు। చతుర్దశసు। అయమ్.

టీక॥ అయమ్ = ఈ. నలః = నలుడు. చతుర్దశసు = పదునాలుగైన. విద్యాసు = విద్యలయందు. అధీతి = గురుముఖ శ్రవణరూపమయిన. అధ్యయనమును, బోధ = అర్థజ్ఞానము. ఆచరణ = తెలియబడిన అర్థమును అనుష్ఠించుట. ప్రచారణ = శిష్యులకు బోధించుట అను. ఉపాధిభిః = ధర్మములచే. చతస్రః = నాలుగైన. దశాః = దశలను. ప్రణయన్ = పొందించుచు. స్వయం = తాను. చతుర్దశత్వమ్ = నాలుగు దశలను కలిగియుండుటను. పదునాల్గు సంఖ్యను గల్గి. కుతః = ఏల. కృతవాన్ = చేసెను. న వేద్మి = తెలియక యున్నాను.

చతుర్దశ విద్యలలో అనగా పదునాలుగు విద్యలలో చతుర్దశత్వమును, నాలుగుచే గుణితమగు పదునాలుగు సంఖ్యను అనగా నేబది యాఱుగ నుండుట, చేయుట విరుద్ధము. పదునాలుగును ఏబది యాఱుగచేయ సాధ్యముకాదు. కాన నిట విరోధము భాసించుచున్నది. అందువలన విరోధాభాసాలంకారము. చతుర్దశత్వ శబ్దమునకు నాలుగు అవస్థలను కల్గియుండునట్లు చేయుట యను నర్థము చెప్పుటచే విరోధ పరిహారము.

సమాసము:

అధీతిబోధాచరణప్రచారణై : అధీతిశ్చ-బోధశ్చ-ఆచరణంచ-ప్రచారణంచ-అధీతిబోధాచరణాని. తైః అధీతి...ప్రచారణైః

చతుర్దశత్వం ;—చతస్రః దశాః యాసాం తాః = చతుర్దశాః చతుర్దశానాం. భావః = చతుర్దశత్వం.

చతుర్దశ :—చతుర్భి : సంకలితాః చతుర్దశ తాసు = చతుర్దశసు.

భావము :

ఆ నలమహారాజు విద్యను అభ్యసించుట, గ్రహించుట-నేర్చిన విషయముల ననుష్ఠించుట శిష్యులకు బోధించుట యను నాల్గు దశలతో చతుర్దశ విద్యలయందును చతుర్దశత్వమును అనగా నాల్గు దశలను కలిగి యుండుటను కల్పించెను. చతుర్దశ విద్యల యందు అనగా పదునాలుగు విద్యలయందు చతుర్దశత్వమనగా నాలుగుచే పెంచబడుటవలన సిద్ధమగు షట్పంచాశత్త్వమును, అనగా ఏబది యాఱుగ నుండుటను కల్పించెనని విరోధాభాసము-నాలుగు అవస్థలను కల్పించెనని చెప్పుట వలన విరోధ పరిహారము. పదునాలుగు విద్యలలో నొక్కొక్క విద్యకు అధీతి బోధాచరణ ప్రచారములను కల్పించెననుట పరమార్థము.

షడంగములు-చతుర్వేదములు. మీమాంస, న్యాయశాస్త్రము, ధర్మశాస్త్రము, పురాణములు-చతుర్దశ విద్యా స్థానములు.

శ్లో॥ అముష్య విద్యా రసనాగ్రనర్తకీ
త్రయీవ నీతాంగగుణేన విస్తరమ్।
అగాహతాష్టాదశతాం జిగీషయా
నవద్వయద్వీపపృథగ్జయశ్రియామ్॥ ౫

ప॥ ని॥ అముష్య। విద్యా। రసనాగ్రనర్తకీ। త్రయీ। ఇవ-నీతా। అఙ్గగుణేన। విస్తరమ్। అగాహత। అష్టాదగతామ్। జిగీషయా। నవద్వయద్వీప పృథగ్జయ శ్రియామ్.

టీక॥ అముష్య = ఈ నలుని యొక్క. రసనాగ్రనర్తకీ = నాలుక కొనయందు నృత్యమాడు. విద్యా = పూర్వోక్తమయిన విద్యయు పాకవిద్యయు. త్రయీవ = ఋగ్యజుస్సామములను మూడువేదముల వలె. అంగగుణేన = పూర్వోక్తములగు శిక్షాది షడంగముల యొక్కయు. మధురామ్ల లవణకటు కషాయ తిక్త భేదములతో నొప్పెడి షడ్రసముల యొక్కయు గుణేన = ఆవృత్తిచే. అఙ్గగుణేన = శరీర సామర్థ్యము చేతను. వ్యుత్పత్తి విశేషము చేతను. విస్తరమ్ = వృద్ధిని. నీతా = పొందింపబడినదై. నవద్వయద్వీపపృథగ్జయశ్రియామ్ = నవద్వయ = పదునెనిమిది సంఖ్యగల. ద్వీప = దీవులయందు,. పృథగ్ జయ శ్రియామ్ = ప్రత్యేకముగానున్న జయశ్రీల యొక్క జిగీషయా = జయించు కోరిక చే. అష్టాదశతామ్ = పదునెనిమిది సంఖ్యను కల్గియుండుటను. అగాహత = పొందినది.

విద్యను త్రయితో పోల్చుటవలన ఉపమాలంకారము. అష్టాదశ ద్వీపములలోని జయలక్ష్మిని గెలువ,గోరిక అష్టాదశత్వమునకు హేతువుకాదు. కావున దానివి హేతువుగా చెప్పుట వలన హేతూత్ప్రేక్షల సంసృష్టి.

సమాసములు :

రసనాగ్ర నర్తకీ = రసనాయాఃఅగ్రమ్ రసనాగ్రమ్-రసనాగ్రే నర్తకీ = రసనాగ్ర నర్తకీ.

జిగీషయా:-జేతుం-ఇచ్ఛా = జిగీషా = తయా = జిగీషయా.

నవద్వ్యయ ద్వీపపృథగ్జయశ్రియామ్ :— నవానాం ద్వయం నవద్వ్యయం నవద్వ్యయంద్వీపాః, నవద్వ్యయద్వీపాః జయస్యశ్రియః జయశ్రియఃపృథగ్ జయశ్రియః = పృథగ్జయశ్రియః. నవద్వ్యయద్వీపేషు పృథగ్ జయ శ్రియః, తాసామ్ = నవద్వ్యయ...శ్రియాం.

భావము :

ఈ నలుని జిహ్వాగ్రమునందు నృత్యమాడు విద్య ఋగ్యజుస్సామ రూప ములుగ భిన్నమయిన త్రయివలె, మధురామ్ల లవణ కటుకషాయ తిక్త భేదములచే నాఱయిన యంగములతో-శిక్షాది షడంగములతోను విస్తరించినదై పదునెనిమిది ద్వీపములలోని జయశ్రీలను జయింపగోరిక తోడనో యన్నట్లు పదునెనిమిది విధములైనది. ఇచ్చట రసనాగ్ర సంబంధముచే పాకవిద్య సూచితము. అంగగుణముచే విస్తరించుటను చెప్పుట వలన శిరస్సు మున్నగు అంగ గుణములతో గూడిన నర్తకీ లక్షణము గూడ నిట సూచితము. పూర్వశ్లోకము నందు చతుర్దశ విద్యలను పేర్కొనెను. ఇచ్చట పూర్వోక్తములగు షడంగ ములు, చతుర్వేదములు, మీమాంస, న్యాయశాస్త్రము పురాణము, ధర్మశాస్త్రము, అను పదునాలుగింటికిని- ఆయుర్వేద, ధనుర్వేద, గాంధర్వ, అర్థశాస్త్రములను చేర్చుట వలన అష్టాదశవిద్యాస్థానముల యందు పండితుడని సూచితము.

శ్లో॥ దిగీశబృందాంశవిభూతి రీశితా
దిశాం స కామప్రసభావరోధినీమ్।
భభార శాస్త్రిణీ దృశం ద్వయాధికాం
నిజత్రినేత్రావతరత్వభోధికామ్॥

వ॥ వి॥ దిగీశబృందాంశవిభూతిః । ఈశితా ।
దిశామ్ । సః । కామప్రసభావరోధినీమ్ ।
భభార । శాస్త్రిణీ । దృశమ్ । ద్వయాధి కామ్ ।
నిజత్రినేత్రావతరత్వభోధికామ్ ।

టీక॥ దిగీశబృందాంశవిభూతిః = దిగీశ = దిక్పాలకులైన ఇంద్రాదుల యొక్క. బృంద = సమూహము యొక్క. అంశ = అంశములచేత. విభూతిః =

వ్యుత్పత్తి కలిగిన. దిశామ్ = దిక్కులకు. ఈశితా = ప్రభువైన సః = ఆ నలుడు. శాస్త్రిణీ = శాస్త్రములను. కామ ప్రసభావరోధినీమ్. కామ = ఇచ్ఛను. మన్మథుని, ప్రసభ = బలము వలన. అవరోధినీమ్ = అడ్డగించెడి. నిజ...భోధికామ్. నిజ = తనదైన. త్రినేత్రా వతరత్వ = ఈశ్వరాంశ సంభవమును. భోధికామ్ = సూచించెడి. ద్వ్యాధికామ్ = మూడవదైన. దృశమ్ = నేత్రముగ భభార = భరించెను.

దిశామ్ అని బహువచనము చెప్పుటచేత- సమస్త దిక్కులకు ఆధిపత్యమును సూచించుచు, ఇంద్రాదులకంటె ఆధిక్యము గమ్యమగుచున్నది. కావున వ్యతిరేకాలంకారము ఇచ్చట సూచితము. దృశం శాస్త్రిణీ అని శాస్త్రములను నేత్రములతో రూపణము చేయుటవలన వ్యస్తరూపకము.

సమాసములు :

దిగీశబృందాంశవిభూతి :—దిశామ్. ఈశాః దిగీశాః దిగీశానాం, బృన్దమ్. దిగీశబృందమ్ వృందానాం అంశాః బృందాశాః, అంశేభ్యః, విభూతిః, యస్య సః దిగీశ బృందాంశవిభూతిః.

కామప్రసభాసరోవధినీమ్:—ప్రశభేన అవరోధినీ, ప్రసభావరోధినీ కామస్య ప్రసభారోధినీ, కామప్రసభావరోధినీ, తాంకామ ప్రసభావరోధినీమ్.

ద్వ్యాధికాం:— ద్వ్యాత్ అధికా ద్వ్యాధికా, తాం, ద్వ్యాధికామ్.

నిజత్రినేత్రా వతరత్వబోధికామ్:— నిజంచ, తత్, త్రినేత్రావతరత్వంచ నిజత్రి నేత్రావతరత్వమ్, నిజత్రినేత్రావతరత్వస్య భోధికా నిజత్రినేత్రా వతరత్వభోధికా, తామ్, నిజత్రినేత్రా వతరత్వ భోధికామ్.

భావము:

ఆ నలమహారాజు ఇంద్రాది దిక్పాలకులయొక్క అంశములనుండి సంభవించినవాడై, సమస్త దిక్కులకు పాలకుడై వారిని మించియుండెను. అతడు స్వేచ్ఛగా మన్మథుని నిరోధించునదియు, తనకు మిక్కుటమైన అంశమునుండి

జన్మమును సూచించునదియునగు శాస్త్రములనెడి మూడవదృష్టి కలిగియుండెను. అతడు మూడవదృష్టిని కలిగియుండుటవలననే శివుని మూడవదృష్టితో నిగ్ర హింపబడిన మన్మధుని నిగ్రహింపకలిగియుండెను. మరియు ఆ మూడవదృష్టిలో, దృష్టి శాస్త్రములే యగుటవలన ఇతడు స్వేచ్ఛకు తావుఇవ్వక శాస్త్రోక్తవిధానముతో పరిపాలనచేయుచుండెను. అష్టదిక్పాలకులయొక్క అంశలతో రాజు అవతరించు నని శాస్త్రములు వక్కాణించుచున్నవి ఎట్లన :— "అష్టాభిర్ లోకపాలానాం మాత్రాభిర్ నిర్మితో నృపః"॥.

శ్లో॥ పదైశ్చతుర్భిస్సుకృతే స్థిరీకృతే
కృతేఽమునా కే నతపః ప్రపేదిరే।
భువం యదేకాంఘ్రికనిష్ఠయా స్పృశ-
న్దధావధర్మోఽపి కృశ స్తపస్వితామ్॥ ౭

పా॥ వి॥ పదైః। చతుర్భిః। సుకృతే। స్థిరీకృతే।
కృతే। అమునా। కే। న। తపః। ప్రపేదిరే।
భువమ్। యత్। ఏకాంఘ్రికనిష్ఠయా। స్పృశన్।
దధౌ। అధర్మః। అపి। కృశః। తపస్వితామ్।

టీక॥ అమునా = ఆనలునిచే. కృతే = కృతయుగమునందు. సుకృతే = ధర్మము. చతుర్భిః = నాలుగైన. పదైః = పాదములచే. స్థిరీకృతే సతి = స్థిరముచేయబడగా. కే = ఏజనులు. తపః = చాంద్రాయణాది తపమును. న ప్రపేదిరే = అనుష్ఠించలేదు. యత్ = ఏలయనగా. అధర్మోపి = అధర్మముకూడ. కృశః = దుర్బలమైనదై. ఏకాంఘ్రికనిష్ఠయా = ఏక = ఒకటైన. అంఘ్రికనిష్ఠయా = పాదముయొక్క చిటికినవ్రేలితో. భువమ్ = భూమిని. స్పృశన్ = తాకుచు. తపస్వితామ్ = తపస్విగా నుండుటను. దధౌ = ధరించెను.

ఈ నలుని పరిపాలనవలన అధర్మముకూడ ధర్మమునందు ఆసక్తికలదై తపము చేసినపుడు ఇంక ఇతరులనుగురించి ధర్మవిషయమున చెప్పనవసరము లేదని సిద్ధించుటవలన ఇచ్చట అర్థాపత్త్యలంకారము. అధర్మముకూడ ధార్మిక మైనదని విరోధాలంకారము. ఈ రెంటికిని సంసృష్టి.

సమాసములు:

స్థిరీకృతే :– అస్థిరః, స్థిరః సంపద్యమానః కృతః స్థిరీకృతః తస్మిన్ స్థిరీకృతే.

ఏకాంఘ్రికనిష్ఠయా:– అంఘ్రేః కనిష్ఠా అంఘ్రికనిష్ఠా, ఏకా చ సా అంఘ్రికనిష్ఠా చ, ఏకాంఘ్రి కనిష్ఠా తయా ఏకాంఘ్రి కనిష్ఠయా.

భావము :

ధర్మము వృషభరూపమై నాలుగు యుగములలోను నాలుగు పాదములలో యిమిడియుండునని స్మృతులు చెప్పుచున్నవి. కృతయుగమునందు, ఈ నలుడు నాలుగు పాదములలోను ధర్మమును స్థిరముగా నిలిపెను. అందువలన అధర్మమునకు తావు నలుని పరిపాలనయందు లేదు. కావున జనులందరును చాంద్రాయణాదివ్రతములను ఆచరించుచు తపస్సంపన్నులుగ నుండిరి. ఇంతవఱకు అధర్మమునకు తావులేనందువలన పాదముయొక్క చిటికినవ్రేలిని ఆధ్రయించి కృశించుచు అదికూడ తపస్సుచేసినదని భావము. అధర్మమే తపస్సు చేయునపుడు ఇతరులు తప్పక తపస్సు చేయగలరని చెప్పకయే సిద్ధించుచున్నది. ఇట్లు నాలుగు పాదములలోను ధర్మముతో కూడియున్నందువలన నలుని పరిపాలన ధర్మభూయిష్ఠముగ నున్నదని సిద్ధించుచున్నది.

శ్లో॥ యదస్య యాత్రాసు బలోద్ధతం రజ
స్స్ఫురత్ప్రితాపానలధూమమంజిమ।
తదేవ గత్వా పతితం సుధాంబుధౌ
దధాతి పంకీభవదబ్జతాం విధౌ॥ ల

ప॥ వి॥ యత్ । అస్య। యాత్రాసు । బలోద్ధతం । రజః । స్ఫురత్ ప్రతాపానల ధూమమంజిమ । తత్ । ఏవ । గత్వా । పతితం । సుధాంబుధౌ । దధాతి । పంకీభవత్ । అబ్జతామ్ । విధౌ॥

టీక॥ అస్య = ఈ నలునియొక్క. యాత్రాసు = యాత్రలయందు. బలోద్ధతమ్ = బల = సైన్యముచే. ఉద్ధతం = పైకి లేవబడిన. స్ఫురత్ ...

మంజిమ, స్ఫురత్ = ప్రకాశించు. ప్రతాపానల = ప్రతాపమనెడి అగ్ని యొక్క. ధూమ = పొగయొక్క. మంజిమ = మంజిమఅనెడి సౌందర్యము కలిగిన. యత్ = ఏ, రజః = ధూళికలదో. తదేవ = అదియే. గత్వా = పోయి. సుధాంబుధౌ = పాలసముద్రమునందు. పతితం సత్ = పడినది అగుచు. పంకీభవత్ = బురదగా నయినదై. విధౌ = చంద్రుని యందు. అంకతామ్ = కళంకము అగుటను. దధాతి = ధరించుచున్నది.

ఇచ్చట ప్రతాపాగ్ని యొక్క ధూమ సౌందర్యము సముద్రమును పొంది చంద్రునియందు కళంకమైనదని వర్ణించుట వలన రూపకముతో సంసృష్టమైన గమ్యోత్ప్రేక్ష, ఇచ్చట ప్రతాపమును అగ్నిగను, దాని ధూమ మంజిమ మంజుత్వముగను రూపించుట వలన రూపకము. పంకముగాని ఆ మంజిమను, పంకమయినట్లు చెప్పి కళంకముగ ఉత్ప్రేక్షించుట వలన ఉత్ప్రేక్ష యగుచున్నది. ఈ రెంటికిని ఇచ్చట సంసృష్టి ఏర్పడినది.

సమాసములు :

బలోద్ధతమ్ :– బలేన ఉద్ధతం, బలోద్ధతమ్

స్ఫురత్ ప్రతాపానల ధూమమంజిమ :– ప్రతాపఏవ అనలః ప్రతాపానలః, స్ఫురంశ్చాసౌ ప్రతాపానలశ్చ స్ఫురత్ ప్రతాపానలః, అనలస్య ధూమః అనలధూమః, ధూమస్య మంజిమా, ధూమమంజిమా.

సుధాంబుధౌ:– సుధాయాః అంబుధిః సుధాంబుధిః తస్మిన్ సుధాంబుధౌ

పంకీభవత్:– అపంకః పంకః భవన్ పంకీభవత్.

భావము :

ఈ నలుని దండయాత్రల యందు దండుచే చెలరేగ గొట్టబడినదియు, ఆ నలుని ప్రతాపాగ్ని ధూమము యొక్క సౌందర్యమును ధరించినదియు నగు ధూళి క్షీరసాగరమునందు పడినదై బురదై చంద్రునియందు కళంకముగనైనది.

శ్లో॥ స్ఫురద్ధను ర్నిస్వనతర్జ్జనాకుల
ప్రగల్భవృష్టి వ్యయితస్య సంగరే।
నిజస్య తేజశ్శిఖినః పరశ్శతా
వితేను రింగాలమివాయశః పరే॥

ప॥ వి॥ స్ఫురద్ధనుర్నిస్వనతద్ఘనాళుగప్రగల్భవృష్టివ్యయితస్య । సంగరే
నిజస్య । తేజశ్శిఖినః । పరశ్శతాః । వితేనుః । ఇంగాలమ్ । ఇవ ।
అయశ। పరే ।

టీక॥ సంగరే = యుద్ధమునందు. పరశ్శతాః = అసంఖ్యాకులైన. పరే = శత్రువులు. స్ఫురత్...వ్యయితస్య. స్ఫురత్ = ప్రకాశించు. ధనుః = తన ధనస్సును. నిస్వన = శబ్దమున్న. అనునవియే ఇంద్రధనుస్సుగను. మేఘగర్జనములును కల్గిన. తత్ = ఆ నలుడనెడి. ఘన = మేఘముల యొక్క. ఆళుగ = బాణములయొక్క. ప్రగల్భవృష్టి = గొప్పవృష్టి యనెడి. ఆళుగ = గాలిచే ప్రగల్భవృష్టి = గొప్ప వృష్టిచే. వ్యయితస్య = చల్లార్పబడిన. నిజస్య = తనదగు. తేజశ్శిఖినః = ప్రతాపాగ్నికి. ఇంగాలమివ = బొగ్గు అనునట్లు. అయశః = అపకీర్తిని. వితేనుః = చేసిరి.

ఇచ్చట ఇంగాలమివ అని అపయశస్సు బొగ్గుగా ఉత్ప్రేక్షింపబడినది. కావున ఉత్ప్రేక్ష. నలుని ధనుస్సును ఇంద్ర ధనుస్సుగను, దాని ధ్వనిని మేఘ ధ్వనిగను, నలుని మేఘముగను, అతని బాణ వృష్టిని వాయువృష్టిగను ప్రతాపమును అగ్నిగను రూపించుట వలన రూపకము. ఈ రూపకోత్ప్రేక్షలకు ఇచ్చట సంకరము.

సమాసములు :

స్ఫురత్, . .వ్యయితస్య.

ధనుశ్చ నిస్వనశ్చ ధనుర్నిస్వనౌ, స్ఫురన్తౌ ధనుర్నిస్వనౌ యస్య సః స్ఫురద్ధనుర్నిస్వనః, సఏవ ఘనః తద్ఘనః నిస్వనశ్చాసౌ తద్ఘనశ్చ స్ఫురద్ధనుర్నిస్వసతద్ఘనః. ఘనస్య ఆళుగాః, ఘనాళుగాః తేషాంప్రగల్భ వృష్టిః, ఆళుగప్రగల్భవృష్టిః వృష్ట్యా వ్యయితః. స్ఫురత్.. వ్యయితః తస్య...స్ఫురత్...వ్యయితస్య..

తేజశ్శిఖిన :— తేజ ఏవ శిఖీ, తేజశ్శిఖీ, తస్య తేజశ్శిఖినః.

భావము:

తన ధనస్సును దాని ధ్వనిని, ఇంద్ర ధనస్సుగను, గర్జితముగను కల్గిన ఆ నలుడనెడి మేఘము నుండి విసరబడిన బాణ వర్షము అనెడి వాయు వృష్టిచే యుద్ధమునందు చల్లార్చబడిన ప్రతాపాగ్ని కలిగిన అసంఖ్యాకులగు శత్రువులు తమ ప్రతాపాగ్నికి తమ అపకీర్తిని బొగ్గుగ చేసిరి. అపయశస్సు నల్లగా నుండుట వలన దానిని కవి ఇచ్చట బొగ్గుగ ఉత్ప్రేక్షించినాడు. అనగా ఇతడు శత్రువులు లేక వరిపాలించెనని భావము.

శ్లో॥ అనల్పదగ్ధారిపురానలోజ్జ్వలై
ర్నిజ ప్రతాపైర్వలయం జ్వలద్భువః।
ప్రదక్షిణీకృత్య జయాయ సృష్టయా
రరాజ నీరాజనయా స రాజఘుః॥ ౧౦

పద॥ వి॥ అనల్పదగ్ధారిపురానలోజ్జ్వలైః । నిజప్రతాపైః। వలయమ్ । జ్వలత్ । భువః । ప్రదక్షిణీకృత్య । జయాయ । సృష్టయా । రరాజ । నీరాజనయా । సః । రాజఘుః.

టీక॥ రాజఘుః = రాజులను సంహరించెడి: సః = ఆ నలుడు అనల్ప... ఉజ్జ్వలైః అనల్ప = అధికముగ. దగ్ధ = తగులబెట్టబడిన. అరిపుర = శత్రు పట్టణములయొక్క. అనల = అగ్నులవలె. ఉజ్జ్వలైః = ప్రకాశించెడి. నిజప్రతాపైః = తన ప్రతాపములనెడి. జయాయ = జయమునకై. సృష్టయా = కల్పితమైన. నీరాజనయా = ఆరతిచే. జ్వలత్ = ప్రకాశించెడి. భువః = భూమియొక్క. వలయం = చక్రమును. ప్రదక్షిణీకృత్య = ప్రదక్షిణముచేసి. రరాజ = ప్రకాశించెను.

ఇచ్చట జ్వలత్ ప్రతాపాగ్ని కలిగిన నలుడు, దిగ్విజయ యాత్రయందు తూర్పు మున్నగు దిక్కుల నుండి ప్రదక్షిణముగ భూమండలమును చుట్టుచు తన ప్రతాపమనెడి నీరాజనముచే, భూదేవతకు ఆరతి ఇచ్చుచున్నాడో యనునట్లు ప్రకాశించుచున్నాడు. కాన ఇచ్చట గమ్యోత్ప్రేక్ష. ప్రతాపమును అగ్నిగ రూపించుట చేతను, ఇచ్చట ఏకదేశ వృత్తి రూపకము. ఈ రూపకోత్ప్రేక్షకులకు ఇచ్చట సంకరము.

సమాసములు :

ఆనల్ప...ఉజ్జ్వలై = అనల్పం. దగ్ధాని అనల్ప దగ్ధాని. అరీణాం పురాణి అరిపురాణి. అనల్పదగ్ధాని అరిపురాణి యైస్తే అనల్పదగ్ధారిపురాః, అనలవదుజ్జ్వలాః ఆనలోజ్జ్వలాః, అనల్పదగ్ధాశ్చ అరిపురానలోజ్జ్వలాశ్చ, తైః. అనల్ప.. ఉజ్జ్వలైః.

నిజప్రతాపైః :—నిజాశ్చ తే ప్రతాపాశ్చ నిజప్రతాపాః తైః, నిజప్రతాపైః

రాజఘుః :—రాజ్ఞాం హన్తీతి రాజఘుః.

భావము :

శత్రుసంహారియగు ఆ నలుడు అధికముగ శత్రుపట్టణములను దహించి నదియు, అగ్నివలె ప్రకాశమానములునునగు తన ప్రతాపములనెడి జయనీరాజన చే వెలుగుచున్న భూమండలాన్ని, తూర్పు మున్నగు దిక్కులవరుసతో ప్రదక్షిణము గావించి, దిగ్విజయయాత్రయందు భూమండలమును పరిభ్ర మించుచు, శత్రుపట్టణములను తన ప్రతాపాగ్నిచే దహించు విధానము భూదేవ తకు హారతి ఒసంగినట్లుగ ప్రకాశించెను.

శ్లో॥ నివారితా స్తేన మహీతలే ఽ ఖిలే
నిరీతిభావం గమితే ఽతివృష్టయః।
న తత్యజుర్మూన మనన్యసంశ్రయాః
ప్రతీప భూపాలమృగీదృశాం దృశః॥ ౧౧

ప॥ వి॥ నివారితాః।తేన। మహీతలే। అఖిలే। నిరీతిభావమ్। గమితే। అతివృష్టయః।
న। తత్యజుః। నూనమ్। అనన్యసంశ్రయాః। ప్రతీపభూపాలమృగీదృశామ్।
దృశః।

టీక॥ తేన = ఆ నలునిచే. నిరీతిభావమ్ = ఈతిభాద లేకుండుటను. గమితే = పొందింపబడిన. అఖిలే = సమస్తమైన. మహీతలే = భూమియందు. నివారితాః = తొలగింపబడినప్పటికిన్ని. అతివృష్టయః = అతివృష్టులు.

అనన్యసంశ్రయాఃశ = మరియొక ఆశ్రయములు లేనివై. ప్రతీపభూపాల మృగీదృశాం = ప్రతీపభూపాల = శత్రురాజులయొక్క. మృగీదృశామ్ = స్త్రీలయొక్క. దృశః నేత్రములను. న తత్యజుః = విడువలేదు. నూనమ్ = నిశ్చయము.

శత్రుస్త్రీలనేత్రములు అతివృష్టులకు ఆశ్రయములుకావు = ఆశ్రయములు కాని శత్రుస్త్రీ నేత్రములను ఆశ్రయముగ చేసి ఉత్ప్రేక్షించుటచేతను. నూనశబ్ద ప్రయోగముచేతను ఇచ్చట వాచ్యోత్ప్రేక్ష.

సమాసములు :

నిర్గతాః ఈతయః యస్మాత్ తత్ నిరీతిః నిరీతేః భావః,నిరీతిభావ। తం నిరీతిభావమ్.

అనన్యసంశ్రయాఃశ :—అన్యః సంశ్రయః యేషాం తే, అన్యసంశ్రయాః అన్యసంశ్రయాఃశ నభవన్తీతి, అనన్యసంశ్రయాః

ప్రతీప...దృశాం :— ప్రతీపాశ్చతే భూపాలాశ్చ, ప్రతీపభూపాలాఃశ, ప్రతీపభూపాలానాం మృగీదృశఃశ ప్రతీపభూపాలమృగీదృశఃశ తాసాం ప్రతీప...దృశామ్.

భావము :

ఆ నలుడు సమస్త భూమండలమునందును అనావృష్టి మున్నగు ఈతి భాధలను లేకుండ చేసినప్పటికిన్ని అతివృష్టి అనబడు ఈతిబాధ వేఱొక ఆశ్రయములేనిదై నలునే శరణుపొంది అతని శత్రుస్త్రీలయొక్క నేత్రమును విడువకనే యుండెను. అసగా శత్రువులను సంహరించుటవలన అతని స్త్రీలు ఎల్లప్పుడు ఏడ్చుచున్నారు. "శ్లో॥ అతివృష్ఠి రనావృష్టి ర్మూషకాశ్శలభాశ్శుకాఃశ అత్యా సన్నాశ్చ రాజాన ష్షడేతా ఈతయ: స్మృతాఃశ" అని ఆరువిధములుగా ఈతిభాధలు చెప్పబడియున్నవి.

శ్లో॥ సితాంశువర్ణై ర్వయతి స్మ తద్గుణై
ర్మహాసివేమ్నస్సహా కృత్వరీ బహూమ్।
దిగఙ్గనాఙ్గావరణం రణాఙ్గణే
యశఃపటం తద్భటచాతురీ తురీ॥ ౧౨

ప॥ వి॥ సితాంశువర్ణైః। వయతి। స్మ। తద్గుణైః। మహాసివేమ్నః। స్సహాకృత్వరీ। బహూమ్। దిగఙ్గనాఙ్గావరణమ్। రణాఙ్గణే। యశఃపటమ్। తద్భటచాతురీ। తురీ।

ఒక॥ మహాసివేమ్నః, మహాసిః = గొప్పఖడ్గమనెడి. వేమ్నః = నేతకొయ్యకు సహాకృత్వరీ = సహాయముచేయు. తద్భటచాతురీ = తద్భట = తన భటులయొక్క. చాతురీ = నేర్పుఅనెడి. తురీ = నేత సాధనము. సితాంశువర్ణైః. సితాంశు = సంద్రునియొక్క. వర్ణైః = కాంతివంటి కాంతి కలిగిన. సిత = తెల్లనైన. అంశు = అవయవములయొక్క. వర్ణైః = కారణభూతములైన వర్ణములుకలిగిన. తద్గుణైః = ఆ నలునియొక్క. శౌర్యధైర్యాదిగుణములనెడి దారములచే. దిగఙ్గనాఙ్గావరణమ్ = దిగఙ్గనా = దిక్కులనెడి స్త్రీలయొక్క. అఙ్గావరణమ్ = శరీరమునకు ఆచ్ఛాదమైన. బహూమ్ = పెద్దదైన. పటమ్ = వస్త్రమును. వయతి స్మ = అల్లుచుండెను.

తద్గుణైః అనునెడ అతని గుణములనెడి దారములచేతనను అర్థమునుబట్టి శ్లిష్టరూపకము, మహాసివేమ్నః, అనునెడ మహాఖడ్గమనెడి అల్లికకొయ్యను అనునర్థమునుబట్టియు యశః పటమనెడి కీర్తియనెడి వస్త్రము అను అర్థమును బట్టియు రూపకాలంకారము. అట్లే తద్భటచాతురుని తురిగ చెప్పుటవలన రూపకము.

సమాసము :

(1) సితాః, అంశవః యస్య సః సితాంశుః, సితాంశోః వర్ణ ఇవ వర్ణః యేషాం తే సితాంశువర్ణాః.

(2) తస్య గుణాః తద్గుణాః, తైః, తద్గుణైః.

(3) మహాసిరేవ వేమా మహాసివేమా తస్య మహాసివేమ్నః.

(4) దిగజ్ఞనాజ్ఞావరణం : దిశఏవ అంగనాః, తాసామావరణం దిగజ్ఞనాజ్ఞావరణమ్.

(5) యశః పటం : యశ ఏవ పటఃతం యశఃపటం.

(6) తత్పటచాతురీతురీ : తస్యపటాఃతత్పటాఃతత్పటానాం చాతురీ, తత్పటచాతురీ, చాతురీ ఏవ తురీ చాతురీతురీ.

భావము :

అతని ఖడ్గము అనెడి నేత కొయ్యకు అతని భటులయొక్క నేర్పు అనెడి నేత సాధనము సహకారింపు చున్నదై, చంద్రుని పంచి పర్ణములు కిలదియు తెల్లని దారము యందరి పక్షములను కారణములుగా లిగినవియు నగు ఆ నలుని యొక్క కీర్తిధైర్యాది గుణములనెడి దారము చే దిక్కాంతల యొక్క కరీటచ్ఛటనైన ఏకాపగు లలోపస్థమును అల్లుచున్నది.

శ్లో॥ ప్రతీపభూపైరివ కిం తతో భియా
విరుద్ధధర్మైరపి ధేర్తృతోజ్ఝితా ।
అమిత్రజిన్మిత్రజిదోజసా సయ
న్వీచారదృక్ చారదృగప్యవర్తత॥ ౧౩

పా॥ వి॥ ప్రతీపభూపైః। ఇవ। కిమ్। తతః। భియా। విరుద్ధధర్మైః। అపి। ధైర్తృతా। ఉజ్ఝితా। అమిత్రజిత్। మిత్రజిత్। ఓజసా। సః। యత్। విచారదృక్। చారదృక్। అపి। అవర్తత।

టీ॥ ప్రతీప భూపైరివ = శత్రురాజులచేత వలె. విరుద్ధధర్మైరపి = ఒకచోట నుండ నటువంటి ధర్మములచేత. తతః = ఆ నలుని నుండి. భియా = భయముచే. ధైర్తృతా = తమ తమ అధికరణములకు భేదకముగ నుండుట, అను స్వభావమును. ఉజ్ఝితా కిం = విడువబడినదా ఏమి. యత్ = ఏల యనగా. సః = ఆ నలుడు. ఓజసా = తేజస్సుచే. మిత్రజిదపి = సూర్యుని జయించిన వాడైనప్పటికిన్ని. అమిత్రజిత్ =

మిత్రులను జయించిన వాడు కాదు శత్రువులను జయించిన వాడగ నున్నాడు. చారచక్ష్ = గూఢచారులను నేత్రము కలిగిన వాడు అయి నప్పటికిన్ని. విచారచక్ష్ = చారదృక్ కాని వాడుగను. విచారమును ఆలోచనతో చూచువాడును. అపవర్తత = ఉండెను.

ఇచ్చట అమిత్రజిత్తును మిత్రజిత్తుగను, చారదృక్కును విచార దృక్కుగను చెప్పుటచే విరోధాభాసాలంకారము. దాని ననుసరించి, విరుద్ధ ధర్మములకు భేదకత్వము లేదనుట ఉత్ప్రేక్షింపబడినది. ఆ ఉత్ప్రేక్ష శత్రురాజులచేత వలెననెడి ఉపమచే అనుప్రాణితము కావున ఇచ్చట విరోధాభాస,ఉత్ప్రేక్ష, ఉపమాలంకారముల సంకరము.

సమాసములు :

ప్రతీపభూపైః : ప్రతిపాశ్చ తే. భూపాశ్చ, ప్రతీప భూపాః, తైః ప్రతీప భూపైః.

విరుద్ధధర్మైః : విరుద్ధాశ్చ తే, ధర్మాశ్చ, విరుద్ధధర్మాః తైః విరుద్ధ ధర్మైః.

అమిత్రాణి జయతీతి : అమిత్రజిత్, మిత్రం జయతీతి, మిత్రజిత్.

విచారయుక్తా దృక్ : యస్యసః విచారదృక్.

చారదృక్ : చారాః దృశః యస్య సః చారదృక్.

లేదా :

విచారేణ పశ్యతీతి విచారదృక్ చారేణ పశ్యతీతి చారదృక్.

భావము :

కలుని భయము వలన శత్రురాజులు భేదకత్వము అనెడి స్వభావము వదలినట్లు విరుద్ధ ధర్మములు కూడ తమ భేదకత్వమనెడి ధర్మములను వదలి నవా అనునట్లున్నది. ఏల యనగా ఆ నలుడు తేజస్సుచే మిత్రుని (సూర్యుని) జయించియు అమిత్రులను (శత్రువులను) జయించినవాడు అగుచున్నాడు. అ దు వలన అతని యందు మిత్రజిత్త్వము అమిత్రజిత్త్వము, అనెడి విరుద్ధ ధర్మములు అతని యందున్న వాయెను. మిత్రజిత్త్వమనగా సూర్యుని జయించు టయు అమిత్రజిత్త్వమనగా శత్రువులను జయించుటయు అను అర్థము చెప్పుటచే

ఆ విరోధము పరిహరింపబడినది. అదే విధముగ చార నేత్రుడు అయిన (గూఢ చారులతో చూచువాడయినను) విచారదృక్, చారులతో చూడని వాడుగను(ఆలో చనతో చూచువాడుగను) నుండెను. ఇచ్చట ఆ నలుని యందు చారదృక్త్వము విచారదృక్త్వము అనెడి ధర్మములుండవలసినవి ఆయెను. అయినను చారదృక్ త్వమన, చారులతో చూచుటయు, విచారదృక్త్వము అన, విచారణతో చూచు టయు నను అర్థము చెప్పుట వలన విరోధ పరిహారము.

శ్లో॥ తదోజస స్తద్యశస స్స్థితావిమౌ
వృథేతి చిత్తే కురుతే యదా యదా।
తనోతి భానోః పరివేషకైతవా
త్తదా విధిః కుండలనాం విధోరపి॥ ౧౪

ప॥ వి॥ తదోజసః। తద్యశసః। స్థితౌ। ఇమౌ। వృథా। ఇతి। చిత్తే। కురుతే। యదా। యదా। తనోతి। భానోః। పరివేష కైతవాత్। తదా। విధిః। కుండలనాం। విధోః। అపి।

టీక॥ తదోజసః = అతని ప్రతాపమునకు, తద్యశసః = అతని కీర్తికిని. స్థితౌ = స్థితి. సత్యాం = ఉండగ. ఇమౌ = ఈ సూర్య చంద్రులు. వృథా = వ్యర్థులు. ఇతి = అని. యదా యదా = ఎప్పుడు, ఎప్పుడు. చిత్తే = మనస్సునందు. కురుతే = తలంచుచున్నాడో. తదా తదా = అప్పు డప్పుడు. పరివేషకైతవాత్ = వలయము యొక్క నెపము వలన. విధిః = బ్రహ్మ. భానోః = సూర్యునకు. విధోరపి = చంద్రునకును. కుండ లనాం = కుండల రేఖను. తనోతి = చేయుచున్నాడు.

పరివేష నెపముచే సూర్య చంద్రులకు కుండలీకరణము ఉత్ప్రే క్షింపబడినది. కాన ఇచ్చట సాపహ్నవోత్ప్రేక్ష గమ్యము.

భావము :

ఆ నలని యొక్క ప్రతాపము యశస్సు ఉన్నప్పుడు సూర్య చంద్రులు వ్యర్థమని బ్రహ్మ ఎప్పుడు ఎప్పుడు, భావించునో అప్పుడప్పుడు సూర్యునకును చంద్రునకును ఆ పరివేషమనెడి నెపముతో అనావశ్యకతను సూచించు

కుండల రేఖను గీయుచున్నాడు. వ్రాయకాడు వ్రాతలో అనవసరమైన వానికి కుండలీకరణ మిచ్చుచున్నాడు. ఆ విధముగనే నలుని ప్రతాపముచే సూర్యుడును నలుని కీర్తిచే చంద్రుడును గతార్థులని విధి భావించినప్పుడు వారిద్దరికిని పరివేషమనెడి నెపముతో కుండలీకరణము ఇచ్చుచున్నాడు.

శ్లో॥ అయం దరిద్రో భవితేతి వైధసీం
లిపిం లలాటేఽర్థిజనస్య జాగ్రతీం।
మృషా న చక్రేఽల్పితకల్పపాదపః
ప్రణీయ దారిద్ర్యదరిద్రతాం నలః॥ ౧౫

ప॥ వి॥ అయం। దరిద్రః। భవితా। ఇతి। వైధసీం। లిపిం। లలాటే। అర్థి
జనస్య। జాగ్రతీం। మృషా। న। చక్రే। అల్పితకల్పపాదపః। ప్ర
ణీయ। దారిద్ర్యదరిద్రతామ్। నలః

టీ॥ అల్పితకల్పపాదపః = తన త్యాగముచే స్వల్పముగ చేయబడిన కల్ప వృక్షముగల. నలః = నలుడు. అర్థిజనస్య = యాచక జనముయొక్క. లలాటే = నొసట. జాగ్రతీం = ప్రకాశించెడి. అయం = ఈ మనుష్యుడు. దరిద్రః = దరిద్రుడుగ. భవితా = కాగలడు. ఇతి = అనెడి. వైధసీం = బ్రహ్మ సంబంధమైన. లిపిం = వ్రాతను. దారిద్ర్యదరిద్రతాం = దారిద్ర్యమునకు. దారిద్ర్యమును అనగా దారిద్ర్యము లేకుండుటను. ప్రణీయ = కల్పించి. మృషా = అసత్యముగ. న చక్రే = చేయలేదు.

బ్రహ్మ లిపిని వేరుగా చేయుటకు, ఇందు సంబంధము లేకపోయినప్పటికిన్ని, సంబంధము చెప్పబడుట వలన అతిశయోక్తి.

సమాసములు :

(1) అల్పితకల్పపాదపః:- కల్ప ఇతి పాదపః కల్పపాదపః అల్పితః కల్పపాదపః యేన సః అల్పితకల్పపాదపః.

(2) దారిద్ర్య దరిద్రతాం:- దారిద్ర్యస్య దరిద్రతా దారిద్ర్యదరిద్రతా, తాం, దారిద్ర్యదరిద్రతామ్.

భావము :

ఈ కల్ప వృక్షమును స్వల్పముగా చేసిన నలమహారాజు పీడు దరిద్రుడు కాగలడని యాచకుల నొసట వ్రా సి న బ్రహ్మలిపిని దారిద్ర్యమునకు నొసంగుటచే అనగా దారిద్ర్యమును తొలగించుటచే ఆ బ్రహ్మలిపిని సత్యముగ చేసెను. దారిద్ర్యము ఏర్పడుటయే బ్రహ్మ యొక్క ఉద్దేశ్యము ఆ దారిద్ర్యమును దారిద్ర్యమునకు నొసంగుటచే బ్రహ్మలిపిని సత్యముగా చేసిన వాడాయెను. ఇట్లు ఇతని రాజ్యమునందు ప్రజలు దారిద్ర్య బాధ లేకుండ సుఖించుచుండిరి.

శ్లో॥ విభజ్య మేరుర్న యదర్థిసాత్కృతో
న సింధురుత్సర్గజలవ్యయైర్మరుః ।
అమాని తత్తేన నిజాయశోయుగం
ద్విపాలబద్ధాశ్చికురాశిరస్థితమ్ ॥ ౧౬

ప॥వి॥ విభజ్య । మేరుః । న । యత్ । అర్థిసాత్కృతః న । సింధుః । ఉత్సర్గ జలవ్యయైః । మరుః । అమాని । తత్ । తేన । నిజాయశోయుగమ్ । ద్విపాల బద్ధాః । చికురాః । శిరస్థితమ్ ।

టీక॥ మేరుః = బంగారుకొండ. విభజ్య = విభజింపబడి. అర్థిసాత్ = యాచకులకు అధీనముగను. సింధుః = సముద్రము ఉత్సర్గజలవ్యయైః = దానజల వినియోగములచే. మరుః = నీరులేని ప్రదేశముగను. న కృత ఇతి చ యత్ = చేయబడలేదనునదియు నేదికలదో. తేన = ఆనలునిచే. తత్ = ఆ, నిజం = తనదగు. అయశోయుగం = అప కీర్తుల జంట. ద్విపాలబద్ధాః = ద్విపాల = శిరస్సునకు రెండు వైపుల. బద్ధాః = కట్ట బడిన. చికురాః = వెంట్రుకలుగ. సత్ = ఉన్నదై. శిరఃస్థితం = తల యందున్నదిగ. అమాని = తలంపబడినది.

నల్ల దనమును పురస్కరించుకొని వెంట్రుకలను అపకీర్తులుగా రూపించుటవలన నిట రూపకాలంకారము.

సమాసములు:

అర్థిసాత్:-అర్థినామధీనః = అర్థిసాత్

ఉత్సర్గ జలవ్యయై:— ఉత్సర్గస్య జలం = ఉత్సర్గజలం, జలస్య వ్యయః ఉత్సర్గజలవ్యయః, తైః, ఉత్సర్గ జలవ్యయైః.

నిజాయశోయుగం:— న యశసీ = అయశసీ, అయశసోఃయుగం = అయశోయుగం, నిజం చ తత్ అయశోయుగం చ = నిజాయశోయుగమ్ ॥

ద్విఫాలఐద్ధాః :— ద్వౌ చ తౌ ఫాలౌ చ = ద్విఫాలౌ = ద్విఫాలయోఃబద్ధాః = ద్విఫాల బద్ధాః

భావము ;—

ఆ నలుడు మేరుపర్వతమును భాగములు చేసి, యాచకులకు స్వాధీనము గావింపకుండుటవలనను దానముకై సముద్ర జలమును వినియోగించి దానిని నీరు లేని మరు ప్రదేశముగ చేయక పోవుటవలనను, ఏర్పడిన అవకీర్తులు రెండును తలకు ఇఱువైపుల వెంట్రుకలుగ నేర్పడిన వై తన తల యందు న్నట్లు ఆ నలునిచే భావింపఁబడినది.

శ్లో॥ అజస్రమభ్యాసముపేయుషా సమం
ముధైవ దేవః కవినా బుధేన చ ।
దధౌ పటీయాన్సమయన్నయన్నయం
దినేశ్వర శ్రీరుదయం దినే దినే ॥ ౧౭

ప॥వి॥ అజస్రమ్ । అభ్యాసమ్ । ఉపేయుషా । సమమ్ । ముధా । ఏవ । దేవః । కవినా । బుధేన । చ। దధౌ । పటీయాన్ । సమయమ్ । నయన్ । అయమ్। దినేశ్వరశ్రీః । ఉదయమ్ । దినే దినే ।

టీక॥ దినేశ్వరశ్రీః = దినేశ్వర = సూర్యుని యొక్క శ్రీః = కాంతి వంటి కాంతి కల్గిన పటీయాన్ = సమర్థుడైన అయమ్ = ఈ. దేవఃనలమహారాజు. (సూర్య పక్షమున) దేవుడు. అజస్రమ్ = ఎల్లప్పుడు. ముదా = సన్మానమువలన నేర్పడు సంతోషముతో. అభ్యాసమ్ = సమీపమును. ఉపేయుషా = పొందుచున్న. కవినా = కవులచేతను (శుక్రుని చేతను) బుధేన చ = పండితులచేతను. (బుధుని చేతను) సమయమ్ = కాలమును.

నయన్ = గడపుచు. దినేదినే = ప్రతి దినమునందును ఉదయమే = అభివృద్ధిని (ఉదయించుటను) దధౌ = ధరించెను.

"దినేశ్వర శ్రీః" :- అనునెడ రాజునందు సూర్యుని లక్ష్మిని ఆరోపించుటవలన నిదర్శనాలంకారము. దేవ-కవి-బుధ-ఉదయ శబ్దములు రెండు అర్థములు కల్గినవై సూర్యపరమగు నర్థము నొసంగుటవలన శ్లేషాలంకారమును, ఈ రెంటికిని సంకరము నిటకలదు.

సమాసములు :

దినేశ్వరశ్రీః :- దినస్య ఈశ్వరః దినేశ్వరః దినేశ్వరస్య శ్రీరివ శ్రీః యస్య సః దినేశ్వరశ్రీః ॥

భావము :-

సూర్యుని శోభవంటి శోభగల యీ నలుడు, ఎల్లప్పుడును తన యొద్దకు సన్మానాదులచే సంతోషించి విచ్చేయు కవులతోడను, పండితులతోడను కూడినవాడై కాలమును గడుపుచు నభివృద్ధి నొందుచుండెను.

సూర్య భగవానుడు, తన సమీపమున సంచరించు బుధ శుక్రులతో కూడినవాడై ప్రతి దినము నుదయించుచుండెను. జ్యోతిశ్శాస్త్రము నమసరించి సూర్యునకు బుధ శుక్రు లెల్లప్పుడును సన్నిహితులై యుందురు.

శ్లో॥ అధోవిధానా త్కమల ప్రవాళయో
శ్శిరస్సు ధానాదఖిలక్షమాభుజాయ్ ।
పురేవమూర్ధ్వం భవతీతి వేధసా
పదం కిమస్యాంకితమూర్ధ్వరేఖయా ॥ ౧౮

ప॥వి॥ అధః । విధానాత్ । కమలప్రవాళయోః । శిరస్సు । ధానాత్ । అఖిల క్షమాభుజామ్ । పురా । ఇవమ్ । ఊర్ధ్వమ్ । భవితా । ఇతి । వేధసా। పదమ్ । కిమ్ । అస్యా। అంకితమ్ । ఊర్ధ్వరేఖయా ।

టీక॥ కమల ప్రవాళయోః కమల = పద్మమును. ప్రవాళ = చిగురుటాకును. అధోవిధానాత్ = తిరస్కరించుటవలనను. అఖిలక్షమాభుజామ్ = సమస్త భూపాలుక యొక్క. శిరస్సు = తలలయందు. ధానాత్ =

ఉంచుటవలనను. ఇదమ్ = ఈ. అద్య = ఈ నలుని యొక్క. పదమ్ = పాదము. ఊర్ధ్వమ్ = ఉత్కృష్టముగను, పై నున్న దిగను. పురా భవతీతి = కాగలదని యెంచి. వేధసా = బ్రహ్మచే. ఊర్ధ్వరేఖయా = ఊర్ధ్వరేఖచే అంకితం కిమ్ — గుర్తింపబడినదా ఏమి?

ఇచ్చట కమల ప్రవాళమును తిరస్కరించుటవలన సౌందర్యాతిశయోక్తియు, సమస్త రాజుల తలపై నుంచుటవలన శౌర్యాతిశయోక్తియు "ఊర్ధ్వ రేఖచే గుర్తింపబడినదా ఏమి?" యని చెప్పుటవలన ఉత్ప్రేక్షయు నలంకారములు.

ఊర్ధ్వరేఖ అనునది సాముద్రిక శాస్త్రమున జెప్పబడిన ఒక రేఖ. ఈ రేఖగల పాదము సర్వోత్తమమని సాముద్రికులు చెప్పుచున్నారు.

సమాసములు :-

కమల ప్రవాళయోః:- కమలంచ-ప్రవాళంచ - కమలప్రవాళే - తయోః
కమల ప్రవాళయోః

అఖిలక్షమాభుజామ్ :- అఖిలాశ్చతే క్షమాభుజశ్చ - అఖిలక్షమాభుజః
తేషాం = అఖిలక్షమాభుజామ్.

భావము :-

ఈ నలుని పాదము కమలమును, చిగురుటాకును తిరస్కరించుటవలనను సమస్త భూపాలుర శిరస్సుల యందుండుటవలనను, రానున్న కాలమున ఈ పాదము ఉన్నత స్థలముల యందుండ గలదని బ్రహ్మ భావించి యీ పాదమును ఊర్ధ్వ రేఖతో గుర్తించెనా యేమి యనితోచుచున్నది. సౌందర్య శౌర్యములతో నీ పాదము సర్వశ్రేష్ఠముగ నుండగలంచులకు బ్రహ్మ ఊర్ధ్వ రేఖ విందుంచెను.

శ్లో॥ జగజ్జయం తేన చ కోశమక్షయం
ప్రణీతవాఞ్ఛ్మశ్రు శేషవానయమ్ ।
సఖా రతీశస్య ఋతుర్యథా వనం
వపుస్తథాలింగ దథాస్య యౌవనమ్ ॥ ౧౯

పా॥వి॥ జగజ్జయమ్ । తేన । చ । కోశమ్ । అక్షయమ్ । ప్రణీతవాన్ । శైశవ శేషవాన్ । అయమ్ । సఖా । మన్మథస్య । ఋతుః । యథా । వనమ్ । వపుషః । తథా । ఆలింగత్ । అథ । అస్య । యౌవనమ్ ।

టీక॥ అయమ్ = ఈ నలుడు. శైశవశేషవాన్ = కొలదిగ మిగిలిన బాల్యా వస్థ గలవాడుగనే, జగజ్జయమ్ = ప్రపంచ విజయమును. తేన = ప్రపంచ విజయముచే. అక్షయమ్ తఱుగని. కోశమ్ = ద్రవ్యరాశిని. ప్రణీతవాన్ = సమకూర్చెను. అథ = పిదప. మన్మథస్య = మన్మథునకు సఖా = చెలికాడగు. ఋతుః = ఋతువైన. వసంతః = వసంతుడు, వనం యథా = అరణ్యమునెట్లో. తథా = అట్లు. యౌవనం = జవ్వనము. అస్య = ఇతని యొక్క. వపుషః = శరీరమును ఆలింగత్ = కౌగిలించెను.

ఇట్లట వసంతుడు వనమును కౌగిలించినట్లు యౌవన మీతని కౌగిలించి నదని యథా తథా శబ్దములతో వర్ణించుటవలన ఉపమాలంకారము.

సమాసము :-

జగజ్జయమ్ :- జగతాం జయః - జగజ్జయః, తం జగజ్జయమ్.
శైశవశేషవాన్ :- శిశోర్భావః - శైశవం, శైశవస్య శేషః - శైశవ శేషః, శైశవశేషః అస్య అస్తి = శైశవ శేషవాన్.

భావము :-

కొంత బాల్యదశ మిగిలి యుండగనే, ప్రపంచ విజయమును, సంపాదించినవాడై, తఱుగని ధనరాశిని చేకూర్చుకొనెను. తర్వాత మన్మథుని చెలికాడగు వసంతుడు వనములను కౌగిలించునట్లు యౌవన మితనిని కౌగిలించినది. అనగా బాల్యము తొలగి యౌవనము వచ్చినదని యభిప్రాయము.

శ్లో॥ అధారి పద్మేషు తదంఘ్రిణా ఘృణా
క్వ తచ్ఛయచ్ఛాయలవోఽపి పల్లవే ।
తదాస్యదాస్యేఽపి గతోఽధికారితాం
న కారదః పార్వికశర్వరీశ్వరః ॥ ౨౦

ప॥వి॥ అధారి। పద్మేషు । తదంఘ్రిణా । ఘృణా । క్వ । తచ్ఛయచ్ఛాయాలవః । అపి । పల్లవే । తదాస్యదాస్యే । అపి । గతః । అధికారితామ్ । న । శారదః । పార్విక శర్వరీశ్వరః ।

టీక॥ తదంఘ్రిణా = ఆనలుని పాదముచే. పద్మేషు = కమలముల విషయమున. ఘృణా = ఏపగింపు. అధారి = ధరింపబడినది. పల్లవే = చిగురు టాకునందు. తచ్ఛయచ్ఛాయలవః అపి = తత్ = ఆ నలుని యొక్క. శయ = అఱచేతియొక్క. ఛాయ , కాంతి యొక్క. లవః అపి = లేశమైనను. క్వ = ఎక్కడ. శారదః = శరదృతువునందలి. పార్విక శర్వరీశ్వరః = పున్నమనాటి చంద్రుడు, తదాస్య దాస్యేఽపి, తత్ = ఆ నలుని యొక్క. ఆస్య = ముఖము యొక్క. దాస్యేఽపి = సేవయందును. అధికారితాం = అధికారము కల్గియుండుటను. న గతః = పొందలేదు.

ఇట్లు పద్మములయందు నలుని పాదమునకు, జుగుప్స సంబంధము లేక పోయినట్లు, జుగుప్స యొక్క సంబంధము చెప్పుటవలన సంబంధాతిశయోక్తి. అఱచేతి పల్లవమునందు అతని అఱచేతి కాంతిలేశ సంబంధమున్నను సంబంధము లేదని చెప్పుటవలను, అట్లే చంద్రునకు అతని ఆస్య దాస్య సంబంధమున్నను లేదని చెప్పుటవలనను సంబంధాశయోక్తి.

సమాసములు :-

తదంఘ్రిణా:— తస్య—అంఘ్రిః తదంఘ్రిః. తేన తదంఘ్రిణా-

తచ్ఛయచ్ఛాయలవః :— తస్య—శయః తచ్ఛయః. తచ్ఛయస్య ఛాయా తచ్ఛయచ్ఛాయా. తచ్ఛయచ్ఛాయస్య లవః తచ్ఛయచ్ఛాయలవః।

తదాస్యదాస్యే :— తస్య ఆస్యం తదాస్యం. తదాస్యస్య దాస్యం తదాస్యదాస్యం, తస్మిన్, తదాస్యదాస్యే.

పార్విక శర్వరీశ్వరః :— పర్వణి భవః = పార్వికః. శర్వర్యాఃఈశ్వరః = శర్వరీశ్వరః। పార్వికశ్చాసౌ శర్వరీశ్వరశ్చ = పార్వికశర్వరీశ్వరః.

భావము :-

ఆ నలుని పాదము పద్మముల యందు ఏవగింపును కల్గియుండినది. అతని అఱచేతి కాంతి లేశము గూడ చిగుఱుటాకుల యందు లేకపోయినది.

శరత్కాలపు పున్నమ చంద్రుడు అతని మోమునకు దాస్యము చేయునధికార మును గూడ గోల్పోయెను. అనగా అతని పాదములును హస్తములును ముఖ మును సాటిలేనివని యభిప్రాయము.

శ్లో॥ కిమస్య రోమ్ణాం కపటేన కోటిభిః
విధిర్న లేఖాభిరజీగణద్ గుణాన్ ।
న రోమకూపౌఘమిషాజ్జగత్కృతా
కృతాశ్చ కిం దూషణశూన్యబిందవః ॥ ౨౧

పా॥వి॥ కిమ్ । అస్య । రోమ్ణామ్ । కపటేన। కోటిభిః । విధిః । న । రేఖాభిః, అజీగణత్ । గుణాన్ । న । రోమకూపౌఘమిషాత్ । జగత్కృతా । కృతాః । చ । కిం । దూషణ శూన్య బిందవః ।

టీక॥ విధిః = బ్రహ్మ. అస్య = ఈ నలుని యొక్క. గుణాన్ = గుణము లను. రోమ్ణామ్ = రోమములయొక్క. మిషేణ = నెపముచే. కోటిభిః = కోటి సంఖ్యగల. రేఖాభిః = గీతలచే. నాజీగణత్ కిమ్ = లెక్కించ లేదా ఏమి? జగత్కృతా = బ్రహ్మచే. రోమకూపౌఘ మిషాత్ = రోమ కూపములనెడి నెపముచే. దూషణ శూన్య బిందవః = దూషణ = దోష ముల యొక్క. శూన్య = లేమికి. బిందవః = జ్ఞాపకపు గుండ్రని గీత లుగ. న కృతాః కిమ్ = చేయబడలేదా ఏమి?

ఇచ్చట రోమ్ణాం కపటేన అని రోమముల నెపము చేతను నెడ కపట శబ్దము చేతను "రోమ కూపౌఘ మిషాత్" అని రోమ కూపముల యొక్క సమూహము యొక్క నెపము చేత నను,నెడ మిష శబ్దము చేతను, రోమముల యొక్కయు, రోమ కూపముల యొక్కయు నైసర్గిక రూపములను మఱుగు పరచి వాని యందు గుణములను లెక్కించు రేఖల రూపమును, దోషములేవని సూచించు బిందువుల రూపమును ఉత్ప్రేక్షించుటవలన అపహ్నుములతో గూడిన ఉత్ప్రేక్షాలంకార సంసృష్టి-

సమాసములు :

రోమకూపౌఘమిషత్ : రోమ్ణాం, కూపాః రోమ కూపాః. రోమ

కూపానామోఘః = రోమకూపానఘః ఓఘస్యానఘః తస్మాత్ = రోమ కూపోఘనఘాత్ ।

జగత్ప్రకృతా : జగత్ కరోతీతి = జగత్ప్రకృత్. టాప్. జగత్ప్రకృతా.
దూషణశూన్యబిందవః : దూషణ ా శూన్యం = దూషణ శూన్యం
దూషణశూన్య ా బిందవః దూషణ శూన్య బిందవః.

భావము:

బ్రహ్మ నలుని గుణములను అతని రోమములను నెపముతో నున్న కోటి రేఖలతో నెంచుచున్నాము. మరియు నా బ్రహ్మ నలుని శరీరమందలి రోమ కూపము నెపముతో నలునియందు నేలాటి దోషములు లేవని సూచించు బిందువులను ఉంచినాము. అనగా నలుని గుణములు అసంఖ్యాకములని యతని రోమ రేఖలు సూచించుచున్నవి. అతని రోమ కూపములును, బిందువులు ఆనలుని యందేలాటి దోషములు లేవని సూచించుచున్నవి.

శ్లో॥ అముష్య దోర్భ్యామరిదుర్గలుణ్ఠనే
ధ్రువం గృహీతార్గలదీర్ఘపీనతా।
ఉరశ్శ్రియా తత్ర చ గోపురస్ఫుర
త్కవాటదుర్ధర్షతిరః ప్రసారితా॥ ౨౨

ప॥ వి॥ అముష్య । దోర్భ్యామ్ । అరిదుర్గలుంఠనే । ధ్రువమ్ । గృహీతా । అర్గల దీర్ఘపీనతా । ఉరశ్శ్రియా । తత్ర । చ । గోపురస్ఫురత్కవాట దుర్ధర్ష తిరః ప్రసారితా ।

టీక॥ అముష్య = ఈ నలుని యొక్క. దోర్భ్యామ్ = భుజములచే. అరిదుర్గ లుణ్ఠనే = శత్రుదుర్గములను పడగొట్టు విషయమున. అర్గళదీర్ఘ పీనతా = అర్గల = కోటగడియల యొక్క. దీర్ఘపీనతా = పొడుగు తనము లావుతనము. గృహీతా = గ్రహించబడినది. ధ్రువం = నిశ్చయము. కిం చ = మఱియు. అముష్య = ఇతనియొక్క. ఉరఃశ్రియా = వక్షఃస్థల లక్ష్మిచే తత్ర = ఆ శత్రు దుర్గములను పడగొట్టు విషయమున. గోపుర స్ఫురత్ కవాట దుర్ధర్ష తిరఃప్రసారితా = గోపుర = నగర ద్వారముల

యందు. స్ఫురిత్ = ప్రకాశించు. కవాట = తలుపుల యొక్క. దుర్ధర్ష = తిరస్కరింప సాధ్యముకానట్టి. తిరఃప్రసారితా = అడ్డముగా వ్యాపించు వైశాల్యము. గృహీతా = గ్రహింపఁబడినది. ధ్రువం = నిశ్చయము.

బాహువుల యందు అర్గలదీర్ఘ పీనత్వ గ్రహణము లేకపోయిన ఉన్నట్లు చెప్పుట చేతను, వక్షఃస్థలమునందు కవాట దుర్ధరతిరఃప్రసారితాశ్రీగుణము లేకపోయినను ఉన్నట్లు చెప్పుటచేనిట ఉత్ప్రేక్షాలంకారములు- ఆ రెంటికినిట సంసృష్టి.

సమాసములు :

(1) అరిదుర్గలుఞ్ఛనే : అరీణాం దుర్గాణి, ఆరిదుర్గాణి అరిదుర్గాణాం లుఞ్ఛాఃయే అరిదుర్గలుఞ్ఛనమ్ తస్మిన్ అరిదుర్గలుఞ్ఛనే.
(2) అర్గలదీర్ఘపీనతా : దీర్ఘాని చ తాని పీనాని చ దీర్ఘపీనాని దీర్ఘపీనానాం భావఃదీర్ఘపీనతా. అర్గలానాం, దీర్ఘపీనతా అర్గలదీర్ఘపీనతా ;
(3) ఉరఃశ్రీయా : ఉరసఃశ్రీఃఉరఃశ్రీఃతయా ఉరఃశ్రియా.
(4) గోపుర...ప్రసారితా : గోపురేషు స్ఫురన్తి, గోపురస్ఫురన్తి స్ఫురన్తి చ తాని, కవాటాని చ, గోపురస్ఫురత్ కవాటాని, దుర్ధర్షాణి చ తాని, తిరఃప్రసారీణి చ, దుర్ధర్షతిరఃప్రసారీణి, ప్రసారిణాం భావఃప్రసారితా. గోపుర స్ఫురత్ కవాటానాం దుర్ధర్షతిరఃప్రసారితా, గోపుర...ప్రసారితా.

భావము :

ఈ నలుని యొక్క భుజములు శత్రుదుర్గములను బడగొట్టు నిషయమున కోట గడియల యొక్క పొడవును లావును కల్గియుండినవి. అట్లే ఇతని వక్షస్థలము నగర ద్వారముల యందలి తలుపుల యొక్క దృఢత్వమును వైశాల్యమును వహించి యుండినవి. అనగా ఇతని భుజములు, దీర్ఘపీనములుగ వక్షస్థలము దృఢ విశాలముగను ఉండెనని భావము.

శ్లో॥ స్వకేళిలేశస్మితనిర్జితేందునో
నిజాంశసృష్టోర్జిత పద్మసంపదః ।
అతస్త్రయాణామివ సుందరాంతరే
న తస్మదీక్షస్య ప్రతిమా చరాచరే॥ 23

ప॥ ని॥ స్వకేళిలేశస్మితనిర్జతేందునః । నిజాంశదృక్తర్జితపద్మసంపదః ।
అతద్వయీజిత్వరసుందరాంతరే । న । తన్ముఖస్య । ప్రతిమా ।
చరాచరే ।

టీక॥ స్వకేళి...ఇందునః. స్వకేళిలేశ = తన విలాసము యొక్క అంశమైన స్మిత = నవ్వుచే నిర్జిత = జయింపబడిన ఇందునః = చంద్రుడుగలదియు నిజాంశ...సంపదః. నిజాంశ = తన అవయవమగు. దృక్ = నేత్రముచే. తర్జిత = బెదరింపబడిన. పద్మసంపదః = కమలముల యొక్క శోభ కలిగినదియు నగు. తన్ముఖస్య = ఆ నలుని ముఖమునకు. అతద్వయీ...రాంతరే = ఆ చంద్రుని పద్మము అను రెంటిని జయించగల సుందరమగు మరి యొక వస్తువులేని. చరాచరే = ప్రపంచమునందు. ప్రతిమా = ఉపమానము. న = లేదు.

ఇచ్చట నలుని ముఖమునందలి ఉపమాన రాహిత్యమునకు చంద్రారవింద విజయము హేతువు అగుటవలన పదార్థ హేతువైన కావ్యలింగాలంకారము.

సమాసము -

స్వకేళి...ఇందునః. స్వస్య కేళిః స్వకేళిః. స్వకేళేః లేశః స్వకేళిలేశః. లేశ ఏవ స్మితం లేశస్మితం. లేశస్మితేన నిర్జితః ఇందుః యేన తత్ స్వకేళి ...ఇందుః. తస్య స్వకేళి ఇందునః.

(2) నిజాంశ...సంపదః :— నిజశ్చాసౌ అంశశ్చ నిజాంశః నిజాంశ ఏవ దృక్ నిజాంశదృక్, పద్మస్య సంపదః పద్మసంపదః పద్మసంపదః. దృశా తర్జితాః దృక్ తర్జితాః. తర్జితాః పద్మసంపదః యేన తత్, నిజాంశ...సంపదః

(3) అతద్వయీ...సుందరాంతరే:— తయోః ద్వయీ తద్వయీ తద్వయ్యాః జిత్వరం తద్వయీ జిత్వరమ్, అన్యత్ సుందరం సుందరాంతరం. జిత్వరం చ తత్ సుందరాంతరం చ, తద్వయీ జిత్వర సుందరాంతరం, అవిద్యమానం, తద్వయీ జిత్వరసుందరాంతరం యస్మిన్, తత్, అతద్వయీ జిత్వర సుందరాంతరం తస్మిన్ అతద్వయీ...సుందరాంతరే

(4) తన్ముఖస్య :—తస్య ముఖం తన్ముఖం. తస్య తన్ముఖస్య

(5) చరాచరే:— చరం చ తత్ అచరం చ. చరాచరం తస్మిన్ చరాచరే

భావము :-

తన విలాసలేశమైన నవ్వుచే చంద్రుని జయించినదియు. తన అవయవమగుటచే పద్మశోభను బెదిరించినదియు నగు ఆ నలుని ముఖమునకు ఆ చంద్రుని పద్మమును ఓడింపగల సుందర వస్తువులేని ఈ ప్రపంచమున ఉపమానమే లేక పోయినది.

శ్లో॥ సరోరుహం తస్య దృశైవ నిర్జితం
జితాఃస్మితేనైవ విధోరపి శ్రియః ।
కుతః పరం భవ్యమహో మహీయసీ
తదాననస్యోపమితౌ దరిద్రతా ॥ ౨౪

ప॥వి॥ సరోరుహమ్ । తస్య । దృశా । ఏవ । నిర్జితమ్ । జితాః । స్మితేన । ఏవ। విధోః । అపి । శ్రియః । కుతః । పరమ్ । భవ్యమ్। అహో । మహీయసీ । తదాననస్య । ఉపమితౌ । దరిద్రతా ।

టీక॥ తస్య = ఆ నలుని యొక్క. దృశైవ = కంటి చేతనే సరోరుహమ్ = తామర పుష్పము. నిర్జితమ్ = జయింపబడినది స్మితేనైవ = మందహాసము చేతనే. విధోః = చంద్రుని యొక్క. శ్రియోపి = కాంతులున్ను. జితాః = ఓడింపబడినవి. పరమ్ = వీనికంటె వేరైన భవ్యమ్ = అందమైన వస్తువు. కుతః = ఎక్కడ వున్నది. తదాననస్య = ఆతని ముఖమునకు. ఉపమితౌ = ఉపమాన విషయమున. దరిద్రతా = లేమి. మహీయసీ = గొప్పదిగ ఏర్పడినది.

ఇచ్చట చంద్రారవింద విజయ రూపమైన వాక్యార్థము ఉపమాన దారిద్ర్య హేతువు కాన వాక్యార్థ హేతుకమగు కావ్యలింగాలంకారము.

భావము:

ఆతని నేత్రము చేత తామర పుష్పము జయింపబడినది. ఆ నలుని యొక్క మందహాసముచే చంద్రుని కాంతులు ఓడింపబడినవి. ఈ రెంటి కంటె అందమైన వస్తువు ప్రపంచమున లేదు కదా! కావున అతని ముఖమునకు ఉపమానమే లభించుటలేదు.

శ్లో॥ స్వవాలభారస్య తదుత్తమాంగజైః
స్వయం చమర్యేవ తులాభిలాషిణః ।
అనాగసే శంసతి బాలచాపలం
పునఃపునః పుచ్ఛవిలోలనచ్ఛలాత్ ॥ 34

ప॥వి॥ స్వవాలభారస్య । తదుత్తమాంగజైః । స్వయమ్ । చమరీ । ఏవ । తులాభిలాషిణః । అనాగసే । శంసతి । బాలచాపలం । పునఃపునః । పుచ్ఛ విలోలనచ్ఛలాత్.

టీక॥ చమరీ = చమరీ మృగము. స్వయమేవ = తానే, తదుత్తమాంగజైః = నలుని తల వెంట్రుకలతో. తులాభిలాషిణః = సామ్యమును కోరెడి. స్వవాల భారస్య = తన వెంట్రుకల సమూహమునకు. అనాగసే = గొప్ప వానితో సామ్యమును కోరుటవలన ఏర్పడెడి అపరాధము తొలి గుటకై. పునఃపునః = మరల మరల. పుచ్ఛ విలోలనచ్ఛలాత్ = తోకను విసలించుట యనెడి వ్యాజమువలన. బాలచాపలమ్ - రోషము లను విసలించుటను. బాలచాపలమ్ బాల్యపు చాపల్యమును. శంసతి = చెప్పుచున్నది.

ఇప్పట తోకను విదిలించుటను చల శబ్దము చేత మరుగు బరచి, వకార బకారములకు అభేదమును అధ్యవసాయము చేసి బాలచాపల్యమును ఆరోపించుటవలన అపహ్నవాలంకారము.

సమాసములు :

(1) స్వవాలభారస్య : స్వస్య వాలః స్వవాలః స్వవాలస్య భారః, తస్య, స్వవాలభారస్య.

(2) తదుత్తమాంగజైః : తస్య ఉత్తమాంగం తదుత్తమాంగం. తదుత్తమాంగాత్. జాయంతే ఇతి తదుత్తమాంగజాః. తైః తదుత్తమాంగజైః

(3) తులాభిలాషిణః ; తులాయాః : అభిలాషి, తులాభిలాషి తస్య తులాభిలాషిణః

(4) అనాగసే : ఆగసః అభావః, అనాగసః, తస్మై అనాగసే

వాలచాపలమ్ : వాలస్య ధాపలమ్ తత్ = వాలచాపలమ్
బాలస్య చాపలమ్ : బాలచాపలమ్ తత్ = బాలచాపలమ్.
పుచ్ఛవిలోలనచ్ఛలాత్ : పుచ్ఛస్య విలోలనమ్ = పుచ్ఛవిలోలనమ్,
పుచ్ఛవిలోలనస్య ఛలమ్ = పుచ్ఛవిలోలనచ్ఛలమ్. తస్మాత్ = పుచ్ఛ
విలోల నచ్ఛలాత్.

భావము :

చమరీ మృగముయొక్క వెంట్రుకలు నలునికురులతో సామ్యమపేక్షించి యపరాధము గావించినవి. తక్కువశ్రేణికి జెందినవానితో సామ్యము గోరుట గొప్ప యపరాధముగదా! కావున చమరీమృగ మా యపరాధమును దొలగింప జేసికొనుటకై తన వాల చాపలమును (వెంట్రుకల చాపలమను నపరాధమును) బాలచాపలమని తన తోకను జాడించుటయను నెపముతో జెప్పుచుండి వది బాల్యమందలి చేష్టలు క్షమింప దగినవిగదా. "వాలచాపలమ్మ"నునెడ వకార బకారముల యొక్క యభేదమును బురస్కరించి, వాలచాపలమును బాలచాపలముతో నభిన్నము గావించుటవలన నీ యరము సిద్ధించినది.

శ్లో॥ మహీభృతస్తస్య చ మన్మథశ్రియా
నిజస్య చిత్తస్య చ తం ప్రతీచ్ఛయా ।
ద్విధా నృపే తత్ర జగత్త్రయీభువాం
నతభ్రువాం మన్మథ విభ్రమోఽభవత్ ॥ ౭౬

ప॥ వి॥ మహీభృతః । తస్య । చ । మన్మథశ్రియా । నిజస్య । చిత్తస్య । చ । తం ।
ప్రతి । ఇచ్ఛయా । ద్విధా । నృపే । తత్ర । జగత్త్రయీభువాం । నతభ్రువాం ।
మన్మథ విభ్రమః । అభవత్ ।

టీక॥ తస్య = ఆ. మహీభృతః = నలమహారాజుయొక్క. మన్మథశ్రియా = మన్మథుని వంటి సౌందర్యముచేతను. నిజస్య = తనదగు. చిత్తస్య = మనస్సునకు. తం ప్రతి = ఆ నలుని గూర్చి ఇచ్ఛయా చ = అనురాగము చేతను. తత్ర = ఆ నలమహారాజు విషయమున. జగత్త్రయీభువాం = ముల్లోకములలోనున్న. నతభ్రువాం = స్త్రీలకు. ద్విధా =

రెండువిధములుగ అనగా సౌందర్యము వలన మన్మథ భ్రాన్తియు తమ కతనిపై గల్గిన యనురాగము వలన మన్మథ వికారము నను రెండు విధములుగ. మన్మథ విభ్రమః = మన్మథ వికారము, అభవత్ = ఆయెను.

ఇచ్చట నలసౌందర్యమునకు, విశ్వ వనితల యిచ్ఛకును, శ్లిష్ట పదములచే సమకూర్చ బడిన విభ్రమద్వయముతో క్రమముగ సంబంధ ముండుట వలన శ్లేష సంకీర్ణమగు యథా సంఖ్యాలంకారము.

సమాసములు :

మన్మథశ్రియా : మన్మథస్యేవశ్రీః = మన్మథశ్రీః తయా. మన్మథశ్రియా.
జగత్త్రియాభువాం : జగతాం త్రయీ = జగత్త్రియీ జగత్త్రియ్యాం.
భవన్తీతి జగత్త్రియాభువః = తాసాం జగత్త్రియాభువాం.
మన్మథ విభ్రమః : మన్మథ ఇతి విభ్రమః - మన్మథ విభ్రమః మన్మథస్య విభ్రమః = మన్మథ విభ్రమః.

భావము:

మృగములలోని స్త్రీలకు యా నలుని మన్మథ శోభచేతను, నలుని సౌందవలయుననెడి యనురాగము చేతను, నా నలుని విషయమున మన్మథుడను భ్రాన్తియు మన్మథ వికారము నని రెండు విధములు గల మన్మథ విభ్రమ మేగ్పడినది. అనగా నలుడు మన్మథునివలే సుందరుడుగ నుండుటవలన నతనిపై మన్మథుడను భ్రమ ఏర్పడినది. ఆతనిపై గామము వలన మన్మథ వికార మేర్పడినదని యాశయము.

శ్లో॥ నిమీలనభ్రంశజుషా దృశా భృశం
నిపీయ తం యస్త్రిదశీభిరార్జితః ।
అమూస్తదభ్యాసభరం వివృణ్వతే
నిమేష నిస్సైవ ధునాపి లోచనైః॥ ౨౭

ప॥ వి॥ నిమీలనభ్రంశజుషా। దృశా। భృశం। నిపీయ। తం। యః।

త్రిదశీభిః । ఆర్జితః । అమూః । తదభ్యాసభరం । వివృణ్వతే । నిమేష నిస్పన్నైః । అధునా । అపి । లోచనైః.

టీక॥ త్రిదశీభిః = దేవతాస్త్రీలచే. నిమీలనభ్రంశజుషా = తెప్పపాట్లులేని. దృశా = దృష్టిచే. తం = ఆ నలుని. భృశం = గాఢముగ. నిపీయ = పానముచేసి. (చూచి) యః = ఏ. అభ్యాస భరః = అలవాటు భారము అర్జితః = సంపాదింపఁబడినదో. అమూః = ఈ దేవతాస్త్రీలు. తం = ఆ అభ్యాసభరం = ఆ అలవాటులోని అతిశయమును. నిమేషనిస్పన్నైః = తెప్పపాట్లులేని లోచనైః = నేత్రములచే. అధునాఽపి = ఇప్పటికిని వివృణ్వతే = ప్రకటించుచున్నారు.

దేవతా స్త్రీలకు తెప్పపాట్లు లేక యుండుట స్వభావ సిద్ధము. ప్రస్తుత మా తెప్పపాట్లు లేని స్థితి, నలుని తెప్పలు వాల్చక చూచుటవలని యభ్యాసముచే నేర్పడినవని యిట నుత్ప్రేక్షితము. వ్యంజక ప్రయోజనము లేనందువలన నిది యిట గమ్యము.

సమాసములు :

నిమీలన భ్రంశజుషా : నిమీలనానాంభ్రంశః = నిమీలనభ్రంశః. నిమీలన భ్రంశంజుషతీతి = నిమీలనభ్రంశజుట్. తయా = నిమీలనభ్రంశజుషా. అభ్యాస భరమ్ : అభ్యాసస్య భరః = అభ్యాసభరః. తమ్ = అభ్యాసభరం నిమేష నిస్పన్నైః : నిర్గతం స్వం యేభ్యస్తాని = నిస్పాన్యని. నిమేషైః నిస్పాన్యని = నిమేష నిస్పాన్యని. తైః = నిమేషనిస్పన్నైః.

భావము :—

దేవతాస్త్రీలు తెప్పపాట్లులేని దృష్టితో నా నలుని చూచి సంపాదించిన యభ్యాసము నిప్పటికిని యుంచుకొని తెప్పపాట్లు లేక చూచుట కా యలవాటును నేటికిని ప్రకటించుచున్నారు సహజముగ దేవతలు తెప్పపాట్లు లేనివారై నను నవి సహజముగాక నలుని తెప్పపాట్లు లేక చూచుట వలన నలవడినవని కవి కల్పన.

శ్లో॥ అదస్తదాకర్ణి ఫలాఢ్య జీవితం
దృశోర్ద్వయం నస్తదవీక్షి చాఫలం।
ఇతి స్మ చక్షుశ్శ్రవసాం ప్రియా నలే
స్తువన్తి నిందంతి హృదా తదాత్మనః ॥ 36

ప॥ వి॥ అదః। తదాకర్ణి। ఫలాఢ్యజీవితం। దృశోః। ద్వయం। నః। తదవీక్షి। చ। అఫలం। ఇతి। స్మ। చక్షుశ్శ్రవసాం। ప్రియాః। నలే। స్తువన్తి। నిందన్తి। హృదా। తదా। ఆత్మనః.

టీక॥ చక్షుశ్శ్రవసాం = సర్పములయొక్క. ప్రియాః = ప్రియురాండ్రు. అదః = ఈ. నః = మాయొక్క. దృశోః = నేత్రములయొక్క, ద్వయం = జంట. తదాకర్ణినత్ = ఆ నలుని విన్నదై. ఫలాఢ్య జీవితం = సఫల జీవితము గలదిగను. తదవీక్షి = ఆ నలుని చూడనిదై. అఫలం చ = నిష్ఫలమునైనది. ఇతి = ఈ విధముగ. నలే = నలుని విషయమందు. తదా = ఆ నలుని ప్రసక్తి వచ్చినపుడు. ఆత్మనః = తమ్ము. హృదా = చిత్తముచే. స్తువన్తి స్మ = స్తుతిచేయుచుండినవి. నిందన్తి స్మ = నిందించుచు నుండినవి.

ఇచ్చట నిందాస్తుతి సంబంధము లేకపోయినను ఆ సంబంధము చెప్పబడినందువలన అతిశయోక్తి.

సమాసములు :-

(1) తదాకర్ణి : తం ఆకర్ణయతీతి తదాకర్ణి.
(2) ఫలాఢ్య జీవితం : ఫలేన ఆఢ్యం ఫలాఢ్యం. ఫలాఢ్యం జీవితం యస్య తత్ : ఫలాఢ్య జీవితం.
(3) తదవీక్షి : వీక్షిత ఇతి = వీక్షి. తస్య అవీక్షి = తదవీక్షి
(4) అఫలం : అవిద్యమానం ఫలం యస్య తత్ అఫలం
(5) చక్షుఃశ్రవసాం : చక్షూంష్యేవ, శ్రవాంసి యేషాం తే చక్షుఃశ్రవసః తేషాం చక్షుశ్రవసాం

భావము :-

నాగకాంతలు నలుని వినుటవలన తమ నేత్రద్వయము సఫలమయిన దనియు, కాని అదేసమయమున నలుని చూడలేకపోయినందువలన నిష్ఫలమైన దనియు భావించి నలుని ప్రసక్తి వచ్చినప్పుడు తమ్ములను హృదయముతో స్తుతి చేసుకొనుచు నున్నవి, నిందించుకొనుచున్నవి. సర్పములకు కనులే చెవులు, అవి వినుచున్నపుడు చూడ(జాలవు. చూచునపుడు విన(జాలవు. నలుని(గూర్చి వినునపుడు నలుని చూడలేకపోవుచున్నవి. అందువలన నలుని(గురించి వినగలిగి నందులకు తమ్ము(గొని యాడుకొనుచున్నవి. కాని అదే సమయమున నతని(జూడలేకపోయినందులకు తమ్ములను నిందించుకొనుచున్నవి.

శ్లో॥ విలోకయంతీభిరజస్రభావనా
బలాదముం నేత్రనిమీలనేష్వపి।
అలంభి మర్త్యాభిరముష్య దర్శనే
న విఘ్నలేశోపి నిమేషనిర్మితః॥ ౨౯

వ॥ వి॥ విలోకయంతీభిః । అజస్రభావనాబలాత్ । అముం । నేత్రనిమీలనేషు । అపి । అలంభి । మర్త్యాభిః । అముష్య । దర్శనే । న । విఘ్నలేశః । అపి । నిమేషనిర్మితః ।

టీక॥ అజస్ర...బలాత్, అజస్ర = నిరంతరము, భావనా = ధ్యానముయొక్క, బలాత్ = ప్రభావమువలన, అముం = ఈ నలుని, నేత్రనిమీలనేష్వపి = కనులుమూసిన సమయమందుకూడ, విలోకయంతీభిః = చూచుచున్న, మర్త్యాభిః = మనుష్య స్త్రీలచే, అముష్య = ఈ నలునియొక్క, దర్శనే = దర్శనమందు, నిమేషనిర్మితః = కనుఱెప్పపాటుచే నేర్పడిన, విఘ్నలేశోపి = విఘ్నము యొక్క లేశముగూడ, నాలంభి = పొంద(బడలేదు.

ఇచ్చట మనుష్యులకు అన్నిదశలలోను దర్శనసంబంధము లేకపోయినను అది యున్నట్లు చెప్పుటవలన అతిశయోక్త్యలంకారము.

సమాసములు :-

(1) అజస్రభావనాబలాత్ : అజస్రం భావనా, అజస్రభావనా. భావనాయాः బలం భావనాబలం, తస్మాత్, భావనాబలాత్.

(2) నేత్రనిమీలనేషు: నేత్రాణాం నిమీలనాని నేత్రనిమీలనాని. తేషు. నేత్రనిమీలనేషు.

(3) విఘ్నలేశः: విఘ్నస్య లేశः విఘ్నలేశः.

(4) నిమేషనిర్మితः: నిమేషైः నిర్మితः నిమేషనిర్మితः

భావము :-

ఎల్లప్పుడు నలుని భావన చేయుచుండుటవలన ఈ నలుని తమ కనులు మాత్రబడినవిషయందుకూడ మానవస్త్రీలు చూచుచుండిరి. అందువలన వారికి నలుని చూచుటలో తొప్పపాట్లవలన స్వల్పమైన విఘ్నముకూడ లేకయుండినది. ఎల్లప్పుడు భావనచేయుచుండుటవలన వారికి స్వప్నాదివిషయందు నిర్నిమేష ముగ నలునిజూచుట కవకాశముండినది.

శ్లో॥ న కా నిశి స్వప్నగతం దదర్శ తం
జగాద గోత్రస్ఖలితే చ కా న తం।
తదాత్మతాధ్యాతధవా రతే చ కా
చకార కా న స్వమనోభవోద్భవమ్॥ ౩౦

అ॥ అ॥ న। కా। నిశి। స్వప్నగతం। దదర్శ। తం। జగాద। గోత్రస్ఖలితే। చ। కా। న। తం। దదాత్మతాధ్యాతధవా। రతే। చ। కా। చకార। కా। న। స్వమనోభవోద్భవమ్।

టీక॥ కా = ఏస్త్రీ. నిశి = రాత్రియందు. స్వప్నగతం = కలయందులభించిన. తం = ఆ నలుని, నదదర్శ = చూడలేదు, గోత్రస్ఖలితే = పేరు వ్యత్యస్తమయినపుడు. తం = అతనిని. కా = ఎవతె. న జగాద = పిలువలేదు. రతే చ = క్రీడయందు. కా = ఎవతె. తదా...ధదా. తదాత్మతా = నలుని రూపముగ కల్పినట్లుగ. ధ్యాత = భావింపబడిన. ధవా = భర్తకలదై.

స్వస్య = తనయొక్క, మనోభవోద్భవమ్ = కామోద్రేకమును, న చకార = చేయలేదు,

ఇచట నలుని దర్శనాదులకు సంబంధము లేకపోయినను సంబంధము చెప్పుటవలన నతిశయోక్త్యలంకారము.

సమాసము -

(1) స్వప్నగతం : స్వప్నం గతః, స్వప్నగతః, తం. స్వప్నగతం.
(2) గోత్రస్ఖలితే : గోత్రస్య స్ఖలితమ్. గోత్రస్ఖలితం. తస్మిన్ గోత్ర స్ఖలితే.
(3) తదాత్మతాధ్యాతధవా : తస్య ఆత్మా తదాత్మా. తదాత్మనః భావః, తదాత్మతా, తదాత్మతయా ధ్యాతః ధవః, యస్యాస్సా తదాత్మతా ధ్యాతధవా
(4) మనోభవోద్భవమ్ : మనోభవస్య ఉద్భవః, మనోభవోద్భవః తం మనోభవోద్భవమ్.

భావము :-

ఏస్త్రీ స్వప్నమునందు లభించిన నలుని చూడకయున్నది. ఎవతె పేరు చెప్పునపుడు పొరబాటుగ నలునిపేరు చెప్పలేదు. ఎవతె రతికాలమునందు నలుని రూపముతో తనభర్తను భావించి కామోద్రేకము నొందలేదు. అనగా అందఱు నన్నియు చేసిరని భావము. కామాంధులు ఏమిచేయరు? అన్నియుఁ జేయగలరు.

శ్లో॥ శ్రియాస్య యోగ్యాహమితి స్వమీక్షితుం
కరే తమాలోక్య సురూపయా ధృతః ।
విహాయ భైమీమపదర్పయా కయా
న దర్పణశ్శ్వాసమలీమసః కృతః ॥ 31

వ॥ వి॥ శ్రియా । అస్య । యోగ్యా । అహమ్ ఇతి । స్వమ్ ఈక్షితుం । కరే । తమ్ । ఆలోక్య । సురూపయా - ధృతః । విహాయ । భైమీమ్ అపదర్పయా । కయా । న । దర్పణః । శ్శ్వాసమలీమసః । కృతః ।

టీక॥ తం = ఆ నలుని. ఆలోక్య = చూచి. శ్రియా = సౌందర్యముచే. అహం నేను. అస్య = ఇతనికి. యోగ్యా = తగినదానను. ఇతి = అని. స్వం తన్ను. ఈక్షితుం = చూచుటకు. కరే = చేతియందు. ధృతః = ధరింప బడిన. దర్పణః = అద్దము సురూపయా = సౌందర్యవతియు, (నేను ఇతనికి తగనని తెలిసికొనినదియు) (అందువలననే) అపవర్ణయా = గర్వము తొలగిన. కయా = ఏస్త్రీచే భైమీం = దమయంతిని. విహాయ = వదలి. శ్వాసమలీమసః = నిట్టూర్పులచే మలినమయినదిగ. న కృతః = చేయబడలేదు.

ఇచ్చట స్త్రీల కెవ్వరికిని యిట్టి కార్యముతో సంబంధము లేక పోయినను, దాని సంబంధము చెప్పుటవలన నతిశయోక్తి.

సమాసములు :

(1) అపవర్ణయా : అపగతః. దర్ణః యస్యాస్సా, అపదర్ణా తయా అపదర్ణయా.

(2) శ్వాసమలీమసః : శ్వాసైః మలీమసః శ్వాసమలీమసః

భావము :

ఆ నలునిచూచి యందములో తా నతనికి దగినదానినా ? యని చూచుట కద్దము చేతనెత్తుకొనిన సౌందర్యవతిసైతము తాను యోగ్యమ కాదని తలంచి గర్వముతొలగినదై దమయంతితప్ప మఱి యేస్త్రీ ఆ యద్దమును నిట్టూర్పులచే మలినము చేయలేదు ? దమయంతితప్ప మఱి యేస్త్రీయైనను నద్దమును చూచి నచో తాను నలునకు తగనిదాననియే గ్రహించును. కావున అట్టి సౌందర్యవతులుకూడ అద్దమును చూచుకొనుటచే దమ వికాసమును తెలిసికొని నలుని. ఆపేక్షించినందులకు సిగ్గు పొందుచుండిరి.

శ్లో యథోహ్యమానః ఖలు భోగభోజినా
ప్రసహ్య వైరోచనిజస్య పత్తనం।
విదర్భజాయా మదనస్తథా మనో
నలావరుద్ధం వయసైవ వేశితః ॥ 32

పా॥ వి॥ యథా । ఊహ్యమానః । ఖలు । భోగభోజినా । ప్రసహ్య । వైరోచ
నిజస్య । పత్తనం । విదర్భజాయాః । మదనః । తథా । మనః ।
నలావరుద్ధం । వయసా । ఏవ । వేశితః ।

టీక॥ మదనః = మన్మథుడు (ప్రద్యుమ్నావతారమందు) భోగభోజినా =
సర్పములను తినెడి, గరుడుని. వయసా = పక్షియగు, గరుడునిచే
ఊహ్యమానః = మోయబడుచున్నవాడై. అనలావరుద్ధం =
అగ్నిచేచుట్టబడిన- వైరోచనిజస్య = బాణాసురునియొక్క, పత్తనం =
పట్టణమును. ప్రసహ్య = బలవంతముగ. యథా = ఎట్లు. ప్రవేశితః =
ప్రవేశపెట్టబడెనో. తథా = అట్లు అద్య = ఇప్పుడు. నలావరుద్ధం =
నలునిచే ఆక్రమింపబడిన, విదర్భజాయాః = దమయంతియొక్క,
మనః = మనస్సును. భోగభోజినా = సుఖము ననుభవించెడి. వయసా
= యౌవనముచేతనే. ఊహ్యమానః = ఊహింపబడుచున్నవాడై,
వేశితః = ప్రవేశపెట్టబడెను.

ఇచ్చట "యథోహ్యమానః" "మనోనలావరుద్ధం" అను చోట
శబ్దశ్లేష. "భోగభోజినా" "వయసా" ఇత్యాది స్థలములయందు అర్థశ్లేష
శ్లిష్టవిశేషణములతో నిట నుపమాలంకారము. అవి "వయసా" అను
నెడ. వయస్సునకును, పక్షికిని చేసిన. అభేదాధ్యవసాయమును మూల
ముగా కలిగినయతిశయోక్తిచేతను ప్రాణితమైనది. దానితో దీనికి సంకరము.

సమాసములు:

(1) భోగభోజినా : భోగస్యభోజీ, భోగభోజీ, తేన, భోగభోజినా
(2) వైరోచనిజస్య : విరోచనస్య అపత్యం పుమాన్ వైరోచినిః
వైరోచనేః జాయతే ఇతి. వైరోచనిజ:, తస్య, వైరోచనిజస్య
(3) అనలావరుద్ధం : అనలేన అవరుద్ధం అనలావరుద్ధం.
(4) నలావరుద్ధం : నలేన అవరుద్ధం నలావరుద్ధం

భావము :-

ప్రద్యుమ్నావతారమందు మన్మథుడు సర్పములను భక్షించెడి గరుడుని పై
నెక్కి యగ్నిచే పరివేష్టింపబడిన బాణాసురుని పట్టణమును ప్రవేశించినట్లు

నలునిచే నాక్రమింపబడిన దమయంతియొక్క మనస్సునందు సుఖము ననుభవింపఁజేయు యౌవన వయస్సుచేత నా మన్మథుఁడు ప్రవేశపెట్టఁబడెను.

శ్లో॥ నృపేఽనురూపే నిజరూపసంపదాం
దిదేశ తస్మిన్ బహుశ్రుతిం గతే।
విశిష్య సా భీమనరేంద్రనందనా
మనోభవాజ్ఞైకవశంవదం మనః॥ 33

ప॥ వి॥ నృపే। అనురూపే। నిజరూపసంపదాం। దిదేశ। తస్మిన్, బహుశ్రుతిం। గతే। విశిష్య। సా। భీమనరేంద్రనందనా। మనోభవాజ్ఞైక వశంవదం। మనః।

టీక॥ సా = ఆ. భీమనరేంద్రనందనా = దమయంతి. నిజరూపసంపదాం = తన సౌందర్య సంపదలకు. అనురూపే = తగినటువంటి. బహుశ్రుతిం = పెక్కుమందినుండి. శ్రుతిం = చెవిని. గతే = పొందిన. అనురూపే = తగిన. తస్మిన్ = ఆ నృపే = రాజునందు. మనః...మదం. మనోభవ మన్మథునియొక్క. ఆజ్ఞైక = ఆజ్ఞకే. వశంవదం = స్వాధీనమైన. మనః మనస్సును. విశిష్య = విశేషించి దిదేశ = ఇచ్చెను.

సమాసములు :

(1) నిజరూపసంపదాం : నిజం చ తత్ రూపం చ నిజరూపం నిజరూపస్య సంపదః నిజరూపసంపదః తాసాం. నిజరూపసంపదాం.

(2) భీమనరేంద్రనందనా : భీమ ఇతి నరేంద్రః. భీమనరేంద్రః. భీమనరేంద్రస్య నందనా, భీమ నరేంద్రనందనా

(3) మనః...వదం : ఆజ్ఞాచ సా. ఏకాచ. ఆజ్ఞైకా. మనోభవస్యఆజ్ఞైకా మనోభవాజ్ఞైకా. ఏకస్యాః, వశంవదం = మనోభవాజ్ఞైక వశంవదం.

భావము:

ఆ దమయంతి తన సౌందర్య సంపదకుఁ దగినవాడును పెక్కుమంది నుండి వినఁబడినవాఁడునునగు. నలునియందు మన్మథుని యాజ్ఞకు లోఁబడిన

తన మనస్సునుంచెను. ఇచ్చట మనస్సంగమనెడి మన్మథావస్థ వర్ణింపబడినది. నలుని గుణములను వినగనే యతనియందు సీమె మనస్సు లగ్నమైనది.

శ్లో॥ ఉపాసనామేత్య పితుఃస్మ రజ్యతే
దినేదినే సాఽవసరేషు వందినామ్ ।
పఠత్సు తేషు ప్రతిభూపతీనలం
వినిద్రరోమాఽజని శృణ్వతీ నలమ్ ॥ ౩౪

ప॥ వి॥ ఉపసానామ్-ఏత్య । పితుః । స్మ। రజ్యతే । దినే-దినే। సా । అవసరేషు వందినామ్ । పఠత్సు । తేషు । ప్రతిభూపతీన్ । అలం। వినిద్రరోమా । అజని । శృణ్వతీ । నలమ్ ।

టీక॥ సా = ఆ దమయంతి. దినేదినే = ప్రతిదినమందును. వందినాం = స్తుతిపాఠకులయొక్క. అవసరేషు = సమయములయందు. పితుః = తండ్రియొక్క. ఉపాసనాం = సేవను. ఏత్య = పొంది. తేషు = ఆ స్తుతిపాఠకులు. భూపతీన్ ప్రతి = రాజులనుగుఱించి (స్తుతిం = స్తుతిని) పఠత్సుసత్సు = చదువుచుండగ. నలం = నలుని. శృణ్వతీ = వినుచు. అలం = మిక్కిలి. రజ్యతేస్మ = రంజిల్లుచుండెను. (కావుననే) వినిద్ర రోమా = పైకిలేచిన పులకములుకలదిగ. అజని = ఆయెను.

సమాసములు:

వినిద్రరోమా : వినిద్రాణి. రోమాణి, యస్యాస్సా వినిద్రరోమా.

భావము :

ఆ దమయంతి ప్రతిదినమును స్తుతి పాఠకుల సమయములయందు, తండ్రి సేవను పొంది, యా స్తుతిపాఠకులు రాజులను(గుఱించి స్తుతిచేయునపుడు నలుని(గూర్చి మిక్కిలి యనురక్తురా లగుచుండెను. కావుననే ఆమెకు శరీరమున(బులకాంకురము లేర్పడుచుండినవి.

ఇందువలన నిచ్చట రోమాంచములచే నలునియందు ఆమెకు శ్రవణ జన్యానురాగము వ్యక్తమగుచున్నది.

శ్లో॥ కథానుషంగేషు మిథస్సఖీముఖా
త్తృణేఽపి తన్వ్యా నలనామని శ్రుతే।
ద్రుతం విధూయాన్యదభూయతానయా
ముదా తదాకర్ణనసజ్జకర్ణయా ॥ ౩౫

ప॥ వి॥ కథానుషంగేషు। మిథఃI సఖీముఖాత్। తృణే। అపి । తన్వ్యా । నలనామని । శ్రుతే। ద్రుతం। విధూయ। అన్యత్। అభూయత। అనయా। ముదా। తదాకర్ణన సజ్జకర్ణయా.

టీక మిథఃI = అన్యోన్యము లేదా రహస్యమునందు. కథానుషంగేషు = విశ్వాస పూరితములైన గోష్ఠిప్రసంగములయందు. సఖీముఖాత్ = చెలికత్తె ముఖమునుండి. నలనామని = నలమను పేరుగల. తృణేపి = గడ్డిపోచయైనను. శ్రుతే సతి = వినఁబడగా. అనయా = ఈ దమయంతిచే. ద్రుతం శీఘ్రముగా. అన్యత్ = ఇతర కార్యమును. విధూయ = నిరాకరించి. ముదా = సంతోషముతో. తదాకర్ణన సజ్జకర్ణయా = తదకర్ణన = దానిని వినుటయందు. సజ్జ = సిద్ధమైన కర్ణయా = చెవిగలదిగ. అభూయత = ఉండుట.

గడ్డిపోచపై ప్రయోగింపబడిన నల శబ్దము సైత మీమెకు నలుని జ్ఞాపకము పఱచుటవలన నలునియందు నీమెకున్న యనురాగము వ్యక్తపడు చున్నది కావున నిచ్చట రాగాతిశయోక్తి.

సమాసములు :

(1) కథానుషంగేషు:— కథానాం, అనుషంగాఃI కథానుషంగాఃI తేషు కథానుషంగేషు.

(2) సఖీముఖాత్;— సఖ్యాఃI ముఖం, సఖీముఖం, తస్మాత్ సఖీముఖాత్

(3) నలనామని:— నల ఇతి నామ యస్య తత్ నలనామ, తస్మిన్ నలనామని.

(4) తదాకర్ణన సజ్జకర్ణయా:— తస్యాఃI ఆకర్ణనం, తదాకర్ణనం, సజ్జౌ కర్ణౌ యస్యాఃI స్యాస్, సజ్జకర్ణా, తదాకర్ణనే, సజ్జకర్ణా, తదాకర్ణన సజ్జకర్ణా, తయా = తదాకర్ణన సజ్జకర్ణయా.

భావము :

రహస్యమున విశ్వాస పూర్వకమైన సంభాషణలలో చెలికత్తె యెవరై నను నలమనెడి గడ్డిని గుఱించి, నలశబ్దమును ప్రయోగించినను దమయంతి యితర కార్యములను వదలివేసి సంతోషముతో నలశబ్దమును వినుటయందే చెవియొగ్గియుండెడిది. ఇందువలన ఈమెకు నలునియందున్నటువంటి రాగాతిశయము వెల్లడియగుచున్నది. ఇదియును శ్రవణాను రాగమునకుదాహరణము.

శ్లో॥ స్మరాత్పరాసోరనిమేషలోచనాత్
బిభేమి తద్భిన్నముదాహరేతి సా।
జనేన యూనస్తుస్నవతా తదాస్పదే
నిదర్శనం నైషధమభ్యషేచయత్॥ 3౬

ప॥ వి॥ స్మరాత్। పరాసోఃl అనిమేషలోచనాత్। బిభేమి। తద్భిన్నమ్। ఉదాహర। ఇతి। సా। జనేన। యూనఃl స్తువతా। తదాస్పదే। నిదర్శనం। నైషధమ్। అభ్యషేచయత్।

టీ॥ పరాసోఃl = మరణించిన (కావుననే) అనిమేషలోచనాత్ = నిశ్చల నేత్రములు గలిగిన. స్మరాత్ = మన్మథదేవుని నుండి. బిభేమి = భయ పడుచున్నాను. తద్భిన్నం = అతనికంటె భిన్నమైన వానిని. ఉదాహర = చెప్పుము ఇతి = ఇట్లు. సా = ఆదమయంతి. యూనఃl = యువకులను, స్తువతా = స్తుతిచేసెడి. జనేన = జనముచే. తదాస్పదే = ఆమన్మథుని స్థానమునందు. నిదర్శనం = దృష్టాంతముగ. నైషధం = నిషధదేశపు రాజైన నలుని. అభ్యషేచయత్ = అభిషేకము చేయించెను.

మన్మథుని స్థానమున అతనికి సాటియైన నలుని కభిషేకము జేయుటను దమయంతి హర్షముతో వినుచున్నది. కావున నిచ్చట గూడ రాగాతిశయోక్తి.

సమాసములు :

(1) పరాసోఃl- పరాఃl అసవఃl యస్య సఃl పరాసుఃl తస్మాత్ = పరాసోఃl
(2) అనిమేషలోచనాత్:- అవిద్యమానాఃl నిమేషాఃl యయోస్తే అని

మేషే అనిమేషే లోచనే యస్యసః అనిమేషలోచనః తస్మాత్ = అనిమేషలోచనాత్.

(3) నైషధం:- నిషధానాం, రాజా, నైషధః తమ్ = నైషధమ్.

(4) తదాస్పదే:- తస్య ఆస్పదం. తదాస్పదం, తస్మిన్ తదాస్పదే.

భావము :-

మన్మథుడు చిరకాలమందగాంద్రకు సమానముగా నుండెను. కాని యతడు శివుని తృతీయ నేత్రముచే దగ్ధుడై ప్రాణములు గోల్పోయి కనులను మూయకయుండెను. నుఱియు నాతడు దేవజాతికి జెందుటవలనను జెప్పపాట్లు లేనందువలన కనులను దెఱచియేయుండుట సంభవించినది. అట్లు ప్రాణములు గోల్పోయి వికృతముగ గన్నులు దెఱచి ప్రేక్షకులకు భయముగొల్పు మన్మథుని యందగాంద్రకుదృష్టాంతముగ జెప్పుటకంటె నతనికంటె భిన్నమైన వానిని దృష్టాంతముగ ఱెట్టదలచినదై దమయంతి; దృష్టాంతముగ నుంచ దగిన యువకులను గొందఱిని బొగడుచున్న జనముచే నందగాంద్రకు నలుడు దృష్టాంతముగా నుండనర్హుడనిచెప్పి నలుని, నా స్థానమం దభిషిక్తునిగావింప జేసెను. అనగా నలుడు మన్మథుని మించిన సౌందర్యముగలవాడని యాగమము.

శ్లో॥ నలస్యదృష్టా నిషధాగతా గుణాన్
మిషేణ దూతద్విజవంది చారణా।
నిపీయ తత్కీర్తికథా మథానయా
చిరాయ తస్మేఽభిమనాయమానయా॥ ౩౯

ప॥ వి॥ నలస్య। వృష్టాః। నిషధాగతాః। గుణాన్। మిషేణ। దూతద్విజవంది చారణాః। నిపీయ। తత్కీర్తి కథామ్। అథ। అనయా। చిరాయ। తస్మై। అభిమనాయమానయా।

టీక॥ నిషధాగతాః = నిషధదేశమునుండి వచ్చిన దూత...చారణాః, దూత = సమాచారము తెచ్చువారును, ద్విజ = బ్రాహ్మణులును, వంది = స్తుతి పాఠకులును, చారణాః = దేశద్రిమ్మరులు. మిషేణ = ఏదియోయొక

సాకుతో. నలస్య = నలుని యొక్క, గుణాన్ = గుణములను గుఱించి, పృష్టాః = అడుగఁబడినవాఁ. అథ = పిదప. అనయా = ఈదమయం తిచే. తత్కీర్తికథాం = కీర్తియొక్క కథను. నిపీయ = విని చిరాయ = చాలకాలమువరకు అభిమనాయమానయా = సంతోషించినదిగ. తస్థే = ఉండుట.

ఇచ్చట దూతాదులవలన నాయక గుణకీర్తన రూపమైన ప్రలాప మనెడి భావము వర్ణితము.

సమాసములు :

(1) నిషధాగతాః- నిషధేభ్యః ఆగతాః, నిషధాగతాః

(2) దూత...చారణాః- దూతాశ్చ, ద్విజాశ్చ, వందినశ్చ చారణాశ్చ దూతద్విజవందిచారణాః

(3) తత్కీర్తికథాం- తస్య కీర్తిః తత్కీర్తిః, తత్కీర్తేః కథా తత్కీర్తి కథా, తాం, తత్కీర్తికథాం.

(4) అభిమనాయ మానయా:- అభిమనాః, భవతీతి, అభిమనాయమానా, తయా, అభిమనాయమానయా.

భావము:

నిషధదేశము నుండి వచ్చిన దూతలను, బ్రాహ్మణులను స్తుతిపాఠకులను దేశద్రిమ్మరులను నేదియోయొక సాకుతో నలుని గుణములను గుఱించి ప్రశ్నింపగ; వారు చెప్పెడి నలుని కీర్తి కథనువిని చాలకాలము వరకును దమయంతి ప్రహృష్ట హృదయురాలుగ నుండినది.

శ్లో॥ ప్రియం ప్రియాం చ త్రిజగజ్జయిశ్రియౌ
లిఖాధిలీలాగృహభిత్తి కావపి।
ఇతి స్మ సా కారువరేణ లేఖితం
నలస్య చ స్వస్య చ సఖ్యమీక్షతే॥ ౩౮

పా॥ వి॥ ప్రియం। ప్రియాం। చ। త్రిజగజ్జయశ్రియౌ। లిఖ। అధిలీలాగృహభిత్తి। కౌ। అపి। ఇతి। స్మ। సా। కారువరేణ। లేఖితం। నలస్య। చ। స్వస్య। చ। సఖ్యమ్। ఈక్షతే।

టీక॥ సా = ఆదమయన్తి, త్రిజగజ్జయశ్రియౌ = త్రిజగత్ = మూడులోకము లను, జయి = జయించెడి, శ్రియౌ = శోభగల్గిన. కౌఅపి = ఎవరినైనను. ప్రియం = ప్రియుని, ప్రియాం = ప్రియురాలిని, అనగా నాయికా నాయకులను, అధిలీలా గృహభిత్తి = కేశీగృహముయొక్క గోడపై, లిఖ = వ్రాయుము, ఇతి = అని (నియమించి) కారువరేణ = శిల్పి శ్రేష్ఠునిచే, లేఖితం = వ్రాయింపబడిన, నలస్య చ = నలునకును, స్వస్య చ = తనకును. సఖ్యం = సాహచర్యమును, ఈక్షతే = చూచు చున్నది.

ఇచ్చట చిత్రాదులవలన గుణకీర్తన రూపమైన ప్రలాపమును రత్యనుభావము.

సమాసము:-

త్రిజగజ్జయిశ్రియౌ:- త్రీణి జగన్తి సమాహృతాని త్రిజగత్। త్రిజగతః జయినీ = త్రిజగజ్జయినీ = త్రిజగజ్జయినీ-శ్రీః యయోస్తౌ = త్రిజగజ్జయి శ్రియౌ.

అధిలీలాగృహభిత్తి:-లీలాయాః గృహం = లీలాగృహం లీలాగృహస్య భిత్తిః లీలాగృహభిత్తిః లీలాగృహభిత్తేః అధి లీలాగృహభిత్తి.

కౌ: కా చ కశ్చ = కౌ.

భావము :

ఆ దమయంతి, చిత్రకారుని పిలచి ముల్లోకములను జయించెడి సౌందర్యముగల నాయికా నాయకులను తననివాస గృహము యొక్క గోడపై వ్రాయు మనిచెప్పి, చిత్రకారుడు దానిని వ్రాసిన పిదప నాప్రియా ప్రియులలో నలదమ యన్తుల సాఖ్యత్ సాహచర్యమును భావనచేయుచు కాలము గడపుచుండినది.

శ్లో॥ మనోరథేన స్వపతీకృతం నలం
నిశి క్వ సా స్మ స్వపతీ న పశ్యతి ।
అదృష్టమప్యర్థమదృష్టవైభవాత్
కరోతి సుప్తిర్జనదర్శనాతిథిమ్ ॥ ౩౯

ప॥ వి॥ మనోరథేన। స్వపతీకృతం। నలం। నిశి। క్వ। సా। స్మ। స్వపతీ। న। పశ్యతి। అదృష్టమ్। అపి। అర్థమ్—అదృష్టవైభవాత్। కరోతి। సుప్తిః। జనదర్శనాతిథిమ్॥

టీక ॥ సా = ఆ దమయన్తి. మనోరథేన = సంకల్పముచే. స్వపతీకృతం = తన భర్తగజేయఁబడిన. నలం = నలుని. క్వ నిశి = ఏరాత్రియందు. స్వపతీ = నిద్రించుచు, న పశ్యతిస్మ = చూచుటలేదు. సుప్తిః = నిదుర. అదృష్టం = ముందెన్నఁడుచూడఁబడని. అర్థమపి = వస్తువునుగూడ అదృష్టవైభవాత్ = ధర్మా ధర్మములశక్తిచే. జనదర్శనాతిథిం = జనులదృష్టిగోచరమును. కరోతి = చేయుచున్నది.

ఇచ్చట నలుని స్వప్నమున చూచుటయను విశేషార్థము. "నిద్ర, ముందుఁజూడఁబడని విషయములను ధర్మా ధర్మముల సామర్థ్యముచేకను బలుచునను సామాన్యార్థముచే సమర్థింపఁబడుటవలన నర్థాన్తరన్యాసము.

సమాసములు :

స్వపతీకృతం : అపతిః పతిః సంపద్యమానః కృతః పతీకృతః. = స్వస్యాః పతీకృతః = స్వపతీకృతః తం = స్వపతీకృతం

అదృష్టవైభవాత్ : అదృష్టయోః వైభవం అదృష్టవైభవం తస్మాత్ అదృష్టవైభవాత్.

జనదర్శనాతిథిమ్ : జనానాం దర్శనం = జనదర్శనం. జనదర్శనస్య అతిథిః = జనదర్శనాతిథిః తం.

భావము :

ఆ దమయన్తి తన సంకల్పముచే భర్తగా చేసుకొనఁబడిన ఆనలుని నిద్రించుచును స్వప్నమున చూడగలిగినది ఏల యనగా నిదుర ధర్మా ధర్మ

ముల వహిమవలన ముందెన్నడును చూడని విషయములను దృష్టిపథమునకు స్వప్నమునందు తేగలదు. కావున దమయన్తి నలుని ముందెన్నడును, జూడక యున్నను, తన యదృష్టబలమువలన నిదురయందు జూడగల్గినది.

శ్లో॥ నిమీలితాదక్షియుగాచ్చ నిద్రయా
హ్యాదో=పి బాహ్యేంద్రియమౌనముద్రితాత్ ।
అదర్శి సంగోప్య కదాప్యవీక్షితో
రహస్యమస్యాస్స మహన్మహీపతిః ॥ ౪౦

ప॥ వి॥ నిమీలితాత్। అక్షియుగాత్। చ। నిద్రయా। హ్యాదోః। అపి। బాహ్యేం
ద్రియమౌనముద్రితాత్। అదర్శి। సంగోప్య। కదా। అపి। అవీక్షితః।
రహస్యమ్। అస్యాః। సః। మహత్। మహీపతిః॥

టీక ॥ నిద్రయా = నిద్రచే. నిమీలితాత్ = ముకుళితమయిన అక్షియుగాచ్చ = కనుఁజంటనుండియు. బాహ్యేంద్రియమౌనముద్రితాత్ = బాహ్యేంద్రియ = కన్నుమున్నగు, బాహ్యేంద్రియములయొక్క. మౌన = వ్యాపార రాహిత్యముచే. ముద్రితాత్ = నిరోధింపఁబడిన మనసఃఅపి = హృదయమునుండియు. సంగోప్య = మఱుగుఁబఱచి. కదా = పి = ఎప్పుడును. అవీక్షితః = చూడఁబడని. మహత్ = గొప్పదైన. రహస్యం = మిక్కిలి గోప్యమైనవస్తువగు. సః = ఆ మహీపతిః = నలమహారాజు. అస్యాః = ఈ దమయన్తిక. అదర్శి = చూపఁబడెను.

సమాసములు :

అక్షియుగాత్ : అక్ష్ణోఃయుగం = అక్షియుగం, తస్మాత్ = అక్షియుగాత్.
బాహ్యేంద్రియమౌనముద్రితాత్ : బహిఃభవాని = బాహ్యాని బాహ్యాని చ తాని. ఇంద్రియాణి చ = బాహ్యేంద్రియాణి బాహ్యేంద్రియాణాం మౌనం బాహ్యేంద్రియమౌనం మౌనేన ముద్రితం = బా-ముద్రితం తస్మాత్ బాహ్యేంద్రియమౌనముద్రితాత్.

అవీక్షితః : న-వీక్షితః = అవీక్షితః

మహీపతిః ; మహ్యాఃపతిః మహీపతిః

భావము :

నిద్రచే కనులు మూయఁబడి యుండగా చక్షురాది బాహ్యేంద్రియములు వ్యాపారమునుండి తొలగుటచే మనస్సు నిరుద్ధముకాగా నెప్పుడును చూడఁబడని మిక్కిలి గోప్యమయిన నలుఁడను రహస్యవస్తువు ఈ దమయంతికి చూపఁబడెను. చక్షురాది బాహ్యేంద్రియములకును, మనస్సునకును తెలియకయే నిద్ర అతి రహస్య వస్తువైన నలుని దమయంతికి చూపెను. ఏవిధముగా నొక చెలికత్తె యొకనాయికకు నొక నాయకుని రహస్యముగా చూపునో, అట్లే నిద్రయను చెలికత్తె నలుని దమయంతికి రహస్యముగఁగనుఁబఱచెనని తాత్పర్యము.

శ్లో ॥ అహో అహోభిర్మహిమా హిమాగమే
ప్యభిప్రపేదే ప్రతి తాం స్మరార్దితామ్ ।
తపర్తుపూర్తావపి మేదసాం భరాః
విభావరీభిర్బిభరాంబభూవిరే ॥ ౪౧

పః వి॥ అహో। అహోభిః। మహిమా। హిమాగమే। అపి। అభిప్రపేదే। ప్రతి। తాం। స్మరార్దితాం। తపర్తుపూర్తౌ। అపి। మేదసాం। భరాః। విభావరీభిః। బిభరాంబభూవిరే॥

టీ ॥ హిమాగమే = పి = హేమన్తమందును, స్మరార్దితాం = స్మర = మన్మథునిచే అర్దితాం = పీడింపఁబడిన. తాంప్రతి = దమయంతినిగుఱించి. అహోభిః = దినములచే. మహిమా = అభివృద్ధి. అభిప్రపేదే = పొందఁబడినది. తథా = అట్లే తపర్తుపూర్తౌఅపి = గ్రీష్మఋతువుయొక్క యవసానమందును విభావరీభిః = రాత్రులచే. మేదసాం = మాంసముల యొక్క. భరాః = రాసులు, అనగా రాత్రికాలపు పెరుగుదల. బిభరాంబ భూవిరే = భరింపఁబడినవి. అహో = ఆశ్చర్యము.

హేమన్తమందు పగళ్ళు తక్కువగను, రాత్రు లెక్కువగను నుండును. అట్లే గ్రీష్మఋతువునందు పగళ్ళెక్కువగను రాత్రులు తక్కువగను నుండును. ఇచ్చట దానికి విరుద్ధముగ చెప్పుటవలన నాశ్చర్యము. విరహుల దృష్టిలో నీవైపరీత్యము కనఁబడును కాన విరోధపరిహారము.

సమాసము :

హిమాగమే ; హిమస్య ఆగమః = హిమాగమః = తస్మిత్ హిమాగమే.
స్మరార్దితాం : స్మరేణ అర్దితా స్మరార్దితా తాం స్మరార్దితామ్.
తపర్తుపూర్తౌ : తపర్తోః పూర్తిః తపర్తుపూర్తిః తస్యాం తపర్తు పూరౌ ॥

భావము :

కామపీడితు రాలగు దమయన్తికి హేమన్తము నందు పగళ్ళు పొడుగై నవి. గ్రీష్మఋతువు నందు రాత్రులు దీర్ఘములైనవి. వస్తుస్థితిలో హేమంత మున పగళ్ళు తక్కువగను గ్రీష్మఋతువు నందు పగళ్ళు హెచ్చుగను నుండును. కాని కామార్తయగు దమయన్తికి నిరంతరము చింతా జాగరముచే నివి విపరీ తములైనవి.

శ్లో॥ స్వకాంతి కీర్తివ్రజ మౌక్తికప్రజాః
శ్రయంత మన్తర్ఘట నాగుణశ్రియమ్ ।
కదాచిదస్యా యువధైర్య లోపినం
నలోఽపి లోకాదశృణోద్గుణోత్కరమ్ ॥ ౪౨

పా॥వి॥ స్వకాంతి కీర్తివ్రజ మౌక్తికప్రజాః। శ్రయంతం। అన్తర్ఘట నాగుణ శ్రియం। కదాచిత్। అస్యాః। యువ ధైర్య లోపినం। నలః। అపి। లోకాత్। అశృణోత్। గుణోత్కరమ్।

టీక॥ నలోఽపి = నలుడును, స్వ . . .ప్రజాః, స్వ = తనదైన, కాంతి = సౌందర్యముచే నేర్పడిన, కీర్తి = కీర్తుల యొక్క, వ్రజ = సమూహ మనెడి. మౌక్తికప్రజాః = ముత్తెపు హారమునకు. అంతః = లోపల. ఘటనా = కూర్పున కుపయుక్తమైన. గుణశ్రియం — దారముయొక్క శోభను. శ్రయంతం = పొందు చున్నదియు, యువధైర్య లోపినం = యువకుల ధైర్యమును హరించెడి. అస్యాః = ఈ దమయంతియొక్క, గుణోత్కరం = సౌందర్యాది గుణ సమూహమును, కదాచిత్ = ఒకప్పుడు, లోకాత్ = ఆ గంతుక జనమువలన, అశృణోత్ = వినెను,

ఇచ్చట కీర్తివ్రజమును, ముత్తెములగను, దమయన్తి గుణ సమూహమును ముత్తెపు సరములనుఁ గట్టెడి దారముగను, రూపించుట వలన రూపకాలంకారము.

సమాసములు :

స్వ....వ్రజః, స్వస్య కాంతి :- స్వకాంతిః. కీర్తేః వ్రజః కీర్తివ్రజః స్వకాంతేః కీర్తివ్రజః,స్వ కాంతి కీర్తివ్రజః మౌక్తికానాం వ్రక్, మౌక్తిక వ్రక్, స్వకాంతి కీర్తివ్రజ ఏవమౌక్తికవ్రక్, స్వకాంతికీర్తివ్రజ మౌక్తికవ్రక్,తస్యాః స్వ....వ్రజః

అంతర్ఘటనానురూపమ్:- అంతః-ఘటనా అంతర్ఘటనా, అంతర్ఘటనాయాః, గుణః అంతః- --గుణః గుణస్య శ్రీః, అంతర్ఘటనా గుణశ్రీః తాం అంతః-శ్రియమ్

యువధైర్యలోపినం:- యూనాం- ధైర్యం = యువధైర్యం, యువధైర్యస్యలోపీ = యువధైర్యలోపీ, తం = యువధైర్య లోపినం

గుణోత్కరం;- గుణానాం-ఉత్కరః గుణోత్కరః, తం, గుణోత్కరం

భావము :

ఈ శ్లోకమందు నలునకేర్పడిన శ్రవణాను రాగమును కవి వర్ణించుచున్నాడు. నలుఁడును తన సౌందర్యము వలన సంపాదితమగు కీర్తి పుంజమనెడి ముత్తెపు సరమునుఁ గూర్చుట కుపయుక్తమగు సూత్ర సమూహముగా నయి నదియు, యువకుల ధైర్యము హరించు నదియునగు దమయంతి గుణరాశిని, యాదృచ్ఛికముగ తన కడకు వచ్చెడి జనము వలన నొకప్పుడు వినెను-అనగా నలుని సౌందర్యము వలని కీర్తిరాశి ముత్తెములు కాగా, దమయంతి గుణములు దారములై యా ముత్తెములను సరములుగా కూర్చుట కుపయుక్తము లైనవి.

శ్లో॥ తమేవలబ్ధ్వాఽవసరం తతః స్మరః
శరీరశోభా జయజాత మత్సరః ॥
అమోఘశక్త్యా నిజయేవ మూర్తయా
తయా వినిర్జేతుమియేష నైషధమ్ ॥ ౪౩

పా॥ వి॥ తమ్ । ఏవ । లబ్ధ్వా । అపసరం । తతః । స్మరః । శరీర శోభాజయ జాత మత్సరః । అమోఘ శక్త్యా । నిజయా । ఇవ । మూర్తయా । తయా । వినిర్జేతుమ్ । ఇయేష । నైషధమ్.

టీక॥ తతః = ఆ దమయంతి గుణములను వినిన పిదప. శరీరశోభా జయ జాత మత్సరః. శరీరశోభా = దేహసౌందర్యము యొక్క. జయేన = జయముచే. జాతమత్సరః = ఉత్పన్నమగు. అసూయ కల్గిన. స్మరః = మన్మథుడు. తమేవ అవసరం = ఆయవకాశమునే. లబ్ధ్వా = పొంది. మూర్తయా = శరీరము దాల్చిన. నిజయా = తనదగు. అమోఘశక్త్యా ఇవ = కుంటువోని శక్తియో యనదగిన. తయా = ఆ దమయంతిచే. నైషధం = నలుని. వినిర్జేతుం = జయించుటకు ఇయేష - కోరెను.

ఇచ్చట దమయంతిని- తనయమోఘ శక్తియో యనినట్లు చెప్పుట వలన ఉత్ప్రేక్ష శత్రువు లెప్పుడును రంధ్రాన్వేషులు కాన మన్మథుడును నిట రంధ్రాన్వేషియై యవకాశము నుపయోగించు కొనుటకు నిచ్చగించెను.

సమాసములు :

శరీర శోభాజయ జాతమత్సరః :- శరీరస్య శోభా = శరీరశోభా; శరీర శోభయాః జయః, శరీర శోభాజయః, జయేన జాతః-జయజాతః, శరీర -జాతః మత్సరః యస్య సః = శరీర-మత్సరః

అమోఘశక్త్యా:- న మోఘా = అమోఘా, అమోఘా చ సా శక్తిశ్చ = అమోఘశక్తిః = తయా. అమోఘశక్త్యా.

నైషధమ్ :- నిషధానాం రాజా నైషధః, తం, నైషధం.

భావము :-

నలునకు దమయంతి యందు రాగోదయమిట వర్ణింపబడుచున్నది. నలుని సౌందర్యముపై నీర్ష్యవహించిన మన్మథుడు, దమయంతీ గుణ శ్రవణము నవకాశముగ జేసికొని, శరీరము దాల్చిన తన శక్తియో యని చెప్పదగిన యా దమయంతి యనెడి సాధనముతో నా నలుని జయించుట కిచ్చగించెను. అనగా నలునకు దమయంతిపై ననురాగముదృవిల్లినదని భావము.

శ్లో॥ అకారి తేన శ్రవణాతిథిర్గుణః
క్షమాభుజా భీమనృపాత్మజాశ్రయః ।
తదుచ్చధైర్యవ్యయసంహితేషుణా
స్మరేణ చ స్వాత్మశరాసనాశ్రయః ౪౪

ప॥ వి॥ అకారి । తేన । శ్రవణాతిథిః । గుణః । క్షమాభుజా । భీమనృపాత్మజా శ్రయః । తదుచ్చధైర్య వ్యయ సంహితేషుణా । స్మరేణ । చ । స్వాత్మ శరాసనాశ్రయః ।

టీ॥ తేన = ఆ. క్షమాభుజా = నలమహారాజుచే. భీమ నృపాత్మజాశ్రయః దమయంతి యే యాశ్రయముగా గల్గిన. గుణః = సౌందర్యాది గుణము. శ్రవణాతిథిః = శ్రవణ విషయముగ. అకారి = చేయబడినది. తదుచ్చ ధైర్య వ్యయ సంహితేషుణా. తత్ = ఆ నలునియొక్క. ఉచ్చధైర్య = ఉన్నత ధైర్యము యొక్క. వ్యయ = నాశనమునకై. సంహిత = సంధింపబడిన. ఇషుణా = బాణము కల్గిన. స్మరేణ చ = మన్మథుని చేతను. గుణః = అల్లెత్రాడు. స్వాత్మశరాస నాశ్రయః = స్వాత్మ = తనదగు. శరాసన = ధనుస్సు. ఆశ్రయః = ఆశ్రయము గలదిగ. అకారి = చేయబడినది.

ఇందు "దమయంతీ గుణమును నలుడు శ్రవణ విషయముగా జేసుకొనె"ను పూర్వ వాక్యార్థము; అల్లె త్రాటిని ధనస్సుపై నారో పించెనను నుత్తర వాక్యార్థమునకు హేతువై నందు వలన వాక్యార్థ హేతు కమగు కావ్య లింగాలంకారము.

సమాసములు :-

శ్రవణాతిథిః :- శ్రవణయోరతిథిః = శ్రవణాతిథిః.

భీమనృపాత్మ జాశ్రయః :- భీమ ఇతి నృపః = భీమనృపః. భీమనృపస్య ఆత్మజా = భీమనృపాత్మజా. భీమనృపాత్మ జాయాః ఆశ్రయః = భీమ.. శ్రయః

తదుచ్చధైర్యవ్యయ సంహితేషుణా :- ఉచ్చంచ తత్ ధైర్యం చ ఉచ్చ ధైర్యం. తస్య, ఉచ్చధైర్యం: తదుచ్చధైర్యం, ధైర్యస్య వ్యయః

తదుచ్ఛైర్యవ్యయః. వ్యయే సంహితః ఇషుః యేన సః తదుచ్చ..సంహితేషుః. తేన తదుచ్చ. . .సంహితేషుణా.

స్వాత్మశరాసనాశ్రయః :- స్వఏవ ఆత్మా స్వాత్మా. స్వాత్మనః శరాసనం. స్వాత్మశరాసనం. స్వాత్మశరాసనం ఆశ్రయః యస్య సః స్వాత్మశరాసనాశ్రయః

భావము :-

ఆ నలునిచే దమయంతి యందలి గుణము చెవికి తేబడగనే, నలుని ధైర్యమును నాశము చేయుటకై బాణ సంధానము చేసిన మన్మధునిచే గుణము (అల్లెత్రాడు) వింటిపై నారోపింపబడినది. అనగా దమ యంతి గుణములను నలుడు వినగనే యతనికి గొప్ప మన్మధోద్రేకము కల్గినదని యాశయము. అనగా దమయంతి యొక్క సౌందర్యాది గుణమును, నలుడు చెవికిదెచ్చుకొనగనే మన్మధుడును, తన వింటిపైకి నల్లెత్రాడను గుణమును దెచ్చెను.

శ్లో॥ అముష్య ధీరస్య జయాయ సాహసీ
తదా ఖలు జ్యాం విశిఖైస్సనాథయన్ ।
నిమజ్జయామాస యశాంసి సంశయే
స్మరస్త్రిలోకీ విజయార్జితాన్యపి॥ ౪౫

పద విభాగము॥ అముష్య । ధీరస్య । జయాయ । సాహసీ । తదా । ఖలు । జ్యాం । విశిఖైః । సనాథయన్ । నిమజ్జయామాస । యశాంసి । సంశయే । స్మరః । త్రిలోకీవిజయార్జితాని । అపి ।

టీక॥ స్మరః = మన్మథుడు. సాహసీ = సాహసముగలవాడై. ధీరస్య = ధీరుడయిన. అముష్య = ఈ నలుని యొక్క. జయాయ = జయమునకై. జ్యాం = అల్లెత్రాటిని విశిఖైః = బాణములతో. సనాథయన్ = సంధించుచు. తదా = ఆ సమయమున. త్రిలోకీవిజయార్జితాని = త్రిలోకీ = ముల్లోకములను. విజయ = జయించుటచేత. ఆర్జితాని = సంపాదింపబడిన. యశాంస్యపి = కీర్తులను సైతము. సంశయే = సందేహమందు. నిమజ్జయా మాస ఖలు = ముంచివైచెను.

అనుచితమగు కార్యములను తలపెట్టినప్పుడు కార్యము సిద్ధింపక పోవుటయేగాక మూలమునకే ముప్పువాటిల్లును. కావున నల్పవిజయము నకు సాహసించిన మన్మథుడు తాను ముల్లోకములను జయించుట పలన గల్గిన తన కీర్తులను సంశయమున ముంచుకొనుట సంభవించినది.

వాస్తవమున మన్మథునకు పై సంశయ సంబంధము లేక పోయి నను సంశయ సంబంధము చెప్పబడి నందు వలన సంబంధాతిశ యోక్తి.

సమాసములు:

సాహసీ సాహసం ఆస్య అస్తీతి = సాహసీ.
త్రిలోకీవిజయార్జితాని :- త్రయాణాం, లోకానాం సమాహారః త్రిలోకీ = త్రిలోక్యాః విజయః = త్రిలోకీవిజయః త్రిలోకీ విజయేన. ఆర్జితాని = త్రిలోకీవిజయార్జితాని. తాని త్రిలోకీవిజయార్జితాని.

భావము:

సాహసము గల్గిన మన్మథుడు జయింపనలవికాని నలుని జయించుటకై యముల్మలో నల్లె త్రాటిని గూర్చి తాను ముల్లోకములను జయించుటచే నార్జించిన యశస్సులన్నింటిని సంశయమున ముంచుకొనెను-అనగా నలుని జయించుటకు సాహసించి జయించలేని స్థితియందుబడి తన పూర్వ ప్రతిష్ఠను. నలుని జయింపగలనో లేదో యనెడి సంశయమున ముంచుకొనెను. అనగా జయింప లేక పోయెనని యాశయము.

శ్లో॥ అనేన భైమీం ఘటయిష్యతస్తథా
విధేరవంధ్యేచ్ఛతయా వ్యలాసి తత్ ।
అభేది తత్తాదృగనంగమార్గణైః
యదస్య పౌష్పైరపి ధైర్యకంచుకమ్॥ ౪౬

ప॥ వి॥ అనేన । భైమీం । ఘటయిష్యతః । తథా । విధేః । అవంధ్యేచ్ఛతయా । వ్యలాసి । తత్ । అభేది । తత్ । తాదృక్ । అనంగమార్గణైః । యత్, అస్య । పౌష్పైః । అపి । ధైర్యకంచుకం।

టీక॥ అనేన = ఈ నలునితో. భైమీ = దమయంతిని. ఘటయిష్యతః సంధాన పఱచెడి విధేః = బ్రహ్మకు. అవంధ్యేచ్ఛతయా = అవంధ్య = విఫలముకాని. ఇచ్ఛతయా = ఇచ్ఛకల్గి యుండుటచేత. తత్ = అది. తథా = ఆ విధముగా. వ్యలాసి = విలసించినది (ఏవిధముగానన). యత్ = ఎందు వలన. తత్ = ప్రసిద్ధ మయిన. తాదృక్ = అంతటి దుర్భేద్యమైన అస్య = ఈ నలునియొక్క. ధైర్యకంచుకం = ధైర్య. మనెడి కవచము పౌష్పైః = పుష్పమయములైన. అనంగమార్గణైరపి = మన్మథ బాణములచేతను. అనగా శరీరములేనివాడు ప్రయోగించిన బాణముల చేతను. అభేది = భేదింపఁ బడినది.

ఇచ్చట పుష్పములచే మన్మథుడు కవచమును భేదించుట విరోధము. అది విధి విలాసముచే నాభాపించుచున్నది గాన విరోధాభాసాలంకారము. ఆ విరోధాభాసము ధైర్య కంచుకమను రూపకముచే నుత్థాపిత ముగాన నారెంటికిని అంగాంగి భావ ప్రయుక్తమగు సంకరము.

సమాసములు :

భీమస్య అపత్యం స్త్రీ భైమీ. తాం, భైమీమ్.
అవంధ్యేచ్ఛకయా :- న వంధ్యా = అవంధ్యా-ఇచ్ఛా యస్య సః. అవంధ్యేచ్ఛస్య భావః అవంధ్యేచ్ఛతా. తయా = అవంధ్యేచ్ఛతయా.
అనంగమార్గణైః :- అనంగస్య మార్గణాః అనంగ మార్గణాః తైః
అనంగమార్గణైః-అవిద్యమానమ్, అంగం యస్య సః = అనంగ:.
అనంగస్య మార్గణాః, తైః, అనంగమార్గణైః-
పౌష్పైః :- పుష్పస్య వికారాః పౌష్పాః, తైః = పౌష్పైః
ధైర్యకంచుకమ్ :- ధీరస్య భావః ధైర్యం. ధైర్యమేవ కంచుకమ్ = ధైర్యకంచుకః = తం, ధైర్య కంచుకమ్

భావము :-

దైవ సహాయముండుట వలన నిట పువ్వు విలుతునికిఁ గూడ విజయుమని చెప్పబడినది. నలునితో దమయంతిని కలుపవలయుననెడి దైవసంకల్పముండుట వలన నంతటి దుర్భేద్యమగు నలుని ధైర్య కంచుకమును గూడ

మన్మథుడు తన పూల బాణముల తోడనే, భేదించి నలునికి దమయంతిపై రాగో దయము నేర్పఅచెను. పైవాను కూర్యమున్నప్పుడేది యసాధ్యమగును.

శ్లో॥ కిమన్యదద్యాపి యదస్త్రితాపితః
పితామహో వారిజమాశ్రయత్యహో।
స్మరం తనుచ్ఛాయతయా తమాత్మనః
శశాక శంకే న నలంఘితుం నలః॥ ౪౭

ప॥ వి॥ కిమ్ । అన్యత్ । అద్య । అపి । యదస్త్రతాపితః । పితామహః । వారిజం। ఆశ్రయతి । అహో । స్మరం । తనుచ్ఛాయతయా । తమ్ । ఆత్మనః । శశాక । శంకే । సః । న । లంఘితుం । నలః ।

టీక॥ అన్యత్ = మఱియొఁటి కిం = ఏమి ఉచ్యతే = చెప్పబడు చున్నది పితామహః = బ్రహ్మ. యదస్త్రతాపితః = యత్ = ఏ మన్మథునియొక్క అస్త్ర = బాణములతో. తాపితః = సంతాపము. బొందింప బడినవాడై. అద్యాఽపి = ఇప్పటికిని. వారిజం = తామరపూవును. ఆశ్రయతి = ఆశ్ర యించుచున్నాడు. అహో = ఆశ్చర్యము.తం = ఆ బ్రహ్మను సంతాప పఅచెడి. స్మరం = మన్మథుని. సః = ఆ. నలః = నలుడు. ఆత్మనః = తన యొక్క (నలుని యొక్క) తనుచ్ఛాయతయా = శరీరకాంతి వంటి కాంతి గల్గి యుండుటచేత (తన శరీరపు నీడగ నుండుటచేత) లంఘితుం = తిరస్కరించుటకును. (దాటుటకును) న శశాక = శక్తుడు కాలేదు. ఇతి = అని. శంకే = ఆలోచించుచున్నాను.

ఇచ్చట మన్మథుఁడు నలుని కాంతి వంటి కాంతి గలవాడని చెప్పు టచే మన్మథుని మించిన సౌందర్యము కలవాడని సూచికము. "తను చ్ఛాయతయా"- అని "శరీరపు నీడ యగుటచేత"నని యర్థము చెప్పు టచే తన శరీరపు నీడను తాను లంఘింపలేక పోయెననెడి యిరము సిద్ధమైనది లోకమున ఎవఁడును తన నీడను తాను లంఘింపలేఁడు. తాను ఎంతదవ్వు నడచినను తన నీడ వచ్చుచునే యుండును కాని యా నీడను దాటి పోలేడు. మన్మథువి నలుని నీడగఁ జెప్పుట వలన నతనిని నలుఁడు లంఘింపలేక పోయెననెడి సారస్యమిట సిద్ధించుచున్నది. ఇచ్చట మన్మథు నతిక్రమించుటకు బ్రహ్మగూడ సమర్థుడు కానప్పుడు

నలుఁడెట్లు సమర్థుఁడగునను నర్థము సిద్ధించుట వలన నర్థాపత్త్యలంకా రము. తనుచ్ఛాయలకు రెంటికిని ఔపమ్యముఁ జెప్పుటవలన నుపమాలం కారము. ఈ ఛాయలకు రెంటికి న భేదాధ్యవ సాయముఁ జేయుట వలన నతిశయోక్త్యలంకారము. ఈ మూడలంకారములను నాధారముగఁ జేసి కొని, లంఘింప శక్యము కానందులకు తను చ్ఛాయత్వమును హేతు వుగఁ జెప్పుట వలఁ నుత్ప్రేక్ష. 'శంకే' యను వ్యంజితమునుఁ బ్రయో గించుట వలన నది వాచ్యము ఈ యుత్ప్రేక్ష పై మూటితోఁడన సంకీ ర్ణము గాన వీని కన్నింటికినిఁట సంకరము.

సమాసములు :

యదస్త్రు తాపితః యస్య అస్త్రాణి, యదస్త్రాణి యదస్త్రైః తాపితః = యదస్త్రతాపితః

తనుచ్ఛాయతయా :. తనోఃఛాయేవ ఛాయా యస్య సః = తనుచ్ఛాయః, తనుచ్ఛాయస్య భావః = తనుచ్ఛాయతా, తయా = తనుచ్ఛాయ తయా, లేదా

తనోఃఛాయా = తనుచ్ఛాయమ్. తనుచ్ఛాయస్య భావః = తనుచ్ఛాయతా తయా తనుచ్ఛాయతయా

భావము :- ఇఁక నేమి చెప్పగలము-బ్రహ్మయు నా మన్మథుని బాణము లచేఁ దావమునొంది యిప్పటికిని (జలజమైన) పద్మము నాశ్రయించు చున్నాఁడు. ఆట్లు బ్రహ్మనుఁదపింపఁ జేసిన మన్మథుఁడు తన శరీర చ్ఛాయగ నుండుటచే నఁలుడ తనిని లంఘింప లేక యుండెను. శరీర చ్ఛాయగ నుండుట యనగా శరీరముయొక్క నీడగ నుండుట కాన తన శరీరపు నీడను తా నెన్నటికిని దాటలేడు. గదా. శరీర చ్ఛాయ నుండుట యనగా శరీర సౌందర్యము వంటి సౌందర్యము గల్గి యుండుట యను నర్థాంతరము నందును నిట్లే సమన్వయము.

శ్లో॥ ఉరోభువా కుంభయుగేన జృంభితం
నవోపహారేణ వయస్కృతేనచ।
త్రపాసరిద్దుర్గమపి ప్రతీర్యసా
నలస్య తన్వీ హృదయం దివేశ యత్ ౪౯

ప॥ వి॥ ఉరోభువా।కుంభయుగేన।జృంభితం।నవోపహారేణ-వయస్కృతేన। కిం। త్రపాస రిద్దుర్గం। అపి। ప్రతీక్ష్య। సా। సలక్ష్య। తన్వీ। హృదయం। వివేశ। యత్.

టీక॥ సా = ఆ భీమబాజసుతయగు తన్వీ = సుందరియైన దమయంతి త్రపాసరి దుర్గమపి = త్రపాసరిత్ = లజ్జరూపమైనది యను. దుర్గం = దుర్గమును. ప్రతీక్ష్య = = దాటి. నలక్ష్య = నలునియొక్క హృదయం = మనస్సును. వివేశ ఇతి యత్ = ప్రవేశించెననునది ఏది కలదో, అది. వయస్కృతేన = వయస్సుచే జేయబడిన. నవోపహారేణ = నూతనముగ నిర్మిత సుగు. ఉరోభువా = తొమ్మున జృంభించిన. కుంభయుగేన = కుచ కుంభముల జంటచే. జృంభితం కిం = విజృంభణమా ఏమి.

ఇచ్చట ఉపమేయములగు కుచములను ఉదాహరింపక కుంభ యుగముతో వానికి నభేదాధ్యవసాయముఁ జేయుట వలన నతిశయోక్తి, "జృంభణమా ఏమి" అను నెడ ఉత్ప్రేక్ష దానికి పైనఁ జెప్పిన యతిస యోక్తి మూలము. ఈ రెంటికిని సంకరము.

దమయంతి యొక్క కుచకుంభముల విభ్రమమును వినుట వలన నలుఁడు సిగ్గును వదలి యామెయందు తనచిత్తమును లగ్నము జేసెనని చెప్పుటచే నిట మనస్సంగమమను మన్మథావస్థ చెప్పబడినది.

సమాసములు :

ఉరోభువా :- ఉరసి భవతీతి ఉరోభు తేన ఉరోభువా.

కుంభయుగేన :- కుంభయోః యుగం, కుంభయుగం. తేన కుంభయుగేన.

నవోపహారేణ :- నవశ్చాసౌ, ఉపహారశ్చ, నవోపహారః తేనః నవోప హారేణ.

వయస్కృతేన :- వయసా కృతః, వయస్కృతః, తేన వయస్కృతేన.

త్రపాసరిద్దుర్గమ్ :- త్రపైవ సరిత్ = త్రపాసరిత్. త్రపాసరి దేవదుర్గం = త్రపాసరిద్దుర్గం = త్రపాసరిద్దుర్గం. తత్, త్రపా...దుర్గమ్

భావము :-

దమయంతి నలుని లజ్జయనెడి యగాధమగు నదీ దుర్గమును గూడ నధిగమించి యతని హృదయమును. సులభముగ ప్రవేశించినదను విషయము సాధారణమయినదిగాదు. అది యౌవనముచే నూతన నిర్మాణము నొంది తొమ్మ్మినందావిర్భవించిన కుంభముల జంట యొక్క విజృంభణమువలన నేర్పడిన విజయమేగాని మఱొండుగాదు. కుండలను కట్టుకొని నదీప్రవాహములను సులభముగా తరించునట్లు దమయంతి తనతొమ్మ్మినందు యౌవనముచే నూతనముగా నేర్పడిన కుండలవంటి స్తనముల జంటను నాధారముగావించికొని నలుని సిగ్గనెడి నదీదుర్గమునుదాటి యాతని హృదయరాజ్యమును పట్టుకొనినది. నలుడింత కాలము లజ్జాధీనుడై యుండెను. ఇప్పుడు లజ్జనుగూడ సడలింపజేసికొని దమయంతిని తనహృదయమందిడుకొనెను-ఆమెయొక్క కుచకుంభముల విలాసమును వినగనే యతనికి ఆమె యందనురక్తి వర్ధిల్లి యాతని చిత్తమామెయందు నిరంతర మాసక్తమైయుండెను.

శ్లో॥ అపహ్నువానస్య జనాయ యన్నిజా
మధీరతామస్య కృతం మనోభువా ।
అబోధి తజ్జాగరదుఃఖ సాక్షిణీ
నిశా చ శయ్యా చ శశాంకకోమలా ॥ ౪౯

ప॥ వి॥ అపహ్నువానస్య। జనాయ। యత్। నిజామ్। అధీరతామ్। అస్య। కృతం, మనోభువా। అబోధి। తత్। జాగరదుఃఖసాక్షిణీ। నిశా। చ। శయ్యా। చ। శశాంకకోమలా.

టీ॥ నిజాం = తనదైన. అధీరతాం = చాపల్యమున జనాయ = ప్రజలకొఱకు అపహ్నువానస్య = మఱుగుపఱుచుచున్న. అస్య = ఈ నలునికి. మనోభువా = మన్మథునిచే. కృతం = చేయబడిన. జాగరణప్రలాపాదికమేదిగలదో. తత్ = దానినంతటిని. జాగరదుఃఖసాక్షిణీ = ఆనలుని జాగరణదుఃఖములను నేరుగ చూచుచున్న శశాంకకోమలా = చంద్రునిచే మృదువైన, నిశా = రాత్రియు. శశాంకకోమలా = చంద్రునివలె మృదువైన, శయ్యా చ = పడకయు. అబోధి = తెలిసికొనినది

రాత్రులలో పడకయందు మేల్కొనియుండుటవలన రాత్రియు, పడకయు. నాతని జాగరణ దుఃఖమునకు సాక్షిత్వమును వహించినవి. ఇందునలన ఇతనికి దమయంతిపై గల్గిన యుత్కటానురాగము ద్యోతితము.

సమాసములు:

అధీరతామ్: ధీరస్య భావః ధీరతా నధీరతా = అధీరతా = తామ్. అధీరతామ్.
జాగరదుఃఖసాక్షిణీ: జాగరస్య = దుఃఖమ్ = జాగరదుఃఖమ్ జాగర దుఃఖస్య సాక్షిణీ = జాగరదుఃఖసాక్షిణీ

భావము:

నలుడు దమయంతి విషయమున మన్మథుని వలన తనకుగల్గిన చాపల్యమును జనులకుదెలియనట్లు మఱుగుపఱచుకొను చున్నను, రాత్రులయందు సెజ్జపైబరుండి నపుడా చాపల్యము మిక్కుటమగుట వలన దానిని రాత్రియు. శయ్యయ చక్కగ గమనించి తెలుసుకొనగల్గినది. ప్రకృతి గంభీరుడగు నలుడు తనకు మన్మథుని వలన కల్గిన సకల వికారము జనములకు తెలియనీయక గుప్తముచేయగల్గెననియు నచేతనములగు నిశయు శయ్యయు దెలిసుకొనగల్గి యుండెననియు కవితాత్పర్యము. ఇందు నలుని గాంభీర్యము సాటిలేనిదని సిద్ధించు చున్నది.

శ్లో॥ స్మరోపతప్తోపి భృశం న స ప్రభుః
విదర్భరాజం తనయామయాచత।
త్యజంత్యసూఞ్శర్మ చ మానినో వరం
త్యజంతి నత్వేకమయాచితవ్రతమ్॥ ౫౦

ప॥ వి॥ స్మరోపతప్తః। అపి। భృశం। నః। సః। ప్రభుః। విదర్భరాజం। తనయామ్ అయాచత। త్యజంతి। అసూన్। శర్మ। చ। మానినః। వరం। త్యజంతి। న। తు। ఏకమ్। అయాచితవ్రతమ్.

టీక॥ ప్రభుః = ప్రభువును. సమర్థుడునైన. సః = అనలుడు. భృశం = మిక్కిలి. స్మరోపతప్తోపి = మన్మథువిచే బాధింపబడి నప్పటికిని.

విదర్భరాజం = భీమరాజును తసయాం = కుమా ర్తెయైన దమయంతిని గూర్చి. నా = యాచతి = యాచింపలేదు. తాథా హి = అదియెట్లన. మానినః = మానవంతులు అసూన్ = ప్రాణములు కర్మ చ = సుఖమును. త్యజంతి = వదలిపెట్టుచున్నారు. వరం = శ్రేష్ఠమయిన. ఏకం = సాటిలేని. అయాచితవ్రతంతు ఒకరిని యాచించరాదను వ్రతమును న త్యజంతి = విడువరు.

మానవంతులకు యాచన, కంటె ప్రాణత్యాగమే శ్రేష్ఠమయినది. కావుననే నలుఁడు దమయంతికై. భీమరాజును యాచించలేదు. నలుడు దమయంతిని యాచించ లేదను "విశేషార్థమును" మానవంతులు ప్రాణమును సైతము వదలెదరుగాని దానికంటెను శ్రేష్ఠమయిన అయాచిత వ్రతమును వదలరను సామాన్యముచే సమర్థించుట వలన. సామాన్యార్థముచే విశేషార్థ సమర్థన రూపమగు నర్థాంతరన్యాసాలంకారము.

సమాసము:-

స్మరోపతప్తః : స్మరేణ = ఉపతప్తః స్మరోపతప్తః.
విదర్భరాజం: విదర్భాణాం రాజా విదర్భరాజః తం విదర్భరాజమ్
అయాచితవ్రతమ్: అవిద్యమానం యాచితం యస్మిక్ తత్. అయాచితమ్. అయాచితం చ తత్ వ్రతం చ = అయాచితవ్రతమ్.

భావము:

నలుడెంత మన్మథుని వలన సంతాపము పొందినను ప్రభువైన తాను విదర్భరాజగు భీముని తనకుమా ర్తె నీయమని యాచించలేదు. మానవంతులు ప్రాణమునైన వదలెదరుగాని "యొకరిని యాచించరాదను" నయాచిత వ్రతమును మాత్రము వదలి పెట్టరు. నలుడును దమయంతికై యాచింపక తన యయాచిత వ్రతమును నిలుపుకొనెను.

శ్లో॥ మృషావిషాదాభినయాదయం క్వచి
జ్జుగోప నిశ్వాసతతిం వియోగజామ్।
విలేపనస్యాధిశచంద్రభాగతా
విభావనాచ్చాపలలాప పాండుతామ్॥ 51

ప॥ వి॥ మృషావిషాదాభినయాత్ । అయం । క్వచిత్ । జుగోప, నిశ్వాసతతిం । వియోగజామ్ । విలేపనస్య । అధికచంద్రభాగతావిభావనాత్ । చ । అపల లాప । పాండుతామ్ ।

టీక॥ అయం = ఈ నలుడు. వియోగజామ్ = దమయంతి వియోగమువలనఁ గల్గిన. నిశ్వాసతతిమ్ = నిట్టూర్పుల సమూహమును, క్వచిత్ = ఏదియో యొక విషయమునందు. మృషావిషాదాభినయాత్ = మృషావిషాద = అసత్యపుదుఃఖనుయొక్క, అభినయమువలన. జుగోప = కప్పిపుచ్చెను. పాండుతాం = (వియోగము దుఃఖముచే శరీరమందేర్పడిన) తెల్లఁదన మును. విలేపనస్య = చందనాది విలేపనద్రవ్యములకు. అధికచంద్ర భాగతావిభావనాత్ఃం, అధికచంద్రభాగతా = అధికమయిన కర్పూరపు భాగముకలియుటయొక్క. విభావనాచ్చ = ఆరోపణవలనను. అపలలాప = మఱుగుబఱచెను.

ఇందు ప్రత్యక్షముగ విరహజన్యములుగఁ గానవచ్చు నిట్టూర్పు లను, శరీరములోని తెల్లఁదనమును. విరహజన్యములుగానట్లుచేసి దుఃఖ జన్యములుగను. కర్పూరమధికముగ చందనమునఁ గలియుటచే నేర్పడి నట్లు నారోపించుటవలన, నపహ్నవాలంకారము.

సమాసము :

మృషావిషాదాభినయాత్ఃం :

మృషా, విషాదఃం = మృషావిషాదఃం, మృషావిషాదస్య అభినయఃం = మృషావిషాదాభినయఃం.

నిశ్వాసతతిమ్:— నిశ్వాసానాం తతిఃం = నిశ్వాసతతిఃం, తాం, నిశ్వాస తతిమ్.

వియోగజామ్:— వియోగాత్ జాయత ఇతి వియోగజా = తాం = వియోగ జామ్.

అధికచంద్రభాగతా విభావనాత్:— చంద్రస్య భాగఃం = చంద్రభాగఃం అధికఃం చంద్రభాగఃం యస్మిన్ తత్ అధికచంద్రభాగమ్। అధికచంద్ర భాగస్య భావఃం. అధికచంద్రభాగతా. అధికచంద్రభాగతాయా విభావనం =

అధికచంద్రభాగతా విభావనమ్. తస్మాత్, అధికచంద్రభాగతా విభావనాత్॥

పాండుతామ్:— పాండునః భావః = పాండుతా. తామ్, పాండుతామ్.

భావము :

ఈ నలుఁడు దమయంతీవియోగవేదనచే తనకేర్పడు నిట్టూర్పుల పరంపర నితరులకు తెలియనీయకుండుటకై, యేదియో యొక వస్తుపుయొక్క మిషచే, దుఃఖమభినయించి కప్పిపుచ్చెడివాడు. వియోగబాధవలన శరీరమందేర్పడిన తెల్లఁదనమును. చందనమునందు కర్పూర మెక్కువ కలసినందువలన శరీరము తెల్లఁబడినదని చెప్పి గప్పిపుచ్చెడివాడు. సహజముగ ధీరోదాత్తుఁడగు నలునికీ యాకారగోపనము లెంతయో తగియున్నవి.

శ్లో॥ శశాక నిహ్నోతుమయే న తత్ప్రియా
మయం బభాషే యదళీకవీక్షితామ్ ।
సమాజ ఏవాలపితాసు వైణికై
ర్ముమూర్ఛ యత్పంచమమూర్ఛనాస్వపి॥ ౫౩

ప॥ వి॥ శశాక । నిహ్నోతుమ్ । అయే । న । తత్ । ప్రియామ్ । అయం । బభాషే । యత్ । అలీకవీక్షితామ్ । సమాజే । ఏవ । ఆలపితాసు । వైణికైః । ముమూర్ఛ । యత్ । పంచమమూర్ఛనాసు । అపి ।

టీక॥ అయం = ఈ నలుఁడు. అలీకవీక్షితాం = భ్రాంతిచే చూడఁబడిన ప్రియాం = ప్రియురాలగు, దమయంతిని. బభాషే ఇతి యత్ = భాషించెననునది యేదిగలదో. సమాజే ఏవ = సభయందే. వైణికైః = వీణాకోవిదులచే. ఆలపితాసు = ఉచ్చరింపఁబడిన. పంచమ మూర్ఛనాస్వపి = పంచమస్వరము యొక్క. ఆరోహణావరోహణములయందును. ముమూర్ఛ ఇతి యత్ = మూర్ఛిల్లెననునది యేదిగలదో. తత్ = ఆ దెంటిని. నిహ్నోతుం = మఱుగుపఱచుటకు. న శశాక = శక్తుఁడుకాలేదు. అయే = అయ్యో ?

ఇచ్చట భ్రాంతిచేఁ గనబడిన దమయంతితో మాట్లాడుటవలనను, వైణికులు పంచమస్వరమున నాలాపము చేసినపుడు మూర్ఛిల్లుటవలనను,

నలునియందు, లజ్జాత్యాగము, ఉన్మాదము-మూర్ఛయను మన్మథావస్థలు మూడును సూచితములు.

సమాసములు:-

అలీకవీక్షితాం:- అలీకేన వీక్షితా, అలీక వీక్షితా। తాం । అలీకవీక్షితామ్.

పంచమమూర్ఛనాసు:- పంచమస్య మూర్ఛనాః. పంచమమూర్ఛనాః తాసు, పంచమమూర్ఛనాసు.

భావము :

ఈ నలుఁడు నిరంతరము దమయంతిని చింతించుచుండుటవలన భ్రమచే నామె కనఁబడుచుండినది. అప్పుడామెతో నితడు మాట్లాడుచుండెను. దీనిని నతఁడు మఱుగుజేసికొనలేకపోయెను. వైణికులు పంచమస్వరముచే గానము చేయుచుండగా ఆ స్వరారోహణావరోహణములఁ గప్పిపుచ్చుటకు శక్తుఁడు కాకపోయెను. దీనివలన నతనికి దమయంతిపై నుత్కటానురాగమేర్పడి తత్ప్రయుక్తములగు మన్మథావస్థలుఁగూడఁ బొడసూపినదని సూచితము. ఇందు పంచమస్వరము కోకిలస్వరమై విరహుల కుద్దీపకమగుచున్నది.

ఈ శ్లోకమున కర్థాంతరము:-

అయం = ఈ నలుఁడు. అలీకవీక్షితాం, అలీక = మోహముచే వీక్షితాం = చూడఁబడిన. ప్రియాం = ప్రియురాలినిగూర్చి. యత్ = ఏదియో యొకటి. బభాషే = మాట్లాడెనో. తత్ = దానిని. అయేన = దైవముచే. నిహ్నోతుం = మఱుగుపఱచుటకు. శశాక = శక్తుఁడాయెను. వైణికైః = వీణాకోవిదులచే. పంచమమూర్ఛనాసు, పంచమ = పంచమ రాగమయొక్క. మూర్ఛనాసు = ఆరోహణావరోహణములు. ఆలపితాసు = ఆలాపముఁజేయఁబడగా. ముమూర్ఛఇతియత్ = మూర్ఛిల్లెనను నదేది కలదో. తదపి = దానిని. అయేన = ఆలాపమువలని సుఖపారవశ్యపు వ్యాజముచే. నిహ్నోతుం = మఱుగుపఱచుటకు. శశాక = శక్తుఁడాయెను. ప్రియాంప్రతి = ప్రియురాలగు దమయంతినిఁగూర్చి. అయే ఓ దమయంతీ! (ఇతి = అని) యత్ = దేనిని. బభాషే = పలికెనో. తత్ = దానినిపైతము. నిహ్నోతుం = మఱుగుపఱచుకొను

టకు. నశక్తః = శక్తుడుకాకేదా (అనగా దానినిగూడ మఱుగు పఱచుటకు శక్తుడాయెనని యర్థము) లేదా వైక్లవ్యాత్ = వైక్లవ్యకులచే. పంచమమూర్ఛనాసు = పంచమస్వరాలాపములు చేయదొడగగనే. సమాజః ఏవ = సభయే మూర్ఛనొందినది. (అందువలన నలుడు దమయంతిని సంబోధించుట వినువారు లేకపోయిరి) లేదా యత్కించిదప్రాప్తే = ఏదియో కొద్ది మాట్లాడినవిషయము. అయే = మన్మధునికొఱకు (ఇతి అనగా మన్మధుడు) నిహ్నోతుం = మఱుగుపఱచుటకు. నశక్తః = శక్తుడుకాలేదు. సమాజమునకుమాత్రమే మఱుగుజేయ గల్గెను.

శ్లో॥ అవాప సాఽపత్రపతాం మహీపతి
ర్జితేంద్రియాణాం ధురి కీర్తితస్థితిః ।
అసంవరే శంబరవైరి విక్రమే
క్రమేణ తత్ర స్ఫుటతాముపేయుషి ॥ ౫౩

ప॥వి॥ అవాప। సాపత్రపతాం। మహీపతిః। జితేంద్రియాణాం। ధురి। కీర్తితస్థితిః। అసంవరే। శంబరవైరి విక్రమే। క్రమేణ। తత్ర। స్ఫుటతామ్। ఉపేయుషి।

టీక॥ జితేంద్రియాణాం = ఇంద్రియముల నిగ్రహించిన వారియొక్క, ధురి = ముందట, కీర్తితస్థితః = కొనియాడబడిన స్థితిగల్గిన, మహీపతిః = నల మహారాజు, అసంవరే = కప్పిపుచ్చుట కశక్యమైన, శంబరవైరి = మన్మధునియొక్క, విక్రమే = పరాక్రమము. తత్ర = ఆసమాజమందు, క్రమేణ = క్రమముగా, స్ఫుటతాం = వెల్లడి యగుటను, ఉపేయుషి సతి = పొందగా, సాఽపత్రతాం = లజ్జతోగూడి యుండుటను, అవాప = పొందెను.

సమాసములు :

సాపత్రపతాం :– అపత్రప యా సహ వర్తత ఇతి = సాపత్రపః।
సాఽపత్రపస్య భావః = సాపత్రపతా।తామ్ = సాపత్రతామ్।
జితేంద్రియాణాం:–జితాని ఇంద్రియాణి యైస్తే జితేంద్రియాః । తేషాం ।
జితేంద్రియాణాం ।

కీర్తితస్థితిః :—కీర్తితా। స్థితిః యేన సః కీర్తితస్థితిః॥

అసంవరే:—సంవరీతుం శక్యః, సంవరః న, సంవరః = అసంవరః తస్మిన్, అసంవరే

శంబరవైరివిక్రమే:—శంబరస్య వైరీ = శంబరవైరీ, శంబరవైరిణః విక్రమః = శంబరవైరివిక్రమః। తస్మిన్ = శంబరవైరివిక్రమే,

భావము :-

చక్షురాదీం ద్రియములను నిగ్రహించిన వారిలో ప్రథమగణ్యుఁడగు నలమహారాజు కప్పిపుచ్చుటకు సాధ్యముగాని మన్మథుని యుపద్రవము తనయందు ప్రకాశముగా, స్పష్టపడు చుండగా, ధైర్యముఁ గోల్పోయి సిగ్గుఁబడ సాగెను. ధైర్యశాలురకు ధైర్యము భంగమగుటయే సిగ్గునకు కారణమగుచున్నది.

శ్లో॥ అలం నలం రోద్ధుమిదం కిలాభవన్
గుణం వివేకప్రముఖా న చాపలమ్
స్మరస్స రత్యామనిరుద్ధమేవ య
త్సృజత్యయం సర్గనిసర్గ ఈదృశః ॥ ౪

ప॥వి॥ అలం। నలం। రోద్ధుం। ఇదం। కిల। అభవన్। గుణాః। వివేకప్రభవాః న। చాపలమ్। స్మరః। స్మ। రత్యామ్। అనిరుద్ధమ్। ఏవ। యత్। సృజతి। అయం। సర్గనిసర్గః। ఈదృశః।

టీక॥ వివేకప్రముఖాః, వివేక = యుక్తాయుక్తవిచారము. ప్రముఖాః = మొదలయిన గుణాః = గుణములు నలం = సెలుని ఇదం = ఈ చాపలమ్ = స్త్రీలోలత్వమును చాపల్యబుద్ధిని రోద్ధుం = వారించుటకు నాలం = శక్తముగాలేదు. తథాహి = అదియుక్తమే ఏలయనగా, స్మరః = మన్మథుడు(కామము) రత్యాం = అనురాగము సంభవించి నపుడు (రతీదేవియందు) అనిరుద్ధమేవ = పరతంత్రునిగ (అనిరుద్ధుండను కుమారుని) సృజతి = చేయుచున్నది (పుట్టించుచున్నాడు.) ఇతి యత్ = అనునదేది గలదో ఆందుపలన అయం = ఈ, సర్గనిసర్గః = సృష్టిస్వభావము, ఈదృశః = ఇటువంటిదేగదా.

ఇచ్చట మన్మథుని రాగము వారింప సాధ్యముగాదని సమస్త సృష్టి సాధారణ్యముచెప్పి నలుని చాపలముగూడ వారింప శక్యముగా లేదని చెప్పుటవలన, సామాన్య విషయముచే విశేష విషయమును సమర్థించుటయను అర్థాంతర న్యాసాలంకారము.

సమాసములు:

వివేక ప్రముఖాః = వివేకః ప్రముఖః యేషాం తే = వివేక ప్రముఖాః
సర్గనిసర్గః సర్గస్య నిసర్గః = సర్గనిసర్గః॥

భావము:

నలునికియుక్తాఽ యుక్త విచారణయనెడి వివేకము మున్నగు గుణములెన్నియున్నను. అవి యేవియు నతనిని స్త్రీ చాపలము నుండి వారింపలేక పోయినవి. అది యుక్తమే. ఏలయనగా కామము, మనుష్యునకు రాగమేర్పడినపు డతనినిఁ బరవశుఁ గావించుచున్నది. ఇది సృష్టియొక్క స్వభావము. కావున నలునికి దమయంతిపై నేర్పడిన రాగమాతనిని పరతంత్రుఁ గావించుటవలన నతని యందున్న వివేకాది గుణములేవియు నాతనిని ఆస్త్రీ చాపలము నుండి యడ్డగింప జాలక పోయినవి. రతి మన్మథులకు అనిరుద్ధుఁడను పుత్రుఁడు కల్గెనను విషయమిట ధ్వనించుచున్నది.

శ్లో॥ అనంగచిహ్నం స వినా శశాక నో
యదాసితుం సంసది యత్నవానపి
క్షణం తదారామవిహారకైతవాత్
నిషేవితుం దేశమియేష నైషధః॥ ౫౫

ప॥ వి॥ అనంగచిహ్నం। సః। వినా। శశాక। నో। యదా। ఆసితుం। సంసది। యత్నవాన్। ఆపి। క్షణం। తదా। ఆరామవిహారకైతవాత్। నిషేవితుం। దేశమ్। ఇయేష। నైషధః।

టీక॥ నైషధః = నలుఁడు యత్నవానపి = ప్రయత్నముగల వాడైనను, అనంగచిహ్నం = మన్మథ చిహ్నమగు మూర్ఛను, ప్రలాపము మున్నగు వానిని వినా = విడచి సంసది = సమాజమందు క్షణమపి = క్షణకాలమై

నను ఆసితుం = ఉండుటకు యదా = ఎప్పుడు నళాక = శక్తుడు కాలేదో, తదా = అప్పుడు, ఆరామవిహారకైతవాత్ = ఆరామ = ఉద్యానమందలి విహారకైతవాత్ = విహరించుటయను వ్యాజమువలన దేశం = ఉద్యానమును నిషేవితుం = సేవించుటకు ఇయేష = కోరెను.

ఈ నలుని మనోరథము సిద్ధించుటకు సాధనమగు హంస సంవాద మునకు వనవిహారము కారణము కాగలదు. అదియిందు సూచితము, ఇందు చాపలమను వ్యభిచారి భావము చెప్పబడినది. "చాపలంత్వన వస్థానం రాగద్వేషాది సంభవమ్" అను లక్షణము ననుసరించి యెందును నిలకడ లేకయుండుట చాపలమనబడును.

సమాసములు:

అనంగచిహ్నామ్: అనంగస్య చిహ్నామ్। అనంగచిహ్నామ్ తత్ = అనంగచిహ్నం।

ఆరామవిహారకైతవాత్: ఆరామే విహారః। ఆరామవిహారః విహార ఏవ కైతవం। ఆరామవిహారకైతవమ్। తస్మాత్। ఆరామవిహారకైతవాత్.

నైషధః: నిషధానాం రాజా = నైషధః

భావము:

నలునకు దినములు గడచినకొలది వలరాజు చిహ్నములగుమూర్ఖ ప్రలాపములు మిక్కుటములగుచుండినవి. అతడెంత ప్రయత్నించినను సభలయందు గూడనవి వెల్లడియగు చుండుటవలన నతడు సభలయందుండలేక పోయెను. అట్టి పరిస్థితియందు ఉద్యానమున విహరించుటను నెపముగావించుకొని, అందుగాలము గడవుటకై యిచ్ఛగించెను.

శ్లో॥ అథ శ్రియా భర్త్రితమత్స్యకేతనః
స్వయం వయస్యైస్స్వరహస్యవేదిభిః
పురోపకంతోపవనం కిలేక్షితా
దిదేశ యానాయ నిదేశకారిణః

వ॥ వి॥ అథ। శ్రియా। భర్త్సితమత్స్యకేతనః। సమం। వయస్యైః। స్వరహస్య వేదిభిః। పురోపకంఠోపవనం। కిల। ఈక్షితా। దిదేశ। యానాయ। నిదేశకారిణః।

టీక॥ అథ = ఉద్యానముఁజూడ నిచ్చగించిన పిదప శ్రియా = సౌందర్యముచే, భర్త్సితమత్స్యకేతనః, భర్త్సిత = బెదరింపఁబడిన మత్స్యకేతనః = (మీనమును ధ్వజమందుగల) మన్మథుఁడు గల్గి సః = ఆనలుఁడు స్వరహస్యవేదిభిః: స్వ = తనయొక్క రహస్య = రహస్యమును వేదిభిః = తెలిసిన వయస్యైస్సమం = స్నేహితులతోఁగూడ పురోపకంఠోపవనం పుర = నగరము యొక్క ఉపకంఠ = సమీపమందలి వనం = ఉద్యానమును ఈక్షితా కిల = చూచెఁడివాఁడుగ నిదేశకారిణః = ఆజ్ఞనుఁ చేయునట్టి కింకరులను యానాయ = వాహనములనుఁ దెచ్చుట కొఱకు దిదేశ = అజ్ఞాపించెను.

సమానములు:

భర్త్సితమత్స్యకేతనః: మత్స్యః కేతనే యస్య సః మత్స్యకేతనః.
భర్త్సితః మత్స్యకేతనః యేన సః = భర్త్సిత మత్స్యకేతనః

స్వరహస్యవేదిభిః : స్వస్య రహస్యం = స్వరహస్యం స్వరహస్యం విదంతీతి = స్వరహస్య వేదినః = తైః = స్వరహస్య వేదిభిః

పురోపకంఠోపనమ్; పురస్య ఉపకంఠం = పురోపకంఠమ్ పురోపకంఠే ఉపవనమ్ = పురోపకంఠోపవనమ్ = తత్ = పురోపకంఠోపవనమ్.

నిదేశకారిణః : నిదేశం కుర్వంతీతి = నిదేశకారిణః॥

భావము:

సౌందర్యముచే మన్మథుని సైతము తిరస్కరించు నానలమహా రాజు తనకు దమయంతిపై నేర్పడిన యనురాగ రహస్యములనుఁ దెలిపిన చెలికాండ్రనుఁ దోడఁబెట్టికొని, పట్టణమునకు సమీపమందున్న యుద్యానమునుఁ జూడగోరినవానివలె నటించుచు కింకరులను రథ తురగాది వాహనములను సిద్ధపఱచుటకు ఆజ్ఞాపించెను.

శ్లో॥ అమీ తత స్తస్య విభూషితం సితం
జవేఽపి మానేఽపి చ పౌరుషాధికమ్ ।
ఉపాహరన్నశ్వమజస్రచంచలై ఃఖురాంచలై ఃక్షోదితమందురోదరమ్॥ ౫౩

ప॥ వి॥ అమీ । తతఃతస్య । విభూషితం । సితం । జవే । అపి । మానే । అపి । చ । పౌరుషాధికమ్ । ఉపాహరన్ । అశ్వమ్ । అజస్రచంచలై ఃఖురాంచలై ఃక్షోదితమందురోదరమ్ ।

టీక॥ తతఃఅట్లు ఆజ్ఞాపించిన పిదప. అమీ = ఆ కింకరులు. తస్య = ఆ నలునికి. విభూషితం = అలంకరింపఁబడినదియు. జవేఽపి = వేగమందును. మానేఽపి = పొడుగు వెడల్పు మొదలగు కొలతయందును పౌరుషాధికమ్. పౌరుష = పురుషుని గమన వేగము కంటెను.(పురుషుని శరీర ప్రమాణము కంటెను) అధికం = అధికమైనదియు. అజస్ర చంచలై ఃఅజస్ర = ఎల్లప్పుడును. చంచలై ఃకదలుచున్న. ఖురాంచలై ఃఖుర = గిట్టల యొక్క. అంచలై ఃఅంచులచే. క్షోధితమందురోదరమ్. క్షోదిత = నలగఁగొట్టఁబడిన. మందుర = గుఱ్ఱపుశాల యొక్క. ఉదరం = నడిమి భాగము గలదియునగు సితం = తెల్లని. అశ్వం = గుఱ్ఱమును. ఉపాహరన్ = తెచ్చిరి.

సమాసములు :

పౌరుషాధికమ్ :- పురుషస్య ఇదం పౌరుషమ్, పౌరుషాత్ అధికఃపౌరుషాధికఃతం, పౌరుషాధికమ్.

అజస్ర చంచలై ఃఅజస్రం-చంచలాఃఅజస్రచంచలాఃతై ఃఅజస్ర చంచలైఃఖురాంచలై ఃఖురాణాం-అంచలాఃఖురాంచలాఃతై ఃఖురాంచలై.

క్షోదితమందు రోదరమ్ :- మందురాయాఃఉదరఃమందురోదరఃక్షోరితఃమందురోదరఃయేన సఃక్షోరితమందు రోదరఃతమ్ క్షోదితమందురోదరమ్.

భావము :

ఆజ్ఞాపించిన వెంటనే కింకరులు, నలునకై, అలంకరింప బడినదియు, వేగమందును. పొడవు వెడల్పు కొలతలయందు మానసగమన వేగమును. మానవ శరీర ప్రమాణములను మించినదియు, నెల్లప్పుడును కదలుచున్న గిట్టల కొనలచే నాలయము యొక్క మధ్యభాగమున నలగగొట్టుచున్నదియునగు తెల్లని గుఱ్ఱమును గొనితెచ్చిరి.

శ్లో॥ అథాఽంతరేణాఽవటుగామినాఽధ్వనా
నిశీధినీనాథమహస్సహోదరైః।
నిగాళగాద్దేవమణేరివోత్థితై
ర్విరాజితం కేసరకేశరశ్మిభిః॥ ౫౮

వ॥ పి॥ అథ అంతరేణ। ఆవటుగామినా। అధ్వనా। నిశీధినీ నాథమహస్సహోదరైః।
నిగాళగాత్ । దేవమణేః । ఇవ । ఉత్థితైః । విరాజితం । కేసరకేశ
రశ్మిభిః ।

టీక॥ అథ = గుఱ్ఱమును తెచ్చిన తర్వాత. ఆంతరేణ = లోన నున్నటు వంటిదియు. అవటుగామినా = ముచ్చెనగుంటను తాకునదియు నగు. అధ్వనా = మార్గముచే, నిగాళగాత్ = కంఠ ప్రదేశమును బొందిన. దేవమణేః = దేవమణియను సుడినుండి (దివ్యమాణిక్యము నుండి) ఉత్థితైరవ = పైకి వ్యాపించినవో యమనట్లుండునవియునగు. నిశీధి నీ నాధ మహస్సహోదరైః = చంద్ర కిరణములతో సమానములునునగు కేసర కేశరశ్మిభిః కేసరకేశ = గుఱ్ఱపు జూలు వెంట్రుకలనెడి. రశ్మిభిః కిరణములచే విరాజితం = ప్రకాశించినవియునగు హయం = గుఱ్ఱమును. సః = ఆనలుడు. ఆవరోహ = ఎక్కెను. (అని ఏడవ శ్లోకములోని కర్తృ కర్మ క్రియలతో నన్వయము-కాననిట్టిది కులకమని చెప్పబడును)

నిశీధినీ నాధ మహస్సహోదరైః యని చంద్ర కిరణములతో సమానములుగ. గుఱ్ఱపు జూలును చెప్పుట వలన ఉపమాలంకారము.

కేసర కేశరశ్మిభిఃయని కేసర కేశములే కిరణములని చెప్పుట వలన రూపకాలంకారము.

సమాసములు :

అవటుగామినా :- అవటుంగచ్ఛతీతి = అవటుగామీ. తేన = అవటుగామినా.

నిశీథినీ నాథమహస్సహోదరై : నిశీధిన్యాఃనాథః నిశీధినీనాథః నిశీథినీనాథస్య మహాంసి = నిశీథినీనాథమహాంసి. నిశీధినీ నాథమహోభిః సహోదరాః = నిశీధినీనాథమహస్సహోదరాః = తైః నిశీథినీనాథమహస్సహోదరైః.

నిగాళగాత్ :- నిగాళం గచ్ఛతీతి = నిగాళగః. తస్మాత్ నిగాళగాత్.

కేసర కేశరశ్మిభిః :- కేసరా ఏవ కేశాః = కేసరకేశాః. కేసర కేశా ఏవ రశ్మయః. కేసరకేశ రశ్మయః. తైః కేసరకేశరశ్మిభిః.

భావము :

లోభాగమున ముచ్చెనగుంట నంటిన మార్గమున మెడపైన నేర్పడిన దేవమణి యను సుడి నుండి పైకి వ్యాపించినదియు చంద్రుని కాంతితో సమానములు నగు జూలు వెంట్రుక లనెడి కిరణములతో ప్రకాశించు గుఱ్ఱమును నలు డెక్కెను.

శ్లో॥ అజస్రభూమీతటకుట్టనోద్గతై
రుపాస్యమానం చరణేషు రేణుభిః ।
రయప్రకర్షాధ్యయనార్థమాగతై
ర్జనస్య చేతోభిరివాణిమాంకితైః॥ ౫౯

వ॥ సి॥ అజస్రభూమీతటకుట్టనోద్గతైః । ఉపాస్యమానం । చరణేషు । రేణుభిః । రయప్రకర్షాధ్యయనార్థమ్ । ఆగతైః । జనస్య । చేతోభిః । ఇవ । అణిమాంకితైః.

టీక॥ అజస్ర భూమీతట కుట్టనోద్గతైః; అజస్ర = విరామములేని భూమీతట. కుట్టన = భూతలమును కొట్టుటచే. ఉద్గతైః = పైకిలేచినవియు. రయ ప్రకర్షాధ్యయనార్థమ్. రయప్రకర్ష = వేగాధిక్యమును. అధ్యయనార్థం

= నేర్చుకొనుటకు. ఆగతైః = వచ్చినట్టి. అణిమాంకితైః = అణుత్వ ముతో(గూడిన. జనస్య = జనము యొక్క చేతోభిరివ = మవస్సులో యనునట్లున్న రేణుభిః = ధూళులతో(చరణేషు = పాదములయందు ఉపాస్యమాన = సేవింప(బడుచున్న (హయం = గుఱ్ఱమును. సః = ఆ నలు(డు. ఆరురోహ = ఎక్కెను)

తార్కిక మతమునందు మనస్సు అణువని సిద్ధాంతము. కావున అణు పరిమాణము గల ధూళులుగ నవి యుత్ప్రేక్షింప(బడినవి. కాన నుత్ప్రేక్షాలంకారము.

సమాసములు :

అజస్ర భూమీ తటకుట్ట నోద్గతైః:-భూమ్యాః తటాని = భూమీ తటాని. భూమీతటేషు కుట్టనాని = భూమీతటకుట్టనాని. అజస్రాణి చ తాని భూమీ తటకుట్టనాని చ అజస్రభూమీతటకుట్టనాని అజస్రభూమీతటకుట్టనై రుద్గతాః = అజస్రభూమీ తటకుట్ట నోద్గతాః = తైః అజస్రభూమీతట కుటనోదతైః.

రయప్రకర్షాధ్యయనార్థమ్ :- రయస్యప్రకర్షః = రయప్రకర్షః. రయప్రక ర్షస్య అధ్యయనం రయప్రకర్షాధ్యయనమ్. రయప్రకర్షాధ్యయనాయ, రయప్రకర్షాధ్యయనార్థమ్,

అణిమాంకితైః :- అణిమ్నా- అంకితాని = అణిమాంకితాని తైః అణి మాంకితైః.

భావము:-

ఆ గుఱ్ఱము తెంపులేక భూతలమును గిట్టలచే నలగగొట్టుచు(బరుగెత్తు చుండుటవలన పైకిలేచిన ధూళులు, అణువులుగ నుండుటవలన, వేగమందు శిక్షణపొందుటకై పఱతెంచిన జనులమనస్సులో యనునట్లున్నవి. అట్టిమనస్సులో యన(దగు ధూళులతో సేవింప(బడుచున్న గుఱ్ఱమును నలుడెక్కెను. తార్కిక మతమున మనస్సు అణురూపము. కాన నణురూపములగు ధూళులను మనస్సు లుగా భావించుట యేర్పడినది. అన్నివేగములను మించినది మనోవేగముకాగా నిచట, అశ్వవేగము మనోవేగమును(గూడ మించినది. కావున మనస్సు లశ్వముకడ వేగము నేర్చుకొనునట్లు వర్ణించుట సంభావించినది. మనోవేగమును

గూడ మించి యశ్వము పరుగిడుచున్నదని యుద్దేశము. పాదములవద్ద శిష్యులు విద్యనేర్చుకొనుట లోకసిద్ధము. అట్లే ధూళిపటలము గుఱ్ఱపు పాదములనుండి రేగి దాని పాదములకడ వేగమును నేర్చుకొనుటకువచ్చిన మనస్సులాగ నుత్ప్రేక్షించుట చాల సముచితము ప్రాచీన గురుశిష్యభావములు చక్కగ జిత్రింపఁబడినవి. నిరంతరము ముజ్జగములనుఁ దిరిగెడి సూర్యుని రథమువెంటఁ బరుగిడుచు, యాజ్ఞవల్క్యుఁడు సూర్యునికడ విద్యనేర్చిన సందర్భముప్రకృతమునకు సరిపడుచున్నది

శ్లో॥ చలాఽచలప్రోథతయా మహీభృతే
స్వవేగదర్పానివ వక్తుముత్సుకమ్ ।
అలం గిరా వేద కిలాయమాశయం
స్వయం హయస్యేతి చ మౌనమాస్థితమ్ ఓం

ప॥ వి॥ చలాఽచలప్రోథతయా। మహీభృతే । స్వవేగదర్పాన్ । ఇవ । వక్తుం । ఉత్సుకమ్ । అలం । గిరా । వేద । కిల। అయమ్। ఆశయం । స్వయం। హయస్య । ఇతి । చ । మౌనమ్ । ఆస్థితమ్ ।

టీక॥ చలాఽచలప్రోథతయా, చలాఽచల = చలించియు. చలించకయునున్న- అనగా కొంచము అదురుచున్న ముట్టెగల్గియుండుటచే. మహీభృతే = నలమహారాజునకు. స్వవేగదర్పాన్, స్వ = తనదైన వేగవేగము = యొక్క. దర్పాన్ = ఆధిక్యములను. వక్తుం = చెప్పుటకు ఉత్సుకమివస్థితం = ప్రయత్నించునట్లుండునదియు. గిరా = మాటచే. అలం = చాలునని అయం = ఈ నలుఁడు. స్వయం = తాను. హయస్య = గుఱ్ఱముయొక్క ఆశయం = అభిప్రాయమును. వేదకిల = తెలుసుకొనుచున్నాడుగదా ఇతి = అని. మౌనం = చెప్పకయుండుటను. ఆస్థితమ్ = పొందిన. హయం = గుఱ్ఱమును. నలః = నలుఁడు. అరురోహ = ఎక్కెను.

నలుడు అశ్వశాస్త్రమునందు పండితుఁడని ప్రసిద్ధి అశ్వముయొక్క ముట్టెలోని కదలికను, కదలమినిఁ బరస్కరించుకొని, అది నలమహారాజుకు తన వేగాతిశయమును చెప్పనున్నట్లును, తర్వాత కొంతతడవు ఆలోచించుకొని, నలుడు అశ్వశాస్త్రవేదిగాన నతడు తన

వేగాతిశయమును స్వయముగ దెలిసికొనియే యున్నాడుగదా యిక చెప్పనవసరమేమియున్నది యని మౌనమువహించినట్లును, గానవచ్చు చున్నది. కావుననే "చలాఽచలప్రోథతయా" యని గుఱ్ఱపుముట్టెను చలముగను, అచలముగను చెప్పుట యేర్పడినది. అది స్వభావముగనే కదలియు కదలక యుండుటవలన, కదలినపుడు మాట్లాడ నున్నట్లును, కదలనపుడు మాటాడనవ రము లేదని తలంచినటును వరించుట కవ కాశ మేర్పడినది కాన నిట నుత్ప్రేక్ష.

సమాసములు :-

చలాఽచలప్రోథతయా:-చలం చ తత్ అచలం చ = చలాచలం చలాఽచలం ప్రోథంయస్య సః = చలాఽచలప్రోథః, చలాఽచలప్రోథస్య భావః = చలాఽచలప్రోథతా, తయా, చలాఽచలప్రోథతయా।
స్వవేగదర్వాన్:-స్వస్య వేగః = స్వవేగః = స్వవేగస్య దర్వాః, స్వవేగ దర్వాః, తాన్ = స్వవేగదర్వాన్.

భావము:-

గుఱ్ఱము పరుగిడునపుడు సహజముగ దాని ముట్టె కదలియు కదలకయు నుండును. ప్రస్తుతము నలాశ్వము పరుగిడునపుడు దానిముట్టె యా విధముగ కదలియు కదలక యుండుటవలన కదలనపుడది తన గమనవేగాధిక్యమును నలుని కెఱింగించనున్నట్లును, కదలనపుడు తన వేగమును నలునకు చెప్పడ మెందులకు? అతడు అశ్వశాస్త్రమునందు ప్రవీణుడగుటవలన తానే అశ్వ హృదయమును తెలిసికొనియుండగలడని భావించినట్లును కానవచ్చుచున్నది

"చలాచలప్రోథతయా" అనునెడ "చలాచల" శబ్దము 'చరిచలిపతి వదీనాం ద్విర్వచనమాక్కాభ్యాస్యేత్యా' ది విధి ననుసరించి 'అత్యంతం చలమ్ చలాచలమ్మ'ను నర్థమున కనుగుణముగ వ్యుత్పాదింపబడియున్నది. కొన్ని వ్యాఖ్యానములయందు 'స్ఫురమాణార్థకము'గను వివరింపబడియున్నది. కాని యీ యాంధ్ర టీకయందు 'గొంతకాలము చలించునవియు, కొంతకాలము చలింపనవియు' నను నర్థము కవిహృదయముగ భావించి వ్రాయబడియున్నది. చలించుదశయందు మాట్లాడుట కుద్యుక్తమైనట్లును, చలింపనిదశయందు మాట్లా

డక మౌనమువహించినట్లును యథాక్రమముగ నన్వయము(జెప్పుటకువలను గలుగుచున్నది. కావుననే శ్లోకమందు "వక్తుముత్సుకమ్" అను విశేషణము చలనదశయందును, "మౌనమాస్థితమ్" అను విశేషణము చలనరహితదశ యందును(గ్రమముగ నన్వయింప(జేయుటకై కవిప్రయుక్తములని తోచు చున్నది. అట్లుగాక, 'అత్యంతచలము'లను నర్థము ననుసరించినచో, 'వక్తు ముత్సుకమ్' అను వచనౌత్సుక్యదశలోను. 'మౌనమాస్థితమ్' అను మౌనావలం బనదశలోను నత్యంత చాంచల్యమే యేర్పడుటవలన భేదము కానరాదు. అందు' వలన న్యూనత యేర్పడుచున్నది.

శ్లో॥ మహారథస్యాధ్వని చక్రవర్తినః
పరానపేక్షోద్వహనాద్యశస్సితమ్।
రదావదాతాంశుమిషాదనీదృశాం
హసంతమంతర్బలమర్వతాం రవేః॥ ౬౧

ప॥ వి॥ మహారథస్య। అధ్వని। చక్రవర్తినః। పరాఽనపేక్షోద్వహనాత్।
యశస్సితం। రదావదాతాంశుమిషాత్। అనీదృశాం। హసంతం।
అంతర్బలమ్। అర్వతాం। రవేః।

టీక॥ మహారథస్య = మహారథుని లక్షణములగలవాఁడును. (గొప్ప రథము యొక్క) చక్రవర్తినః = చక్ర = రాష్ట్రమును, వర్తినః = పాలించు వాఁడును. అనగా సార్వభౌముఁడును. (ఒకచక్రముచే రథమును నడుపుకొనువాడును) అధ్వని - మార్గమందు. పరానపేక్షోద్వహనాత్ పరానపేక్ష = ఇతరాపేక్షలేక. ఉద్వహనాత్ = రథమును మోయుట వలన. అనగా = ఇతరసహాయము లేకయే రథమును లాగుటవలన. యశస్సితం. యశఃసితం = కీర్తిచే తెల్లఁబడినదియు (అతఏవ కావుననే) అనీదృశామ్ = ఇట్టి కీర్తిలేని. రవేః = సూర్యునియొక్క. అర్వతామ్ = గుఱ్ఱములయొక్క. అంతర్బలం = లోపలిఁబలమును. రదావదాతాంశు మిషాత్, రద = దంతములయొక్క. అవదాత = తెల్లని. అంశు = కిరణములయొక్క. మిషాత్ = నెపమువలన. హసంతమివ స్థితమ్ = నవ్వుచున్నదో యనునట్లున్న. హయం = గుఱ్ఱమును. నలః = నలుఁడు. ఆరురోహ = ఎక్కెను.

మహారథుఁడనగ—తన్ను, సారథిని, గుఱ్ఱములను రక్షించుచు నెవడు యుద్ధముచేయుచుండునో యతఁడు మహారథుఁడు— 'ఆత్మానం సారథిం చాశ్వాన్,రక్షన్ యుధ్యేతయో నరఃస మహారథసంజ్ఞః స్యాదిత్యా హుర్నీతికోవిదాఃʼ అని మహారథలక్షణము నలు డు చక్రవర్తులుగఁ బ్రసిద్ధులైన, హరిశ్చంద్ర, నల, పురుకుత్స, పురూరవస్, సగర, కార్త వీర్యులను నారుగురలో నొక్కఁడు. 'హరిశ్చంద్రో నలో రాజా పురు కుత్సం పురూరవాఃసగరఃకార్తవీర్యశ్చ షడేతే చక్రవర్తినఃʼʼ అని షట్చక్రవర్తులు పరిగణింపఁబడియున్నారు.

'చక్రవర్తినఃʼ యని సూర్యుఁడు ఏకచక్రముచే రథమును నడి పించుకొనుటయు, నా రథమునకు 'సప్తయుంజతిరథ మేకచక్రమ్ʼ అను శ్రుతిననుసరించి యేడుగుఱ్ఱములు లాగుటయు, నిట ననేకచక్రములుగల యీ మహారథము నొకగుఱ్ఱముమాత్రమే లాగుటయు ననువిషయములు శ్లేషమహిమచే సూచితము. 'వదావదాతా ఱుమిషాత్ʼ అని మిషశబ్దముచే కిరణములయందు అసత్యత్వమును కల్పించి- 'హసంతమివస్థితం' అని హా స ము ను ఉత్ప్రేక్షించుటవలన అపహ్నవాలంకారముతోఁగూడిన యుత్ప్రేక్షాలంకారము. వ్యంజకములగు "మన్యే—శంకే" ఇత్యాదిశబ్దములు ప్రయోగించినందువలన నిది గమ్యము.

సమాసములు :

మాహారథస్య;— మహాన్। రథఃయస్య సఃమాహారథఃతస్య మాహారథస్య, మహాంశ్చాసౌరథశ్చ మహారథఃతస్య మహారథస్య చక్రవర్తినఃచక్రం వర్తయతీతి చక్రవర్తీ తస్య, చక్రవర్తినఃచక్రేణ, వర్తయతీతి చక్రవర్తీ తస్య చక్రవర్తినఃరదావదాతాంఱుమిషాత్:— అవదాతాశ్చతే అంశవశ్చ అవదాతాంశవఃరదానామవదాతాంశవఃరదావదాతాంశదఃరదావదాతాంశవ ఏవ మిషఃరదావదాతాంఱుమిషఃతస్మాత్ రదావదాతాంఱుమిషాత్

అనీదృశామ్;— నఈదృశఃఅనీదృశఃతేషాం అనీదృశామ్.

అంతర్బలమ్:— అంతఃబఁమ్అంతర్బలమ్తత్అంతర్బలమ్

వరానపేక్షోద్వహనాత్;— అవిద్యమానా అపేక్షా యస్మిన్ తత్అనపే

ఖమ్ వరేషామనపేక్షమ్ పరానపేక్షం చ తత్, ఉద్వహనం చ = వరాన పేక్షో ద్వహనం తస్మాత్ పరానపేక్షోద్వహనాత్

భావము :

ఆయశ్వము మహారథ లక్షణములతో నొప్పారు వాడును, షట్చక్రవర్తి లలో నొక్కడుగ ప్రసిద్ధి కెక్కిన వాడునునగు నలుని యొక్క యనేకచక్రములతో గూడిన మహారథము నితరాపేక్ష లేక లాగుచుండుట వలన, నొకచక్రమే గల్గిన సూర్య రథమును లాగుచున్న యేడు గుఱ్ఱములలోని శక్తిని తన దంత కాంతుల నెపముచే పరిహసించు చున్నదో యనునట్లు కానవచ్చు చున్నది. అంతటి నలుని మహారథమును తానొక్కటియే లాగుచుండ, నొంటిచక్రము గల సూర్య రథమును నేడుగుఱ్ఱములు లాగుట నశ్వమునకు పరిహాస నీయమైనదని భావము. అట్టి గుఱ్ఱమును నలుడెక్కెను.

శ్లో॥ సితత్విషశ్చం చలతాముపేయుషో
మిషేణ పుచ్ఛస్య చ కేసరస్య చ।
స్ఫుటాం చలచ్చామరయుగ్మచిహ్నకై
రనిహ్నవానం నిజవాజిరాజితామ్॥ ౬౭

వ॥వి॥ సితత్విషః। చంచలతామ్। ఉపేయుషః। మిషేణ। పుచ్ఛస్య। చ। కేసరస్య। చ। స్ఫుటాం। చలచ్చామరయుగ్మచిహ్నకైః। అనిహ్నవానం। నిజవాజిరాజితామ్।

టీక॥ సితత్విషః; సిత = తెల్లని, త్విషః = కాంతిగల్గినదియు, చంచలతాం = కదలికను, ఉపేయుషః = పొందుచున్నదియునగు, పుచ్ఛస్య = తోక యొక్కయు, కేసరస్య చ = జూలు యొక్కయు మిషేణ = నెపముచే చలచ్చామరయుగ్మచిహ్నకైః, చలత్ = కదలుచున్న చామరయుగ్మ = వింజామరల జంటయొక్క చిహ్నకైః = గుర్తులతో స్ఫుటాం = స్పష్టమైన, నిజవాజిరాజితాం = నిజ = తనదగు వాజిరాజితాం = అశ్వముల యొక్క ప్రభుత్వమును, అనిహ్నవానం = ప్రకటించుచున్న (హయం = గుఱ్ఱమును నలః = నలుడు ఆరుక్షత్ = ఎక్కెను)

ఇచ్చట "మిషేణ" యని మిషశబ్దముచే, పుచ్ఛమందలి పుచ్ఛత్వమును, కేసరముల యచంలి కేసరత్వమును మఱుగుపఱచి వానియందు చామర యుగ్మత్వము నారోపించుట వలన నపహ్నవముతో గూడిన యుత్ప్రేక్ష.

సమాసములు :

సితత్విట్ = సితా + త్విట్ యస్య సః, సితత్విట్, తస్య = సితత్విషః. చలచ్చామరయుగ్మచిహ్నకైః:-చామరయోః, యుగ్మం, చామరయుగ్మం, చలచ్చ చామరయుగ్మం చ = చలచ్చామరయుగ్మం, చలచ్చామరయుగ్మమేవ చిహ్నకాని, తైఃచలచ్చామరయుగ్మ చిహ్నకైః,

అనిహ్నవానమ్:- న, నిహ్నవానః, = అనిహ్నవానః, తమ్ = అనిహ్నవానమ్

నిజవాజిరాజతామ్:- వాజినామ్, రాజా వాజిరాజః వాజిరాజన్య భావః, వాజిరాజతా, నిజా చ సా వాజిరాజతా = నిజవాజిరాజతా,తామ్,నిజవాజిరాజతామ్.

భావము :

రాజులకు నిఱుపార్శ్వముల యందును వింజామరములున్నట్లీ యశ్వరాజమునకు తెల్లని కాంతిగల్గినదై కదలికతో నొప్పెడి తోకయు, జూలును రెండు వింజామరములుకాగా, వానితో తన యశ్వరాజ పదవి నీ యశ్వము ప్రకటించుకొనుచున్నది. అట్టి యశ్వమును నఁలుడధిరోహించెను.

శ్లో॥ అపి ద్విజిహ్వోభ్యవహారపౌరుషే
ముఖానుషక్తాయతవల్గువల్గయా ।
ఉపేయివాంసం ప్రతిమల్లతాం రయ
స్మయే జితస్య ప్రసభం గరుత్మతః ॥ ౬౩

ప॥ వి॥ అపి । ద్విజిహ్వోభ్యవహారపౌరుషే। ముఖానుషక్తాయతవల్గువల్గయా।
ఉపేయివాంసం । ప్రతిమల్లతాం । రయస్మయే । జితస్య । ప్రసభం । గరుత్మతః ।

టీక॥ రయస్మయే. రయ = వేగము వలని. స్మయే = అహంకారమందు. ప్రసభం = బలవంతముగ. జితస్య = ఓడింపఁబడిన, గరుత్మతః = గరుడునకు. ముఖానుషక్తాయతవల్గు వల్గయా. ముఖ = ముఖమందు అనుషక్త = తగిలింపఁబడిన. ఆయత = పొడవైన.వల్గు = అందమైన. వల్గయా = ముక్కుత్రాటిచే. ద్విజిహ్వాభ్యవ హారపౌషేఒపి. ద్విజిహ్వా = సర్పముల యొక్క అభ్యవహార = భక్షణమందలి పౌరుషేఒపి = ప్రయత్నమందును ప్రతిమల్లతాం = ప్రతి భటుఁడుగ నుండుటను. ఉపేయివాంసమ్ - పొందుచున్న దోయనునట్లున్న (హయం = గుఱ్ఱమును నలః = నలుఁడు ఆరురోహ = ఎక్కెను)

"ప్రతిమల్లతాముపేయివాంసమ్" అను ప్రతిభటత్వమును పొందుచున్నదో యనునట్లు చెప్పుట వలన నుత్ప్రేక్ష. ఇవాది వ్యంజకము లేనందు వలన నది గమ్యము "ముఖానుషక్తాయత వల్గువల్గయా యనునెడ, నోటికిఁ దగిలింపఁబడిన పొడవగు ముక్కుత్రాటి నెప ముచే, యని ముక్కుత్రాటి యందు వల్గత్వమును మఱుగు పఱచి సర్వత్వము నారోపించుట వలన నపహ్నవము-మిషాది శబ్దములు లేనందు వలన నిదియు గమ్యము.

సమాసములు :-

ద్విజిహ్వాభ్యవహారపౌరుషే: ద్వే జిహ్వా యేషాం తే ద్విజిహ్వాః, ద్విజిహ్వానామభ్యవహారః = ద్విజిహ్వాభ్యవహారః, ద్విజిహ్వాభ్యవహారే పౌరుషమ్ ద్విజిహ్వాభ్యవహారపౌరుషమ్ తత్ = ద్విజిహ్వాభ్యవహార పౌరుషమ్

ముఖానుషక్తాయతవల్గువల్గయా : ముఖే అనుషక్తా ముఖానుషక్తా, ఆయతా చ సా వల్గుశ్చ = ఆయతవల్గుః ఆయత వల్గుశ్చ సౌ వల్గుశ్చ ఆయత వల్గువల్గా, ముఖానుషక్తా చ సా ఆయతవల్గువల్గా చ = ముఖానుషక్తాయత వల్గువల్గా. తయా, ముఖానుషక్తాయత వల్గువల్గయా ॥

రయస్మయే:- రయస్య స్మయః = రయస్మయః తస్మిన్ = రయస్మయే-

భావము :-

వేగమునందు గరుత్మంతు నోడించిన యీ యశ్వము తన నోటికిఁ దగిలింపఁబడిన పొడవగు ముక్కు-త్రాటినెపముచే సర్పభక్షణ పౌరుషమందును గరుత్మంతునితోఁ బోటిఁజేయుచున్నట్లుగానఁబడుచున్నది. అట్టి యశ్వమును నలుఁడధిరోహించెను.

శ్లో॥ స సింధుజం, శీతమహస్సహోదరం
హరంతముచ్చైశ్శ్రవసః శ్రియం హయమ్।
జితాఖిలక్ష్మా భృదనల్పలోచన
స్తమారురోహ క్షితిపాకశాసనః ॥ ౬౪

ప॥ వి॥ సః । సింధుజం । శీతమహస్సహోదరమ్ । హరంతమ్ । ఉచ్చైఃశ్రవసః । శ్రియం । హయం । జితాఖిలక్ష్మాభృత్ । అనల్పలోచనః । తమ్ । ఆరురోహ । క్షితిపాకశాసనః.

టీ॥క॥ జితాఖిలక్ష్మాభృత్: జిత = జయింపఁబడిన, అఖిలక్ష్మాభృత్ = సమస్త భూపాలురుఁగలవాఁడును. (సమస్తపర్వతములుగలవాఁడును) అనల్పలోచనః; అనల్ప = విశాలమైన, లోచనః = నేత్రములుగలవాఁడును, అనల్ప = అధికసంఖ్యాకములైన, లోచనః = నేత్రములుగలవాఁడును. (అనగా, సహస్రాక్షుఁడును)నగు సః = ఆ క్షితిపాకశాసనః = భూమికింద్రుఁడును. (దేవేంద్రుఁడును)నగు నలమహారాజు, సింధుజం = సింధుదేశమునందుఁ బుట్టినదియు, (సముద్రమందుఁబుట్టినదియు) శీతమహస్సహోదరం: శీతమహఃస = చల్లని కాంతిగల చంద్రునితో, సహోదరం = సమానమైనదియు, (శీతమహఃస = చంద్రునికి, సహోదరం = తోఁబుట్టువును) ఉచ్చైఃశ్రవసః = ఉచ్చైఃశ్రవమను గుఱ్ఱముయొక్క, శ్రియం = శోభను, హరంతమ్ = హరించునదియు. (ఉచ్చైఃశ్రవముతో సమానమైనదియునగు) తం = ఆ, హయం = గుఱ్ఱమును, ఆరురోహ = ఎక్కెను.

శ్లేషచే నలాశ్వమునకుఉచ్చైఃశ్రవముతో సామ్యముఁ దేఁబడినది. కాన నిఁట నుపమాలంకారము. అది శ్లేషతో సంకీర్ణము, "క్షితి

పాకశాసనః," అని నలుని భూమికి నింద్రుడని చెప్పుట యతిశ యోక్త్యలంకారము.

సమాసములు :

సింధుజమ్:- సింధౌ జాయత ఇతి సింధుజః, తమ్ = సింధుజమ్

శీతమహస్సహోదరమ్: శీతం మహః యస్మ సః శీతమహాః, శీతమహా సహోదరః శీతమహస్సహోదరః, (శీతమహసః సహోదరః. శీతమహ స్సహోదరః) తం = శీతమహస్సహోదరమ్.

జితాఖిలక్ష్మాభృత్: క్ష్మాం బిభ్రతీతి = క్ష్మాభృతః, అఖిలాశ్చ తే క్ష్మాభృతశ్చ అఖిలక్ష్మాభృతః-జితాః, అఖిలక్ష్మాభృతఃయేన సః = జితాఖిలక్ష్మాత్.

అనల్పలోచనః: అనల్పే లోచనే యస్య సః = అనల్పలోచనః- (అన ల్పాని-లోచనాని యస్య సః = అనల్పలోచనః)

క్షితిపాకశాసనః : క్షితేః పాకశాసనః = క్షితిపాకశాసనః.

భావము :

సమస్త రాజులను జయించిన వాడును, విశాలలోచనములుకలవాడును (నమస్త పర్వతములను జయించిన వాడును, బహులోచనములు గలవాడునై) భూమి కింద్రుడుగ వెలయుచు సింధుదేశమున బుట్టినదియు, చంద్రునితో సమానమైనదియు, (సాగరమున జన్మించినదియు చంద్రునికి తోబుట్టువుగ వెలసినదియు) నగు నుచ్చైఃశ్రవము శోభను హరించుటచే దానికి సమానముగ మన్న తన గుఱ్ఱము నారోహించెను.

శ్లో॥ నిజా మయూఖా ఇవ తిగ్మదీధితిం
స్ఫుటారవిందాంకితపాణిపంకజమ్।
తమశ్వవారా జవనాశ్వయాయినం
ప్రకాశరూపా మనుజేశమన్వయుః॥ ౫౫

ప॥ వి॥ నిజాః । మయూఖాః । ఇవ । తిగ్మదీధితిమ్ । స్ఫుటారవిందాంకితపాణి పంకజమ్ । తమ్। అశ్వవారాః । జవనాశ్వయాయినం । ప్రకాశరూపాః । మనుజేశమ్ । అన్వయుః ।

టీక॥ నిజాఃన తనకు సంబంధించినవారును. ప్రకాశరూపాఃన ఉజ్జ్వలమైన రూపముకలవారును భాస్వరమగు రూపముగల వాయను నగు అశ్వ వారాఃన గుఱ్ఱపు రౌతులు, స్ఫుటారవిందాంకితపాణిపంకజమ్; స్ఫుట న్పష్టములైన. అరవింద న పద్మరేఖలచే, అంకిత న గుర్తింపబడిన, పాణిపంకజమ్ న తామర పుష్పమువంటి హస్తములుగలవాడును,(స్ఫుట న వికసించిన. అరవింద న తామర పుష్పములతో, అంకిత న గూడిన పాణిపంకజమ్ న పద్మమువంటి హస్తములు గలవాడును) జవనాశ్వ యాయినమ్, జవన న వేగముగల, అశ్వ న గుఱ్ఱముతో,(గుఱ్ఱములతో) యాయినం న పోవుచున్న. మనుజేశం న రాజైన నలుని, తిగ్మదీధితిమ్ న సూర్యుని, మయూఖా ఇవ — కిరణమువలె, అన్వయుఃన వెంబ డించిరి.

ఇచ్చట నలుని శ్లిష్టవిశేషణములతో సూర్యునితో పోల్చి నందు వలన—శ్లేష సంకీర్ణమగు నుపమ.

సమాసములు :

తిగ్మదీధితిమ్:- తిగ్మాఃదీధితయఃయస్య సఃన తిగ్మదీధితిఃతమ్ న తిస్మ దీధితిమ్—

స్ఫుటారవిందాంకితపాణిపంకజమ్:- స్ఫుటాని చ తాని అరవిందాని చ న స్ఫుటారవిందాని స్ఫుటారవిందైఃఅంకితే న స్ఫుటారవిందాంకితే. పాణీ పంకజే ఇవ న పాణిపంకజే, స్ఫుటారవిందాంకితే, పాణిపంకజే యస్య సఃన స్ఫుటారవిందాంకితపాణిపంకజఃన తం స్ఫుటారవిం దాంకితపాణిపంకజమ్.

అశ్వవారాఃన- అశ్వాన్ వారయం తీతి న అశ్వవారాఃన

జవనాశ్వయాయినమ్ న- జవనశ్చాసౌ అశ్వశ్చ న జనాశ్వఃజవనా శ్వేన యాతీతి జవనాశ్వయాయీ న తం, జవనాశ్వయాయినమ్—జవ నాశ్చ తే, అశ్వాశ్చ న జవనాశ్వాఃజవనాశ్వైఃయాతీతి న జవనాశ్వ యాయీ తం న జవనాశ్వయాయినమ్.

ప్రకాశరూపాఃన- ప్రకాశఃరూపం యేషాం తే ప్రకాశరూపాఃన

మనుజేశమ్:- మనుజానామీశఃన మనుజేశఃన తం న మనుజేశమ్.

భావము:

ఇందు సూర్యుని, కిరణములు వెంబడించినట్లు నలుని అశ్వారోహులు వెంబడించిరని శ్లేషచే చెప్పఁబడు చున్నది. ఉజ్జ్వలమైన ఆకారముగల తన రౌతులు; స్పష్టముగఁ గానవచ్చెడి పద్మరేఖలతో నంకితములగు హస్తములుగల్గి వేగము గల గుఱ్ఱమునై స్వారిచేయుచున్న నలమహారాజును; వెలుగు రూపముగఁ బ్రకాశించుచున్న కిరణములు: వికసిత పద్మములను హస్తములయందు ధరించినవాడై పెక్కుగుఱ్ఱములపై వెడలుచున్న సూర్యుని వెంబడించినట్లు వెంబడించిరి. నలుఁడిట నొక గుఱ్ఱమునై సవారి చేయుచుండును. సూర్యుడు సప్తాశ్వములపై స్వారిచేయుచుండును. సూర్యునిచేత వికసితములగు తామర వుష్పము లుండును-నలునిచేత స్పష్టముగ కానవచ్చెడి సాముద్రిక శాస్త్ర ప్రసిద్ధములగు పద్మరేఖలుండును. సూర్యుని, భాస్వరరూపములగు కిరణములు వెంబడించును. నలుని చక్కగ నలంకరించుకొని యుజ్జ్వల రూపులై వెలయు భటులు వెంబడింతురు. ఇట్లు రెండర్థములును శ్లేషచే నిందిమిడియున్నవి.

శ్లో॥ చలన్నలంకృత్య మహోరయం హయం
స వాహవాహోచితవేషపేశలః।
ప్రమోదనిష్పందతరాక్షిపక్ష్మభి
ర్వ్యలోకి లోకై ర్నగరాలయైర్నలః॥ ౬౬

ప॥ వి॥ చలన్ । అలంకృత్య । మహోరయం । హయం । సః । వాహవాహోచిత వేషపేశలః। ప్రమోదనిష్పందతరాక్షిపక్ష్మభిః। వ్యలోకి। లోకైఃl నగరాలయైఃl నలఃl

టీక॥ వాహవాహోచిత వేషపేశలః; వాహవాహ = గుఱ్ఱపుసవారికి, ఉచిత = తగిన, వేష = అలంకారముచే. పేశలః = రమ్యమయిన వాడైన సః = ఆ నలుఁడు, మహోరయం = గొప్ప వేగముగల. హయం = గుఱ్ఱమును, అలంకృత్య = భూషించి (అనగా తా నధిరోహించుటచే భూషించు అని యర్థము) చలన్ = వెళ్లుచు, ప్రమోదనిష్పందతరాక్షిపక్ష్మభిః ప్రమోద = సంతోషముతో, నిష్పందతర మిగుల నిశ్చలములగు, అక్షి పక్ష్మభిః = కండ్లరెప్పలుగల,నగరాలయైఃl = నగరవాసులగు,జనైఃl = జనులచే వ్యలోకి = చూడబడెను.

చలన్నలం, మహారయం, హయం. ఇత్యాదిశబ్ద పునరుక్తిచే నిజ వృత్త్యనుప్రాసాలంకారము.

సమాసములు:

మహారయ :– మహాన్, రయః యస్య సః = మహారయః, తం = మహారయమ్,

వాహవాహోచితవేషపేశలః :– వాహస్య – వాహః = వాహవాహః వాహవాహస్య ఉచితః = వాహవాహోచితః, వాహవాహచితశ్చ సౌ వేషశ్చ = వాహవాహోచిత వేషః, వాహవాహోచిత వేషేణ పేశలః = వాహ వాహోచిత వేషపేశలః।

ప్రమోదనిష్పందతరాక్షిపక్ష్మభిః :– అతిశయేన నిష్పందాని = నిష్పందతరాణి, ప్రమోదేన నిష్పందతరాణిః ప్రమోదనిష్పందతరాణిఃప్రమోదనిష్పందతరాణి — అక్ష్ణాంపక్ష్మాణి = అక్షిపక్ష్మాణి. ప్రమోద నిష్పందతరాణి–అక్షిపక్ష్మాణి యేషాం తే. ప్రమోదనిష్పందతరాక్షి పక్ష్మ సః.

నగరాలయైః :– నగరమ్. ఆలయః యేషాం తే = నగరాలయాః, తైః = నగరాలయైః

భావము :

గుఱ్ఱపు సవారికి దగిన వేషము ధరించుటచే మిగుల నందముగ గాన వచ్చు నా నలమహారాజు, గొప్పవేగముతో బోగల్గిన యాగుఱ్ఱమును తానధి రోహించుటచేతనే యలంకరించి, పోసాగెను. ఆదృశ్యమును పరమహర్షముతో రెప్పలల్లార్చక పౌరులందఱును గాంచిరి. ఇట్లు నలుని యశ్వారోహణము పౌరుల కందఱికిని మిక్కిలి హర్షదాయకముగ నుండినది.

శ్లో॥ ఋణాదథైష ఋణదాపతిప్రభః
ప్రభంజనాధ్యేయజవేన వాజినా।
సహైవ తాభిర్జన దృష్టివృష్టిభి
ర్బహిఃపురోఽభూత్ పురుహూతపౌరుషః॥ ౬౭

వ॥ వి॥ క్షణాత్ । అథ । ఏషః । క్షణదాపతిప్రభః । ప్రభంజనాధ్యేయజ న ।
వాజినా । సహ । ఏవ । తాభిః । జనదృష్టివృష్టిభిః । బహిః । పురః ।
అభూత్ । పురుహూత పౌరుషః॥

టీక॥ అథ = పిదప, క్షణదాపతిప్రభః: క్షణదాపతి = చంద్రునియొక్క, ప్రభః కాంతివంటి కాంతిగల్గిన, పురుహూత పౌరుషః = ఇంద్రుని పరాక్రమము వంటి పరాక్రమము గల్గిన, ఏషః = ఈ నలుడు ప్రభంజనాధ్యేయ జవేన. ప్రభంజన = వాయువుచే, అధ్యేయ = నేర్వతగిన, జవేన = వేగ ముగల, వాజివా = గుఱ్ఱముతో, క్షణాత్ = క్షణము కాలమునుండి; తాభిః = ముందు జెప్పబడిన జనదృష్టివృష్టిభిః, జన = పౌరుల యొక్క, దృష్టివృష్టిభిః = చూపుల వర్షములతో. పురః = పట్టణము నుండి. బహిః = వెలుపలనున్న వాడుగ। అభూత్ = ఆయెను.

మొదట పట్టణమందు తనపైన నేర్పడిన జనదృష్టి క్షణము కాలములోనే పట్టణము వెలుపల జూడబడెననుటచే నిట వేగాతిశయోక్తి.

సమాసములు:-

క్షణదాపతి ప్రభః ।. క్షణదాయాః పతిః = క్షణదాపతిః, క్షణదాపతేః ప్రభా ఇవ ప్రభా యస్యసః = క్షణదాపతిప్రభః

ప్రభంజనాధ్యేయజవేన : ప్రభంజనేన అధ్యేయః = ప్రభంజనాధ్యేయః, ప్రభంజనాధ్యేయః జవః యస్య సః = ప్రభంజనాధ్యేయజవః, తేన ప్రభంజనాధ్యేయజవేన.

జనదృష్టివృష్టిభిః- జనానాం దృష్టయః = జనదృష్టయః, జనదృష్టయ ఏవ పృష్టయః = జనదృష్టిపృష్టయః. తాభిః = జనదృష్టివృష్టిభిః

పురుహూతపౌరుషః:-పురుహూతస్య పౌరుషమివ పౌరుషం యస్య సః = పురుహూతపౌరుషః.

భావము:-

చంద్రుని వంటికాంతియు. నింద్రునివంటి పౌరుషముగల యానలుడు వాయువుగూడ నేర్చుకోతగిన యంతటి వేగముగల గుర్రముతో, జనులు తనపై

దృష్టులను వర్షించుచుండ నట్టి దృష్టి వర్షములతో క్షణకాలమున నగరము వెలు పలికి చేరెను. తొలుత నగరమున జూడబడిన నలుడు, క్షణకాలమున నగరము వెలుపల జూడబడెను కాన నాతని యశ్వవేగము వాయువేగమును గూడ మించినది.

శ్లో॥ తతఃప్రతీచ్ఛ ప్రహరేతి భాషిణో
పరస్పరోల్లా సితశల్యపల్ల వే।
మృషామృధం సాదిబలే కుతూహలా
న్నలస్య నాసీరగతే వితేనతుః॥ ఓఘ

ప॥వి॥ తతః।ప్రతీచ్ఛ। ప్రహర। ఇతి। భాషిణీ। పరస్పరోల్లాసిత శల్య పల్ల వే। మృషామృధం। సాదిబలే। కుతూహలాత్। నలస్య। నాసీర గతే। వితేనతుః.

వి॥క॥ తతః = పురమునుండి వెలుపలికి వచ్చిన పిదప, ప్రతీచ్ఛ = పట్టుకొనుము, ప్రహర = కొట్టుము ఇతి = అని, భాషిణీ = మాట్లాడునవియు, పర స్పరోల్లాసిత శల్యపల్ల వే, పరస్పర . ఒండొరులపైన. ఉల్లాసిత = విసరబడిన.శల్యపల్ల వే = తోమరాయుధములు గలవియునగు.నలస్య = నలునియొక్క. నాసీరగతే = సేనకుముందున్న. సాదిబలే = గుర్రపు దండున కుతూహలాత్ = వినోదమును ద్దేశించుట వలన, మృషా మృధం = కృత్రిమయుద్ధమును, వితేనతుః = చేసినవి.

సమాసములు :

పరస్పరోల్లాసిత శల్యపల్ల వే :- పరస్పరయోరుల్లాసితాని, పరస్పరోల్లాసి తాని, శల్యానాం పల్ల వాని = శల్యపల్ల వాని, పరస్పరోల్లాసితాని, శల్య పల్ల వాని యాభ్యాం తే = పరస్పరోల్లాసిత శల్యపల్ల వే.

మృషామృధమ్ :- మృషా మృధం = మృషామృధమ్ = తత్ = మృషామృధమ్॥.

నాసీరగతే :- నాసీరం గతే = నాసీరగతే.

భావము:

నలుడు నగరమునకు వెలుపలికిరాగానే యతని సేనకు ముందున్న యశ్వసైనికులు "పట్టుకొనుము" "కొట్టుము" అని మాట్లాడుచు నొండొరు

లపై బల్లెములు మున్నగు నాయుధముల కొనలను విసరుచు వినోదమునకై కృత్రిమయుద్ధమును సలిపిరి.

శ్లో॥ ప్రయాతుమస్మాక మియం కియత్పదం
ధరా తదంభోధిరపిస్థలాయతామ్ ।
ఇతీవ వాహై ర్నిజవేగదర్పితై ఃపయోధిరోధక్షమ ముద్ధతం రజః ॥ ౬౯

ప॥ వి॥ ప్రయాతుమ్ । అస్మాకమ్ ।ఇయం। కియత్ ।పదం ।ధరా ।తత్ ।అంభోధిః, అపి । స్థలాయతామ్ : ఇతి । ఇవ । వాహైః । నిజవేగదర్పితైః । పయోధిరోధక్షమమ్ । ఉద్ధతం । రజః ।

టీ॥క॥ ఇయం = ఈ (సముద్ర వ్యతిరిక్తమైన) ధరా = భూమి అస్మాకం = మనకు ప్రయాతుం = ప్రయాణము గావించుటకు కియత్ = ఎంత పదమ్ = స్థానము. తత్ = అందువలన అంభోధిరపి = సముద్రముగూడ స్థలాయతాం = నేలవలె నాచరించుగాత ఇతీవ = అని భావించునటు నిజవేగ దర్పితైఃనిజవేగ = తమవేగముచే దర్పితైః = గర్వించిన వాహైఃగుర్రములచే పయోధిరోధక్షమం పయోధి = సముద్రమును సైతమును కప్పివేయుటకు క్షమం = చాలినంత రజః = ధూళి ఉద్ధతం = రేపఁబడినది.

ధూళిని రేపుటకు "సముద్రము గూడనేలగ నాచరించునుగాత యని తలంచుట హేతువుగాదుగాన దానిని హేతువుగఁ జెప్పుటవలన హేతూత్ప్రేక్షాలంకారము.

సముద్రమును కప్పునంతటి ధూళి రేపలేక పోయినను, వానిని రేపినట్లు చెప్పుటవలన అతిశయోక్త్యలంకారము.

సమాసములు :

నిజవేగ దర్పితైః :— నిజశ్చాసౌ. వేగశ్చ = నిజవేగఃనిజవేగేన దర్పితాః, నిజవేగదర్పితాః = తైః = నిజవేగదర్పితైః.
పయోధిరోధక్షమమ్ :— పయోధేః రోధ: = పయోధిరోధః

భావము :

తమ వేగముచే గర్వించిన నలాశ్వములు సముద్రమును మినహాయించినచో మిగిలు భూమి ఎంత్రమాత్రము? దానిని, దాటిపోవుట కెంత కాలము పట్టును కావున నీభూమి మన ప్రయాణమునకు(జాలదుగాన సముద్రము గూడ భూమిగ మార్చబడినచో మనకు చాలవచ్చు నను నభిప్రాయముతో సముద్రమును(గూడ(గప్పి స్థలముగమార్చగలిగిన ధూళి యా గుట్టము లచే రేపబడినది.

శ్లో॥ హరేర్యదక్రామి పదైకకేన ఖం
పదైశ్చతుర్భిః క్రమణేఽపి తస్య నః।
త్రపా హరీణామితి నమ్రితాననై
ర్న్యవర్తి తై రర్ధనభః కృతక్రమైః॥ ౭౦

ప॥ వి॥ హరేః । యత్ । అక్రామి । పదా । ఏకకేన । ఖం । పదైః । చతుర్భిః । క్రమణే । అపి । తస్య । నః । త్రపా । హరీణాయ్ । ఇతి । నమ్రి తాననైః । న్యవర్తి । తైః । అర్ధనభఃకృతక్రమైః।

టీ॥క॥ యత్ = ఏ ఖం = ఆకసము, హరేః = విష్ణువుయొక్క ఏకకేన = ఒక్క టియేయైన పదా = పాదముచే అక్రామి = ఆక్రమింప(బడినది. అనగా లంఘింప(బడినది, చతుర్భిః = నాలుగైన, పదైః = పాదములచే తస్య = ఆయాకసముయొక్క క్రమణే = లంఘించుట కృతేసతి = చేయ(బడి సచో హరీణాం = అశ్వములైన (విష్ణువులైన) నః = మనకు త్రపా ఇతి = లజ్జయని తలంచినట్లుగ. నమ్రితాననైః = వంచ(బడిన తలలుగల తైః = ఆయశ్వములచే, అర్ధనభః కృతక్రమైః; అర్ధనభః = ఆకాశ మధ్యమందు కృతక్రమైః = లంఘనముచేసిన వానిచే, న్యపర్తి = మర లుట (సంభవించినది)

నమ్రితాననత్వమునకు. నభోమధ్యమందు లంఘించి ఆగుట కును లజ్జ హేతువుగాకపోయినను . హేతువుగ(జెప్పుటవలన ని(ట హేతూత్ప్రేక్ష వ్యంజకములగు, ఇవాదిశబ్దములు లేనందులన నది గమ్యము అర్ధనభః కృత్రక్రమణము జెప్పుటనలన, అశ్వములు గంతు

లతో పరుగిడుచున్నవనియు నందువలననే యవి యాకాశమును లంఘిం చుట సంభవమనియు సూచితము.

సమాసములు :

నమ్రితాననై ః:- నమ్రితాని ఆననాని యేషాం తే = నమ్రితాననాః తైః. నమ్రితాననై ః.

అర్ధనభఃకృతక్రమైః :- అర్ధంచ తత్ నభశ్చ అర్ధనభః అర్ధనభసి కృతాః అర్ధనభఃకృతాః అర్ధనభఃకృతాఃక్రమాః యేషాంతే, అర్ధనభఃకృతక్రమాః. తైః అర్ధనభఃకృతక్రమైః.

భావము :-

వామనావతారమునందు విష్ణువు ఒకపాదముచే నాకసము నాక్రమించినట్లు పురాణగాథ. కాన హరిశబ్దవాచ్యుఁడగు విష్ణు వొక పాదముచే నాక్రమించిన యాకస మును హరిశబ్దవాచ్యములగు నశ్వములు నాలుగుపాదములచే నాక్రమించుట లజ్జాకరమని భావించినట్లుగా, తలలువంచుకొని ఆకాశమధ్యమునుండియే మఱలినవి. ప్లుతగతితోపోయెడి యశ్వము నభోమధ్యము నంటుచు మఱల భూమికి దిగుచు వెళ్లుట స్వభావము. ఆకాశమధ్యమునకుపోయి, లజ్జాకలుగగా తల వంచుకొని మఱలినట్లిట నా స్వభావము భావింపఁబడుచున్నది.

శ్లో॥ చమూచరాస్తస్య నృపస్య సాదినో
జినోక్తిషు శ్రాద్ధతయేవ సైంధవాః
విహారదేశం తమవాప్యమండలీ
మకారయన్భూరితురంగమానపి॥ ౭౧

ప॥ వి॥ చమూచరాః। తస్య। నృపస్య। సాదినః। జినోక్తిషు। శ్రాద్ధతయా। ఇవ। సైంధవాః। విహారదేశం। తమ్। అవాప్య। మండలీమ్। అకారయన్। భూరితురంగమాన్। అపి

టీక॥ తస్య = ఆ, నృపస్య = నలునియొక్క, చమూచరాః: చమూ = సేన యందు. చరాః = సంచరించునట్టి, సైంధవాః = సింధుదేశమందుఁ బుట్టిన గుఱ్ఱములకు సంబంధించిన, సాదినః = గుఱ్ఱపు రౌతులు,

జినోక్తిషు = జైనసిద్ధాంతములయందు, శ్రాద్ధతయేవ = శ్రద్ధగల్గియుండుటచేతనో యనునట్లు. తం = ఆ. విహారభూమిం = విహరించునట్టి దేశము. అవాప్య = పొంది, తురంగమాన్ = గుఱ్ఱములను. భూరి = ఎక్కువగా. మండలీమపి = వర్తులముగ తిరుగుటను. (మండలాసనమును) అకారయన్ = చేయించిరి.

మండలీకరణమునకు, జైనసిద్ధాంతములయందు, శ్రద్ధ హేతువు కాకపోయినను, దానిని హేతువుగ జెప్పుటనలన హేత్వాక్షేప. జైన బౌద్ధమతములయందు మండలాకారముగ గూర్చొని కర్మానుష్ఠానము జేయుట ప్రసిద్ధము. వారి నివాసస్థలములు విహారములని చెప్పబడును.

సమాసములు:

చమూచరా: చమూషు చరంతీతి = చమూచరాః.

జినోక్తిషు: జినస్య ఉక్తయః = జినోక్తయః తాసు జినోక్తిషు.

సైంధవాః: సింధుషు భవాః = సైంధవాః = సైంధవాః.

భావము :—

ఆ నలుని సేనయందు సంచరించుచు, సింధుదేశమున జన్మించిన గుఱ్ఱములకు సంబంధించిన రౌతులు, ఆ గుఱ్ఱములను వర్తులాకారముగ నిలబెట్టి, జైన దర్శనమునందు శ్రద్ధగల్గినట్లు, విహారదేశములయందు మండలాకరణముతో ద్రిప్పిరి. న బౌద్ధమతములయందు విహారములయందు, ఆ మతస్థులు మండలాకారముగ గూర్చొని కర్మానుష్ఠానములుగావింతురు. ఆ విధముగనే గుఱ్ఱములచే మండలస్థితిని చేయించి యా మతమందు తమకున్న శ్రద్ధను ప్రకటించుచున్నారా యనునట్లు రౌతులు వర్తించిరి. మండలీకరణముతో నశ్వవిన్యాసము గావించిరనుట తాత్పర్యము.

శ్లో॥ ద్విషద్భిరేవాస్య విలంఘితా దిశో
యశోభిరేవాబ్ధిరకారి గోష్పదమ్।
ఇతీవ ధారామవధీర్యమండలీ
క్రియాశ్రియా మండి తురంగమైస్థలీ॥ ౬—౭

ప॥ వి॥ ద్విషద్భి: । ఏవ। అస్య। విలంఘితాः । దిశः । యశోభిः । ఏవ । అబ్ధి॥
అకారి । గోష్పదమ్ । ఇతి । ఇవ । ధారామ్ । అవధీర్య । మండలీ
క్రియాశ్రియా । అమండి । తురంగమైः । స్థలీ ।

టీ॥క॥ అస్య = ఈ నలుని యొక్క ద్విషద్భిరేవ = శత్రువుల చేతనే దిశः = దిక్కులు విలంఘితాः = దాటఁబడినవి అస్య = ఇతని యొక్క యశోభిరేవ = కీర్తులచేతనే అబ్ధిः = సముద్రము, గోష్పదం = గోవుపాదపు పరిమితి గలదిగ. కృతः = చేయఁబడినది. ఇతీవ = ఇట్లు భావించినట్లు. తురంగమైः = గుర్రములచే ధారాం = ధారాగతులను నైదింటిని. అవధీర్య = తిరస్కరించి, మండలీక్రియాశ్రియా మండలీక్రియా = సగము దుముకఁటమున్నగు మండలీకరణ క్రియయొక్క శ్రియా = లక్ష్మిచే, స్థలీ = ఆ యకృత్రిమమగు భూమి అమండి = భూషింపఁబడినది.

వి॥ "ఇతీవధారామవధీర్య" ఇత్యాదిగ ధారాగతులను తిరస్కరించుటకు శత్రుకృతమగు దిగ్లంఘనము. యశఃకృతమగు సాగర గోష్పదీకరణము హేతువులు గాకపోయినను, వానిని హేతువులఁగఁ జెప్పుటవలన హేతూత్ప్రేక్ష.

"ఆస్కందితం, ధౌరితకం, రేచితం, వల్గితం, ప్లుతమ్, గతయోఽమూः పంచ ధారాः" అని అయిదు విధములఁగు ధారాగతులు గుర్రముల కుందునని ప్రసిద్ధి.

సమాసములు :

గోష్పదమ్:- గోः పదమ్ = గోష్పదమ్।
మండలీ క్రియాశ్రియా :- మండల్యాः క్రియా, మండలీక్రియా, మండలీక్రియాయాः శ్రీः = మండలీక్రియాశ్రీः. తయా = మండలీక్రియాశ్రియా॥

భావము :

నలునిచేఁ దఱుమబడిన శత్రువులు నానాదిక్కులకు వెళ్ళిపోయిరి కాన నాదిక్కులకు తామువెళ్లుట ప్రతిష్ఠాకరముగాదు. నలుని యశస్సులచే సముద్రములు గప్పఁబడి గోపుపాద మాత్రటిదిగఁ జేయఁబడినవి. కాన నట్టిసముద్రము

లకు వెళ్లుటయు ప్రతిష్ఠాకరముగాదు. ఏలయనగా ఒకరుచేసిన పనినే మఱియొక రును జేసినచో నది లోకమున మెచ్చఁబడదు. ప్రస్తుతము నలాదిక్కులకు శత్రు వులు వెళ్లుట వలన, మఱల తాము వెళ్ళుటలో విలువయుండదు. అట్లే నలుసము ద్రములను గీర్తియలము కొనినందువలన నచటికితాము వెళ్లుటయు మెప్పునుబడ యదు.కాన దిక్కులును సముద్రములును నొరులచే డాయంబడినందువలన వానిని మఱల తాము డాయునియ్య కొనక గుర్రములన్నియు నొకచో నిలబడి తమ యాస్కంతాది ధారాగతులను వదలి మండలీకరణములతో, నా బీటిభూమిని శోభా వంతము గావించినవి. ఇందు నలునిశత్రువులు నలుదిక్కులకు తఱుమఁబడిరనియు నలునికీర్తి సముద్రముల గ్రమ్మికొనిన దనియుఁ జెప్పుటవలన నలుని ప్రతాప కీర్తుల యాధిక్యము ధ్వనితము.

శ్లో॥ అచీకరచ్చారుహాయేన యా భ్రమీ
ర్నిజాతపత్రస్య తలస్థలే నలః,।
మరుత్కిమద్యాఽపి న తాసు శిక్షతే
వితత్య వాత్యామయచక్రచంక్రమాన్॥ ౪౩

ప॥ వి॥ అచీకరత్। చారు। హాయేన। యాఃఁ। భ్రమీఃఁ। నిజాతపత్రస్య। తలస్థలే। నలఃఁ। మరుత్। కిమ్। అద్య। అపి। న। తాసు। శిక్షతే। వితత్య। వాత్యామయచక్రచంక్రమాన్.

టీక॥ నలఃఁ = నలుడు చారు చక్కగా.హాయే = గుర్తించుచే. నిజాతపత్రస్య నిజ = తనదగు ఆతపత్రస్య = గొడుగునకు. తలస్థలే = అడుగుభాగము నందు. యాఃఁ = ఏ. భ్రమీఃఁ = మండలగతులను. అచీకరత్ = చేయిం చెనో. తాసు = ఆ మండలక్రియలందు మరుత్ = వాయువు అద్యాపి = ఇప్పటికిని వాత్యామయచక్రచంక్రమాన్; వాత్యామయ = వాత సమూహ భ్రమరూపములైన. చక్రచంక్రమాన్ = మండలగతులను. వితత్య = అధికముగ. న శిక్షతే కిమ్ = నేర్చుటలేదా ఏమి ?

"న శిక్షతే కిం" నేర్చుటలేదా ఏమి యని చెప్పుటవలన, అప్రసక్త మగు గతిశిక్షణకు ప్రసక్తత్వ ముత్ప్రేక్షింపఁబడినది గాన నుత్ప్రేక్ష. వాయువునకుఁగూడ సంభావితములుగాని గతులనుఁ జేయించెనని సూచితము.

సమాసములు :-

నిజాతపత్రస్య : నిజం చ తత్ ఆతపత్రం చ నిజాతపత్రమ్, తస్య = నిజాతపత్రస్య,

తలస్థలే : తలమేవ స్థలమ్ తలస్థలమ్, తస్మిన్ తలస్థలే.

వాత్యామయచక్రచంక్రమాన్ :

వాతానాం సమూహాః = వాత్యాః. వాత్యానాం వికారాః = వాత్యామయాః. చక్రస్య చంక్రమాః = చక్రచంక్రమాః. వాత్యామయాశ్చ తే చక్రచంక్రమాశ్చ = వాత్యానుయచక్రచంక్రమాః = తాన్ వాత్యామయచక్రచంక్రమాన్.

భావము :

నలుడు తన గొడుగుక్రింద నా హయముచే చక్కగా గొన్ని మండలగతులను జేయించెను అట్టి మండలగతుల విషయమున వాయువు శిక్షణను విశేషముగ పొందినట్లు లేదు. ఒకవేళ పొందియున్నచో నా వాయువు సైత మట్టి సుడిగాడ్పుగతులనే చూపునుగదా. కాన వాయువునకుగూడ నభ్యస్తముగాని మండలగతులను నలుడు తన యశ్వముచే జేయించుటవలన వాయువును మించిన గతివిశేషము లశ్వములకున్నవని సిద్ధించినది.

శ్లో॥ వివేశ గత్వా స విలాసకాననం
తతః క్షణాత్క్షోణిపతిర్ధృతీచ్ఛయా ।
ప్రవాళరాగచ్ఛురితం సుషుప్సయా
హరిర్ఘనచ్ఛాయమివాంభసాం నిధిమ్॥ ౭౪

ప॥ వి॥ వివేశ । గత్వా । సః । విలాసకాననం । తతః । క్షణాత్ । క్షోణిపతిః । ధృతీచ్ఛయా । ప్రవాళరాగచ్ఛురితం । సుషుప్సయా । హరిః । ఘనచ్ఛాయమ్ । ఇవ । అంభసాం । నిధిమ్.

టీక॥ తతః = తర్వాత, సః = ఆ క్షోణిపతిః = ప్రభువైన నలుడు, క్షణాత్ = క్షణ కాలమున, గత్వా = వెళ్లి. ధృతీచ్ఛయా; ధృతి = సంతోషము నందలి, ఇచ్ఛయా = కోరికచే. ప్రవాళరాగచ్ఛురితమ్; ప్రవాళ = చిగురు టాకుల యొక్కయు, (పవడముల యొక్కయు) రాగ = ఎఱ్ఱదనముచే

చ్ఛురితం = వ్యాప్తమైనదియు (పూయఁబడి నదియు) ఘనచ్ఛాయం = దట్టమైన నీడఁగలదియు (మేఘకాంతిగలదియు)నగు విలాసకాననం = క్రీడావనమును, (వకార బకారముల కభేదముండుటవలన బిలాసకాననం: బిలాసక = సర్పముల యొక్క ఆననం = జీవనసాధనమును) సుషుప్సయా = నిదురింపవలయునని కోరికచే, హరిః = విష్ణువు అంభసాం. నిధిమివ = ఉదకములకు నిధియగు సముద్రమును వలె, వివేశ = ప్రవేశించెను.

"అంభసాం నిధిమివ వివేశ" యని విష్ణువు సముద్రమును వలె నలుఁడు విలాస వనమును ప్రవేశించెనని చెప్పుట వలన నుపమాలంకారము. అది శ్లేషతో ననుప్రాణితము.

సమాసములు :

విలాసకాననమ్ : విలాసస్య కాననమ్ = విలాస కాననమ్, తత్ = విలాస కాననమ్.

బిలాస కాననమ్ : బిలే-ఆసతే ఇతి = బిలాసకాఃబిలాసకానామ్, అన నమ్ = బిలాస కాననమ్ - తత్ - బిలాసకాననమ్.

క్షోణిపతిః : క్షోణ్యాఃపతిః = క్షోణిపతిః.

ధృతీచ్ఛయా : ధృత్యాఽఽచ్ఛా = ధృతీచ్ఛా = తయా ధృతీచ్ఛయా.

ప్రవాళరాగచ్ఛురితమ్ : ప్రవాళానాం రాగఃప్రవాళరాగఃప్రవాళ రాగేణ చ్ఛురితమ్ = తత్ = ప్రవాళరాగచ్ఛురితమ్.

ఘనచ్ఛాయమ్ : ఘనా చ్ఛాయా యస్మిన్ తత్ = ఘనచ్ఛాయం = తత్ = ఘనచ్ఛాయమ్, ఘనానాం చాయా యస్మిన్ సఃఘనచ్ఛాయఃతం = ఘనచ్ఛాయమ్.

భావము :

శ్రీ మహా విష్ణువు పవడంపు గాంతులతో నుపలిప్తమై మేఘకాంతితో నొప్పుచు, సర్పములకు నివాస భూమియై, జీవనము గల్పించు సముద్రమును, విదురింపఁ బ్రవేశించిన విధముగ నలమహారాజు సుఖమును కాంక్షించి చిగురు

టాకులఁ గాంతులతో, బూయఁబడినదియు, దట్టమైన నీడగలదియునగు నుద్యాన మునుఁ బ్రవేశించెను.

శ్లో॥ వనాంతపర్యంతముపేత్య సస్పృహం
క్రమేణ తస్మిన్నవతీర్ణదృక్పథే ।
న్యవర్తి దృష్టిప్రకరైః పురౌకసా
మనువ్రజద్బంధుసమాజబంధుభిః॥ ౭౫

ప॥ వి॥ వనాంతపర్యంతమ్ । ఉపేత్య । సస్పృహం । క్రమేణ । తస్మిన్ । అవతీర్ణ దృక్పథే । న్యవర్తి । దృష్టిప్రకరైః । పురౌకసామ్ । అనువ్రజద్బంధు సమాజ బంధుభిః।

టీక॥ అనువ్రజద్బంధుసమాజబంధుభిః; అనువ్రజత్ = స్నేహము వలన వెంబడించుచున్న, బంధు సమాజ = చుట్టముల సంఘముతో, బంధు భిః = సమానములగు, పురౌకసాం = నగరవాసుల యొక్క దృష్టిప్రక రైః, = దృష్టి సమూహములచే, వనాంత పర్యంతం: వనాంత = అడవి యంచు యొక్క, పర్యంతం = అవధిని, వనాంత = జల ప్రాంతము యొక్క, పర్యంతం = అవధిని, సస్పృహం = అభిలాష యుక్తముగ, ఉపేత్య = వెళ్లి, క్రమేణ = క్రమముగా, తస్మిన్ = ఆ నలుఁడు అవతీర్ణ దృక్పథే: అవతీర్ణ = అతిక్రమింపఁ బడిన దృక్పథే = నేత్ర విషయము కాగా, న్యవర్తి = మఱలుట (దృష్టి సమూహములు మఱలినవి యని యర్థము)

"అనువ్రజద్బంధుసమాజబంధుభిః" - అని బంధు సమాజముతో సమానముగ దృష్టులు చెప్పఁబడుటవలన నిట నుపమాలంకా రము "ఆవనాంతాద్రోదకాంతాత్ ప్రియం పాంథమను వ్రజేత్" అని వనాంతము వఱకును, నీటి వఱకును, ప్రియమైన బాటసారిని బ్రయాణ కాలమం దనుసరింపవలయునని శాస్త్రముండుటవలన, నిట నలుని వెంట వచ్చు బంధువుల దృష్టి సమూహము నలుని యుద్యానవనము వఱకును వెంబడించి సాగనంపినవి.

సమాసములు:-

వనాంతం : వనస్య అంతః = వనాంతః వనాంతస్య పర్యంతః = వనాంత పర్యంతః, తం, వనాంతపర్యంతమ్.

సస్పృహమ్ : స్పృహయా సహితం యథా తథా = సస్పృహమ్.

అవతీర్ణ దృక్పథే : దృశోః పంథా = దృగ్పథః, అవతీర్ణః = దృక్పథః యేన సః = అవతీర్ణ దృక్పథః = తస్మిన్ = అవతీర్ణ దృక్పథే.

దృష్టి ప్రకారైః : దృష్టీనాం ప్రకారాః = దృష్టి ప్రకారాః, తైః = దృష్టి ప్రకారైః.

పురౌకసామ్: పురం-ఓకః యేషాం తే. పురౌకసః, తేషాం, పురౌకసామ్.

అనువ్రజద్బంధుసమాజబంధుభిః : బంధూనాం సమాజః = బంధు సమాజః, అనువ్రజంశ్చాసౌ బంధుసమాజశ్చ = అనువ్రజద్బంధు సమాజః, అనువ్రజద్బంధు సమాజేన బంధవః = అనువ్రజద్బంధు సమాజబంధవః = తైః, అనువ్రజద్బంధుసమాజబంధుభిః.

భావము :

నలుడు విలాస వనమున కేగునపుడు పౌరుల యొక్క చూడ్కుల సమూహములు, వెంబడించి సాగనంపు బంధువులతో సమానములైయా నలుని ఉద్యానవనము వఱకును సాగనంపి (నీటి పట్టు వఱకును సాగనంపి) యతడు దృష్టి విషయమును దాటిపోగనే యా పౌరుల చూడ్కులు మఱలి వచ్చినవి. తమ యింటి నుండి బంధువులు ప్రయాణ మగునపుడు వారిని నీటిపట్టు వఱకును సాగనంపి తిరిగి వచ్చుట ధర్మము గాన నాధర్మమిట పౌరదృష్టులచే నిర్వహింపఁబడినది.

శ్లో॥ తతః ప్రసూనే చ ఫలే చ మంజులే
స సమ్ముఖీనాంగుళినా జనాధిపః।
నివేద్యమానం వనపాల పాణినా
వ్యలోకయత్కాననరామణీయకమ్॥ ౭౬

ప వి. తతః । ప్రసూనే । చ । ఫలే । చ । మంజులే । సః । సమ్ముఖీనాంగుళినా । జనాధిపః । నివేద్యమానం । వనపాలపాణినా । వ్యలోకయత్ । కానన రామణీయకమ్ ।

అర్థము:- తతః = వనమును ప్రవేశించిన తర్వాత. సః = ఆ జనాధిపః = నలమహారాజు. మంజుళే = మనోహరమైన. ప్రసూనే = పుష్పవిషయ మందును ఫలే చ = ఫలవిషయమునందును. సమ్ముఖీనాంగుళినా: సమ్ముఖీన = ఎదుటనున్న వస్తువును ప్రదర్శించెడి. అంగుళినా = వ్రేలు గల వనపాలపాణినా. వనపాల = తోటమాలియొక్క. పాణినా = చేతిచే. నివేద్యమానం = చూపబడుచున్న. కాననరామణీయకం = ఉద్యాన సౌందర్యమును. వ్యలోకయత్ = చూచెను.

ఇచ్చట నలునకు ఉద్యాన సౌందర్యమును, వ్రేలిపెట్టి తోటమాలి చూపుట స్వాభావికముగాన, స్వభావోక్తి.

సమాసములు :

సమ్ముఖీనాంగుళినా :- సమ్ముఖస్య దర్శినీ = సమ్ముఖీనా, సమ్ముఖీనా, అంగుళిః యస్య సః = సమ్ముఖీనాంగుళిః తేన = సమ్ముఖీనాంగుళినా.

వనపాలపాణినా:- వనం పాలయతీతి = వనపాలః వనపాలస్య పాణిః = తేన వనపాలపాణినా.

కాననరామణీయకమ్ :- రమణీయస్య భావః = రామణీయకమ్. కాననస్య రామణీయకమ్ = కాననరామణీయకమ్.

భావము:-

నలుడు ద్యానమును ప్రవేశించిన తర్వాత తోటమాలి, యా నలున కా యుద్యానములోని పుష్పములను, ఫలములను వ్రేలితో నిర్దేశించి చూపు చుండగా తానా యుద్యానము యొక్క సౌందర్యమును చూచెను.

శ్లో॥ ఫలాని, పుష్పాణి, చ పల్లవే కరే
వయోతిపాతోద్గతవాతవేపితే।
సితైస్సమాదాయ మహర్షివార్ధకా
ద్వనే తదాతిథ్యమశిక్షి శాఖిభిః॥ ౨౨

ప, వి. ఫలాని । పుష్పాణి । చ । పల్లవే । కరే । వయోతిపాతోద్గతవాతవేపితే । సితైః । సమాదాయ । మహర్షి వార్ధకాత్ । వనే । తదాతిథ్యమ్ । అశిక్షి । శాఖిభిః ।

టీక॥ వయోఽతి పాతోద్గతవాత వేపితే, వయః = పక్షుల యొక్క, (బాల్య వయస్సు యొక్క) అతిపాత = ఎగురుటచే (అతిక్రమణచే) ఉద్గత = సంభవించిన, వాత = గాలిచే, (వాత దోషముచే) వేపితే = కదలింప బడిన (వణికింప బడిన) వల్లవే = చిగురుటాకనెడి, కరే = చేతియందు (చిగురువంటి హస్తమందు) ఫలాని = పండ్లను, పుష్పాణి = పూలను సమాధాయ = ఉంచుకొని, స్థితైః = ఉన్నటువంటి, వనే = ఉద్యానమందలి, శాఖిభిః = వృక్షములచే (వేదశాఖల నధ్యయనము గావించినవారిచే) తదాతిథ్యమ్; తత్ = ఆ నలునికై న, ఆతిథ్యం = అతిథి సత్కారము, మహర్షివార్ధకాత్ = వృద్ధులయిన మహర్షి సంఘము నుండి అశిక్షి = నేర్వ బడినది.

"తదాతిథ్యం శాఖి రశిక్షి" యని, "యా నలునికై యాతిథ్యము వృక్షములచే నేర్వబడినదా యేమి" యని చెప్పుటవలన నిటనుత్ప్రేక్షాలంకారము. ఇవాది వ్యంజకములు లేనందువలన నది గమ్యము. అదియు నిందలి రూపకశ్లేషలచేనుత్థాపితమై వానితో సాంకర్యమందుటవలన నా యలంకారముల కిందు సంకరము.

సమాసములు :

వయోఽతి పాతోద్గతవాతవేపితే : వయసోఽతిపాతః, వయోఽతిపాతః. వయోతిపాతేన ఉద్గతః, వయోతిపాతోద్గతః, వయోఽతిపాతోద్గతశ్చాసౌ వాతశ్చ, వయోతిపాతోద్గతవాతః, వయోతిపాతోద్గతవాతేన. వేపితః = వయోతి పాతోద్గతవాతవేపితః, తస్మిన్, వయోతి పాతోద్గతవాత వేపితే.

మహర్షి వార్ధకాత్ : వృద్ధానాం సమూహః వార్ధకమ్ మహర్షీణాం వార్ధకమ్, మహర్షి వార్ధకమ్, తస్మాత్, మహర్షి వార్ధకాత్.

తదాతిథ్యమ్ : తస్య ఆతిథ్యమ్ = తదాతిథ్యమ్.

భావము:-

ఆవనమందలి వృక్షములు పక్షు లెగిరిపోవుటవలన నేర్పడిన గాలికి గదలిన చిగురు జేతియందు, ఫలములను బుష్పములను నుంచుకొనినవై, ఆ నలునికి జేయనగు నాతిథ్యమును, వనమందలి వృద్ధులగు ఋషుల సంఘమున నేర్చుకొనినవో యనునట్లుండినవి.

ఆ వనమందలి వేదాధ్యయన సంపన్నులు వయస్సు గడచుటచే నేర్పడిన వాత దోషముచే వణకుచున్న హస్తములయందు ఫల పుష్పములు నుంచుకొని నలుగురికి జేయదగు నాతిథ్యమును పృథ్వులగు మహర్షుల సంఘమునుండి నేర్చు కొనిరో యన్నట్లుండిరని శ్లేషచే నేర్పడు నర్థాంతరమునకు తాత్పర్యము.

శ్లో॥ వినిద్ర పత్రాళి గతాళికైతవా
న్మృగాంక చూడామణి వర్జనార్జితమ్ ।
దధానమాశాసు చరిష్ణు దుర్యశ
స్స కౌతుకీ తత్ర దదర్శ కైతకమ్॥ ౭౮

ప॥ వి॥ వినిద్ర పత్రాళిగతాళికైతవాత్ । మృగాంక చూడామణి వర్జనార్జితమ్। దధానమ్ । ఆశాసు । చరిష్ణు । దుర్యశః । సః । కౌతుకీ । తత్ర । దదర్శ। కైతకమ్.

టీక॥ వినిద్ర పత్రాళిగతాళి కైతవాత్, వినిద్ర = వికసించిన, పత్ర = ఆకుల యొక్క, అళి = వరుసను, గత = పొందిన, అళి = తుమ్మెదలయొక్క కైతవాత్ = నెపమువలన, ఆశాసు = దిక్కులయందు, చరిష్ణు = సంచరించు స్వభావముగల, దుర్యశః = అపకీర్తిని, దధానం = ధరించుచున్న కైతకం = మొగలి పూవును, తత్ర = ఆవనమందు, కౌతుకీ(సన్) = కూతూహలముగలవాడై, సః = ఆ నలుడు, దదర్శ = చూచెను.

"వినిద్ర పత్రాళి గతాళి కైతవాత్" అనునెడ, కైతవ శబ్దము చే దుమ్మెదలయందలి యళిత్వమును మఱుగు పఱచి యందు నపకీర్తిత్వము నారోపించుటవలన పహ్నవాలంకారము. శివుడు మొగలి పూవునకు శాప మొసంగుటవలన నది యతని పూజకు నిషిద్ధమై యా బహిష్కరణము వలన నపకీర్తిని బొందినది.

సమాసములు :

వినిద్ర పత్రాళి గతాళి కైతవాత్ : వినిద్రాణి చ, తాని పత్రాణి చ, వినిద్ర పత్రాణి, వినిద్ర పత్రాణామాళయః వినిద్ర పత్రాళయః, వినిద్ర పత్రాళిః గతాః = వినిద్ర పత్రాళిగతాః, వినిద్ర పత్రాళి గతాశ్చ తాః అళయశ్చ, వినిద్ర పత్రాళి గతాళయః, వినిద్ర పత్రాళి గతాళీనాం, కైతవమ్,

వినిద్ర పత్రాళి గతాళి కైతవమ్ = తస్మాత్ వినిద్ర పత్రాళి గతాళి కైత వాత్.

మృగాంక చూడామణి వర్జనార్జితమ్ : మృగాంకః చూడామణిః యస్యాః = మృగాంకచూడామణిః మృగాంక చూడామణినా వర్జనం, మృగాంక చూడామణి వర్జనమ్, మృగాంక చూడామణి వర్జనేన ఆర్జితం, మృగాంక చూడామణి వర్జనార్జితమ్, తత్ = మృగాంక చూడామణి వర్జనార్జితమ్.

దుర్యశః : దుష్టం చ తత్ యశశ్చ = దుర్యశః, తత్ = దుర్యశః.

కౌతుకీ : కౌతుకమస్య అస్తీతి = కౌతుకీ.

కైతకమ్ : కేతక్యాః కుసుమం = కైతకమ్.

భావము :-

ఆ యుద్యానమునందు పూచిన పూరేకులపై వ్రాలి యున్న తుమ్మెదలను నెపముతో పరమ శివుడు తన్ను పరిహరించుటవలని పాపముచే నేర్పడిన యప కీర్తిని ధరించుచున్న నలుఁడు గాంచెను. పరమ శివుడు మొగలి పూవునకు శాపము నొసంగుట చేనది యతని పూజకు నిషిద్ధమని పురాణ ప్రసిద్ధి అప కీర్తి నలుపుగ నుండటంవలన తుమ్మెదలపైనవి యారోపింపఁ బడినవి. కాన తుమ్మెదలా మొగలి పూవులపై వ్రాలి నపుడు ఆ పూలు శివుడు వర్జించుటచే సంప్రాప్తమైన యపకీర్తిని ధరించునట్లున్నవి.

శ్లో॥ వియోగభాజాం హృది కంటకైః కటు
ర్నిధీయసే కర్ణిశరస్స్మరేణ యత్ ।
తతో దురాకర్షతయా తదంతకృ
ద్విగీయసే మన్మథ దేహదాహినా॥ ౭౯

ప వి, వియోగభాజాం । హృది । కంటకైః । కటుః । నిధీయసే । కర్ణిశరః । స్మరేణ । యత్ । తతః । దురాకర్షతయా । తదంతకృత్ । విగీయసే । మన్మథదేహదాహినా ।

టీక॥ హే కైతక = ఓ మొగలిపూవా! యత్ = ఎందు వలన. స్మరేణ = మన్మథునిచే. వియోగభాజాం = విరహులయొక్క. హృది = హృదయమందు.

కంటకైః = తన ముండ్లచే. కటుః = తీక్ష్ణమైన కర్ణి. శరః = కర్ణము లతో గూడిన బాణముగ నిధీయసే = ప్రయోగింపబడుచున్నావో. తతః = అట్లు కర్ణిశర మగుట వలననే. దురాకర్షతయా = లాగుట కశక్య మగుట వలన, తదంతకృత్. తత్ = ఆ వియోగులకు. అంతకృత్ = హంతకమగుచు. మన్మథ దేహదాహినా = మన్మథుని దేహమును దగ్ధము గావించిన పరమేశ్వరునిచే. విగీయసే = నిందింపబడుచున్నావు.

ఇందు కైతకమునందు కర్ణిశరత్వమునారోపించుట వలన రూప కాలంకారము. ఈశ్వరుడు మొగలీపూవును నిందించుటకు. వియోగులనధి హింసించుట కారణము కాకపోయినను, దానిని కారణముగ జెప్పుటవలన నుత్ప్రేక్షాలంకారము. వ్యంజకమును చెప్పనందు వలన నది గమ్యము అది పైరూపకాలంకారముచేనుత్థాపితము గాననారెంటికిని సంకరము.

సమాసములు :-

వియోగభాజామ్ :- వియోగం భజంతీతి = వియోగభాజః. తేషాం = వియోగ భాజామ్.

కర్ణిశరః :- కర్ణీ చాసౌ శరశ్చ = కర్ణిశరః.

దురాకర్షతయా :- ఆకృష్టుమశక్యః = దురాకర్షః. దురాకర్షస్య భావః = దురాకర్షతా, తయా, దురాకర్షతయా.

తదంతకృత్:- తేషామంతః = తదంతః. తదంతం కరోతీతి = తదంత కృత్

మన్మథదేహదాహినా :- మన్మథస్య దేహః = మన్మథదేహః. మన్మథ దేహస్య దాహీ = మన్మథదేహదాహీ. తేన = మన్మథదేహదాహినా.

భావము:

ఓ మొగలిపువ్వా! నీవు ముండ్లతో తీక్ష్ణమై యిఱువైపుల కర్ణముగల బాణముగ నేర్పడి.మన్మథునిచే వియోగులహృదయములయందు నాటబడు చున్నావు తర్వాతనాహృదయములనుండి లాగుటకశక్యమగుటవలన నీవా వియో గులకు మారకమగుచున్నావు ఇట్లు పరమశివునకు ద్వేషింపదగిన మన్మథునకు

నీవు సాధనమగుటవలననే యాతనివలన నీవు నిందింపఁబడుచున్నావు కానిమఱి యొక కారణము వలనగాదు.

శ్లో॥ త్వదగ్రసూచీసచివస్య కామినో
ర్మనోభవస్సీవ్యతి దుర్యశఃపటౌ।
స్ఫుటం చ పత్త్రైఃకరపత్రమూర్తిభిః
వియోగిహృద్దారుణి దారణాయతే॥ ౮౦

ప. వి. త్వదగ్రసూచీసచివఃసఃకామినోఃమనోభవఃసీవ్యతి దుర్యశఃపటౌ స్ఫుటం చ పత్త్రైఃకరపత్రమూర్తిభిఃవియోగిహృద్దారుణి దారణాయతే।

టీక॥ త్వదగ్రసూచీ సచివఃత్వత్ = నీ యొక్క. అగ్ర = కొనలనెడి. సూచీ=సూదులను. సచివఃసహకారముగాగల్గిన. సఃఆ ప్రసిద్ధమైన. మనోభవఃమన్మథుఁడు. కామినోఃకామినీ కాముకులకు దుర్యశఃపటౌ; దుర్యశఃధీరత్వము లేనివారను సపకీర్తి రూపములగు పటౌవస్త్రములను, సీవ్యతికుట్టుచున్నాఁడు (కించ = మఱియు) కరపత్ర మూర్తిభిఃఅంపపుటాకారము గల్గిన. పత్త్రైఃనీ యాకులచే వియోగిహృద్దారుణిఃవియోగి = విరహులయొక్క. హృత్ = హృదయమనెడి. దారుణి = కొయ్యయందు దారణాయతే = ఛేదించువాఁడుగ నాచరించుచున్నాడు. స్ఫుటం = స్పష్టము,

"దుర్యశఃపటౌ" అని యపకీర్తిని వస్త్రములుగఁ రూపించుట వలన రూపకాలంకారము. వియోగహృద్దారుణి యని వియోగుల హృదయమును కొయ్యతో రూపించుటవలన మఱియొక రూపకాలంకారము. దారణాయతే యని మన్మథుని ఛేదకుని వలెఁ జెప్పుట వలన ఉపమాలంకారము. అది 'వియోగిహృద్దారుణి యనునెడ హృదయ దారువను రూపకముతో ననుప్రాణితము.

సమాసములు :

త్వదగ్రసూచీ సచివః :- తవ అగ్రాణి = త్వదగ్రాణి. త్వదగ్రాణ్యేవ సూచ్యః. తదగ్రసూచ్యః, త్వదగ్రసూచ్యః నచివాఃయస్య సః = త్వదగ్ర సూచీసచివః.

కామినోః :- కామీ చ, కామినీ చ = కామినౌ. తయోఃకామినోః.

మనోభవః :- మనసి_భవతీతి = మనోభవః.

దుర్యశఃపటౌ:- దుష్టే చ తే యశసీ చ = దుర్యశసీ. దుర్యశసీ ఏవ పటౌ దుర్యశకఃపటౌ. తౌ = దుర్యశఃపటౌ.

కరపత్ర మూర్తిభిః :- కరపత్రస్య మూర్తి రివ మూర్తిః. యేషాం తే. కరపత్ర మూర్తయః తైఃకరపత్రమూర్తిభిః

వియోగి హృద్దారుణీ :- వియోగినాం హృదయమ్ = వియోగి హృద యమ్. వియోగిహృదయమేవ దారు = వియోగి హృద్దారు = తస్మిన్ వియోగి హృద్దారుణీ

దారణాయతే :- దారణ ఇవ ఆచరతీతి = దారణాయతే.

భావము :

ఓ మొగలిపువ్వా!మన్మధుడు నీకొనలనెడి సూదులలో కామునకును కాముకురాలికిని నపకీర్తియనెడి వస్త్రమును గుట్టుచున్నాడు.అంపమువలె నుండు. నీ పూరేకులచే విరహుల హృదయమనెడి కొయ్యను నరకువాడుగ నామన్మధు డాచరించుచున్నాడు. ఇది స్పష్టము.

శ్లో॥ ధనుర్మధుస్విన్న కరోఽతిభీమజా
పరం పరాగైస్తవ ధూళిమాస్తయన్।
ప్రసూనధన్వా శరసాత్కరోతి మా
మితి క్రుధాక్రుశ్యత తేన కైతకమ్॥ ౮౧

ప. వి. ధనుర్మధుష్విన్నకరః। అతిభీమజాపరం। పరాగైఃతవ। ధూళిహస్తయన్ ప్రసూనధన్వా । శరసాత్। కరోతి । మామ్। ఇతి । క్రుధా । అక్రుశ్యత । తేన । కైతకమ్॥

టీ॥ హేకైతక = ఓ కేతక పుష్పమా। ప్రసూన ధన్వా = పుష్పములను ధనస్సునందు కలిగిన మన్మధుడు, మధుస్విన్న కరః = మధు = మక రందముచే. స్విన్న = తడిపిన. కరః = చేయికలవాడై. తవ = నీ యొక్క. పరాగైః = పుప్పొడిచే. ధూళిహస్తయన్ = మాటి మాటికి. ధూళిని చేతికి బట్టించుకొనిన వానిగ దన్ను జేసికొనుచు అతిభీమ జాపరం. అతి = మిక్కిలి. భీమజా = దమయంతియందు. పరం = ఆసక్తిని బొందిన. మాం = నన్ను. శరసాత్ = బాణములకు వశముగ కరోతి = చేయుచున్నాడు. ఇతి = ఈ మూడుశ్లోకములయందును చెప్పిన రీతిగ. తేన = ఆరాజుచే. క్రుధా = కోపముతో. కైతకం = మొగలిపూవు అక్రుశ్యత = ఆక్రోశింపబడెను.

సమాసములు :

ధనుర్మధు స్విన్నకరః : ధనుషః – మధు = ధనుర్మధు, ధనుర్మధునా స్విన్నౌ = ధనుర్మధు స్విన్నౌ, ధనుర్మధు స్విన్నౌ కరౌ యస్య సః ధనుర్మధు స్విన్నకరః.

అతిభీమజాపరం : భీమాత్ జాయత ఇతి = భీమజా, భీమజాయాం పరః = అతి భీమ జాపరః, అత్యంతం భీమజా పరః = అతి భీమజా పరః తమ్ = అతి భీమజా పరమ్.

ధూళి హస్తయన్ : ధూళిభిః ఉద్వాసిత హస్తమాత్మానం కరోతీతి, ధూళి హస్తయన్.

ప్రసూనధన్వా : ప్రసూనాని ధనుషి యస్య సః ప్రసూనధన్వా, లేదా – ప్రసూనం ధనుః యస్య సః = ప్రసూనధన్వా.

శరసాత్ : శరాణామధీనః = శరసాత్ – తం – శరసాత్.

కైతకమ్ : కేతక్యాః పుష్పమ్ = కైతకమ్.

భావము :

ఓ కేతకీ పుష్పమా ! పూవిల్తుడగు మన్మధుడు, తన పూవిల్లు నుండి స్రవించెడి మకరందముతో దడిసిన హస్తములు గలవాడై, నీ పు పొ్వాడులను తన చేతికి బట్టించుకొనిన వాడై, ధనస్సును జారనీక గట్టిగ బట్టుకొని, దమ యంతిపై మిక్కిలి యాసక్తి జెందిన నన్ను బాణములకు లక్ష్యము గావించు కొనుచున్నాడు. నీ పుపొ్వాడి లేనిచో నతని చేతినుండి విల్లు జారిపోవుట వలన నతడు నన్నేమి చేయగలడని యీ విధముగ రాజు కోపముతో మొగలి పూవు పైదన యాక్రోశమును వెల్లడి జేసెను.

శ్లో విదర్భ సుభ్రూస్తన తుంగతా ప్తయే
ఘటానివాఽపశ్యదలం తపస్యతః ।
ఫలాని ధూమస్య ధయానధోముఖాన్
స దాడిమే దోహదధూపిని ద్రుమే॥ ౮౨

ప॥ వి॥ విదర్భ సుభ్రూస్తన తుంగ తా ప్తయే । ఘటాన్ । ఇవ । అపశ్యత్ । అలం । తపస్యతః । ఫలాని । ధూమస్య । దయాన్ । అధోముఖాన్ । సః। దాడిమే । దోహద ధూపిని । ద్రుమే.

టీక॥ సః = ఆ నలుడు, దోహదధూపిని; దోహద = అకాలమున వృక్షములు పుష్పించుటకు సాధనమైన, సంస్కార రూపమైన ధూపముగల. దాడిమే ద్రుమే = దాడిమ వృక్షమందు, ఫలాని = పండ్లను, విదర్భ సుభ్రూస్తన తుంగ తా ప్తయే; విదర్భ సుభ్రూ = విదర్భ దేశపు సుందరియగు దమ యంతియొక్క, స్తన = స్తనములయొక్క, తుంగ తా = ఔన్నత్యము యొక్క. ఆ ప్తయే = ప్రాప్తికై, అలం = మిక్కిలి, తపస్యతః = తపస్సు జేయునవియును, ధూమస్య = ధూమమును, ధయాన్ = పానము చేయునవియును, అధోముఖాన్ = ముఖమును క్రిందికి వాల్చినవియునగు ఘటానివ = కుండలనువలె, అపశ్యత్ = చూచెను.

" ఘటానివ " యని దాడిమపండ్లను కుండలుగ నుత్పేక్షించుట వలన నుత్పేక్షాలంకారము – వృక్షములకును, లతలకును, నకాలమున,

పుష్ప ఫలముల నొసంగునట్లు చేసెడి సంస్కారము దోహద మనఁబడు నని శబ్దార్ణవమునఁ జెప్పఁబడినది. అదెట్లన—

"తరుగుల్మ లతాదీనానుకాలే కుశలై: కృతం ।

పుష్పాద్యుత్పాదకం ద్రవ్యం దోహదం స్యాత్తు తత్క్రియా।"

మ ఱి యు, మేక పొలసు నీటితో దడుపుచు, మేక వెంట్రుకలతోడను, మేక పొలసుతోఁడను పొగవేయుట దాడిమచెట్లు ఫలించుటకు శ్రేష్ఠమైన దోహదమని చెప్పఁబడియున్నది. అదెట్లన—

"మేషా మిషాంబు సంసేక స్తత్క్రియా మిష ధూపనమ్ ।

శ్రేయానయం ప్రయోగో హి దాడిమీఫల వృద్ధయే". అని, మ ఱి యు దాడిమచెట్లు పెద్ద పండ్లను నిండుగఁ గాయుటకును విశేష దోహద క్రియలు శాస్త్రములయందుఁ జెప్పఁబడియున్నవి.

సమాసములు:

విదర్భ సుభ్రూ స్తనతుంగ తాప్తయే : విదర్భాణాం సుభ్రూ:, విదర్భ సుభ్రూ:. విదర్భ సుభ్రువ: స్తనౌ = విదర్భ సుభ్రూ స్తనౌ. విదర్భ సుభ్రూ స్తనయో: తుంగతా. విదర్భ సుభ్రూ స్తన తుంగతా. విదర్భ సుభ్రూ స్తన తుంగ తాయా:, ఆప్తి:. విదర్భ సుభ్రూ స్తన తుంగతా ప్తి:, తస్యై = విదర్భ సుభ్రూ స్తన తుంగతా ప్తయే.

అధోముఖాన్: అధ: ముఖం యేషాం తే = అధోముఖా:, తాన్ = అధోముఖాన్.

దోహద ధూపిని : దోహదస్య ధూప: = దోహద ధూప:, దోహద ధూప:, అస్య అస్తేతి = దోహద ధూపీ, తస్మిన్ = దోహద ధూపిని.

భావము :

ఆ నలుఁడు దోహద ధూపముగల దాడిమీ వృక్షమందలి ఫలములనుఁ జూచి యవి దమయంతి దేవియొక్క స్తనముల యౌన్నత్యము పొందుటకై తల క్రిందులై ధూపమును పానము గావించుచుఁ దపస్సు చేయుచున్న కుండలో యని భావించెను.

శ్లో వియోగినీ మైక్షత దాడిమీమసౌ
ప్రియాస్మృతే స్స్పష్టముదీత కంటకామ్ ।
ఫల స్తనస్థాన విదీర్ణరాగి హృ
ద్విశచ్ఛుకాస్య స్మరకింశుకాశుగామ్॥ లా3

ప॥ వి॥ వియోగినీమ్ । ఐక్షత । దాడిమీమ్ । అసౌ । ప్రియాస్మృతేః । స్పష్టమ్। ఉదీతకంటకామ్ । ఫల స్తనస్థాన విదీర్ణ రాగి హృద్విశచ్ఛు కాస్యస్మరకిం శుకాశుగామ్.

టీక॥ అసౌ = ఈ నలుడు, ప్రియస్మృతేః = ప్రియుని స్మరించుట వలన, స్పష్టం = స్ఫుటముగ, ఉదీతకంటకామ్ = ఉదీత = ఉద్భవించిన కంట కాం = తన శరీరమందలి ముళ్లనెడి రోమాంచములు గలదియు, ఫల స్తన-స్థాన విదీర్ణరాగి హృద్విశచ్ఛు కాస్యస్మరకిం శుకాశుగామ్. ఫల = ఫలములనెడి స్తన = స్తనములను, స్థాన = స్థానమందు, విదీర్ణ = చీల్చ బడినదియు, రాగి = రక్తవర్ణముగలదియు (అనురాగము గలదియు)నగు హృత్ = హృదయమందు, విశత్ = ప్రవేశించుచున్న, శుకాస్య = చిలుక ముక్కనెడి, స్మర = మన్మథునియొక్క, కింశుక = మోదుగమొగ్గయను ఆశుగామ్ = బాణము గల్గిన, దాడిమీం = దాడిమయనెడి, వియోగినీం = విరహిణిని (వి = పక్షుల యొక్క యోగినీం = సంబంధముగల దానిని) ఐక్షత = చూచినది.

"దాడిమీం, వియోగినీమ్" అని, దాడిమ యనెడి "విరహిణిని" అని రూపించుటవలన రూపకాలంకారము.

"శుకాస్య స్మరకింశుకా శుగామ్" అని చిలుక ముక్కును, మన్మ థుని మోదుగ పూవనెడి యమ్ములగ జెప్పుటవలనను రూపకాలంకారము.

"ఉదీత కంటకామ్" అని, ఉద్భవించిన ముళ్లనెడి లోమాంచ ములు గల్గినట్లు చెప్పుటవల్ల శ్లిష్ట రూపకము.

"రాగి హృత్" అని, ఎఱ్ఱదనము గలదియు, ననురాగము గల దియునని చెప్పుటవలన శ్లేష.

సమాసములు :-

వియోగినీమ్ : వియోగః అస్యాఃఅస్తీతి = వియోగినీ, తాం = వియోగినీం, వీనాం యోగః = వియోగః, వియోగః అస్యాఃఅస్తీతి వియోగినీ తాం = వియోగినీమ్.

ప్రియస్మృతేః : ప్రియస్య స్మృతిః = ప్రియస్మృతిః, తస్యాఃప్రియస్మృతేః.

ఉదీత కంటకామ్ : కంటకా ఏవ కంటకాఃకంటకాఃఉదీతాఃకంటకాఃయస్యాం సా ఉదీత కంటకా తామ్ = ఉదీత కంటకామ్.

ఫలస్తనస్థాన విదీర్ణరాగి హృద్విశచ్ఛ కాస్యస్మరకింశుకాళుగామ్ : ఫలే ఏవ స్తనౌ = ఫలస్తనౌ, ఫలస్తనా వేవ స్థానం; ఫలస్తవస్థానం, ఫలస్తనస్థానే విదీర్ణం, ఫలస్తనస్థాన విదీర్ణం రాగఃఅస్యాఃఅస్తీతి = రాగి, రాగి చ తత్ హృచ్చ = రాగి హృత్, ఫలస్తనస్థాన విదీర్ణం చ తత్ రాగి హృచ్చ = ఫలస్తనస్థాన విదీర్ణరాగిహృత్, ఫలస్తనస్థానవిదీర్ణరాగిహృది విశత్ = ఫలస్తన — హృద్విశత్, శుకస్య ఆస్యం = శుకాస్యమ్ హృద్విశచ్ఛ తత్ శుకాస్యం చ = ఫలస్తన - - -శుకాస్యమ్, కింశుక మేవ ఆళుగఃకింశుకాళుగఃస్మరస్య కింశుకాళుగఃస్మరకింశుకాళుగఃఫల...శుకాస్య మేవ స్మరకింశుకాళుగఃయస్యాస్నా = ఫలస్తనస్థాన విదీర్ణరాగి హృద్వి శచ్ఛుకాస్య స్మరకింశుకాళుగా, తామ్ ఫలస్తనస్థాన విదీర్ణరాగి హృద్విశచ్ఛుకాస్య స్తనకింశుకాళుగామ్.

భావము :-

నలుడా యుద్యానమందలి దాడిమను విరహిణిగ భావించుచున్నాడు ఆ దాడిమ ప్రియుని స్మరించుట వలన, బొడమిన రోమాంచములుగ గానవచ్చు తనముళ్లతో నిండిన దై తన ఫలము లనెడి స్తనముల యందు తొలి వేయుటచే, జిందిన నెత్తుట నెఱ్ఱబారిన అనురాగముల హృదయమున, జొచ్చుకొనిన చిలుక ముక్కునెడి, మన్మధుని మోదుగపూవు బాణము గల్గిన విరహిణిగ, (పక్షులతో, గూడినవిగ) గాంచెను. ఆ దాడిమ యందలి ముళ్లు పులకములవలె గానవచ్చుచున్నది.

దాని ఫలములనెడి స్తనములను చిలుకలు తమ ముక్కులచే బొడుచుటవలన ఆ ఫలరసము స్రవించి హృదయమునకంటినది. ఎట్టని యా రసముచే నా హృదయము రాగముగలదైనది. అనురాగముగలదైనదని త్వరిత ఫలరస మెట్టిగనుండుట వలన నెత్తుగగూడ భావింపఁబడినది. అట్టి రక్తమగు హృదయమున చొచ్చుకొనిన చిలుకముక్కు మన్మథుని బాణమగు మోదుగమొగ్గగ భావింపఁబడినది. ఇట్టి రోమాంచములనఁదగు కంటకములతోడను, ఫలములనఁదగు స్తనములకడ చీల్చి యందుండిస్రవించిన రసరక్తముతోఁగమ్మిన హృదయమునుఁజొచ్చుకొనిన మన్మథుని మోదుగమొగ్గయమ్మనదగు చిలుకముక్కుతోడను నొప్పిన దాడిమను విరహిణిగ నలుఁడు గాంచెను.

శ్లో॥ స్మరార్ధచంద్రేషునిభే క్రశీయసాం
స్ఫుటం పలాశేఽర్ధజుషాం పలాశనాత్ ।
స వృంతమాలోకత ఖండమన్వితం
వియోగిహృత్ఖండిని కాలఖండజమ్॥ లా ళ

ప॥ వి॥ స్మరార్ధచంద్రేషునిభే । క్రశీయసాం। స్ఫుటం । పలాశే । అర్ధజుషాం । పలాశనాత్ । సః । వృంతం । ఆలోకత । ఖండం। అన్వితం । వియోగి హృత్ఖండిని । కాలఖండజం ।

టీక॥ సః = ఆనలుడు స్మరార్ధచంద్రేషునిభే, స్మర = మన్మథునియొక్క. అర్ధచంద్ర = అర్ధచంద్రాకారమగు ఇషు = బాణముతో. నిభే = సమానమైనదియు వియోగిహృత్ఖండిని; వియోగి = విరహాలయొక్క. హృత్ = హృదయములను. ఖండిని = భేదించునదియు క్రశీయసామ్ = విరహముచే మిక్కిలి కృశించిన అధ్వజుషామ్ = బాటసారులయొక్క. పలాశనాత్; పల = మాంసమును. అశనాత్ = తినుటవలన. స్ఫుటం = స్పష్టముగ. పలాశే = పలాశమను సార్థకనామముగలదియునగు మోదుగ మొగ్గయందు అన్వితం = అతికియున్న. వృంతం = తొడిమెను కాల ఖండజం = యుగ్మితనెడి యవయవమునుండి యుద్భవించిన ఖండం = ముక్కుగా. ఆలోకత = చూచెను

"హృంతం కాలఖండజమ్" అని మోదుగతొడిమెను యకృత్ఖండ ముగ జెప్పుటవలన నిట వ్యస్తరూపకము యకృత్తు మనుష్యశరీరమున కుడిభాగమునను౦డు నల్లని మాంసఖండము. "పలాశనాత్ పలాశ" మ్మని బాటసారుల మాంసమును తినుటచే పలాశమను సార్థకనామమేర్ప డినదని నిర్వచనమిచ్చుటవలన నిరుక్తాలంకారము.

సమాసములు :

స్మరార్ధచంద్రదేషునిభే. ఇషవః అర్ధచంద్రా ఇవ = అర్ధచంద్రదేషవః = స్మరస్య అర్ధచంద్రదేషవః = స్మరార్ధచంద్రదేషవః. స్మరార్ధచంద్రదేషుభిః సదృశమ్ స్మరార్ధచంద్రదేషునిభమ్: తస్మిన్: తస్మిన్ = స్మరార్ధచంద్రదేషునిభే—

పలాశే :- పలమశ్నాతీతి = పలాశః. తస్మిన్ పలాశే.

అధ్వజుషామ్:- అధ్వానం జుషన్తీతి = అధ్వజుషః = తేషామ్. అధ్వజుషామ్.

పలాశనాత్:- పల్యా అశనమ్ = పలాశనమ్ తస్మాత్ పలాశనాత్॥

వియోగిహృత్ఖండినిః- వియోగినాం హృందిని = వియోగిహృందిని. వియోగిహృదాంఖండి = వియోగిహృత్ఖండి తస్మిన్ వియోగిహృత్ఖండినిని.

కాలఖండజే:- కాలఖండాత్ జాయత ఇతి = కాలఖండజమ్ తస్మిన్ = కాలఖండజే.

భావము :

నలుడు మోదుగపూవును జూచి భావించిన విధమిందు వరింపబడినది ఆ మోదుగపూవు మన్మథుని యర్ధచంద్రాకారపు బాణము వలె నుండి విరహ ముచే కృశించిన బాటసారుల మాంసమును భక్షించుట వలన, పలాశమని సార్థక నామమును వహించినది అట్టి మోదుగపూవునకు వెనుకనతికియున్న తొడిమను అది వియోగహృదయములను భేదించి వారి మాంసమును భక్షించుట వలన నతి కిన యకృత్తుయొక్క ముక్కగా నలుడు భావించెను,

శ్లో॥ నవా లతా గంధవహేన చుంబితా
కరంబితాంగీ మకరందశీకరైః।
దృశా నృపేణ స్మితశోభికుట్మలా
దరాదరాభ్యాం దరకమ్పినీ పపే॥ 8

ప॥ వి॥ నవా। లతా। గంధవహేన। చుంచితా। కరంబితాంగీ। మకరందశీకరైః।
దృశా। నృపేణ। స్మితశోభికుట్మలా। దరాదరాభ్యాం। దరకంపినీ। పపే।

టీక॥ గంధవహేన = వాయువుచే. చుంబితా = తాకబడినదియు (గంధవహేన = చందనమువూసికొనిన పురుషునిచే. చుంచితా = వీక్షింపబడినదియు) మకరందశీకరైః మకరంద = పుష్పరసముయొక్క. శీకరైః = బిందువులచే కరంబితాంగీ; కరంబిత = మిశ్రితమైన. అంగీ = శరీరముగలదియు (కరంబిత = తడిసిన. అంగీ = శరీరముగలదియు) స్మితశోభికుట్మలా; స్మిత = వికసించుటచే శోభి = శోభించు. కుట్మలా = మొగ్గలుగలదియు (స్మిత = చిఱునవ్వుచే. శోభి = ప్రకాశించు. కుట్మలా = మొగ్గలవంటి దంతములుగలదియు) దరకంపినీ; దర = కొంచము. కంపినీ = కదలుచున్న దియు. (దర = భయముచే కంపినీ = వణకుగలదియునగు) నవా = నూతనమైన. లతా = తీగె, (తీగెవంటి కాంత) నృపేణ = రాజుచే. దరాదరాభ్యాం; దర = భయముతోడను. ఆదర = ఆశతోడను. పపే = చక్కగా చూడబడినది.

ఇచ్చట ప్రస్తుత లతావిశేషణముల సామ్యముచే నప్రస్తుతమగు నాయికావృత్తాంతము ప్రతీయమానమగుటవలన సమాసోక్త్యలంకారము.

సమాసములు :

గంధవహేన:- గంధం వహతీతి = గంధవహః తేన = గంధవహేన.
కరంబితాంగీ:- కరంబితమ్ అంగం యస్యాస్సా = కరంబితాంగీ

మకరందశీకరైః:- మకరందస్య శీకరాః = మకరందశీకరాః తైః = మకరందశీకరైః.

స్మితశోభికుట్మలా:- స్మితేన శోభీని = స్మితశోభీని, స్మితశోభీని కుట్మలానియస్యాస్సా = స్మితశోభికుట్మలా.

దరాఽదరాభ్యామ్:- దరశ్చ అదరశ్చ = దరాదరౌ. తాభ్యాం = దరా దరాభ్యామ్.

దరకంపినీ:- దరం కంపినీ = దరకంపినీ. దరేణ = కంపినీ = దర కంపినీ.

భావము ;

గాలిచే తాకఁబడినదియు, మకరందబిందువులచేఁ దడిసినదియు, వికాసముచే శోభించు మొగ్గలుగలది కొంచముకదలుచున్నదియునగు నవలతను నలుఁడు భయాదరముతోడ జూచెను.

శరీరమునకు గంధము పూసికొనిన పురుషుని చే వీక్షింపఁబడినదియు శరీరమందలి స్వేదబిందువులచే తడిసినదియు చిఱునగవుచే శోభించు మొగల వంటి దంతములుగలదియు, భయముచేఁ గంపించునట్టి యొక నూతనమగు కాంతచూఁడఁదినది.

శ్లో॥ విచిన్వతీఃపాంథపతంగహింసనై
రపుణ్యకర్మాణ్యళికజ్జలచ్ఛలాత్।
వ్యలోకయచ్చంపకకోరకావళీ
స్స శంబరారేర్బలిదీపికా ఇవ॥

ప॥ వి॥ విచిన్వతీఃఁ। పాంథపతంగహింసనైఃఁ। అపుణ్యకర్మాణీ। అళికజ్జలచ్ఛలాత్। వ్యలోకయత్। చంపకకోరకావళీఃఁ। సఃఁ। శంబరారేః। బలిదీపికాఃఁ। ఇవ।

పాంథపతంగహింసనైఃఁ, పాంథ = బాటసారులనెడి. పతంగ = పక్షుల యొక్క. హింసనైఃఁ = వధలచేత. అపుణ్యకర్మాణీ = పాపకర్మములను. అళికజ్జలచ్ఛలాత్; అళికజ్జల = కాటుకలవంటి తుమ్మెదల యొక్క. ఛలాత్ = నెపమువలన. నిచిన్వతీఃఁ = సంపాదించునట్టి. చంపకకోర కావళీఃఁ; చంపక = సంపెంగచెట్ల యొక్క. కోరకావళీఃఁ = మొగ్గల వరు

సలను. శంఖరాశేః = మన్మథునియొక్క. బలిదీపికాఇవ = పూజార్థపుదీప ములోయనునట్లు. సః = ఆనలుడు వ్యలోకయత్ = చూచెను.

"అళిజ్జలచ్ఛలాత్" అని 'కాటుకల వంటి తుమ్మెదల నెపముతో పాపకర్మములను వహించునట్లు' చెప్పుటవలన. అళికజ్జలములయందు. అళికజ్జలత్వమును. నిషేధించి పాపకర్మత్వము నారోపించుటవలన అపహ్నవాలంకారము.

"బలిదీపికాఇవ" యని సంపెంగ మొగ్గలను పూజాదీపములో యనునట్లున్నవని చెప్పుటవలన. ఉత్ప్రేక్షాలంకారము.

సమాసములు :

పాంథపతంగహింసనై :- పథి గచ్ఛంతీతి పాంథాః, పాంథా ఏవ పతంగాః, పాంథ పతంగాః పాంథ పతంగానాం హింసనాని = పాంథ పతంగహింసనాని తైః = పాంథ పతంగ హింసనైః

అపుణ్యకర్మాణి: పుణ్యస్య కర్మాణి = పుణ్య కర్మాణి, న పుణ్య కర్మాణి అపుణ్య కర్మాణి, తాని = అపుణ్యకర్మాణి.

అళికజ్జలచ్ఛలాత్: అళయ: కజ్జలానీవ = అళికజ్జలాని, అళికజ్జలాన్యేవ చ్ఛలమ్ = అళికజ్జ లచ్ఛలం, తస్మాత్ = అళికజ్జలచ్ఛలాత్.

చంపక కోరకావళీ: చంపకస్య కోరికాః = చంపకకోరకాః, చంపక కోరకాణామ్ — ఆవళయః, చంపకకోరకావళయః = తాః = చంపక కోరకావళీ:.

బలిదీపికా: బలేః దీపికాః, బలిదీపికా: తాః = బలిదీపికాః ॥

భావము :

ఆ యుద్యానమందు సంపెంగ మొగ్గలపై కాటుకవంటి నల్లని తుమ్మెదలు వ్రాలియున్నవి. పక్షులవలె దీనులగు బాటసారులకు విరహవేదన నుద్దీపింపఁజేసి వానినందఱిని హింసించుటవలన సంప్రాప్తములగు పాపకర్మము లను చేర్చి పెట్టుకొనుచున్నవిగ నాసంపెంగమొగ్గలు తుమ్మెదలు వ్రాలుటవలన కానవచ్చున్నవి. మఱియు నా సంపెంగమొగ్గలు కామోద్దీపకములగుట వలన

మన్మథుని పూజకై యుంచఁబడిన దీపము లోయనునట్లు కనఁబడుచున్నవి. పాప ములు నలుపురంగు గల్గి యుండునని కవిసమమముగాన నల్లని తుమ్మెదలు పాపములుగ భావింపఁబడినవి. మొగ్గలను, పూజాదీపములుగఁ జెప్పుటవలన. నా మొగ్గలపై వ్రాలిన తుమ్మెదలను, ఆ దీపపు మసిగ చెప్పుటకై కాటుకతోఁ బోల్చెను. అట్టి సంపెంగ పూలను నలుఁడు గాంచెను.

శ్లో॥ అమన్యతాసౌ కుసుమేషుగర్భజం
పరాగమంధంకరణం వియోగినామ్।
స్మరేణ ముక్తేషు పురా పురారయే
తదంగభస్మేవ శరేషు సంగతమ్॥ ౮౭

ప॥ వి॥ అమన్యత। అసౌ। కుసుమేషుగర్భజం। పరాగం। అంధంకరణం। వియోగినాం। స్మరేణ। ముక్తేషు। పురా। పురారయే। తదంగభస్మ। ఇవ। శరేషు। సంగతమ్।

టీక॥ అసౌ = ఈనలుడు, కుసుమేషు గర్భజమ్, కుసుమ = పుష్పములను, ఇషు = బాణములయొక్క అనగా మన్మథ బాణముల యొక్క గర్భ జమ్ = లోపలనుండిఁ గల్గినదియు, వియోగినాం = విరహులకు. అంధం కరణం = గుడ్డితనముఁ గావించునదియునగు పరాగం = ధూళిని, పురా = పూర్వము, పురారయే = శివునికై స్మరేణ = మన్మథునిచే ముక్తేషు = విడునఁబడిన, శరేషు = బాణములయందు, సంగతం = తగులుకొనిన, తదంగభస్మేవ = తత్ = ఆశివునియొక్క, అంగ = శరీరమందలి భస్మేవ = భస్మమోయనునట్లు అమన్యత = తలంచెను.

వి. "తదంగభస్మేవ" యని, పుష్పబాణముల యందలి పుప్పొ డిని శివుని శరీరమందలి భస్మమో యనునట్లు చెప్పుట వలననుత్ప్రే క్షాలంకారము. పూర్వము మన్మథుఁడు శివునిపైఁ బ్రయోగించిన బాణము లివియె యని యభిప్రాయము. లేని చో నీబాణములకు భస్మమంటుట కవకాశము లేదు.

సమాసములు :

కుసుమేషుగర్భజమ్:- కుసుమాన్యేవ ఇషవః = కుసుమేషవః, కుసుమేషూణాంగర్భః = కుసుమేషుగర్భాత్ జాయత ఇతి = కుసుమేషుగర్భజః తం, కుసుమేషుగర్భజమ్.

అంధంకరణమ్:- అనంధాః, అంధాః = క్రియంతే అనే నేతి = అంధంకరణః, తం = అంధంకరణమ్.

తదంగభస్మ:- తస్య అంగం = తదంగం, తదంగస్య భస్మ = తదంగభస్మ = తత్ = తదంగభస్మ.

భావము :

ఆ యుద్యానమందు కామబాణములగు పుష్పముల నుండి దూళి రాలుచున్నది. అది వియోగుల నేత్రములలో బడి వారినంధులనుగావించుచున్నది. అట్టి పుప్పొడిని నలుడు, పూర్వము మన్మథుడు శివునిపై ప్రయోగించిన, బాణములకు ఓగులొక్కసిన, యాశివునిమేన, బూసి కొనిన భస్మముగదలంచెను. అప్పుడు శివునిపై ప్రయోగించిన పుష్పబాణములే యుద్యానమునందిప్పుడు పుప్పొడిని వెదజల్లుచున్నవి.

శ్లో॥ పికాఽవనే శృణ్వతి భృంగహుంకృతై
ర్దశాముదంచత్కరుణం వియోగినామ్।
అనాస్థయా సూనకరప్రసారిణీం
దదర్శ దూనఃస్థలపద్మినీం నలః॥ ౮౮

ప॥ వి॥ పికాత్। వనే। శృణ్వతి। భృంగహుంకృతైః। దశామ్। ఉదంచత్కరుణం। వియోగినామ్। అనాస్థయా। సూనకరప్రసారిణీం। దదర్శ। దూనః। స్థల పద్మినీం। నలః।

టీ॥ వనే = ఉద్యానము. పికాత్ = కోకిల నుండి భృంగహుంకృతైః: భృంగ = తుమ్మెదల యొక్క హుంకృతైః = హుంకారములతో, వియోగినాం = విరహులయొక్క దశాం = అవస్థను, ఉదంచత్ కరుణమ్: ఉదంచత్

= ఉదయించిన కరుణం = కనికరముగలుగునట్లుగా, ఉదంచత్ = వికసించిన కరుణం = కరుణవృక్షము గలుగుసట్లుగా, శ్రుణ్వతి సతి = వినుచుండగా, అనాస్థయా = వినుటకాసక్తి లేకుండుటచే, సూనకర ప్రసారిణీమ్, సూన = పుష్పమను, కరం = చేతిని ప్రసారిణీం = చాపుచున్న, స్థలపద్మినీం = మెట్టుతామరను నటః = నలుడు, దూనః = సంతాపము జెందినవాడై దదర్శ = చూచెను.

వి. "సూనకరప్రసారిణీమ్" అని పుష్పమనెడి చేతిని, జాపుచున్నదో యనునట్లు చెప్పుటవలన నుత్ప్రేక్షాలంకారము. వ్యంజకములగు ఇవాదిశబ్దములను, ప్రయోగించనందువలన నడియిట గమ్యము— కోకిలలు కూయునపుడు కరుణ వృక్షములు వికసించునని 'ఉదంచత్కరుణ' మనునెడ శ్లేష యాశ్రయింపఁబడినది.

సమాసములు :

భృంగహుంకృతైః— భృంగాణాం హుంకృతాని = భృంగహుంకృతాని, తైః = భృంగహుంకృతైః ॥

ఉదంచత్కరుణమ్:- ఉదంచతీ కరుణా యస్మిన్ కర్మణి తత్కథా భవతి తథా = ఉదంచత్ కరుణమ్.

అనాస్థయా:— న అస్థా = అనాస్థా, తయా, అనాస్థయా.

సూనకరప్రసారిణీమ్:- సూనమేవ కరః = సూనకరః సూనకరస్య ప్రసారిణీ = సూనకరప్రసారిణీ = తాం సూనకరప్రసారిణీమ్.

స్థలపద్మినీం:— స్థలస్య పద్మినీ = స్థలపద్మినీ తాం = స్థలపద్మినీమ్.

భావము :

ఆ యుద్యానమందు కోకిలలు కూయుచున్నవి. తుమ్మెదలు హుంకారములు చేయుచున్నవి మెట్టతామర గాలికిఁగదలుచున్నది. ఈ సందర్భమిట్లు వర్ణింపంబడినది తుమ్మెదల హుంకారముచే వియోగులకు విరహబాధ యుద్దీపిత మైనదని కోకిల చెప్పుచుండగా నాయుద్యానవనము మిక్కిలి కరుణతో వినుచున్నది.

ఆ వనమున కంఠెను నెక్కువ కరుణగల్గిన మెట్టదామర యీ వియోగుల దుఃఖ గాథలను వినుటకు కూడ సహించనిదై గాలికిఁగదలుచుండుట వలన కాడతో గూడిన తన పుష్పమను హస్తముతో, ఆ వియోగుల దురవస్థనుఁ జెప్పవద్దని వారించునట్లుండినది. అట్టి మెట్టదామరను పరమదయానిధి యగు నలుఁడు దుఃఖ సంతప్తుడై కాంచెను.

శ్లో॥ రసాలసాలస్సమదృశ్యతామునా
స్ఫురద్ద్విరేఫారవరోషహుంకృతిః।
సమీరలోలైర్ముకుళైర్వియోగినే
జనాయ దిత్సన్నివ తర్జనాభయమ్ ॥ ఆ

ప॥ వి॥ రసాలసాలః। సమదృశ్యత। అమునా। స్ఫురద్ద్వి రేఫారవరోషహుం కృతిః। సమీరలోలైః। ముకుళైః। వియోగినే। జనాయ। దిత్సన్। ఇవ। తర్జనాభయమ్।

టీక॥ అమునా = ఈ నలునిచే, స్ఫురద్ద్విరేఫారవరోషహుంకృతిః, స్ఫురత్ = ప్రకాశించుచున్న ద్విరేఫ = తుమ్మెదల యొక్క, ఆరవ = ఝుంకారమనెడి, రోష = రోష ముతోఁగూడిన, హుంకృతిః = హుంకారము గల్గినదియు, సమీరలోలైః; సమీర = గాలికి, లోలైః = కదలుచున్న ముకుళైః = మొగ్గలచే, (మొగ్గలనెడి వ్రేళ్ళచే) వియోగినే = విరహము గల్గిన జనాయ = జవమునకై తర్జనాభయం = బెదరించుటవలని, భయ మును, దిత్సన్నివ = ఈయఁగోరుచున్నదో యనునట్లున్న, రసాల సాలః = మామిడిచెట్టు, సమదృశ్యత = చూడఁబడినది.

'తర్జనాభయందిత్సన్నివ' = అని, మామిడిచెట్టు గాలికిఁగదలు తన మొగ్గలచే బెదిరించుచున్నదో యనునట్లు చెప్పుటవలన ఉత్ప్రేక్షా లంకారము— "స్ఫురద్ద్విరేఫారవరోషహుంకృతిః" అని తుమ్మెదల ఝుంకారమును రోషఝుంకారముగ రూపించినందువలన రూపకము. ఈ రూపకముచే నాయుత్ప్రేక్ష యుత్థాపితమై నది— ఆ రూపకోత్ప్రేక్షలకిట సంకరము.

సమాసములు :

రసాలసాల:- రసాల ఇతి సాలః = రసాలసాలః ॥

స్ఫురద్ధ్వరేఫారవరోషహుంకృతి:- ధ్వరేఫాణామారవః = ధ్వరేఫారవ:, రోషస్యహుంకృతిః = రోషహుంకృతిః, ధ్వరేఫాణాంరవరోషహుంకృతిఃధ్వరేఫారవరోషహుంకృతిః, స్ఫుర న్తీ-ధ్వరేఫారవరోషహుంకృతిః యస్య సః = స్ఫురద్ధ్వరేఫారవరోషహుంకృతిః

సమీరలోలైః = సమీరేణ లోలాః = సమీరలోలాః, లైః = సమీర లైః ॥

తర్జనాభయమ్:- తర్జనాయాః భయమ్ = తర్జనాభయమ్-తత్ = తర్జనాభయమ్-

దిత్సన్:- దాతుమిచ్ఛన్ = దిత్సన్.

భావము:-

ఆ యుద్యానమునందు, తుమ్మెదల ఝుంకారమను, రోషహుంకారము తో, గూడిన మామిడిచెట్టును గాలికి గదలుచున్న మొగ్గలనెడి వ్రేళ్ళచే విరహా లను బెదరించుచున్నటుగ నలు దు గాంచెను. మామిడిచెట్లు తుమ్మెద రొదలు మామిడి మొగ్గలు మన్మథోద్దీపకములు గాన సీసన్నివేశము పైవర్ణనకు సరిపడి నది.

శ్లో॥ దినే దినే త్వం తనురేధి రేఽధికం
పునఃపునర్మూ ఛ్చ చ మృత్యుమృచ్ఛ చ।
ఇతీవ పాంథం శపతః పికాన్ ద్విజాన్
సఖేదమైక్షిష్ట స లోహితేక్షణాన్ ॥ ౯౦

ప॥ వి॥ దినే। దినే। త్వం। తనుః। ఏధి। రే। అధికం। పునః। పునః। మూ ఛ్చ। చ। మృత్యుం। ఋచ్ఛ। చ। ఇతి। ఇవ। పాంథం। శపతః। పికాన్। ద్విజాన్। సఖేదమ్ । ఐక్షిష్ట। సః। లోహితేక్షణాన్.

టీక॥ రే = ఓరీ. (పాంథ = బాటసారీ) త్వం = నీవు దినేదినే = ప్రతిదిన మందును అధికం = మిక్కిలి తనుః = కృశించినవాఁడుగ ఏధి = కమ్ము

పునఃపునః = మాటిమాటికి మూర్ఛ చ = మూర్ఛను, పొందుము మృత్యుం = మరణమును ఋచ్ఛ చ = పొందుము. ఇతి = అని. పాంథం = బాటసారిని. శపతః = శపించుచున్నవో యనునట్లున్న. లోహితేక్షణన్: లోహిత = ఎఱ్ఱనైన. ఈక్షణాన్ = దృష్టులుగల్గిన పికాన్ = కోకిలను. ద్విజాన్ = పక్షులను, (బ్రాహ్మణులను) సః = ఆనలుడు సఖేదం = కష్టముతో ఐక్షిష్ట = చూచెను.

"పాంథం శపత ఇవ" యని బాటసారిని శపించుచున్నవోయను నట్లుగ కోకిలను, జెప్పుటవలన ఉత్ప్రేక్షాలంకారము, వ్యంజకమును ప్రయోగించనందువలన నది గమ్యము.

సమాసములు:

లోహితేక్షణాన్:- లోహితే—ఈక్షణే యేషాం తే = లోహితేక్షణాః తాన్ = లోహితేక్షణాన్.

భావము :

"ఓరి బాటసారీ; నీవు ప్రతిదినము మిక్కిలి కృశించుము, మఱల మఱల మూర్ఛిల్లుము మరణించుము." అని నిత్యము త్రోవనడిచెడి విరహియగు బాట సారిని శపించుచున్న యెఱ్ఱటి నేత్రములుగల కోకిలలను (రోషముతో నెఱ్ఱని కండ్లుగల వానిని) (బ్రాహ్మణులను అనిధ్వని) విరహబాధననుభవించుచున్న నలుడు ద్విజశాపమన్వయించునను భయముతో, గూడినవాడై చూచెను.

శ్లో॥ అళిప్రజా కుట్మలముచ్చశేఖరం
నిపీయ చాంపేయమధీరయా దృశా ।
స ధూమకేతుం విపదే వియోగినా
ముదీతమాశంకితవానశంకత ॥ ౯౧

ప॥ వి॥ అళిప్రజా । కుట్మలం । ఉచ్చశేఖరం । నిపీయ । చాంపేయం । అధీరయా । దృశా । సః । ధూమకేతుం । విపదే । వియోగినాం । ఉదీతం । అశంకితవాన్ । అశంకత ।

టీక॥ అళిస్రజా = తుమ్మెదల పంక్తిచే. ఉచ్చశేఖరం = ఉన్నతమగు శిరో భూషణముగలవాఁడును, చాంపేయం = సంపంగె చెట్టునకు సంబంధించిన కుట్మలం = మొగ్గను, అధీరయా = ధైర్యములేని దృశా = దృష్టిచే నిపీయ = చక్కగఁజూచి. ఆశంకితవాన్ = అనిష్టమునొకదానిని సందే హించినవాడె సః = ఆ నలుఁడు, వియోగినాం = విరహులకు విపదే = ఆపదకై, ఉదీతం = ఉదయించిన, ధూమకేతుం = తోకచుక్కగా ఆశం కత = ఊహించెను.

"ధూమకేతు మళంకత" అని తుమ్మెదలతోఁ గూడిన సంపెంగ మొగ్గను ధూమకేతువుగ నూహించెననుటవలన నుత్ప్రేక్షాలంకారము— 'నషట్పదో గంధఫలీ మజిఘ్రత్' అని తుమ్మెదలు చంపక పుష్పములను మూర్కొనవని ప్రసిద్ధి కాననిట తుమ్మెదల పంక్తి చంపక పుష్పముపై నుండెననుట యెట్లు సరిపడునని శంకింపరాదు తుమ్మెదలు చంపక పుష్ప ములను మూర్కొనవనుట లేదు. అవి మూర్కొనును కాని మూర్కొనిన క్షణమున మరణింపగలవు. అందువలన మూర్కొనవనెడి వాడుక యేర్పడినదని కొందఱు చెప్పుదురు. కాని యిట్టిస్థలములలో చాంపేయ మనగా నాగకేసరమని చెప్పవచ్చును. 'చాంపేయః కేసరో నాగకేసరః కాంచనాహ్వాయః' అని యమరమున చాంపేయ శబ్దమునకు నాగకేసర మనియునర్థముగలదు

సమాసములు:

అళిస్రజాః— అళీనాం స్రక్ = అళిస్రక్ = తయా = అళిస్రజా.

ఉచ్చశేఖరం:— ఉచ్చైః శేఖరః యస్య తత్ = ఉచ్చశేఖరం తత్ = ఉచ్చశేఖరమ్.

చాంపేయమ్:— చంపకస్య వికారః చాంపేయమ్, తత్ చాంపేయమ్.

అధీరయాః— న ధీరా = అధీరా, తయా = అధీరయా.

భావము:

తుమ్మెదల బారు, పైన వ్రాలినందు వలన దానినున్నతమగు శిరోభూషణ ముగనుంచుకొనిన, సంపెంగ మొగ్గను మిక్కిలి భయముతో చూచి యానలుఁడ

నిష్టమొకటి రానున్నదని సందేహించినవాడై యా సంపెంగమొగ్గను, విరహాల కాపదలను దెచ్చిపెట్టిడి ధూమకేతువని యూహించెను.

శ్లో॥ గళత్పరాగం భ్రమిభంగిభిః పత
త్ప్రసక్తభృంగావళినాగకేసరమ్।
స మారనారాచనిఘర్షణస్ఖల
జ్జ్వలత్కణం శోణమివ వ్యలోకయత్॥ ౯-౨

ప॥ వి॥ గళత్పరాగం। భ్రమిభంగిభిః। పతత్। ప్రసక్త భృంగావళి। నాగ కేసరం। సః। మారనారాచ నిఘర్షణ స్ఖలజ్జ్వలత్కణం। శోణమ్। ఇవ। వ్యలోకయత్।

టీక॥ సః = ఆ నలుడు, గళత్పరాగం: గళత్ = రాలుచున్న పరాగం = ధూళిగలదియు. భ్రమిభంగిభిః: భ్రమి = గుండ్రముగ తిరుగుటలోని. భంగిభిః = విధములతో (ఉపలక్షితం = గుర్తింప బడినదియు) పతత్ = పడుచున్నదియు. ప్రసక్తభృంగావళిః: ప్రసక్త = వ్రాలియున్న. భృంగావళి = తుమ్మెదలబారుగలదియునగు. నాగకేసరం = నాగకేసర పుష్పమును మారనారాచనిఘర్షణస్ఖలజ్జ్వలత్కణమ్: మార = మన్మధుని యొక్క. నారాచ = బాణములు. నిఘర్షణ = సానబెట్టుటవలన. స్ఖలత్ రాలుచున్నవియు. జ్వలత్ = మండుచున్నవియునగు. కణం = నిప్పుకణికలుగల. శోణమివ = సాననువలె వ్యలోకయత్ = చూచెను.

"నాగకేసరం శోణమివ"యని, నాగకేసరపుష్పము మన్మథబాణములకు బదను బెట్టెడి సానయో యనునట్లు చూచుటవలననిట నుత్ప్రేక్షాలంకారము.

సమాసములు :-

గళత్పరాగమ్:- గళంతః పరాగాః యస్మాత్తత్ = గళత్పరాగమ్.

భ్రమిభంగిభిః:-భ్రమీణాం భంగయః = భ్రమిభంగయః, తాభిః = భ్రమి భంగిభిః

ప్రసక్తభృంగావళిః:- భృంగానామావళిః భృంగావళిః ప్రసక్తా = భృంగా వళిః యస్మిన్ తత్ ప్రసక్తభృంగావళి. తత్ ప్రసక్తభృంగావళి

మారనారాచ నిఘుర్షణసలజ్వలత్కణమ్:- మారస్య నారాచాః = మార నారాచానాం నిఘుర్షణా, మారనారాచనిఘుర్షణం. మారనారాచనిఘుర్షణేన స్ఖలంతః = మారనారాచనిఘుర్ష్ణస్ఖలంతః మారనారాచనిఘుర్షణస్ఖలంతశ్చ తే జ్వలంతశ్చ = మారనారాచనిఘుర్షణస్ఖలజ్వలంతః. మారనారాచ నిఘుర్షణస్ఖలజ్వలంతః కణాః యస్మిన్ సః మారనారాచనిఘుర్షణస్ఖలజ్వల త్కణః = తం మారనారాచనిఘుర్షణస్ఖలజ్వలత్కణమ్.

భావము :

ధూళిని రాల్చుచు, గుండ్రముగ భ్రమించు విధములుగల్గినదై, పదుచున్న తుమ్మెదల బారులతో గూడిన నాగకేసరపుష్పమును మన్మథుని బాణములకు పదునుజేయునపుడు రాలుచు, మండుచున్న నిప్పుకణికలుగల సానయని యా నలుడు భావించెను. ఇందునల్లని తుమ్మెదల బారు సానవంటినాగకేసరముపై వ్రాలి యున్నప్పుడవి సానబెట్టునపుడు చెదరుచున్న నిప్పుకణికలుగ భావింపఁబడినవి. నిప్పుకణికలు చల్లారగనే నల్లఁబడుట ప్రసిద్ధము. కావున తుమ్మెదలతో వానికి పోలిక సరిపడినది.

శ్లో॥ తదంగముద్దిశ్య సుగంధి పాతుకాః.
శిలీముఖాళిః కుసుమాద్గుణస్పృశః।
స్వచాపదుర్నిర్గతమార్గణభ్రమా
త్స్మరస్స్వనంతీరవలోక్య లజ్జితః ॥ ౯౬

ప॥ వి॥ తదంగమ్। ఉద్దిశ్య। సుగంధి। పాతుకాః। శిలీముఖాళిః। కుసుమాత్। గుణస్పృశః। స్వచాపదుల్నిర్గతమార్గణభ్రమాత్। స్మరః। స్వనంతీః। అవలోక్య। లజ్జితః.

టీక॥ సుగంధి = పరిమళముగల. తదంగం = నలుని యొక్క శరీరమును. ఉద్దిశ్య = గుఱిజేసికొని, గుణస్పృశః; గుణ = గంధాదిగుణమును. (ఆల్లెత్రాటిని. స్పృశః = తాకునటువంటి) కుసుమాత్ = పుష్పమునుండి. పాతుకాః = పరుగిడునట్టి. స్వనంతీః = శబ్దించుచున్న. శిలీముఖాళిః; శిలీముఖ = తుమ్మెదలయొక్క. ఆళిః = బారులను. (శిలీముఖ = బాణములయొక్క. ఆళిః = వరుసలను) అవలోక్య = చూచి. స్మరః =

మన్మథుఁడు స్వచాపదుర్నిర్గతమార్గణభ్రమాత్; స్వ = తనయొక్క. చాప = వింటినుండి దుర్నిర్గత = క్రమము తప్పివెల్వడినమార్గణబాణముల యొక్క. భ్రమాత్ = భ్రమవలన. లజ్జితః = సిగ్గుపడెను. (నూనం = నిశ్చయము)

ఇచ్చట 'స్వచాపదుర్నిర్గతమార్గణభ్రమాత్' అని శబ్దించు శిలీముఖములయందు తన బాణములని మన్మథునికి భ్రాంతి యేర్పడుట వలన భ్రాంతిమదలంకారము.

'శిలీముఖ' శబ్దమునకు బాణములనియు, తుమ్మెదలనియు శ్లేషచేనర్థద్వయముండుటవలన ఆశ్లేషవే భ్రాతిమదలంకారము స్థాపితము.

"అవలోక్య లజ్జితః" శబ్దించు శిలీముఖములను దనబాణములని భ్రాంతి జెంది మన్మథుడు సిగ్గుపడెనో యనునట్లుండెనని చెప్పుటవలన నుత్ప్రేక్షాలంకారము. అది పై భ్రాతిమదలంకారముచే నుత్థాపితముగాన నిందు భ్రాంతిమత్-శ్లేషోత్ప్రేక్షలకు సంకరము.

క్రమము తప్పి వెల్వడు బాణములు శబ్దించునని ప్రసిద్ధి గాన నట్టి శబ్దించు శిలీముఖములను మన్మథుడు తన బాణములని భ్రాంతి పడెను.

సమాసములు :

తదంగమ్:- తస్య అంగమ్ = తదంగమ్. తత్ = తదంగమ్.

సుగంధి:- శోభనః గంధః యస్య తత్ = సుగంధి

శిలీముఖాళిః:- శల్యం ముఖే యేషాం తే = శిలీముఖాః శిలీముఖానామాళయః = శిలీముఖాళయః తాః శిలీముఖాళిః.

గుణస్పృశః:- గుణం స్పృశ న్తీతి = గుణస్పృశః

స్వచాపదుర్నిర్గతమార్గణభ్రమాత్:- స్వస్య చాపః = స్వచాపః స్వచాపాత్ దుర్నిర్గతాః = స్వచాపదుర్నిర్గతాః స్వచాపదుర్నిర్గతాశ్చ తే మార్గణాశ్చ = స్వచాపదుర్నిర్గతమార్గణాః. స్వచాపదుర్నిర్గతమార్గణానాంభ్రమః = స్వచాపదుర్నిర్గతమార్గణభ్రమః తస్మాత్ = స్వచాపదుర్నిర్గతమార్గణభ్రమాత్.

భావము:-

మంచి పరిమళముగల నలుని శరీరమును గుబీవెట్టుకొని, పరిమళములు గల్గిన (మన్మథుని యల్లెత్రాటిలో గూర్చబడిన) పుష్పములనుండి తుమ్మెదల బారులు (బాణపంక్తులు) శబ్దించుచు పరుగులిడుచున్నవి. వానిని గాంచి మన్మథుడు తన పూరిల్లునుండి వెల్వడిన బాణములు క్రమము తప్పి నదచినందువలన శబ్దించుచున్నవో యని భ్రాంతి పడి సిగ్గు పడెనో యనునట్లుండెను. ఇది నిశ్చయము.

శ్లో॥ మరుల్ల సత్పల్ల వకంటకై ః క్షతం
సముచ్చరచ్చందనసారసౌరభమ్ ।
స వారనారీకుచసంచితోపమం
దదర్శ మాలూరఫలం పచేళిమమ్॥ ౬౪

వి॥ ప॥ మరుల్ల సత్పల్ల వకంటకై ః । క్షతం । సముచ్చరచ్చందనసారసౌరభం । సః । వారనారీకుచసంచితోపమం । దదర్శ । మాలూరఫలం । పచేళిమమ్॥

టీక॥ మరుల్ల సత్పల్ల వకంటకై ః; మరుత్ = గాలిచే. లసత్ = చలించునట్టి. పల్లవ = చిగుళ్ల యొక్క. కంటకై ః = ముండ్లచే క్షతం = గాయపఱుప బడినదియు, (లసత్ = ప్రకాశించు. పల్లవ = విటులయొక్క. కంటకై ః = గోళ్లచే. క్షతం = గాయపఱుపఁబడినదియు) సముచ్చరచ్చందనసార సౌరభమ్; సముచ్చరత్ = చుట్టును వ్యాపించుచున్న. చందనసార = చందనముయొక్కసారము వంటి. సౌరభం = పరిమళముగలదియు. (చందనసారముయొక్క పరిమళముగలదియు) వారనారీకుచసంచితోపమ్ వారనారీ = వేశ్యాస్త్రీలయొక్క. కుచ = స్తనములతో. సంచిత = సంపాదింపఁబడిన ఉపమం = సామ్యముగలదియును. పచేళిమం = తనంతట పండినదియునగు. మాలూరఫలం = మారేడుపండును. దదర్శ = చూచెను.

"చందనసారసౌరభం":- అని బిల్వఫలము పక్షమున చందన సారము వంటి పరిమళము గలది యు" నని చెప్పుట వలన నుపమాలంకారము.

వారనారీకుచసంచితోపమ:- అని వేశ్యాస్తనముల తో సంపాదింప బడిన సామ్యము గల దని చెప్పుట వలన నుపమాలంకారము.

సమాసములు:-

మరుల్లసత్పల్లవకంటకై: :- మరుతా లసంతః మరుల్ల సంతః మరుల్ల సంత శ్చ తే పల్లవాశ్చ మరుల్ల సత్పల్లవాః మరుల్ల సత్పల్లవానాం కంటకాః = మరుల్ల సత్పల్లవకంటకాః = తైః = మరుల్ల సత్పల్లవకంటకైః.

సముచ్చరచ్చందనసారసౌరభమ్:- సముచ్చరంశ్చాసౌ చందనసారశ్చ = సముచ్చరచ్చందనసారః చందనస్యసారః = చందనసారః సముచ్చరచ్చం దనసారస్య సౌరభమివ సౌరభం యస్య తత్ = సముచ్చరచ్చందనసార సౌరభమ్. తత్ = సముచ్చరచ్చందనసారసౌరభమ్.

భావము :

ఆ యుద్యానమందు గాలికి కదలు చిగుళ్ల లోని ముళ్లచే గాట్లుపడిన దియు చందనసారమువంటి మరిమళము గల్గిగిసదియు విటులవలన నఖక్షత ములు పొందినదియు, చుట్టును వ్యాపించిన చందనసారముయొక్క పరిమళము గలదియు వేశ్య యొక్కస్తనములతో పోలిక కల్గిన తనంతపండిన మాఱేడు పండును నలుడు జూచెను.

శ్లో॥ యువద్వయీచిత్తనిమజ్జనోచిత
ప్రసూనశూన్యేతరగర్భగహ్వరమ్।
స్మరేషుధీకృత్య ధియా భయాంధయా
స పాటలాయాస్తబకం ప్రకంపితః॥ 57

ప॥ వి॥ యువద్వయీచిత్తనిమజ్జనోచితప్రసూనశూన్యేతరగర్భగహ్వరమ్ । స్మరేషుధీకృత్య । ధియా । భయాంధయా।సః । పాటలాయాః । స్తబకం। ప్రకంపితః।

టీక॥ యువద్వయీచిత్తనిమజ్జనోచితప్రసూనశూన్యేతరగర్భగహ్వరమ్: యువ యువతీయువకుల.ద్వయీ = జంటయొక్కచిత్త = మనస్సులను నిమజ్జన = ముంచుటయందు ఉచిత = సమర్థములగు ప్రసూన = పుష్పములతో శూన్యేతర = నిండిన గర్భగహ్వరమ్ = లోపలియవకాశముకల్గిన: పాట

లాయాః = పాటలవృక్షము యొక్క; స్తబకం = పూగుత్తిని భయాంధయా; భయ = భయముచే; అంధయా = మూఢమైన. ధియా = బుద్ధిచే; స్మరేషుధీకృత్య: స్మర = మన్మథుని యొక్క ఇషుధీకృత్య = అంబు పొది యని భావించి, సః = ఆనలుడు; చకంపే = వణకెను:

స్మరేషుధీకృత్య అని, పాటలవృక్షము యొక్క పూగుత్తియందు మన్మథుని యంబులపొది యను భ్రాంతి యేర్పడి నందువలన భ్రాంతి మదలంకారము.

సమాసములు :

యువద్వయీ చిత్తనిమజ్జనోచిత ప్రసూనశూన్యేతర గర్భగహ్వరమ్:— యువా చ యువతిశ్చ = యువానౌ, యూనోః ద్వయీ యువద్వయీ; యువద్వయ్యాః చిత్తే = యువద్వయీచిత్తే; యువద్వయీచిత్తయోఃనిమజ్జనం = యువద్వయీచిత్త నిమజ్జనంయువద్వయీచిత్తనిమజ్జనే ఉచితాని; యువద్వయీచిత్తనిమజ్జనోచితాని; యువద్వయీచిత్తనిమజ్జనోచితాని చ తాని ప్రసూనాని చ యువద్వయీచిత్తనిమజ్జనోచితప్రసూనాని శూన్యాత్ ఇతరం శూన్యేతరం యువద్వయీచిత్తనిమజ్జనోచితప్రసూనైః శూన్యేతరం = యువద్వయీచిత్తనిమజ్జనో చితప్రసూనశూన్యేతరం. గర్భస్య గహ్వరం = గర్భగహ్వరం: యువద్వయీచిత్తనిమజ్జనో చితప్రసూనశూన్యేతరంగర్భగహ్వరం యస్య సః = యువద్వయీచిత్తనిమజ్జనోచిత ప్రసూనశూన్యేతరగర్భగహ్వరఃతం, యువద్వయీచిత్తనిమజ్జనోచితప్రసూనశూన్యేతరగర్భగహ్వరమ్—

స్మరేషుధీకృత్యః— ఇషవః ధీయంతే అస్మిన్నితి ఇషుధిః స్మరస్య ఇషుధిః = స్మరేషుధిః అస్మరేషుధిం స్మరేషుధిం సంపద్యమానం కృత్వా = స్మరేషుధీకృత్య.

భయాంధయా:— భయేన అంధా = భయాంధా = తయా: భయాంధయా.

భావము :

అయుద్యాన మందు పాటలవృక్షము యొక్క పూగుత్తి యువతీయువకుల మనస్సులను ముంచెడి పూలతో లోన నిండియుండగా దానినినలుడు భయమువలన

మూఢత్వమొందిన బుద్ధిచే, మన్మథుని బాణంబులపొదియని తలంచి మిక్కిలి కంపించెను. దమయంతీవివాహముచే బాధపడు నలునకు మతి చెడినందువలన పూగుత్తియండంబులపొది యను భ్రాంతి యేర్పడుట సహజము.

శ్లో॥ మునిద్రుమః కోరకితశ్శితిద్యుతి
ర్వనేఽమునాఽమన్యత సింహికాసుతః।
తమిస్రపక్షత్రుటికూటభక్షితం
కలాకలాపం కిల వైధవం వమన్ ॥ ౯౬

ప॥ వి॥ మునిద్రుమః। కోరకితః। శితిద్యుతిః। వనే। అమునా। అమన్యత। సింహికాసుతః। తమిస్రపక్షత్రుటికూటభక్షితం। కలాకలాపం।కిల। వైధవం। వమన్ ।

టీక॥ అమునా = ఈ నలునిచే; వనే = ఉద్యానమందు; కోరకితః = మొగ్గలు తొడిగిన; శితిద్యుతిః = (ఆకుల యందు) నల్లనికాంతిగల్గిన; మునిద్రుమః = అగస్త్యవృక్షము (అవిశచెట్టు) తమిస్రపక్షత్రుటికూటభక్షితం: తమిస్రపక్ష = కృష్ణపక్షమందు; త్రుటి = క్షీయములయొక్క కూట = నెపమునచే: భక్షితం = భక్షింపబడిన; వైధవం = చంద్రసంబధమైన కలాకలాపం = కళలసమూహమును; వమన్ = వెలుపలికిగ్రక్కుచున్న సింహికాసుతః = రాహువుగ. అమన్యత = తలంపబడెను.

ఇచ్చట అగస్త్యవృక్షము కోరకితత్వ శితిద్యుతిత్వ ధర్మములచే చంద్రకళలను వెడలగ్రక్కుచున్న రాహువుగ తలంపబడినట్లు చెప్పుటవలన ఉత్ప్రేక్షాలంకారము. "త్రుటికూటభక్షితమ్" అని కాక్షియమును నెపముగజెప్పి కూటశబ్దముచే క్షీయమందు భక్షణమునారోపించుటవలన నపహ్నవాలంకారము. ఈయపహ్నవాకాలంకారముచే బైన యుత్ప్రేక్ష ఉత్థాపితమయినది కాన నాదెంటికిని సంకరము.

సమాసములు:

శితిద్యుతిః :— శితిః ద్యుతిః యస్య సః శితిద్యుతిః।
సింహికాసుతః:— సింహికాయాః సుతః = సింహికాసుతః

తమిస్రపక్షత్రుటికూటభక్షితమ్:- తమిస్రస్య పక్షః తమిస్రపక్షః తమిస్రపక్షే త్రుటయః తమిస్రపక్షత్రుటయః, తమిస్రపక్షత్రుటయఏవకూటం తమిస్రపక్షత్రుటికూటం। తమిస్రపక్షత్రుటికూటేన భక్షితః। తమస్రపక్షత్రుటికూటభక్షితః తం తమిస్రపక్షత్రుటికూటభక్షితమ్.

కలాకలాపమ్:- కలానాం కలాపః = కలాకలాపః తం, కలాకలాపమ్

వైధవం:- విధోరయం, వైధవః, తం వైధవమ్.

భావము ;

ఆ యుద్యానమందు మొగ్గలువేసిన నల్లని యాకులుగల అవిశచెట్టు కృష్ణపక్షమందు కళలుక్షయించుట యను నెపముతో, భక్షింపఁబడిన చంద్రకళలను వమనము జేయుచున్న రాహువే మోయని భావింపబడినది. అవిశచెట్టు నల్లగనుండుటవలన నది రాహువుగను దాని యందలి మొగ్గలు తెల్లగనుండుటలన చంద్రకళలుగను దలంబఁడినది,

శ్లో॥ పురో హతాక్షిప్తతుషారపాండరచ్ఛదావృతేర్వీరుధి బద్ధవిభ్రమాః।
మిలన్మీలం విదధుర్విలోకితా
నభస్వతస్తం కుసుమేషుకేలయః॥ ౯౭

ప॥ వి॥ పుర:। హతాక్షిప్తతుషారపాండరచ్ఛదావృతేః। వీరుధి। బద్ధవిభ్రమాః।
మిలన్మీలం। విదధుః। విలోకితాః।నభస్వతః। తం। కుసుమేషుకేలయః

టీక॥ పురః = ఎదుట, హతాక్షిప్తతుషారపాండరచ్ఛదావృతేః, హత = తటాలున, ఆక్షిప్త = లాగఁబడిన తుషార = మంచుచే, పాండర = తెల్లని. ఛద = అకుల యొక్క. ఆవృతేః = ఆవరణముగల. (తుషార = మంచువలె' పాండర = తెల్లని, ఛద = ఆచ్ఛాదించు వస్త్రము యొక్క. ఆవృతేః = ఆవరణముగల) నభస్వతః = వాయువు యొక్క, వీరుధి = తీగెయందు, బద్ధవిభ్రమాః = సంబద్ధమైన విలాసములు గల కుసుమేషుకేలయః, కుసుమేషు = పూలబాణములుగల. మన్మథుని యొక్క కేలయః = కామక్రీడలు, విలోకితాః = చూడఁబడినవై తం = ఆనలుని మిలన్మీలం, మిలత్ = సంభవించిన, మీలం = కనులమూతగలవానినిగ, విదధుః = చేసినవి.

ఇచ్చట ప్రస్తుతము వాయువృత్తాంతము వలన నప్రస్తుత మగు కామకృవృత్తాంతము స్ఫురింపుచున్నది.గాన సమాసోక్త్యలంకారము "నేక్షేతార్కం న నగ్నాం స్త్రీం న చ సంపక్తమైథునామ్" అని శాస్త్రము ననుసరించి ధీరోదాత్తుడగు నలుడు ఆవరణము దొలగిన స్త్రీని దలపించుచున్న యా తీగెను. చూచుట యధర్మమని కనులుమూసెను. మఱియు నగ్నమయిన స్త్రీని చూచుట కామోద్దీపకమగుటవలనను కనులు మూసెను. కాని సహజగంభీరుడగు నలుడు నిగ్రహశక్తి గల్గియుండుట వలన నతని కనులమూతకిది కారణమనుటకంటెను ధర్మభంగ భీతియే కారణమనుట యుచితము.

సమాసములు :

హతాతిప్తతుషారపాండరచ్ఛదావృతేః:— హతాత్ ఆక్షిప్తా = హతాక్షిప్తా, తుషారేణ పాండరః (తుషారవత్ పాండరః) = తుషారపాండరః, తుషారపాండరశ్చాసౌ ఛదశ్చ = తుషారపాండరచ్ఛదః తుషారపాండరచ్ఛదస్య ఆవృతిః. తుషారపాండరచ్ఛదావృతిః హతాక్షిప్తా తుషారపాండరచ్ఛదావృతిర్యేన సః హతాక్షిప్త తుషారపాండరచ్ఛదావృతిః తస్య హతాక్షిప్తతుషారపాండరచ్ఛదావృతేః॥

బద్ధవిభ్రమాః: —బద్ధాః విభ్రమాః యాసు తాః, బద్ధవిభ్రమాః
తాః = బద్ధవిభ్రమాః

మిలన్నిమీలమ్:— మిలంతీ నిమీలా యస్య సః మిలన్నిమీలః తం మిలన్నిమీలమ్,

కుసుమేషుకేలయః:— కుసుమాని ఇషవః యస్య సఃకుసుమేషుః, కుసుమేషోః కేలయః, కుసుమేషుకేలయః

భావము:

నలుని యెదుట గాలికి ఆకులు రాలి మంచుచే దెల్లగ గానవచ్చుచు నావరణము దొలిగినచో దిసమొలయగు స్త్రీని దలపించు తీగెపైవిలా బద్ధములగు వాయువుయొక్క మన్మథక్రీడలు నలుని కన్నులమూయించినవి. వివస్త్రయగు స్త్రీయందు వాయువుయొక్క కామక్రీడలు దీపకములై విరహాయగు తనను

మిక్కిలి దుఃఖమును తెచ్చిపెట్టుననెడి భీతియు వివక్షయగు స్త్రీవిజూచుటధర్మ భంగమనెడి భీతియు కనులు మూసికొనుటకు కారణములు.

శ్లో॥ గతా యదుత్సంగతలే విశాలతాం
ద్రుమాః శిరోభిః ఫలగౌరవేణ తామ్।
కథం స ధాత్రీమతిమాత్రనామిభై
ర్న వందమానానభినందతి స్మ తాన్॥ ౯౮

ప॥ వి॥ గతాః। యదుత్సంగతలే । విశాలతాం । ద్రుమాః । శిరోభిః । ఫలగౌరవేణ । తామ్ । కథం । సః। ధాత్రీమ్ । అతిమాత్రనామిభైః । న।వందమానాన్ । అభినందతి । స్మ। తాన్ ।

టీక॥ ద్రుమాః = వృక్షములు, యదుత్సంగతలే. యత్ = ఏభూమియొక్క (ఏదాదియొక్క), ఉత్సంగతలే = పైప్రదేశమునందు, (ఒడియందు) విశాలతాం = వృద్ధిని, గతాః = పొందినవో, తాం = ఆభూమిని. (ఆ,దాదిని) ఫలగౌరవేణ = ఫలభారముచేత. (పుష్ట్యాధిక్యముచేత), అతిమాత్రనామిభైః. అతిమాత్ర = మిక్కిలియధికముగ, నామిభైః = వంచబడిన. శిరోభిః = కొనలచేతను (శిరస్సులచేతను) వందమానాన్ = తాకుచున్న (నమస్కరించుచున్న). తాన్ = ఆవృక్షములను. సః = అనలుడు, కథం = ఎట్లు, నాభినందతిస్మ = అభినందించడు. తప్పక అభినందించును.

ఇచ్చట విశేషణబలముచే ప్రస్తుత ద్రుమదృష్టాంతము వలన నప్రస్తుతమగు తల్లిని నమస్కరించుకుమాత్రల వృత్తాంతమునుస్ఫురించుచున్నది గాన. సమాసోక్త్యలంకారము

సమాసములు :-

యదుత్సంగతలే:- యస్యాః ఉత్సంగః, యదుత్సంగః యదుత్సంగస్య తలం = యదుత్సంగతలం, తస్మిన్, యదుత్సంగతలే।
ఫలగౌరవేణ:- ఫలానాం గౌరవమ్ = ఫలగౌరవం = తేన ఫలగౌరవేణ
ఫలస్యగౌరవం = ఫలగౌరవం, తేన = ఫలగౌరవేణ

అతిమాత్రనామిత్తైః:- మాత్రామతిక్రాంతమతిమాత్రం = అతిమాత్రం నామితాని = అతిమాత్రనామితాని తైః = అతిమాత్రనామిత్తైః॥

భాషము:-

ఆ యుద్యానమందలి వృక్షములు భూమి యొక్క పైభాగమందుఁబెరిగినవై ఫలభారముచే మిక్కిలి వంగిన కొనలచే నాభూమిని స్పృశించుచు దాదియొడి పైనుండి చక్కగా వర్ధిల్లి, పుణ్యాధిక్యముచే తలలు వాల్చి, నమస్కరించు సంతానములనుఁదలపించుచున్నవి. అట్టి వృక్షములను నలుఁదేల యభినందించఁడు తప్పక ఆభినందింపగలఁడు।

శ్లో॥ నృపాయ తస్మై హిమితం వనాన్తైః
సుధీకృతం పుష్పరసైరహర్మహాః ।
వినిర్మితం కైతకరేణుభిస్సితం
వియోగినేఽదత్త న కౌముదీ ముదః॥ ౯౯

ప॥ వి॥ నృపాయ । తస్మై । హిమితం । వనాన్తైః । సుధీక్పతం । పుష్పరసైః ।
అహర్మహాః । వినిర్మితం । కైతకరేణుభిః । సితమ్ । వియోగినే ।
అదత్త । న । కౌముదీ । ముదః॥

టీక॥ వనాన్తైః = ఉద్యానవనమందలి గాడ్పులచే, హిమితం = చల్లఁబఱుచబడినదియు, పుష్పరసైః = వనమందలి గాలిచేఁదేబడిన పూలరసములతో సుధీకృతం = అమృతముగఁజేయబడినదియు, కైతకరేణుభిః, కైతక = మొగలి పూలయొక్క రేణుభిః = ధూళులచే సితం = తెల్లనిదిగ వినిర్మితం = చేయబడిన, అహర్మహాః = అహాః = పగటియొక్క, మహాః = వెలుగనెడి, కౌముదీ = వెన్నెల, వియోగినే = విరహము గల్గిన, తస్మై = ఆ నృపాయ = రాజునకు, ముదః = సంతోషములను నాదత్త = ఈయలేదు.

"అహర్మహాః కౌముదీ" అని "పగటి వెలుగనెడి వెన్నెల"అని చెప్పుటవలన వ్యస్తరూపకము.

సమాసములు :

పుష్పరసైః:- పుష్పాణాం రసాః = పుష్పరసాస్తైః = పుష్పరసైః
అహర్ముహుః:- అహ్నాః ముహుః = అహర్ముహుః

కైతకరేణుభిః:- కేతక్యాః కుసుమం = కైతకం, కైతకస్య రేణవః = కైతకరేణవః = తైః కైతకరేణుభిః

భావము:-

ఆయుద్యానమందలి యెండ ఆ వన వాయువులచే జల్లబఱుప(బడిన మకరందములతో సమృతముగ(జేయబడి మొగలి పుప్పొడులతో తెల్లబఱుచ(బడి వెన్నెలగా(జేయబడినది కాని యది విరహబాధ(జెందిన యా నలునకు సంతోషము గల్గించలేదు.

శ్లో॥ వియోగభాజోఽపి నృపస్య పశ్యతా
తదేవ సాక్షాదమృతాంశుమాననమ్।
పికేన రోషారుణచక్షుషా ముహుః
కుహూరుతాఽఽహూయత చంద్రవైరిణీ॥ ౧౦౦

ప॥ వి॥ వియోగభాజః । అపి । నృపస్య । పశ్యతా , తత్ । ఏవ । సాక్షాత్ । అమృతాంశుం । ఆననం । పికేన । రోషారుణచక్షుషా । ముహుః । కుహూః। ఉత । ఆహూయత । చంద్రవైరిణీ ॥

టీక॥ వియోగభాజోఽపి = విరహము పొందినవాడైనను, నృపస్య = నల మహారాజు యొక్క తత్ = ఆ, ఆననమేవ = ముఖమునెడి సాక్షాత్ = ప్రత్యక్షమైన అమృతాంశుం = చంద్రుని, పశ్యతా = చూచుచున్నదియు, (కావుననే) రోషారుణచక్షుషా, రోష = ఇంకను చంద్రత్వమును వదలలేదనెడి కోపముచే అరుణ = ఎఱ్ఱని చక్షుషా = కనులుగల పికేన = కోకిలచే చంద్రవైరిణీ = చంద్రునికి శత్రువైన కుహూః = తనకూతయనెడి కుహువుఅనగా అమావాస్య, ముహుః = పలుమాఱు ఆహూయత ఉత = పిలువ(బడినదో యనునట్లుండినది.

"కుహూఃఁ" అని కోకిలధ్వనియగు కూహువునే అమావాస్య యను కుహువుతో రూపింపబడినది కాన శ్లిష్టరూపకము.

"కుహూరాహూయత ఉత" కుహువు పిలువఁబడినదో యనునట్లుండి సదని చెప్పుటవలన ఉత్ప్రేక్షాలంకారము ఇది ముందుఁ చెప్పబడిన రూపకము నపేక్షించినదిగాన దానితో దీనికి సంకరము.

సమాసములు :

వియోగభాజఃఁ- వియోగం భజతీతి = వియోగభాక్ = తస్య వియోగ భాజఃఁ

రోషారుణచక్షుషాఁ- రోషేణ అరుణే = రోషారుణే, రోషారుణే చక్షుషీ యస్య సఃఁ రోషారుణచక్షుఃఁ తేన = రోషారుణచక్షుషా

చంద్రవైరిణీఁ- = చంద్రస్య వైరిణీ = చంద్రవైరిణీ

భావము :

విరహభాధననుభవించుచున్నను, నలుని ముఖమును ప్రత్యక్షచంద్రునితో సమాన కాంతిగలదిగఁ జూచుచున్న కోకిల సహజముగ కనులెఱ్ఱగనున్నను ఇంకను నలుని ముఖము చంద్రత్వమును వీడలేదని రోషముతో కనులెఱ్ఱఁజేసి కొని కుహువను తన పలుకుతో, కుహువని చెప్పఁబడు నమావాస్యను, పిలుచు చున్నదో యనునట్లుండినది, అమావాస్య చంద్రునికి శత్రువుగాన నా యమా వాస్య వచ్చినచో నలముఖ చంద్రునకు కాంతి తఱుగును. దాని వలన విరహులను బాధించుటయే పనిగాఁగల్గిన కోకిల కిష్టసిద్ధియగును.

శ్లో॥ అశోకమర్ధాన్వితనామతాశయా
గతాన్ శరణ్యం గృహశోచినోఽధ్వగాన్।
అమన్యతావంతమివైష పల్లవై ఃఁ
ప్రతీష్టకామజ్వలదగ్నిజాలకమ్॥ ౧౦౧

ప॥ వి॥ అశోకమ్ । అర్ధాన్వితనామతాశయా । ఆగతాన్ । శరణ్యం । గృహశో చినఃఁ । అధ్వగాన్ । అమన్యత । అవంతమ్ । ఇవ । ఏషఃఁ । పల్లవైఃఁ । ప్రతీష్టకామజ్వలదగ్నిజాలకమ్ ।

టీక॥ ఏషః = ఈ నలుఁడు పల్లవైః = చిగుళ్లచే, ప్రతీష్టకామజ్వలదస్త్రజాల కమ్ ప్రతీష్ట = ప్రతిగ్రహింపఁడి మఱుగుపఱచఁబడిన కామ = మన్మథుని యొక్క జ్వలదస్త్ర = జ్వలించు నాయుధములనెడి జాలకం = లేత మొగ్గలగుత్తులుగల అశోకం = అశోకవృక్షమును అర్ధాన్వితనామతాశయా: అర్ధ = శోకము లేనిదను నర్థముతో అన్విత = కూడిన నామతా = పేరుగల్గియుండుటలోని ఆశయా = అభిలాషతో శరణ్యం = రక్షించుటయందు శక్తిగల్గినదని (మత్వా = తలంచి) ఆగతాన్ = వచ్చినటువంటి గృహశోచినః, గృహ = భార్యలనుగుఱించి శోచినః = దుఃఖించు అధ్వగాన్ = బాటసారులను అవంతమివ = రక్షించుచున్నదో యనునట్లు అమన్యత = తలంచెను.

"అశోకమర్ధాన్వితనామతాశయా" యని శోకము లేనిది యశోకమని సార్థకనామముగ నిర్వచనముచేయుట వలననిరుక్త్యలంకారము. "అమన్యతావంతమివ" యని యశోకవృక్షము బాటసారులను రక్షించుచున్నదో యనునట్లు తలంపఁబడిన దని చెప్పుటవలన నుత్ప్రేక్షాలంకారము.

సమాసములు :

అశోకమ్:- అవిద్యమానఃశోకః యస్య సః = అశోకః తం. అశోకమ్ అర్ధాన్వితనామతాశయా:- అర్ధేన అన్వితం=అర్ధాన్వితం, అర్ధాన్వితం, నామ యస్య సః, అర్థాన్వితనామా. అర్థాన్వితనామ్నః భావః = అర్ధాన్విత నామతా, అర్ధాన్విత నామతాయామాశా. అర్ధాన్వితనామతాశా, తయా = అర్ధాన్విత నామతాశయా

శరణ్యమ్:- శరణే సాధుః = శరణ్యః ; తం = శరణ్యమ్ గృహశోచిన = గృహాన్ శోచంతీతి = గృహశోచినః తాన్ గృహశోభివః

అధ్వగాన్:- = అధ్వని గచ్ఛంతీతి = అధ్వగాః = తాన్ = అధ్వగాన్ ప్రతీష్ణకామజ్వలదస్త్రజాలకమ్:- జ్వలంతి చ తాని అస్త్రాణి చ = జ్వలదస్త్రాణి = కామస్య జ్వలదస్త్రాణి = కామజ్వలదస్త్రాణి కామజ్వలదస్త్రాణ్యేవ జాలకాని = కామజ్వలదస్త్రజాలకాని, ప్రతీష్టాని-కామజ్వల

దస్రజాలకాని యేన సః = ప్రతీష్టకామజ్వలదస్రజాలకాః, తమ్ = ప్రతీష్టకామజ్వాల దస్రజాలకమ్।

భావము :

మందుచున్న మన్మధాస్రములనెడి లేత మొగ్గల గుత్తులను చిగురుటాకులతో మఱుగుపఱచుకొని యశోకవృక్షమాయుద్యానమందున్నది. అట్లు చిగురుటాకులలో నామన్మథాస్రములను మఱుగుపరచనిచో, విరాహులు వానినిజూచినంత మాత్రముననే మరణింతురు. అట్టి యశోకవృక్షము తమ శోకమును బోగొట్టుటచే నశోకమని సార్థకనామము వహించునని యభిలాషచే, ప్రియురాండ్రగూర్చి దుఃఖించుచు శరణుపొందిన బాటసారుల నాయశోకము పైనజెప్పిన విధముగా రక్షించుచున్నదో యనునట్లు గానవచ్చుచున్నది, జ్వలించుమన్మథాస్రములనుజిగుళ్లలో నాయశోకము కప్పిపుచ్చి యాబాటసారులను మరణభయమునుండి తప్పించుటయు రక్షణయే యగుచున్నది.

శ్లో॥ విలాసవాపీతటవీచివాదనా
త్పికాళిగీతేశ్శిఖిలాస్యలాఘవాత్।
వనేఽపితౌర్యత్రికమారరాధ తం
క్వభోగమాప్నోతి న భాగ్యభాగ్జనః॥ ౧౦౨

అ॥ వి॥ విలాసవాపీతటవీచివాదనాత్ । పికాళిగీతేః । శిఖిలాస్యలాఘవాత్ । వనే । అపి । తౌర్యత్రికమ్ । ఆరరాధ । తం । క్వ । భోగమ్ । ఆప్నోతి । న భాగ్యభాక్ । జనః ॥

టీక॥ విలాసవాపీతట వీచివాదనాత్, విలాసవాపీ = విహారపు నదభావి యొక్క తట = గట్టునందలి వీచి = అలలయొక్క వాదనాత్ = వాయించదమువలనను, పికాళిగీతేః, పిక = కోకిలయొక్కయు, అళి = తుమ్మెదల యొక్కయు గీతేః = గానమువలనను, శిఖిలాస్యలాఘవాత్, శిఖి = నెమలియొక్క లాస్య = నృత్యమందలి లాఘవాత్ = నైపుణ్యము వలన వనేఽపి = అడవియందును, తం = అనలుని, తౌర్యత్రికం = నృత్త-గీత-వాద్యములు, మూడును ఆరరాధ = ఆరాధించెను. భాగ్యభాక్ = భాగ్యముగల, జనః = జనము, క్వ = ఎక్కడ భోగం = సుఖమును, న ఆప్నోతి = పొందదు.

"క్వ భోగమాప్నోతి న భాగ్యభాక్ జనః" ఆని భాగ్యవంతు డెక్కడ సుఖమనుభవించడను సామాన్యవిషయముచే తౌర్యత్రికము నని సేవించుటయను విశేషార్థము సమర్థింప బడినదిగాన నిటనర్థాంత రన్యాసము॥

సమాసములు :

విలాసవాపీతటవీచివాదనాత్ :- విలాసస్య వాపీ = విలాసవాపీ, విలాస వాప్యాః, తటం = విలాసవాపీతటం, వీచీనాం వాదనం = వీచివాదనం, విలాసవాపీతటే వీచివాదనం = విలాసవాపీతటవీచివాదనం, తస్మాత్ = విలాసవాపీతటవీచివాదనాత్॥

పికాళిగీతేః :- పికాశ్చ, అళయశ్చ = పికాళయః, పికాళీనాంగీతిః = పికాళిగీతిః, తస్యాః. పికాళిగీతేః॥

శిఖిలాస్యలాఘవాత్ :- లాస్యానాం లాఘవం = లాస్యలాఘవం, శిఖినాం లాస్యలాఘవం = శిఖిలాస్యలాఘవం, తస్మాత్ = శిఖిలాస్యలాఘవాత్॥

తౌర్యత్రికం :- తౌర్యాణాం త్రికం, తౌర్యత్రికం,

భాగ్యభాక్ :- భాగ్యం భజతీతి = భాగ్యభాక్

భావము :

ఆ యుద్యానవనమునందు విలాసపు నడబావిలోని యలలుగట్టునకు గొట్టుట వలన వాద్యము, కోయిలలు తుమ్మెదలు చేసెడి, కుహూఝంకారములచే గానము నెమళ్ళు నేర్పుతోనాడుట వలన నాట్యము అనునీ తౌర్యత్రికము నలుని వనమం దును సేవించినవి భాగ్యవంతుడెందు సుఖముననుభవించడు? అంతటను సుఖము ననుభవింప గలడు. నలుడట్టిభాగ్యశాలిగాన నడవియందునునతడు తౌర్యత్రికము సేవించుటవలన సుఖమనుభవించెను.

శ్లో॥ తదర్ధమధ్యాప్య జనేన తద్వనే
శుకా విసృష్టాః పటవస్తమస్తువన్।
స్వరామృతేనోపజగుశ్చ శారికా
స్తథైవ తత్పౌరుషగాయినీకృతాః। ౧౦౩

పా॥ వి॥ తదర్థమ్ । అధ్యాప్య । జనేన । తద్వనే । శుకాః । విస్పష్టాః । పటవః । తమ్ । అస్తువన్ । స్వరామృతేన । ఉపజగుః । చ । శారికాః । తథా । ఏవ । తత్పౌరుషగాయినీకృతాః।

టీక॥ జనేన = సేవకజనము చే, తదర్థం = నలుని ప్రీతికై అధ్యాప్య = స్తుతులను చదివించి తద్వనే = ఆ యుద్యానమందు. విస్పష్టాః = విడువబడిన, పటవః = స్పష్టమగు వాక్కుగల శుకాః = చిలుకలు, తం = ఆనలుని, అస్తువన్ = స్తుతించినవి తథైవ = అట్లే తత్పౌరుషగాయినీకృతాః, తత్ = ఆనలుని యొక్క పౌరుష = పరాక్రమమునకు గాయినీకృతాః = గాయకురాండ్రుగ జేయబడిన, శారికాః = గోరువంకలు, స్వరామృతేన = మధురమైన స్వరముతో, ఉపజగుశ్చ = గానము జేసినవి,

సమాసములు :-

తదర్థమ్:- తస్మై = తదర్థమ్

తద్వనే = తచ్చ తత్ వనం చ = తద్వనంతస్మిన్ = తద్వనే

స్వరామృతేన:- స్వరః అమృతమివ = స్వరామృతమ్, తేన = స్వరామృతేన।

తత్పౌరుషగాయినీకృతాః:- పురుషస్య కర్మ = పౌరుషం తస్య పౌరుషం = తత్పౌరుషం తత్పౌరుషస్య గాయిన్యః = తత్పౌరుషగాయిన్యః, అతత్పురుషగాయిన్యః తత్పౌరుషగాయిన్యః కృతాః, తత్పౌరుషగాయినీకృతాః॥

భావము :

ఆ యుద్యానవనమందలి సేవకజనము నలమహారాజు యొక్క ప్రీతికై చిలుకలకు స్తుతులనేర్పి వనమందు వదలి పెట్టియుండిరి, ఆ చిలుకలు రాజు రాగనే, స్పుటవచనములతో నాతనిని స్తుతిజేసినవి. ఆవిధముగనే, యానలుని పరాక్రమమును గానముజేయునవిగ శిక్షణయీయబడిన గోరువంకలు, అమృతమువంటి మధురస్వరముతో రాజునుగాంచి, గానములు జేసినవి.

శ్లో॥ ఇతీష్టగంధాఢ్యమటన్నసౌ వనం
పికోపగీతోఽపి శుకస్తుతోఽపి చ।
అవిందతామోదభరం బహిఃపరం
విదర్భసుభ్రూవిరహేణ నాంతరమ్ ॥ ౧౦౪

ప॥ వి॥ ఇతి। ఇష్టగంధాఢ్యమ్ । అటన్ । అసౌ । వనం । పికోపగీతః । అపి । శుకస్తుతః । అపి । చ । అవిందత।ఆమోదభరం।బహిః ।పరం। విదర్భసు భ్రూవివహేణ । న । ఆంతరమ్ ।

టీక॥ ఇతి = ఇట్లు, ఇష్టగంధాఢ్యం. ఇష్టగంధ = సుగంధముతో, ఆఢ్యం = నిండిన, వనం = ఉద్యానమును అటన్ = తిరుగుచున్న అసౌ = ఈ నలుడు పికోపగీతోఽపి = పికః కోకిలలచే ఉపగీతోపి = గానముచేయ బడినవాడైనప్పటికిని, శుకస్తుతోఽపి చ: శుక = చిలుకలచే స్తుతోఽపి చ = స్తుతింప బడినవాడైనప్పటికిని. పరం = కేవలము, బహిః = వెలుపల. ఆమోదభరం = పరిమళభారమును, అవిందత = అనుభవించెను. విదర్భసుభ్రూవిరహేణ: విదర్భసుభ్రూ = విదర్భదేశపు సుందరియగు దమయంతియొక్క, విరహేణ = వియోగముచే, ఆంతరం = అంతరంగమునకు సంబంధించిన, ఆమోదభరం = ఆనందాతిశయమును, నాఽవిందత = అనుభవింపలేదు.

సమాసములు:

ఇష్టగంధాఢ్యం:- ఇష్టగంధేన ఆఢ్యమ్, ఇష్టగంధాఢ్యమ్ తత్. ఇష్టగంధాఢ్యమ్.

పికోపగీతః:- పిక్కైరుపగీతః = పికోపగీతః

శుకస్తుతః:- శుకైః స్తుతః = శుకస్తుతః

ఆమోదభరం:- ఆమోదస్య భరః = ఆమోదభరః, తం ఆమోదభరమ్

విదర్భసుభ్రూవిరహేణ:- విదర్భాణాం సుభ్రూ ః, విదర్భసుభ్రూ:. విదర్భసుభ్రువః విరహ:, విదర్భసుభ్రూవిరహ:, తేన విదర్భసుభ్రూ విరహేణ.

ఆంతరమ్:- అంతరే భవః = ఆంతరః, తం = ఆంతరమ్.

భావము:-

ఈ విధముగ నలుడు మంచి పరిమళముతో నిండిన యా యుద్యాన మందు సంచరించుచు, కోయిలలు గానము జేసినను, చిలుకలు స్తుతి జేసినను కేవలము పరిమళముల ననుభవించుటవలన, బాహ్యమైన ఆమోదము ననుభవించెను. కాని, దమయంతీవిరహముచే మానసికమగు నామోదమునను భవింప లేకపోయెను. మఱియు నా యుద్యానములోని యుద్దీపకములగు కోకిలనాదములతోడను, తుమ్మెదల ఝంకారములతోడను, పూచిన మొగలిపొదలతోడను చిగిర్చిన యశోకములవలనను, దమయంతీవిరహదుఃఖితుడగు నలునకు బాధయినుమడించినది.

శ్లో॥ కరేణ మీనం నిజకేతనం దధత్
ద్రుమాలవాలాంబునివేశశంకయా ।
వ్యతర్క- సర్వర్తుఘనే వనే మధుం
స మిత్రమత్రానుసరన్నివ స్మరః॥ ౧౦౫

ప॥ వి॥ కరేణ । మీనం । నిజకేతనం । దధత్ । ద్రుమాలవాలాంబునివేశశంకయా । వ్యతర్క- । సర్వర్తుఘనే । వనే । మధుం । సః । మిత్రమ్ । అత్ర । అనుసరన్ । ఇవ । స్మరః.

టీక॥ సః = ఆ నలుడు, నిజకేతనం: నిజ = తనదగు. కేతనం = ధ్వజములోని చిహ్నమగు, మీనం = చేపను, ద్రుమాలవాలాంబునివేశశంకయా: ద్రుమ = చెట్ల యొక్క, ఆలవాల = పాతులలోని. అంబు = నీటిలో, నివేశ = ప్రవేశించునను. శంకయా = భయముచే. కరేణ = చేతితో, దధత్ = (మత్స్యరేఖలను నెపముచే) ధరించుచు, సర్వర్తుఘనే: సర్వర్తు = సమస్తఋతువులచే, ఘనే = నిండిన, అత్ర = ఈ, వనే = ఉద్యానమందు, మిత్రం = స్నేహితుడగు, మధుం = వసంతుని, అనుసరన్ = వెంబడించుచున్న, స్మర ఇవ = మన్మథుడువలె, వ్యతర్క- = ఊహింపబడెను.

'స్మర ఇవ వ్యతర్క-' అని నలుడు మన్మథుడుగ నూహింపబడెనని చెప్పుట వలన నుత్ప్రేక్షాలంకారము

సమాసములు:

నిజకేతనం:- నిజం చ తత్ కేతనం చ = నిజకేతనం, తత్ = నిజ కేతనమ్.

ద్రుమాలవాలాంబునివేశశంకయా:- ద్రుమాణాంమాలవాలాః = ద్రుమాల వాలాః, ద్రుమాలవాలానామంబూని = ద్రుమాలవాలాంబూని. ద్రుమాల వాలాంబుషు నివేశః, ద్రుమాలవాలాంబునివేశః, ద్రుమాలవాలాంబుని వేశాత్. శంకా = ద్రుమాలవాలాంబునివేశశంకా. తయా ద్రుమాలవాలాం బునివేశశంకయా.

సర్వర్తుఘనే:- సర్వే చ తే ఋతువశ్చ = సర్వర్తవఃసర్వర్తుభిః ఘనం = సర్వర్తుఘనం = తస్మిన్ = సర్వర్తుఘనే.

భావము:-

ఆ యుద్యానమందు హస్తమున మత్స్యరేఖలతో నొప్పి విహరించుచున్న యా నలుడు తన ధ్వజచిహ్నమగు మీనము క్రింబడి చెట్ల పాదులలోని నీట మునుగునను భయముతో దానిని చేతబెట్టుకొని, సమస్తఋతువులతో సమృద్ధమగు నా వనమందు తన చెలికాడను మధుపును వెంబడించు మన్మథుడో యనునట్లు జనులచే నూహింపబడెను.

శ్లో॥ లతాబలాలాస్యకలాగురుస్తరు
ప్రసూనగంధోత్కర్షపశ్యతోహరః ।
అసేవతాముం మధుగంధవారిణో
ప్రణీతలీలాప్లవనో వనానిలః॥ ౧౦౬

ప॥ వి॥ లతాబలాలాస్యకలాగురుః । తరుప్రసూనగంధోత్కరపశ్యతోహరః । అసేవత । అముం । మధుగంధవారిణి । ప్రణీతలీలాప్లవనః ।వనానిలః।

టీక॥ లతాఒబలాలాస్యకలాగురుః; లతా = తీగెలనెడు, అబలా = స్త్రీలకు, లాస్యకలా = మధురనృత్యవిద్యయందు, గురుః = ఉపదేష్టయు. తరు ప్రసూనగంధోత్కరపశ్యతోహరః: తరు = వృక్షములయొక్క, ప్రసూన = పుష్పములలోని, గంధోత్కర = పరిమళాతిశయమునకు, పశ్యతో హరః = ప్రత్యక్షచోరుడును, మధుగంధవారిణి; మధు = మకరందమును

గంధవాలిణి = తావిసీటియందు. ప్రణీతలీలాప్లవనః ప్రణీత = చేయఁ బడిన లీలాప్లవనః = విలాసపు జలకములు గల, వనానిలః = పనవాయువు అముం = ఈ నలుని. అసేవత = సేవించినది.

"లతాబలాలాస్యగురుః" అని చెప్పుటవలన వాయువు నందలి మందగతియు, "తరుప్రసూనగంధోత్కరపథ్యతోహరః" యని చెప్పుటవలన వాయువునందలి పరిమళాతిశయము ద్యోతితములు.

"ప్రణీతలీలాప్లవనః" అని చెప్పుట వలన వాయువునందలి శైత్యము సూచితమైనది శైత్య-సౌరభములు గల మంద మారుతము నలుని సేవించినది. గుణవన్తుడగు సేవకుడే యజమానుని రంజిల్ల జేయును.

"లతాబలాలాస్యగురుః" అని లతలను, అబలలతో రూపించుట వలన రూపకము.

సమాసములు :

లతాబలాలాస్యగురు :- లతా ఏవ అబలా : లతాబలాః, లతాబలానాం లాస్యం, లతాబలాలాస్యం, లతాబలాలాస్యే గురుః, లతాబలాలాస్యగురుః తం, లతాబలాలాస్యగురుం-

తరుప్రసూనగంధోత్కరపథ్యతోహరః :- తరూణాం ప్రసూనాని, తరుప్రసూనాని, తరుప్రసూనేషు గంధాః తరుప్రసూనగంధానాముత్కరః = తరుప్రసూనగంధోత్కరః పథ్యతః హరః = పథ్యతో హరః తరుప్రసూనగంధోత్కరస్య పథ్యతోహరః, తరుప్రసూనగంధోత్కర పథ్యతోహరః.

మధుగంధవారిణి :- గంధస్య వారి = గంధవారి మధ్వేవ, గంధవారి = మధుగంధవారి, తస్మిన్, మధుగంధవారిణి.

ప్రణీతలీలాప్లవనః :- లీలయా ప్లవనమ్. లీలాప్లవనం ప్రణీతం లీలాప్లవనంయేన సః = ప్రణీతలీలాప్లవనః.

వనానిలః:- వనస్య అనిలః = వనానిలః.

భావము :

ఆ ఉద్యానమందు, వనవాయువు, తీగెలనెడి స్త్రీలకు, మధుర నృత్యమును నేర్పుటకు గురువై, పూలనెత్తావికి ప్రత్యక్షచోరుడై మకరందమను గింధోదకమున విలాసపుజలక్రీడలాడిన వాడై మాంద్యమును పరిమళమును చల్లదనమును వహించి యానలుని సేవించెను.

శ్లో॥ అథ స్వమాదాయ భయేన మంథనా
చ్చిరత్నరత్నాధికముచ్చితం చిరాత్।
నిలీయ తస్మిన్నివసన్నపాంనిధి
ర్వనే తటాకో దదృశేఽవనీభుజా॥ ౧౦౭

ప॥ వి॥ అథ । స్వమ్ । ఆదాయ । భయేన । మంథనాత్ । చిరత్నరత్నాధికమ్ । ఉచ్చితం । చిరాత్ । నిలీయ । తస్మిన్ । నివసన్ । అపాంనిధిః । వనే। తటాకః । దదృశే . అవనీభుజా ।

టీక॥ అథ = వనము చూచిన పిదప. మంథనాత్ = చిలుకుట వలని. భయేన = భయముచే. చిరాత్ = చాల కాలము నుండి, ఉచ్చితం = సంపాదింపఁబడిన, చిరత్నరత్నాధికమ్; చిరత్న = ప్రాచీనములగు, రత్న = రత్నములతో అధికం = నిండిన, స్వం = ధనమును, ఆదాయ = తీసికొని, తస్మిన్ = ఆ, వనే = వనమందు. నిలీయ = దాగికొని నివసన్ = నివసించుచున్న, అపాంనిధిరివ = సముద్రమోయనునట్లు, తటాకః = కొలను, అవనీభుజా = నలమహారాజు చే, దదృశే = చూపఁబడినది.

"నిలీయ నివసన్నపాంనిధిరివ" యని, తటాకమును, ఆ వనమందు దాగిన సముద్రమోయని చెప్పుటవలన నుత్ప్రేక్ష

సమాసములు :

చిరత్నరత్నాధికమ్ :- చిరాన్ని చ తాని రత్నాని చ = చిరత్నరత్నాని, చిరత్నరత్నైరధికమ్ = చిరత్నరత్నాధికమ్. అథవా చిరత్నరత్నాని-అధికాని యస్మిన్ తత్ = చిరత్నరత్నాధికం, తత్ = చిరత్నరత్నాధికమ్.
అనసీభుజా :- అవన్యాః భుక్ = అవనీభుక్ = తేన = అవనీభుజా,

భావము :

ఆ యుద్యానమును జూచిన నలమహారాజందలి కొలను జూచెను. మఱల దేవాసురులు తన్ను జిక్కుసురేమో యని భయముతో, సముద్రుడు తాను చిరకాలమునుండి సంపాదించుకొనిన, ప్రాచీన రత్నములతో నిండిన తన సర్వస్వమును తీసి కొనివచ్చి ఆ వనమందొక మూల దాగి నివసించుచున్నాడో యను నట్లుగ నా కొలను నలమహారాజుచే భావింపబడినది, ఇట్లు జెప్పుటవలన ఆ తటాకము విశాలమై వివిధరత్నములకు నాకరమై సముద్రమును దలపించు చున్నదని సూచితము.

శ్లో॥ పయోనిలీనాభ్రముకాముకావళీ
రదాననంతోరగపుచ్ఛసచ్ఛవీన్।
జలార్ధరుద్ధస్య తటాంతభూభిదో
మృణాళజాలస్య నిభాద్బభార యః॥ ౧౦౮

ప॥ వి॥ పయోనిలీనాభ్రముకాముకావళీరదాన్ ।అనంతోరగ పుచ్ఛసచ్ఛవీన్।జలార్ధ రుద్ధస్య । తటాంతభూభిదః । మృణాళజాలస్య । నిభాత్ । బభార ।యః ,

టీక॥ యః = ఏ తటాకము. జలార్ధరుద్ధస్య: జల = నీటిచే, అర్ధరుద్ధ స్య = సగము మూయబడిన. తటాంతభూభిదః: తటాంత = గట్టునొద్ద- భూ = భూమిని. భిదః = పెళ్లగించుకొనిన, మృణాళజాలస్య, మృణాళ = తామరతూండ్ల యొక్క జాల = సమూహముయొక్క, నిభాత్ = నెపము వలన, అనంతోరగ పుచ్ఛసచ్ఛవీన్: అనంత = ఆదిశేషు డను ఉరగ = సర్పముయొక్క, పుచ్ఛ = తోఁతో, సచ్ఛవీన్ = సమానమగు ధవళకాంతులుగల పయోని లీనాభ్రము కాముకావళీరదాన్: పయః = ఉదకమందు. నిలీన = దాగిన, అభ్రముకాముకావళీ అభ్రము = అభ్రము ననెడి యాడయేనుగకు కాముకావళీ = ప్రియులైన ఐరావతముల పంక్తియొక్క, రదాన్ = దంతములను, బభార = వహించెను.

"పయోని లీనాభ్రముకాము కావళీరదాన్" అని తటాకమందు "అభ్రముకాము కావళి" యని పెక్కు ఐరావతములను జెప్పుట

వలన సముద్రమందొక ఐరావతమే యుండుటచే దానికంటెనిందాధిక్యము సిద్ధించుట వలన వ్యతిరేకాలంకారము.

సమాసము :

పయోనిలీనాభ్రముకాముకావళీరదాన్ :- పయసి నిలీనాః = పయోనిలీనా, అభ్రమోః కాముకాః అభ్రముకాముకాః, అభ్రముకాముకానామావళయః అభ్రముకాముకావళయః పయోనిలీనాశ్చ తాః అభ్రముకాముకావళయశ్చ పయోనిలీనాభ్రము కాముకావళయః. పయోనిలీనాభ్రము కాముకావళీనాం రదాః పయోనిలీనాభ్రము కాముకావళీరదాః తాన్ = పయోనిలీనాభ్రము కాముకావళీరదాన్-

అనంతోరగ పుచ్ఛసచ్ఛవీన్:- అనంత ఇతి ఉరగః, అనంతో రగః, అనంతోరగస్య పుచ్ఛః, అనంతోరగపుచ్ఛః, సమానా చ్ఛవిః యోషాం తే = సచ్ఛవయః, అనంతోరగేణ సచ్ఛవయః, అనంతోరగ సచ్ఛవయః, తాన్ అనంతోరగ పుచ్ఛసచ్ఛవీన్-

జలార్ధరుద్ధస్య :- అర్ధే రుద్ధం = అర్ధరుద్ధం, జలేన అర్ధరుద్ధమ్ = జలార్ధరుద్ధమ్‌తస్య జలార్ధరుద్ధస్య-

తటాంతభూభిదః :- తటస్య అంతః = తటాంతః, తటాంతే భూః, తటాంతభూః తటాంతభువం భినత్తీతి = తటాంతభూభిత్, తస్య = తటాంత భూభిదః-

మృణాలజాలస్య :- మృణాలానాం జాలం = మృణాలజాలమ్, తస్య = మృణాలజాలస్య-

భావము :

ఆ తటాకము, నీటియందు సగము మునిగి గటును భేదించు తామర తూండ్ల సమూహమును నెపముచే నాదిశేషుని తోకతో సమానమగు ధవళకాంతి గల్గిన నీట మునిగిన ఐరావతములను దంతముల వహించినదిగానవచ్చినది. సముద్ర మందొక యైరావతముండగా నీ తటాకమందు ఐరావతములు పెక్కులున్నవని సిద్ధించుట వలన సముద్రమున కంటెను తటాకమునకు నాధిక్యము సిద్ధించినది.

శ్లో॥ తటాంతవిశ్రాంతతురంగమచ్ఛటా
స్ఫుటానుబింబోదయచుంబనేన యః ।
బభౌ చలద్వీచికశాంతశాతనై
స్సహస్రముచ్చైశ్శ్రవసామివ శ్రయన్॥ ౧౦౯

ప॥ వి॥ తటాంతవిశ్రాంత తురంగమచ్ఛటాస్ఫుటానుబింబోదయ చుంబనేన । యః । బభౌ । చలత్ । వీచికశాంత శాతనైః । సహస్రమ్ । ఉచ్చైశ్శ్ర వసామ్ । ఇవ । శ్రయన్ ।

టీక॥ యః = ఏతటాకము, తటాంత విశ్రాంతతురంగమచ్ఛటాస్ఫుటానుబింబో దయచుంబనేన; తటాంత = కొలని గట్టునకు సమీపమునందు విశ్రాంత = విశ్రమించిన తురంగమచ్ఛటా = నలుఁడు తెచ్చిన గుఱ్ఱముల సమూ హమునకు, స్ఫుట = స్పష్టముగా, అనుబింబ = ప్రతిబింబము యొక్క ఉదయ = ఆవిర్భావము యొక్క చుంబనేన = వ్యాప్తిచే, వీచికశాంత శాతనైః; వీచి = అలనెడి, కశా = కొరడాలయొక్క, అంత = కొన యొక్క, శాతనైః = దెబ్బలచే, చలత్ = కదలుచున్న ఉచ్చైః శ్రవసాం = ఉచ్చైశ్శ్రవముల యొక్క సహస్రం = వేయిని, శ్రయన్నివ = కల్గి యున్నదో యనునట్లు దదృశే = చూడఁబడినది.

"సహస్రం శ్రయన్నివ" యని ఉచ్చైశ్శ్రవముల వేయినిగల్గినదో యనునట్లు చెప్పుటచే నుత్ప్రేక్షాలంకారము.

సమాసములు :

తటాంత విశ్రాంత తురంగ మచ్ఛటాస్ఫుటానుబింబోదయచుంబనేన :- తటస్య అంతః, = తటాంతః తటాంతే విశ్రాంతా, తటాంత విశ్రాంతా, తురంగమాణాం ఛటా = తురంగమచ్ఛటా, తటాంతవిశ్రాంతా చ సా తురంగమచ్ఛటా చ = తటాంతవిశ్రాంత తురంగమచ్ఛటా స్ఫుట మనుబింబః = స్ఫుటానుబింబః, స్ఫుటానుబింబస్య. ఉదయః స్ఫుటాను బింబోదయః, తటాంతవిశ్రాంత తు ర ం గ మ చ్ఛ టా స్ఫు టా ను

బింబోదయ్య చుంబనమ్ తటాంతవిశ్రాంతతురంగమచ్ఛటాస్ఫుటాను
బింబోదయ చుంబనం తేన తటాంత విశ్రాంతి తురంగమచ్ఛటాస్ఫుటాను
బింబోదయ చుంబనేన_

వీచికశాంతశాతనైః :- వీచయ ఏవ కశాః = వీచికశాః, వీచిక
శానామంతః వీచికశాంతః వీచికశాంతస్య శాతనాని వీచికశాంతశాతనాని,
తైః వీచికశాంతశాతనైః.

భావము :

ఆ యుద్యానమునకు నలుఁడు తనతోఁ గొన్ని గుట్టములనుఁ గొని పోయి తటాకము గట్టున కట్టివేసెను. ఆ గట్టునఁ గట్టవేయ బడిన గుట్టముల ప్రతిబింబము లాతటాకజలమందు కానవచ్చుచున్నవి. ఆ తటాకమందలి యలలా ప్రతిబింబములనుఁదాకుటవలన, కొరడాలతో వానిని కొట్టి నట్లున్నవి. ఇట్లు గుట్టముల ప్రతిబింబములచే వేలకొలది గుట్టము లాతటాకమందున్నట్లు గాన వచ్చుచున్నవి. సముద్రమందొక యుచ్చైశ్శ్రవమను గుట్టముండగా నిందు సహస్ర సంఖ్యాకములగు నుచ్చైశ్శ్రవములు గానవచ్చుచున్నవని చెప్పుట వలన సముద్రము కంటె నాధిక్యము తటాకమునకు సిద్ధించినది.

శ్లో॥ సితాంబుజానాం నివహస్య యశ్ఛలా
ద్బభావళిశ్యామలితోదరశ్రియాం ।
తమస్సమచ్ఛాయకళంకసంకులం
కులం సుధాంశోర్బహుళం వహన్ బహు॥ ౧౧౦

ప॥ వి॥ సితాఁబుజానాం । నివహస్య । యః । ఛలాత్ । బభౌ । అళిశ్యామలితో
దర శ్రియాం । తమస్సమచ్ఛాయకళంకసంకులం । కులం । సుధాంశోః ।
బహుళం । వహన్ । బహు

టీక॥ యః = ఏతటాకము, అళిశ్యామలితోదరశ్రియాం అళి = తుమ్మెదలచే
శ్యామలిత = నలుపుగావింపఁబడిన ఉదర = మధ్యభాగమందలి శ్రియాం
= శోభగల్గిన, సితాంబుజానాం = తెల్లదామరలయొక్క, నివహస్య =
సమూహముయొక్క ఛలాత్ = నెపమువలన, తమస్సమచ్ఛాయకళంక
సంకులమ్, తమః = చీకటితో, సమచ్ఛాయ = సమానకాంతిగల, కళంక

= కళంకములతో. సంకులం = కూడిన, బహుళం = సంపూర్ణమగు, బహు = ఆనేకమైన, సుధాంశోః = చంద్రునియొక్క, కులం = వంశమును, వహన్ = వహించుచుండగ, బభౌ = ప్రకాశించెను.

"సితాంబుజానాం నివహస్య ఛలాత్" సుధాంశోః కులం వహన్నివ -యని ఛలశబ్దముచే తెల్లదామరలయందు సితాంబుజత్వమును నిషేధించి చంద్రత్వమునారోపించుటవలన అపహ్నవము. వహన్నివయని వహించుచున్నదో యనునట్లు చెప్పుటవలన నుత్ప్రేక్షయు నలంకారములు సముద్రమందొక చంద్రుడుండగా నిందు పెక్కు-చంద్రులుండు నట్లు చెప్పుటవలన వ్యతిరేకాలంకారము-

సమాసములు :

సితాంబుజానాం : = సితాని చ తాని, అంబుజాని చ = సితాంబుజాని- తేషాం సితాంబుజానాం.

అళిశ్యామలితోదరశ్రియామ్ :- అళిభిఃశ్యామలితా = అళిశ్యామలితా; ఉదరస్య శ్రీఃఉదరశ్రీఃఅళిశ్యామలితా ఉదరశ్రీఃయేషాం తాని = అళిశ్యామలితోదరశ్రీణి = తేషాం అళిశ్యామలితోదరశ్రియామ్-

భావము :

ఆ తటాకమందు తుమ్మెదలువాలుటచే నల్లబారిన మధ్యభాగముగల తెల్లదామరలు గలవు. తుమ్మెదలు వాలుట వలన, నల్లని కళంకములు వాని కేర్పడినట్లు గానవచ్చుచున్నవి, అట్టి నల్లని కళంకములు గల తెల్లదామ పూశ్రేణులను నెపముతో తటాకము పెక్కు-పూర్ణచంద్రులను గల్గినట్లు కానవచ్చుచున్నది. ఆ సముద్రమందొక్క- చంద్రుడుండును నిట పెక్కు- చంద్రులుండునట్లు చెప్పుట వలన వ్యతిరేకాలంకారము.

శ్లో॥ రథాంగభాజా కమలానుషంగిణా
శశీముఖస్తోమసఖేన శార్ఙ్గిణా ।
సరోజినీస్తంబకదంబకైత వా
న్మృణాళశేషాహిభువాన్వయాయి యః॥ ౧౧౧

ప॥ వి॥ రథాంగభాజా । కమలానుషంగిణా । శలీముఖస్తోమసఖేన।ఖార్జ్జిణా । సరో
జినీస్తంబకదంబకైతవాత్ । మృణాళశేషాహిభువా । అన్వ్యాయి ।
యః ।

టీక॥ యః = ఏ, తటాకః = తటాకము. రథాంగభాజా; రథాంగ = చక్రవాక
మును. (చక్రాయుధమును) భాజా = పొందినవాడును కమలానుషం
గిణా = కమల = కమలముల చేతను, కమలా = లక్ష్మితోడను, అను
షంగిణా = నంబంధించినదియు. శలీముఖస్తోమసఖేన; శలీముఖ =
తుమ్మెదలయొక్క, స్తోమ = సమూహముతో, సఖేన = సహితము, శలీ
ముఖస్తోమ = తుమ్మెదలసమూహముతో, సఖేన = సమానవర్ణము గల
వాడును. మృణాళశేషాహిభువా: మృణాళశేషాహి — ఆదిశేషుని వంటి
తామరకాడలకు, భువా = స్థానమైనదియు. మృణాళ = తామరకాడవంటి,
శేషాహి = ఆదిశేషునియందు, భువా = ఆసీనమైయుండువాడునునగు,
ఖార్జ్జిణా = శ్రీవిష్ణువుచే, సరోజినీస్తంబకదంబకైతవాత్; సరోజినీ =
తామరల యొక్క, స్తంబ = గుల్మములయొక్క, కైతవాత్ = వ్యాజము
వలన, అన్వ్యాయి = అనుసరింపబడెను, అనగా నధిష్ఠింపబడెను.

సరోజినీస్తంబకదంబకైతవాత్- అని కైతవశబ్దముచే సరోజినీ
స్తంబమందు స్తంబత్వమును నిషేధించి యందు ఖార్జ్జిత్వమను ధర్మ
మారోపింపబడి నందువలన వపహ్నవము.

సమాసములు:-

రథాంగభాజా: రథస్య అంగం రథాంగమ్. రథాంగం. భజతీతి = రథాంగ
భాక్ తేన రథాంగభాజా.

కమలానుషంగిణా : కమలైః అనుషంగీ = కమలానుషంగీ. తేన =
కమలానుషంగిణా. కమలయా అనుషంగీ = కమలానుషంగీ = తేన.
కమలానుషంగిణా.

శలీముఖస్తోమసఖేన: శలీముఖానాం స్తోమః, శలీముఖస్తోమః శలీముఖ
స్తోమస్యసఖా = శలీముఖస్తోమసఖః తేన = శలీముఖస్తోమసఖేన.

కార్జిణా: కృజ్జస్య వికారః = కార్జం, కార్జమస్య అస్తీతి = కార్జీ = తేన = కార్జిణా.

సరోజినీస్తంబకదంబకైతవాత్: సరోజినీనాం స్తంబాః = సరోజినీస్తంబాః, సరోజీనా స్తంబానాం కదంబః = సరోజినీస్తంబకదంబః, సరోజినీస్తంబకదంబస్య కైతవమ్ సరోజినీస్తంబకదంబకైతవమ్ తస్మాత్, సరోజినీ సంబకదంబకైతవాత్.

మృణాళశేషాహిభువా: శేష ఇతి అహిః, శేషాహిః, మృణాళం శేషాహిరివ = మృణాళశేషాహిః మృణాళశేషాహేః భూః = మృణాళశేషాహిభూః తేన = మృణాళశేషాహిభువా మృణాళమివ శేషాహిః = మృణాళశేషాహిః, మృణాళశేషాహిఃభూః యస్య సః = మృణాళశేహిభూః = తేన, మృణాళశేషాహిభువా.

భావము :

చక్రవాకములతోడను, కమలములతోడను, తుమ్మెదల పిండుతోడను కూడినదియు, శేషసర్పమువంటి తామరకాడలకు స్థానమయిన యీ తటాకము తామరకాడల నెపమున, చక్రాయుధమును ధరించినవాడును, కమలాసనాథుడును, తుమ్మెదలపిండువంటి నీలదేహము గలవాడును, తామరతూండ్ల వలె ధవళమైన శేషశయ్యపై నధిష్ఠించువాడు నగు శ్రీమహావిష్ణువు చే నన్ని విధముల ననుసరింపఁబడినది.

శ్లో॥ తరంగిణీరంకజుషస్స్వవల్లభా
స్తరంగరేఖా బిభరాంబభూవ యః ।
దరోద్గతైః కోకనదౌఘ కోరకై
ర్ధృతప్రవాళాంకురసంచయశ్చ యః॥ ౧౧౭

ప॥ వి॥ తరంగిణీః । అంజుషః । స్వవల్లభాః । తరంగరేఖాః । ఇవ । బిభరాంబభూవ । యః । దరోద్గతైః । కోకనదౌఘకోరకైః । ధృతప్రవాళాంకురసంచయః । చ । యః ॥

టీక॥ (కించ = మఱియు) యః = ఏతటాకము, అంకభాజః; అంక = సమీపమును, భాజః = పొందినవియు, (అంక = ఒడిని, భాజః = పొందిన

వియు) తరంగరేఖాః = అలలపంక్తులను, స్వవల్లభాః = తనకు ప్రియురాండైన, తరంగిణీః = నదులను, బిభరాంబభూవ = భరించెను, కించ = మరియు, యః = ఏతటాకము, దరోద్గతైః = కొంచెము వికసించిన. కోకనదౌఘకోరకైః: కోకనద = చెంగలువల, ఓఘ = తండము యొక్క, కోరకైః = మొగ్గలచే, ధృతప్రవాళాంకురసంచయః: ధృత = ధరింపఁబడిన, ప్రవాళాంకుర = పవడపు చిగుళ్ల యొక్క, సంచయః = సమూహము గలదియునాయెను.

"తరంగరేఖా : స్వవల్లభా స్తరంగిణీః" యని తరంగపంక్తులను, తన ప్రియురాండ్రగు నదులతో రూపించుటవలన, వ్యస్తరూపకము. "కోకనదౌఘకోరకైః ధృతప్రవాళాంకురసంచయః" యని చెంగలువల తండములను పగడపు మొలకలుగ రూపించుటవలన రూపకాలంకారము.

సమాసములు :

తరంగిణీః:- తరంగాః ఆసు సంతీతి = తరంగిణ్యాః = తాః తరంగిణీ

అంకజుషః :- ఆంక జుషంతీతిఅంకజుషః = తాః = అంకజుషః.

స్వవల్లభాః :- స్వస్య వల్లభాః = స్వవల్లభాః, తాః = స్వవల్లభాః

తరగరేఖాః:- తరంగాణాం రేఖాః = తరంగరేఖాః తరంగరేఖాః తరంగ రేఖాః.

దరోద్గతైః : దరముద్గతాః = దరోద్గతాః, తైఃదరోద్గతైః

కోకనదౌఘకోరకైః : కోకనదానామోఘః కోకనదౌఘః, కోకనదౌఘస్య కోరకాః = కోకనదౌఘకోరకాః, తైః = కోకనదౌఘకోరకైః.

ధృతప్రవాళాంకురసంచయః: ప్రవాళానామంకురాః = ప్రవాళాంకురాః, ప్రవాళాంకురాణాం సంచయః, ప్రవాళాంకురసంచయః, ధృతః ప్రవాళాంకురసంచయః యేన సః = ధృతప్రవాళాంకురసంచయః.

భావము :

ఈ తటాకము తన యందుద్భవించిన తరంగపంక్తులను, తనకు ప్రియురాండ్రగు నదులుగ భరించెను. తనయందు కొంచెము వికసించిన చెంగలువ మొగ్గలను పగడపు మొలకలుగ ధరించెను. కావున సముద్రము పలె నీ తటా

కము నదులకు భర్తగను పగడపు మొలలను ధరించిన వాడనియు నిందుమూల మున సిద్ధించినది.

శ్లో॥ మహీయసః పంకజమండలస్య య
శ్ఛలేన గౌరస్య చ మేచకస్య చ ।
నలేన మేనే సలిలే నిలీనయో
స్త్విషం విముంచన్విధుకాలకూటయోః ౧౧౩

ప॥ వి॥ మహీయసః । పంకజమండలస్య । యః । ఛలేన । గౌరస్య । చ । మేచకస్య । చ । నలేన । మేనే । సలిలే । నిలీనయోః । త్విషం । విముంచన్ । విధుకాలకూటయోః ।

టీక॥ యః = ఏ తటాకము, మహీయసః = మిగులపెద్దదియు, గౌరస్య = తెల్లనిదియు, మేచకస్య చ = నల్లనిదియునగు, పంకజమండలస్య = తామరపూల షండమునొక్క, ఛలేన = నెపముచే, సలిలే = జలమందు, నిలీనయోః = దాగిన, విధుకాలకూటయోపి; విధు = తెల్లని చంద్రుని యొక్కయు, కాలకూటయోః = నల్లని హాలహలమునొక్కయు, త్విషం = కాంతిని, విముంచన్నివ = విడుచుచున్నదో యనునట్లు, నలేన = నలునిచే, మేనే = తలపఁబడినవి.

"పంకజమండలస్య ఛలేన" యని తామరపూలషండము యొక్క నెపముచే, చంద్రుని యొక్కయు, హాలహలమునొక్కయు కాంతిని విడచుచున్నట్లు జెప్పుట వలన అపహ్నవముతోఁ గూడిన యుత్ప్రేక్షాలంకారము.

సమాసములు:

మహీయసః : అతిశయేన మహత్ = మహీయాన్, తస్య = మహీయసః.
పంకజమండలస్య: పంకజయోః మండలమ్ = పంకజమండలమ్, తస్య పంకజమండలస్య.

విధుకాలకూటయోఃః విధుశ్చ కాలకూటశ్చ = విధుకాలకూటౌ = తయోఃః = విధుకాలకూటయోఃః.

భావము :

ఆ తటాకమందు తెల్లనివియు నల్లనివియు నగు, తామరపూల షండము మహత్తరమైనది నెలకొని యున్నది. ఆ తామరపూల షండము నెపమున నీ తటాకము, చంద్రహాలాహాలములను వహించి, వాని కాంతులను వదలుచున్నదో యను నట్లున్నది. ఇట్లు చంద్రహాలాహాలములను వహించుట వలన దీనికి సముద్రధర్మము సిద్ధించినది.

శ్లో॥ చలీకృతా యత్ర తరంగరింగణై
రబాలశై వాలలతాపరంపరాఃః ।
ధ్రువం దధుర్బాడబహవ్యవాడధ
స్థితిప్రరోహత్తమభూమధూమతామ్ ॥ ౧౧౪

ప॥ వి॥ చలీకృతాఃః । యత్ర । తరంగరింగణైఃః । అబాలశై వాలలతాపరంపరాఃః । ధ్రువం । దధుఃః । బాడబహవ్యవాడధస్థితి ప్రరోహత్తమభూమధూమతామ్.

టీక॥ యత్ర = ఏతటాకమందు, తరంగరింగణైఃః, తరంగ = అలలయొక్క, రింగణైఃః = కదలికలచే, చలీకృతాఃః = కదలింపఁబడిన, అబాలశై వాలలతాపరంపరాఃః. అబాల = కఠినమైన శై వాలలతా = నాచుఁదీగెల యొక్క, పరంపరాఃః = పంక్తులు, బాడబహవ్యవాడధస్థితి ప్రరోహత్తమభూమధూమతామ్: బాడబహవ్యవాట్ = బడబాగ్నియొక్క అధఃస్థితి = అడుగున నునికిచే ప్రరోహత్తమ = మిక్కుటముగ వెలుపలికిఁ బ్రసరించు, భూమ = ఆధిక్యము తోగూడిన, ధూమతాం = పొగగానుండుటను దధుఃః = ధరించినవి, ధ్రువం = నిశ్చయము-

అబాలశై వాలలతాఃః బాడబహవ్యవాడధస్థితి ప్రరోహత్తమభూమధూమతాఃః దధుఃః ధ్రువత్-అని, కఠినములగు నాచుతీగెలు అడుగుభాగమందున్న బడబాగ్నియొక్క ధూమములైనవని చెప్పుట వలన నిట నుత్ప్రేక్షాలంకారము-'ధ్రువ'శబ్దము దానికి వ్యంజకము.

సమాసములు :

చలీకృతాః ; అచలాః చలాః సంపద్యమానాః కృతాః = చలీకృతాః, తాః చలీకృతాః.

అబాలశైవాలలతాపరంపరాః : న బాలాః = ఆబాలాః, శైవాలా ఏవ లతాః శైవాలలతాః శైవాలలతానాం పరమ్పరాః = శైవాలలతాపరంపరాః ఆబాలాశ్చ తాః శైవాలలతాపరంపరాశ్చ = అబాలశైవాలలతాపరంపరాః తాః = అబాలశైవాలలతాపరమ్పరాః.

బాడబహవ్యవాడధస్థితి ప్రరోహత్తమ భూమధూమతామ్ : హవ్యం వహతీతి = హవ్యవాట్, బాడబ ఇతి హవ్యవాట్ = బాడబహవ్యవాట్, బాడబహవ్యవాహః అధఃస్థితిః = బాడబహవ్యవాడధఃస్థితిః, అతిశయేన ప్రరోహన్ ప్రరోహత్తమః, బాడబహవ్యవాడధస్థిత్యా, ప్రరోహత్తమః = బాడబహవ్యవాడధస్థితిప్రరోమత్తమః బాడబహవ్యవాడధఃస్థితి ప్రరోహత్తమః భూమా యస్య సః, బాడబహవ్యవాడధఃస్థితిప్రరోహత్తమ భూమా, బాడబహవ్యవాడధస్థితి ప్రరోహత్తమ భూమా చాసౌధూమశ్చ = బాడబహవ్యవాడధఃస్థితి ప్రరోహత్తమభూమధూమః బాడబహవ్యవాడధస్థితి ప్రరోహత్తమ భూమధూమస్య భావః = బాడబహవ్యవాడధస్థితి ప్రరోహత్తమభూమధూమతా, తాం, బాడబహవ్యవాడధఃస్థితి ప్రరోహత్తమ భూమధూమతామ్_

భావము :

ఆ తటాకమందలఁ కదబుట వలననందలి నాచు తీగెల వరుసలు గూడ కదలుచున్నవి. అవి లోననున్న బడబాగ్ని నుండి వెలుపలికి వచ్చిన మిక్కుట మగు ధూమపరంపరగ భావింపఁబడినవి ఇందు వలన సముద్రధర్మమగు బడబాగ్ని తటాకమునకును సిద్ధమైనది.

శ్లో॥ ప్రకామమాదిత్యమవాప్య కంటకైః
కరంబితామోదభరం వివృణ్వతీ ।
ధృతస్ఫుటశ్రీగృహవిగ్రహా దివా
సరోజినీ యత్ప్రభవాప్సరాయితా॥ ౧౧౪

ప॥ వి॥ ప్రకామమ్ । ఆదిత్యమ్ । అవాప్య । కంటకైః । కరంచితామోదభరం। వివృణ్వతీ । ధృతస్ఫుటశ్రీ గృహవిగ్రహా । దివా । సరోజినీ । యత్ప్ర భవా । అప్సరాయితా ।

టీక॥ ఆదిత్యం = సూర్యుని, అవాప్య = పొంది, ప్రకామం = మిక్కిలి కంటకైః = కాడయందున్న ముండ్లచే; కరంబితా = వ్యాప్తమైనదై, (ఆదిత్యం = అదితికుమారుడైన ఇంద్రుని, అవాప్య = పొంది, కంటకైః = పులకములచే కరంబితా = నిండినదై) ఆమోదభరం = పరిమళ సంపదను, (ఆనందసంపదను,) వివృణ్వతీ = వెల్లడించుచున్నదియు, దివా = పగటియందు, ధృతస్ఫుటశ్రీగృహవిగ్రహా, ధృత = ధరించబడిన, స్ఫుట = వికసించిన, శ్రీగృహ = పద్మముతో గూడిన, విగ్రహా = స్వరూపముగలిగినదియు, దివా = స్వర్గముచే, ధృతస్ఫుటశ్రీ గృహవిగ్రహా; ధృత = ధరించబడిన స్ఫుటశ్రీగృహ, స్ఫుట = స్పష్టముగ ప్రకాశించు శ్రీ = శోభకు గృహ = స్థానమైన, విగ్రహా = దేహము గలదియు, అనగా స్వర్గవాసినియు యత్ప్రభవా యత్ = ఏతటాకము ప్రభవా = జన్మస్థానముగాగల్గిన సరోజినీ = పుష్పముతో గూడిన తామర కాడ, అప్సరాయితా = అప్సరసవలె నాచరించినది.

ఇచ్చట విశేషణములన్నియు శ్లిష్టములు గాన శ్లిష్టవిశేషణము లతో గూడిన ఉపమాలంకారము సరోజినికిని అప్సరకునుపమానోప మేయభావము.

సమాసములు :

ఆదిత్యం : అదితేః ఆపత్యం పుమాన్, ఆదిత్యః = తం, ఆదిత్యమ్—
ఆమోదభరమ్ : ఆమోదస్య భరః = ఆమోదభరః తం, ఆమోదభరం.

ధృతస్ఫుటశ్రీగృహావిగ్రహా : శ్రియః గృహాణి = శ్రీగృహాణి, స్ఫుటాని చ తాని శ్రీగృహాణి చ = స్ఫుటశ్రీగృహాణి, ధృతాని, స్ఫుట శ్రీగృహాణి, ధృతాని, స్ఫుటశ్రీగృహాణి యేన సః ధృతస్ఫుటశ్రీగృహః ధృతస్ఫుటశ్రీగృహః, విగ్రహః యస్యాస్యా = ధృతస్ఫుటశ్రీగృహ విగ్రహా॥

స్ఫుటా చ సా శ్రీశ్చ = స్ఫుటశ్రీ : స్ఫుటశ్రియః గృహం, స్ఫుటశ్రీ గృహం స్ఫుటశ్రీగృహమేవ విగ్రహః స్ఫుటశ్రీగృహావిగ్రహః, ధృతః —స్ఫుటశ్రీగృహావిగ్రహః యస్యా స్యా = ధృతస్ఫుటశ్రీ గృహ విగ్రహా —

"యత్ప్రభవా" యః-ప్రభవః యస్యాస్యా = యత్ప్రభవా.
"అప్సరాయితా" అప్సరా ఇవ ఆచరితా = అప్సరాయితా-

భావము :

సూర్యునిఁ బొంది కాడయందు ముళ్లచే నిండినదై, పరిమళసంపదను వెల్లడిఁజేయుచు పగటియందు వికసించిన పద్మములనుఁ దాల్చినదై శోభించుచు నాతటాకమందు జన్మించిన పద్మిని, ఇంద్రునిఁబొంది, పులకములతో నిండినదై యానందసంపదను వెల్లడిఁజేయుచు, నుజ్వలముగ శోభించు శరీరముగల యప్సర వలె నాచరించినది. ఆ తటాకమునందు జన్మించిన పద్మిని సముద్రమందు జన్మించిన యప్సరసఁను బోలినట్లు చెప్పుట వలన సముద్రధర్మము తటాకమునకును సిద్ధమైనది.

శ్లో॥ యదంబుపూరప్రతిబింబితాయతి
ర్మరుత్తరంగై స్తరళ స్తటద్రుమః ।
నిమజ్జ్య మైనాకమహీభృతస్సత
స్తతాన పక్షాన్ ధువతపస్సపక్షతామ్॥ ౧౧౬

ప॥ వి॥ యదంబుపూరప్రతిబింబితాయతిః । మరుత్తరంగైః । తరళః । తట ద్రుమః । నిమజ్జ్య । మైనాకమహీభృతః । సతః । తతాన । పక్షాన్ । ధువతః । సపక్షతామ్ ।

టీక॥ యదంబుపూర ప్రతిబింబితాయతిః; యత్ = ఏ అంబుపూర = జలప్రవాహమందు, ప్రతిబింబిత = ప్రతిఫలించిన, ఆయతిః = పొడవు గలదియు, మరుత్తరంగైః = గాలి కెరటములచే తరళః = చంచలమైన తటద్రుమః = గట్టునందలి చెట్టు, నిమజ్య = నీట మునిగి, సతః = ఉన్నటువంటి పక్షాన్ = తెక్కలను ధువతః = విదిలించుచున్న, మైనాకమహీభృతః మైనాకపర్వతమునకు సపక్షతాం = సమానస్థితిని, (తెక్కలుగల్గియుండుటను) తతాన = చేసెను.

తటద్రుమః సపక్షతాం తతాన యని నీట ప్రతిఫలించిన గట్టులోని వృక్షమునకు, మైనాకపర్వతముతో సామ్యము జెప్పుట వలన నుపమాలంకారము.

సమాసములు :

యదంబుపూరప్రతిబింబితాయతిః : యస్య అంబుపూరః = యదంబుపూరః యదంబుపూరే ప్రతిబింబితా = యదంబుపూర ప్రతిబింబితా, యదంబుపూర ప్రతిబింబితా ఆయతిః యస్య సః = యదంబుపూర ప్రతిబింబితాయతిః

మరుత్తరంగైః : మరుతస్తరంగాః మరుత్తరంగాః తైః మరుత్తరంగైః
తటద్రుమః : తటే ద్రుమః = తటద్రుమః

మైనాకమహీభృతః : మైనాక ఇతి మహీభృత్ = మైనాకమహీభృత్, తస్య = మైనాకమహీభృతః.

సపక్షతామ్ : పక్షైః సహ వర్తత ఇతి = సపక్షః, సపక్షస్య భావః = సపక్షతా, తాం, సపక్షతామ్

భావము :

ఆ తటాక తీరమందలి వృక్షము, దాని యందు ప్రతిబింబించినదై గాలి చేసలల వలన కదలుచు సముద్రమధ్యమున మునిగి తెక్కలను విదలించుచున్న మైనాకపర్వతమునకు సమానస్థితిని వహించి యుండెను. ఇట్లు సముద్రమధ్యమున మునిగి యున్న మైనాకమునకు సమానముగ నీ తటాక మందును మఱియొక పర్వతముండుట వలన దీనికి సముద్రధర్మము సిద్ధించినది.

శ్లో॥ పయోధిలక్ష్మీమపి కేళిపల్వలే
రిరంసుహంసీకలనాదసాదరం ।
స తత్ర చిత్రం విహరంతమంతికే
హిరణ్మయం హంసమబోధి నైషధః ॥ ౧౧౭

ప॥ వి॥ పయోధిలక్ష్మీమపి । కేళిపల్వలే । రిరంసుహంసీకలనాదసాదరం । సః। తత్ర । చిత్రం । విహరంతం । అంతికే । హిరణ్మయం । హంసం । అబోధి । నైషధః ।

టీక॥ నైషధః = నిషధదేశప్రభువగు నలుఁడు పయోధి లక్ష్మీమపి: పయోధి = సముద్రము యొక్క. లక్ష్మీ = శోభను, మపి = హరించుచున్న, తత్ర = ఆ కేళిపల్వలే = క్రీడాతటాకమందు రిరంసుహంసీ కలనాద సాదరం రిరంసు = రమింపఁగోరుచున్న, హంసీ = ఆడహంసలయొక్క కలనాద = మధురధ్వనుల యందు, సాదరం = ఆసక్తి గలదియు, అంతికే = సమీపమందు, విహరంతం = విహరించుచున్న హిరణ్మయం = సువర్ణమయమైన, (అతఏవ = కావుననే) చిత్రమ్ = ఆశ్చర్యకరమైన, హంసం = హంసను, అబోధి = తెలిసికొనెను.

సమాసములు :

పయోధిలక్ష్మీమపి :— పయోధేః లక్ష్మీ పయోధిలక్ష్మీః, పయోధిలక్ష్మీం మష్టాతీతి = పయోధిలక్ష్మీమట్, తస్మిన్ = పయోధిలక్ష్మీమపి.

కేళిపల్వలే :— కేళేః పల్వలమ్ = కేళిపల్వలమ్, తస్మిన్ కేళిపల్వలే.

రిరంసుహంసీకలనాదసాదరమ్ :— రంతుమిచ్ఛవః, రిరంసవః రిరంసవశ్చ తాః హంస్యశ్చ = రిరంసుహంస్యః, రిరంసుహంసీనాం కలనాదః, రిరంసుహంసీకలనాదః, ఆదరేణ సహ వర్తత ఇతి = సాదరః రిరంసుహంసీకలనాదే సాదరః రిరంసుహంసీకలనాదసాదరః. తం, రిరంసుహంసీకలనాదసాదరమ్.

హిరణ్మయం :— హిరణ్యస్య వికారః = హిరణ్మయః తం హిరణ్మయం.

నైషధః :— నిషధానాం రాజా = నైషధః.

భావము:-

సముద్రశోభను హరించెడి యా క్రీడాసరము గట్టునందు, రమింప గోరిన పెంటిహంసలు మధురనాదముల యందాదరము గల్గి, సమీపమున విహరించు చున్న స్వర్ణమయమగు హంస నొకదానిని నలుడు గాంచెను.

శ్లో॥ ప్రియాసు బాలాసు రతిక్షమాసు చ
ద్విపత్రితం పల్లవితం చ బిభ్రతమ్ ।
స్మరార్జితం రాగమహీరుహాంకురం
మిషేణ చంచ్వోశ్చరణద్వయస్య చ॥ ౧౧౮

పద॥ వి॥ ప్రియాసు। బాలాసు । రతిక్షమాసు । చ । ద్విపత్రితం । పల్లవితం । చ । బిభ్రతమ్ । స్మరార్జితం । రాగమహీరుహాంకురం । మిషేణ । చంచ్వోః । చరణద్వయస్య । చ ।

టీక॥ బాలాసు = రతికి దాళలేని వాతై సన్నిహితమైన యౌవనము గలవారును, రతిక్షమాసు = రతికి తాళిన యువతులనను. నిఱు తెఱంగులగు ప్రియాసు = ప్రియురాండ్ర విషయమున, (కమాత్ = క్రమముగ) చంచ్వోః = ముక్కులజంట యొక్కయు. చరణద్వయస్య = పాదముల జంటయొక్కయు, మిషేణ = నెపముచే, ద్విపత్రితం = రెండు ఆకులు తొడిగినదియు, పల్లవితం = చిగిర్చినదియు, స్మరార్జితం స్మర = మన్మథునిచే, ఆర్జితం = మొలపింపబడిన, రాగమహీరుహాంకురం: రాగ = రతి యనెడి మహీరుహ = వృక్షమునకు, అంకురం = మొలకను బిభ్రతం = ధరించుచున్న హంస = హంసను. నైషధః = నల మహారాజు, అబోధి = చూచెను- (అని పూర్వశ్లోకముతో నన్వయము)

ఒకని యందలి రాగము, మఱియొకతి యందుండుటకు వలను గాదు గాన, "ప్రియాసు" అనునది విషయసప్తమి యేగాని, అధికరణ సప్తమి కానేరదు, అధికరణ సప్తమిగ జేసిన వ్యాఖ్యానమిట సరిపడదు.

చంచుపుటము మిషనే ద్విపత్రితమగు రాగము బాలికల విషయీకరించియు; చరణముల నెపమున చిగిర్చిన రాగము యువతుల విషయీకరించియు, చెప్పబడినది -

మొదట మొలకలు రెండాకులు తొడిగి పిదప జిగురు వేయును. కాన మొదట ద్విపత్రితమనియు దర్వాత పల్లవితమనియు జెప్పఁబడినది.

"రాగమహీరుహాంకురమ్" అని, రాగమనెడి మహీరుహమునకు అంకురమనుట వలన, రూపకాలంకారము.

"మిషేణ చంచ్వోః చరణద్వయస్య చ" అని ముక్కుల మిషచేతను, పాదముల మిషచేతుననని, ముక్కులయందును పాదముల యందును, చంచుత్వమును, పాదత్వమును నిషేధించి యందు ద్విపత్రితత్వమును పల్లవితత్వము నాగోపించుటవలన, నపహ్నవాలంకారము ఆ యపహ్నవాలంకారముతో రూపకమను ప్రాణితముకాన నాలెంటికిని సంకరము. బాహ్యమైనరాగమునకును, ఆంతరంగికమగు రాగమునకును భేదమున్నను దానికభేదమిటఁ జెప్పుటవలన భేదాతిశయోక్తి.

చంచువు యొక్కయు చరణముల యొక్కయు నెపముచే నాంతరంగిక మైన రాగము వెలుపలనంకురించినదో యని యుత్ప్రేక్షాలంకారమభేదాతిశయోక్తిచే ధ్వనించుటవలన నలంకారముచే నలంకార ధ్వని.

సమాసములు :

రతిక్షమాసు :– రతేః క్షమాఃరతిక్షమాఃతాసు = రతిక్షమాసు,

ద్విపత్రితమ్ :– ద్వే పత్రే అస్య సంజాతే ఇతి ద్విపత్రితఃతం, ద్విపత్రితమ్

పల్లవితమ్ :– పల్లవఃఅస్య సంజాత ఇతి పల్లవితఃతం, పల్లవితమ్–

స్మరార్జితమ్ :– స్మరేణ ఆర్జితఃస్మరార్జితఃతం స్మరార్జితమ్–

రాగమహీరుహాంకురమ్ :– రాగ ఏవ మహీరుహఃరాగమహీరుహఃరాగమహీరుహస్య అంకురఃరాగమహీరుహాంకురఃతం రాగమహీరుహాంకురమ్,

చరణద్వయస్య :– చరణయోఃద్వయం, చరణద్వయం,

భావము :

ఆ హంసకు ముక్కు, రెండు పటములుగ చీలియున్నది. కాలి వ్రేళ్లు సందులు గల్గి విస్తరించి యున్నవి. అందువలన నాహంస ఆసన్నయౌవనము గల బాలల విషయమునందును, రతికి తాళగల యువతుల విషయమందును చీలిన ముక్కు నెపమున, రెండాకులు తొడిగినదియు, విస్తరించిన కాలివ్రేళ్లు నెపమున చిగిర్చినదియు నై మన్మథునిచే మొలపింపబడిన, రాగమను వృక్షము యొక్క మొలకను ధరించుచున్న దో యనునట్లుండినది.

శ్లో॥ మహీమహేంద్రస్తమవేక్ష్య సక్షణం
శకుంతమేకాంతమనోవినోదినమ్ ।
ప్రియావియోగాద్విధురోఽపి నిర్భరం
కుతూహలాక్రాంతమనా మనాగభూత్॥ ౧౧౯

ప॥ వి॥ మహీమహేంద్రః । తమ్ । అవేక్ష్య । సః । క్షణం । శకుంతమ్ ।
ఏకాంతమనోవినోదినమ్ । ప్రియావియోగాత్ । విధురః । అపి । నిర్భరం ।
కుతూహలాలక్రాంతమనాః । మనాక్ । అభూత్ ।

టీక॥ మహీమహేంద్రః మహీ = భూమికి, మహేంద్రః = ఇంద్రు డైన సః ఆ నలుడు, ఏకాంతమనోవినోదినమ్, ఏకాంత = మిక్కిలిగ, మనః = మనస్సును, వినోదినం = వినోదపఱచుచున్న, శకుంతం = పక్షియైన హంసను, క్షణం = క్షణకాలము, అవేక్ష్య = చూచి, ప్రియావియోగాత్ ప్రియా = ప్రియురాలైన దమయంతి యొక్క, వియోగాత్ = విరహము వలన నిర్భరం = మిక్కిలి, విధురోఽపి = దుర్దశ పొందిన వాడైనను మనాక్ = కొంచెము, కుతూహలాక్రాంతమనాః, కుతూహల = ఉత్కంఠతో, ఆక్రాంత = ఆక్రమింపబడిన మనాః = మనస్సు గలవాడుగ అభూత్ = ఆయెను.

సమాసములు :

మహీమహేంద్రః :- మహ్యాః మహేంద్రః = మహీమహేంద్రః.
ఏకాంతమనోవినోదినమ్ :- మనసః వినోదీ = మనోవినోదీ, ఏకాంతం మనోవినోదీ = ఏకాంతమనోవినోదీ = తమ్ = ఏకాంతమనోవినోదినం.

ప్రియావియోగాత్ :— ప్రియాయాః వియోగః = ప్రియావియోగః తస్మాత్ ప్రియావియోగాత్॥

కుతూహలాక్రాంతమనాః :— కుతూహలేన ఆక్రాంతం = కుతూహలాక్రాంతం. కుతూహలాక్రాంతం మనః యస్య సః = కుతూహలాక్రాంతమనాః.

భావము :

భూమికి దేవేంద్రుడైన ఆ నలమహారాజు మనస్సును మిక్కిలి వినోదపఱచుచున్న యా పక్షిని క్షణకాలము జూచి యొక వైపు ప్రియురాలి వియోగబాధననుభవించుచు నిరుత్సాహుడై యున్నను నొక విధమగు కుతూహలముఁ బొంది దానినిఁ బట్టుకొనుట కుపక్రమించెను.

శ్లో॥ అవశ్యభవ్యేష్వనవగ్రహగ్రహా
యయా దిశా ధావతి వేధసః స్పృహా।
తృణేన వాత్యేవ తయానుగమ్యతే
జనస్య చిత్తేన భృశావశాత్మనా॥ ౧-౭౦

ప॥ వి॥ అవశ్యభవ్యేషు। అనవగ్రహగ్రహా। యయా। దిశా। ధావతి। వేధసః। స్పృహా। తృణేన। వాత్యా। ఇవ। తయా। అనుగమ్యతే। జనస్య। చిత్తేన। భృశావశాత్మనా।

టీక॥ అవశ్యభవ్యేషు। అవశ్య = మనకు వశ్యముగానిపై తప్పకుండ భవ్యేషు = జరుగఁగల విషయముల యందు. అనవగ్రహగ్రహా; అనవగ్రహ = ప్రతిబంధనిర్బంధములు లేని. వేధసః = బ్రహ్మయొక్క. స్పృహా = ఇచ్ఛ, యయా = ఏ, దిశా = దిక్కుతో, ధావతి = పరుగిడుచున్నదో, తయా = ఆ దిక్కుతోడనే, భృశావశాత్మనాఃభృశ = మిక్కిలి. అవశ = పరాధీనమైన, ఆత్మనా = స్వభావము గల, జనస్య = జనము యొక్క, చిత్తేన = మనస్సుచే, తృణేన = గడ్డిపోచచే. వాత్యేవ = వాతసమూహము వలె. అనుగమ్యతే = వెంబడింపఁబడుచున్నది.

సమాసము :

అవశ్యభవ్యేషు:- వశే భవం = వశ్యం న వశ్యం అవశ్యం అవశ్యం, భవ్యాని = అవశ్యభవ్యాని = తేషు = అవశ్యభవ్యేషు.

అనవగ్రహగ్రహా: అవగ్రహశ్చ గ్రహశ్చ అవగ్రహగ్రహౌ, అవిద్యమానౌ అవగ్రహగ్రహౌ యస్యాఃసా, అనవగ్రహగ్రహా.

వాత్యా వాతానాం సమూహఃవాత్యా.

భావము :

భూమికి మహేంద్రుడుగను, ధీరోదాత్తుడుగను, వాసికెక్కిన నలమహారాజునకు హంసను పట్టవలయునను చపలమేల యేర్పడినదను విషయమును సమర్థింపబడుచున్నది. మనవళము దప్పి తప్పక జరుగగల కార్యములలో ప్రతిబంధనిర్బంధములు లేని యాశ్వరేచ్ఛ యేత్రోవయందుబోవునో, ఆత్రోవయందే మిగుల పరాధీనమగు మనుష్యుని చిత్తముగూడ గడ్డిపోచ, గాలివెంటబడి పోవునట్లు వెళ్లుచుండును. కావున నవశ్యము జరుగ వలసిన విషయముల యందు జంతువున కెట్టి స్వాతంత్ర్యమును లేదు. భగవంతుని యిచ్ఛయే జంతువులనుబ్రేరేపించుచుండును. కాన నలమహారాజెంత ధీరోదాత్తుడైనను, భగవదిచ్ఛ నెదురొక్కని స్వతంత్రముగ తన భవిష్యద్విషయములను దాను నిర్ణయించుకొనుట కతని కధికారము లేదు. కాననిట నంతటి వానియందును భగవదిచ్ఛచే హంసను పట్టుకొనుటకై యల్పవిషయచాపల్యము కలుగక తప్పినది గాదు. కావున నదిదైవాయత్తము.

శ్లో॥ అథావలంబ్య క్షణమేకపాదికాం
తదా నిదద్రావుపపల్వలం ఖగః।
స తిర్యగావర్జితకంధరః శిరః
పిధాయ పక్షేణ రతిక్లమాలసః ॥ ౧-౭౧

ప॥ వి॥ అథ। అవలంబ్య। క్షణం। ఏకపాదికాం। తదా। నిదద్రౌ। ఉపపల్వలం। ఖగః। సః। తిర్యగావర్జితకంధరః। శిరః। పిధాయ। పక్షేణ। రతిక్లమాలసః।

టీక॥ అథ = నలుని దృష్టి పడిన పిదప, రతిక్లమాలసః; రతి = సంభోగము వలని, క్లమ = శ్రమముతో, అలసః = మాంద్యము వహించిన, సః = ఆ, ఖగః = హంస, తదా = నలునకు కుతూహలము గల్గినప్పుడే, క్షణం = క్షణకాలము, ఏకపాదికాం = ఒంటి పాదముతోమునికిని, అవలంబ్య = అవలంబించి, తిర్యగావర్జితకంధరః; తిర్యక్ = అడ్డముగ, ఆవర్జిత = వాల్చబడిన, కంధరః = మెడ గల్గినదై, పక్షేణ = రెక్కతో, శిరః = తలను, పిధాయ = కప్పికొని, ఉపపల్వలం = తటాకమునకు సమీపమున, నిద్రాం = నిద్రించెను.

ఏకపాదికామవలంబ్య తిర్యగావర్జితకంధరః, పక్షేణ పిధాయ శిరః అని హంస యొక్క స్వభావస్థితిని వర్ణించుట వలన స్వభావోక్త్యలంకారము.

సమాసములు :-

ఏకపాదికాం : ఏకః పాదః యస్యాం సా = ఏకపాదికా, తాం, ఏకపాదికామ్.

ఉపపల్వలం: పల్వలస్య సమీపే = ఉపపల్వలమ్.

తిర్యగావర్జితకంధరః : తిర్యక్ ఆవర్జితా = తిర్యగావర్జితా తిర్యగావర్జితా కంధరా యస్య సః = తిర్యగావర్జితకంధరః.

రతిక్లమాలసః : రతేః క్లమః = రతిక్లమః రతిక్లమేన అలసః = రతిక్లమాలసః।

భావము :

నలుని దృష్టి యా పక్షిపై బడిన వెంటనే, సంభోగముచే నలసిన యా హంస యప్పుడే క్షణకాలమొక్క కాలిపై నిలిచి మెడను వంచి, రెక్కలతో తలను గప్పికొని నిద్రించినది.

శ్లో॥ సనాళమాత్మా ననిర్జితప్రభం
హ్రియా నతం కాంచనమంబుజస్య కిమ్।
అబుద్ధ తం విద్రుమదండమండితం
స పీతమంభఃప్రభుచామరం చ కిమ్ ? ౧౨౨

పూ॥ వి॥ సనాళమ్ । ఆత్మానననిర్జిత ప్రభం। హ్రియా। నతం। కాంచనమ్ । అంబు జన్మ । కిమ్ । అబుద్ధ । తం । నిద్రుమమదండమండితం। సః । పీతయ్। అంభఃప్రభుచామరం । చ । కిమ్.

టీక॥ సః = ఆ నలుఁడు, తం = ఆ నిద్రించు హంసను, ఆత్మాననిర్జిత ప్రభం: ఆత్మ = తనయొక్క, ఆనన = ముఖముచే, నిర్జిత = జయింపఁ బడిన, ప్రభం = కాంతిగల్గినదై, అతఏవ = కావుననే, హ్రియా = సిగ్గుచే, నతం = వంగిన, సనాళం = కాడతోఁగూడిన, కాంచనం = బంగారు వన్నెగల్గిన, అంబుజన్మ కిం ? = తామరసపుష్పమాయేమి ? (లేదా) విద్రుమదండమండితం: విద్రుమదండ = పగడపు ఁగట్టలచే, మండితం = అలంకరింపబడిన, పీతం = పసుపు వన్నె గల్గిన, అంభఃప్రభుచామరం చ కిం? = అంభప్రభు = ఉదకములకురాజైన వరుణుని యొక్క, చామరం చ కిమ్? = వింజామరయాయేమి? (ఇతి = అని) అబుద్ధ = భావించెను.

"అంబుజన్మ కిం ? అంభఃప్రభుచామరం చ కిమ్?" అని నిద్రించుచున్న యా హంసను, తామరసపుష్పమా ? లేక వరుణచామరమా? యని ఉత్ప్రేక్షించుటవలన నుత్ప్రేక్షాలంకారము

సమాసములు :

సనాళమ్ : నాళేన సహితమ్ = సనాళమ్.

ఆత్మాననవిర్జితప్రభమ్: ఆత్మనః ఆననమ్, ఆత్మాననం, ఆత్మాననేన, నిర్జితా ఆత్మాననవిర్జితా, ఆత్మాననవిర్జితా ప్రభా యస్యతత్, ఆత్మాననవిర్జిత ప్రభం

విద్రుమదదమండీతం: విద్రుమస్య దండః విద్రుమదండః = విద్రుమ దండేన మండితం = విద్రుమదండమండితం.

అంభఃప్రభుచామరం: అంభసాం ప్రభుః = అంభఃప్రభుః, అంభః ప్రభోః చామరం; అంభఃప్రభుచామరమ్.

భావము:-

అట్లు నిద్రించుచున్న యా హంసను నలుఁడు జూచి ఇది తన మోముచే నోడించఁబడినదై సిగ్గుచే తలవంచు కొనిన బంగారు తామరస పుష్పమా? లేక పగడపుకట్టలచే నలంకరింపబడిన పసుపుపచ్చనిదైన, జలాధిపతియగు వరుణుని చామరమా? అని యుత్ప్రేక్షించెను.

శ్లో॥ కృతావరోహస్య హయాదుపానహౌ
తతః పదే రేజతురస్యబిభ్రతీ।
తయోః ప్రవాళైర్వనయోస్తథాంబుజై
ర్నియోద్ధుకామే కిము బద్ధవర్మణీ॥ ౧౨౩

ప॥ వి॥ కృతావరోహస్య । హయాత్ । ఉపానహౌ । తతః । పదే । రేజతుః।
అస్య। బిభ్రతీ । తయోః । ప్రవాళైః । వనయోః । తథా । అంబుజైః ।
నియోద్ధుకామే । కిమ్ । ఉ । బద్ధవర్మణీ ।

టీక॥ తతః = ఆ హంస నిద్రించిన పిదప, హయాత్ = గుఱ్ఱమునుండి, కృతావరోహస్య = కృత = చేయబడిన, అవరోహస్య = దిగడముగల్గిన, అస్య = ఇతనియొక్క ఉపానహౌ = పాదరక్షలను, బిభ్రతీ = ధరించుచున్న, పదే = పాదములు, తయోః = ప్రకృతములైన వనయోః = వనమందును, జలమందునున్నటువంటి: ప్రవాళైః = చిగుళ్లతోడను, తథా = అట్లే, అంబుజైశ్చ = తామరసపుష్పములతోఁడను, నియోద్ధుకామే యుద్ధముచేయఁగోరినవై బద్ధపర్మణీ కిము = బద్ధ = బంధించుకొనఁబడిన వర్మణీ కిము = కవచములు గల్గినవోయని రేజతుః = ప్రకాశించినవి

"పదే బద్ధవర్మణీ కిము" అని పాదములు కవచబంధము చేసికొనినవా ఏమి యని భావించుట వలన నుత్ప్రేక్షాలంకారము.

సమాసములు :

"కృతావరోహస్య" :- కృతః అవరోహః యేన సః = కృతావరోహః తస్య కృతావరోహస్య.

"నియోద్ధుకామే" నియోద్ధుం కామః యయోస్తే నియోద్ధుకామే.

బద్ధవర్మణీ :- బద్ధే వర్మణీ యాభ్యాం తే = బద్ధవర్మణీ.

భావము :-

ఆ హంస నిద్రించిన పిదప గుఱ్ఱమునుండి దిగిన యా నలుని పాద రక్షలతో(గూడిన పాదములు రెండును. వనమందున్నటువంటి, చిగుళ్ళతో(డను; జలమందున్నటు వంటి పద్మముల తో(డను యుద్ధమాడగోరి, పాదములకు కవచములను ధరించినవో యనునట్లు గానవచ్చినవి. అనగా అతనిపాదములు చిగుళ్ళను పద్మములను(బోలి యున్నవని యభిప్రాయము.

శ్లో॥ విధాయ మూర్తిం కపటేన వామనీం
స్వయం బలిధ్వంసివిడంబనీమయయ్ ।
ఉపేతపార్శ్వశ్చరణేన మౌనినా
నృపః పతంగం సమధత్త పాణినా॥ ౧-౭౪

ప॥ వి॥ విధాయ । మూర్తిం । కపటేన । వామనీం । స్వయం : బలిధ్వంస
విడంబనీమ్ । అయమ్ । ఉపేతపార్శ్వః । చరణేన । మౌనినా । నృపః।
పతంగం । సమధత్త । పాణినా।

టీక॥ అయం = ఈ నలు(డు, స్వయం = తనంతటనే, కపటేన = కపటముతో, వామనీం = కుఱుచనైన, బలిధ్వంసివిడంబనీం బలిధ్వంసి = బలిచక్రవర్తిని నాశము గావి(చిన వామునునుకరించునట్టి, మూర్తిం = శరీరమును, విధాయ = కావించి, మౌనినా = నిశ్శబ్దమైన, చరణేన = పాదముచే, ఉపేతపార్శ్వః- ఉపేత = పొందిన, పార్శ్వః = హంస యొక్క సమీపదేశము గలవాడై, పాణినా = చేతిచే, పతంగం = పక్షిని సమధత్త = పట్టుకొనెను.

ఇందు నలు(డు హంసను పట్టునట్టి స్వభావము వర్ణింప(బడినది గాన స్వభావోక్త్యలంకారము.

సమాసములు :-

బల్విధంసివిడంబనీమ్ :- బలినః ధ్వంసీ బలిధ్వంసీ బలిధ్వంసినః విడంబినీ = బలిధ్వంసి విడంబినీ తాం బలిధ్వంసివిడంబనీమ్.

ఉపేతపార్శ్వః :— ఉపేతః పార్శ్వః యేన సః = ఉపేతపార్శ్వః.
మౌనినా :— మునేః కర్మ = మౌనమస్యాఽస్తీతి = మౌనీ = తేన = మౌనినా.

భావము :

ఈ నలుఁడు కపటముతో, వామనావతారమున, బలిని నిగ్రహించిన విష్ణువు యొక్క పొట్టి దేహముగ తన దేహమును కుఱుచబఱచి, చప్పుడు లేక హంసవద్దకుఁబోయి తన చేతితో దానినిఁబట్టుకొనెను.

శ్లో॥ తదాత్తమాత్మానమవేక్ష్య సంభ్రమాత్
పునఃపునఃప్రాయసదుత్ప్లవాయ సః ।
గతో విరుత్యోడ్డయనే నిరాశతాం
కరౌ నిరోద్ధుర్దశతి స్మ కేవలమ్॥ ౧౭౫

ప॥ వి॥ తదాత్తమ్।ఆత్మానమ్ । ఆవేక్ష్య । సంభ్రమాత్।పునఃపునఃప్రాయసత్ ॥ ఉత్ప్లవాయ । సః । గతః । విరుత్య । ఉడ్డయనే । నిరాశతాం । కరౌ నిరోద్ధుః । దశతి । స్మ కేవలమ్ ।

టీక॥ సః = ఆ హంస ఆత్మానం = తనను, తదాత్తం: తత్ = ఆ నలునిచే ఆత్తం = పట్టుఁబడినదిగా, ఆవేక్ష్య = తెలిసికొని, ఉత్ప్లవాయ = పైకెగిరి పోవుటకు, పునఃపునః = మాటిమాటికి, ప్రాయసత్ = ప్రయత్నించెను, ఉడ్డయనే = ఎగిరిపోవుటయందు, నిరాశతాం = ఆశలేమిని, గతః = పొందినదై, విరుత్య = గట్టిగఁగూతవేసి నిరోద్ధుః = తనను పట్టుకొనిన యానలమహారాజుయొక్క కరౌ కేవలం = హస్తములు మాత్రము, దశతిస్మ = గ్రుచ్చుచుండెను.

ఇచ్చట నలునిచేఁబట్టువడిన హంస తప్పించుకొని పోవుటకు చేసిన ప్రయత్నములు, అవి విఫలమైన పిదప నతని చేతినే తన ముక్కుతో గ్రుచ్చుచున్నవిధమును, ఆ హంసయొక్క స్వభావమునుఁ జెప్పుచున్నవి. గావ స్వభావోక్త్యలంకారము.

సమాసములు :-

తదాత్తమ్ :— తేన ఆత్తః = తదాత్తః తం = తదాత్తమ్.
నిరాశతామ్ :— నిర్గతా ఆశా యస్మా త్సః = నిరాశః, నిరాశస్య భావః
= నిరాశతా, తాం = నిరాశతామ్.

భావము :

నిద్రించుచున్న యా హంస నలుఁడు తనుఁ బట్టుకొనెనని గ్రహించి యెగిరి పోవుటకు పలుమాఱు ప్రయత్నించినది. కాని అది సాధ్యము కానందు వలన దాని యందు నిరాశఁజేసికొని నలుని చేతులను దనముక్కుఁ బొడచు చుండెను.

శ్లో॥ ససంభ్రమోత్పాతి పతత్కులాకులం
సరః ప్రపద్యోత్కతయానుకంపితాం ।
తమూర్మిలోలైః పతగగ్రహాన్నృపం
న్యవారయద్వారిరుహైః కరైరివ॥ ౧౭౬

పా॥ వి॥ సః-సంభ్రమోత్పాతి పతత్కులాకులం । సరః । ప్రపద్య । ఉత్కతయా । అనుకంపితామ్ । తమ్ । ఊర్మిలోలైః । పతగగ్రహాత్ । నృపం । న్యవారయత్ । వారిరుహైః । కరైః । ఇవ ।

టీక॥ ససంభ్రమోత్పాతిపతత్కులాకులం, ససంభ్రమ = తత్తరపాటుతోఁ గూడినవిగ, ఉత్పాతి = ఎగురుచున్న- పతత్కుల = పక్షిసంఘముచే, ఆకులం = కలతనొందిన, సరః = తటాకము, ఉత్కతయా = వికారముఁజెందిన మనస్సుగల్గియుండుటచే, అనుకంపితాం = దయాభత్వమును, ప్రపద్య = పొంది. తం = ఆనృపం = నలమహారాజును ఊర్మిలోలైః. ఊర్మి = అలలచే, లోలైః = కదలుచున్నవారిరుహైః = తామరసపుష్పములను, కరైః = చేతులతో, పతగగ్రహాత్ = పతగ పక్షియొక్క, గ్రహాత్ = గ్రహణమునుండి న్యవారయదివ = నివారించెనో యనునట్లుండెను.

"వారిరుహైః కరైః," యని తామరసపుష్పములను హస్తములతో రూపించుట వలన వ్యస్తరూపకము.

"నృపం న్యవారయదిత" యని రాజును వారించెనో యనునట్లుం డెనని చెప్పుటవలన ఉత్ప్రేక్ష.

సమాసములు :

ససంభ్రమోత్పాతిపతత్కులాకులమ్ :— సంభ్రమేణ సహితం యథా తథా = ససంభ్రమం, ససంభ్రమముత్పాతి. ససంభ్రమోత్పాతి పతతాం కులం = పతత్కులం, ససంభ్రమోత్పాతి—పతత్కులం యస్య తత్ = ససంభ్రమోత్పాతి పతత్కులమ్ = తత్ = ససంభ్రమోత్పాతిపతత్కులమ్.
అనుకంపితామ్ :— అనుకంపః—అస్య అస్తీతి = అనుకంపి. అనుకంపినః భావః. అనుకంపితా, తాం, అనుకంపితాం,.
ఊర్మిలోలైః :— ఊర్మిభిః లోలాః, ఊర్మిలోలాః, లైః, ఊర్మిలోలైః
పతగగ్రహాత్ : పతగస్య గ్రహః = పతగగ్రహః తస్మాత్ పతగగ్రహాత్.

భావము :

ఆ హంసను నలమహారాజు పట్టగనే, అందలి సోదరపక్షులన్నియు నెగిరినవి. దానిచే కలతఁబొందిన యాతటాకము, దయవహించి, అలల క్రిల్లలాడు తామరపుష్పములను హస్తములలో రాజును హంసను పట్టనీయక వారించెను.

శ్లో॥ పతత్రిణా తద్రుచిరేణ వంచితం
శ్రియః ప్రయాంత్యాః ప్రవిహాయ పల్వలమ్ ।
చలత్పదాంభోరుహనూపురోపమా
చుకూజ కూలే కలహంసమండలీ॥ ౧౨౭

ప॥ వి॥ పతత్రిణా । తత్ । రుచిరేణ । వంచితమ్ । శ్రియః । ప్రయాంత్యాః । ప్రవిహాయ । పల్వలమ్ । చలత్పదాంభోరుహనూపురోపమా । చుకూజ । కూలే । కలహంసమండలీ ।

టీ॥ రుచిరేణ = అందమైన, పతత్రిణా = హంసచే, వంచితం = పోగొట్టుకొనుటచే రహితమైన, తత్ = ఆ పల్వలం = తటాకమును, ప్రవిహాయ = వదలి ప్రయాంత్యాః = వెళ్లుచున్న శ్రియః = తటాకశోభయగు లక్ష్మి

యొక్క, చలత్పదాంభోరుహనూపురోపమా; చలత్ = కదలుచున్న, పదాంభోరుహ = రామరసపుష్పములవంటి పాదములయందలి నూపుర = అందెలతో, ఉపమా = సామ్యముగల్గిన కలహంస మండలీ = కల హంసల గుంపు కూలే = గట్టునందు, చుకూజ = కూతలుబెట్టినది.

ప్రయాంత్యాః శియః యని సరస్సును వదలి పెట్టిపోవుచున్న సరశ్శోభకు లక్ష్మితో నభేదము నధ్యవసించి కూయుచున్న కలహంసల గుంపుపై నూపురత్వమను ధర్మముత్ప్రేక్షింపబడినది గాన నుత్ప్రేక్ష లంకారము.

సమాసములు :-

చలత్పదాంభోరుహనూ పురోపమా పదే అంభోరుహే ఇవ = పదాంభో రుహే పదాంభోరుహయోః నూపురౌ, పదాంభోరుహనూపురౌ, చలంతౌ చ తౌ పదాంభోరుహనూపురౌ చ చలత్పదాంభోరుహనూపురౌ. చలత్పదాం భోరుహనూపురాభ్యా ముపమా యస్యాస్యాస్యై = చలత్పదాంభోరుహ నూపురోపమా-

కలహంసమండలీ :- కలహంసానాం మండలీ = కలహంసమండలీ-

భావము :

ఆతటాకమునుండి యాయందమగు హంస తొలగిపోగనే యందలి కల హంసల గుంపు తమసోదరపక్షికై కూతలు వేయసాగినని. హంస తొలగిపోవుటచే భిన్నురాలైన తటాకలక్ష్మి యా తటాకమును వీడిపోవుచున్న ప్పుడామె యొక్క కాలి యందెల మ్రోతయే మో యని భావింపబడినది. అందెల మ్రోతను హంసలకూతలతో పోల్చుట కవిసమయము.

శ్లో॥ న వాసయోగ్యా వసుధేయమీదృశీ
స్త్వమంగ యస్యాః పతిరుజ్ఝితస్థితిః ।
ఇతి ప్రహాయ క్షితిమాశ్రితా నభః
ఖగాస్తమాచుక్రుశురారవైః ఖలు॥ ౧౨౮

ప॥ వి॥ న । వాసయోగ్యా । వసుధా । ఇయమ్ । ఈదృశః । త్వమ్ । అంగ। యస్యాః । పతిః । ఉజ్ఝితస్థితిః । ఇతి । ప్రహాయ । క్షితిం । ఆశ్రితా । నభః । ఖగాః తమ్ । ఆచుక్రుశుః । ఆరవైః । ఖలు ।

టీ॥ ఇయం = ఈ, వసుధా = భూమి, న వాసయోగ్యా = వాసయోగ్యము గాదు (కుతః = ఏలయనగా) అంగ = ఓ నలమహారాజా, యస్యాః = ఏభూమికి, ఉజ్ఝితస్థితిః, ఉజ్ఝిత = విడువఁబడిన స్థితిః = మర్యాదగల్గిన, ఈదృశః = ఇటువంటి (ఘాతుకుడవగు) త్వం = నీవు, పతిః = పాల కుడవైతివి, ఇతి = ఇట్లు, ఖగాః = పక్షులు, క్షితిం = భూమిని, ప్రహాయ = వదలి, నభః శ్రితాః = ఆకసమునాశ్రయించినవై, తం = ఆనలునిగూర్చి, ఆరవైః = బిగ్గరకూతలచే ఆచుక్రుశుః ఖలు = ఆక్రోశమును వెళ్లబుచ్చినట్లుండినవి.

"ఆరవైరాచుక్రుశుః" అని హంసల కూజిత ధ్వనుల నాక్రోశముగనుత్ప్రేక్షించుటవలన నుత్ప్రేక్షాలంకారము.

సమాసములు :

వాసయోగ్యా:— వాసస్య యోగ్యా = వాసయోగ్యా.

ఉజ్ఝితస్థితిః :— ఉజ్ఝితా-స్థితిః యేన సః ఉజ్ఝితస్థితిః

భావము :

ఓ నలమహారాజా! ఈ భూమికిఁ బ్రభువగు నీవు మర్యాదను వదలి యింతటి ఘాతుకుడవైతివి గాననీభూమి మాకు వాసయోగ్యముకాదని హంసలు భూమిని వదలి యాకసమునకెగిరి బిగ్గరగా నానలునిపై దమ యాక్రోశమును వెళ్లబుచ్చుకొన్నట్లు ధ్వనులు జేసినని

శ్లో॥ న జాతరూపచ్ఛదజాతరూపతా
ద్విజస్య దృష్టేయమితి స్తుతిన్ముహుః ;
అవాది తేనాథ స మానసౌకసా
జనాధినాథః కరపంజరస్పృశా॥ ౧౨౯

వ॥ వి॥ న । జాతరూపచ్ఛదజాతరూపతా । ద్విజస్య । దృష్టా । ఇయం । ఇతి । స్తువన్ । ముహుః । అవాది । తేన । అథ । మానసౌకసా । జనాధినాథః । కరపంజరస్పృశా।

టీక॥ ఇయం = ఇటువంటి జాతరూపచ్ఛదజాతరూపతా: జాతరూప = సువర్ణ మయములగు చ్ఛద = రెక్కలతో జాత = జన్మించిన రూపతా = రూపము గల్గియుండుట, ద్విజస్య = పక్షికి న దృష్టా = ఎప్పుడును చూడబడలేదు. ఇతి = ఇట్లు ముహుః = పలుమాఱు స్తువన్ = కొనియాడుచున్న సః = ఆ జనాధినాథః = నలమహారాజు, అథ = తర్వాత కరపంజరస్పృశా। కరపంజర = పంజరమువంటి చేతిని, స్పృశా = తాకుచున్న తేన = ఆ మానసౌకసా = (మానససరస్సునందు నివసించు జాతికి(జెందిన) హంసచే, అవాది = చెప్పబడెను.

సమాసములు :

జాతరూపచ్ఛదజాతరూపతా :– జాతరూపమయాశ్చతే చ్ఛదాశ్చ = జాత రూపచ్ఛదాః జాతరూపచ్ఛదైః జాతం, జాతరూపచ్ఛదజాతం, జాతరూప చ్ఛదజాతం రూపం యస్య సః జాతరూపచ్ఛదజాతరూపః జాతరూపచ్ఛద జాతరూపస్య భావః జాతారూపచ్ఛదజాతరూపతా.

మానసౌకసా :– మానసమ్, ఓకః యస్య సః = మానసౌకాః, తేన = మానసౌకసా.

జనాధినాథః :– జనానామధినాథః = జనాధినాథః కరౌ పంజర మివ = కరపంజరం, కరపంజరం స్పృశతీతి = కరపంజరస్పృక్, తేన = కరపంజరస్పృశా

భావము :

ఈ విధముగ బంగారు రెక్కలతో నుత్పన్నమైన సౌందర్యము పక్షికి గానరాదు. బంగారు హంసలెచ్చటను గనబడవు: అని పలుమాఱు పొగడుచున్న నలమహారాజు తన చేతనున్న యా హంసచే చెప్పబడెను.

శ్లో॥ ధిగస్తు తృష్ణాతరళం భవన్మన
స్సమీక్ష్య పక్షాన్మమ హేమజన్మనః ।
తవార్ణవస్యేవ తుషారశీకరై
ర్భవేదమీభిః కమలోదయః కియాన్॥ ౧౩౦

ప॥ వి॥ ధిక్ । అస్తు । తృష్ణాతరళం । భవన్మనః । సమీక్ష్య । పఙ్కాన్ । మమ ।
హేమజన్మనః । తవ । అర్ణవస్య । ఇవ । తుషారశీకరైః । భవేత్ ।
ఆమీభిః । కమలోదయః । కియాన్ ।

టీక॥ హేమజన్మనః, హేమ = బంగారు నుండి జన్మనః = పుట్టుక గల్గిన, మమ = నాయొక్క పఙ్కాన్ = తెక్కలను సమీక్ష్య = చూచి తృష్ణాతరళం: తృష్ణా = ఆశచే తరళం = చంచలమైన, భవన్మనః = నీ మనస్సును గూర్చి ధిక్ = నింద, అస్తు = అగుగాత, తుషారశీకరైః = మంచు బిందువులచే అర్ణవస్యేవ = సముద్రమునకువలె తవ = నీకు, అమీభిః = ఈ తెక్కలచే, కియాన్ = ఎంతటి, కమలోదయః: కమలా = లక్ష్మి యొక్క ఉదయః = వృద్ధి కమల = జలముయొక్క ఉదయః = వృద్ధి భవేత్ = అగును.

సమాసములు :

"తృష్ణాతరళమ్" తృష్ణయా-తరళమ్ తృష్ణాతరళమ్

"హేమజన్మనః" హేమ్నః జన్మ యస్య సః = హేమజన్మా = తస్య = హేమజన్మనః.

తుషారశీకరైః :— తుషారాణాం శీకరాః, తుషారశీకరాః, తైః తుషారశీకరైః.

కమలోదయః :— కమలాయాః ఉదయః = కమలోదయః, కమలస్య ఉదయః కమలోదయః,

భావము :

నాయొక్క బంగారు తెక్కలమీఁ జూచి యాశచేఁ జపలమయిన నీ మనస్సు నింద్యమైనది. మంచు బొట్టులతో సముద్రమునకు జలసమృద్ధి యెంత మాత్రమేర్పడునో, అంత మాత్రమే నీకును నా బంగారు తెక్కలతో, లక్ష్మి సమృద్ధి యేర్పడును. అనగా నీకేలాటి సంపదలు దీని వలన చేకూరవని యాశయము,

శ్లో॥ న కేవలం ప్రాణివధో వధో మమ
త్వదీక్షణాద్విశ్వసితాంతరాత్మనః ।
విగర్హితం ధర్మధనైర్నిబర్హణం
విశిష్య విశ్వాసజుషాం ద్విషామపి ౧౩౧

వ॥ వి॥ నః కేవలం । ప్రాణివధః । వధః । మమ । త్వదీక్షణాత్ । విశ్వసితాంత రాత్మనః । విగర్హితం । ధర్మధనైః । నిబర్హణం । విశిష్య । విశ్వాసజు షాం । ద్విషామ్ । అపి ।

టీక॥ హే నృప = నలమహారాజా ! త్వదీక్షణాత్ = నిన్ను చూచుట వలననే, విశ్వసితాంతరాత్మనః; విశ్వసిత = నమ్మకము పొందిన, అంతరాత్మనః మనస్సుగల్గిన, మమ = నాయొక్క, వధః = హింస, కేవలం = కేవ లము, ప్రాణివధః = ప్రాణులను వధించుట మాత్రమే, న = కాదు (కింతు = యేదేమనగా) విశ్వాసజుషాం = విశ్వాసమును (బొందిన ద్విషామపి = శత్రువులను సైతము, నిబర్హణం = హింసించుట, ధర్మ ధనైః = ధర్మమే ధనముగా గల్గిన మన్వాదులచే, విశిష్య = విశేషించి, విగర్హితం = నిందింపబడినది.

సమాసములు :

ప్రాణివధః : ప్రాణినాం వధః = ప్రాణి వధః

త్వదీక్షణాత్: తవ ఈక్షణం = త్వదీక్షణం, తస్మాత్, త్వదీక్షణాత్

విశ్వసితాంతరాత్మనః : విశ్వసితః అంతరాత్మాయస్య సః, విశ్వసితాంత రాత్మా తస్య విశ్వసితాంతరాత్మనః

ధర్మధనైః : ధర్మః ధనం యేషాం తే, ధర్మధనాః, తైః, ధర్మధనైః

విశ్వాసజుషామ్: విశ్వాసం జుషంతీతి = విశ్వాసజుషః తేషాం = విశ్వాస జుషామ్.

భావము :

ఓ రాజా! నీ మూర్తిని దర్శించుట వలన నేను ఘనవిశ్వాసమందితిని. అటువంటి నన్ను వధించుట కేవలము ప్రాణిహింసయే గాదు మఱేమన విశ్వాస

ఘాతపాతకము గూడ సంభవించును. విశ్వాసము బొందిన శత్రువులను గూడ హింసించుట మిక్కిలి యధర్మమని ధర్మధనులగు మన్వాదులచే నిందింప బడి యున్నది గాన, నన్ను హింసించుటలో, విశ్వాసఘాతదోషము గూడ నీకు సంప్రాప్తించును.

శ్లో॥ పదే పదే సంతి భటా రణోద్ధటాః
న తేషు హింసారస ఏష పూర్యతే ।
ధిగీదృశం తే నృపతేః కువిక్రమం
కృపాశ్రయే యః కృపణే పతత్రిణి ॥ ౧౩౨

ప॥ వి॥ పదే । పదే । సంతి । భటాః । రణోద్ధటాః । న। తేషు। హింసారసః । ఏషః । పూర్యతే। ధిక్ । ఈదృశం। తే। నృపతేః । కువిక్రమం। కృపాశ్రయే। యః। కృపణే। పతత్రిణి.

టీక॥ రణోద్ధటాః; రణ = యుద్ధమందు, ఉద్ధటాః = ఎదురు లేని, భటాః యోధులు, పదే పదే = అడుగడునందును అనగా నంతట, సంతి = కలరు, ఏషః = ఈ, హింసారసః = హింసించుటకభిలాష, తేషు = వారియందు, న పూర్యతే (కిం)? = పూరింపబడుట లేదేమి? నృపతేః = మహారాజైన, తే = నీయొక్క, ఈదృశం = చంపదగని వారిని చంప వలయుననెడి. కువిక్రమం = కుత్సితమైన పరాక్రమమును గూర్చి, ధిక్ = నింద యుక్తము, యః = ఏ కుత్సితమగు పరాక్రమము, కృపాశ్రయే = కనికరింపదగిన, కృపణే = దీనమైన, పతత్రిణి = పక్షి యందు (క్రమతే = అడుగుపెట్టు చున్నది)

సమాసము లు :

రణోద్ధటాః : రణేషు ఉద్ధటాః రణోద్ధటాః.

హింసారసః : హింసాయాం రసః = హింసారసః.

నృపతేః : నృణాం పతిః = నృపతిః, తస్య = నృపతేః.

కువిక్రమమ్ : కుత్సితశ్చాసౌ విక్రమశ్చ = కువిక్రమః, తం = కువిక్రమమ్.

కృపాశ్రయే: కృపాయాః ఆశ్రయః కృపాశ్రయః తస్మిన్ = కృపాశ్రయే.

భావము :

ఓ రాజా! యుద్ధమందు ప్రచండముగ(బోరాడు యోధులీభూమి యందంత టను (గలరు. ఈ హింసాభిలాషను నీవు వారియందేల(బూర్తి (జేసికొనరాదు మహారాజైన నీ కుత్సితపరాక్రమము మిక్కిలి నింద్యమైనది ఏల యనగా నీ యీ పరాక్రమము కనికరింప(దగిన నావంటి దీనమగు పక్షిపైననే గానవచ్చు చున్నది గాని యట్టి యోధులపైన(గానవచ్చుట లేదు.

శ్లో॥ ఫలేన మూలేన చ వారిభూరుహాం
మునేరివేత్థం మమ యస్య వృత్తయః ।
త్వయాఽద్య తస్మిన్నపి దండధారిణా
కథం న పత్యా ధరణీ ఘృణీయతే॥ ౧౩౩

ప॥ ని॥ ఫలేన । మూలేన । చ । వారిభూరుహాం। మునేః । ఇవ । ఇత్థం । మమ। యస్య । వృత్తయః । త్వయా। అద్య। తస్మిన్ । అపి । దండధారిణా। కథం । న । పత్యా । ధరణీ । ఘృణీయతే ।

టీక॥ యస్య = ఏ మమ = నాకు, మునేరివ = మునికివలె వారిభూరుహాం = తటాకములయందు మొలచిన తామర లనెడి వారిరుహాములయొక్కయు భూమిపై మొలచినవృక్షములు మున్నగు భూరుహాములయొక్కయు మూలేన = కందములతోడను, ఫలేన = ఫలములతో(డను, ఇత్థం = ఈ, కనఁబడు విధమున, వృత్తయః = బ్రతుకు తెఱువులు, తస్మిన్నపి = అట్టి నిరపరాధుని యందును, దండధారిణా = దండనము విధించు చున్న పత్యా = పాలకుఁడవైన. త్వయా = నీవనుకారణముచే అద్య = ఇప్పుడు ధరణీ - భూదేవి కథం = ఎట్లు న ఘృణీయతే = ఏవగించదు.

సమాసములు:

వారిభూరుహాం : వారిణః భూః = వారిభూః, వారిభువి రోహంతీతి వారి భూరుహాః,

వారి చ భూశ్చ — వారిభువౌ, వారిభువోఃరోహంతీతి — వారిభూరుహమ్ భూరుతేషాం, వారిభూరుహాఃు.

దండధారిణా : దండం ధరతీతి — దండధారీ తేన — దండధారిణా॥

భావము :

ఓరాజా! తటాకములందు మొలచిన తామరతీగల యొక్కయు, నీటి యందును నేలయందును మొలచిన వృక్షముల యొక్కయు ఫలమూలములచే ముని జీవనము జేయునట్లు నేనును; జీవనము జేయుచున్నాను. అట్లు కందమూల ఫలములతో మునివృత్తి గడుపు నావంటి నిరపరాధియందును దండమును విధించు నీవంటి పాలకుడు సంభవించుట యను కారణముచే నీభూదేవి యేల యేవగింపు జెందదు తప్పక చెందగలదని యాశయము.

శ్లో॥ ఇతీదృశైస్తం విరచయ్య వాఙ్మయై
స్సచిత్రవైలక్ష్యకృపం నృపం ఖగః ।
దయాసముద్రే స తదాశయేఽతిథీ
చకార కారుణ్యరసాపగా గిరః ॥ ౧౩౪

వ॥ వి॥ ఇతి । ఈదృశైః । తం । విరచయ్య । వాఙ్మయైః । సచిత్రవైలక్ష్య కృపం । నృపం । ఖగః । దయాసముద్రే । సః । తదాశయే। అతిథీచకార। కారుణ్యరసాపగాః । గిరః ।

టీక॥ ఇతి — ఇట్లు సః — ఆ ఖగః — పక్షి; తం — ఆ నృపం — నలమహారాజును, ఈదృశైః — ఇటువంటి నిందోపాలంభములతో, గూడిన వాఙ్మయైః — వాగ్వి కారములైనమాటలతో, సచిత్రవైలక్ష్యకృపం; పక్షిమాట్లాడుట వలని యాశ్చర్యము, తనతప్పుఱద్దుటింప, బడినటు వలని లజ్జ, పరుల బాధను తొలగింప వలయుననెడి దయ యను నీమూడింటితో, గూడిన, వానినిగ, విరచయ్య — చేసి, దయాసముద్రే — దయకు సముద్రమైన తదాశయే, తత్ — అతనియొక్క ఆశయే — చిత్తమందు గిరః — వాక్కులనెడి కారుణ్యరసాపగాః; కారుణ్యరస — కరుణారసప్రవాహము తో, గూడిన ఆపగాః — నదులను, అతిథీచకార — ప్రవేశము బొందునట్లు చేసెను.

"గిరః = కారుణ్యరసాపగాః" అని వాక్కులను కారుణారసమయ ములగు నదులుగ నిరూపించుట వలన రూపకాలంకారము.

వాఙ్మయైః వాచాం వికారాః = వాఙ్మయాని తైః = వాఙ్మయైః

సచిత్రవైలక్ష్యకృపమ్:- చిత్రం చ వైలక్ష్యం చ = కృపాః చ = చిత్రవైలక్ష్యకృపాః = చిత్రవైలక్ష్యకృపాభిః సహ వర్తత ఇతి = సచిత్రవైలక్ష్యకృపః = తం సచిత్రవైలక్ష్యకృపమ్

దయాసముద్రే = దయాయాః సముద్రః = దయాసముద్రః తస్మిన్ = దయా ముద్రే

తదాశయే, తస్య ఆశయః = తదాశయః తస్మిన్ = తదాశయే.

కారుణ్యరసాపగాః :- కారుణ్యమేవ రసః = కారుణ్యరసః, అ పాం సమూహః ఆపం, ఆపేన గచ్ఛంతీతి = ఆపగాః కారుణ్యరసస్య అపగాః కారుణ్యరసాపగాః తాః = కారుణ్యరసాపగాః

భావము :

ఈ విధముగ హంస యిట్టి నిందావచనములతో నా నలునకు, పక్షియై తాను మాట్లాడినందుల కాశ్చర్యమును, నతడు జేసినతప్పులను బయటపెట్టినందులకు సిగ్గును తన భాధచూపుట చేకనికరమును గల్గించినది. పిదప దయాసముద్రమయిన నలుని చిత్తమందు తన మాటలనెడి కరుణారసనదుల ప్రవహింప జేసినది

శ్లో॥ మదేకపుత్రా జననీ జరాతురా
నవప్రసూతిర్వరటా తపస్వినీ।
గతిస్తయోరేష జనస్తమర్దయ
న్నహో! విధే! త్వాం కరుణా రుణద్ధి నో ॥ ౧౩౫

ప॥ వి॥ మదేకపుత్రా । జననీ । జరాతురా । నవప్రసూతిః । వరటా । తపస్వినీ । గతిః । తయోః । ఏషః । జనః । తమ్ । అర్దయన్ । ఆహ । విధే । త్వాం । కరుణా రుణద్ధి । నో।

టీక॥ జననీ = తల్లి మదేకపుత్రా; మత్ = నేనొక్కడనే పుత్రుడుగ గల్గినది జరాతురా; జరా = ముసలితనముచే, ఆతురా = బాధపడునది. వరటా =

నాభార్య నవప్రసూతిః నవ = క్రొత్తదైన. ప్రసూతిః = ప్రసవముగలది. తపస్వినీ = దీనురాలు, ఎషః = ఈ, జనః = జనము అనగా హంస తయోః = ఆ తల్లికిని, భార్యకును గతిః = శరణ్యము. తం = అట్టి వంటిజనమును, అర్దయన్ = పీడించుచున్న విధే = దైవమా! త్వాం = నిన్ను కరుణా = దయ, నోరుద్ధి = అడ్డగించుటలేదా ఏమి ఆహో! = అయ్యో!

సమాసములు :-

మదేకపుత్రాః ఏకశ్చాసౌ పుత్రశ్చ = ఏకపుత్రః, ఆహమేవ ఏకపుత్రః, యస్మాస్మా = మదేకపుత్రా.

జరాతురా: జరయా ఆతురా = జరాతురా

నవప్రసూతిః నవా ప్రసూతిః యాస్మాస్మా = నవప్రసూతిః

భావము :

నా తల్లికినేనొక్కడనే కుమారుడను. నేను నశించినచో నామెకు మఱి యొక బిడ్డలేదు. అది గాక యామె ముదిమితనముచే బాధ పడుచు నశక్తురాలై నది. నా భార్య యిటీవలనే బిడ్డనుగనిన పచ్చిబాలింత. కావునామెయు శక్తిలేని దీనురాలు. ఇచ్చట నున్న నేను వారిఇవ్వురికిని గతియైయున్నాను. అట్టినన్ను పీడించునో దైవమా! నిన్ను కరుణ యడ్డగించుటలేదా! ఇది యెంత శోచనీయము.

శ్లో॥ ముహూర్తమాత్రం భవనిందయా దయా
సఖా స్సఖాయఃస్రవదశ్రవో మమ।
నివృత్తిమేష్యంతి పరం దురుత్తర
స్త్వయైవ మాతస్సుతశోకసాగరః ॥ ౧౩౬

వ॥ వి॥ ముహూర్తమాత్రం । భవనిందయా । దయాసఖాః । సఖాయః । స్రవదశ్రవః । మమ । నివృత్తిం । ఏష్యంతి । పరం । దురుత్తరః । త్వయా । ఏవ । మాతః । సుతశోకసాగరః ।

తీక॥ హేమాతః = ఓతల్లీ, మమ = నాయొక్క సఖాయః = స్నేహితులు. దయాసఖాః = దయతో (గూడినవాడై, (అతఏవ = కావుననే) స్రవదశ్రవః స్రవత్ = స్రవించుచున్న అశ్రవః = కన్నీళ్లుగలవాడై ముహూర్తమాత్రం = ముహూర్త కాలముమాత్రము, భవనిందయా, భవ = సంసారము యొక్క నిందయా = నిందచే నివృత్తిం = దుఃఖవిరామమును ఏష్యంతి = పొందగలరు. కింతు = కాని. త్వయైవ = నీచేతనే సుతశోకసాగరః. సుతశోక = పుత్రశోకమను సాగరః = సముద్రము పరం = మిక్కిలి దురుత్తరః = తరింపసాధ్యముకాదు.

సమాసములు :

ముహూర్తమాత్రం ముహూర్తఏవ = ముహూర్తమాత్రమ్ = తత్ = ముహూర్తమాత్రమ్

భవనిందయాః భవస్య నిందా = భవనిందా, తయా భవనిందయా

దయాసఖాః: దయాయాః సఖాః = దయాసఖాః

స్రవదశ్రవః: స్రవంతి అశ్రూణి = యేషాం తే స్రవదశ్రవః

దురుత్తరః: దుఃఖేన ఉత్తరీతుం శక్యః = దురుత్తరః

సుతశోకసాగరః: శోక ఏవ సాగరః = శోకసాగరః సుతస్య శోక సాగరః = సుతశోకసాగరః

భావము :

ఓతల్లీ, నా చెలికాండ్రు దయగలవారై కన్నీళ్లు, గార్చుచు, ముహూర్త కాలము సంసారమును నిందించి దుఃఖనివృత్తినఁబొందగలరు. కాని నీకు మాత్రము పుత్రశోకమను సముద్రముతరింప సాధ్యము గాదు.

శ్లో॥ మదర్థసందేశమృణాళమంథరః
ప్రియః కియద్దూర ఇతి త్వయోదితే।
విలోకయంత్యా రుదతోఽథ పక్షిణః
ప్రియే స కీదృగ్భవితా తవక్షణః॥ ౧౩౭

పా॥ వి॥ మదర్తసందేశమృణాళమంథరః । ప్రియః । కియదూరే । ఇతి । త్వయా । ఉదితే । విలోకయంత్యాః । రుదతః । అథ । పక్షిణః । ప్రియే । సః । కీదృక్ । భవితా । తవ । క్షణః ।

టీక॥ హే ప్రియే = ఓ ప్రియురాలా. మదర్తసందేశమృణాళమంథరః; మదర్త = నా కొఱకైన సందేశ = సమాచారమును మృణాళ = తామర తూండ్లను మంథరః = పంపుటలో నాలస్యము చేయుచున్న ప్రియః = ప్రియుఁడు కియద్దూరే = ఎంతదూరమందు వర్తతే = ఉన్నాడు ఇతి = అని, త్వయా = నీచే, ఉదితే సతి = ప్రశ్నింపఁబడగా, అథ = తర్వాత రుదతః = (భర్త గతించెనను ననిష్ట విషయమును చెప్పుటకు శక్తిలేక) కన్నీళ్ళు కార్చుచున్న పక్షిణః = ఇచ్చటనుండి వెళ్ళిన పక్షులను, విలోకయంత్యాః = చూచుచున్న తవ = నీకు సః = ఆ క్షణః = కాలము కీదృక్ = ఎట్టిదిగ భవితా = ఉండగలదు.

సమాసములు:

మదర్తసందేశమృణాళమంథరః :- మహ్యామిమే = మదర్థే, సందేశశ్చ మృణాళం చ = సందేశమృణాళే మదర్థే చ తే సందేశమృణాళే చ = మదర్తసందేశమృణాళే మదర్థసందేశమృణాళయోః మంథరః = మదర్థ సందేశమృణాళమంథరః

కియద్దూరే :- కియచ్చ తత్ దూరం చ = కియద్దూరం, తస్మిన్ = కియద్దూరే.

భావము :

ఓ ప్రియురాలా! నాకొఱకు సమాచారమును తామరతూండ్లను పంపుటలో నాలస్యము చేయుచున్న నా ప్రియు డెంతదూరమందున్నాడని నీవు ప్రశ్నించిన వెంటనే, నీ భర్త గతించెనని యశుభము నీకు చెప్పుటకు శక్తి లేని వై కన్నీళ్లను గార్చుచున్న పక్షిని నీవు చూచెడి యా క్షణకాలము నీ కెట్లుండగలదో? అది నీకు పిడుగువంటి దిగ నుండగలదు.

శ్లో॥ కథం విధాతర్మయి పాణిపంకజాత్
తవ ప్రియాశైత్యమృదుత్వశిల్పినః ।
వియోక్ష్యసే వల్లభయేతి నిర్గతా
లిపిర్లలాటంతపనిష్ఠురాక్షరా॥ ౧౩౮

వ. వి. కథం । విధాతః । మయి । పాణిపంకజాత్ । తవ । ప్రియాశైత్యమృదు త్వశిల్పినః । వియోక్ష్యసే । వల్లభయా । ఇతి । నిర్గతా । లిపిః । లలాటం తపనిష్ఠురాక్షరా।

టీక॥ హే విధాతః = ఓబ్రహ్మదేవుఁడా, ప్రియాయాః = నా ప్రియురాలికి, శైత్య మృదుత్వ శిల్పినః; శైత్య = శరీరమునకుజల్లదనమును, మృదుత్వ = మెత్తదనమును, శిల్పినః = నిర్మించునట్టి, తవ = నీ యొక్క పాణి వంకజాత్, = తామరసపుష్పము వలె మెత్తనిదియును. జల్లనిదియునగు పాణేః = హస్తమునుండి మయి = నా విషయమందు, వల్లభయా = ప్రియురాలిచే, వియోక్ష్యసే = విడువఁబడెదవు, ఇతి = అని లలాటంతప నిష్ఠురాక్షరా; లలాటంతపం = నొసటి నిందపింపఁ జేయునట్టి నిష్ఠుర = కర్ణకఠోరములగు, అక్షరా = అక్షరములు గల, లిపిః = అక్షరరచన, కథం = ఎట్లు నిర్గతా = వెల్వడినవి.

శైత్యమృదుత్వ శిల్పినః పాణిపంకాజాత్ లలాటంతపనిష్ఠురాక్షరా లిపిర్నిర్గతా అని, బ్రహ్మయొక్క చల్లని హస్తమునుండి, లలాట మునుఁ గాల్చెడి, కఠినాక్షరవచన యెట్లు వచ్చినదని చెప్పుటచే, విష మాలంకారము. కారణమునకు విరుద్ధమైన కార్యముఁ బుట్టినచో, విష మము, ఇచ్చట చల్లదనము మెత్తదనము నొసంగు బ్రహ్మహస్తము నుండి కఠినమయిన లలాటలిపి వచ్చిన దనుటచే విషమాలంకారము.

సమాసములు :

పాణిపంకజాత్ :- పాణిః పంకజమివ = పాణిపంకజమ్ తస్మాత్ = పాణిపంకజాత్.

ప్రియాశైత్యమృదుత్వశిల్పినః :- శైత్యం చ మృదుత్వం చ = శైత్య మృదుత్వే ప్రియాయాః శైత్యమృదుత్వే = ప్రియాశైత్యమృదుత్వే, ప్రియాశైత్యమృదు త్వయోః శిల్పం = ప్రియాశైత్యమృదు త్వశిల్పమ్ ప్రియాశైత్యమృదుత్వశిల్పమస్య అస్తీతి = ప్రియాశైత్యమృదుత్వ శిల్పి = తస్మాత్ = ప్రియాశైత్యమృదుత్వశిల్పినః

లలాటంతపనిష్ఠురాక్షిరా :- లలాటంతపంతీతి = లలాటంతపాని, నిష్ఠు రాని చ తాని అక్షిరాణి చ = నిష్ఠురాక్షిరాణి లలాటంతపానినిష్ఠురాక్షిరాణి యస్యాం సా, లలాటంతపనిష్ఠురాక్షిరా.

భావము :

ఓ విధాతా! ప్రియురాలి శరీరమునకు, జల్లదనమును మెత్తదనమును సృజించెడి నీ హస్తకమలము నుండి నా విషయమున ప్రియురాలితో వియోగము కొందగలవనెడి నొసటిని కాల్చెడి కఠినాక్షరములు గల లిపి యెట్లు వెల్వడినది! చల్లదనమునొసంగెడి చేతినుండి యిట్టి కఠినమగు లిపి వచ్చుట చాల విరుద్ధము.

శ్లో॥ అపి స్వయూథ్యైరశనిక్షితోపమం
మమాఽద్య వృత్తాంతమిమంబతోదితా ।
ముఖాని లోలాక్షి దిశామసంశయం
దశాపి శూన్యాని విలోకయిష్యసి॥ ౧౩౯

వ. వి. అపి । స్వయూథ్యైః। అశనిక్షితోపమం । మమ । అస్య । వృత్తాంతమ్ । ఇమం । బత । ఉతితా । ముఖాని ।లోలాక్షి । దిశామ్ । అసంశయం । దశ। అపి । శూన్యాని । విలోకయిష్యసి ।

టీక॥ అపి = ఇంకను, అద్య = ఇప్పుడు, స్వయూథ్యైః, స్వ = తనయొక్క, యూథ్యైః = గుంపునందుండెడి హంసలచే, అశనిక్షితోపమం: అశని పిడుగు యొక్క, క్షిత = దెబ్బచే, ఉపమం = సమానమైన, మమ = నాయొక్క, ఇమం = ఈ వృత్తాంతం = సమాచారమును,గూర్చి, ఉదితా సతీ = చెప్పబడినదానవై, హే లోలాక్షి! = ఓ చంచలాక్షీ! దశాఽపి = పదియునైన, దిశాం = దిక్కులయొక్క ముఖాని = ముఖములను

శూన్యాని = శూన్యములుగ అనగా రక్షకరహితములుగ విలోకయిష్యసి = చూడగలవు, అసంశయం = సంశయములేదు బత = కష్టము.

సమాసములు :

స్వయూథ్యైః :– యూథే భవాః = యూథ్యాః స్వస్య యూథ్యాః = స్వయూథ్యాః తైః, స్వయూథ్యైః

అనిమిషతోపమమ్ :– అనిమేషః క్షితం = అనిమిషితం, అనిమిషితము ఉపమా యస్య సః = అనిమిషతోపమః. తమ్, అనిమిషతోపమమ్,

లోలాక్షి :– లోలే అక్షిణీ యస్యాః సా లోలాక్షీ, తస్యాః సంబుద్ధిః హే లోలాక్షి-

అసంశయం :– న విద్యతే సంశయః యస్మిన్ కర్మణి తత్ యథా భవతి తథా = అసంశయమ్-

భావము :

ఓ ప్రియురాలా ఈదినము నా గుంపునందలి హంసలు, పిడుగు దెబ్బతో సమానమైన నా యీసమాచారమును నీకుజెప్పినచో చంచలాక్షివైన నీవు దశదిశాముఖములను, రక్షకరహితములుగ చూడగలవు, ఇందు సంశయము లేదు

శ్లో॥ మమైవ శోకేన విదీర్ణవక్షసా
త్వయా విచిత్రాంగి! విపద్యతే యది ।
తదస్మి దైవేన హతోఽపి హా హత
స్స్ఫుటం యతస్తే శిశవః పరాసవః॥ ౧౪౦

వ. వి. మమ । ఏవ । శోకేన , విదీర్ణవక్షసా । త్వయా । విచిత్రాంగి । విపద్యతే । యది । తత్ । అస్మి । దైవేన । హతః । అపి । హా । హతః । స్ఫుటం । యతః । తే । శిశవః । పరాసవః ।

టీక॥ హే విచిత్రాంగి = వివిధవర్ణములతో గూడిన శరీరము గలదానా! మమ = నన్ను విషయీకరించిన శోకేనైవ = దుఃఖముచేతనే విదీర్ణవక్షసా = విదీర్ణ = చీలిన వక్షసా = హృదయముగల్గిన. త్వయా = నీచే, విప

ద్యతే యది = మరణింపఁబడినచో, తత్ = అప్పుడు, దైవేన = దైవ
ముచే, హతోఽపి = చంపఁబడినను, స్ఫుటం = స్పష్టముగా పునః =
మఱల, హతః = చంపఁబడినవాడనుగ. అస్మి = అగుచున్నాను. యతః
= ఏల యనగా, తే = నీయొక్క, శిశవః = బిడ్డలు. పరాసవః = మర
ణించిరి.

సమాసములు :

విదీర్ణవక్షసా :– విదీర్ణం–వక్షః యస్యాస్యా = విదీర్ణవక్షాః తయా =
విదీర్ణవక్షసా.

విచిత్రాంగి:–విచిత్రం అంగం యస్యాస్యాస్యా = విచిత్రాంగీ: తస్యాస్యం
బుద్ధిః = హే విచిత్రాంగి.

పరాసవః :– పరాః–అసవః యేషాం తే = పరాసవః.

భావము :

ఓ వింతరంగులతో మెఱయు శరీరము గల ప్రియురాలా! నా యాపద
విని యాదుఃఖముతో హృదయము భగ్నమై నీవును మరణింతువేని అప్పుడు
దైవముచేనొకతడవఁజంపఁబడిన నేను మఱలను చంపఁబడెదను. ఏలయనగా
నీవు నా యాపద, విని మరణించిన పిదప, పోషణ చేసెడి తల్లి లేనందువలన
శిశువులు గూడ మరణింతురు. శిశువుల మరణమును భావించుటచే నాకు మరణ
దుఃఖము దెట్టింపుకాఁగలదు.

శ్లో॥ తవాఽపి హా హా విరహాత్క్షుధాకులాః
కులాయకూలేషు విలుఠ్య తేషు తే।
చిరేణ లబ్ధా బహుభిర్మనోరథై
ర్గతాః క్షణేనాస్ఫుటితేక్షణా మమ॥ ౧౪౧

ప. వి. తవ। అపి। హాహా। విరహాత్। క్షుధాఽఆకులాః। కులాయకూలేషు।
విలుఠ్య। తేషు। తే। చిరేణ। లబ్ధాః। బహుభిః। మనోరథైః। గతాః।
క్షణేన। అస్ఫుటితేక్షణాః। మమ।

టీక॥ హేప్రియే = ఓప్రియురాలా! బహుభిః = పెక్కైన మనోరథైః = కోరిక లచే, చిరేణ = చాల కాలమునకు లబ్ధాః = పొందఁబడినటువంటి, అస్ఫుటితేక్షణాః; అస్ఫుటిత = ఇప్పటికిని, దెరువని ఈక్షణాః = కనులుగల్గిన మమ = నాకును, తే = నీకును శిశవః = బిడ్డలు, విరహాత్ = తల్లి దండ్రుల వియోగము వలన క్షుధాకులాః = ఆకలిచే పీడింపఁబడినవారై తేషు = ఆ కులాయకూలేషు కులాయ = గూండ్ల యొక్క కూలేషు = లోపలి భాగములయందు, విలుఠ్య = పొరలి, క్షణేన = క్షణకాలముచే, గతాః = గతించినవారుగ (భవంతి = అగుచున్నారు) హాహా = (ఆయ్యయ్యో) కష్టము.

సమాసములు :

కులాయానాం కూలాని = కులాయకూలాని తేషు-కులాయకూలేషు,

అస్ఫుటితేక్షణా :— స్ఫుటితాని ఈక్షణాని యేషాం తే స్ఫుటితేక్షణాః న స్ఫుటితే క్షణాః = అస్ఫుటితేక్షణాః

భావము :

ఓ ప్రియురాలా! పెక్కు మనోరథములతో, చిరకాలమునకు సంప్రాప్తించిన వారై యిప్పటికిని కనులు తెఱవలేని మనబిడ్డలు మన ఎడబాపుచే నాకలి వలన బాధలకు గుఱియై ఆ గూండ్ల యందే యిటునటు పొరలి మరణింతురు. అయ్యో! ఎంతకష్టదశ,

శ్లో॥ సుతాః కమాహూయ చిరాయ చుంక్రుతై
ర్విధాయ కంప్రాణి ముఖాని కంప్రతి।
కథాసు శిష్యధ్వమితి ప్రమీల్య స
స్రుతస్య సేకాద్బుబుధే న్నపాక్రుణః॥ ౧౪౨

ప॥ వి॥ సుతాః । కిమ్ । ఆహూయ। చిరాయ। చుంక్రుతైః। విధాయ। కంప్రాణి । ముఖాని । కం । ప్రతి । కథాసు । శిష్యధ్వమ్ । ఇతి । ప్రమీల్య । సః । స్రుతస్య । సేకాత్ । బుబుధే । న్నపాక్రుణః॥

టీక॥ హే సుతాః = ఓపుత్రులారా! చుంక్రుతైః = చుంకారధ్వనులతో, చిరాయ = చాలాకాలము కమపి = ఎవరినైనను ఆహూయ = పిలచి,

కమపి ప్రతి = ఎవరినైనను ద్దేశించి, ముఖాని = చంచువులను. కంప్రాణి = కంపముతో (గూడిన విగ విధాయ = చేసి, కథామాత్ర శేషాః = కథ మాత్ర మేమిగిలినవారు గా(గలరు అనగా మరణించు(డు ఇతి = ఇట్లు చెప్పి. ప్రమీల్య = మూర్ఛిల్లి సః = ఆహంస స్రుతస్య = దయచే ప్రవహించుచున్న. నృపాక్రుణః నృప = నలమహారాజుయొక్క అక్రుణ్ణ = కన్నీటియొక్క సేకాత్ = తడుపుటవలన బుబుధే = మేల్కొనెను.

"చుంకృతైః ముఖాని కంప్రాణీ" ఇత్యాదిగ పక్షిస్వభావము చిత్రింప(బడినదిగాన స్వభావోక్త్యలంకారము.

సమాసములు :

నృపాక్రుణః నృపస్య అక్రు = నృపాక్రు తస్య = నృపాక్రుణః

భావము :

"ఓబిడ్డలారా! చుంకారములతో, నెవరినైను(బిలిచి, ఏవరినైనను ద్దేశించి మీముఖములను ముక్కులను ఆదించి, మీ తల్లిదండ్రులు లేనందువలన మరణింపుడు" అని యా హంస చెప్పినవెంటనే మూర్ఛిల్లినది. వెంటనే దయాహృదయు(డగు నలమహారాజు యొక్క కన్నీటిబిందువులు పైన రాలుటచే, మూర్ఛదొలగి మేల్కొనినది.

శ్లో॥ ఇత్థమముం విలపంతమముంచ
ద్దీనదయాళుతయాఽవనిపాలః ।
రూపమదర్శి ధృతోఽసి యదర్థం
గచ్ఛ యథేచ్ఛ మథేత్యభిధాయ॥ ౪౩౧

ప॥ వి॥ ఇత్థమ్ । అముం । విలపంతం । అముంచత్ । దీనదయాళు తయా । అవనిపాలః। రూపం।అదర్శి। ధృతః। అసి । యదర్థం । గచ్ఛ। యథేచ్ఛం। అధ ।ఇతి । అభిధాయ।

టీక॥ ఇత్థం = ఇట్లు విలపంతం = విలపించుచున్న, అముం = ఆహంసను అవనిపాలః = నలమహారాజు, దీనదయాళుతయా; దీన = దీనులయందు దయాళుతయా = దయగల్గి యుండుటచే, రూపం = నీయపూర్వమగు నాకృతి, అదర్శి = చూడ(బడినది యదర్థం = ఏరూపదర్శనమునకై

ధృతోఽసి = పట్టుకొనబడితివో అథ = పిదప యథేచ్ఛం = ఇచ్ఛ వచ్చిన విధముగ గచ్ఛ = పొమ్ము ఇతి = ఇట్లు అభిధాయ = చెప్పి అముంచత్ = పడలిపెట్టెను.

సర్గ ముగియునప్పుడు భిన్నవృత్తములు వాడవలయునను కావ్య లక్షణమునను సరించి యీశ్లోకమునుండి భిన్నవృత్తములు ప్రయోగింపబడి నవి. ఇచ్చట ప్రతిపాదమందును పరుసగా మూడు భగణములు, చివర రెండు గురువులు చెప్పుటపలన నిది దోధకవృత్తము

సమాసములు :

దీనదయాళుతయా, దీనేషు, దయాళుః = దీనదయాళుః, దీనదయాళోః భావః దీనదయాళుతా. తయా, దీనదయాళుతయా

శ్లో॥ ఆనందజాశ్రుభిరనుస్రియమాణమార్గాన్
ప్రాక్శోకనిర్గమితసేత్రపయఃప్రవాహాన్ ।
చక్రే స చక్రనిభచంక్రమణచ్ఛలేన
నీరాజనాం జనయతాం నిజబాంధవానామ్ ॥ ౧౪౪

ప॥ వి॥ ఆనందజాశ్రుభిః, అనుస్రియమాణమార్గాన్। ప్రాక్।శోకనిర్గమిత నేత్రపయః ప్రవాహాన్ । చక్రే । సః । చక్రనిభచంక్రమణచ్ఛలేన। నీరాజనాం । విదధతాం । నిజబాంధవానామ్।

టీక॥ సః = ఆ హంస, చక్రనిభచంక్రమణచ్ఛలేన; చక్రనిభ = మండలాకారమైన, చంక్రమణ = తిరుగుట యొక్క ఛలేన = నెపముచే, నీరాజనాం = హారతిని జనయతాం = చేయుచున్న నిజబాంధవానాం = బంధువులకు ప్రాక్ = తన్ను రాజు విడిపించుటకుముందు శోకనిర్గమిత నేత్రపయః ప్రవాహాన్; శోక = దుఃఖముచే, నిర్గమిత = వెడలింపబడిన నేత్రపయః = కన్నీటియొక్క ప్రవాహాన్ = ప్రవాహములను ఆనందజాశ్రుభిః; ఆనందజ = సంతోషమువలనగల్గిన, అశ్రుభిః = కన్నీళ్ళతో, అనుస్రియమాణమార్గాన్, అనుస్రియమాణ = అనుసరింపబడుచున్నమార్గాన్ = త్రోవలు గలవిగ చక్రే = చేసెను.

ఇచ్చట బంధవిముక్తమైన పక్షులు మఱల తమ సోదరపక్షుల కూటమియందు సంచరించునట్టి స్వభావము ధ్వనిశబ్దముచే మఱుగుజేయఁబడి దానియందు "నీరాజనాం జనయతా నిజబాంధవానామ్" అని నీరాజనత్వ ధర్మము నారోపించుటవల నపహ్నవాలంకారమున చమత్కార హేతువుగను, మంగళాచరణరూపముగనునుండుటకు సర్గకు జీవన ఆనందశబ్దప్రయో గముఁజేయబడినది.

ఇచ్చటఁ ప్రతిపాదమునందును తగణ-భగణ-జగణజగణ-గ-ములున్నవిగాన వసంతతిలకావృత్తము,

సమాసములు :-

ఆనందజాశ్రుభిః :- ఆనందాజ్జాయంత ఇతి = ఆనందజాని, ఆనందజాని చ తాని అశ్రూణి చ = ఆనందజాశ్రూణి, తైః ఆనందజాశ్రుభిః

అనుస్రియమాణమార్గాన్ :- అనుస్రియమాణఃమార్గఃమార్గాః, తాన్. అనుస్రియమాణమార్గాన్-

శోకనిర్మితనేత్రపయ: ప్రవాహాన్ :- శోకేన-నిర్మితాని = శోకనిర్మితాని నేత్రయోఃపయాంసి నేత్రపయాంసి శోకనిర్మితాని చ తాని నేత్రపయాంసి చ = శోకనిర్మితనేత్రపయాంసి, శోకనిర్మితనేత్రపయసాం ప్రవాహాఃశోకనిర్మితనేత్రపయఃప్రవాహాఃతాన్ = శోకనిర్మితనేత్రపయఃప్రవాహాన్,

చక్రనిభచంక్రమణచ్ఛలేన :- చక్రేణ సదృశం = చక్రనిభం చక్రనిభం చ తత్ చక్రమణం చ = చక్రనిభచంక్రమణంచక్రనిభచంక్రమణమేవ ఛలమ్ = చక్రనిభచంక్రమణచ్ఛలమ్, తేన, చక్రనిభచంక్రమణచ్ఛలేన, నిజబాంధవానాం నిజాశ్చ తే బాంధవాశ్చ = నిజబాంధవాఃతేషాం నిజ బాంధవానామ్.

భావము:-

ఆ హంస నలపమహారాజున్నుండి విముక్తిబొందగనే దాని బంధువులగు హంసలు దానిఁజుట్టును, చేరి చుట్లు తిరగడమను నెపమున దానికి హారతిఁ బట్టినవి. దానికి పూర్వము తనబంధువులకు దుఃఖముచే వెల్వడిన కన్నీటివెల్లి

వలను ఆనందబాష్పప్రవాహములు గలియునట్లు చేసెను. అనగా బంధవిముక్తి
బొందిసందువలన హంస బంధుపులందును నానందభరితులైరని యాశయము.

శ్లో॥ శ్రీహర్షం కవిరాజరాజిమకుటాలంకారహీరస్సుతం
శ్రీహీరస్సుషువే జితేంద్రియచయం మామల్ల దేవీ చ యం।
తచ్చింతామణిమంత్రచింతనఫలే శృంగారభంగ్యా మహా
కావ్యే చారుణి నైషధీయచరితే సర్గోఽయమాదిర్గతః॥ ౧౪॥

ప. వి. శ్రీహర్షం । కవిరాజరాజిమకుటాలంకారహీరః । సుతం । శ్రీహీరః । సుషువే । జితేంద్రియచయం । మామల్ల దేవీ । చ । యం । తచ్చింతామణి మంత్రచింతనఫలే । శృంగారభంగ్యా । మహాకావ్యే । చారుణి । నైషధీయ చరితే । సర్గః । అయమ్ । ఆదిః । గతః ।

టీక॥ కవిరాజరాజిమకుటాలంకారహీరః: కవిరాజ = కవిశ్రేష్ఠుల యొక్క, రాజి = శ్రేణి, యొక్కమకుట = కిరీటములకు, అలంకార = భూషణమైన, హీరః = వజ్రమణి, యగు, శ్రీహీరః = శ్రీహీరుడను కవిశ్రేష్ఠుడు, జితేంద్రియచయం: జిత = జయింపబడిన ఇంద్రియచయం ఇంద్రియ సమూహములుగల శ్రీహర్షం = శ్రీహర్షుడను నామముగల యం = ఏ, సుతం = కుమారుని సుషువే = పుట్టించెనో, మామల్ల దేవీ చ = మామల్ల దేవియను తల్లియు సుషువే = కనెనో, తచ్చింతామణి మంత్రచింతన ఫలే: తత్ = ఆశ్రీహర్షుని యొక్క చింతామణి మంత్ర = చింతామణి మంత్రము యొక్క చింతన = ఉపాసనకు ఫలే = ఫలమును శృంగారభంగ్యా = శృంగారరసవృత్తిచే, చారుణి = రమ్యమైన, నైషధీయచరితే = నైషధీయ = నిషధదేశములకు రాజైన నలునికి సంబంధించిన, చరితే = చరిత్రమున, నలచరితమను నామముగల మహా కావ్యే = మహాకావ్య లక్షణములుగల కావ్యమందు, అయం = ఈ, ఆదిః = ప్రథమసర్గ గతః = సమాప్తము.

సమాసములు :

కవిరాజరాజిమకుటాలంకారహీరః :— కవీనాంరాజానః = కవిరాజాః, కవిరాజానాం రాజిః = కవిరాజరాజిః, కవిరాజరాజేః మకుటాని = కవిరాజ

రాజిమకుటాని కవిరాజరాజి మకుటేష్వలంకారః, కవిరాజరాజిమకుటాలంకారః కవిరాజరాజిమకుటాలంకారశ్చాసౌ హీరశ్చ = కవిరాజరాజిమకుటాలంకారహీరః,

జితేంద్రియచయమ్ :– ఇంద్రియాణాం చయః = ఇంద్రియ చయః, జితః ఇంద్రియచయః యేన సః–జితేంద్రియచయః, తం, జితేంద్రియచయమ్.

తచ్చింతామణి మంత్రచింతనఫలే :– చింతామణిరితి మంత్రః = చింతామణిమంత్రః చింతామణి మంత్రస్య చింతనం = చింతామణి మంత్ర చింతనం, చింతామణిమంత్రచింతనస్య ఫలం = చింతామణిమంత్ర చింతనఫలం, తస్మిన్ = చింతామణి మంత్రచింతన ఫలే.

శృంగారభంగ్యా :– శృంగారస్య–భంగిః = శృంగారభంగిః, తయా, శృంగార భంగ్యా.

భావము :

కవిరాజశ్రేణి మకుటములలో నలంకారమైన వజ్రమణియగు శ్రీహీరుడును మామల్ల దేవియు- జితేంద్రియుడైన శ్రీహర్షుని కవిరి. ఆశ్రీహర్షుని చింతామణిమంత్రోపాసనకు ఫలముగా రచింపబడిన శృంగారరసబంధురమైన నైషధీయచరితమునందు ప్రథమసర్గ సమాప్తము

ఇతి

శ్రీమదాత్రేయగోత్ర శ్రీ మదుడాలి నృసింహశాస్త్రి తనూజ
విక్రమసింహ పురీ వేద సంస్కృత కలాశాలా ప్రాధానోపాధ్యాయ

శ్రీసుబ్బరామశాస్త్రి

విరచితమగు

నైషధాంధ్ర వ్యాఖ్యానమునకు

ప్రథమసర్గ

సమాప్తము.

శ్రీ హర్ష నైషధము

ద్వితీయసర్గ

శ్లో॥ అధిగత్య జగత్యధీశ్వరాదథ
ముక్తిం పురుషోత్తమాత్తతః।
వచసామపి గొచరో న యః
సతమానందమవిందత ద్విజః॥ ౧

ప. వి. అధిగత్య । జగత్యధీశ్వరాత్ । అథ । ముక్తిం । పురుషోత్తమాత్ । తతః। వచసామ్ । అపి । గోచరః । న । యః । సః । తమ్ । ఆనందమ్ । అవిందత । ద్విజః ।

టీక॥ అథ = విముక్తినిఁబొందిన పిదప, సః = ఆ, ద్విజః = పక్షి (విప్రుడు) జగత్యధీశ్వరాత్, జగత్ = భూమికి, అధీశ్వరాత్ = ప్రభువైనఁ జగతీ = లోకములకు, అధీశ్వరాత్ = పాలకుఁడవైన పురుషోత్తమాత్ = పురుషశ్రేష్ఠుడైన (విష్ణువైన) తతః = ముందుఁజెప్పఁబడిన నలమహారాజు నుండిఁ తతః = ప్రసిద్ధుఁడగు భగవానునుఁడియు) ముక్తిం = విడుదలను (మోక్షమును) అధిగత్య = పొంది, యః = ఏ ఆనందము, వచసామపి = మాటలకును, న గోచరః = విషయము గాదో, అనగా మాటలఁచేతనుఁజెప్పసాధ్యముగాదో. తమ్ = అట్టి. ఆనందం = ఆనందమును. అవిందత = పొందెను.

ఇచ్చట పదశక్తి యగు నభిధ ప్రకృతార్థమగు హంస వృత్తాంతమునుఁ జెప్పి విరమించినది గాన నప్రకృతార్థము జెప్పసమర్థముగాదు. కాననిఁటునుభయశ్లేష సంభవించదు. ఇతరశ్లేషభేదములను చెప్పుటకవకాశములేనందువలనను. ముఖ్యార్థబాధలేనిది లక్షణావృత్తి సంభవించవందువలనను నిచ్చట, శ్రీమహావిష్ణువువలన విప్రుఁడు మహానందమునందెనను నర్థాంతరప్రతీతిధ్వనియేగాని, శ్లేషకాఁజాలదు.

ఈ సర్గ యందొకవందశ్లోకములవఱకును వియోగినీవృత్తము. విషమపాదములయందు, సగణ-జగణ-జగణ-గురువులు, సమపాదముల యందు, సగణ-భగణ-రగణ-లఘు-గురువులు గల్గియుండుట వియోగినీ వృత్తలక్షణము-

సమాసములు :

జగిత్యధీశ్వరాత్ :- జగత్యాః అధీశ్వరః, = జగత్యధీశ్వరః తస్మాత్ జగత్యధీశ్వరాత్ -జగతీనామధీశ్వరః = జగత్సధీశ్వరః తస్మాత్ జగత్యధీశ్వరాత్-

పురుషోత్తమాత్ :- పురుషాణాముత్తమః = పురుషోత్తమః = తస్మాత్ పురుషోత్తమాత్.

ద్విజః :- ద్విః జాయత ఇతి = ద్విజః-

భావము :

నలునివలన విడుదల పొందిన పిదప నా హంస- భూపతియును, పురుష శ్రేష్ఠుడు నగు నా నలమహారాజు వలని ముక్తిచే, మాటలచే వర్ణింప శక్యము గాని మహానందమును, లోకాధిపతియును పురుషోత్తముడును నగు శ్రీ మహా విష్ణువువలన మోక్షము బొంది వాకుకలకతీతమగు మహానందమును ద్విజుని వలెబడసెను.

శ్లో॥ అథసీత ఖగస్సనైకధా
తనుముత్ఫుల్లతనూరుహీకృతాం।
కరయంత్రణదంతురాంతరే
వ్యలిఖచ్చంచుపుటేన పక్షితీ॥ ౩

ప.వి, అథసీత । ఖగః । సః । నైకధా । తనుమ్ । ఉత్ఫుల్లతనూరుహీకృతాం । కరయంత్రణదంతురాంతరే । వ్యలిఖత్ । చంచుపుటేన । పక్షితీ ।

టీక॥ సః = ఆ, ఖగః = హంస ఉత్ఫుల్లతనూరుహీకృతామ్; ఉత్ఫుల్ల = పైకి రేగిన, తనూరుహీకృతాం = ఈకలుమున్నగు వెంట్రుకలదిగజేయ

బడిన తనుం = శరీరమును, నైకధా = పలుమాఱులు, అధునీత = విడిలించెను, (కించ -- మఱియు) కరయంత్రణదంతురాంతరే, కరయంత్రణ = నలుని హస్తములయందు నలుగుటచే, దంతుర = మిట్టపల్లములైన అంతరే = మధ్యదేశముగల పక్షతీ = తెక్కల మూలలను, చంచుపుటేన = ముక్కుపుటముచే, వ్యలిఖత్ = గోకి చక్కజేసికొనెను.

ఇచ్చట 'తను మధునీత' చంచుపుటేన వ్యలిఖత్ అని దేహమును కొనుట, ముక్కుతోగోకుకొనుట మున్నగు పక్షుల స్వభావమును, తెప్పుచున్నదిగాన స్వభావోక్త్యలంకారము.

సమాసములు :

నైకధా = న ఏధా - నైకధా

ఉత్ఫుల్లతనూరుహీకృతామ్ :- ఉత్ఫుల్లాని-తనూరుహాణి యస్యాస్సా. ఉత్ఫుల్లతనూరుహా. అనుత్ఫుల్లతనూరుహా, ఉత్ఫుల్లతనూరుహా సంపద్యమానా కృతాఉత్ఫుల్లతనూరహీకృతా తాం ఉత్ఫుల్లతనూరుహీకృతామ్

కరయంత్రణదంతురాంతరే :- కరాభ్యాం యంత్రణం = కరయంత్రణం కరయంత్రణేన దంతురం కరయంత్రణదంతురమ్. కరయంత్రణదంతురమ్ అంతరం యస్యాస్తే = కరయంత్రణదంతురాంతరే, తే కరయంత్రణదంతురాంతరే-

చంచుపుటేన :- చంచ్వోఃపుటః = చంచుపుటః, తేన = చంచుపుటేన.

భావము :

ఆ హంస రాజుచేతనలిగినందువలన పైకి రేగిన యీకలి గల తన శరీరమును చాల మాఱులు విదిలించినది. ఆ రాజుచేతనలిగి మిట్టపల్లములైన, తన తెక్కలమూలలను, తన ముక్కుచే సరిజేసికొనెను.

శ్లో॥ అయమేకతమేన పక్షతే
రధివధ్యోర్ధ్వగజంఘమంఘ్రిణా।
స్ఖలనక్షణ ఏవ శిక్షితే ద్రుత
కండూయితమౌశిరాలయమ్॥

ప వి. అయమ్ । ఏకతమేన । పక్షితేః , అధిమధ్యోర్ధ్వగజంఘమ్ । అంఘ్రిణా । స్థలనక్షణే । ఏవ । శ్రియే । ద్రుతకండూయితమౌళిః । ఆలయమ్ ।

టీక॥ అయం = ఈ హంస, స్థలనక్షణ ఏవ = విడువబొందిన సమయమందే ఏకతమేన = ఒకటియేయైన, అంఘ్రిణా = పాదముచే, పక్షితేః = తెక్కలమూల యొక్క, అధిమధ్యోర్ధ్వగజంఘం: అధిమధ్య = మధ్య భాగమందు ఊర్ధ్వగ = పైకిబోయిన, జంఘం = మోకాలు గల్గునట్లు గా, ద్రుతకండూయితమౌళిః: ద్రుత = శీఘ్రముగ, కండూయిత = గోకుగొనబడిన, మౌళిః = తలగలదై, ఆలయం = తననివాసస్థలమును శ్రియే = ఆశ్రయించెను,

ఏకతమేన అంఘ్రిణా, అధిమధ్యోర్ధ్వగజంఘం ఒంటికాలితో తల గోకుకొనుట మున్నగు పక్షిస్వభావములు వర్ణింపబడినది కాన స్వభావోక్త్యలంకారము.

సమాసములు :-

అధిమధ్యోర్ధ్వగజంఘమ్ :- మధ్యేఅధిమధ్యం, ఊర్ధ్వంగచ్ఛతీతి = ఊర్ధ్వగా అధిమధ్యం, ఊర్ధ్వగా అధిమధ్యోర్ధగా అధిమధ్యోర్ధ్వగా, జంఘా యస్మిన్‌కర్మణితత్‌యధాభవతితధా, అధిమధ్యోర్ధ్వగజంఘమ్-

స్థలనక్షణే :- స్థలనస్య క్షణః = స్థలనక్షణః, తస్మిన్ = స్థలనక్షణే,

ద్రుతకండూయితమౌళిః :- ద్రుతంకండూయితా = ద్రుతకండూయితా, ద్రుతకండూయితా మౌళిః యస్య సః, ద్రుంతకండూయితమౌళిః.

భావము :

ఈ హంస నలునివలన విముక్తి పొందిన క్షణమందే, ఒకపాదముచే తెక్కల మూల యొక్క మధ్యభాగము నుండి పైకి జొనిపిన మోకాలుతో తొంద రగ తలనుగోకికొనుచు తన నివాసస్థలమునకు వెళ్లినది.

శ్లో॥ స గరుద్వనడుర్గదర్గ్రిహాస్,
కటుకీటాన్ దశతః సతః క్వచిత్ ।
సునుదే తను కండు పండితః
పటుచంచూపుటకోటికుట్టనైః॥

ప. వి. సః । గరుద్వన దుర్గ దుర్గ్రిహాన్ । కటు । కీటాన్ । దశతః । సతః । క్వచిత్ । నునుదే । తనుకందు । పండితః । పటుచంచూపుట కోటికుట్టనైః ।

టీక॥ పండితః = నేర్పరియగు, సః = ఆ హంస గరుద్వన దుర్గదుర్గ్రిహాన్; గరుత్ = తెక్కలనెడి, వనదుర్గ = అరణ్యదుర్గమందు, దుర్గ్రిహాన్ = పట్టుకొనుటకు సాధ్యము గానిదియు, కటు = తీక్ష్ణముగా, దశతః = కుట్టు చున్నవియు, క్వచిత్ = ఎక్కడనో ఒక చోట. సతః = ఉన్నవియునగు కీటాన్ = పురుగులను. పటుచంచూపుటకోటికుట్టనైః = దృఢమైన, చంచూపుట = ముక్కుయొక్క, కోటి = కొనయొక్క కుట్టనైః = దెబ్బలచే, తను కందు (యథాతథా); తను = స్వల్పమయిన కందు = దురదగలిగినట్లుగ నునుదే = నివారించుకొనెను.

"కీటాన్ దశతః, పటుచంచూపుటకోటినైః" అని ముక్కు కొనల దెబ్బలచే పురుగులను తినుట మున్నగు పక్షి స్వభావమును చెప్పుట వలన స్వభావోక్త్యలంకారము.

సమాసములు :

గరుద్వనదుర్గదుర్గ్రిహాన్ :- వనస్య దుర్గం = వనదుర్గం గరుత్ వీవ వన దుర్గం = గరుద్వన దుర్గమ్, దుఃఖేన గ్రహీతుం శక్యాః దుర్గ్రిహాః గరు ద్వన దుర్గే దుర్గ్రిహాః = గరుద్వన దుర్గదుర్గ్రిహాః, తాన్ = గరుద్వన దుర్గదుర్గ్రిహాన్,

పటుచంచూపుట కోటికుట్టనైః :- చంచ్వాఃపుటః = చంచూపుటః చంచూ పుటస్య కోటిః = చంచూపుటకోటిః, పట్వీ చ సా చంచూపుటకోటిశ్చ = పటుచంచూ పుటకోటిః, పటుచంచూపుట కోట్యా కుట్టనాని = పటుచంచూ పుటకోటికుట్టనాని తైః = పటుచంచూపుటకోటికుట్టనైః.

భావము :

నేర్పరియగు నా హంస తెక్కలనెడి వనదుర్గమందు దాగి పట్ట సాధ్యము కానిచో చుఱుకుగ కుట్టుచు నెక్కడనో ఒక చోట నుండిన, పురుగు లను వాడియగు తనముక్కు కొనల దెబ్బలచే వారించుచు దురద తగ్గించుకొనెను.

శ్లో॥ అయమేత్య తటాకనీడ జై
ర్లఘు పర్యవ్రియ తాథ శంకితై ఃl
ఉదడీయత వైకృతాత్కర
గ్రహ జాదస్య వికస్వరస్వరై ఃll

ప. వి. అయమ్ । ఏత్య । తటాక నీడజై ఃl లఘు।పర్యవ్రియత । అథ । శంకితై ఃl
ఉదడీయత । వైకృతాత్ । కరగ్రహజాత్ । అస్య । వికస్వరస్వరై ఃl

తీ: అయం = ఈ హంస, తటాకనీడజై ఃతటాక = కొలనియొక్క నీడజై ఃపక్షులతో, లఘు = శీఘ్రముగ ఏత్య = వచ్చి పర్యవ్రియత = చుట్టబడినది, అథ = చుట్టబడిన తర్వాత అస్య = ఈ హంసకు, కరగ్రహజాత్ = నలుని హస్తముచే పట్టుకొనుట వలన గల్గిన, వైకృతాత్ = పెక్కులు నలుగుట మున్నగు వికారము వలన, శంకితై ఃభయము నొందినవై వికస్వరస్వరై ఃపెద్ద ఎలుగులతో ఉదడీయత = పైకెగురుట (సంభవించినది)

ఇచ్చట నలుని వలన విమోచనము బొందిన హంసను "లఘు పర్యవ్రియత" ఉదడీయత' యని, సోదర పక్షులు చుట్టుమూగినవి, భయముతో మింటి కెగసినవి" యని పక్షి స్వభావములను జిత్రించుట వలన స్వభావోక్తి.

సమాసములు :

తటాకనీడజై ఃతటాక నీడే జాయంత ఇతి = నీడజాఃతటాకస్య నీడజాఃతటాకనీడజాఃతైఃతటాకనీడజైఃl

కరగ్రహజాత్ కరాభ్యాం గ్రహఃకరగ్రహఃకరగ్రహాత్ జాయత ఇతి = కరగ్రహజం, తస్మాత్ కరగ్రహజాత్.

వికస్వరస్వరై ఃవికస్వరాశ్చతే స్వరాశ్చ = వికస్వరస్వరాఃతైఃవికస్వరస్వరై ఃl

భావము :

ఈ హంసను తటాకమండలి యితర హంసలు వెంటనే చుట్టుముట్టినవి. చుట్టుముట్టిన పిదప దీని శరీరము నలుని చేత నలుగుట వలన గల్గిన మార్పును జూచి యవి బిగ్గరగ కూయుచూ మింటికెగిసి పోయినవి.

శ్లో॥ దధతో బహుశైవలక్ష్మతాం
ధృతరుద్రాక్షమధువ్రతం ఖగః।
న నలస్య యయౌ కరం పున
స్సరసః కోకనదభ్రమాదివ॥ ౬

ప. వి. దధతః । బహుశైవలక్ష్మతాం । ధృతరుద్రాక్షమధువ్రతం । ఖగః । సః । నళస్య । యయౌ । కరం । పునః । సరసః । కోకనదభ్రమాత్ । ఇవ ।

టీక॥ అథ = పిదప సః = ఆ ఖగః = పక్షి, అనగా హంస, బహుశైవలక్ష్మతాం, బహు = అధికమైన శైవల = నాచుతో గూడిన క్ష్మతాం = భూమిని గల్గియుండుటను దధతః = ధరించుచున్న సరసః = తటాకమునుండి బహుశైవ లక్ష్మతాం: బహు = పెక్కైన శైవ = శివభక్తుని యొక్క లక్ష్మతాం = చిహ్నములు గల్గియుండుటను, దధతః = ధరించుచున్న నలస్య = నలునియొక్క ధృత రుద్రాక్ష మధువ్రతమ్: ధృత = ధరింపబడిన. రుద్రాక్షమధువ్రతమ్ = తుమ్మెదలవంటి రుద్రాక్షలు గల కరం = హస్తమును, కోకనదభ్రమాదివ: కోకనద = చెంగలువలనెడి భ్రమాదివ = భ్రమపలననో యనునట్లు, పునః = మరల, యయౌ = పొందెను.

"బహుశైవ లక్ష్మతాం" అని నాచుతో కూడిన భూమిని గల్గియుండుట. శివభక్త లక్షణములు గల్గియుండుట యను రెండర్థములను బట్టి శబ్దశ్లేష.

"రుద్రాక్షమధువ్రతమ్" అని రుద్రాక్షలను తుమ్మెదలవలె జెప్పుట వలన, ఉపమాలంకారము.

"కోకనదభ్రమాదివ" యని నలుని హస్తమును చెంగలువయను భ్రమతో యనుసట్లు భ్రాంతిమదుత్ప్రేక్షాలంకారము.

ఇచ్చట శబ్దశ్లేషతో నుపమాలంకార మను ప్రాణితము. ఆ యుపమాలంకారముతో బైయుత్ప్రేక్ష సాపేక్షము. ఈ యలంకారముల కన్నింటికి నిట సంకరము.

సమాసములు :

బహుశైవలక్ష్మతామ్ :- బహవః శైవలాః యస్యాం సా, బహుశైవలా బహుశైవలా క్ష్మా యస్మిన్ తత్ = బహుశైవలక్ష్మం, బహుశైవలక్ష్మస్య భావః, బహుశైవలక్ష్మతా, తాం, బహుశైవలక్ష్మతామ్

శివస్య ఇమాని శైవాని, శైవాని చ తాని లక్ష్మాణి చ శైవలక్ష్మాణి, బహూని శైవలక్ష్మాణి యస్యసః = బహుశైవలక్ష్మా బహుశైవలక్ష్మణః భావ: = బహుశైవలక్ష్మతా, తాం, బహుశైపలక్ష్మతామ్,

ధృతరుద్రాక్షమధువ్రతమ్ :- రుద్రాక్షాణి మధువ్రతా ఇవ = రుద్రాక్ష మధువ్రతాః, ధృతాః రుద్రాక్షమధువ్రతా: యేన సః, ధృతరుద్రాక్ష మధు వ్రతః, తం-ధృతరుద్రాక్ష మధువ్రతమ్.

కోకనదభ్రమాత్ :- కోకనదస్య భ్రమః = కోకనదభ్రమః = తస్మాత్ = కోకనదభ్రమాత్.

భావము :

ఆ హంస, నలునివద్ద విముక్తిబొంది యథాప్రకారము తటాకము చేరి నది. తర్వాత నధికముగ నాచుఁబట్టిన యడుగు భాగముగల యా తటాకము నుండి, పెక్కు శివభక్త లక్షణములు ధరించిన, తుమ్మెదలవంటి రుద్రాక్షములు గల యా నలుని హస్తమును చెంగలువ యను భ్రమతో మరలఁ బొందినది. తటాకమున, బహుశైవ లక్ష్మత (నాచుతోఁగూడిన భూమి) యున్నట్లు నలుని యందును బహుశైవలక్ష్మత (పెక్కు శివభక్త లక్షణములు గల్గియుండుట) కలదు. అతనిచేత తుమ్మెదలవంటి రుద్రాక్షము లుండి యది చెంగలువవలె గానవచ్చుచుండినది. అందువలన హంస తటాక ధర్మములనే దాల్చిన నలుని హస్తమునఁ బొందెను.

శ్లో॥ పతగశ్చిరకాలలాలనా
దతి విస్రంభమవాపితో ను కిమ్।
అతులం విదధే కుతూహలం
భుజమేతస్య భజన్ మహీభుజ॥

వ. వి పతగః। చిరకాల లాలనాత్ । అతివిస్రభంమ్ । ఆవాపితః। ను। కిమ్ ।అతు లం। విదధే । కుతూహలం। భుజమ్ । ఏతస్య । భజన్ । మహీభుజః ।

టీ॥ పతగః = హంస చిరకాలలాలనాత్; చిరకాల = చాలకాలము లాలనాత్ లాలించుట వలన, అతివిస్రంభం = మిక్కిలి విశ్వాసమును, ఆవాపితోను కిమ్ = పొందింపఁబడినదాయేమి, (కించ = మఱియు) ఏతస్య = ఈ, మహీభుజః = రాజుయొక్క భుజం = భుజమును భజన్ = పొందుచు, అతులం = సాటిలేని కుతూహలం = కౌతుకమును విదధే = చేసినది.

''విస్రంభమవాపితోను'' అని విశ్వాసమును బొందింపఁబడిన దాయేమియని చెప్పుట వలన నుత్ప్రేక్షాలంకారము. చిరకాల లాలనాత్ అని కాల, లాల శబ్దములలోని లకారములకు, అతులం-కుతూహలం అని. లల-వర్ణములకును: భుజం భజన్, మహీభుజః. భకార జకారములకును ఆవృత్తియుండుటవలన వృత్త్యనుప్రాసము - ఈయుత్ప్రేక్ష-వృత్త్యనుప్రాసముల కీట సంసృష్టి.

సమాసములు :

చిరకాలలాలనాత్ :- చిరకాలం లాలనం = చిరకాల లాలనం, తస్మాత్ = చిరకాలలాలనాత్-

అతివిస్రంభం :- అత్యంతం విస్రంభః = అతివిస్రంభః తం అతి విస్రంభమ్.

అతులం :- అవిద్యమానా తులా యస్య సః = అతులః = తం, అతులమ్.

భావము :

ఈ హంసను నలమహారాజు చాలకాలము చేత నుంచుకొని తడవి తడవి లాలించుట వలన నిదియాతనియందు మిక్కిలి విశ్వాసమును బొందిన వాయేమి లేని యెడల తాను గానెట్లతని చేతిలోనికిఁ బోగలదు. ఈ నలమహారాజు భుజమునుఁ బొంది సాటిలేని కుతూహలము నిది కన్పఱచినది.

శ్లో॥ నృపమాన సమిష్ట మానస
స్సనిమిజ్జత్కుతు కామృతోర్మిషు।
అవలంబిత కర్ణ శష్కులీ
కలశీకం రచయన్నవోచత॥

ప. వి నృపమానసమ్ । ఇష్టమానసః । సః । నిమజ్జత్ । కుతుకామృతోర్మిషు।
అవలంబితకర్ణ శష్కులీకలశీకం । రచయన్ । ఆవోచత ।

టీక॥ ఇష్టమానసః, ఇష్ట = ప్రియమైన, మానసః = మానససరస్సుగల, సః = ఆ రాజహంస, కుతుకామృతోర్మిషు; కుతుక = సంతోషమనెడి, అమృతో ర్మిషు = అమృతపు తరంగములయందు; నిమజ్జత్ = మునిగిన, నృప మానసం = నలుని చిత్తమును, అవలంబిత కర్ణశష్కులీ కలశీకం: అవలంబిత = పట్టుకొనబడిన, కర్ణశష్కులీ = చక్కిలముల వంటి చెవుల నెడి కలశీకం = కుండలు గలదిగ రచయన్ = చేయుచు, ఆవో చత = పలికెను.

కుతుకామృతోర్మిషు అని హర్షమును అమృతముతో రూపించుటవలన రూపకము.

"అవలంబితకర్ణశష్కులీకలశీకం।" అని కర్ణములను చక్కిలములతో పోల్చుటవలన ఉపమ, కర్ణశష్కులిని కలశముతో రూపించుటవలన రూపకము-ఇట్లు ఉపమారూపకములకిందు సంసృష్టి-

సమాసములు :

నృపమానసమ్ :- నృపస్య మానసమ్ నృపమానసమ్, తత్ = నృప మానసమ్.

ఇష్టమానసః :- ఇష్టం మానసం యస్య సః = ఇష్టమానసః

కుతుకామృతోర్మిషు :- కుతుకమేవ అమృతం, కుతుకామృతం, కుతుకా మృతస్య ఊర్మయః, తాః, కుతుకామృతోర్మిషు-

అవలంబిత కర్ణశష్కులీకశీలకం :- కర్ణౌ శష్కుల్యావివ = కర్ణ శష్కుల్యా, కర్ణశష్కుల్యావేవ కలశౌ = అవలంబితే, కర్ణశష్కులీ కలశౌ, యేన తత్ = అవలంబిత కర్ణశష్కులీకలశీకమ్-

భావము :

మానససరోవరము నందిచ్చగల్గిన యారాజహంస సంతోషామృత తరంగములయందు ముని గిపోయిన నలునిమనస్సును, చక్కలమువలె గుండ్రములైన కర్ణములను కలశములచే నిలబెట్టి యనగా నతనిని సావధానచిత్తునిగావించి చెప్పదొడగెను. నీటమునుగు మనిషి జలప్రవాహమున మునుగక దానిని దాటుటకు కుండలను పయోగించును. అవ్విధముగనే యిందును, సంతోషసాగరమున మునిగెడి నలుని మనస్సు కర్ణములనెడి కలశములను బట్టుకొనినది. అనగా కర్ణములను కలశములుగా మనస్సు చేసికొనిన దనుటకు, మనస్సు ఇతరములగు నింద్రియములను వదలి శ్రవణేంద్రియమందే, లగ్నమై, హంసచెప్పినట్టి విషయమును చెవియొగ్గి వినుటకు సంసిద్ధమయినదని యాశయము.

శ్లో॥ మృగయా నవిగీయతే నృపై
రపి ధర్మాగమమర్మపారగైః।
స్మరసుందర! మాం యదత్యజ
స్తవధర్మస్సదయోదయోజ్జ్వలః॥ ౯

ప. వి. మృగయా। న। విగీయతే। నృపైః। ఆపి। ధర్మాగమమర్మపారగైః। స్మరసుందర, మాం। యత్। అత్యజః। తవ। ధర్మః। సః। దయోదయోజ్జ్వలః।

టీక॥ ధర్మాగమమర్మపారగైరపి, ధర్మాగమ = ధర్మశాస్త్రములయందలి, మర్మ = రహస్యములయొక్క, పారగైరపి = ఆపలిగట్టును, బొందిన వారునైన నృపైః = రాజులచే, మృగయా = వేట, న విగీయతే = నిందింపబడుటలేదు. (తథాపి = అయినను) హే స్మరసుందరః = ఓ మన్మథునివలె సుందరుడవైన నలమహారాజా! మాం = నన్ను అత్యజ ఇతియత్ = విడిచితివనునదియేదిగలదో, సః = ఆ త్యాగము తవ = నీయొక్క దయోదయోజ్జ్వలః, దయోదయ = దయయుదయించుటవలన, ఉజ్జ్వలః = నిర్మలమైన, ధర్మః = ధర్మము.

సమాసములు :

ధర్మాగమర్మపారగైః :- ధర్మస్య ఆగమాః, ధర్మాగమాః ధర్మాగమానాం మర్మాణి. ధర్మాగమమర్మాణి. ధర్మాగమమర్మసు పారగాః ధర్మాగమమర్మపారగాః, తైః, ధర్మాగమమర్మపారగైః.

స్మరసుందర :- స్మర ఇవ సుందరః, స్మరసుందరః తస్య సంబుద్ధిః = హేస్మరసుందర !

దయోదయోజ్జ్వలః :- దయాయా = ఉదయః. దయోదయః, దయోదయేన ఉజ్జ్వలః = దయోదయోజ్జ్వలః.

భావము :

ధర్మశాస్త్రరహస్యవేత్తలగు రాజులు సైతము వేటను నిందించలేదు. కావున సుక్షత్రియుడవగు నీకు వేట ధర్మము. కాన నీవు నన్నుపట్టుట నీవు చేయవలసిన నీ ధర్మమగు వేటయగుచున్నది. కావున నీవు నీ ధర్మమును జేయబూనితివి. అందువలన నిందింపనవసరము లేదు గదా. కాని, మన్మథునివలె సుందర దేహుడవగు నీ దర్శనము చేతనే నీ ధర్మ హృదయము గోచరించుచున్నది. నీవు నన్ను పట్టుకొనియు మరల నన్ను విడచుటయనునది నీ కృపామహిమచే నిర్మలమైన ధర్మము కాన నిట్టి ధర్మపరుడవగు నిన్ను మరలఁ బొందుట కుత్సాహముగల్గినది. ఇట్టి ధర్మమూర్తివైన నీవు ఆకారముతోడనే సుందరుఁడవుగాదు మఱే మన, ధర్మముతోఁడను సుందరుఁడవు.

శ్లో॥ అబలస్వకులాశినో రుషాన్
నిజనీడ ద్రుమపీడినః ఖగాన్।
అనవద్యతృణాదినోమృగా
న్మృగయాఽఘాయ న భూభృతాంఘ్నతాం॥ ౧౦

ప. వి అబలస్వకులాశినః । రుషాన్ । నిజనీడ ద్రుమపీడినః । ఖగాన్ । అనవద్యతృణాదినః । మృగాన్ । మృగయా । అఘాయ । న । భూభృతాం । ఘ్నతాం।

టీక॥ అబల = దుర్బలమై స్వకుల = తనకులమునందుఁ బుట్టిన వానిని, ఘాతినఃచంపుచున్న ఝషాన్ = చేపలను నిజపీడ ద్రుమపీడినఃనిజ తమదై న నీడ = గూండ్లకు ఆశ్రయమై ద్రుమ = వృక్షములను, పీడినఃతెట్టవేయుట పండ్లను తినుటమున్నగు వానితో పీడించుచున్న ఖగాన్ = పక్షులను, అనవద్యతృణాదినఃఅనవద్య = నిరపరాధములగు తృణ = గడ్డిపోచలను, అదినఃతినుచున్న మృగాన్ = మృగములను• ఘ్నతాం = చంపుచున్న భూభృతాం = రాజులకు మృగయా = వేట అఘాయ = పాపము కొఱకు న = కాదు.

సమాసములు :

అబలస్వకులాశినఃఅవిద్యమానం బలం యస్య తత్-అబలం, స్వస్య కులం = స్వకులం, అబలం చ తత్ స్వకులం చ = అబలస్వకులం. అబల స్వకులమశ్నంతీతి = అబలస్వకులాశినఃతాన్, అబలస్వకులాశినఃనిజనీడద్రుమ పీడినఃనిజానిచ తాని నీడాని చ = నిజనీ డాని. నీడా నాం ద్రుమాఃనిజనీడద్రుమాఃనిజనీడద్రుమం పీడయంతీతి = నిజనీడ ద్రుమపీడినఃతాన్ నిజనీడద్రుమపీడినఃఅనవద్యతృణాదినఃన విద్యతే అవద్యం యేషాం తాని = అనవద్యాని, అనవద్యాని చ తాని తృణానిచ = అనవద్యతృణాని అనవద్యతృణాన్యదం తీతి = అనవద్యతృణాదినఃతాన్అనవద్యతృణాదినఃభావము :-

బలహీనమైన తనకులమును తినుచున్న చేపలను, తమ గూండ్ల చెట్లను తెట్టలు వేయుట మున్నగు పనులతో మలిన పఱచు పక్షులను, నిరపరాధములైన గడ్డి పోచలనుఁ దిని హింసించెడి మృగములను చంపుచున్నటువంటి రాజులకు వేట పాపముగాదు. కావ నేను గూడ నట్టి పక్షి జాతికిఁ జెందితినిగాన, నన్ను నీవు పట్టుకొనుట యధర్మము గాదు క్షత్రియ ధర్మమునే నీవు పాటించితివి. పైగా నెన్ను చంపక వదలి పెట్టి నీ దయార్ద్ర హృదయమునుఁ బ్రకటించితివి.

శ్లో॥ యదవాదిషమప్రియం తవ ।
ప్రియమాధాయ ననుత్సరస్మి తత్ ।
కృతమాతప సంజ్వరం తరో
రభివర్ష్యాఽమృతమంశు మానివ ॥ ౧౧

ప. వి యత్ । అవాదిషమ్ । అప్రియం।తవ । ప్రియమ్ । ఆధాయ । ననుత్సఃI అస్మి । తత్।కృతమ్। ఆతపసంజ్వరం। తరోఃI అభివర్ష్య। అమృతమ్। అంశుమాన్ । ఇవ ।

టీ॥ తవ = నీకు యత్ = ఏ అప్రియం = అనిష్టమును అవాదిషమ్ = పలికితినో, ప్రియమ్ = ఇష్టమయిన విషయమును, ఆధాయ = చేసి తత్ = ఆ అనిష్టమును తరోఃI = వృక్షమునకు, కృతం = చేయ(బడిన, ఆతపసంజ్వరం = ఎండవేడిమిని. అమృతం = జలమును, అభివర్ష్య = వర్షించి అంశుమానివ = సూర్య(డువలె ననుత్సఃI = పో(గొట్ట(గోరిన వాడనుగ, అస్మి అగుచున్నాను.

సమాసములు :-

ననుత్సఃI :- నోత్తమిచ్ఛఃI = ననుత్సఃI-

ఆతపసంజ్వరఃI :- ఆతపస్య సంజ్వరఃI, ఆతపసంజ్వరఃI = తం ఆతపసంజ్వరమ్-

అంశుమాన్ :- అంశవఃI అస్య సంతీతి = అంశుమాన్

భావము :

ఓ రాజా ! నీవు నన్ను(బట్టినపుడు తొందర(బడి నీ విషయమున కఠిన ముగ మా·ట్లాడి నీకప్రియముగావి చితిని. సూర్యుడు చెట్టును తన యెండచే కాల్చి తర్వాత వర్షమను నమృతముతో(జల్ల(బఱచి దానికి మేలు జేయునట్లు నేనును నీకు ప్రియమైన కార్యము గావించి, తొలుతనే(జేసిన యపచారమును(దొలగించుకొన(గోరుచున్నాను.

శ్లో॥ ఉపనమ్రమయాచితం హితం
పరిహర్తుం న తవాపి సాంప్రతం।
కరకల్పజనాంతరాద్విధే
ర్ముచితః ప్రాపి సః హి ప్రతిగ్రహః॥ ౧౭

ప. వి. ఉపనమ్రమ్ । అయాచితం । హితం । పరిహర్తుం । న । తవ । అపి । సాంప్రతమ్ । కరకల్పజనాంతరాత్ । విధేః । ఋచితః । ప్రాపి । సః । హి । ప్రతిగ్రహః.

టీక॥ అయాచితం = యాచింపఁబడనిదై ఉపనమ్రం = తనయంతట లభించిన, హితం = ఇహపరలోకముల కుపకరించువట్టి విషయము. తవాఒపి = నీకును పరిహర్తుం = వలదని చెప్పుటకు న సాంప్రతం = యుక్తము గాదు. హి = ఏలయనగా, సః = ఆ ప్రతిగ్రహః = గ్రహింపఁబడు వస్తువు కరకల్పజనాంతరాత్ = కరకల్ప = హస్తమునకు బదులుగా నేర్పడిన జనాంతరాత్ = మఱియొకవ్యక్తిగల, ఋచితః = పవిత్రమైన విధేః = దైవమువలన ప్రాపి = పొందఁబడినది,

సమాసములు :

అయాచితమ్: నయాచితమ్ = అయాచితమ్, తత్ = అయాచితమ్.

కరకల్పజనాంతరాత్: కరేణ ఈషత్సదృశం = కరకల్పం, అన్యఃజనః జనాంతరం = కరకల్పం చ తత్జనాంతరంచ = కరకల్పజనాంతరం, తస్మాత్ = కరకల్పజనాంతరాత్.

భావము :

ఓ రాజా! యాచింపక తనంతట తానుగ నుపలబ్ధమైనదై, ఇహపర లోకములలో నుపకరించునట్టి వస్తువును, వలదని పరిహరించుట నీకును యుక్తముగాదు. ఏల యనగా- ఆగ్రహింపఁబడు వస్తువు తనకు హస్తముగ మనుష్యులను నాపుకార్థము నియమించుకొనిన పవిత్రమగు దైవమునుండియే లభించుచున్నది. కాన దైవమే దాత. నేను కేవలము ఆ దైవమునకుసాధనము. కావున నీకు ఆ ధములను యాచించుటవలని లోపములేదు.

శ్లో॥ పతగేన మయా జగత్పతే
రుపకృత్యై తవ కిం ప్రభూయతే।
ఇతి వేద్మి న తుత్యజంతి మాం
తదపి ప్రత్యుపకర్తుమార్తయః॥ ౧౩

వ। వి। పతగేన। మయా। జగత్పతేః। ఉపకృత్యై। తవ। కిం। ప్రభూయతే।
ఇతి। వేద్మి। న। తు। త్యజంతి। మా। తత్। అపి। ప్రత్యుపకర్తుమ్।
ఆర్తయః.

టీక॥ పతగేన = పక్షిమాత్రమైన, మయా = నాచే, జగత్పతేః = సార్వభౌముడవైన, తవ = నీయొక్క, ఉపకృత్యై = ఉపకారముకొఱకు, ప్రభూయతే కిం = శక్యమగునా ఏమి? ఇతి = అని, వేద్మి = తెలిసికొనుచున్నాను, తదపి = అయినను, ఆర్తయః = (నీవు తొలగించిన) నా బాధలు, మాం = నన్ను, ప్రత్యుపకర్తుం = ప్రత్యుపకారము చేయుటకు, న త్యజంతి = విడుచుటలేదు.

సమాసములు :

జగత్పతేః : జగతాం, పతిః = జగత్పతిః = తస్య జగత్పతేః,

భావము :

పక్షిమాత్రమైన నేను సార్వభౌముడవైన నీకేమి యుపకారము జేయగలనను సంగతి నాకును దెలియును. కాని, నీవు దయతో నా బాధలను దొలగించితివి అవి యిప్పు డేవిధముగనై నను నీకు ప్రత్యుపకారము గావించి కృతజ్ఞతను వెల్లడించుటకు నను పురికొల్పుచున్నవి. కాన, పక్షియైన నేను, మహోపకారము గావించిన నీకు మహోపకారము గావించగలను.

శ్లో॥ అచిరాదుపకర్తురాచరే
దథవాత్మోపయికీము పక్రియామ్।
పృథురిత్థమథాణురస్తు సా
నవిశేషే విదుషా మిహాగ్రహః॥ ౧౪

ప॥ వి॥ అచిరాత్ । ఉపకర్తుః । ఆచరేత్ । అథవా । ఆత్మోపయికీమ్ । ఉపక్రి
యాం । పృథుః । ఇత్థమ్ । అథ । అణుః । అస్తు । సా । న । విశేషే ।
విదుషామ్ । ఇహ । గ్రహః ।

టీక॥ అథవా = లేదా, ఉపకర్తుః = ఉపకారముచేయువానికి, అచిరాత్ =
శీఘ్రముగా, ఆత్మోపయికీం = ఆత్మ = తనసంబంధముగల, ఔపయికీం
= ఉపాయసాధ్యమైన, ఉపక్రియాం = ఉపకారము. ఆచరేత్ = ఆచ
రింపవలయును, ఇత్థం = ఇట్లు ఆచరించుపక్షమున, సా = ఉపకారము.
పృథుః = పెద్దదిగాని, అణుః = స్వల్పముగాని, అస్తు = కానిమ్ము.
విదుషాం = వివేకవంతులకు, ఇహ = ఈ, విశేషే = కొద్ది గొప్ప
యను భేదమందు గ్రహః = పట్టుదల, న = లేదు.

సమాసములు:

ఆత్మోపయికీ: ఉపాయ ఏవ = ఔపయికః, ఆత్మన ఔపయికః, ఆత్మోప
యికః. ఆత్మోపయికాత్, ఆగతా = ఆత్మోపయికీ, తాం = ఆత్మోప
యికీం.

భావము :

ఓ రాజా! ఉపకారము చేసినవానికి, తనకు సాధ్యమైన ప్రత్యుపకారమును,
దాను వెంటనే చేయవలయును. ఆ యుపకారము కొంచమైనను, గొప్పదైనను
సరియే. దాని కొద్దిగొప్పలవిషయమున విద్వాంసులకు పట్టుదల యెప్పటికిని
యుండదు.

శ్లో॥ భవితా న విచారచారుచే
త్తదపి శ్రవ్యమిదం మదీరితమ్।
ఖగవాగియమిత్యతోఽపి కిం,
న ముదం దాస్యతి కీరగీరివ॥ ౧౫

ప॥ వి॥ భవితా । న । విచారచారు । చేత్ । తత్ । అపి । శ్రవ్యమ్ । ఇదం ।
మదీరితం । ఖగవాక్ । ఇయమ్ । ఇతి । అతః । అపి । కిం । న ।
ముదం । దాస్యతి । కీరగీః । ఇవ ।

టీక॥ ఇదం = ఇప్పుడు నేను చెప్పగల, మదీరితం = నామాట, విచారచారు: విచార = విమర్శయందు. చారు = రమ్యమయినదిగ. న భవితా చేత్ = కానియెడల, తదపి = అట్లయినను, శ్రవ్యమ్ = వినఁదగినది. ఇయం = ఇది. ఖగవాక్ = పక్షిమాట, ఇత్యతోఽపి = ఈ కారణమువలనను, కీరగీరివ = చిలుకపలుకులువలె, ముదం = సంతోషమును, న దాస్యతి కిమ్ ఈయఁజాలదా ?

సమాసములు :

విచారచారు: విచారే చారు = విచారచారు.

మదీరితమ్: మమ ఈరితమ్ = మదీరితమ్.

ఖగవాక్: ఖగస్య వాక్ = ఖగవాక్.

కీరగీః : కీరస్య గీః = కీరగీః

భావము :

ఓ రాజా! నాపలుకులు, విమర్శించినపుడు రమ్యములు గాకపోయినను తప్పక వినఁదగినవి. ఏలయనగా చిలుకపలుకులవలె పక్షివచనములు వినుట కింపుగ నుండగలవు. కాన నెట్టిప్రయోజనము లేకపోయినను వినోదముకొఱ కైనను వినవచ్చును.

శ్లో॥ స జయత్యరిసార్థసార్థకీ
కృతనామా కిల భీమభూపతిః ।
యమవాప్య విదర్భభూః ప్రభుం
హసతి ద్యామపి శక్రభర్తృకామ్॥ ౧౬

అ॥ వి॥ సః। జయతి । అరిసార్థసార్థకీకృతనామా । కిల । భీమభూపతిః । యమ్ । అవాప్య । విదర్భభూః । ప్రభుం । హసతి । ద్యామ్ । అపి । శక్రభర్తృకామ్ ।

టీక॥ అరిసార్థసార్థకీకృతనామా; అరిసార్థ = శత్రుసమూహమందు, సార్థకీకృత = అర్థవంతముగఁజేయఁబడిన, నామా = నామధేయముగల్గిన, సః = ఆ, భీమభూపతిః = భీమరాజు, జయతి కిల = సర్వాతిశాయిగ

నున్నాఁడు. విదర్భభూఃభూమి = విదర్భదేశము. యం = ఎవని, ప్రభుం = రాజుగ, ఆవాప్య = పొంది, శక్రభర్తృకాం = ఇంద్రుఁడు ప్రభువుగాగల, ద్యామపి = స్వర్గమును సైతము, హసతి = పరిహసించుచున్నది.

ఇచ్చట 'విదర్భభూఃద్యాం హసతి' యని విదర్భదేశము స్వర్గమును పరిహసించుచున్నదని స్వర్గపరిహాససంబంధము లేకపోయినను, స్వర్గపరిహాససంబంధము చెప్పినందువలన, సంబంధాతిశయోక్తి.

సమాసములు :

అరిసార్థసార్థకీకృతనామా: అరీణాం సార్థాఃభూమి = అరిసార్థాఃభూమి, అర్థేన సహ వర్తతఇతి = సార్థకం అసార్థకం సార్థకం సద్యిద్యమానం కృతం = సార్థకీకృతం అరిసార్థేషు సార్థకీకృతం నామ యస్య సఃభూమి = అరిసార్థసార్థకీకృతనామా.

భీమభూపతిః : బిభ్యత్యస్మాదితి = భీమఃభూమి, భీమ ఇతి భూపతిఃభూమి = భీమభూపతిఃభూమి

విదర్భభూఃభూమి: విదర్భాణాంభూమిఃభూమి = విదర్భభూఃభూమి

శక్రభర్తృకామ్: శక్రఃభర్తా యస్యాసా = శక్రభర్తృకా, తాం, శక్రభర్తృకామ్.

భావము :

ఓ రాజా! శత్రువులకు భయంకరుఁడగుటవలన భీముఁడనుఁ బేరుపొందిన రాజొకఁడు తక్కినరాజుల నందఱిని మించియున్నాఁడు. అతనిని రాజుగాఁ బడసిన విదర్భదేశము, ఇంద్రుని రాజుగాఁబడసిన స్వర్గమునుఁగూడఁ బరిహసించుచున్నది.

శ్లో॥ దమనాదమనాక్ర్పసేదుష
స్తనయాం తథ్యగిరస్తపోధనాత్।
వరమాప స దిష్టవిష్టప
త్రితయానన్యస దృగ్గుణోదయామ్॥ ౧౭

ప. వి. దమనాత్ । అమనాక్ । ప్రసేదుషః । తనయాం। తథ్యగిరః । తపోధనాత్।
వరమ్ : అవ । సః । దిష్టవిష్టపత్రిత యానన్యసదృగ్గుణోదయామ్ ।

టీక॥ సః = ఆ భీమభూపతిః = భీమరాజు, అమనాక్ = అధికముగ, ప్రసే దుషః = ప్రసన్నుడైన, దమనాత్ = దమనుఁడను బేరుగల, తథ్యగిరః = సత్యవచనముగల, తపోధనాత్ = ఋషినుండి, దిష్టవిష్ట పత్రిత యానన్య సదృగ్గుణోదయామ్; దిష్ట = కాలముల యొక్కయు, విష్టప = లోకముల యొక్కయు, త్రితయ = మూటిలోను, అనన్యసదృక్ = ఇత రులకు సాటిలేని, గుణోదయామ్ = గుణాతిశయముగల, తనయాం = కుమార్తెను, వరమ్ = వరముగ, ఆప = పొందెను.

సమాసములు :

తథ్యగిరః:— తథ్యా—గీఃయస్య సః = తథ్యగీః = తస్మాత్ = తథ్యగిరః.
తపోధనాత్:— తప ఏవ ధనం యస్య సః = తపోధనః తస్మాత్ తపో ధనాత్.

దిష్టవిష్టపత్రిత యానన్య సదృగ్గుణోదయామ్ :— దిష్టాని, చ, తిష్ట పాని చ = దిష్టవిష్టపాని, త్రయాణాం సమూహః = త్రితయం, దిష్టవిష్ట పానాం త్రితయం, దిష్టవిష్ట పత్రితయమ్, అన్యః సదృక్ = యస్య సః = అన్యసదృగ్, అన్యసదృక్ న భవతీతి = అనన్యసదృక్, గుణస్య ఉదయః = గుణోదయః, అనన్యసదృక్ గుణోదయః యస్యాస్సా అనన్యసదృగ్గుణోదయా, దిష్టవిష్టపత్రితయే, అనన్యసదృగ్గుణోదయా, తామ్, అనన్యసదృగ్గుణోదయామ్.

భావము :

ఆ భీమరాజు, తన యుపాసనచే మిక్కిలి ప్రసన్నుడైన సత్యవాక్కు గల దమనమహర్షి వలన మూడు కాలములలోను మూడులోకముల యందును, సాటిలేని గుణములు గల కుమార్తెను వరముగా బడసెను.

శ్లో॥ భువనత్రయ సుభ్రువామ సౌ
దమయంతీ కమనీయతామదమ్ ।
ఉదియాయ యతస్తనుశ్రియా
దమయంతీతి తతోఽభిధాం దధే॥ ౧౮

వ. వి. భువనత్రయ సుభ్రువామ్ । అసౌ । దమయంతీ। కమనీయతామదమ్। ఉదియాయ । యతః । తనుశ్రియా।దమయంతీ । ఇతి । తతః । అభిధాం । దధే।

టీక॥ అసౌ— ఈ ఋషిప్రసాదమున। బొంద।బడిన కుమార్తెయతః = ఎందువలన, తనుశ్రియా = తన శరీర సౌందర్యముచే భువనత్రయ సుభ్రువాం: భువనత్రయ = ముజ్జగములలోని, సుభ్రువాం = సుందరులయొక్క కమనీయతామదం = కమనీయతా = రామణీయకమువలని, మదం = గర్వమును దమయంతీ = నశింప।జేయుచు, ఉదియాయ = జన్మించినదో. తతః = అందువలననే, దమయంతీ ఇతి = దమయంతియను, అభిదాం = పేరును, దధే = దాల్చెను.

"కమనీయతాం దమయంతీతి" యని సౌందర్యమదమును నశింప।జేయుట వలన దమయంతియని పేరు పొందినట్లు దమయంతీ శబ్దమును నిర్వచించుట వలన, నిరుక్త్యలంకారము.

సమాసములు :

భువనత్రయ సుభ్రువామ్:— భువనానాం త్రయం, భువనత్రయమ్, శోభనే భ్రువౌ యాసాం తాః = సుభ్రువః భువనత్రయే సుభ్రువః = భువనత్రయసుభ్రువః, తాసాం, భువనత్రయసుభ్రువామ్.

దమయంతీ :— దమయతీతి = దమయంతీ.

కమనీయతామదమ్ :— కమనీయతాయాః మదః = కమనీయతామదః = తమ్, కమనీయతామదమ్.

తనుశ్రియా :— తనోః శ్రీః = తనుశ్రీః = తయా తనుశ్రియా.

భావము :

దమనఋషి ప్రసాదమున లబ్ధమయిన, ఈ దమయంతి, ముజ్జగములలోని సౌందర్యవతుల సౌందర్యగర్వమును తన సౌందర్యముచే నశింప।జేయుట వలన, దమయంతి యను పేరు వడసినది.

శ్లో॥ శ్రియమేవ పరం ధరాధిపా
గుణసింధోరుదితామవేహి తామ్।
వ్యవధావపి వా విధోః కళాం
మృదచూడానిలయాం న వేద కః॥

ప. వి. శ్రియమ్ । ఏవ । పరం । ధరాధిపాత్ । గుణసింధోః । ఉదితామ్ । అవేహి తామ్ । వ్యవధౌ । అపి । వా । విధోః । కళాం । మృదచూడానిలయాం । న । వేద । కః ।

టీక॥ హే నృప = ఓరాజా తాం = ఆ దమయంతిని గుణసింధోః = గుణసముద్రుడైన ధరాధిపాత్ = భూమికిఁబ్రభువైన భీమన్నృపతినుండి, ఉదితాం = పుట్టిన శ్రియమేవ = సాక్షాల్లక్ష్మినిగా, పరం = నిశ్చయముగ అవేహి = తెలిసికొనుము. వ్యవధావపి = చంద్రునికి తన కళతో దూరమున్నను, మృదచూడానిలయాం, మృద = శివునియొక్క చూడా = = శిఖయే నిలయాం = నివాసస్థలముగ గల్గిన విధోః = చంద్రుని కళను కోవా = ఎవ్వఁడు న వేద = తెలిసికొనుటలేదు.

శివుని శిరమందలి కళ చంద్ర సంబంధము లేక పోయినను చంద్రకళయైనట్లు, భీమభవన మందు జన్మించి సముద్ర సంబంధము లేనిదైనను దమయంతి లక్ష్మియే యని యిచ్చట సౌందర్యాతిశయోక్తి.

ఇచ్చట లక్ష్మికిని కళకును, రెండు వాక్యములలో రాజును శివునిఁ బేర్కొని వానిని బింబ ప్రతిబింబ భావముచే సామాన్య ధర్మముగ నిర్దేశించుట వలన దృష్టాంతాలంకారము.

సమాసములు ;

ధరాధిపాత్ :- ధరాయాః అధిపః = ధరాధిపః = తస్మాత్ = ధరాధిపాత్

గుణసింధోః :- గుణానాం సింధుః = గుణసింధుః = తస్మాత్ = గుణసింధోః,

మృదచూడానిలయాం :- మృదస్య - చూడా = మృదచూడా మృద చూడైవ నిలయః యస్యాస్సా = మృదచూడానిలయా = తాం = మృద చూడానిలయాం.

భావము :

ఓరాజా! గుణసముద్రుడైన ఆ భీమప్రభువు నుండి జన్మించిన లక్ష్మి విగా నా దమయంతిని తెలిసికొనుము. చంద్రుని సంబంధము లేక శివుని జటా జూటము నలంకరించిన కళను చంద్రకళయని యెవరు తెలుసుకొనరు ! అట్లే సముద్ర సంబంధము లేక భీమన్నపతి గృహమునందీమె జన్మించినను. నీమె విజముగా లక్ష్మియే యని భావింపవలయును.

శ్లో॥ చికురప్రకరాజయంతి తే
విదుషీ మూర్ధని సా బిభర్తి యాన్ ।
పశునాఽప్య పురస్కృతేనత
త్తులనామిచ్ఛతు చామరేణ కః॥ ౨౦

వ. వి. చికురప్రకరాః । జయంతి । తే । విదుషీ మూర్ధని । సా । బిభర్తి ।యాన్। పశునా । అపి । అపురస్కృతేన । తత్తులనామ్ । ఇచ్ఛతు। చామరేణ । కః।

టీక॥ తే = ఆ చికురప్రకరాః = నెరుల మొత్తములు జయంతి = జయించు చున్నవి, అన్నింటిని మించియున్నవని యర్థము యా = ఏనెరులను, విదుషీ = విశేషజ్ఞురాలైన సా = ఆదమయంతి మూర్ధని = తలపై బిభర్తి = తాల్చుచున్నదో (అతఏవ = కావుననే) పశునాపి = తిర్యగ్జంతువైన చమరీమృగముచేతను, అపురస్కృతేన = ముందుంచు కొనబడని, (ఆదరింపబడని) చామరేణ = చమరీ మృగముయొక్క తోకతో, తత్తులనాం; తత్ = ఆ నెరులయొక్క తులనాం = సామ్యమును, కః = ఎవ్వడు ఇచ్ఛతు = కోరును.

ఇచ్చట 'అపురస్కృతేన' యని పురస్కరించుకొనబడక పోవుట యను పదార్థము, సామ్యమును నిషేధించుటకు హేతువుగ జెప్పబడుట వలన నిట పదార్థహేతుకమగు కావ్యలింగాలంకారము.

సమాసములు :

చికుర ప్రకరాః :- చికురాణాం ప్రకరాః = చికుర ప్రకరాః

అపురస్కృతేన :- న పురస్కృతః = అపురస్కృతః = తేన = అపుర స్కృతేన.

తత్తులనామ్ :- తేషాం తులనా = తత్తులనా = తాం = తత్తులనామ్.

భావము :

విదుషీమణియగు దమయంతి తలపైని నెరులు సర్వవిధములుగను విజయమునంది యన్నింటి నతిశయించి యున్నవి. పశువైన చమరీ మృగము గూడ ముందుంచుకొనక నిర్లక్ష్యముగావించిన దాని తోకతో, నా దమయంతి నెరులకు సామ్యమెవ్వఁడును గోరఁడు.

శ్లో॥ స్వదృశోర్జనయంతి సాన్త్వనాం
ఖురకండూయనకైతవాన్మృగాః।
జితయోరుదయత్ర్పమీలయో
స్తదఖర్వేక్షణశోభయా భయాత్॥ ౨౧

ప. వి. స్వదృశోః। జనయంతి। సాన్త్వనాం। ఖురకండూయనకైతవాత్। మృగాః। జితయోః। ఉదయత్ర్పమీలయోః। తదఖర్వేక్షణ శోభయా। భయాత్।

టీక॥ మృగాః = జింకలు, తదఖర్వేక్షణ శోభయా: తత్ = ఆ దమయంతి యొక్క అఖర్వ = పొడవైన, ఈక్షణ = నేత్రములయొక్క శోభయా = సౌందర్యముచే, జితయోః = జయింపఁబడినవై (అతఏవ = ఇందువలననే) భయాత్ = భయమువలన, ఉదయత్ప్రమీలయోః: ఉదయాత్ = సంభవించిన ప్రమీలయోః = కనుమోడ్పుఁ గల్గిన, స్వదృశోః = తన నేత్రములకు, ఖురకండూయన కైతవాత్: ఖుర = గిట్టలచే కండూయన = గోకుటయొక్క కైతవాత్ = నెపము వలన, సాంత్వనాం = ఓదార్పును జనయంతి = కల్గించుచున్నవి.

ఇచ్చట "ఖురకండూనాయనకైతవాత్" అను కైతవశబ్దముచే కండూయనత్వమును నిషేధించి యందు సాంత్వ నాత్వము నారోపించుట వలన అపహ్నవాలంకారము.

సమాసములు :

స్వదృశోః- స్వేషాం దృశౌ, స్వదృశౌ, తయోః స్వదృశోః.

ఖురకండూయనకైతవాత్ :- ఖురైః కండూయనం = ఖురకండూయనం, ఖురకండూయనమేవ కైతవం = ఖురకండూయనకైతవమ్, తస్మాత్ ఖురకండూయనకైతవాత్.

ఉదయత్ర్పమీలయోః :, ఉదయన్-ప్రమీలః యయో స్తే = ఉదయత్ర్పమీలే, తయోః = ఉదయత్ర్పమీలయోః.

తదర్వేక్షణశోభయా :- అఖర్వే చ తే ఈక్షణే చ అఖర్వేక్షణే తయోః అఖర్వేక్షణే = తదఖర్వేక్షణే, తదఖర్వేక్షయోః శోభా = తదఖర్వేక్షణ శోభా, తయా తదఖర్వేక్షణశోభయా.

భావము :

ఆ దమయంతియొక్క విశాల నేత్రముల సౌందర్యముచే తమ నేత్రములకు ఓటమి యేర్పడుటవలన నవి మూసుకొనినవి. అట్టి తమ నేత్రములను మృగములు గిట్టతో గోకుచు నోడిపోయిన యా నేత్రములను గోకుట యను నెపముతో నోదార్చుచున్నవి. లోకమునం దోడిపోయినవారు భయముతో కనుల మూసి కొందురు వారిని తమ యాప్తజనులు, చేతులతో స్పృశించుట మున్నగు వానితో భయము దొలగించి యోదార్చుట ప్రసిద్ధి. అవ్విధముగనే మృగము లిట భయముచే మూయబడిన తమ నేత్రముల నోదార్చినవి.

శ్లో॥ అపి లోకయుగం దృశావపి
శ్రుతదృష్టా రమణీ గుణా అపి।
శ్రుతిగామితయా దమస్వసు
ర్వ్యతిభాతే సుతరాం ధరాపతే॥ 23

వ। వి। అపి । లోకయుగం । చృశౌ । అపి । శ్రుతదృష్టాః । రమణీగుణాః ।
అపి । శ్రుతిగామితయా । దమస్వసుః । వ్యతిభాతే । సుతరాం । ధరాపతే।

టీక॥ హే ధరాపతే! = ఓ నలమహారాజా, దమస్వసుః = దముని చెల్లె లైన దమయంతియొక్క, లోక యుగమపి = తల్లిదండ్రుల కుల ములు రెండును, శ్రుతిగామితయా = వేదములయందు ప్రసిద్ధమగుట చేత, సుతరాం = మిక్కిలి, వ్యతిభాతే = ఒకటినొకటి మించి ప్రకాశించు చున్నది, (తథా = అట్లు), దృశావపి = నేత్రములు రెండును, శ్రుతి గామితయా, = కర్ణములను బొందుటచేత అనగా కర్ణాంత విశ్రాంతము లగుటచేత, వ్యతిభాతే = ఒండొంటినిమించి ప్రకాశించుచున్నది, (తథా = అట్లే) శ్రుతదృష్టాః; శ్రుత = వేదములయందు బ్రసిద్ధములును, దృష్టాః = లోక ప్రసిద్ధములునగు రమణీగుణాః = కులస్త్రీ ధర్మములును, శ్రుతిగామితయా = జనశ్రుతి బొందుటవలన, సుతరాం = మిక్కిలి, వ్యతిభాతే = ఒండొంటినిమించి ప్రకాశించుచున్నవి.

ఇచ్చట లోక యుగమునకును, నేత్రములకును, రమణీ గుణము లకును 'శ్రుతిగామిత్వ' మను నేక ధర్మాన్వయముచే సామ్యము సిద్ధ మగుటవలన తుల్యయోగితా లంకారము. ఆ మూడు నిట బ్రకృతము లగుటవలన, ప్రకృత విషయమగు తుల్యయోగిత.

సమాసములు :

లోకయుగమ్:- లోకయోః యుగం = లోకయుగమ్.

శ్రుతదృష్టాః :- శ్రుతాశ్చ తే దృష్టాశ్చ = శ్రుతదృష్టాః.

రమణీగుణాః :- రమణ్యాః గుణాః = రమణీగుణాః, రమణీనాం గుణాః = రమణీగుణాః.

శ్రుతిగామితయా:- శ్రుతిం గచ్ఛతీతి = శ్రుతిగామి = శ్రుతిగామినః, భావః = శ్రుతిగామితా, తయా శ్రుతిగామితయా.

శ్రుతీ గచ్ఛత ఇతి = శ్రుతిగామినీ, శ్రుతిగామినోర్యః భావః = శ్రుతి గామితా = తయా, శ్రుతిగామితయా.

దమస్వసుః :- దమస్య స్వసా = దమస్వసా తస్యాః = దమస్వసుః.
ధరాపతే :- ధరాయాః పతిః = ధరాపతిః తస్య సంబుద్ధిః (హే)
ధరాపతే

భావము :

ఓ నలమహారాజా! ఆ దమయంతియొక్క తల్లిదండ్రుల కులములు రెండును శ్రుతిగాములు, అనగా వేదప్రసిద్ధములు. ఆమె నేత్రములు రెండును శ్రుతిగాములు. అనగాపొడవులై కర్ణాంత విశ్రాంతములు. ఆ రమణీ గుణములు గూడ శ్రుతిగాములు, అనగా ప్రసిద్ధ స్త్రీ ధర్మము లగుటవలన జనుల చెవులకు సోకినవి. ఇట్లా దమయంతియొక్క లోకయుగము, నేత్రయుగము స్త్రీ ధర్మములు మూడును శ్రుతిగాములై యొండొంటినిమించి ప్రకాశించుచున్నవి.

శ్లో॥ నలిన మ్మలినం వివృణ్వతీ
పృషతీమ స్పృశతీ తదీక్షణే।
అపి ఖంజనమం జనాంచితే
విదధాతే రుచిగర్వదుర్విధమ్॥ 33

ప। వి। నలినం । మలినం । వివృణ్వతీ । పృషతీమ్ । అస్పృశతీ । తదీక్షణే ।
అపి । ఖంజనమ్ । అంజనాంచితే । విదధాతే । రుచిగర్వ దుర్విధమ్।

టీక॥ నలినం = పద్మమును, మలినం = అసుందరముగ, వివృణ్వతీ = వ్యాఖ్యానించునవియు, పృషతీం = ఆడజింకను, అస్పృశతీ = సమానత్వము లేనందువలన ముట్టనవియు నగు, తదీక్షణే = ఆమె నేత్రములు, అంజనాంచితే, అంజన = కాటుకచే, అంచిత = అలంకరింపఁబడినవై ఖంజనం = కాటుకపిట్టను, రుచిగర్వ దుర్విధమ్; రుచిగర్వ = సౌందర్య గర్వమున, దుర్విధం = శూన్యమయినదిగ విదధాతే = చేయుచున్నవి.

ఇచ్చట నేత్రములకు పద్మాది మలినీకరణాది సంబంధము లేకపోయినను నది యున్నట్లు వర్ణించినందువలన సంబంధాతిశయోక్త్యలంకారము. ఆ సంబంధాతిశయోక్తిచే నేత్రములకు పద్మాది సామ్యము సిద్ధించుటవలన. సంబంధాతిశయోక్త్యలంకారముచే నుపమాలంకార ధ్వని.

సమాసములు :-

అస్పృశతీ:- న స్పృశతీ = అస్పృశతీ.
తదీక్షణే:- తస్యాః ఈక్షణే = తదీక్షణే.
అంజనాంచితే:- అంజనేన అంచితే = అంజనాంచితే.
రుచిగర్వదుర్విధమ్:- రుచేః గర్వః = రుచిగర్వః, రుచిగర్వే దుర్విధః = రుచిగర్వ దుర్విధః, తం = రుచిగర్వ దుర్విధమ్.

భావము :

ఆ దమయంతి కనులు, పద్మము మలినమని వ్యాఖ్యానము చేయుచున్నవి. అవి ఆడుజింక సమానముగానందువలన దూరమునుండియే పరిహరించుచున్నవి. మఱియు నవి కాటుకపిట్టను పట్టియున్న సౌందర్య గర్వమును, దొలగించుచున్నవి. ఇట్లు చెప్పుటవలన దమయంతి కనులు, పద్మములను, ఆడుజింకల కనులను కాటుకపిట్టను, బోలి యున్నవని యభిప్రాయము.

శ్లో॥ అధరం కిల బింబనామకం
ఫల మస్మాదితి భవ్యమన్వయమ్।
లభతేఽధరబింబ మిత్యదః
పదమస్యా రదనచ్ఛదం వదత్॥ -౨౪

ప॥ వి॥ అధరం । కిల । బింబనామకం । ఫలమ్ । అస్మాత్ । ఇతి । భవ్యమ్ । అన్వయం । లభతే । అధరబింబమ్ । ఇతి । అదః । పదమ్ । అస్యాః । రదనచ్ఛదం । వదత్.

టీక॥ అధరబింబమ్ = దొండపండువంటి పెదవి యను నర్థముగల, అదః = ఈ పదం = పదము, అస్యాః = ఈ దమయంతియొక్క, రదనచ్ఛదం = పెదవిని, అభిదధత్ = చెప్పుచు. బింబనామకం = బింబమను, అనగా దొండపండను పేరుగల, ఫలం = ఫలము; అస్మాత్ = ఈ దమయంతి యొక్క పెదవికంటె, అధరం కిల = తక్కువై నదిగదా, ఇతి = అని, భవ్యం = యోగ్యమైన, అన్వయం = అన్వయమును, లభతే = పొందుచున్నది.

ఇచ్చట దమయంతియొక్క యధరమునకు బింబఫలమును దక్కువగ జేయు సంబంధము లేకపోయినను సంబంధము జెప్పుటవలన సంబంధాతిశయోక్తి. అందువలన నీమెపెదవి దొండపండును బోలి యున్నదను నుపమ ధ్వనించుటవలన నలంకారముచే నలంకారధ్వని.

సమాసములు :

బింబనామకమ్:- బింబమితి నామ యస్య తత్ = బింబనామకమ్.
అధరబింబమ్:- అధరః బింబమివ = అధరబింబమ్.

భావము :

దొండపండువంటి యధరమును సర్థము నొసంగు నధరబింబపదము స్త్రీలపెదవులయందు ప్రయోగింపబడుచుండినది అది స్త్రీలపెదవి దొండపండుతో సమాన మను నర్థ మిచ్చుగా, పెదవికి ప్రాముఖ్య మొసంగక దొండపండునకే ప్రాముఖ్య మొసంగుచుండినది. అందువలన నా యధరబింబపదమునకు సరియైన వృత్తిపదార్థసంబంధము లేక యుండినవి. ప్రస్తుత మా యధరబింబపదము దమయంతి పెదవిపై ప్రయుక్తమై. దొండపండు దీనికంటె తక్కువ యను యోగ్యమగు వృత్తిపదార్థసంబంధము గల్గి యొప్పినది. అధరబింబశబ్దమును, ఇంత వఱకును అధరః బింబమివ (పెదవి దొండపండువంటిదను) నుపమితసమాసముచే స్త్రీలపెదవులు దొండపండువంటి వను నర్థ మిచ్చుచుండినది. కాని యాయర్థము సరియైనది కాదు. ఏల యనగా నందు పెదవి యుపమేయమై యుపమానమైన దొండపండుకంటెను దక్కువ కావలసి వచ్చినది. కాని దమయంతి జన్మించగనే "అధరం, బింబమస్మాత్" అని దొండపండు (బింబము) ఈ దమయంతిపెదవికంటెను, తక్కువ యైనది (అధరం) అను నర్థముతో నామె పెదవిపై ప్రయోగింపబడి సరియైన వ్యుత్పత్తినందగల్గినది. అనగా దమయంతి పెదవివలన దొండపండు అధర మైనది.) తక్కువయైన దను నర్థ మప్పుడా శబ్దమున కేర్పడినది. ఇందు వలన దమయంతి పెదవి దొండపండును బోలిన దను నర్థము సిద్ధమై నదని యాశయము.

శ్లో॥ హృతసారమివేందుమండలం
దమయంతీవదనాయ వేధసా ।
కృతమధ్యఖిలం విలోక్యతే
ధృతగంభీరఖనీఖనీలిమ॥ ౨౫

ప. వి. హృతసారమ్ । ఇవ । ఇందుమండలం । దమయంతీవదనాయ । వేధసా। కృతమధ్యబిలం । విలోక్యతే । ధృతగంభీరఖనీఖనీలిమ ।

టీక॥ ఇందుమండలం = చంద్రమండలము, దమయంతీవదనాయ = దమయంతిముఖమును నిర్మించుటకై, వేధసా = బ్రహ్మచే, హృతసారమివ: హృత = గ్రహింపఁబడిన, సారమివ = సారమైన మధ్యభాగమును గల్గినదో యనునట్లున్నది (కుతఃఏల యనగా) కృతమధ్యబిలం; కృత = చేయఁబడిన, మధ్యబిలం = మధ్యభాగమందలి రంధ్రముగల్గిన, ధృత గంభీరఖనీఖనీలిమ; ధృత = ధరింపఁబడిన, గంభీరఖనీఖనీలిమ: గంభీర = లోతైన, ఖనీ = రంధ్రమందలి, ఖ = ఆకాశముయొక్క, నీలిమ = నలుపు, విలోక్యతే = చూడఁబడుచున్నది.

ఇచ్చట చంద్రమండల మందలి కళంకమున కళంకత్వమును మఱుగుపఱచి దానియందు ఖనీలిమను ఆరోపించుటవలన నపహ్నవాలంకారము. అది 'కృతమధ్యబిల' మ్మను పదార్థమును హేతువుగాగల కావ్యలింగాలంకారముచే ననుప్రాణిత మైనది. ఆకావ్యంలిగాలంకార మూలకము 'హృతసారమివ' యను నుత్ప్రేక్ష. ఈమూటికి నిందు సంకరము. ఈ మూటిచే దమయంతీముఖము చంద్రమండలసదృశ మను నుపమాలంకారము ధ్వనించుటవలన నలంకారమూలకాలంకారధ్వని.

సమాసములు :

హృతసారమ్ :– హృతఃసారఃయస్మాత్తత్ = హృతసారమ్.

ఇందుమండలమ్ :– ఇందోఃమండలమ్ = ఇందుమండలమ్.

దమయంతీవదనాయ : – దమయంత్యాఃవదనం = దమయంతీవదనం;
తస్మై = దమయంతీవదనాయ

కృతమధ్యబిలం :– మధ్యే బిలం = మధ్యబిలం, కృతం మధ్య బిలం యస్మింస్తత్ = కృతమధ్యబిలమ్.

ధృతగంభీరఖనీఖనీలిమ:– గంభీరా చ సా ఖనీ చ = గంభీరఖనీ, గంభీరఖన్యాఃఖం = గంభీరఖనీఖం, గంభీరఖనీఖస్య నీలిమా = గంభీరఖనీఖనీలిమా, ధృతఃగంభీరఖనీఖనీలిమా యస్మింస్తత్ = ధృతగంభీరఖనీఖనీలిమ.

భావము :

బ్రహ్మ దమయంతీముఖమును సృజించుటకై చంద్రమండలమధ్యభాగ మందలి సారమును గ్రహించెనా యని భావింపఁబడుచున్నది. కావుననే యా సారమును గ్రహించుటవలనఁ జేయఁబడిన రంధ్రము వెనుక నీలాకాశము కానవచ్చుచున్నది. చంద్రమండల మందలి కళంకము వాస్తవమున కళంకము కాదు. అది సారమును గ్రహించుటవలన నేర్పడిన రంధ్రము దాని వెనుక నున్న నీలాకాశమే యందు నల్లగాఁ గానఁబడుచున్నది.

శ్లో॥ ధృతలాంఛనగోమయాంచనం
విధుమాలేపనపాండరం విధిః ।
భ్రమయత్యుచితం విదర్భజా
ననసీరాజనవర్ధమానకమ్॥ 35

ప. వి. ధృతలాంఛనగోమయాంచనం । విధుమ్ । ఆలేపనపాండరం । విధిః ।
భ్రమయతి । ఉచితం । విదర్భజాననసీరాజనవర్ధమానకమ్ ।

టీక॥ విధిః = బ్రహ్మ, ధృతలాంఛనగోమయాంచనమ్: ధృత = ధరింపఁబడిన, లాంఛన = కళంక మనెడి, గోమయాంచనం = గోమయసంబంధముగలదియు, ఆలేపనపాండరమ్: ఆలేపన = అనులేపనమువలె కాంతిసుదచే, పాండరమ్ = తెల్లనివాడును నగు విధుం = చంద్రుని, విదర్భజాననసీరాజనవర్ధమానకమ్: విదర్భజా = దమయంతియొక్క ఆనన = ముఖమునకు. నీరాజన = ఆరతి యొసంగెడు, వర్ధమానకం = తట్టగా, భ్రమయతి = త్రిప్పుచున్నాడు, ఉచితమ్ = (ఇది) తగినది.

ఇచ్చట చంద్రుని హారతి తట్టగను, అతని కళంకమును గోమయముగను జెప్పుటవలన సావయవరూపకము.

సమాసములు :

ధృతలాంఛనగోమయాంచనమ్:- లాంఛనమేవ గోమయమ్ = లాంఛనగోమయమ్, లాంఛనగోమయస్య అంచనమ్, లాంఛనగోమయాంచనమ్ ధృతం లాంఛనగోమయాంచనం యేన సః = ధృతలాంఛనగోమయాంచనః, తం ధృతలాంఛనగోమయాంచనమ్.

ఆలేపనపాండరమ్ :— ఆలేపనేన పాండరః = ఆలేపనపాండరః, తమ్ = ఆలేపనపాండరమ్.

విదర్భజాననసీరాజనవర్ధమానకమ్ :— విదర్భేషు జాయత ఇతి = విదర్భజా, విదర్భజాయాః ఆననమ్, విదర్భజాననం, సీరాజనస్య వర్ధమానకః = సీరాజనవర్ధమానకః, విదర్భజాననస్య సీరాజనవర్ధమానకః, విదర్భజాననసీరాజనవర్ధమానకః, తం = విదర్భజాననసీరాజనవర్ధమానకమ్.

భావము :

బ్రహ్మ కళంక మను గోమయముతోడను, కాంతిపుంజ మను దీపకలిక తోడను గూడిన చంద్రుడను తట్టను, దమయంతిమోమునకు నీరాజన మొసంగునట్టి తట్టగా చుట్టుచున్నాడు. గోమయము నుంచి నీరాజన మొసంగుట దేశాచారము.

శ్లో॥ సుషమావిషయే పరీక్షణే
నిఖిలం పద్మమభాజి తన్ముఖాత్ ।
అధునాఽపి న భంగలక్షణం
సలిలోన్మజ్జనముజ్ఝతి స్ఫుటమ్॥ ౨౭

ప. వి. సుషమావిషయే । పరీక్షణే । నిఖిలం । పద్మమ్ । అభాజి । తన్ముఖాత్ । అధునా । అపి । న । భంగలక్షణం । సలిలోన్మజ్జనమ్ । ఉజ్ఝతి । స్ఫుటమ్ ।

టీక॥ సుషమావిషయే: సుషమా = సౌందర్యపరమావధి యను, విషయే = విషయమందు. పరీక్షణే (సతి) = పరీక్షచేయబడగా, నిఖిలం = సమస్తమైన, పద్మం = పద్మములజాతి, తన్ముఖాత్ = ఆమెముఖమువలన, అభాజి = భంగము నొందినది. స్ఫుటమ్ = స్పష్టము (అత ఏవ = ఇందువలననే) అధునాఽపి = ఇప్పటికిని, భంగలక్షణం = పరాజయ చిహ్న మగు, సలిలోన్మజ్జనం, సలిల = నీటినుండి, ఉన్మజ్జనం = తేలి యుండుటను నోజ్ఝతి = విడుచుటలేదు.

ఇచ్చట ఉన్మజ్జనక్రియను నిమిత్తీకరించి పరాజయ ముత్పే క్షింపబడినది కాన నుత్పేక్షాలంకారము.

సమాసములు :

సుషమావిషయే :– సుషమైవ విషయః = సుషమావిషయః, తస్మిన్ = సుషమావిషయే.

తన్ముఖాత్ :– తస్యాః ముఖం = తన్ముఖం, తస్మాత్ = తన్ముఖాత్.

భంగలక్షణమ్ :– భంగస్య లక్షణమ్ = భంగలక్షణమ్, తత్ = భంగలక్షణమ్

సలిలోన్మజ్జనమ్ :– సలిలాదున్మజ్జనమ్ = సలిలోన్మజ్జనమ్-తత్ = సలిలోన్మజ్జనమ్.

భావము :

ఆ దమయంతీముఖమును, పద్మముల నుంచుకొని పరమసౌందర్యమెందున్న దని పరీక్షింపగా నది దమయంతి ముఖమునందే యుండినది. పద్మముల యందు లేకపోయినది. అందువలన దమయంతి ముఖము జయించినది. పద్మములోడిపోయినవి. ఆ యోటమికి చిహ్నముగా పద్మము లిప్పటికి నీటియందు తేలియే యున్నవి.

శ్లో॥ ధనుషీ రతిపంచబాణయో
రుదితే విశ్వజయాయ తద్భువౌ ।
నళికే న తదుచ్చనాసికే
త్వయి నాళీకవిముక్తికామయోః॥ అలా

ప ని. ధనుషీ । రతిపంచబాణయోః । ఉదితే । విశ్వజయాయ । తద్భువౌ । నళికే । న । తదుచ్చనాసికే । త్వయి । నాళీకవిముక్తికామయోః ।

టీ॥ తద్భువౌ; తత్ = ఆ దమయంతి కనుబొమ్మ, విశ్వజయాయ = ప్రపంచవిజయమునకై, ఉదితే = ఆవిర్భవించిన. రతిపంచబాణయోః = రతీమన్మథులయొక్క, ధనుషీ = జంటవిల్లులా, (కించ = మఱియు) తదుచ్చనాసికే; తత్ = ఆ దమయంతియొక్క ఉచ్చనాసికే = ఉన్నతము

లయిన ముక్కుపుటములు. త్వయి = నీపై, నాశికవిముక్తికామయోః: నాశిక = బాహమును, విముక్తి = విడచుటకు, కామయోః = కోరికగల రతీమన్మథులయొక్క, నళికే న = దోనెవిల్లులు కావా ?

ఆ దమయంతికనుబొమలు, ధనుస్సులా యనియు, ఆమె ముక్కుపుటములు దోనెవిల్లులా యని యుత్ప్రేక్షించుటవలన నిందు త్ప్రేక్షాలంకారము. వ్యంజకములను ప్రయోగించనందువలన నది గమ్యము.

సమాసములు :

రతిపంచబాణయో :– పంచ బాణాః యస్య సః = పంచబాణః, రతిశ్చ పంచబాణశ్చ = రతిపంచబాణౌ, తయోః = రతిపంచబాణయోః.

విశ్వజయాయ:–విశ్వస్య జయః = విశ్వజయః, తస్మై = విశ్వజయాయ

తద్భ్రువౌ :– తస్యాః భ్రువౌ = తద్భ్రువౌ,

తదుచ్చనాసికే:– ఉచ్చే చ తే నాసికే చ = ఉచ్చనాసికే, తస్యాః ఉచ్చ నాసికే = తదుచ్చనాసికే,

నాశికవిముక్తికామయోః :– నాశికానాం విముక్తిః = నాశికవిముక్తిః నాశికవిముక్తిం కామయేతే ఇతి = నాశికవిముక్తికామౌ, తయోః = నాశిక విముక్తి కామయోః.

భావము :

ఆ దమయంతికనుబొమలు రెండును విల్లులవలె వంపుతిరిగి యుండుట వలన నవి ప్రపంచవిజయమునకై జన్మించిన రతిమన్మథుల విల్లులా యేమి: యనియు ఆ దమయంతియొక్క యెత్తైన ముక్కుపుటములు, నీపై బాణ ప్రయోగము చేయ(గోరిన యా దంపతులయొక్క దోనెవిల్లులు కావా? యనియు ని(ట నుత్ప్రేక్షింప(బడినవి.

శ్లో॥ సదృశీ తవ కూర సాపరం
జలదుర్గస్థమృణాళజిద్భుజా ।
అపి మిత్రజుషాం సరోరుహాం
గృహయాళుః కరలీలయా శ్రియమ్॥ ౭౯

ప. వి. సదృశీ । తవ । శూర । సా । పరం । జలదుర్గస్థమృణాలజిదృజా । అపి । మిత్రజుషాం । సరోరుహాం । గృహయాళుః । కరలీలయా । శ్రియమ్.

టీ ॥ హేశూర = ఓ శూరుడా । జలదుర్గస్థమృణాళజిద్భుజా: జలదుర్గస్థ = నీటిదుర్గములయందు, అనగా అగడ్తలయందున్న, మృణాళ = తామర తూండ్లను, జిత్ = జయించునట్టి, భుజా = భుజములుగలదియు, మిత్ర జుషాం = సూర్యుని సేవించుచున్న (స్నేహితులను సేవించుచున్న), సరోరుహాం = తామరపూవులయొక్క, శ్రియః = శోభలను, (సంపదలను) కరలీలయా = భుజవిలాసముచేతను, (భుజవ్యాపారముచేతను-బలిగ్రహణముచేతను) గృహయాళుః = పట్టునటువంటి, సా = ఆ దమయంతి, తవ = నీకు, పరం = మిక్కిలి, సదృశీ = తగినది.

ఆ దమయంతి నీకు సదృశమైన దని దమయంతికిని నలునకు నుపమానోపమేయభావమును శ్లిష్టవిశేషణములతో జెప్పినందువలన నుపమాలంకారము.

సమాసములు :

జలదుర్గస్థమృణాళజిద్భుజా:- దుఃఖేన గంతుం శక్యం = దుర్గం, జలస్య దుర్గం = జలదుర్గమ్, జలదుర్గే తిష్ఠంతీతి = జలదుర్గస్థాని జలదుర్గస్థాని చ తాని మృణాళాని చ = జలదుర్గస్థమృణాళాని, జలదుర్గస్థ మృణాళాని జయతఇతి = జలదుర్గస్థమృణాళజితౌ, జలదుర్గస్థమృణాళజితౌ భుజౌ యస్యాస్సా = జలదుర్గస్థమృణాళజిద్భుజా.

మిత్రజుషాం:-మిత్రం జుషంతీతి = మిత్రజుంషి, తేషాం = మిత్రజుషామ్.

కరలీలయా:- కరయోః లీలా = కరలీలా, తయా = కరలీలయా, కరస్య లీలా = కరలీలా, తయా = కరలీలయా.

భావము :

ఓ శూరుడా! నీవు దుర్గములయందలి శత్రువులను జయించెడి భుజములతో వెలయునట్లు, జలదుర్గములయందున్న తామరతూండ్లనెడి శత్రువులను జయించిన భుజములతో నా దమయంతి యొప్పియున్నది. నీవు సహాయసంపన్నులైన సామంతుల సిరిని బలప్రయోగముగ గ్రహించినట్లు దమయంతియు సూర్యుని

సేవించుచు నాతనిని సహాయము గావించుకొనిన పద్మముల లక్ష్మిని తన భుజ విలాసములతో గ్రహించుచున్నది. ఇట్లన్నివిధముల శూరుడవైన నీకు దమయంతియు శూరురాలై సాటిగ నున్నది. కాన నామె నీకు భార్య యగుటకు దగినది.

శ్లో॥ వయసీ శిశుతాతదుత్తరే
సుదృశి స్వాభివిధిం విధిత్సునీ ।
విధినాఽపి న రోమరేఖయా
కృతసీమ్ని ప్రవిభజ్య రజ్యతః॥ ౩౦

ప ద వి. వయసీ। శిశుతాతదుత్తరే। సుదృశి। స్వాభివిధిం। విధిత్సునీ। విధినా। అపి। న। రోమరేఖయా। కృతసీమ్ని। ప్రవిభజ్య। రజ్యతః.

టీక॥ సుదృశి = దమయంతియందు స్వాభివిధిం; స్వ = తమయొక్క, అభివిధిం = వ్యాప్తిని, విధిత్సునీ = చేయ గోరుచున్న, శిశుతాతదుత్తరే; శిశుతా = శైశవవయస్సు, తదుత్తరే = దానితర్వాత నున్న యౌవనమును, వయసీ = వయస్సులు, విధినా = ఆ వయస్సుల కెల్లలనుదెలిసికొనిన బ్రహ్మచే, రోమరేఖయా = (ఎల్లకు గుఱుతైన) రోమపంక్తిచే, ప్రవిభజ్య = విభజింపబడి కృతసీమ్ని అపి; కృత = చేయబడిన, సీమ్ని అపి = ఎల్లలుగల్గిన దైనను, న రజ్యతః = సంతోషించుటలేదు.

ప్రస్తుతములగు వయోవిశేషణముల సామ్యమువలన నప్రస్తుతమగు వివాదవిషయము స్ఫురించుటవలన సమాసోక్త్యలంకారము.

సమాసములు :

శిశుతాతదుత్తరే:-శిశోః భావః = శిశుతా; తస్యాః ఉత్తరం = తదుత్తమ్; శిశుతాచ ఉదుతరంచ = శిశుతాతదుతరే.
సుదృశి:- శోభనే దృశౌయస్యాస్సా = సుదృక్, తస్యాం = సుదృశి.
స్వాభివిధిం:- స్వేషామభివిధిః = స్వాభివిధిః, తం = స్వాభివిధిమ్
విధిత్సునీ:- విధాతుమిచ్ఛత ఇతి = విధిత్సునీ.
రోమరేఖయా:- రోమ్ణాం రేఖా = రోమరేఖా, తయా = రోమరేఖయా.
కృతసీమ్ని:- కృతే సీమానౌ యయోస్తే = కృతసీమ్ని.

భావము :

ఆ దమయంతి శరీరమం దొకవైపు శైశవము మఱియొకవైపు యౌవనము వ్యాపించి యందలి స్థానము లాక్రమించుటకై పోటీపడుచుండి నవి. ఆ వయస్సు లుండవలసిన దేశకాలములను వాని యెల్లలను, జక్కగ, దెలిసిన బ్రహ్మ నూగారుగీతచే భాగించి దానిదాని స్థలములను దానికి దాని కిచ్చి వివాదమును బరిష్కరించినను నా వయస్సులు సంతృప్తిపడలేదు. ఈ వయస్సు లన్నియు నేను ముందు నేను ముందని తొందరపడి యస్నియు నా మెశరీరము నందు సంధించినవి.

శ్లో॥ అపి తద్వపుషి ప్రసర్పతో
ర్గమితే కాంతియు్తైరగాధతామ్।
స్మరయౌవనయోః ఖలు ద్వయోః
ప్లవకుంభౌ భవతః కుచావుభౌ॥ ౩౧

ప. వి. అపి । తద్వపుషి । ప్రసర్పతోః । గమితే । కాంతియు్తైః । అగాధతాం । స్మరయౌవనయోః । ఖలు । ద్వయోః । ప్లవకుంభౌ । భవతః । కుచౌ । ఉభౌ ।

టీక॥ కాంతియు్తైః = సౌందర్యప్రవాహములచే. అగాధతాం = (మిక్కిలి లోతుగ నుండుటచే) దిగుట కిశక్యముగ నుండుటను, గమితే = పొందింప బడిన, తద్వపుషి = ఆ దమయంతిశరీరమందు, ప్రసర్పతోః = ప్రస రించుచున్న, స్మరయౌవనయోః = మన్మథునకును యౌవనమునకును, ద్వయోరపి = రెండింటికిని, ఉభౌ = రెండైన, కుచౌ = ఆ దమయంతీ స్తనములు, ప్లవకుంభౌ; ప్లవ = నీటిపై మునగకుండ, దేలియుండుటకు, కుంభౌ = కుండలుగ, భవతః ఖలు = అగుచున్నవి గదా.

ఇచ్చట దమయంతీకుచములను స్మరయౌవనములకు ప్లవకుంభ ములుగ నుత్ప్రేక్షించుటవలన నుత్ప్రేక్షాలంకారము. వ్యంజకము లా లేనందువలన నది గమ్యము. ఆ యుత్ప్రేక్షవలన దమయంతీ స్తనముల లోని వృద్ధి ధ్వనించుచున్నది. కాన నలంకారముచే వస్తుధ్వని.

సమాసములు :-

తద్వపుషి:- తస్యాః వపుః = తద్వపుః, తస్మిన్ = తద్వపుషి.
కాంతిరుచైః:-కాంతీనాం రుచాః = కాంతిరుచాః, చైః = కాంతిరుచైః.
అగాధతామ్:- అవిద్యమానా గాధా యస్మిం స్తత్ = అగాధమ్, అగాధ స్య భావః = అగాధతా, తామ్ = అగాధతామ్.

స్మరయౌవనయోః:- స్మరశ్చ యౌవనంచ = స్మరయౌవనే, తయోః = స్మరయౌవనయోః.

ప్లవకుంభౌ:- ప్లవస్య కుంభౌ = ప్లవకుంభౌ.

భావము :

ఆ దమయంతియొడలియందు సౌందర్యప్రవాహములు పాఱుచుండుట వలన నా ప్రవాహములచే నాపెమేను లోతైనది. అందువలన నాపెశరీరమందు సంచరించు మన్మథుఁడును యౌవనమును నా లోతైన ప్రవాహమున మునిగిపో కుండఁ దేలుచుండుటకు నా దమయంతీ సనములు రెండును రెండు కుండలుగ నేర్పడినవి. దమయంతిమేన స్మరయౌవనములు వ్యాపించుటవలన నా పెస్తనము లధికముగ నభివృద్ధి జెందిన వని యభిప్రాయము.

శ్లో॥ కలశే నిజహేతుదండజః
కిము చక్రభ్రమకారితాగుణః ।
స తదుచ్చకుచౌ భవన్ ప్రభా
సురచక్రభ్రమమాతనోతి యత్॥ ౩౨

ప. వి. కలశే । నిజహేతుదండజః । కిమ్ । ఉ । చక్రభ్రమకారితాగుణః । సః । తదుచ్చకుచౌ । భవన్। ప్రభాసుర చక్రభ్రమమ్। ఆతనోతి । యత్।

టీక॥ నిజహేతుదండజః; నిజ = తనదైన, హేతు = నిమిత్తకారణ మగు, దండ = కట్టెపలన, జః = గల్గిన, చక్రభ్రమకారితాగుణః; చక్రభ్రమ = కులాలచక్రమును ద్రిప్పుటను, కారితా = చేయుట యను, గుణః = ధర్మము, కలశే = దండజన్య మయిన ఘటమందు. కిము (సంక్రాంతః) = సంక్రమించినదా యేమి, యత్ = ఏలయనగా, సః = ఆకుంద, తదుచ్చ

కుచౌ: తత్ = ఆ దమయంతియొక్క, ఉచ్చకుచౌ: ఉన్నత స్తనములుగ భవన్ = అగుచు, ప్రభారు చక్రభ్రమమ్: ప్రభారుర = కాంతిప్రవాహ మందు. చక్రభ్రమం = చక్రవాకభ్రమను (కులాలచక్రభ్రమణమును) ఆతనోతి = చేయుచున్నది.

గుణశబ్దమునకు వాచ్య మయిన ధర్మమునకును ప్రతీయమానమగు రూపాదికిని, చక్రభ్రమశబ్దమునకు వాచ్య మయిన చక్రభ్రమణమునకును ప్రతీయమాన మగు చక్రవాకభ్రమమునకును నభేదాధ్యవసాయముచే కుచకలశముల కభేదాతిశయోక్తి యుత్థాపితము. ఆయభేదాతిశయోక్తిచే రుచక్రభ్రమణక్రీయను నిమిత్తీకరించికొనిన, కుచరూప మగు కలశ కార్యమందు చక్రభ్రమకారిత్వ మను నిమిత్తకారణమందలి గుణము సంక్రమించినదా యని చెప్పుటచే నుత్ప్రేక్షాలంకారము.

తార్కికమతమునందు సమవాయికారణ మసమవాయికారణము, నిమిత్తకారణ మని కారణము త్రివిధము. అందు సమవాయికారణగుణ ములు మాత్రమే కార్యమందు సంక్రమించును గాని, అసమవాయికారణ నిమిత్తకారణగతగుణములు కార్యమందు సంక్రమించవు. కావుననే నిమిత్తకారణగత గుణము కార్యభూతకుచకలశమందు సంక్రమించినదో యని యుత్ప్రేక్షించుట కవకాశ మేర్పడినది.

సమాసములు ;

నిజహేతుదండజః:- నిజశ్చాసౌ హేతుశ్చ = నిజహేతుః, నిజహేతుశ్చా సౌ దండశ్చ = నిజహేతుదండః, నిజహేతుదండాత్ జాయత ఇతి = నిజహేతుదండజః.

చక్రభ్రమకారితాగుణః :- చక్రస్య భ్రమః = చక్రభ్రమః, చక్రభ్రమం కరోతీతి = చక్రభ్రమకారీ, చక్రభ్రమకారిణః భావః = చక్రభ్రమకారితా చక్రభ్రమకారితైవ గుణః = చక్రభ్రమకారితాగుణః

తదుచ్చకుచౌ :- ఉచ్చౌ చ తౌ కుచౌ చ = ఉచ్చకుచౌ, తస్యాః ఉచ్చ కుచౌ = తదుచ్చకుచౌ.

ప్రభాయుధచక్రభ్రమమ్ – ప్రభైవ యుధః = ప్రభాయుధః, చక్రమితి భ్రమః = చక్రభ్రమః. ప్రభాయుధే చక్రభ్రమః = ప్రభాయుధచక్రభ్రమః, తం = ప్రభాయుధచక్రభ్రమమ్.

భావము :

ఘటమందు దానికి నిమిత్తకారణ మయిన దండముచే గల్గిన చక్రమును భ్రమింపఁజేయుట యను గుణము సంక్రమించినదా? ఘటమునకు దండము నిమిత్తకారణము. ఆ దండము కులాలచక్రమును ద్రిప్పుటవలన ఘటమును బుట్టించుచున్నది. కావున నా దండమందు చక్రభ్రమను గల్గించెడి ధర్మము గలదు. నిమిత్తకారణ మగు దండమందలి యీ గుణము కార్య మయిన ఘటమందు వస్తుస్థితిలో సంక్రమింప నవకాశము లేదు కాని యిఁట సంక్రమించినదా! యని భావింపవలసియున్నది. ఏల యనగా ఆదండజన్య మగు ఘటము దమయంతి కుచములుగఁ బరిణమించినచో యామెశరీరమందలి కాంతిప్రవాహమందు చక్రభ్రమమును (చక్రవాకములకు భ్రమమును)గల్గించుచున్నది. ప్రవాహమందు చక్రవాకపక్షుల యునికిగా ప్రసిద్ధముగాన నిఁటమునాచక్రభ్రమమున కవకాశ మేర్పడినది.

శ్లో॥ భజతే ఖలు షణ్ముఖం శిఖీ
చికురైర్నిర్మితబర్హ్మగర్హ్మణః ।
అపి జంభరిపుం దమస్వసు
ర్జితకుంభః కుచశోభయేభరాట్॥ ౩౩

ప. వి. భజతే । ఖలు । షణ్ముఖం । శిఖీ । చికురైః । నిర్మితబర్హ్మగర్హ్మణః । అపి, జంభరిపుం । దమస్వసుః । జితకుంభః । కుచశోభయా । ఇభరాట్.

టీక॥ దమస్వసుః = దముని చెల్లెలైన దమయంతియొక్క, చికురైః = కురులచే నిర్మితబర్హ్మగర్హ్మణః: నిర్మిత = నిర్మింపఁబడిన, బర్హ్మ = పింఛము యొక్క, గర్హ్మణః = తిరస్కారము గలిగిన, శిఖీ = నెమలి, షణ్ముఖం = కుమారస్వామిని, భజతే ఖలు = సేవించుచున్నదిగదా, (తథా = అట్లే) కుచశోభయా = స్తనములకాంతిచే, జితకుంభః = జయింపఁబడిన కుంభ

స్థలముగల, ఇభరాడపి = గజరా జగు నై రావతము కూడ, జంభరిపుం = ఇంద్రుని. భజతే = సేవించుచున్నది.

ఇచట నెమలి కుమారస్వామి నాశ్రయించుటకు పించనింద యను పదార్థము, ఐరావత మింద్రు నాశ్రయించుటకు జితకుంభస్థలత్వ మను పదార్థమును హేతువుగ జెప్పుటవలన పదార్థహేతుకము లగు కావ్యలింగా లంకారములు కుమారస్వామి నాశ్రయించుటలో జితకుంభత్వసంబంధము నింద్రు నాశ్రయించుటలో జితకుంభత్వసంబంధము లేకపోయినను తత్సంబంధములు చెప్పుటవలన నతిశయోక్త్యలంకారము.

సమాసములు :

నిర్మితబర్హ్మగర్హ్మణః :— బర్హ్మస్య గర్హ్మణం = బర్హ్మగర్హ్మణం, నిర్మితం బర్హ్మగర్హ్మణం యస్య సః = నిర్మితబర్హ్మగర్హ్మణః.

దమస్వసుః :— దమస్య స్వసా = దమస్వసా, తస్యాః = దమస్వసుః.

జితకుంభః :— జితః కుంభః యస్య సః = జితకుంభః.

కుచశోభయా :— కుచయోః శోభా = కుచశోభా, తయా = కుచశోభయా.

ఇభరాట్ :— ఇభానాం రాట్ = ఇభరాట్.

భావము :

ఆ దమయంతికురులచే తనపించ మోడింపఁబడుటవలన నెమలి తనరక్షణకు కుమారస్వామి నాశ్రయించినది. ఆమెయొక్క స్తనములశోభతో తనకుంభస్థల మోడిపోయినందువలన గజరా జైన యైరావత మింద్రు నాశ్రయించినది. లోకమునందు పరాజయ మందినవారు రక్షణకై బలవంతుల నాశ్రయించుట ప్రసిద్ధము.

శ్లో॥ ఉదరం నతమధ్యపృష్ఠతా
స్ఫుటదంగుష్ఠపదేన ముష్టినా ।
చతురంగులిమధ్యనిర్గత
త్రివళిభ్రాజి కృతం దమస్వసుః॥ ౩౪

ప. వి. ఉదరం । నతమధ్యపృష్ఠతాస్ఫుటదంగుష్ఠపదేన । ముష్టినా । చతురంగుళీ మధ్యనిర్గతత్రివళిభ్రాజి । కృతం । దమస్వసుః ।

టీక॥ దమస్వసుః (దముని చెల్లె లైన) దమయంతి యొక్క, ఉదరం = ఉదరము, నతమధ్యపృష్ఠతాస్ఫుటదంగుష్ఠపదేన: నత = లోలైన, మధ్య = మధ్యప్రదేశము గల్గిన, పృష్ఠతా = వెనుకవైపు గల్గియుండుటచే, స్ఫుటత్ = (గట్టిగా బట్టుకొనుటవలన) స్ఫుటముగ నున్న, అంగుష్ఠపద = బొటనవ్రేలుంచబడిన స్థానము గల్గిన, ముష్టినా = పిడికిటచే, చతురంగుళిమధ్యనిర్గతత్రివళిభ్రాజి: చతురంగుళి = నాలుగు చేతివేళ్ల యొక్క మధ్యసందుల నుండి, నిర్గత = వెల్వడిన, త్రివళి = మూడు మడతలచే, భ్రాజి = ప్రకాశించునదిగ, కృతం = చేయబడినది.

ఇచ్చట స్వభావసిద్ధముగ దమయంతియొక్క యుదరముపై వళిత్రయము గానబడుచున్నది. కాని అది పిడికిలి యందలి నాలుగువ్రేళ్ల రంధ్రముల నుండి వెలుపలికి వచ్చిన మడత లని చెప్పుటవలన నుత్ప్రేక్షాలంకారము వ్యంజకములు లేనందువలన నది గమ్యము.

సమాసము :

నతమధ్యపృష్ఠతాస్ఫుటదంగుష్ఠపదేన :— నతః మధ్యః యస్య తత్ = నతమధ్యం, నతమధ్యం పృష్ఠం యస్య తత్ = నతమధ్యపృష్ఠమ్, నతమధ్యపృష్ఠస్య భావః = నతమధ్యపృష్ఠతా, నతమధ్యపృష్ఠతయా స్ఫుటత్ = నతమధ్యపృష్ఠతాస్ఫుటత్, అంగుష్ఠస్య పదం = అంగుష్ఠపదం, నతమధ్యపృష్ఠతాస్ఫుటత్ అంగుష్ఠపదం యస్య సః = నతమధ్యపృష్ఠతాస్ఫుటదంగుష్ఠపదః. తేన = నతమధ్యపృష్ఠతాస్ఫుటదంగుష్ఠపదేన.

భావము :

ఆ దమయంతినడుము నొక కుతూహలముగల వ్యక్తి, అనగా బ్రహ్మ తన పిడికిలితో పట్టి దాని పరిమితిని దీసికొన గోరెను. ఆ వ్యక్తి యావిధముగ పట్టుటవలన నతని బొటనవ్రేలు నడుముపైనను తక్కిన నాలుగువ్రేళ్ల నామె యుదరముపైన నానినవి. ఆ నాలుగువ్రేళ్లరంధ్రములనుండి మూడు మడతలు వెలుపలికి వచ్చినవి. అవియే యీనాడు త్రివళిగా నున్నది. ఆమెనడుము పిడి

కిలిలో నిమిడినందువలన నామె కృశమధ్య యని సిద్ధించుచున్నది. అంగుళిమధ్య రంధ్రములనుండి వెల్వడిన చర్మపుమడతలే త్రివళులనుటవలన నామెతలోదరి యనియు సిద్ధించుచున్నది.

శ్లో॥ ఉదరం పరిమాతి ముష్టినా
కుతుకీ కోఽపి దమస్వసుః కిము।
ధృతతచ్చతురంగుళీవ య
ద్వళిభిర్భాతి సహేమకాంచిభిః॥ ౩౫

ప. వి. ఉదరం। పరిమాతి। ముష్టినా। కుతుకీ। కిః। అపి। దమస్వసుః। కిమ్। ఉ। ధృతతచ్చతురంగుళి। ఇవ। యత్। వళిభిః। భాతి। సహేమకాంచిభిః।

టీ॥ కోఽపి = ఒకానొక, కుతుకీ = కుతూహలముగల వ్యక్తి (బ్రహ్మ), దమస్వసుః = దమయంతియొక్క, ఉదరం = ఉదరమును, ముష్టినా = పిడికిలిచే, పరిమాతి కిము = కొలచుచున్నాడా యేమి. యత్ = ఏలయనగా, సహేమకాంచిభిః = బంగారుమొలనూలుతోగూడి నాలుగైన, వళిభిః = త్రివళులచే. ధృతతచ్చతురంగుళీవ: ధృత = ధరింప బడిన, తచ్చతురంగుళి: తత్ = ఆ కొలచునట్టి విధియొక్క. చతురంగుళీవ = నాలుగు వ్రేళ్లతోగూడినదో యనునట్లు, భాతి = ప్రకాశించుచున్నది.

ధృతతచ్చతురంగుళీవ యని, బంగారుమొలనూలుగల్గిన యామె వళిత్రయము పిడికిలిలోని నాలుగువ్రేళ్లనుండి వెల్వడిన మడతలో యని చెప్పుటవలన నుత్ప్రేక్షాలంకారము.

అట్లే, "ఉదరం పరిమాతి కిము" దమయంతి యుదరమును, బిడికిలిచే గొలుచుచున్నాడా? యని చెప్పుటవలన నుత్ప్రేక్షాలంకారము. రెండవయుత్ప్రేక్ష మొదటి యుత్ప్రేక్షకు కారణమై రెండును నంగాంగి భావము నొందుటవలన నిటి సంకరము.

సమాసములు :-

ధృతతచ్చతురంగుళి:-చతస్రణామంగుళీనాం,సమాహారః = చతురంగుళి, తస్య చతురంగుళి = తచ్చతురంగుళి, ధృతం తచ్చతురంగుళి యేన తత్ = ధృతతచ్చతురంగుళి.

సహేమకాంచిభిః : హేమకాంచ్యా సహవర్తంత ఇతి = సహేమ కాంచయః, తాభిః = సహేమకాంచిభిః.

భావము :

కుతూహలముగల బ్రహ్మవంటి మహానుభావుడు పరీక్షకొఱకై తన పిడికిలితో దమయంతియుదరమును గొలుచుచున్నాడా యని తోచుచున్నది. ఏలయనగా బంగారుమొలనూలుతోఁగూడిన త్రివళులుగల యామెనడుము ఆ కొలచునట్టి విధియొక్క నాలుగువ్రేళ్లతోఁగూడినదిగ కానవచ్చుచున్నది. ఆతని పిడికిలిలో నడుమిమిడినపుడు ఆతని నాల్గువ్రేళ్ల సందులనుండి మూడుమడత లైన త్రివళులు వెల్వడును. బంగరునూలు జుట్టఁబడుటవలన నదియొక వళిగను గానఁబడును. ఇట్లు చెప్పుటవలన నామెనడుము ముష్టిగ్రాహ్య మని తేలుచున్నది. పూర్వశ్లోకమునందు మూడువళులుమాత్రమే నాలుగువ్రేళ్లనుండి వెల్వడిన వని చెప్పఁబడెను. ఇందు బంగారుమొలనూలుతోఁగూడిన మూడువళులు నాలుగు వ్రేళ్లనుండి వెల్వడిన వని యుత్ప్రేక్షింపఁబడినది.

శ్లో॥ పృథువర్తులతన్నితంబకృ
న్మిహిరస్యందనశిల్పశిక్షయా ।
విధిరేకకచక్రచారిణం
కిము నిర్మిత్సతి మాన్మథం రథమ్॥ 36

ప వి. పృథువర్తులతన్నితంబకృత్ । మిహిరస్యందనశిల్పశిక్షయా । విధిః । ఏకకచక్రచారిణం। కిమ్ । ఉ। నిర్మిత్సతి । మాన్మథం । రథమ్ ।

టీక॥ పృథువర్తులతన్నితంబకృత్; పృథు = విశాలమును, వర్తుల = గుండ్రమునైన, తత్ = ఆ దమయంతియొక్క, నితంబ = కటిపశ్చాద్భాగమును, కృత్ = చేయునట్టి, విధిః = బ్రహ్మ మిహిరస్యందనశిల్పశిక్షయా; మిహిర = సూర్యునియొక్క, స్యందన = రథముయొక్క, శిల్ప = నిర్మాణమునందలి, శిక్షయా = అభ్యాసముచే, ఏకకచక్రచారిణమ్; ఏకక = కేవలమొకటి యైన, చక్ర = చక్రముతో, చారిణమ్ = సంచరించు, మాన్మథం = మన్మథునికి సంబంధించిన, రథం = రథమును, నిర్మిత్సతి కిము = నిర్మింపఁగోరుచున్నాడా యేమి?

'రథం కిము నిర్మిత్సతి' యని, రథమును నిర్మింపఁగోరుచున్నాడా యని భావించుటవలన సంభ్రాంతిలంకారము.

సమాసములు :

పృథువర్తులతన్నితంబకృత్:- పృథుశ్చాసౌ వర్తులశ్చ = పృథువర్తులః, తస్యాః నితంబః = తన్నితంబః, పృథువర్తులశ్చాసౌ తన్నితంబశ్చ = పృథువర్తులతన్నితంబః, పృథువర్తులతన్నితంబం కరోతీతి = పృథువర్తులతన్నితంబకృత్.

మిహిరస్యందనశిల్పశిక్షయా:- మిహిరస్య స్యందనః = మిహిరస్యందనః, మిహిరస్యందనస్యశిల్పం = మిహిరస్యందనశిల్పమ్, మిహిరస్యందనశిల్పే శిక్షా = మిహిరస్యందనశిల్పశిక్షా, తయా = మిహిరస్యందనశిల్పశిక్షయా. ఏకకచక్రచారిణమ్:- ఏక మేవ = ఏకకం, ఏకకం చ తత్ చక్రం చ ఏకకచక్రమ్. ఏకకచక్రేణచరతీతి = ఏకకచక్రచారీ. తం = ఏకకచక్రచారిణమ్. మాన్మథమ్:- మన్మథస్య అయం = మాన్మథః, తం = మాన్మథమ్.

భావము :

విశాలమును గుండ్రమునైన దమయంతీనితంబమును సృజించిన బ్రహ్మ, తాను పూర్వము సూర్యరథనిర్మాణమందలి యభ్యాసముచే, మన్మథునకు నైత మొక చక్రముతోడనే సంచరించురథమును నిర్మింపఁ దలచినాడా యని భావింప బడుచున్నది. సూర్యరథ మొక్కచక్రముతోడనే నిర్మింపఁబడినది. అవ్విధముగనే దమయంతియొక్క విశాలవర్తులనితంబమునే చక్రముగఁ గావించి దానితో నడచునట్టి యేకచక్రరథమును మన్మథున్ బ్రహ్మ నిర్మింప గోరినాడా యని భావింపబడుచున్నది.

శ్లో॥ తరుమూరుయుగేన సుందరీ
కిము రంభాం పరిణాహినా పరమ్ ।
తరుణీమపి జిష్ణురేవ తాం
ధనదాపత్యతపఃఫల స్తనీమ్॥ ౩౭

ప. వి. తరుమ్ । ఊరుయుగేన । సుందరీ । కిమ్ । ఉ । రంభాం । పరిణాహినా । పరమ్ । తరుణీమ్ । అపి । జిష్ణుః । ఏవ । తాం । ధనదాపత్య తపః ఫల స్తనీమ్ ।

టీక॥ సుందరీ = అందగత్తె యగు దమయంతి, పరిణాహినా = విశాలమైన, ఊరుయుగేన = తొడలజంటచే, రంభాం తరుం పరం = అరటిచెట్టును మాత్రమే, జిష్ణుః కిము = జయింప గోరినదా। (కింతు = మఱేమనగా) ధన దాపత్యతపఃఫల స్తనీమ్: ధనద = కుబేరునియొక్క, అపత్య = కుమారు డైన నలకూబరునియొక్క, తపః = తపమునకు, ఫల స్తనీమ్ = ఫలము లైన కుచములుగలదియో యన దగిన, తాం = ఆరంభ యను, తరుణీమపి = యువతిని సైతము, జిష్ణురేవ = జయింప గోరినదే.

సమాసములు :

ఊరుయుగేన :- ఊర్వోః యుగం = ఊరుయుగం, తేన = ఊరుయుగేన.
ధనదాపత్యతపఃఫల స్తనీమ్ :- ధనదస్య అపత్యం = ధనదాపత్యమ్, ధనదాపత్యస్య తపః = ధనదాపత్యతపః, ధనదాపత్యతపసః ఫలే = ధనదాపత్యతపఃఫలే, ధనదాపత్యతపఃఫలే ఏవ స్తనౌయస్యాస్సా = ధనదాపత్యతపఃఫల స్తనీ, తామ్ = ధనదాపత్యతపఃఫల స్తనీమ్.

భావము :

సుందరి యగు దమయంతి విశాల మగు తనతొడలజంటచే రంభా వృక్షమును మాత్రమే జయించుట లేదు. మఱేమన, కుబేరునికుమారు డగు నల కూబరునితపఃఫలము లైన స్తనములతో విలసిల్లు రంభను గూడ జయింప గోరినది. ఆమె యూరువులు రంభావృక్ష మయిన యరటిచెట్ల వలెను, రంభ యను నప్సరసయొక్క యూరువుల వలెను విలసిల్లుచున్న వని యాశయము.

శ్లో॥ జలజే రవిసేవయేవ యే
పదమేతత్పదతామవాపతుః ।
ధ్రువమేత్య రుతస్పృహాంసకీ
కురుతస్తే విధిపత్రదంపతీ॥

ప. వి. జలజే। రవిసేవయా। ఇవ। యే। పదమ్। ఏతత్పదతామ్। అవాపతుః।
ధువమ్। ఏత్య। రుతః। సహంసకీకురుతః। తే। విధిపత్రదంపతీ।

టీక॥ యే జలజే = ఏ రెండు పద్మములు, రవిసేవయేవ = సూర్యోపాసన చేతనో యనునట్లు, ఏతత్పదతామ్; ఏతత్ = ఈదమయంతియొక్క, పదతాం = కాలియడుగుగ నుండుట యను. పదం = ప్రతిష్టను, అవాపతుః = పొందినవో, తే = ఆ పద్మములను, విధిపత్రదంపతీ: విధి = బ్రహ్మకు పత్ర = వాహనహంసరూపము లైన, దంపతీ = భార్యాభర్తలు, ఏత్య = వచ్చి, రుతః = కూతవలన, సహంసకీకురుతః = అందెలతో గూడి నవిగను, హంసలతో గూడినవిగను చేయుచున్నవి, ధ్రువమ్ = నిశ్చయము.

ఇచ్చట పద్మములు దమయంతిచరణము లయినవో యని చెప్పుట వలనను, ఆట్టి పాదములను విధివాహనహంసదంపతులు సహంసకములుగ జేసినవో యని చెప్పుటవలనను, శ్లేషాలంకా రము వ్యంజక మగు ధ్రువశబ్దమును ప్రయోగించుటవలన నది వాచ్యము.

సమాసములు :

రవిసేవయా :– రవయే సేవా = రవిసేవా, తయా = రవిసేవయా.
ఏతత్పదతాం :– ఏతస్యాః పదే = ఏతత్పదే, ఏతత్పదయోః భావః = ఏతత్పదతా, తామ్ = ఏతత్పదతామ్.

సహంసకీకురుతః :– హంసకాభ్యాం సహ వర్తతే ఇతి = సహంసకే. అసహంసకే సహంసకే సంపద్యమానే కురుత ఇతి = సహంసకీ కురుతః.

విధిపత్త్రిదంపతీ:– విధేః పత్త్రీ = విధిపత్త్రీ, విధిపత్త్రీ ఏవ దమ్పతీ = విధిపత్త్రిదమ్పతీ.

భావము :

రెండు పద్మములు సూర్యోపాసనచేతనో యనున ట్లాదమయంతీపాద ములై యామె పాదములుగ నగుట యను ప్రతిష్ఠను సంపాదించినవి. ఆట్టి పద్మ

ములను దెంటిని, బ్రహ్మవాహనము లగు హంసదంపతులు సమీపించి ప్రియ మయిన తమకూజితములతో నాచరణరూపములుగ వెలసిన పద్మములను సహంసకములుగ ననగా, కాలియందెలతో గూడినవిగను, హంసలతో గూడిన విగను జేయుచున్నవి. సూర్యోపాసనచే దివ్యత్వమును బొందిన యా పద్మ ములను విధివాహనము లగు దివ్యహంసలు సమీపించి వానిని సహంసకములుగ గావించిన వని యాశయము.

శ్లో॥ శ్రితపుణ్యసరస్సరిత్కథం
న సమాధిక్షిపితాఖిలక్షపమ్ ।
జలజం గతిమేతు మంజుళాం
దమయంతీపదనామ్ని జన్మని॥ ౩౯

ప వి శ్రితపుణ్యసరస్సరిత్ । కథం । న । సమాధిక్షిపితాఖిలక్షపమ్ । జలజం । గతిమ్ । ఏతు । మంజుళాం । దమయంతీపదనామ్ని । జన్మని ।

టీక॥ శ్రితపుణ్యసరస్సరిత్: శ్రిత = ఆశ్రయింపబడిన, పుణ్య = పవిత్రము లగు, సరః = కొలంకులు, సరిత్ = నదులు గలదియు, సమాధిక్షిపితాఖిల క్షపమ్: సమాధి = ధ్యానముచే (కనుల మోడ్పుచే) క్షిపిత = నాశము చేయబడిన, అఖిలక్షపం = సకలరాత్రులు గలదియు నగు, జలజం = పద్మము, దమయంతీపదనామ్ని: దమయంతీపద = దమయంతిపాద మును, నామ్ని = పేరుగల, జన్మని = జన్మమందు, మంజుళాం = మనో హర మగు, గతిం = గమనమును (దళను) కథం = ఎట్లు, నైతు = పొందదు.

సమాసములు :-

శ్రితపుణ్యసరస్సరిత్:-సరాంసి చ సరితశ్చ = సరస్సరితః, పుణ్యాశ్చ తాః సరస్సరితశ్చ = పుణ్యసరస్సరితః, శ్రితాః పుణ్యసరస్సరితః యేన తత్ = శ్రితపుణ్యసరస్సరిత్.

సమాధిక్షిపితాఖిలక్షపమ్ :- అఖిలాశ్చ తాః క్షపాశ్చ = అఖిలక్షపాః, సమాధినా క్షిపితాః = సమాధిక్షిపితాః, సమాధిక్షిపితాః. అఖిలక్షపాః యేన తత్ = సమాధిక్షిపితాఖిలక్షపమ్.

దమయంతీపదనామ్ని :— దమయంత్యాః పదం = దమయంతీపదం, దమయంతీపదమితి నామ యస్య తత్ = దమయంతీపదనామ, తస్మిన్ = దమయంతీపదనామ్ని.

భావము :

పవిత్రము లయిన మానసాదిసరోవరములను, గంగాదినదులను సేవించి ధ్యానముచే సకలరాత్రులను, గడపినదియు నగు పద్మము, దమయంతీపాద ప్రాప్తిరూప మయిన జన్మమునం దుత్తమగతిని, ఉత్తమ దశను, బొందును గాత.

శ్లో॥ సరసీః పరిశీలితుం మయా
గమికర్మీకృతనైకనీవృతా ।
అతిథిత్వమనాయి సా దృశో
స్సదసత్సంశయగోచరోదరీ॥ ౪౦

ప. వి. సరసీః । పరిశీలితుం । మయా । గమికర్మీకృతనైకనీవృతా । అతిథిత్వమ్ । అనాయి । సా । దృశోః । సదసత్సంశయగోచరోదరీ ।

టీక॥ సరసీః = కొలంకులను, పరిశీలితుం = పరిశీలనము గావించుటకై, గమికర్మీకృతనైకనీవృతా: గమి = గమనమునకు, కర్మీకృత = కర్మలుగ జేయబడిన, నైక = పెక్కైన, నీవృతా = గ్రామములు గల, మయా = నాచేత, సదసత్సంశయగోచరోదరీ: సదసత్ = ఉన్నదా లేదా యను సంశయ = సందేహమునకు, గోచర = విషయమైన, ఉదరీ = ఉదరము గల్గిన, సా = ఆ దమయంతి, దృశోః = నేత్రములకు, అతిథిత్వమ్ = విషయ మగుటను, అనాయి = పొందింపబడినది.

సమాసములు:

గమికర్మీకృతనైకనీవృతా :— గమేః కర్మాణి, = గమికర్మాణి, అగమికర్మాణి, గమికర్మాణి కృతాః = గమికర్మీకృతాః, న ఏకే = నైకే. వితరాం వర్తంతే జనా యేష్వితి = నీవృతః, నైకే చ తే నీవృతశ్చ = నైకనీవృతః, గమికర్మీకృతాః నైకనీవృతః యేన సః, గమికర్మీకృత నైకనీవృత్, తేన = గమికర్మీకృతనైకనీవృతా.

అతిథిత్వమ్ :— అతిథేర్భావః = అతిథిత్వమ్, తత్ = అతిథిత్వమ్.
సదసత్సంశయగోచరోదరీ :— సచ్చ, అసచ్చ సదసదీ. సదసదోః సంశయః = సదసత్సంశయః, సదసత్సంశయస్య గోచరః = సదసత్సంశయగోచరః, సదసత్సంశయగోచరః ఉదరం యస్యాస్సా = సదసత్సంశయగోచరోదరీ.

భావము :

నేను కొలంకులను పరిశీలించి యందు విహరించుటకై పెక్కు-జనపదములకు వెళ్లితిని. అప్పుడు కలదా లేదా యని సందేహింపదగిన యుదరము గల్గిన కృశోదరి యగు దమయంతి నాకంటికిఁ గనఁబడినది. అందువలన దమయంతిని నేను తెలిసికొనఁగల్గితిని.

శ్లో॥ అవధృత్య దివోఽపి యౌవతై
ర్న సహాధీతవతీమిమామహమ్ ।
కతమస్తు విధాతురాశయే
పతిరస్యా వసతీత్యచింతయమ్॥ ౪౧

ప. వి. అవధృత్య । దివః । అపి । యౌవతైః । న। సహాధీతవతీమ్ । ఇమామ్ అహమ్ । కతమః । తు । విధాతుః । ఆశయే । పతిః । అస్యాః । వసతి । ఇతి । అచింతయమ్ :

టీక॥ అహం = నేను, ఇమాం = ఈ దమయంతిని, దివః = స్వర్గమునకు సంబంధించిన, యౌవతైరపి = యువతుల సమూహములతోడను, నసహాఽధీతవతీం = సాటిలేని దానినిగ, అవధృత్య = నిశ్చయించి, విధాతుః = బ్రహ్మయొక్క, ఆశయే = హృదయమందు, అస్యాః = ఈమెకు,కతమస్తు = ఎవ్వడో,వసతీతి = నివసించుచున్నాడని.(తదైవ) = అప్పుడే, అచింతయమ్ = ఆలోచించితిని.

సమాసములు :

యౌవతైః:—యువతీనాం సమూహాః = యౌవతాని, తైః = యౌవతైః.
ససహాధీతవతీమ్ ;— న సహ అధీతవతీ = నసహాధీతవతీ, తాం = నసహాధీతవతీమ్.

భావము :

నే నామెను చూడగనే యామె స్వర్గలోకములోని యువతుల మించిన సౌందర్యముగలది యని నిశ్చయించుకొని వెంటనే బ్రహ్మ హృదయమునందీ మెకు భర్తకాగలవాడెవ్వడో వివసించుచున్నాడని యాలోచించితిని.

శ్లో॥ అనురూపమమున్నిరూపయ
న్నథ సర్వేష్వపి పూర్వపక్షితామ్ ।
యువసు వ్యపనేతుమక్షమ స్త్వయి
సిద్ధాంతధియం న్యవేశయమ్॥ ౪౨

ప. వి. అనురూపమ్ । అముం । నిరూపయన్ । అథ।సర్వేషు । అపి ।పూర్వపక్షితామ్ । యువసు । వ్యపనేతుమ్ । అక్షమః । త్వయి । సిద్ధాంతధియం । న్యవేశయమ్ ।

టీ॥ అథ = తర్వాత అనురూపం = యోగ్యమైన, అముం = అటువంటి నిన్న, నిరూపయన్ = ఈ దమయంతికి భర్తగా నాలోచించుచు, సర్వేషు = సకలమైన, యువస్వపి = యువకులయందును, పూర్వపక్షితాం = దూషింపదగిన పక్షముగల్గియుండుటను, వ్యపనేతుం = తొలగించుట కు, అక్షమః = అసమర్థుడనై, త్వయి = నీయందు, సిద్ధాంతధియం = నీవే యామెకు తగిన భర్తవను సిద్ధాంతబుద్ధిని, న్యవేశయమ్ = ఉంచితిని.

సమాసములు :

పూర్వపక్షితామ్ :— పూర్వశ్చాసౌ పక్షశ్చ = పూర్వపక్షః, పూర్వపక్షస్య భావః = పూర్వపక్షితా, తాం = పూర్వపక్షితామ్.
అక్షమః :— న విద్యతే క్షమా యస్మిన్ సః = అక్షమః.
సిద్ధాంతధియమ్:—సిద్ధాంతస్య ధీః = సిద్ధాంతధీః,తాం = సిద్ధాంతధియమ్.

భావము :

ఆ దమయంతికి దగిన వరునిగ నిన్ను భావించుచు, తక్కిన యువకు లనర్హులని తలంచి నీవే యామెకు దగినభర్త వని నీయందు సిద్ధాంతము గావించు కొంటిని. ఇదియే బ్రహ్మకు నుద్దేశ్యము.

శ్లో॥ అనయా తవ రూపసీమయా
కృతసంస్కారవిబోధనస్య మే ।
చిరమప్యవలోకితాద్య సా
స్మృతిమారూఢవతీ శుచిస్మితా॥ ౪౨

ప, వి. అనయా । తవ । రూపసీమయా । కృతసంస్కారవిబోధనస్య । మే । చిరమ్ । అపి । అవలోకితా । అద్య । సా । స్మృతిమ్ । ఆరూఢవతీ । శుచిస్మితా ।

టీక॥ చిరం = చాలకాలము, అవలోకితాఒపి = చూడబడినప్పటికిని, సా = ఆ, శుచిస్మితా = పరిశుభ్ర మగు నవ్వుగల యా దమయంతి, అద్య = ఇప్పుడు, అనయా = ఈ, తవ = నీయొక్క, రూపసీమయా = సౌందర్య పరమావధిచే, కృతసంస్కారవిబోధనస్య: కృత = చేయబడిన, సంస్కారవిబోధనస్య = సంస్కారప్రబోధము గల, మే = నాకు, స్మృతిం = స్మరణమును, ఆరూఢవతీ = పొందినది.

సమాసములు :

రూపసీమయా :- రూపస్య సీమా = రూపసీమా, తయా = రూప సీమయా

కృతసంస్కారవిబోధనస్య :- సంస్కారస్య విబోధనం = సంస్కార విబోధనమ్ కృతం సంస్కారవిబోధనం యస్య సః. = కృతసంస్కార విబోధనః, తస్య = కృతసంస్కారవిబోధనస్య.

శుచిస్మితా :- శుచి స్మితం యస్యాస్సా = శుచిస్మితా.

భావము :

ఆ సుందరి యగు దమయంతిని చిరకాలము జూచితిని. అట్లు చూచినను నా కప్పు డామెకు దగిన భర్త యెవడని స్ఫురించలేదు. కాని యిప్పుడు నిన్ను జూచినందువలన నామెకు నీవు తగిన భర్తవని సిద్ధాంతముఁ జేసికొంటిని. ఏల యనగా నీ సౌందర్యమును జూడగనే నాకా దమయంతి సౌందర్యము స్మృతికి వచ్చినది. మీ యిఱుపురి సౌందర్యములు సమానముగ నుండుటవలన నొక దానినిఁ జూడగనే యది స్మృతికి వచ్చుట సహజము. కాన నా సుందరికి సుందరుఁడవైన నీవు తగిన భర్తవు.

శ్లో॥ త్వయి వీర విరాజతే పరం
దమయంతీకిలికించితం కిల।
తరుణీస్తన ఏవ దీప్యతే
మణిహారావళిరామణీయకమ్॥ ౪౪

ప. వి. త్వయి । వీర । విరాజతే । పరం । దమయంతీకిలికించితమ్ । కిల । తరుణీ స్తనే । ఏవ । దీప్యతే । మణిహారావళిరామణీయకమ్ ।

టీక॥ హేవీర: = ఓ వీరుఁడా, దమయంతీకిలికించితమ్: దమయంతీ = దమయంతియొక్క కిలికించితం = క్రోధఒక్రుహర్షభీత్యాదుల సంకర రూప మైన శృంగారచేష్ట, త్వయి పరం = నీయందే, విరాజతే కిల = ప్రకాశించుచున్నది. (హి = ఏల యనగా) మణిహారావళిరామణీయకమ్: మణిహారావళి = ముత్యాలహారములపం క్తియొక్క, రామణీయకం = సొంపు, తరుణీ స్తనే ఏవ = యువతి యొక్క స్తనమునందే, దీప్యతే = ప్రకాశించును.

ఇచ్చట హారకిలికించితముల కుపమానోపమేయభావ మేర్పడి నది. ఆ యుపమానోపమేయములకు భిన్నవాక్యములలో, స్తనన్యపులతో బింబప్రతిబింబభావముచే సమానధర్మత్వము జెప్పుటవలన నీఁట దృష్టాంతాలంకారము.

సమాసములు :

దమయంతీకిలికించితమ్ :– దమయంత్యాః కిలికించితమ్ = దమయం తీకిలికించితమ్.

తరుణీ స్తనే :– తరుణ్యాః స్తనః = తరుణీ స్తనః. తస్మిన్ = తరుణీ స్తనే.

మణిహారావళిరామణీయకమ్ :– మణిమయాశ్చ తే హారాశ్చ = మణి హారాః, మణిహారాణామావళయః, మణిహారావళయః, మణిహారావళీనాం రామణీయకమ్ = మణిహారావళిరామణీయకమ్.

భావము :

ఓ వీరుఁడా! క్రోధహర్షాదిసంకరరూపమైన కిలికించిత మును దమ యంతియందలి శృంగారచేష్ట నీయందే ప్రకాశించును కాని, యితరుల యందది

ప్రకాశించదు. ఏల యనగా ముత్యాల సరుల సోయగములు యువతి స్తనమందే ప్రకాశించును గాని మఱొండుచోట నవి ప్రకాశింపవు. కాన నా దమయంతికి నీవే తగిన వరుఁడవు.

శ్లో॥ తవ రూపమిదం తయా వినా
విఫలం పుష్పమివావకేశినః ।
ఇయమృద్ధధనా వృథాఽవనిః
స్వవనీ సంప్రవదత్పికాఽపి కా॥ ౪౫

ప. వి. తవ । రూపమ్ । ఇదం । తయా । వినా । విఫలం । పుష్పమ్ ।ఇవ । అవకేశినః । ఇయమ్ । ఋద్ధధనా । వృథా । అవనిః । స్వవనీ। సంప్ర వదత్పికా । అపి । కా ।

టీక॥ హేవీర। = ఓ వీరుఁడా। తవ = నీ యొక్క, ఇదం = ఈ, రూపం = సౌందర్యము, తయా వినా = ఆ దమయంతి లేక, అవకేశినః = గొడ్డు చెట్టు యొక్క, పుష్పమివ = పూవువలె, విఫలం = నిష్ఫలము, ఋద్ధధనా = సమృద్ధ మయిన ధనముగల, ఇయం = ఈ, అవనిః = భూమి, వృథా = నిరర్థకము, సంప్రవదత్పికా; సంప్రవదత్ = కూయుచున్న, పికా = కోకిలలు గల, స్వవన్యపి = తన యుద్యానము కూడ, కా = తుచ్ఛ మైనది, అనగా నిరర్థకము.

ఇచ్చట నలునిరూపము, నలుఁడు పాలించెడి భూమి, అతని యుద్యానము నీ మూఁడును "తయా వినా" యని దమయంతి లేనిచో రమ్యములు గావు నిరర్థకము లని చెప్పుటవలన, వినోక్త్యలంకారము. ఆ వినోక్తి "అవకేశినః పుష్పమివ" గొడ్డుచెట్టుపూవువలె నను నుప మతో సంసృష్టి నందినది.

సమాసములు :

ఋద్ధధనా:- ఋద్ధం ధనం యస్యాస్సా = ఋద్ధధనా.
స్వవనీ:- స్వస్య వనీ = స్వవనీ.
సంప్రవదత్పికా:- సంప్రదంతః పికాః యస్యాం సా = సంప్రవదత్పికా.

భావము :

ఓ వీరా! దమయంతి నీకు లేనిచో, నీయందము, గొడ్డుచెట్టుపూవువలె నిష్ఫలము. సంపూర్ణధనసంపత్తిగల యీ భూమియు నీకు వ్యర్థము. విరంతరము కోకిలగానములతో మనోహరమగు నీయుద్యానము నిరర్థకము. కావున దమయంతీయోగమున్నప్పుడే యివి యన్నియు సార్థకము లగును.

శ్లో॥ అనయాఽమరకామ్యమానయా
సహాయోగస్సులభస్తు నత్వయా ।
ఘనసంవృతయాఽంబుదాగమే
కుముదేనేవ నిశాకరత్విషా ॥ ౪౬

ప. వి. అనయా । అమరకామ్యమానయా । సహాయోగః । సులభః । తు । న । త్వయా । ఘనసంవృతయా । అంబుదాగమే । కుముదేన । ఇవ । నిశాకరత్విషా ।

టీక॥ హే వీర। = ఓ వీరుడా। అమరకామ్యమానయా; అమర = దేవతలచే, కామ్యమానయా = కోరఁబడుచున్న, అనయా = ఈ దమయంతితోటి, సహాయోగః = సాహచర్యము, అంబుదాగమే = వర్షాకాలమునందు, ఘనసంవృతయా = మేఘములచే నావరింపఁబడిన, నిశాకరత్విషా = చంద్రకాంతితో, సహాయోగః = సంబంధము, కుముదేనేవ = కలువతో నట్లు, త్వయా = నీచేత, న సులభః = సుఖముగఁ బొందసాధ్య మైనది కాదు.

ఇచ్చట "కుముదేనేవ" యని కలువతోడనలుఁదు పోల్చఁబడుట వలన నుపమాలంకారము దమయంతీసహాయోగము దుర్లభ మగుటకు నమరకామ్యమానత్వ మను పదార్థము హేతు వగుటవలన పదార్థహేతుక కావ్యలింగాలంకారము ఉపమాలంకారము తత్సాపేక్షము గాన, దానితో దీనికి సంకరము.

సమాసములు :

అమరకామ్యమానయా:— అమరైః కామ్యమానా = అమరకామ్యమానా, తయా = అమరకామ్యమానయా.

సహయోగః:— సహ యోగః = సహయోగః

సులభః :— సుఖేన లబ్ధుం శక్యః = సులభః.

ఘనసంవృతయాఃఘనైః సంవృతా = ఘనసంవృతా, తయా = ఘనసం
వృతయా.

అంబుదాగమే:— అంబుదానామాగమః = అంబుదాగమః, తస్మిన్ =
అంబుదాగమే.

భావము :

ఓ వీరా! ఈ దమయంతిని దేవతలు సైత మభిలషించుచున్నారు. కావున వర్షర్తువునందు, మబ్బుక్రమ్మిన చంద్రకాంతితో కలువకు సహయోగ మెట్లు దుర్లభమో యట్లే నీకును దమయంతితో సంబంధము దుర్లభము. అనగా నది సులభ మైనది కాదు.

శ్లో॥ తదహం విదధే తథా తథా
దమయంత్యాస్సవిధే తవ స్తవమ్ ।
హృదయే నిహిత స్తయా భవా
నపినేంద్రేణ యథాపనీయతే ॥ ౪౭

ప. వి. తత్ । అహం । విదధే । తథా । తథా । దమయంత్యాః । సవిధే । తవ ।
స్తవమ్ । హృదయే । నిహితః । తయా । భవాన్ । అపి । న । ఇంద్రేణ ।
యథా । అపనీయతే ।

టీక॥ తత్ = అందువలన ననగా—దమయంతీసంబంధము దుర్లభ మగుటవలన, అహం = నేను, దమయంత్యాః = దమయంతియొక్క, సవిధే = ఎదుట, తథా తథా = ఆయా విధములుగ, తవ = నీయొక్క, స్తవం = స్తుతిని, విదధే = చేయఁగలను, యథా = ఏవిధముగ ననగా, తయా = ఆమెచే, హృదయే = మనస్సునందు, నిహితః = ఉంచుకొనఁబడిన, భవాన్ = నీవు, ఇంద్రేణాపి = ఇంద్రునిచేతను, నాపనీయతే = తొలగింపఁశక్యము గావో.

భావము :

ఆ దమయంతి సులభ కాదు. కావున నేను నిన్నుగూర్చి యామెయెదుట చక్కగా బొగడగలను. ఆ పొగడ్తలవలన నీవామె హృదయమునం దెట్లు నాటుకొనిపోగలవో యట్లు చేయగలను. అప్పు డింద్రుడుగూడ ని న్నామె హృదయమునుండి తొలగింపజాలడు.

శ్లో॥ తవ సమ్మతిమత్ర కేవలా
మధిగంతుం ధిగిదం నివేదితమ్ ।
బ్రువతే హి ఫలేన సాధవో
న తు కంతేన నిజోపయోగితామ్॥ ౪౬

ప. వి తవ । సమ్మతిమ్ । అత్ర । కేవలామ్ । అధిగంతుం । ధిగ్ । ఇదం । నివేదితమ్ । బ్రువతే । హి । ఫలేన । సాధవః । న । తు । కంతేన । నిజోపయోగితామ్ ।

టీక॥ అత్ర = ఈ కార్యమువిషయమున, కేవలాం = ముఖ్య మయిన, తవ = నీయొక్క, సమ్మతిం = అనుమతిని, అధిగంతుం = పొందుటకు, ఇదం = ఈ, నివేదితం = విషయనివేదనమును గూర్చి, ధిక్ = దూషణము తగినది, హి = ఏల యనగా, సాధవః = సాధువులు, నిజోపయోగితాం = తమ యుపకారిస్వభావమును, ఫలేన = కార్యముచే, బ్రువతే = చెప్పుచున్నారు, కంతేన = వచనముతో, న బ్రువతే = చెప్పరు.

ఇచ్చట "నివేదితం ధిక్" అని విశేషవిషయ మైన వచనమును ధిక్కరించి దానిని 'బ్రువతే హి ఫలేన సాధనః' ఇత్యాదిగ ఫలముతో సాధువులు పలుకుదురు మాటతోగా దని' సామాన్యార్థముచే సమర్థించుట వలన నర్థాంతరన్యాసాలంకారము.

సమాసములు:-

నిజోపయోగితామ్:- ఉపయోగః ఏషామస్తీతి = ఉపయోగినః, ఉపయోగినాం భావః = ఉపయోగితా, నిజా చ సా ఉపయోగితా చ = నిజోపయోగితా, తాం = నిజోపయోగితామ్.

భావము :-

ఓ నలమహారాజా! దమయంతీవిషయమున నీ యనుమతిని(బొందుటకు మాత్రమే యింతవఱకును సంభాషించితిని. ఇట్లు మాట్లాడుట చాల యనుచితము. ఏల యనగా, కార్యమును సాధించి, దానితో, మాట్లాడుటయే సాధువుల లక్షణము. కాని కేవలము మాటలతో నుపకారమును జేయ(గల మని వెల్లడిచేయుట కాదు. కావున నీవిషయమున సమ్మతించినచో నీ కార్యము సాధింప(గలను.

శ్లో॥ తదిదం విశదం వచోఽమృతం
పరిపీయాఽభ్యుదితం ద్విజాధిపాత్।
అతితృప్తతయా వినిర్మమే
సతదుద్గారమివ స్మితం సితమ్॥ 14

ప. వి తత్। ఇవం। విశదం। వచోఽమృతం। పరిపీయ। అభ్యుదితం। ద్విజాధిపాత్। అతితృప్తతయా। వినిర్మమే। సః। తదుద్గారమ్। ఇవ। స్మితం। సితమ్

టీక॥ సః = ఆ నలుఁడు, ద్విజాధిపాత్ = హంసవలనను, (చంద్రునుండియు) అభ్యుదితం = చెప్పఁబడిన, (సంభవించిన) విశదం = స్పష్టమైన, (ప్రసన్ననిర్మలమైన), తత్ = ముందు.జెప్పఁబడిన, ఇదం = ఈ, వచోఽమృతం = వచనమనెడి యమృతమును, పరిపీయ = విని(పానముగావించి) (అత ఏవ = ఇందువలననే), అతితృప్తతయా = మిక్కిలి తృప్తిఁజెందియుండుటచే, తదుద్గారమివ; తత్ = ఆ యమృతముయొక్క, ఉద్గారమివ = తృప్తిసూచకమగు త్రేపునువలె, సితం = తెల్లని, స్మితం = చిఱునగవును, వినిర్మమే = ప్రకటించెను.

నవ్వు తెల్లగనుండుటవలన నది యమృతపానము వలని త్రేపుగా నుత్ప్రేక్షింపఁబడినది కాన నుత్ప్రేక్ష.

సమాసములు:-

వచోఽమృతమ్:- వచ ఏవ అమృతమ్ = వచోఽమృతమ్, తత్ = వచోఽమృతమ్

ద్విజాధిపాత్:— ద్విజానామధిపః = ద్విజాధిపః, తస్మాత్ = ద్విజాధిపాత్.
అతితృప్తతయా:— అత్యంతం తృప్తః = అతితృప్తః. అతితృప్తస్య భావః = అతితృప్తతా, తయా = అతితృప్తతయా.
తదుద్గారమ్:— తస్య ఉద్గారః = తదుద్గారః, తమ్ = తదుద్గారమ్.

భావము:—

ఆ నలుఁడు పక్షిరా జగు హంసవలన (చంద్రునివలన) నేర్పడినదియు, స్ఫుటమును నిర్మలము నగు వాగమృతము విని(పానము గావించి)మిక్కిలి తృప్తి జెందుటచే నా యమృతమువలని శ్రేపుగా భావింపఁబడు చిఱునవ్వును బ్రకటించెను.

శ్లో॥ పరిమృజ్య భుజాగ్రజన్మనా
పతగం కోకనదేన నైషధః ।
మృదు తస్య ముదేఽకిరద్గిరః
ప్రియవాదామృతకూపకంఠజాః॥ ౭౦

ప. వి పరిమృజ్య। భుజాగ్రజన్మనా। పతగం। కోకనదేన। నైషధః । మృదు। తస్య। ముదే। అకిరత్। గిరః। ప్రియవాదామృతకూపకంఠజాః.

టీక॥ నైషధః = నిషధదేశపురాజగు నలమహారాజు, భుజాగ్రజన్మనా: భుజాగ్ర = బాహువులకు ఓవర, జన్మనా = ఉద్భవించిన, కోకనదేన = ఎఱ్ఱ కలువనంటి చేతితో, పతగం = హంసను, పరిమృజ్య = నిమిరి, తస్య = ఆహంసయొక్క, ముదే = సంతోషముకొఱకు, ప్రియవాదామృత కూపకంఠజాః ; ప్రియ = ఇష్టము లైన, వాదామృత = వాదము లనెడి యమృతములకు, కూప = నిధి యైన, కంఠ = వాగింద్రియమునుండి, జాః = పుట్టినటువంటి, గిరః = వచనములను, మృదు = మెత్తగా, అకిరత్ = చల్లెను.

భుజాగ్రజన్మనా కోకనదేన యని భుజాగ్రమం దుద్భవించిన యెఱ్ఱ కలువచేత నని చెప్పెను గాని హస్త మనెడి ఎఱ్ఱకలువచేత నని చెప్ప నందువలన నుపమేయ మగు హస్త మనుపాత్తమై యుపమాన మైన యెఱ్ఱ కలువమాత్ర మే యుపాత్తమయినందువలన నతిశయోక్త్యలంకారము.

అం దుపమేయ మగు వా స్తమునకు నుపమాన మగు నెట్టిక లవకును నభేదము చెప్పుటవలన నభేదాతిశయో క్తి అది 'ప్రియవాదామృతకూప కంతజాః' అని ప్రియవాక్కుల నమృతముతో రూపించుటవలన నేర్ప డినరూపకముతో గూడియున్నందువలన నా రెంటికి నీట సంసృష్టి.

సమాసములు :

భుజాగ్రజన్మనా:- భుజస్య అగ్రం = భుజాగ్రం, భుజాగ్రే జన్మ యస్య తత్ = భుజాగ్రజన్మ, తేన = భుజాగ్రజన్మనా.

ప్రియవాదామృతకూపకంతజాః:- ప్రియాశ్చ తే వాదాశ్చ = ప్రియవాదాః, ప్రియవాదా ఏవ అమృతాని = ప్రియవాదామృతాని, ప్రియవాదామృతానాం కూపః = ప్రియవాదామృతకూపః, ప్రియవాదామృతకూపశ్చాసౌ కంతశ్చ = ప్రియవాదామృతకూపకంతః; ప్రియవాదామృతకూపకంతాత్ జాయంత ఇతి = ప్రియవాదామృతకూపకంతజా : తాః = ప్రియవాదామృతకూప కంతజాః

భావము :

అనలమహారాజు తనహస్తమును చెంగలువచే నాహంసను నిమిరి దానిని సంతోషపఱచుటకై ప్రియవచనామృతములకు గని యగు తనకంఠ మునం దుద్భవించిన వచనములను వెపజల్లెను. అనగా దానిశరీరమును నిమిరి ప్రియవచనములతో దానిని సంతోషపఱుపసాగెను.

శ్లో॥ న తులావిషయే తవాకృతి
ర్న వచోవర్త్మని తే సుశీలతా।
త్వదుదాహరణాకృతౌ గుణా
ఇతి సాముద్రికసారముద్రణా॥ ౫౧

ప వి. న। తులావిషయే। తవ। ఆకృతిః । న। వచోవర్త్మని। తే। సుశీలతా। త్వదుదాహరణా। ఆకృతౌ। గుణాః। ఇతి। సాముద్రికసారముద్రణా।

టీక॥ (హేహంస = ఓహంసా) తవ = నీయొక్క, ఆకృతిః = ఆకారము, తులావిషయే = సాదృశ్యవిషయమునందు, న = ఉండదు (అనగా సాటి

లేనిది), తే = నీయొక్క, సుశీలతా = మంచినడవడిక, వచోవర్త్మని = వాక్కుల మార్గమునందు. న = లేదు (అనగా చెప్పశక్యము గాదు) (అత ఏవ = ఇందువలననే) ఆకృతౌ = ఆకారమందు, గుణాః = గుణము లను, సాముద్రికసారముద్రణాః సాముద్రిక = సాముద్రికశాస్త్ర వేత్తలయొక్క, సార = సిద్ధాంతములకు. ముద్రణా = ప్రతిపాదన, త్వదుదాహరణా = నిన్నుదాహరణముగా గల్గినది.

సాముద్రికశాస్త్రసిద్ధాంతములకు నీవుదాహరణ మను నుత్తర వాక్యార్థమునకు నీయాకారము సాటిలేనిది, నీసౌశీల్యము చెప్పశక్యము గానిది, అని పూర్వవాక్యార్థమును హేతువుగ జెప్పుటవలన. వాక్యార్థ హేతుకకావ్యలింగాలంకారము.

సమాసములు :-

తులావిషయే:- తులాయాః విషయః = తులావిషయః, తస్మిన్ = తులావిషయే.

సుశీలతా:- శోభనం శీలం యస్య సః = సుశీలః, సుశీలస్య భావః = సుశీలతా.

త్వదుదాహరణా :- త్వమ్ ఉదాహరణం యస్యాస్సా = త్వదుదాహరణా.
సాముద్రికసారముద్రణా :- సారస్య ముద్రణా = సారముద్రణా, సాముద్రికాణాం సారముద్రణా = సాముద్రికసారముద్రణా .

భావము :

ఓహంసా ! నీయాకారము సాటిలేనిది, నీసౌశీల్యము వర్ణింప శక్యము కానిది. "యత్రాకృతిస్తత్ర గుణాః" అని యెందాకృతి గలదో యందే గుణము లుండు నను సాముద్రికశాస్త్రసిద్ధాంతములకు నీవు తగిన యుదాహరణము.

శ్లో॥ న సువర్ణమయీ తనుః పరం
నను కిం వాగపి తావకీ తథా।
న పరం పథి పక్షపాతితా౽
నవలంబే కిము మాదృశేఽపి సా॥ ౫౭

ప. వి. న । సువర్ణమయీ । తనుః । పరం । నను । కిం । వాక్ । అపి । తావకీ । తథా । న । పరం । పథి । పక్షపాతితా । అనవలంబే । కిమ్ । ఉ । మాదృశే । అపి । సా ।

టీక॥ ననుహంస = ఓహంసా, తావకీ = నీదిన, తనుఃపరం = శరీరము మాత్రమే,సువర్ణమయీ = సువర్ణమయము కాదు,కింతు = మఱే మనగా, వాగపి = నీపలుకుగూడ,తథా = అట్లు సువర్ణమయ మైనది, అనగా మంచి వర్ణములతో(గూడినది, అనవలంబే = నిరాధార మైన, పథి పరం = మార్గ మైన ఆకాశమందే, పక్షపాతితా = పక్షపాతము గల్గియుండుట (తెక్కలను విసరుట) న = లేదు, కిము = మఱే మనగా, అనవలంబే = నిరాధార మైన, మాదృశేఽపి = నావంటివానియందును, సా = ఆపక్షపాతము గల్గియుండుట(స్నేహము గల్గియుండుట నీకు(గలదు).

ఇచ్చట తనువును వాక్కును 'సువర్ణమయీ' యని సువర్ణమయ ముగ(జెప్పుటవలన శబ్దశ్లేష, మార్గమందును నాయందును 'పక్షపాతితా' యని పక్షపాతము గల్గియుండుటను జెప్పుటవలన నుభయశ్లేష యని సజా తీయము లగు వీనెండుశ్లేషలకును సంసృష్టి. వీనివలన, తమవాక్కు లకును, పథినలులకును సామ్యము ప్రతీయమాన మగుటవలన నుపమా లంకారము ధ్వనించుటచే నలంకారముతో నలంకారధ్వని.

సమాసములు :

సువర్ణమయీ :- సువర్ణస్య వికారః = సువర్ణమయీ; శోభనాశ్చ తే వర్ణాశ్చ = సువర్ణాః, సువర్ణానాం వికారః = సువర్ణమయీ.

తావకీ:- తవ ఇయం = తావకీ ;

పక్షపాతితా :- పతతీతి = పాతీ, పక్షాభ్యాం పాతీ = పక్షపాతీ, పక్షపాతినః భావః = పక్షపాతితా, పక్షే పాతః పక్షపాతః, పక్షపాతః అస్యాస్తీతి = పక్షపాతీ పక్షపాతినః భావః = పక్షపాతితా.

అనవలంబే:- అవిద్యమానః అవలంబః యస్య సః = అనవలంబః, తస్మిన్ = అనవలంబే

భావము :

ఓ హంసా! నీ శరీరమువూత్రమే సువర్ణమయము గాదు. మఱేమనగా నీ వాక్కులాసైతము సద్వర్ణఘటితములైనందువలన సువర్ణమయములు. నీకు నిరాధార మగు నాకసమునందే తెక్కులావిసరుట యను పక్షిపాతము లేదు, మఱే మనగా నిరాధార మగు నావంటివానివిషయమునందును స్నేహముగల్గియుండుట యను పక్షపాతము గలదు.

శ్లో॥ భృశతాపభృతా మయా భవా
న్మరుదాసాది తుషారసారవాన్।
ధనినామితరస్సతాం పున
ర్గుణవత్సన్నిధిరేవ సన్నిధిః॥ ౫౩

ప. వి. భృశతాపభృతా। మయా। భవాన్। మరుత్। ఆసాది। తుషారసారవాన్।
ధనినామ్। ఇతరః। సతాం। పునః। గుణవత్సన్నిధిః। ఏవ। సన్నిధిః।

టీక॥ భృశతాపభృతా: భృశ = అధిక మైన, తాప = సంతాపమును, భృతా = భరించుచున్న. మయా = నాచే, భవాన్ = నీవు, తుషారసారవాన్ = తుంపురులచే నుత్కృష్ట మగు, మరుత్సన్ = గాలి యగుచు, ఆసాది = పొందబడితిని, హి = ఎట్లనగా, ధనినాం = ధనవంతు లయిన కుబేరుడు మున్నగువారికి, ఇతరః = పద్మశంఖాదిక మే, సన్నిధిః = శ్రేష్ఠ మయిన నిధి యగును, సతాం = విద్వాంసులకో, గుణవత్సన్నిధిరేవ: గుణవత్ = గుణవంతులయొక్క, సన్నిధిరేవ = సాన్నిధ్య మే, సన్నిధిః = గొప్ప నిధి.

ఇచ్చట ఉపమానోపమేయము లగు నిధి హంసలకు వాక్యద్వయ మున బింబప్రతిబింబభావముచే, గుణవత్సన్నిధి – మరుత్తులతో సమాన ధర్మత్వము జెప్పుటవలన దృష్టాంతాలంకారము.

సమాసములు;-

భృశతాపభృతా :– భృశం తాపః = భృశతాపః, భృశతాపం బిభర్తీతి = భృశతాపభృత్, తేన = భృశతాపభృతా.

తుషారసారవాన్ :– తుషారాణాం సారః = తుషారసారః, తుషారసారః అస్య అస్తీతి = తుషారసారవాన్.

గుణవత్సన్నిధిః :– గుణః ఏషామస్తీతి = గుణవంతః, గుణవతాం సన్నిధిః = గుణవత్సన్నిధిః.

సన్నిధిః –: సంశ్చాసౌ నిధిశ్చ = సన్నిధిః.

భావము :

ఓ హంసా! మిక్కిలి సంతాప మనుభవించుచున్న నేను, తుంపరలతో జల్లనైన వాయువుగ నిన్ను బొందితిని. లోకమున కుబేరునివంటి ధనికులకు శంఖ పద్మాదినిధులే సన్నిధులు, కాని, ధనాపేక్ష లేని జ్ఞానులకు నీవంటి గుణవంతుల సాన్నిధ్యమే మహానిధి యగుచున్నది. నీసాన్నిధ్యముచే నాసంతాప మణంగగల దని భావింతును.

శ్లో॥ శతశ్రుతిమాగతైవ సా
త్రిజగన్మోహమహౌషధిర్మమ।
అధునా తవ శంసితేన తు
స్వదృశైవాభిహితామవైమి తామ్॥ ౫౪

ప. వి. శతశః । శ్రుతిమ్ । ఆగతా । ఏవ । సా। త్రిజగన్మోహమహౌషధిః । మమ । అధునా । తవ । శంసితేన । తు। స్వదృశా । ఏవ । అభిహితామ్ । అవైమి । తామ్।

టీక॥ త్రిజగన్మోహమహౌషధిః; త్రిజగత్ = ముల్లోకములను, మోహ = మోహింపఁ జేయుటయందు, మహా = గొప్ప దైన. ఓషధిః = మూలిక యగు, సా = ఆ దమయంతి, శతశః = వందమాఱులు, మమ = నా యొక్క, శ్రుతిం = చెవిని గూర్చి, ఆగతైవ = వచ్చినదే, అధునా = ఇప్పుడు, తవ = నీయొక్క. శంసితేన తు = వచనముచేతనో, స్వదృశైవ = నాకంటిచేతనే, అభిహితామ్ = బోధింపఁబడిన దానినిగ, తాం = ఆ దమయంతిని, అవైమి = తెలిసికొనుచున్నాను.

"త్రిజగన్మోహమహౌషధిః" అని దమయంతిని మూలి: గఁ జెప్పుటవలన రూపకాలంకారము.

సమాసములు:-

త్రిజగన్మోహమహౌషధిః :- త్రిజగతో మోహః, = త్రిజగన్మోహః, మహతీ చ సా ఓషధిశ్చ = మహౌషధిః, త్రిజగన్మోహస్య మహౌషధిః = త్రిజగన్మోహమహౌషధిః.

స్వదృశా :- స్వస్య దృక్ = స్వదృక్, తయా = స్వదృశా.

భావము :

మూడు లోకములను మోహింపఁజేయు మహామూలిక యగు నాదమయంతి పెక్కుమాఱులు నా చెవికి వచ్చియున్నది. కాని యిప్పుడు నీ వామెను గుఱించి చెప్పుటవలన నిజముగ నాకన్నులతోడనే యామెను జూచినట్లు భావించుచున్నాను. ఆప్తవచనము ప్రమాణము గాఁబట్టి యాప్తుఁడ వైన నీవు చెప్పుటవలన దమయంతీప్రత్యక్షమే యయినదిగ భావింతును.

శ్లో॥ అఖిలం విదుషామనావిలం
సుహృదా చ స్వహృదా చ పశ్యతామ్ ।
సవిధేఽపి నసూక్ష్మసాక్షిణీ
వదనాలంకృతిమాత్రమక్షిణీ॥ ౫౫

ప. వి. అఖిలం । విదుషామ్ । అనావిలం । సుహృదా। చ । స్వహృదా। చ । పశ్యతామ్ । సవిధే । అపి । నసూక్ష్మసాక్షిణీ । వదనాలంకృతిమాత్రమ్, అక్షిణీ ।

టీక॥ సుహృదా = అప్తునిచేతను, స్వహృదా చ = తమహృదయముచేతను, అఖిలం = సమస్తమైన యర్థమును, అనావిలం = పరిశుద్ధముగను సందేహరహితముగను, పశ్యతాం = చూచుచున్న, విదుషాం = వివేకవంతులకు, సవిధేఽపి = సమీపమందును, నసూక్ష్మసాక్షిణీ = సూక్ష్మవిషయములను జూపింపఁజాలని, అక్షిణీ = కన్నులు రెండును, వదనాలంకృతిమాత్రమ్ = ముఖమున కలంకారములే యగును (కాని సూక్ష్మవిషయములను జూపజాలినవి కావు).

సమాసములు :

అనావిలమ్ :– న ఆవిలః = అనావిలః, తమ్ = అనావిలమ్.

స్వహృదా :– స్వస్య హృత్ = స్వహృత్, తేన = స్వహృదా.

నసూక్ష్మసాక్షిణీ :– సూక్ష్మస్య సాక్షిణీ = సూక్ష్మసాక్షిణీ, న సూక్ష్మ సాక్షిణీ = నసూక్ష్మసాక్షిణీ.

వదనాలంకృతిమాత్రమ్ :– వదనస్య అలంకృతిః = వదనాలంకృతిః, వదనాలంకృరేవ = వదనాలంకృతిమాత్రమ్

భావము :

ఓ హంసా! ఆప్తనిచేతను తనహృదయముచేతను సమస్తవిషయము లను నిస్సంశయముగను. విపర్యాసరహితముగను వివేకవంతులు తెలిసికొన గలరు.ఎదుట నున్నను సూక్ష్మవిషయములను తెలిసికొనఁజాలని యీ కన్నులు వారి ముఖమున కలంకారములే కాని సూక్ష్మవిషయములను గ్రహింపఁ దోడ్పడవు కావున నాప్తుఁడవయిన నీవు చెప్పెదివిషయములు మిక్కిలి విశ్వసనీయములు.

శ్లో॥ అమితం మధు తత్కథా మమ
శ్రవణప్రాహుణికీకృతా జనైః।
మదనానలబోధనే భవే
త్ఖగ ధాయ్యా ధిగధైర్యధారిణః॥ ౫౬

ప వి. అమితం। మధు, తత్కథా। మమ। శ్రవణప్రాహుణికీకృతా। జనైః, మదనానలబోధనే। భవేత్। ఖగ। ధాయ్యా। ధిక్। అధైర్యధారిణః।

టీ॥ హేఖగ = ఓహంసా, జనైః = జనములచే, మమ = నాయొక్క, శ్రవణ ప్రాహుణికీకృతా: శ్రవణ = చెవులకు, ప్రాహుణికీకృతా = అతిథిగాఁ జేయబడిన, ఆనగా విషయముగాఁ జేయబడిన, అమితం = పరిమితము గాని, మధు = తేనెవలె మధుర మైన, తత్కథా = ఆదమయంతీగుణవర్ణన మను కథ, అధైర్యధారిణః = ధైర్యము దొలగిన, మమ = నాకు, మద

నానలబోధనే: మదనానల = మన్మథాగ్నిని, బోధనే = రగిలించుట యందు, ధాయ్యా = అగ్నిని జక్కగా ప్రజ్వలింపఁజేయు సామిధేని యను ఋక్కుగా, భవేత్ = అగును. ధిక్ = ఇది మిక్కిలి నిందింపదగిన విషయము.

ఇచ్చట దమయంతీకథ ప్రస్తుత మైన మన్మథాగ్నియొక్క ప్రజ్వలన యను కార్యమునకై ధాయ్య యను సామిధేని ఋక్కుగా పరిణమించినది. కాన పరిణామాలంకారము.

సమాసములు :-

తత్కథా :- తస్యాః కథా = తత్కథా.

శ్రవణప్రాహుణికీకృతా :- న ప్రాహుణికా = అప్రాహుణికా, అప్రాహుణికా ప్రాహుణికా సంపద్యమానా కృతా = ప్రాహుణికీకృతా. శ్రవణయోః ప్రాహుణికీకృతా = శ్రవణప్రాహుణికీకృతా.

మదనానలబోధనే :- మదన ఏవ అనలః = మదనానలః, మదనానలస్య బోధనం = మదనానలబోధనం, తస్మిన్ = మదనానలబోధనే.

అధైర్యధారిణః :- ధీరస్య భావః = ధైర్యం, ధైర్యం ధారయతీతి = ధైర్యధారీ, న ధైర్యధారీ = అధైర్యధారీ, తస్య = అధైర్యధారిణః.

భావము :

ఓహంసా! విదర్భదేశమునుండి వచ్చిన జనులు తేనెవలె మధుర మయిన దమయంతీకథను నాకు వినిపించిరి. కాని యాకథ ధైర్యమును గోల్పోయిన నాకు మన్మథాగ్నిని రగిలించు సామిధేని యను ఋక్కుగా మాఱి నన్ను మిక్కిలి బాధించుచున్నది. ఇది చాల కష్ట మయిన విషయము. వేదమున సామిధేను లను బేరుగల ఋక్కులు గలవు. అవి హోమమునకు ముందగ్నిని జక్కగఁ ప్రజ్వలింపఁజేయుటకుఁ బఠింపఁబడును. ఆ సామిధేనులకు ధాయ్య లనియుఁ బేరు గలదు.

శ్లో॥ విషమో మలయాహిమండలీ
విషతాపూ్కరమయో మయోహితః।
బత కాలకళత్రదిగ్భవః
పవనస్తద్విరహానలైధసా॥ ౫౭

వ. వి. విషమః। మలయాహిమండలీవిషపూత్కారమయః । మయా । ఊహిత ః। బత । కాలకళత్రదిగ్భవః । పవనః । తద్విరహానలైధసా ।

టీక॥ విషమః = ప్రతికూలమైనదియు, కాలకళత్రదిగ్భవః = యమునికళత్ర మనఁదగు దక్షిణదిక్కునందుఁ గల్గిన, పవనః = వాయువు (దక్షిణపుగాలి). తద్విరహానలైధసా, తత్ = ఆదమయంతి యొక్క, విరహానల = విరహాగ్నికి, ఏధసా = కట్టెయైన, మయా = నాచే, మలయాహిమండలీవిషపూత్కారమయః; మలయ = మలయ పర్వతమందలి, అహిమండలీ = సర్పసమూహములయొక్క, విషపూత్కారమయః = విషశ్వాసమయముగ, అనగా విషపువిట్టూర్పుల వికారముగ, ఊహితః = ఊహింపబడినది, బత = కష్టము.

"విరహానలైధసా" అని విరహాగ్నికి నలుఁడు తనను కట్టెగ రూపించినందువలన రూపకాలంకారము. మలయమారుతము మలయపర్వముల విషపునిట్టూర్పులుగ నూహింపబడుటవలన నుత్ప్రేక్షాలంకారము. వై రెంటికి నిట సంకరము.

సమాసములు :

మలయాహిమండలీవిషపూత్కారమయః :- అహీనాం మండలీ = అహిమండలీ, మలయే అహిమండలీ = మలయాహిమండలీ, విషస్య పూత్కారః = విషపూత్కారః, మలయాహిమండల్యాః విషపూత్కారః = మలయాహిమండలీవిషపూత్కారః, మలయాహిమండలీవిషపూత్కారస్య. వికారః = మలయాహిమండలీవిషపూత్కారమయః.

కాలకళత్రదిగ్భవః :- కాలస్య కళత్రం = కాలకళత్రమ్, కాలకళత్రం చాసౌ దిక్చ = కాలకళత్రదిక్, కాలకళత్రదిశి భవతీతి = కాలకళత్రదిగ్భవః.

విరహానలైధసా :- విరహస్య అనలః = విరహానలః, విరహానలస్య ఏధః = విరహానలైధః, తేన = విరహానలైధసా.

భావము :

దమయంతీవిరహాగ్ని కింధన మైన నేను యుమునిదిక్కునందు బుట్టుటచేతనే ప్రాణహర మగు దక్షిణపుగాలిని మలయపర్వతమందలి సర్పసంఘముల విషపుఁట్టూర్పులఁగ నూహించితిని.

శ్లో॥ ప్రతిమాసమసౌ నిశాకరః
ఖగ సంగచ్ఛతి యద్దినాధిపమ్ ।
కిము తీవ్రతరై స్తతః కరై
ర్మమ దాహాయ స ధైర్యతస్కరైః॥ ౫౮

ప. వి. ప్రతిమాసమ్ । అసౌ । నిశాకరః । ఖగ । సంగచ్ఛతి । యత్ । దినాధిపమ్ । కిమ్ । ఉ । తీవ్రతరైః । తతః । కరైః । మమ । దాహాయ । సః । ధైర్యతస్కరైః ।

టీక॥ హేఖగ = ఓహంసా, అసౌ = ఆ, నిశాకరః = చంద్రుఁడు, ప్రతిమాసం = ప్రతిమాసము, (అమావాస్యయందు), దినాధిపం = సూర్యుని, సంగచ్ఛతీతి యత్ = కలియుచున్నా డనుట యేది కలదో, తతః = ఆ కలియుటవలన, సః = ఆచంద్రుఁడు, తీవ్రతరైః = మిగుల తీవ్రమైన, (కావుననే), ధైర్యతస్కరైః = ధైర్యము నపహరించెడి, కరైః = (సూర్యునియొద్దనుండి కొనితెచ్చిన) కిరణములచే, మమ = నాయొక్క, దాహాయ = తాపముకొఱకు, సంగచ్ఛతి కిము = కలియుచున్నాడా యేమి.

ఇచ్చట చంద్రుఁడు సూర్యునితో కలియుటకు దాహము ఫలము కాకపోయినను దానిని ఫలముగ భావించుట వలన ఫలోత్ప్రేక్ష.

సమాసములు:

ప్రతిమాసమ్ :– మాసి మాసి = ప్రతిమాసమ్.
దినాధిపమ్ :– దినస్య అధిపః = దినాధిపః, తం = దినాధిపమ్.
తీవ్రతరైః :– అత్యంతం తీవ్రాః = తీవ్రతరాః, తైః = తీవ్రతరైః.

ధైర్యతస్కరైః :– ధీరస్య భావః = ధైర్యమ్. ధైర్యస్య తస్కరాః = ధైర్యతస్కరాః, తైః = ధైర్యతస్కరైః.

భావము :

ఓ హంసా! ఆ చంద్రుడు ప్రతిమాసము అమావాస్యనాడు సూర్యునితో గలియును. సూర్యచంద్రుల సంగమమే యమావాస్య. తన కిరణములకు వేడిమి లేనందువలన చంద్రుడు సూర్యునియొద్దనుండి నా ధైర్యము నపహరించెది తీక్ష్ణము లగు కిరణములను దెచ్చి నన్ను దపింపచేయుటకై యాసూర్యునితో గలియుచున్నాడా యేమి యని నేను భావింతును.

శ్లో॥ కుసుమాని యది స్మరేషవో
న తు వజ్రం విషవల్లిజాని తత్।
హృదయం యదమూముహన్నమూ
ర్మమ యచ్చాతితరామతీతపన్॥

ప. వి. కుసుమాని। యది। స్మరేషవః। న। తు। వజ్రం। విషవల్లిజాని। తత్। హృదయం। యత్। అమూముహన్। అమూః। మమ। యత్। చ। అతితరామ్। అతీతపన్।

టీక॥ స్మరేషవః = మన్మథబాణములు, కుసుమాని = పుష్పములే, వజ్రమ్ = పిడుగు మాత్రము, న యది = కానిచో, తత్ = అప్పుడు, విషవల్లిజాని = విషలతలయందు పుట్టినవి, యత్ = ఏల యనగా, అమూః = ఆ మన్మథబాణములు. మమ = నాయొక్క, హృదయం = హృదయమును, అమూముహన్ = మోహింపజేసినవి, యత్ = ఎందువలన అతితరాం = మిక్కిలి, అతీతపంశ్చ = తపింపునట్లును జేసినవి.

పుష్పములయందు, మోహింపజేయుట, తపింపజేయుట మున్నగు విషకార్యము లుండుటవలన విషలతాభవములుగ నుత్ప్రేక్షింపబడినవి. కాన నుత్ప్రేక్షాలంకారము.

సమాసములు :

స్మరేషవః = స్మరస్య ఇషవః = స్మరేషవః.

విషవల్లికాని :- విషస్య వల్లిః = విషవల్లిః = విషవల్లేః కాయంత ఇతి = విషవల్లికాని.

భావము :

మన్మథునిబాణములు పుష్పములే కాని పిడుగులు కావు. అయినచో వెంటనే మరణమును గల్గింపవలసియున్నవి. కాని యాపుష్పబాణములు విషలతలవలన బుట్టినవి. కావుననే విషము గల్గిన వై నాహృదయమును మోహింపఁజేయుచున్నవి మిక్కిలి తపించునట్లును జేయుచున్నవి.

శ్లో॥ తదిహానవధౌ నిమజ్జతో
మమ కందర్పశరాధినీరధౌ।
భవ పోత ఇవావలంబనం
విధినాకస్మికసృష్టసన్నిధిః॥ ౬౦

ప. వి. తత్ । ఇహ । అనవధౌ । నిమజ్జతః । మమ । కందర్పశరాధినీరధౌ । భవ । పోతః । ఇవ । అవలంబనం । విధినా । ఆకస్మికసృష్టసన్నిధిః.

టీక॥ తత్ = అందువలన, ఇహ = ఈ, అనవధౌ = పారము లేనటువంటి, కందర్పశరాధినీరధౌ, కందర్పశర = మన్మథబాణములవలని, ఆధి = మనోవ్యాధి యను, నీరధౌ = సముద్రమందు, నిమజ్జతః = మునుగుచున్న, మమ = నాకు, విధినా = దైవముచే, ఆకస్మికసృష్టసన్నిధిః, ఆకస్మిక = ఆకస్మికముగ, సృష్ట = కల్పింపఁబడిన, సన్నిధిః = సన్నిధానము గల్గిన, త్వం = నీవు, పోత ఇవ = ఓడవలె, అవలంబనం = ఆధారము, భవ = కమ్ము.

సమాసములు :

అనవధౌ :- అవిద్యమానః అవధిః యస్య సః = అనవధిః, తస్మిన్ = అనవధౌ.

కందర్పశరాధినీరధౌ :- కందర్పస్య శరాః = కందర్పశరాః, కందర్ప శరైః ఆధిః = కందర్పశరాధిః, కందర్పశరాధిరేవ నీరధిః = కందర్ప శరాధినీరధిః, తస్మిన్ = కందర్పశరాధినీరధౌ.

ఆకస్మికసృష్టసన్నిధిః :- అకస్మాదభవం = ఆకస్మికం, ఆకస్మికం సృష్టః = ఆకస్మికసృష్టః, ఆకస్మికసృష్టః సన్నిధిః యస్య సః = ఆకస్మికసృష్టసన్నిధిః

భావము :

కావున నీయపార మగు మన్మథబాణములవలన గల్గిన యీమనస్తాప మను సాగరమందు మునుగుచున్న నాకు దైవముచే నాకస్మికముగ బంపబడిన నీవు ఓడవలె నాధారముగ నుండుము.

శ్లో॥ అథ వా భవతః ప్రవర్తనా
న కథం పిష్టమియం పినష్టి నః।
స్వత ఏవ సతాం పరార్థతా
గ్రహణానాం హి యథా యథార్థతా॥ ౬౧

ప. వి. అథ। వా। భవతః। ప్రవర్తనా। న। కథం। పిష్టమ్। ఇయం। పినష్టి। నః। స్వతః। ఏవ। సతాం। పరార్థతా। గ్రహణానాం। హి। యథా। యథార్థతా।

టీక॥ అథ వా = లేదా, ఇయం = ఈ, నః = మాయొక్క, ప్రవర్తనా = ప్రేరణ, కథం = ఎట్లు, పిష్టం = పిసుక బడినదానిని, న పినష్టి = పిసుకుట లేదు, హి = ఏల యనగా, గ్రహణానాం = జ్ఞానములకు, యథార్థతా = ప్రామాణ్యము, యథా = ఎట్లు, స్వత ఏవ = స్వయముగ గ్రాహ్యమగునో, తథా = అట్లే, సతాం = సత్పురుషులకు, పరార్థతా = పరప్రయోజనమునకై ప్రవృత్తి, స్వత ఏవ = స్వయముగనే కలుగుచున్నది.

'గ్రహణానాం హి యథా యథార్థతా'అని జ్ఞానములకు ప్రామాణ్యమువలె 'సతాం పరార్థతా స్వత ఏవ' అని సత్పురుషులకు పరప్రయో

జనమందు ప్రవృత్తి స్వయముగనే యుండు నని జ్ఞానములకును సత్పురుషులకును ఉపమానోపమేయభావము చెప్పుటవలన నుపమాలంకారము. 'స్వత ఏవ సతాంపరార్థతా' ఇత్యాదిసామాన్యార్థముచే "నిన్ను ప్రేరేపించుట పిష్టపేషణమను" పూర్వార్ధమందలి విశేషార్థము సమర్థింపఁబడుట వలన నర్థాంతరన్యాసాలంకారము. ఈ రెండలంకారములకు సంసృష్టి.

సమాసములు :

పరార్థతా :- పరః అర్థః యేషాం తే = పరార్థాః, పరార్థానాం భావః = పరార్థతా.

భావము :

ఓహంసా! నిన్ను మఱల మాకార్యమునకై ప్రేరణజేయుట పిష్టపేషణము గదా! పిసికి పట్టిన పిండిని పిసుకుట యెట్లు వ్యర్థమో మాయెడ స్వయముగనే శ్రద్ధాసక్తులు గల నిన్నుమఱల ప్రేరణజేయుట గూడ నట్లు వ్యర్థము గదా! ఏల యనగా మీమాంసకమతమునందు జ్ఞానములు స్వయం ప్రమాణములుగనే యుద్భవించును. కావున జ్ఞానములయందుఁ బ్రామాణ్యము నైయాయికమతమునందువలె పరాధీనము కాదు. అవ్విధముగనే సత్పురుషులకు పరోపకారపరాయణత్వము స్వయముగనే యుండును. కాన నీవంటి సజ్జనులు మాయెడ స్వతస్సిద్ధముగనే యుపకారముఁ జేయ సంకల్పించియుందురు. కాన మఱల దానిని తమవంటి సత్పురుషులకు హెచ్చరించుట పిష్టపేషణ మను పునరుక్తివంటిది.

శ్లో॥ తవ వర్త్మని వర్తతాం శివం
పునరస్తు త్వరితం సమాగమః।
అధిసాధయ సాధయేప్సితం
స్మరణీయాస్సమయే వయం వయః॥ ౬౨

ప. వి. తవ । వర్త్మని । వర్తతాం । శివం । పునః । అస్తు । త్వరితం । సమాగమః । అధిసాధయ । సాధయ । ఈప్సితం । స్మరణీయాః । సమయే । వయం । వయః.

టీక॥ హేవయః = ఓహంసా ! తవ = నీయొక్క వర్త్మని = మార్గమందు, శివం = మంగళము, వర్తతాం = ఉండును గాత, త్వరితం = శీఘ్రముగా, పునః = మఱల, సమాగమః = కలయిక, అస్తు = అగును గాత, అధి సాధయ = వెళ్లుము, ఈప్సితం = ఇష్టమును, సాధయ = సాధించుము. సమయే = కార్యసమయమందు, వయం = మేము, స్మరణీయాః = స్మరింపదగినవారము.

సమాసములు :

స్మరణీయాః = స్మర్తుం యోగ్యాః = స్మరణీయాః.

భావము :

ఓహంసా! నీకు మార్గమందు మంగళ ముండును గాత! శీఘ్రములో మనకు మఱల సమాగమమగును గాత. వెళ్లుము, ఇష్టమును సాధించుము. కార్య సమయమందు మమ్ములను మఱువకుము. మాయందే యాసక్తి గల్గి కార్యమును నిర్వహించుము.

శ్లో॥ ఇతి తం స విసృజ్య ధైర్యవాన్
నృపతిస్సూనృతవాగ్బృహస్పతిః।
అవిశద్వనవేశ్మ విస్మిత
శ్చ్రుతిలగ్నైః కలహంసశంసితైః॥ ౬౩

ప. వి. ఇతి। తం। సః। విసృజ్య ధైర్యవాన్। నృపతిః। సూనృత వాగ్బృహస్పతిః। అవిశత్। వనవేశ్మ। విస్మితః। శ్రుతిలగ్నైః। కలహంసశంసితైః.

టీక॥ ధైర్యవాన్ = ధైర్యవంతుడును, సూనృతవాగ్బృహస్పతిః: సూనృతవాక్ = సత్యప్రియవచనములయందు, బృహస్పతిః = దేవగురువైన, సః = ఆ, నృపతిః = నలమహారాజు, ఇతి = ఈ విధముగ, తం = హంసను, విసృజ్య = వదలి, శ్రుతిలగ్నైః = చెవులయందుఁ బడినటువంటి, కలహంసశంసితైః = కలహంసధ్వనులచే, విస్మితస్సన్

= ఆశ్చర్యము జెందినవాడై. వనవేశ్మ = ఉద్యానవనమందలి విహార సౌధమును. ఆవిశత్ = ప్రవేశించెను.

సమాసములు :

ధైర్యవాన్ :- ధైర్యమస్య అస్తీతి = ధైర్యవాన్.

సూనృతవాగ్బృహస్పతిః :- సూనృతాశ్చ తాః వాచశ్చ = సూనృతవాచః, సూనృతవాక్ చ బృహస్పతిః = సూనృతవాగ్బృహస్పతిః.

వనవేశ్మ -వనే వేశ్మ = వనవేశ్మ, తత్ = వనవేశ్మ

శ్రుతిలగ్నైః :- శ్రుతోర్వ్యగ్నాని = శ్రుతిలగ్నాని, తైః = శ్రుతిలగ్నైః.

కలహంసశంసితైః :- కలహంసానాం శంసితాని = కలహంసశంసితాని, తైః = కలహంసశంసితైః

భావము :

ఉపాయ మొకటి లభించినందువలన ధైర్యము వహించినవాడును, సత్య ప్రియసంభాషణములయందు బృహస్పతివంటివాడు నగు నానలమహారాజు హంసను పట్టిపెట్టి కలహంసనాదములు చెవుల సోకుచుండగా విస్మయ మందినవాడై యాయుద్యానమందలి విహారభవనము జొచ్చెను.

శ్లో॥ అథ భీమసుతావలోకనై
స్సఫలం కర్తుమహాస్తదేవ సః।
క్షితిమండలమండనాయితం
నగరం కుండినమండజో యయౌ॥ ౬౪

ప వి. అథ। భీమసుతావలోకనైః। సఫలం। కర్తుమ్। అహాః। తత్। ఏవ। సః। క్షితిమండలమండనాయితం। నగరం। కుండినమ్। అండజః। యయౌ॥

టీక॥ అథ = పిదప, సః = ఆ, అండజః = పక్షి యైన హంస, తత్ = ఆ, అహరేవ = దినమునే, భీమసుతావలోకనైః, భీమసుతా = దమయంతి యొక్క, అవలోకనైః = దర్శనములతో, సఫలం = ప్రయోజనవంత

ముగ,కర్తుం = చేయుటకు, క్షితిమండలమండనాయితమ్; క్షితిమండల = భూమండలమునకు, మండనాయితమ్ = అలంకార మైన, కుండినం = కుండిన మను, నగరం = పట్టణమును గూర్చి, యయౌ = వెళ్లెను.

సమాసములు :

భీమసుతావలోకనై : భీమస్య సుతా = భీమసుతా, భీమసుతాయాః అవలోకనాని = భీమసుతావలోకనాని, తై : = భీమసుతావలోకనై :.

క్షితిమండలమండనాయితమ్ :- క్షితేః మండలమ్ = క్షితిమండలమ్, మండనమివ ఆచరితమ్ = మండనాయితమ్, క్షితిమండలస్య మండనాయితమ్ = క్షితిమండలమండనాయితమ్.

భావము :

అహంస దమయంతీదర్శనములచే నాదినమును సార్థకపఱచుటకై భూమి కంతటికి నలంకార మైన కుండిననగరమునకు బయనమాయెను.

శ్లో॥ ప్రథమం పథి లోచనాతిథిం
పథికప్రార్థితసిద్ధిశంసినమ్।
కలశం జలసంభృతం పురః
కలహంసః కలయాంబభూవ సః॥ ౬౫

ప. వి. ప్రథమం। పథి। లోచనాతిథిం। పథికప్రార్థితసిద్ధిశంసినమ్। కలశం। జలసంభృతం। పురః। కలహంసః। కలయాంబభూవ। సః।

టీక॥ సః = ఆ, కలహంసః = కలహంస, ప్రథమం = మొదట, పథి = మార్గమందు, లోచనాతిథిమ్ = నేత్రములకు ప్రియ మైనదియు, పథికప్రార్థితసిద్ధిశంసినమ్; పథిక = ప్రయాణికులచే, ప్రార్థిత = కోరబడినవిషయమునొక్క, సిద్ధి = సిద్ధిని, శంసినమ్ = సూచించునదియు, జలసంభృతం = నీటితో నిండినదియు నగు, కలశం = కుంభమును, పురః = ఎదుట, కలయాంబభూవ = చూచెను.

సమాసములు :

లోచనాతిథిమ్:-లోచనయోరతిథిః = లోచనాతిథిః, తం = లోచనాతిథిమ్.

పథికప్రార్థితసిద్ధిశంసినమ్ :- పథికైః ప్రార్థితః = పథికప్రార్థితః,

పథికప్రార్థితస్య సిద్ధిః = పథికప్రార్థితసిద్ధిః, పథికప్రార్థితసిద్ధేః శంసీ = పథికప్రార్థితసిద్ధిశంసీ, తం = పథికప్రార్థితసిద్ధిశంసినమ్.

జలసంభృతమ్ :- జలేన సంభృతః = జలసంభృతః, తం = జలసంభృతమ్.

భావము :

ఆకలహంస బయలుదేరగనే మొదట కనులకు ప్రియ మై, ప్రయాణికుల యిష్టసిద్ధిసూచక మైన, నీళ్ళతో నిండిన కుండ నెదుట గాంచెను.

శ్లో॥ అవలంబ్య దిదృక్షయాంబరే
క్షణమాశ్చర్యరసాలసం గతమ్ ।
స విలాసవనేఽవనీభుజః
ఫలమైక్షిష్ట రసాలసంగతమ్॥ ౬౬

ప. వి. అవలంబ్య । దిదృక్షయా। అంబరే । క్షణమ్। ఆశ్చర్యరసాలసం । గతమ్। సః । విలాసవనే । అవనీభుజః । ఫలమ్ । ఐక్షిష్ట । రసాలసంగతమ్ ।

టీ॥ సః = ఆహంస, దిదృక్షయా = పోవలసిన త్రోవను చూడవలయు ననుగోరికచే, అంబరే = ఆకసమందు, క్షణం = క్షణకాలము, ఆశ్చర్య రసాలసమ్: ఆశ్చర్యరస = అద్భుతరసముతో, అలసం = మంద మైన, గతం = నడకను, అవలంబ్య = అవలంబించి, అవనీభుజః = రాజైన నల నియొక్క, విలాసవనే = ఉద్యానమునందు, రసాలసంగతమ్: రసాల = మామిడిచెట్టుతో, సంగతం = సంబద్ధ మయిన, ఫలం = పండును, ఐక్షిష్ట = చూచెను.

సమాసములు :

ఆశ్చర్యరసాలసం :- ఆశ్చర్యమితి రసః = ఆశ్చర్యరసః, ఆశ్చర్యరసేన అలసమ్ = ఆశ్చర్యరసాలసమ్.

రసాలసంగతమ్ :- రసాలేన సంగతః = రసాలసంగతః; తం = రసాలసంగతమ్.

భావము :

ఆహంస పోవలసిన మార్గమును జూడఁగోరిన దై యాయావస్తువులఁ జూచుటచే నేర్పడిన యాశ్చర్యరసముతో మందగమనమును బొంది నలుని యొక్క విలాసవనమంచలి మామిడిచెట్టునం దున్న ఫలమును జూచెను

శ్లో॥ నభసః కలభైరుపాశ్రితం
జలదైర్భూరితరక్షుపన్నగమ్ ।
స దదర్శ పతంగపుంగవో
విటపచ్ఛన్నతరక్షుపం నగమ్ ॥ ౬౭

వ. వి. నభసః । కలభైః । ఉపాశ్రితం । జలదైః । భూరితరక్షుపన్నగమ్ । సః । దదర్శ । పతంగపుంగవః । విటపచ్ఛన్నతరక్షుపం । నగమ్ ।

టీక॥ పతంగపుంగవః = పక్షిశ్రేష్ఠ మయిన హంస, నభసః = ఆకాశమునకు సంబంధించిన, కలభైః = ఏనుఁగగున్నలుగనున్న, జలదైః = మేఘము లతో, ఉపాశ్రితం = వ్యాపింపఁబడినది, భూరితరక్షుపన్నగమ్: భూరి = అధిక మైన, తరక్షు = క్రూరమృగములును, పన్నగం = సర్పములును గల్గినదియు, విటపచ్ఛన్నతరక్షుపమ్: విటప = కొమ్మలతో, చ్ఛన్నతర = మిక్కిలి కప్పఁబడిన, క్షుపం = రెమ్మలుగల్గినదియు నగు, నగం = పర్వతమును, దదర్శ = చూచెను

సమాసములు :

భూరితరక్షుపన్నగమ్ :- తరక్షవశ్చ పన్నగాశ్చ = తరక్షుపన్నగాః. భూరయః తరక్షుపన్నగాః యస్మిన్ సః = భూరితరక్షుపన్నగః, తం = భూరితరక్షుపన్నగమ్.

పతంగపుంగవః:- పుమాన్ గౌః = పుంగవః, పతంగః పుంగవ ఇవ = పతంగపుంగవః.

విటపచ్ఛన్నతరక్షుపమ్ :- అత్యంతం ఛన్నాః = ఛన్నతరాః, విటపైః ఛన్నతరాః = విటపచ్ఛన్నతరాః, విటపచ్ఛన్నతరాః క్షుపాః యస్మిన్ సః = విటపచ్ఛన్నతరక్షుపః; తం = విటపచ్ఛన్నతరక్షుపమ్.

భావము:-

ఆపక్షిశ్రేష్ఠము గగనసంచారు లగు నేను, గుగున్నలతో సమానము లైన మేఘములతో, గూడినది యు, పెక్కు క్రూరమృగములు సర్పములు గల్గినదియు, కొమ్మలతో, గప్పబడిన యెమ్మలు గలదియు నగు నొకపర్వతము, గాంచెను.

శ్లో॥ స యయౌ ధుతపక్షతిః క్షణం
క్షణమూర్ధ్వాయనదుర్విభావనః ।
వితతీకృతనిశ్చలచ్ఛదః
క్షణమాలోకకదత్తకౌతుకః॥ ఓ

ప. వి సః । యయౌ । ధుతపక్షతిః । క్షణం। క్షణమ్। ఊర్ధ్వాయనదుర్విభావనః। వితతీకృతనిశ్చలచ్ఛదః । క్షణమ్ । ఆలోకకదత్తకౌతుకః.

టీక॥ సః = ఆహంస, క్షణం = క్షణకాలము, ధుతపక్షతిః, ధుత = విదిలింప, బడిన, పక్షతిః = పెక్కులమూలములు గలదియు, క్షణం = క్షణకాలము, ఊర్ధ్వాయనదుర్విభావనః, ఊర్ధ్వాయన = ఊర్ధ్వగమనముచే, దుర్విభావనః = చూడ శక్యముగాని దై, క్షణం = క్షణకాలము, వితతీకృత నిశ్చలచ్ఛదః, వితతీకృత = విస్తారము గావింపబడిన, నిశ్చలచ్ఛదః = నిశ్చలము లగు పెక్కులు గల దై, ఆలోకకదత్తకౌతుకః, ఆలోకక = చూపరులకు, దత్త = ఈయబడిన, కౌతుకః = కుతూహలము గల దై, యయౌ = వెళ్లినది.

ఇచ్చట నాకాశమున హంస లెగిరిపోవు నపు డేర్పడు స్వభావ స్థితులు వర్ణింపబడినవి. కాన స్వభావోక్త్యలంకారము.

సమాసములు :-

ధుతపక్షతిః :- ధుతే పక్షతీ యస్య సః = ధుతపక్షతిః.

ఊర్ధ్వాయనదుర్విభావనః :- ఊర్ధ్వమయనం = ఊర్ధ్వాయనమ్, దుఃఖేన విజ్ఞాయితుం శక్యః = దుర్విభావనః, ఊర్ధ్వాయనేన దుర్విభావనః = ఊర్ధ్వాయనదుర్విభావనః,

వితతీకృతనిశ్చలచ్ఛదుఁ :— నిశ్చలౌ చ తౌ ఛదౌ చ = నిశ్చలచ్ఛదౌ, అవితతౌ వితతౌ సంపద్యమానౌ కృతౌ = వితతీకృతౌ, వితతీకృతౌ నిశ్చలచ్ఛదౌ యస్య సుఁ = వితతీకృతనిశ్చలచ్ఛదుఁ.

ఆలోకకదత్తకౌతుకుఁ :— ఆలోకయంతీతి = ఆలోకకాఁ, దత్తం కౌతుకం యేన సుఁ, దత్తకౌతుకుఁ, ఆలోకకేభ్యుఁ దత్తకౌతుకుఁ = ఆలోకకదత్త కౌతుకుఁ.

భావము :

ఆ హంస క్షీణకాలము తెక్కలు విదలించికొనియు క్షీణకాల మాకసమున చాలఁ బైకి పోవుచు కంటి కగఁబడని చై క్షీణకాలము తెక్కలను గదలనీయక పటుచుచున్నదియు నై చూపఱులకుఁ గుతూహల మొసంగుచు నెగిరిపోయినది.

శ్లో॥ తనుదీధితిధారయా రయా
ద్గతయా లోకవిలోకనామసౌ।
ఛదహేమ కషన్నివాలస
త్కషపాషాణనిభే నభస్థ్సలే ॥ ౬౯

ప వి. తనుదీధితిధారయా । రయాత్ । గతయా । లోకవిలోకనామ్ । అసౌ। ఛద హేమ। కషన్ । ఇవ । అలసత్ । కషపాషాణనిభే । నభస్థ్సలే ।

టీక॥ అసౌ = ఈ హంస, రయాత్ = వేగమువలన. (ఉత్పన్నయా = పుట్టి నటువంటి). లోకవిలోకనామ్: లోక = పరీక్షకజనముయొక్కయు, ప్రేక్షకజనముయొక్కయు, విలోకనామ్ = దృష్టిని, గతయా = పొందిన, తనుదీధితిధారయా; తను = శరీరముయొక్క, దీధితి = కాంతియొక్క, ధారయా = రేఖచేతను, తను = సూక్ష్మ మైన దీధితిరేఖయా = ఒరిపిడి గీతచే, కషపాషాణనిభే: కషపాషాణ = ఒరిపిడి రాయితో, నిభే = సమాన మయిన, నభస్థ్సలే = ఆకసమందు, ఛదహేమ = తనతెక్కల బంగారమును, కషన్నివ = రాచుచున్నదో యనునట్లు, అలసత్ = ప్రకాశించెను.

ఇచ్చట "కషపాషాణనిభే నభస్థ్సలే" అని యొరిపిడిరాయివలె నాకాశమును జెప్పుటవలన నుపమాలంకారము.

"ఛదహేమ కషన్నివ" యని తన తెక్కలి బంగారమును (పరీ
క్షకై) తూచుచున్నదో యని చెప్పుటవలన నుత్ప్రేక్షాలంకారము.

సమాసములు :

తనుదీధితిధారయా:- తనోః దీధితిః = తనుదీధితిః, తనుదీధితేః ధారా = తనుదీధితిధారా, తయా = తనుదీధితిధారయా; దీధితేః ధారా = దీధితిధారా, తస్వీ చ సా దీధితిధారా చ = తనుదీధితిధారా, తయా = తనుదీధితిధారయా.

లోకవిలోకనామ్:- లోకస్య విలోకనా = లోకవిలోకనా, తామ్ = లోకవిలోకనామ్.

ఛదహేమ:- ఛదస్య హేమ = ఛదహేమ, తత్ = ఛదహేమ.

కషపాషాణనిభే - కషస్య పాషాణః = కషపాషాణః, కషపాషాణేన సదృశం = కషపాషాణనిభమ్, తస్మిన్ = కషపాషాణనిభే.

నభస్థ్సలే:- నభసః స్థలం = నభస్థ్సలమ్. తస్మిన్ = నభస్థ్సలే

భావము :-

ఈ హంస గగనమార్గమున వేగముగ నెగిరిపోవుచున్నది. అప్పుడు దాని శరీరమందలి కాంతిరేఖ సూక్ష్మ మగు బంగారుగీతగ జనులకు గానబడుచుండినది. ఆసువర్ణరేఖను బట్టి యాహంస తనరెక్కలలోని బంగారము నాకస మునొరిపిడితూయిపై తూచుచున్నదో యనునట్లు కానబడినది. దానివలననాపసిడిగీతను తూచుచున్న జను లాపసిడివన్నెను పరీక్షింపగోరి చూచుచున్న వర్ణపరీక్షకులుగను భావింపబడిరి.

శ్లో॥ వినమద్భిరధఃస్థితైః ఖగై
ర్యుతితి శ్యేననిపాతశంకిభిః।
స నిరైక్షి దృశైకయోపరి
స్యదయూంకారిపతత్రిపద్ధతిః॥ ౭౦

ప. వి. వినమద్భిః। అధస్థ్సితైః। ఖగైః। యుతితి। శ్యేననిపాతశంకిభిః। సః। నిరైక్షి। దృశా। ఏకయా। ఉపరి। స్యదయూంకారిపతత్రిపద్ధతిః.

టీక॥ స్యదఝూంకారిపత్రిపద్ధతిః; స్యద = వేగముచే, ఝూంకారి = "ఝూమ్" అని శబ్దముజేయుచున్న, పత్రిపద్ధతిః; పత్రి = హంసయొక్క, పద్ధతిః = మార్గముగల్గిన, సః = ఆ హంస, శ్యేనవిపాతశంకితైః, శ్యేన = డేగయొక్క, = నిపాత = క్రిందికి దిగుటను, శంకితైః = సందేహించుచున్న, (అత ఏవ = ఇందువలననే) వినమద్భిః = (శరీరము సంకుచితము గావించి) దాగుకొనుచున్న, అధఃస్థితైః = దిగువ నున్న, ఖగైః = పక్షులచే, ద్రాక్ = శీఘ్రముగా, ఏకయా = ఒకటి యగు, దృశా = దృష్టిచే, ఉపరి = పైన నిరీక్షిత = చూడబడినది.

హంసను డేగ యని భావించి దిగువ నున్న పక్షులు భయపడి యెదిగి దాగుకొనుచు నొంటిదృష్టితో బైన బోవుచున్న హంసను చూచినట్లు చెప్పుట భయపడిన పక్షులస్వభావమును జెప్పుట. కాన విట స్వభావోక్త్యలంకారము.

సమాసములు:-

శ్యేననిపాతశంకితైః:- శ్యేనస్య నిపాతః = శ్యేననిపాతః, శ్యేననిపాతం శంకంత ఇతి = శ్యేననిపాతశంకినః, తైః = శ్యేననిపాతశంకితైః.

స్యదఝూంకారిపత్రిపద్ధతిః:- స్యదస్య ఝూంకారః = స్యదఝూంకారః. స్యదఝూంకారః అస్య అస్తీతి = స్యదఝూంకారీ. స్యదఝూంకారీ చాసౌ పత్రీ చ = స్యదఝూంకారిపత్రీ. స్యదఝూంకారిపత్రిణః పద్ధతిః యస్య సః = స్యదఝూంకారిపత్రిపద్ధతిః.

భావము:

ఆ హంస వేగముగా నాకాశముపై నెగిరి పోవుచున్నప్పుడు ఝూంకార ధ్వని వినబడుచుండగా, ఆధ్వనిని డేగ దిగివచ్చు నపు డేర్పడు ధ్వనిగా భావించి క్రింద నున్న పక్షు లొక్కకంటితో బైన నెగిరి పోవుచున్న యాహంసను జూచినవి. డేగలు సాధారణముగ క్రింద సంచరించు పక్షులను దన్నుకొని పోవును. కాన దమ్మి దన్నుకొనిపోవుటకు డేగ దిగివచ్చుచున్నదో యనెడి భయముతో నొదిగి యొంటికంట బైన నెగిరిపోవు హంసను జూచిన వని యాశయము.

శ్లో॥ దదృశే న జనేన యన్నసౌ
భువి తచ్ఛాయమవేక్ష్య తత్క్షణాత్।
దివి దిక్షు వితీర్ణచక్షుషా
పృథువేగద్రుతముక్తదృక్పథః॥ ౭౧

ప వి. దదృశే। న। జనేన। యన్। అసౌ। భువి। తచ్ఛాయమ్। అవేక్ష్య। తత్క్షణాత్। దివి। దిక్షు। వితీర్ణచక్షుషా। పృథువేగద్రుతముక్తదృక్పథః.

టీక॥ యన్ = వెళ్ళుచున్న, అసౌ = ఆ హంస, భువి = భూమియందు, తచ్ఛాయం, తత్ = ఆ హంసయొక్క, ఛాయం = నీడను, అవేక్ష్య = చూచి, తత్క్షణాత్ = ఆక్షణమునుండి, దివి = ఆకాశమందును, దిక్షు = దిక్కులయందును, వితీర్ణచక్షుషా: వితీర్ణ = ఉంచబడిన. చక్షుషా = దృష్టిగల, జనేన = జనముచే, పృథువేగద్రుతముక్తదృక్పథః, పృథు వేగ = అధికవేగముచే, ద్రుత = శీఘ్రముగా. ముక్త = విడువబడిన, దృక్పథః = నేత్రమార్గముగల దై, న దదృశే = చూడబడలేదు.

సమాసములు :

తచ్ఛాయమ్:- తస్య ఛాయా = తచ్ఛాయమ్, తత్ = తచ్ఛాయమ్.
తత్క్షణాత్:- స చాసౌ క్షణశ్చ = తత్క్షణః, తస్మాత్ = తత్క్షణాత్.
వితీర్ణచక్షుషా:- వితీర్ణం చక్షుః యేన సః = వితీర్ణచక్షాః, తేన = వితీర్ణచక్షుషా.

పృథువేగద్రుతముక్తదృక్పథః:- పృథుశ్చాసౌ వేగశ్చ = పృథువేగః, ముక్తశ్చాసౌ దృక్పథశ్చ = ముక్తదృక్పథః, ద్రుతం ముక్తదృక్పథః = ద్రుతముక్తదృక్పథః, పృథువేగేన ద్రుతముక్తదృక్పథః యస్య సః = పృథువేగద్రుతముక్తదృక్పథః.

భావము :

భూమియందలి జను లాకాశమం దెగిరిపోవుచున్న యీ హంసయొక్క నీడను భూమిపై గాంచి వెంటనే యాకసమునకును దిక్కులకును తాము తప్పు దృష్టిని మరల్చినంతకాలములోపలనే యాహంస వేగముగ బోవుచుండుట

వలన వీరిదృష్టిమార్గము నతిక్రమించి పోవుచుండినది. అనగా జనులు భూమిపై పీడను జూచి వెంటనే పైకి దృష్టిని మరల్చినప్పటికిని యా హంస వీరిదృష్టిని దాటిపోయిన దని యాశయము.

శ్లో॥ న వనం పథి శ్రియేఽమునా
క్వచిదప్యుచ్చతరద్రుచారుతమ్।
న సగోత్రజమన్వవాది వా
గతివేగప్రసరద్రుచా రుతమ్॥ ౭౨

ప. వి. న । వనం । పథి । శ్రియే । అమునా । క్వ । చిత్।అపి । ఉచ్చతరద్రు చారుతమ్ । న । సగోత్రజమ్ । అన్వవాది । వా । గతివేగప్రసర ద్రుచా । రుతమ్.

టీక॥ గతివేగప్రసరద్రుచా; గతివేగ = గమనవేగముచే, ప్రసరత్ = ప్రస రించుచున్న, రుచా = కాంతిగల, అమునా = ఈ హంసచే, పథి = మార్గ మందు, క్వ చిదపి = ఎచ్చటను, ఉచ్చతరద్రుచారుతమ్: ఉచ్చతర = మిక్కిలి యెత్తైన, ద్రు = వృక్షముయొక్క, చారుతమ్ = సౌంద ర్యముగల్గిన, వనం = అడవి, న శ్రియే = ఆశ్రయింపఁబడలేదు, సగోత్రజం; సగోత్ర = బంధువులవలన, జం = కల్గిన, రుతం వా = కూత యైనను, నాన్వవాది = అనువదింపఁబడలేదు.

సమాసములు :

ఉచ్చతరద్రుచారుతమ్:- అత్యంతముచ్చాః = ఉచ్చతరాః, ఉచ్చతరాశ్చ తే ద్రవశ్చ = ఉచ్చతరద్రవః, ఉచ్చతరద్రూణాం చారుతా యస్మిన్ తత్ = ఉచ్చతరద్రుచారుతమ్, తత్ = ఉచ్చతరద్రుచారుతమ్.

సగోత్రజమ్:- సమానం గోత్రం యస్య సః = సగోత్రః, సగోత్రాత్ జాయత ఇతి = సగోత్రజమ్.

గతివేగప్రసరద్రుచా:- గతేః వేగః = గతివేగః, గతివేగేన ప్రసరంతీ = గతివేగప్రసరంతీ, గతివేగప్రసరంతీ చ సా రుక్చ = గతివేగప్రసరద్రుక్, తయా = గతివేగప్రసరద్రుచా.

భావము :

తన గమనవేగముతో కాంతిని ప్రసరింప(జేయుచు నాకసమ్ముపై నెగిరి పోవుచున్న యీ హంస యున్నతవృక్షములతో శోభించునట్టి యరణ్యమం దెక్క-డను మార్గమునందు విశ్రాంతి(దీసికొనలేదు; తనకు సజాతీయము లైన హంసలధ్వనులనుగూడ ననువదించలేదు. కేవలము మిత్రకార్యము నిర్వహిం చుటలో నాసక్తి కల్గి వెడలుచున్నది.

శ్లో॥ అథ భీమభుజేన పాలితా
నగరీ మంజురసౌ ధరాజితా।
పతగస్య జగామ దృక్పథం
హరశైలోపమసౌధరాజితా॥ ౭౩

ప. వి. అథ। భీమభుజేన। పాలితా। నగరీ। మంజుః। అసౌ। ధరాజితా। పతగస్య। జగామ। దృక్పథం। హరశైలోపమసౌధరాజితా.

టీక॥ ధరాజితా = భూమిని జయించిన, భీమభుజేన = భీమన్నపాలుని భుజముచే, పాలితా = పాలింప(బడిన దై,హిమశైలోపమసౌధరాజితా; హిమశైల = కైలాసపర్వతముతో. ఉపమ = సమానము లైన, సౌధ = మేడలతో, రాజితా = ప్రకాశించునదియు, మంజుః = సుందర మగు. అసౌ = పూర్వము జెప్ప(బడిన, నగరీ = కుండిననగరము, పతగస్య = హంస యొక్క, దృక్పథం = నేత్రమార్గమును, జగామ = పొందినది.

ఇచ్చట 'హరశైలోపమసౌధరాజితా' అని కైలాసముతో సమాన ములుగ సౌధములను బోల్చినందువలన నుపమాలంకారము. దానితో భీమభుజేనేత్యాదియమకానుప్రాసము సంసృష్టి నొందినది.

సమాసములు :

భీమభుజేన:- భీమస్య భుజః = భీమభుజః, తేన = భీమభుజేన.

దృక్పథమ్;- దృశోః పంథాః = దృక్పథః, తం = దృక్పథమ్.

హరశైలోపమసౌధరాజితా:- హరస్య శైలః = హరశైలః, హరశై

లేన ఉపమా యేషాం తే = హరశై లోపమాః, హరశై లోపమాశ్చ తే సౌధాశ్చ = హరశై లోపమసౌధాః, హరశై లోపమసౌధైః రాజితా = హరశై లోపమసౌధరాజితా.

భావము :

ఇట్లు గగనతలమునై నెగసి పోవుచున్న హంస కొంతదవ్వు బోగనే భూమండలమును జయించిన భీమన్నపాలుని భుజబలచే పరిపాలింపబడుచు వెండికొండ పలె తెల్లని మేడలతో మెఱయుచున్న మనోహరమగు కుండిననగరమును జూచినది.

శ్లో॥ దయితం ప్రతి యత్ర సంతతం
రతిహాసా ఇవ రేజిరే భువః।
స్ఫటికోపలవిగ్రహా గృహాః
శశభృద్భిత్తినిరంకభిత్తయః॥ ౭౪

ప. వి. దయితం। ప్రతి। యత్ర। సంతతం। రతిహాసాః। ఇవ। రేజిరే, భువః। స్ఫటికోపలవిగ్రహాః। గృహాః। శశభృద్భిత్తినిరంకభిత్తయః।

టీక॥ యత్ర = ఏ కుండిననగరమందు, స్ఫటికోపలవిగ్రహాః; స్ఫటికోపల = స్ఫటికరత్నమయములైన, విగ్రహాః = శరీరములుగలవియు, శశభృద్భిత్త నిరంకభిత్తయః; శశభృత్‌భిత్త = చంద్రకాంతశిలాఖండములతో నిర్మింపబడిన, నిరంక = కళంకరహితము లైన, భిత్తయః = గోడలు గల, గృహాః = గృహములు, దయితం ప్రతి = భర్త యైన భీమరాజును గూర్చి, సంతతం = ఎల్లప్పుడు, భువః = భూమి యను నాయికయొక్క, రతిహాసా ఇవ = క్రీడాహాసములవలె, రేజుః = ప్రకాశించినవి.

స్ఫటికోపలవిగ్రహాః గృహాః 'రతిహాసా ఇవ రేజిరే' యని స్ఫటికమణిమయగృహములు భూనాయికయొక్క రతిహాసములుగ నుత్ప్రేక్షింపబడినవి కాన నుత్ప్రేక్షాలంకారము.

సమాసములు :

రతిహాసాః:. రతేః హాసాః = రతిహాసాః.

స్ఫటికోపలవిగ్రహాః:- స్ఫటికా ఇతి ఉపలాః = స్ఫటికోపలాః,

స్ఫటికోపలాః విగ్రహాః యేషాం తే = స్ఫటికోపలవిగ్రహాః. శశభృత్‌భిత్తినిరంకభిత్తయః :- శశం బిభ్రతీతి = శశభృతః, శశభృతాం భిత్తాని = శశభృత్‌భిత్తాని, నిర్గతః అంకః యేభ్యస్తాని = నిరంకాని, విరంకాని చ తాని భిత్తాని చ = భిత్తినిరంకాని, శశభృతాం భిత్తినిరంకాని = శశభృత్‌భిత్తినిరంకైః భిత్తయః యేషాం తే = శశభృత్‌భిత్తినిరంకభిత్తయః; యద్వా - శశభృతాం భిత్తాని శశభృత్‌భిత్తాని, నిరంకాశ్చ తాః భిత్తయశ్చ = నిరంకభిత్తయః, శశభృత్‌భిత్తైః నిరంకభిత్తయః యేషు తే = శశభృద్భిత్తినిరంకభిత్తయః.

భావము :

ఆ కుండినననగరమందు స్ఫటికమణిమయము లైనవియు, స్వచ్ఛము లైన చంద్రకాంతశిలాఖండములచే నిర్మింపఁబడిన గోడలు గలవియు నగు గృహములు మిక్కిలి తెల్లగా నుండుటవలన భూకాంత తనప్రియుఁడగు భీమరాజుపైఁ గనఁబడిన వలపునగవువలెఁ బ్రకాశించినవి.

శ్లో॥ నృపనీలమణీగృహత్విషా
ముపధేర్యత్ర భయేన భాస్వతః।
శరణాప్తమువాస వాసరే
ప్యసదావృత్త్యుదయత్తమం తమః॥ 84

వ. వి. నృపనీలమణీగృహత్విషామ్ । ఉపధేః । యత్ర । భయేన । భాస్వతః । శరణాప్తమ్ । ఉవాస । వాసరే । అపి । అసదావృత్తి । ఉదయత్తమం । తమః ।

టీక॥ యత్ర = ఏకుండిననగరమందు, తమః = చీకటి, భాస్వతః = సూర్యుని వలని, భయేన = భయమువే, నృపనీలమణీగృహత్విషామ్: నృప = భీమరాజుయొక్క, నీలమణీ = ఇంద్రనీలమణిమయము లైన, గృహ = గృహములయొక్క, త్విషాం = కాంతులయొక్క, ఉపధేః = నెపమువలన, శరణాప్తం, శరణ = గృహమును, రక్షకుని, ఆప్తం = పొందినదియు, వాసరే = పగటియందును, అసదా

వృత్తి = పునరావృత్తి లేనివిగను, ఉదయత్తమం = మిక్కిలి యుదయ ముగలదిగను, ఉవాస = నివసించెను.

ఇచ్చట నింద్రనీలమణీమయము లగు గృహములన్యాయముచే చీకటి నిరంతరవాసము గావించిన దని చెప్పుట వలన నపహ్నవాలం కారము.

సమాసములు :

నృపనీలమణీగృహత్విషామ్ :- నీలాశ్చ తాః మణ్యశ్చ = నీలమణ్యాః, నీలమణీమయాశ్చ తే గృహాశ్చ = నీలమణీగృహాః, నృపస్య నీలమణీగృహాః = నృపనీలమణీగృహాః, నృపనీలమణీ గృహాణాం త్విషః = నృపనీలమణీగృహత్విషః, తాసాం = నృపనీలమణీ గృహత్విషామ్.

అసదావృత్తి :- న సతీ = అసతీ, అసతీ ఆవృత్తిః యస్య తత్ = అసదా వృత్తి.

ఉదయత్తమం :- అత్యంతముదయత్ = ఉదయత్తమమ్,

భావము :

ఆకుండినన్నగరమం దింద్రనీలమణీమయము లగు గృహముల నీలపు కాంతుల నెపముచే చీకటి సూర్యునిభయమువలన శరణు గొందిన దై పగటి యందును పునరావృత్తి లేని వసతిని గొందియుండినది.

శ్లో॥ సితదీప్రమణీప్రకల్పితే
యదగారే హసదంకరోదసి ।
నిఖిలాన్నిశి పూర్ణిమా తిథీ
నుపతస్థేఽతిథిరేకికా తిథిః॥ ౭౬

ప. వి సితదీప్రమణీప్రకల్పితే । యదగారే । హసదంకరోదసి । నిఖిలాన్ । నిశి। పూర్ణిమా । తిథీన్ । ఉపతస్థే । అతిథిః । ఏకికా । తిథిః.

టీ॥ సితదీప్రమణీప్రకల్పితే: సిత = తెల్లనివియు, దీప్ర = ప్రకాశించునవియు నగు,మణి = రత్నములచే, ప్రకల్పితే = నిర్మింపబడిన, హసదంకరో

దసి, హసత్ = ప్రకాశించు, అంకరోదసి = ఒడియందలి భూమ్యాకాశములు గల, యదగారే = ఏకుండిననగరగృహములందు, నిశి = రాత్రులందు, నిఖిలాన్ = సమస్తము లైన, తిథీన్ = తిథులను గూర్చి, ఏకికా = ఒక్కటే యైన, పూర్ణిమా = పున్నమ యను, తిథిః = తిథి, అతిథిః = అతిథిగా, ఉపతస్థే = సంభవించినది

తిథి అతిథి యైన దని చెప్పుటవలన విరోధాభాసము. తెల్లని పున్నపుకాంతులవలన నన్నిరాత్రులు పున్నమరాత్రులుగనే యున్న వని చెప్పుటవలన నభేదాతిశయోక్తి.

సమాసములు :

సితదీప్రమణిప్రకల్పితే :– సితాశ్చ తే దీప్రాశ్చ = సితదీప్రాః, సితదీప్రాశ్చ తే మణయశ్చ = సితదీప్రమణయః, సితదీప్రమణిభిః ప్రకల్పితమ్, సితదీప్రమణిప్రకల్పితమ్. తస్మిన్ = సితదీప్రమణిప్రకల్పితే.

యదగారే :– యస్య అగారమ్ = యదగారమ్. తస్మిన్ = యదగారే.

హసదంకరోదసి :– అంకే రోదసీ = అంకరోదసీ, హసతీ అంకరోదసీ యస్మిన్ తత్ = హసదంకరోదః, తస్మిన్ = హసదంకరోదసి.

ఏకికా :– ఏకైవ = ఏకికా.

భావము :

ఆకుండీననగరమందలి గృహములు తెల్లని స్ఫటికమణులచే నిర్మింపఁబడిన వై యెల్లప్పుడు ప్రకాశించుచున్నవి.అందువలన నాగృహములు భూమ్యాకాశములకు వ్యాపించిన వై భూమ్యాకాశములను తమయొడిలో దుంచుకొన్నవిగ మెఱయుచున్నవి. అట్టి ప్రకాశవంతము లైన గృహములయం దన్నిరాత్రులను పున్నమరాత్రులుగనే యుండినవి

శ్లో॥ సుధాతీజనమజ్జనార్ద్రితై
ర్ధుస్మైర్యత్ర కషాయితాశయా ।
న నిశాఽఖిలయాఽపి వాపికా
ప్రససాద గ్రహిలేవ మానినీ॥ ౭౭

ప. వి. సుదతీజనమజ్జనార్పితై ఃఁ । ఘుస్పృణై ఃఁ । యత్ర । కషాయితాళయా । న । నిశా । అఖిలయా । అపి । వాపికా । ప్రససాద । గ్రహిలా । ఇవ । మానినీ।

టీక॥ యత్ర = ఏకుండిననగరమందు, సుదతీజనమజ్జనార్పితై ఃఁ; సుదతీజన = సుందరస్త్రీలయొక్క, మజ్జన = జలకములచే, అర్పితై ఃఁ = ఉంచబడిన, ఘుస్పృణై ఃఁ = కుంకుమములతో, కషాయితాళయా; కషాయిత = పరిమళము గలదిగ జేయబడిన, ఆళయా = మధ్యభాగముగల, కషాయిత (భోగచిహ్నములచే కలుషితము గావింపబడిన), ఆళయా = హృదయముగల) వాపికా = నడబావి (నాయిక), గ్రహిలా = పట్టుదల గల, అనగా దీర్ఘరోషము గల, మానినీవ = మానవతి యగు నాయికవలె, అఖిలయా = సమగ్రమైన, నిశయాఒఒపి = రాత్రిచేతను.(అనగా రాత్రియంతయు నూఱడించుటచేత నని యర్థము) నప్రససాద = తేరలేదు–ఱుఱుడిల్ల లేదు)

వాపిక మానినివలె ప్రసన్నము కాలే దని చెప్పుట వలన నుపమాలంకారము.అది కషాయితాళయా "ప్రససాద" అను శ్లేషచే వను ప్రాణితము.

సమాసములు :

సుదతీజనమజ్జనార్పితై ఃఁ:- శోభనాఃఁ దంతాఃఁ యాసాం తాఃఁ = సుదత్యఃఁ సుదత్య ఏవ జనాఃఁ = సుదతీజనాఃఁ, సుదతీజనానాం మజ్జనాని = సుదతీజనమజ్జనాని, సుదతీజనమజ్జనైఃఁ అర్పితాని = సుదతీజనమజ్జనార్పితాని, తైఃఁ = సుదతీజనమజ్జనార్పితైఃఁ.

కషాయితాళయా:- కషాయఃఁ అస్య సంజాత ఇతి = కషాయితఃఁ. కషాయితఃఁ ఆళయఃఁ యస్యాస్యా = కషాయితాళయా.

వాపికా:- వాప్యేవ = వాపికా.

గ్రహిలా:- గ్రహఃఁ అస్యాఃఁ అస్తీతి = గ్రహిలా.

మానినీ:- మానఃఁ అస్యాఃఁ అస్తీతి = మానినీ.

భావము :

ఆ నగరమందలి సుందరస్త్రీలు నదభావియందు జలకము లాడినపుడు వారిశరీరమున కలదికొనిన కుంకుమలేపములు కఱగి భావి యంతయు కలుషిత

మగుచు ప్రియుని నాయికాంతరసంగమమును తెలిసికొని కోపించిన నాయికవలె రాత్రి యంతయు ప్రసన్నము గాకపోయినది. రాత్రి యంతయు నాయకు డెంత యూఱడించినను మానవతి యగు నాయిక యెట్లు ప్రసాదమును (ఊఱటను) పొందదో, అట్లే యీ నడభావియు ప్రసాదమును (తేటదనమును) పొందలేదు. ఆ నగరస్త్రీల శరీరమందలి కుంకుమలేపము లెంత మిక్కుటములో దీనివల ద్యోతితము.

శ్లో॥ క్షణసీరవయా యయా నిశి
శ్రితవప్రావళియోగపట్టయా।
మణివేశ్మమయం స్మ నిర్మలం
కిమపి జ్యోతిరబాహ్యమీక్ష్యతే॥ ౭౮

ప వి. క్షణసీరవయా । యయా । నిశి । శ్రితవప్రావళియోగపట్టయా । మణివేశ్మమయం । స్మ । నిర్మలం। కిమ్ । అపి । జ్యోతిః । అబాహ్యమ్ । ఈక్ష్యతే.

టీక॥ నిశి = అర్ధరాత్రియందు, క్షణసీరవయా: క్షణ = క్షణకాలము, సీరవయా = (జనపక్షమున) జనులు నిదురించుటవలన నిశ్శబ్ద మైనదియు, (యోగినీపక్షమున) ధ్యానముచే నిశ్శబ్ద మైనదియు శ్రితవప్రావళియోగపట్టయా: శ్రిత = ఆశ్రయింపఁబడిన, వప్రావళియోగపట్టయా = యోపగట్టవంటి ప్రాకారపంక్తి గలదియు, ప్రాకారపంక్తివంటి యోగపట్ట గలదియు నగు. యయా = ఏ కుండిననగరిచే. మణివేశ్మమయం = రత్నగృహరూప మైన, నిర్మలం = శుభ్ర మైన, అబాహ్యం = ఆంతరంగిక మైన, కిమపి = వాఙ్మనస్సులకు విషయము కాని, జ్యోతిః = కాంతి (ఆత్మజ్యోతి). ఈక్ష్యతే స్మ = చూడఁబడుచుండినది.

ఇచ్చట ప్రస్తుత నగరవృత్తాంతముచే నప్రస్తుత మగు యోగిసి వృత్తాంతము స్ఫురించుచున్నది. కాన సమాసోక్త్యలంకారము

సమాసములు :

క్షణసీరవయా:- నిర్గతః రవః యస్యాస్యా = సీరవా, క్షణం సీరవా = క్షణసీరవా, తయా = క్షణసీరవయా.

శ్రీతవప్రావళియోగపట్టయా:-వప్రాణామావళిః = వప్రావళిః; వప్రావళిః యోగపట్టేవ, వప్రావళిరివ యోగపట్టా = వప్రావళియోగపట్టా, శ్రీతవప్రావళియోగపట్టా యయా సా = శ్రీతవప్రావళియోగపట్టా, తయా = శ్రీతవప్రావళియోగపట్టయా.

మణివేశ్మమయమ్:- మణిమయం చ తత్ వేశ్మ చ = మణివేశ్మ, మణివేశ్మనః వికారః = మణివేశ్మమయమ్.

నిర్మలమ్:- నిర్గతం మలం యస్మాత్తత్ = నిర్మలమ్.

అబాహ్యమ్:- బహిర్భవమ్ = బాహ్యమ్. న బాహ్యమ్ = అబాహ్యమ్.

భావము :

అర్ధరాత్రియందు జను లందఱు నిద్రించినపుడు క్షణకాల మా కుండిన నగరి నిశ్శబ్ద మైయుండును. ఆనగరి యోగపట్టవంటి ప్రాకారపంక్తిచే బరివేష్టింపబడి, ప్రాకారమువంటి యోగపట్టను ధరించిన యోగినిని స్ఫురింపఁజేయుచు నిశ్శబ్దరాత్రియందు యోగపట్టను శరీరము చుట్టును బంధించుకొని యింద్రియముల నాత్మాభిముఖము గావించుకొని యోగి యాంతరంగిక మైన యాత్మజ్యోతిని వీక్షించునట్లు మణిసౌధమయ మగు జ్యోతిని వీక్షించుచున్నది. యోగులు ధ్యానదశయందు నిశ్చలత్వమేర్పడుటకై శరీరము చుట్టును యోగపట్టను బంధించుకొనెదరు. అవ్విధముగనే ప్రాకారపంక్తి కుండిననగరికి యోగపట్టవలె నున్నది.

శ్లో॥ విలాస జలాశయోదరే
క్వచన ద్యౌరనుబింబితేవ యా।
పరిఖాకపటస్ఫుటస్ఫురత్
ప్రతిబింబానవలంబితాంబుని॥ ౭౯

ప వి. విలాస। జలాశయోదరే। క్వ। చన। ద్యౌః। అనుబింబితా। ఇవ। యా। పరిఖాకపటస్ఫుటస్ఫురత్ ప్రతిబింబానవలంబితాంబుని.

టీక॥ యా = ఏ కుండిననగరము, పరిఖాకపటస్ఫుటస్ఫురత్ ప్రతిబింబానవలంబితాంబుని: పరిఖా = అగడ్త యను, కపట = మిషచే, స్ఫుట = స్పష్టముగ, స్ఫురత్ = ప్రకాశించు, ప్రతిబింబ = ప్రతిబింబముచే, అనవలం

బిత = మధ్యభాగమున గ్రహింపఁబడని. అంబుని = ఉదకముగల, క్వచన = ఒకానొక, జలాశయోదరే: జలాశయ = కొలనియొక్క, ఉదరే = మధ్యభాగమందు. అనుబింబితా = ప్రతిఫలించిన, ద్యౌరివ = స్వర్గము వలె, విలలాస = ప్రకాశించినది.

చుట్టును అగడ్త గల్గి మధ్య నున్న కుండిననగరము మధ్యభాగ మందు స్వర్గము ప్రతిబింబించి యంచులలో ప్రతిబింబ మంటనందువల ననుదకముకనఁబడు నొకానొక కొలనుగా నుత్ప్రేక్షింపఁబడినది. కాన నుత్ప్రేక్షాలంకారము.

సమాసములు :

జలాశయోదరే:- జలానామాశయః = జలాశయః, జలాశయస్య ఉదరం = జలాశయోదరమ్, తస్మిన్ = జలాశయోదరే.

పరిఖాకపటస్ఫుటస్ఫురత్ప్రతిబింబానవలంబితాంబుని :- పరిఖైవ కపటః = పరిఖాకపటః, స్ఫుటం స్ఫురన్ = స్ఫుటస్ఫురన్, స్ఫుటస్ఫురంశ్చాసౌ ప్రతిబింబశ్చ = స్ఫుటస్ఫురత్ప్రతిబింబః, స్ఫుటస్ఫురత్ప్రతిబింబేన అనవలంబితం = స్ఫుటస్ఫురత్ప్రతిబింబానవలంబితం, స్ఫుటస్ఫురత్ప్ర తిబింబానవలంబితం చ తత్ అంబు చ = స్ఫుటస్ఫురత్ప్రతిబింబానవలం బితాంబు. పరిఖాకపటేన స్ఫుటస్ఫురత్ప్రతిబింబానవలంబితాంబు యస్మిన్ తత్ = పరిఖాకపటస్ఫుటస్ఫురత్ప్రతిబింబానవలంబితాంబు. తస్మిన్ = పరిఖాకపటస్ఫుటస్ఫురత్ ప్రతిబింబానవలంబితాంబుని.

భావము :

చుట్టును నగడ్త గల యాకుండిననగరము ఒకానొక కొలనిమధ్యభాగమున ప్రతిబింబించిన స్వర్గమువలె శోభించినది. కుండిననగర మున్న ప్రదేశ మంతయు నొకకొలనువలె భావింపవలయును. ఆకొలనిమధ్యభాగమున స్వర్గముయొక్క ప్రతిబింబమే కుండిననగర మనియు, దానియంచులలో స్వర్గముయొక్క ప్రతి బింబ మంటనందువలన నాభాగమాత్ర మగడ్తగను గానవచ్చుచున్నదే కాని వాస్తవస్థితిలో నది స్వర్గప్రతిబింబముతో గూడిన కొలనుమాత్రమే. ఇట్లు భావించుటవలన కుండిననగరమునందు స్వర్గవైభవ మున్న దని యభిప్రాయము ద్యోతితము.

శ్లో॥ వ్రజతే దివి యద్గృహావళీ
చలచేలాంచలదండతాడనాః।
వ్యతరన్నరుణాయ విశ్రమం
సృజతే హేళిహయాళికాలనామ్॥ ౮౦

ప. వి. వ్రజతే। దివి। యద్గృహావళీచలచేలాంచలదండతాడనాః। వ్యతరన్। అరుణాయ। విశ్రమం। సృజతే। హేళిహయాళికాలనామ్।

టీక॥ యద్గృహావళీచలచేలాంచలదండతాడనాః; యత్ = ఏకుండిననగరమందలి, గృహావళీ = గృహపంక్తుల పైభాగములయందు, చల = కదలుచున్న, చేల = ధ్వజములయొక్క, అంచల = కొనలనెడి, దండతాడనాః = జాటికట్టబెబ్బలు, దివి = ఆకాశమందు, వ్రజతే = వెళ్లుచున్న, హేళిహయాళికాలనామ్; హేళి = సూర్యునియొక్క, హయాళి = అశ్వపంక్తికి, కాలనామ్ = తోలుటను, సృజతే = చేయుచున్న, అరుణాయ = అరుణుని కొఱకు, విశ్రమం = విశ్రాంతిని, వ్యతరన్ = ఇచ్చినవి.

ఇచ్చట సూర్యుని యశ్వములకు సౌధపతాకముల యంచులు కొరడాదెబ్బల నిచ్చు సంబంధము లేకపోయినను, ఆసబంధ మున్నట్లు చెప్పుటవలన సంబంధాతిశయోక్త్యలంకారము. దానిచే గృహములు సూర్య మండలము నంటియున్న వను వస్తువు ధ్వనించుటవలన నలంకారముచే వస్తుధ్వని.

సమాసములు :

యద్గృహావళీచలచేలాంచలదండతాడనాః :— యస్యాం గృహాః = యద్గృహాః, యద్గృహానామావళ్యః = యద్గృహావళ్యః, చేలానామంచలాః = చేలాంచలాః, చలాశ్చ తే చేలాంచలాశ్చ = చలచేలాంచలాః. యద్గృహావళీనాం చలచేలాంచలాః, = యద్గృహావళీచలచేలాంచలాః, యద్గృహావళీచలచేలాంచలా ఏవ దండాః = యద్గృహావళీచలచేలాంచలదండాః. యద్గృహావళీచలచేలాంచలదండైః తాడనాః = యద్గృహావళీచలచేలాంచలదండతాడనాః.

హేళిహయాళికాలనామ్ :— హేళేః హయాః = హేళిహయాః, హేళిహయానామాళయః = హేళిహయాళయః, హేళిహయాళీనాం కాలనా = హేళిహయాళికాలనా, తామ్ = హేళిహయాళికాలనామ్.

• భావము :

కుంచినగరమందలి మేడలపైని పెక్కుములచలించునంచుల దెబ్బలతో సూర్యాశ్వములను దోలుచున్న యరుణునికి విశ్రాంతి నిచ్చినవి. ఆపెక్కుములు సూర్యమార్గమువఱకును వ్యాపించియుండుటవలన గాలికి గదలుచున్న యాపెక్కుముల యంచులవలని దెబ్బలు సూర్యునిగుఱ్ఱములకు దగులుటవలన నవి యరుణుని కొరడాదెబ్బల యవసరము లేకయే పరుగిడుచుండినవి. అందువలన గొంతకాలము సూర్యరథసారథి యగు నరుణునికి విశ్రాంతి లభించినది. ఆనగరమందలి సౌధములు గగనపర్యంతము వ్యాపించి యున్న వనుట ముఖ్యాశయము.

శ్లో॥ క్షితిగర్భధరాంబరాలయై
స్తలమధ్యోపరిపూరితాం పృథక్ ।
జగతాం ఖలు యాఽఖిలాద్భుతాఽ
జని సారైర్నిజచిహ్నధారిభిః॥ ౮౧

ప. వి. క్షితిగర్భధరాంబరాలయైః । తలమధ్యోపరిపూరితామ్ । పృథక్ । జగతాం । ఖలు । యా । అఖిలా । అద్భుతా । అజని । సారైః । నిజచిహ్నధారిభిః.

టీక॥ తలమధ్యోపరిపూరితామ్: తల = అడుగుభాగమును, మధ్య = భూమిని, ఉపరి = పైభాగమును, పూరితామ్ = నింపుచున్న. జగతాం = పాతాళ భూమి స్వర్గలోకములకు, పృథక్ = ప్రత్యేకముగ. నిజచిహ్నధారిభిః: నిజ = తమ వైన, చిహ్న = గుఱ్తు లగు నిధి అన్నపాన ప్రసాదములను. ధారిభిః = ధరించుచున్నటువంటి. సారైః = ఉత్కృష్టపదార్థములతో. క్షితిగర్భధరాంబరాలయైః: క్షితిగర్భ = భూగర్భమునందలి, ధర = భూమియందలి, అంబర = ఆకాశమందలి, ఆలయైః = గృహములచే. (అనగా భూగర్భమునుండి మూడంతస్తులమేడలచే) యా =

ఏకుండినసగరము, అఖిలా = సమగ్ర మైనది, అద్భుతా = ఆశ్చర్య కరముగా, అజని = అయినది.

క్షితిగర్భధరాంబరాలయములకు తలమధ్యోపరిపూరకములకును వాని చిహ్నములకును యథాక్రమముగ నన్వయ మేర్పడినది. కాన యథాసంఖ్యాలంకారము.

సమాసములు :

క్షితిగర్భధరాంబరాలయై:- క్షితేః గర్భః = క్షితిగర్భః, క్షితిగర్భశ్చ ధరా చ అంబరం చ = క్షితిగర్భధరాంబరాణి, క్షితిగర్భధరాంబరాణా మాలయాః = క్షితిగర్భధరాంబరాలయాః, తైః = క్షితిగర్భధరాంబ రాలయైః.

తలమధ్యోపరిపూరిణామ్:- తలం చ మధ్యం చ ఉపరి చ = తలమధ్యో పరి, తలమధ్యోపరి పూరయంతీతి = తలమధ్యోపరిపూరీణి, తేషాం = తలమధ్యోపరిపూరిణామ్.

నిజచిహ్నధారిభిః:- నిజాని చ తాని చిహ్నాని చ = నిజచిహ్నాని, నిజ చిహ్నాని ధారయంతీతి = నిజచిహ్నధారిణః, తైః = నిజచిహ్నధారిభిః.

భావము :

ఆకుండిననగరమందు భూమియడుగుభాగమును, భూమిపైభాగమును ఆకసమును నింపుచు మూడులోకములును, ప్రతిగృహమునందు నున్నవి. ఆ మూడులోకము లగు పాతాళ-భూ-స్వర్గములలోని సారభూతము లగుపదార్థములు విధ్యున్నపానప్రకృందనాదులు. అందు పాతాళముయొక్క చిహ్నము నిధివర్గము. భూమియొక్క చిహ్నము అన్నపానాదికము, స్వర్గలోకముయొక్క చిహ్నము ప్రకృందనాదికము. ఇటువంటి ఆయాలోకముల సారభూతపదార్థములతో భూగర్భ గృహ భూవృష్టగృహ అంబరగృహములు, (అనగా, భూగర్భమునుండి మూ డంతస్తులమేడలు) నింపబడియున్నవి. అట్టిగృహములచే నాపట్టణ మంతయు నొకయద్భుతముగా నుండినది.

శ్లో॥ దధదంబుదనీలకంఠతాం
వహదత్యచ్ఛసుధోజ్జ్వలం వపుః।
కథమృచ్ఛతు యత్ర నామ న
క్షితిభృన్మందిరమిందుమౌళితామ్॥ ౮౨

ప. వి దధత్ । అంబుదనీలకంఠతామ్ । వహత్ । అత్యచ్ఛసుధోజ్జ్వలం । వపుః । కథమ్ । ఋచ్ఛతు । యత్ర । నామ । న । క్షితిభృన్మందిరమ్ । ఇందుమౌళితామ్ ।

టీక॥ యత్ర = ఏ పట్టణమందు, అంబుదనీలకంఠతాం; అంబుద = మేఘముల చేతను, మేఘములవలెను. నీలకంఠతాం. నీల = నల్లని. కంఠతాం = శిఖిసమీపమును, కంఠమును కల్గియుండుటను. దధత్ = దరించునదియు, అత్యచ్ఛసుధోజ్జ్వలం; అత్యచ్ఛ = మిక్కిలి స్వచ్ఛమయిన, సుధా = సున్నముతో, అమృతమువలెను. ఉజ్జ్వలం = ప్రకాశించునట్టి, వపుః = శరీరమును, వహత్ = వహించునదియు నగు. క్షితిభృన్మందిరమ్; క్షితి భృత్ = భూభర్త యగు భీమసేనుని, మందిరమ్ = భవనము, ఇందు మౌళితాం = చంద్రమండలవ్యాప్త మగు శిఖరము గల్గియుండుటను, (చంద్రశేఖరత్వమును) కథం నామ = ఎట్లు, నఋచ్ఛతు = పొందదు.

శ్లిష్టవిశేషణవిశేష్యములు ప్రకృతార్థమును చెప్పుటచేతనే పర్యవసితము లైనందువలన నిట నీశ్వరరూపార్థప్రతీతి ధ్వని యగుచున్నది.

సమాసములు :

అంబుదనీలకంఠతామ్:- నీలశ్చాసౌ కంఠశ్చ = నీలకంఠః. అంబుదైః నీలకంఠః యస్య తత్ = అంబుదనీలకంఠమ్. అంబుదనీలకంఠస్య భావః = అంబుదనీలకంఠతా, తాం = అంబుదనీలకంఠతాం; అంబుదవత్ నీలకంఠః యస్య సః = అంబుదనీలకంఠః. అంబుదనీలకంఠస్య భావః = అంబుదనీలకంఠతా, తాం = అంబుదనీలకంఠతామ్.

అత్యచ్ఛసుధోజ్జ్వలమ్ :- అత్యంతమచ్ఛ = అత్యచ్ఛ. అత్యచ్ఛ చ సా సుధా చ = అత్యచ్ఛసుధా, అత్యచ్ఛసుధయా ఉజ్జ్వలం = అత్యచ్ఛసుధో

జ్వలమ్, తత్ = అత్యచ్ఛసుధోజ్జ్వలమ్: అత్యచ్ఛసుధావత్ ఉజ్జ్వలమ్ = అత్యచ్ఛసుధోజ్జ్వలమ్, తత్ అత్యచ్ఛసుధోజ్జ్వలమ్.

క్షితిభృన్మందిరమ్ :- క్షితిభృతః మందిరమ్ = క్షితిభృన్మందిరమ్, తత్ = క్షితిభృన్మందిరమ్.

ఇందుమౌళితామ్ :- ఇందుః మౌళౌ యస్య తత్ = ఇందుమౌళి, ఇందుమౌళినః భావః = ఇందుమౌళితా, తాం = ఇందుమౌళితామ్; ఇందుః మౌళౌ యస్య సః = ఇందుమౌళిః, ఇందుమౌళేః భావః = ఇందుమౌళితా, తామ్ = ఇందుమౌళితామ్.

భావము :

ఆ నగరియందలి రాజభవనము మేఘసంచారముచే నల్ల నైన కంత ప్రదేశము గల్గి మిక్కిలి తెల్లని సున్నపు పూతచే ధవళ మయిన ధై గగనమును స్పృశించుటచే చంద్రుని శిఖరమున నిడికొని చంద్రమౌళి యై (శివుడై) మేఘమువలె నల్లని కంఠమును మిక్కిలి స్వచ్ఛమైన యమృతము వంటి దేహకాంతియు గల్గిన చంద్రశేఖరుడగు శివునితో సామ్యము వహించి చంద్రమౌళిత్వము నేల పొందుదు. తప్పక పొందగల దని యూహ యము రాజ భవనమున కంతటి యౌన్నత్యము తగినది. నీలకంఠుడగు శివుడు చంద్ర మౌళి యై సర్వేశ్వరుడయినట్లు, నీలకంఠ మగు నారాజభవనము కూడ చంద్రమౌళిత్వమును వహించి సర్వభవనరాజ మయిన దని సారాంశము.

శ్లో॥ బహురూపకసాలభంజికా
ముఖచంద్రేషు కళంకరంకవః।
యదనేకసౌధకంధరా
హరిభిః కుక్షిగతీకృతా ఇవ॥ ౮౩

వ. వి. బహురూపకసాలభంజికాముఖచంద్రేషు। కళంకరంకవః। యదనేక సౌధకంధరాహరిభిః। కుక్షిగతీకృతాః। ఇవ।

టీక॥ బహురూప-సాలభంజికాముఖచంద్రేషు: బహురూపక = మిక్కిలి సౌందర్యముగల, సాలభంజికా = బొమ్మలయొక్క, ముఖచంద్రేషు = ముఖచంద్రులయందు, కలంకరంకవః; కలంక = కలంకము లను,

కంకవః = జింకలు, యదనేకకసౌధకంధరాహరిభిః; యత్ = ఏ నగర మందలి, అనేక = అనేకము లైన, సౌధ = మేడలయందలి, కంధరా = కంఠప్రదేశమందలి, హరిభిః = సింహములచే, కుక్షిగతీకృతా ఇవ = పొట్ట బెట్టుకొనబడినవో యనునట్లుండినవి.

సాలభంజికల ముఖచంద్రులయందు కళంకభూతము లైన జింకలు కానరా నందువలన, అందలి జింకలు సౌధాగ్రములపై నున్న సింహ ప్రతిమలచే పొట్టబెట్టుకొనబడినవో యన్నట్లు భావింపబడుటవలన నిట నుత్ప్రేక్షాలంకారము.

సమాసములు :

బహురూపకసాలభంజికాముఖచంద్రేషు:- బహు రూపం యాసాం తాః = బహురూపకాః, బహురూపకాశ్చ తాః సాలభంజికాశ్చ = బహురూపక సాలభంజికాః, బహురూపకసాలభంజికానాం ముఖచంద్రాః = బహు రూపకసాలభంజికాముఖచంద్రాః, తేషు = బహురూపకసాలభంజికా ముఖచంద్రేషు.

కలంకరంకవః:- కలంకా ఏవ రంకవః = కలంకరంకవః.

యదనేకకసౌధకంధరాహరిభిః :- అనేకకాశ్చ తే సౌధాశ్చ = అనేక కసౌధాః, యస్యాః అనేకకసౌధాః = యదనేకకసౌధాః యదనేకకసౌధా నాం కంధరాః = యదనేకకసౌధకంధరాః, యదనేకకసౌధకంధరాసు హరయః = యదనేకకసౌధకంధరాహరయః, తైః = యదనేకకసౌధ కంధరాహరిభిః.

కుక్షిగతీకృతాః:- కుక్షౌ గతాః = కుక్షిగతాః, అకుక్షిగతాః కుక్షిగతాః సమ్ప ద్యమానాః కృతాః = కుక్షిగతీకృతాః.

భావము :

ఆ నగరమందలి బొమ్మలు మిక్కిలి సౌందర్యవంతము లై ప్రకాశించు చున్నవి. ఆ బొమ్మల ముఖచంద్రులలో కళంకము లైన జింకలు కానరావు. ఆ జింకలు, ఆ మేడల పైభాగములయందలి సింహ ప్రతిమలచే భక్షింపబడినవో యను నట్లు గానవచ్చుచున్నవి. లేనివో నా బొమ్మల ముఖచంద్రులు నిష్కలంకు

లగుటకు కారణ మేమి యున్నది? కావున భవనాగ్రములపైని సింహప్రతిమలు భవనములందలి సాలభంజికల ముఖచంద్రులలోని కళంకహరిణములను భక్షించినవి.

శ్లో॥ బలిసద్మదివం సతథ్యవా
గుపరి స్మాహ దివోఽపి నారదః।
అధరాఽఽథ కృతా యయేవ సా
విపరీతాఽజని భూమిభూషయా॥ ౯౪

ప. వి. బలిసద్మదివం। సః। తథ్యవాక్। ఉపరి। స్మ। ఆహ। దివః। అపి। నారదః। అధరా। అథ। కృతా। యయా। ఇవ। సా। విపరీతా। అజని। భూమిభూషయా.

టీక॥ సః = ప్రసిద్ధుడైన, తథ్యవాక్ = సత్యవచనముగల్గిన, నారదః = నారదమహర్షి, బలిసద్మదివమ్: బలిసద్మ = బలిచక్రవర్తిస్థాన మయిన, దివం = స్వర్గమును, (అనగా పాతాళస్వర్గమును) దివోఽపి = మేరు స్వర్గముకంటెను, ఉపరి = పైభాగమున నుండినదిగను, ఉత్కృష్టముగను, ఆహ స్మ = చెప్పుచుండెను, అథ = ఇప్పుడు, భూమిభూషయా = భూమికి నలంకార మైన, యయా = ఏకుండిననగరిచే, అధరా = తక్కువ యైనదిగను, దిగువ నున్నదిగను, కృతేవ = చేయబడినదో యన్నట్లున్నది. సా = ఆ బలినివాసస్థాన మగు స్వర్గము, విపరీతా = నారదవచనమునకు విపరీతముగ, అజని = ఏర్పడినది.

స్వర్గముకంటెను నున్నతస్థానమం దున్న బలిస్వర్గము కుండిన నగరముచే దిగువ నున్నదిగ జేయబడినదో యనున ట్లున్న దని చెప్పుటచే నిది నుత్ప్రేక్షాలంకారము.

సమాసములు :

బలిసద్మదివమ్:- బలేః సద్మ = బలిసద్మ. బలిసద్మైవ ద్యౌః = బలిసద్మద్యౌః. తాం = బలిసద్మదివమ్.

తథ్యవాక్:- తథ్యా వాక్ యస్య సః = తథ్యవాక్.

భూమిభూషయా:- భూమేః భూషా = భూమిభూషా, తయా = భూమి భూషయా.

భావము :

సత్యవాక్కుగల నారదమహర్షి బలిస్వర్గము మేరుస్వర్గముకంటె నుత్కృష్ట మనియు నున్నత మైన దనియు చెప్పెను. కాని యా బలిస్వర్గము కూడ కుండిననగరముకంటెను నికృష్ట మై క్రిందికి దించఁబడినది కాన నా నారద మహర్షివచన మీ విషయమున విపరీతము గావింపఁబడినది. అనగా కుండిన నగరము మేరుస్వర్గము బలిస్వర్గమును మించిన యౌన్నత్యవైభవములతో విలసిల్లుచున్న దని యాశయము.

"స్వర్గాదప్యతిరమణీయాని పాతాళాని" యని విష్ణుపురాణమున నారద వచనము ననుసరించి బలిస్వర్గము మేరుస్వర్గముకంటె నుత్కృష్ట మని యిటఁ జెప్పఁబడినది.

శ్లో॥ ప్రతిహట్టపథే ఘరట్టజాత్
పథికాహ్వానదసక్తుసౌరభే।
కలహాన్న ఘనాన్ యదుత్థితా
దధునాప్యుజ్ఝతి ఘర్ఘరస్వరః॥ ౮౫

వ. వి ప్రతిహట్టపథే। ఘరట్టజాత్ । పథికాహ్వానదసక్తుసౌరభే। కలహాత్ । న, ఘనాన్ । యదుత్థితాత్ । అధునా । అపి । ఉజ్ఝతి । ఘర్ఘరస్వరః.

టీక॥ పథికాహ్వానదసక్తుసౌరభే: పథిక = బాటసారులకు, ఆహ్వానద = పిలుపు నిచ్చునట్టి, సక్తు = పేలాలయొక్క, సౌరభే = పరిమళముగల, ప్రతి హట్టపథే = ఒక్కొక్క అంగడివీధియందును, ఘరట్టజాత్ = తిరుగలి వలన నేర్పడిన, యదుత్థితాత్ = ఏ నగరమం దేర్పడిన, కలహాత్ = కలహామువలనఁ గల్గిన, ఘర్ఘరస్వరః = ఘర ఘరధ్వని, ఘనాన్ = మేఘములను, అధునాఽపి = ఇప్పటికిని, నోజ్ఝతి = విడుచుటలేదు.

ఇచ్చట మేఘములకు తిరుగళ్లతోటి కలహాసంబంధము లేక పోయిన సంబంధము జెప్పటవలన నతిశయోక్త్యలంకారము. ఘర్ఘర

ధ్వనికి తిరుగళ్లతోటి కలహము హేతువుగా భావింపఁబడుటవలన నుత్ప్రేక్ష. వ్యంజకప్రయోగము లేనందువలన నది గమ్యము. అతిశయోక్త్యుత్ప్రేక్షల కిట సంకరము.

సమాసములు:

ప్రతిహట్టపథే:- హట్టే హట్టే = ప్రతిహట్టమ్, ప్రతిహట్టం పంథాః = ప్రతిహట్టపథః, తస్మిన్ = ప్రతిహట్టపథే.

ఘరట్టజాత్:- ఘరట్టాత్ జాయత ఇతి = ఘరట్టజః, తస్మాత్ = ఘరట్టజాత్.

పథికాహ్వానదసక్తుసౌరభే:- పథి భవాః = పథికాః, పథికానామాహ్వానం = పథికాహ్వానం, పథికాహ్వానం దదాతీతి = పథికాహ్వానదం, సక్తూనాం సౌరభం = సక్తుసౌరభమ్, పథికాహ్వానదం సక్తుసౌరభం యస్మిన్ సః = పథికాహ్వానదసౌరభః, తస్మిన్ = పథికాహ్వానదసక్తుసౌరభే.

యదుత్థితాత్:- యస్యాఃఉత్థితః = యదుత్థితః, తస్మాత్ = యదుత్థితాత్.

ఘర్ఘరస్వరః:- ఘర్ఘర ఇతి స్వరః = ఘర్ఘరస్వరః.

భావము:

ప్రతి యంగడివీధియందును పేలాలవాసనలు బాటసారుల నాకర్షించుచుండును. మేఘములకును తిరుగళ్లకును గల్గిన ఘరఘరధ్వనులతోటి కలహము వలన నిప్పటికిని ఆధ్వనిని మేఘములు విడుచుటలేదు. ఆ యంగడివీధులయందంతట తిరుగళ్లు ధాన్యములను విసరుటచే నా ధ్వనులతో నంగళ్లు నిండియున్నవనియు, నా ధ్వనులనే మేఘములు నేర్చుకొనిన వనియు నభిప్రాయము.

శ్లో॥ వరణఃకనకస్య మానినీం
దివమంకాదమరాద్రిరాగతామ్।
ఘనరత్నకవాటపక్షతిఃపరిరభ్యానునయన్నువాస యామ్॥ ౮౬

ప. వి. వరణఃకనకస్య మానినీం దివమ్ అంకాత్ అమరాద్రిః అగతాం ఘనరత్నకవాటపక్షతిః పరిరభ్య అనునయన్ ఉవాస యామ్.

టీక॥ కనకస్య = బంగారమునకు సంబంధించిన, వరణః = ప్రాకార మను, అమరాద్రిః = మేరువు, యాం = కుండిననగరి యను, మానినీం = మానవతిని, అనగా కోపముగల దానిని, (అత ఏవ = కావుననే) అంకాత్ = తన యొడినుండి, ఆగతాం = భూలోకమును బొందిన, దివం = అమరావతిని, ఘనరత్నకవాటపక్షతిః: ఘన = ఘట్టితనము గల, రత్న కవాట = రత్నమయము లైన తలుపు లను, పక్షతీ = తెక్కల మూల ప్రదేశములు గలదై, పరిభ్య = కొగలించుకొని, అనునయన్ = ఊఱ డించుచు, ఉవాస = నివసించెను.

ఈ కుండిననగరి ఏదియో యొకకారణముతో భూమికి వచ్చిన యమరావతి యసియు, దానిని చుట్టియున్న కనకప్రాకారము మేరు పర్వత మనియు నుత్ప్రేక్ష యిట వ్యక్త మగుచున్నది.

సమాసములు:

మానినీం:- మానః అస్యాః అస్తీతి = మానినీ, తాం = మానినీమ్.

అమరాద్రిః:- అమరాణామద్రిః = అమరాద్రిః.

ఘనరత్నకవాటపక్షతిః:-రత్నమయే చ తే కవాటే చ = రత్నకవాటే, ఘనే చ తే రత్నకవాటే చ = ఘనరత్నకవాటే, ఘనరత్నకవాటే ఏవ పక్షతీ యస్య సః = ఘనరత్నకవాటపక్షతిః.

భావము :

సువర్ణప్రాకార మనుమేరుపర్వతము కుండిననగరి యను మానవతి యగు నొడినుండి భూలోకమునకు వచ్చిన యమరావతిని ఘన మయిన తన రత్నపు తలుపు లను తెక్కలమొదళ్లతో కౌగిలించికొని యాకోపన యగు యమరావతి ననునయించుచుండెను.ఆకుండిననగరియొక్క సువర్ణప్రాకారములు మేరుపర్వ తముగను, ఆకుండిననగరి కోపించి తనభర్తయొడినుండి భూమికి వచ్చిన యమ రావతిగను నుత్ప్రేక్షింపఁబడినది.

శ్లో॥ అనలై ఃపరివేషమేత్య యా
జ్వలదర్కోపలవప్రజన్మభిః ।
ఉదయం లయమంతరా రవే
రవహాద్భాణపురీపరార్థ్యతామ్॥ ౮౭

ప. వి. అనలైః । పరివేషమ్ । ఏత్య । యా । జ్వలదర్కోపలవ్రజన్మభిః ।
ఉదయం। లయమ్। అంతరా। రవేః । అవహత్ । బాణపురీపరార్థ్యతామ్ ।

టీక॥ యా = ఏకుండిననగరి, రవేః = సూర్యునియొక్క, ఉదయం = ఉదయ
మునకును, లయం చ = అస్తమయమునకును, అంతరా = మధ్యకాలము
నందు, జ్వలదర్కోపలవ్రజన్మభిః; జ్వలత్ = సూర్యకిరణసంబంధముచే
ప్రజ్వలించుచున్న, అర్కోపల = సూర్యకాంతమణిమయము లగు, వ్రప
= ప్రాకారములనుండి. జన్మభిః = ఉత్పన్నము లైన. అనలైః = అగ్ను
లచే, పరివేషం = వలయమును. ఏత్య = పొంది. బాణపురీపరార్థ్యతాం;
బాణపురీ = బాణాసురనగరముయొక్క, పరార్థ్యతాం = ఉత్కర్షను, అవ
హత్ = వహించినది.

ప్రాకారమందలి సూర్యకాంతమణులనుండి యేర్పడిన యగ్ను
లచే పరివేష్టింపఁబడిన కుండిననగరమందు బాణాసురపట్టణోత్కర్ష నారో
పించుటవలన నన్యధర్మము నన్యమం దారోపించుట యను నిదర్శనాలం
కారము.

సమాసములు :

జ్వలదర్కోపలవ్రజన్మభిః :— అర్కస్య ఉపలాః = అర్కోపలాః,
జ్వలన్తశ్చ తే అర్కోపలాశ్చ = జ్వలదర్కోపలాః. జ్వలదర్కోపలమ
యాశ్చ తే వ్రాశ్చ = జ్వలదర్కోపలవ్రాః, జ్వలదర్కోపలవ్రేభ్యః
జన్మ యేషాం తే = జ్వలదర్కోపలవ్రజన్మానః, తైః = జ్వలదర్కో
పలవ్రజన్మభిః.

బాణపురీపరార్థ్యతామ్ :— బాణస్య పురీ = బాణపురీ. పరార్థ్యస్య భావః =
పరార్థ్యతా, బాణపుర్యాః పరార్థ్యతా = బాణపురీపరార్థ్యతా, తాం = బాణ
పురీపరార్థ్యతామ్.

భావము :

ఆకుండిననగరమునకు చుట్టును సూర్యకాంతిమణిమయప్రాకారములు
గలవు. ఆప్రాకారములఁదలి సూర్యకాంతమణుల నుండి సూర్యుని యుదయా స్త
మయకాలముల మధ్యకాలమందు పెదలునట్టి యగ్నిజ్వాలలచే నా పట్టణము బాణ

పురియొక్క ప్రాశస్త్యమును వహించినది. బాణునిపట్టణమున చుట్టును నగ్నిప్రాకారము గలదు. అవ్విధముగనే యీపట్టణమునకును ప్రాకారముల యందలి సూర్యకాంతమణులనుండి వెల్వడు నగ్నిజ్వాల లగ్నిప్రాకారమువలె నుండినవి.

శ్లో॥ బహుకంబుమణిర్వరాటికా
గణనాటత్కరకర్కటోత్కరః ।
హిమవాలుకయాఽచ్ఛవాలుకః
పటు దధ్వాన యదాపణార్ణవః॥ ౮౮

ప. వి బహుకంబుమణిః । వరాటికాగణనాటత్కరకర్కటోత్కరః । హిమవాలుకయా । అచ్ఛవాలుకః । పటు । దధ్వాన । యదాపణార్ణవః.

తీక॥ బహుకంబుమణిః; బహు = అనేకము లైన, కంబు = శంఖములు, మణిః = రత్నములును గలదియు, వరాటికాగణనాటత్కరకర్కటోత్కరః: వరాటికా = గవ్వలయొక్క, గణనా = లెక్కించుటకై, అటత్ = సంచరించు కర = చేతు లను. కర్కట = ఎండ్రకాయలయొక్క, ఉత్కరః = సమూహము గలదియు, హిమవాలుకయా = కర్పూరముచే, అచ్ఛవాలుకః = నిర్మల మైన యిసుకగల్గిన, యదాపణార్ణవః; యత్ = ఏనగరమందలి, ఆపణార్ణవః = అంగడివీధి యను సముద్రము, పటు = గట్టిగా, దధ్వాన = ధ్వనించినది.

ఇచ్చట నంగడివీథి సముద్రముగ రూపించుటచే రూపకాలంకారము.

సమాసములు :

బహుకంబుమణిః:- కంబవశ్చ మణయశ్చ = కంబుమణయః, బహవః కంబుమణయః యస్మిన్ సః = బహుకంబుమణిః.

వరాటికాగణనాటత్కరకర్కటోత్కరః:- వరాటికానాం గణనా = వరాటికాగణనా, వరాటికాగణనాయై అటంతః = వరాటికాగణనాటంతః; వరాటికాగణనాటంతశ్చ తే కరాశ్చ = వరాటికాగణనాటత్కరాః, వరాటికాగణనాటత్కరా ఏవ కర్కటాః = వరాటికాగణనాటత్కరకర్కటాః,

వరాటికాగణనాటతక్కరకిర్క టానాముత్కరః యస్మిన్ సః = వరాటికాగణనాటతక్కరకిర్కటోత్కరః.

భావము :

ఆకుండిననగరమందలి యంగడివీధులయందు పెక్కు శంఖములు మణులను రాసులుగా బోసియున్నారు.గవ్వలు రాసులుగా బోయబడియున్నవి. వానిని చేతులలో నెంచుటవలన నాచేతులు గవ్వలను గదలించు ధ్వనిని బట్టియవి ఎండ్రకాయలుగా గన్పట్టుచున్నవి. మఱియొకవైపు కర్పూరము కుప్పలుగా పోయబడియున్నవి. అవి యిసుకగా గన్పట్టుచున్నవి. వీనితో నాయంగడివీధు లను సముద్రము ధ్వనించినది.

శ్లో॥ యదగారఘటాట్టకుట్టిమ
స్రవదిందూపలతుందిలాపయా ।
ముముచే న పతివ్రతౌచితీ
ప్రతిచంద్రోదయమభ్రగంగయా॥ ౮౯

ప వి. యదగారఘటాట్టకుట్టిమస్రవదిందూపలతుందిలాపయా । ముముచే । న । పతి వ్రతౌచితీ । ప్రతిచంద్రోదయమ్ । అభ్రగంగయా.

టీక॥ యదగారఘటాట్టకుట్టిమస్రవదిందూపలతుందిలాపయా; యత్ = ఏనగరమందలి, అగార = గృహములయొక్క, ఘటా = వరుసలయొక్క. అట్ట = పైభాగములయందలి, కుట్టిమ = నిబిడభూములయందు, స్రవత్ = స్రవించుచున్న, ఇందూపల = చంద్రకాంతమణులచే, తుందిల = వర్ధిల్లిన, ఆపయా = ఉదకముగల్గిన, అభ్రగంగయా = ఆకాశగంగచే, పతివ్రతౌచితీ = పతివ్రతల ధర్మము, న ముముచే = విడువబడలేదు.

ఇచ్చట నాకాశగంగకు చంద్రకాంతిశిలాజలములతో సభివృద్ధి సంబంధము లేకపోయినను సభివృద్ధి చెప్పినందువలన నతిశయోక్త్యలంకారము.

పతివ్రతాధర్మము పోషింపబడినట్లు భావించినందువలన నుత్ప్రేక్షాలంకారము. గమకము లేనందువలన నది గమ్యము. అతిశయోక్తితో నుత్ప్రేక్షకు సంకరము.

సమాసములు :

యదగారఘటాట్టకుట్టిమప్రవదిందూపలతుందిలాపయా :— య స్యా మ గా రాణీ = యదగారాణీ, యదగారాణాం ఘటాః = యదగారఘటాః, యద గారఘటాసు అట్టాని = యదగారఘటాట్టాని, యదగారఘటాట్టేషు కుట్టిమాః = యదగారఘటాట్టకుట్టిమాః, ఇందోరుపలాః = ఇందూపలాః, ప్రవంతశ్చ తే ఇందూపలాశ్చ = ప్రవదిందూపలాః, యదగారఘటాట్ట కుట్టిమేషు ప్రవదిందూపలాః = యదగారఘటాట్టకుట్టిమప్రవదిందూ పలాః, యదగారఘటాట్టకుట్టిమప్రవదిందూపలై స్తుందిలాని = యదగార ఘటాట్టకుట్టిమప్రవదిందూపలతుందిలాని, యదగారఘటాట్టకుట్టిమప్రవ దిందూపతుందిలాని ఆపాని యస్యాం సా = యదగారఘటాట్టకుట్టిమప్రవ దిందూపలతుందిలాపా, తయా = యదగారఘటాట్టకుట్టిమప్రవదిందూపల తుందిలాపయా.

పతివ్రతౌచితీ :— పత్యా ప్రతం యస్యాస్సా = ప్రతివ్రతా, పతివ్రతాయాః ఔచితీ = పతివ్రతౌచితీ.

అభ్రగంగయా :— అభ్రస్య గంగా = అభ్రగంగా, తయా = అభ్ర గంగయా.

భావము :

ప్రతిచంద్రోదయమందును ఆకుండిననగరమందలి భవనముల పైభాగ ములయందలి చంద్రకాంతశిలానిబద్ధభూములనుండి ప్రవించు నుదకములచే నాకాశగంగ ప్రవృద్ధ మగుచున్నది. ప్రతిచంద్రోదయమందును సముద్రుడు కూడ నుప్పొంగుచుండును. కాన భర్త యగు సముద్రుని యభివృద్ధికాలమున భార్యయగు నాకాశగంగయు నభివృద్ధి జెందిన పై భర్త యభివృద్ధి నందినపుడు భార్యయు నభివృద్ధి నొందుట భర్త యభివృద్ధి నందనపుడు తానును నభివృద్ధిని గాంక్షింపకుండుట యను పతివ్రతాధర్మము పరిపాలించినది. ఆకుండిననగర మందలి భవనము లాకాశగంగను మించిన యౌన్నత్యము గల్గియున్న వనుట యిట ముఖ్యాశయము.

శ్లో॥ రుచయోఽస్తమితస్య భాస్వతః
స్ఖలితా యత్ర నిరాలయాః ఖలు ।
అనుసాయమభుర్విలేపనా
పణకాశ్మీరజపణ్యవీథయః॥ ౯౦

ప. వి. రుచయః। అస్తమితస్య । భాస్వతః। స్ఖలితాః । యత్ర। నిరాలయాః। ఖలు। అనుసాయమ్ । అభుః । విలేపనాపణకాశ్మీరజపణ్యవీథయః ।

టీక॥ యత్ర = ఏకుండిననగరియందు. అనుసాయం = ప్రతిసాయంకాలము, విలేపనాఽఽపణకాశ్మీరజపణ్యవీథయః. విలేపనాఽఽపణ = సుగంధ ద్రవ్యము లమ్మునట్టి యంగళ్ళయంచలి, కాశ్మీరజ = కుంకుమపూ లనెడి, పణ్య = విక్రియింపఁదగిన ద్రవ్యములయొక్క, వీథయః = పంక్తులు, అస్తమితస్య = అస్తమించిన, భాస్వతః = సూర్యునికి సంబం ధించిన వై, స్ఖలితాః = పడిపోయిన, (అత ఏవ = ఇందు వలననే,)నిరా లయాః = ఆశ్రయము లేని, రుచయః = కాంతులుగ, అభుః ఖలు = ప్రకాశించినవి గదా.

కుంకుమపుష్పము సాయంకాలపుసూర్యుని కాంతిని వహించి నందువలన క్రిందఁ బడినట్లు భావింపఁబడిన సూర్యకాఁతు లంగళ్ళ నాశ్ర యించినవో యని చెప్పుటవలన నుత్ప్రేక్షాలంకారము. వ్యంజకమును ప్రయోగించనందువలన నది గమ్యము.

సమాసములు :

నిరాలయాః :- నిర్గతాః ఆలయాః యేషాం తే = నిరాలయాః.

అనుసాయమ్:- సాయం సాయం = అనుసాయమ్.

విలేపనాపణకాశ్మీరజపణ్యవీథయః:- విలేపనానామాపణాః = విలేప నాపణాః, విలేపనాపణేషు కాశ్మీరజాని = విలేపనాపణకాశ్మీరజాని, విలేప నాపణకాశ్మీరజాన్యేవ పణ్యాని = విలేపనాపణకాశ్మీరజపణ్యాని, విలేప నాపణకాశ్మీరజపణ్యానాం వీథయః = విలేపనాపణకాశ్మీరజపణ్యవీథయః

భావము :

ఆ కుండిననగరమందలి యంగళ్ళయందు కుంకుమపుష్పము మున్నగు విలేపనద్రవ్యములు వరుసలు తీర్చి యుంచఁబడియున్నవి. అవి సాయంకాల

మందలి సూర్యుని యరుణకిరణములను బోలియున్నవి. కావున సూర్యుడస్త మించునపు డాయస్తమయమువలని క్రలతలో గొన్ని కిరణములు జారిపోగా నవి యాశ్రయము లేక యీయంగళ్ళలోని కుంకుమాదివిలేపనద్రవ్యములుగ భాసించినవి. వాస్తవముగ నవి విలేపనద్రవ్యములు కావు. కేవలము సూర్యుని నుండి జారిన యరుణకిరణములుగ భావింపఁబడుచున్నవి.

శ్లో॥ వితతం వణిజాపణేఽఖిలం
పణితుం యత్ర జనేన వీక్ష్యతే।
మునినేవ మృకండుసూనునా
జగతీవస్తు పురోదరే హరేః॥ ౯౧

ప. వి వితతం । వణిజా। ఆపణే । అఖిలం । పణితుం। యత్ర । జనేన । వీక్ష్యతే
మునినా । ఇవ। మృకండుసూనునా। జగతీవస్తు । పురా । ఉదరే । హరేః।

టీక॥ యత్ర = ఏనగరమందు, వణిజా = వైశ్యజనముచే, పణితుం = వ్యాపారముచేయుటకై, ఆపణే = అంగడిపీధియందు, వితతం = పఱువఁబడిన, అఖిలం = సమస్త మైన, జగతీవస్తు = ప్రపంచమందలి పదార్థసమూహము, పురా = పూర్వము, హరేః = విష్ణువుయొక్క, ఉదరే = గర్భమునందు, మునినా = మునియగు, మృకండుసూనునేవ = మృకండు మహర్షిపుత్రుడైన మార్కండేయునిచేత వలె, జనేన = జనముచే, వీక్ష్యతే = చూడఁబడుచున్నది.

విష్ణుగర్భమున సమస్తపదార్థములను మార్కండేయమువి చూచిన విధముగ జను లాయంగళ్ళయందు, సమస్తవస్తువులను జూచి రని చెప్పుటవలన నుపమాలంకారము.

సమాసములు :

మృకండుసూనునా:- మృకండోః సూనుః = మృకండుసూనుః, తేన = మృకండుసూనునా.

జగతీవస్తు:- జగతీనాం వస్తు = జగతీవస్తు.

భావము :

ఆ కుండిననగరమందు వైశ్యులు వ్యాపారార్థము సమస్తవస్తువుల నంగళ్ళయందుఁ బఱచుకొనియున్నారు. మార్కండేయమహర్షి విష్ణువొక్క యుదరమందు సమస్తపదార్థములను జూచిన ట్లానగరమందలి జన మందలియంగళ్ళయందు సమస్తపదార్థములను జూచుచున్నారు. ఒకప్పుడు మార్కండేయమహర్షి హరియొక్క యుదరమును బ్రవేసించి యందు సమస్తప్రపంచమును గాంచె నని గాథ యనుసంధేయము.

శ్లో॥ సమమేణమదైర్యదాపణే
తులయన్ సౌరభలోభనిశ్చలమ్।
పణితా న జనాఽఽరవైరవై
దపి కూజంతమలిం మలీమసమ్॥ ౯౨

వ. వి. సమమ్। ఏణమదైః। యదాపణే। తులయన్। సౌరభలోభనిశ్చలమ్। పణితా। న। జనాఽఽరవైః। అవైత్। అపి। కూజంతమ్। అలిం। మలీమసమ్।

టీక॥ యదాపణే = ఏనగరమునొక్క యంగడివీధియందు, సౌరభలోభనిశ్చలమ్; సౌరభ = పరిమళమందలి, లోభ = ఆశచే, నిశ్చలం = చలనము లేని, మలీమసం = నల్లని. అళిం = తుమ్మెదను. ఏణమదైస్సమం = కస్తూరితోడ. తులయన్ = తూచుచున్న, పణితా = వ్యాపారి, (అనగా విక్రేత). కూజంతమపి = కూయుచున్న దైనను, జనారవైః = జనుల ధ్వనులచే, నాఽవైత్ = తెలిసికొనలేదు.

ఇచ్చట తుమ్మెదకును కస్తూరికిని నైల్యగుణముచే నైక్యముఁ జెప్పబడినది. కాన సామాన్యాలంకారము. ఈసామాన్యాలంకారమునుండి తుమ్మెదను కస్తూరిగా భ్రాంతిచెందుట స్ఫురించును గాన భ్రాంతిమదలంకారము వ్యంగ్యము. ఇక్కడ నిశ్చల మైన తుమ్మెద ధ్వనించుచున్నదను విషయము సరిపడదు. అది కేవలము కవిప్రౌఢవాదకల్పితము.

సమాసములు :

ఏణమదై ఃఁ ఏణస్య మదాఃఁ = ఏణమదాఃఁ, తైఃఁ = ఏణమదైఃఁ.
సౌరభలోభనిశ్చలమ్ఁ సురభేర్భావఃఁ = సౌరభమ్, సౌరభే లోభఃఁ = సౌఃభలోభఃఁ, సౌరభిలోభేన నిశ్చలమ్ = సౌరభలోభనిశ్చలమ్.
జనారవైఃఁ జనానామారవాఃఁ = జనారవాఃఁ, తైఃఁ = జనారవైఃఁ.

భావము :

ఆ నగరమందలియంగళ్ళలో, గస్తూరిసమృద్ధిగవిక్రయింపఁబడుచున్నది. ఒకవర్తకుఁడు కస్తూరిపై, దుమ్మొద వ్రాలి దానిపరిమళమును నిశ్చలముగ గ్రహించుచు మొదఁజేయుచున్నను సందలి జనుల శబ్దమువలన కస్తూరీవర్ణముతో మిళిత మైన యాతుమ్మొదను గ్రహింపకయే దానితోడఁ గస్తూరివి దూచుచున్నాడు. అందు తుమ్మొద వ్రాలియున్నవిషయ మతఁడు గ్రహించలేదు.

శ్లో॥ రవికాంతమయేన సేతునా
సకలాహర్జ్వలనాహితోష్మణా।
శిశిరే నిశి గచ్ఛతాం పురా
చరణౌ యత్ర దునోతి నో హిమమ్॥ ౯౩

ప వి. రవికాంతమయేన । సేతునా । సకలాహర్జ్వలనాహితోష్మణా । శిశిరే । నిశి । గచ్ఛతాం । పురా । చరణౌ । యత్ర । దునోతి । నో । హిమమ్ ।

టీక॥ యత్ర = ఏకుండినగరమందు, సకలాహర్జ్వలనాహితోష్మణాఃసకలాహఃఁ = దిన మంతయు. జ్వలన = మండుటచే. ఆహిత = ఉంచఁబడిన, ఊష్మణా = వేడిగల్గిన, రవికాంతమయేన = సూర్యకాంతమణిమయమైన. సేతునా = సేతువుచే. (అనగా సేతువుతో సమాన మగు మార్గముచే), గచ్ఛతాం = సంచరించుచున్న వారియొక్క, చరణౌ = పాదములను. శిశిరే = శిశిరర్తువునందు, నిశి = రాత్రియందు, హిమం = మంచు, పురా నో దునోతి = పీడించలేదు.

ఇచ్చట సేతువునకు వేడితోటి సంబంధము లేకపోయినను సంబంధము జెప్పుటవలన నతిశయోక్త్యలంకారము

సమాసములు:-

రవికాంతమయేన :- రవేః కాంతాః = రవికాంతాః, రవికాంతానాం వికారః = రవికాంతమయః, తేన = రవికాంతమయేన.

సకలాహర్జ్వలనాహితోష్మణా :- సకలం చ తత్ అహశ్చ = సకలాహః. సకలాహ్ని జ్వలనం = సకలాహర్జ్వలనం, సకలాహర్జ్వలనేన ఆహితమ్ = సకలాహర్జ్వలనాహితమ్, సకలాహర్జ్వలనాహితం ఊష్మ యస్మిన్ సః = సకలాహర్జ్వలనాహితోష్మా. తేన = సకలాహర్జ్వలనాహితోష్మణా.

భావము :

ఆనగరమందు మార్గములు సూర్యకాంతమణులతో నిర్మింపఁబడియున్నవి. వగ లంతయు సూర్యకాంతితో నవి జ్వలించుటవలన మిక్కుటమగు వేడి యామార్గములయందు నిలిచియుండుటవలన రాత్రియందు నడచువారిపాదము లను శిశిరఋతువునందలి మంచు బాధపెట్టుటలేదు.

శ్లో॥ విధుదీధితిజేన యత్పథం
పయసా నైషధశీలశీతలమ్।
శశికాంతమయం తపాగమే
కలితీవ్రస్తపతి స్మ నాఽఽతపః॥ ౯౪

ప. వి. విధుదీధితిజేన। యత్పథం। పయసా। నైషధశీలశీతలమ్। శశికాంతమయం। తపాగమే। కలితీవ్రః। తపతి। స్మ। న। ఆతపః।

టీక॥ విధుదీధితిజేన; విధుదీధితి = చంద్రకాంతివలన, జేన = కల్గిన, పయసా = ఉదకముచే, నైషధశీలశీతలమ్: నైషధ = నలునియొక్క, శీల = స్వభావమువలె శీతలం = చల్లని. శశికాంతమయం = చంద్రకాంతమణిమయ మైన, యత్పథం = ఏనగరమార్గమును, కలితీవ్రః = కలికాలమువలె తీక్ష్ణ మైన, ఆతపః = ఎండ, తపాగమే = గ్రీష్మఋతువునందు, న తపతి స్మ = కాల్చలేదు.

ఇచ్చట నగరవీధులకు చంద్రకాంతమణిసంబంధము లేకపోయి నను,ఆసంబంధము చెప్పినందువలన నతిశయోక్త్యలంకారము. నైషధ శీలశీతల మని చంద్రకాంతమణిమార్గమును వర్ణించుటవలన నుపమాలం కారము. ఆయతిశయోక్తి యుపమాలంకారమునకు మూలము కాన దానితో దీనికి సాంకర్యము.

సమాసములు :

విధుదీధితిజేన :– విధోః దీధితయః = విధుదీధితయః, విధుదీధితిభ్యః జాయత ఇతి = విధుదీధితిజం, తేన = విధుదీధితిజేన.

నైషధశీలశీతలమ్ :– నిషధానాం రాజా = నైషధః, నైషధస్య శీలం = నైషధశీలం, నైషధశీలమివ శీతలం = నైషధశీలశీతలమ్, తత్ = నైషధ శీలశీతలమ్.

శశికాంతమయమ్ :– శశినః కాంతాః = శశికాంతాః, శశికాంతానాం వికారః = శశికాంతమయః, తమ్ = శశికాంతమయమ్.

తపాగమే :– తపస్య ఆగమః = తపాగమః, తస్మిన్ = తపాగమే.

కలితీవ్రః :– కలిరివ తీవ్రః = కలితీవ్రః.

భావము :

ఆ నగరమందు కొన్ని వీధులు చంద్రకాంతమణులతో నిర్మింపఁబడి నవి. ఆ చంద్రకాంతశిలామార్గములపై చంద్రకిరణములవలని జలము పాఱుట వలన నవి నలుని చల్లనిస్వభావమువలెఁ జల్లగా నుండి, గ్రీష్మఋతువునందు కలికాలమువలె నెండ కాయుచున్నను నాత్రోవల నది కొల్చుటలేదు. నలునికథ కలినాశకము గాన నాకలితీవ్ర మైన యెండ యానలుని నగరమం దెట్టి బాధను గలించలేదు.

శ్లో॥ పరిఖావలయచ్ఛలేన యా
స పరేషాం గ్రహణస్య గోచరా ।
ఫణిభాషితభాష్యఫక్కికా
విషమా కుండలనామవాపితా॥ ౯౫

ప. వి. పరిఖావలయచ్ఛలేన । యా । న । పరేషాం । గ్రహణస్య । గోచరా । ఫణి భాషితభాష్యఫక్కికా । విషమా । కుండలనామ్ । ఆవాపితా ।

టీక॥ పరిఖావలయచ్ఛలేన: పరిఖా = అగడ్డ యను, వలయ = వలయము యొక్క, చ్ఛలేన = నెపముచే, కుండలనాం = కుండలీకరణమును, ఆవాపితా = పొందింపఁబడిన, పరేషాం = శత్రువులయొక్క. గ్రహణస్య = ఆక్రమణమునకును, జ్ఞానమునకును. న గోచరా = విషయము కాని, యా = ఏకుండిననగరి, విషమా = గ్రహింప సాధ్యముకాని, ఫణిభాషిత భాష్యఫక్కికా: ఫణీ = పతంజలిమహర్షిచే. భాషిత = చెప్పఁబడిన, భాష్య = మహాభాష్యమందలి, ఫక్కికా = కుండలీగ్రంథమువలె, (అభవత్ = అయినది.

కుండిననగరము మహాభాష్యమందలి కుండలీకృతగంథముగ భావింపఁబడుటవలన నిట నుత్ప్రేక్షాలంకారము.

"పరిఖావలయచ్ఛలేన" యని ఛలశబ్దముచే పరిఖావలయమందు పరిఖావలయత్వ మపహ్నవింపఁబడినందువలన నపహ్నవాలంకారము. ఆయపహ్నవాలంకారముతో నుత్ప్రేక్ష కలసినందువలన సాపహ్నవో త్ప్రేక్ష. వ్యంజకప్రయోగము లేనందువలన నాయుత్ప్రేక్ష యిఁట గమ్యము.

సమాసములు :

పరిఖావలయచ్ఛలేన :- పరిఖైవ వలయః = పరిఖావలయః, పరిఖావలయ ఇతి ఛలం = పరిఖావలయచ్ఛలం, తేన = పరిఖావలయచ్ఛలేన.
ఫణిభాషితభాష్యఫక్కికా:- ఫణినా భాషితం = ఫణిభాషితమ్, ఫణిభాషితం చ తత్ భాష్యం చ = ఫణిభాషితభాష్యమ్. ఫణిభాషితభాష్యస్య ఫక్కికా = ఫణిభాషితభాష్యఫక్కికా.

భావము :

వలయాకారపుఁగడ్డతోఁ జుట్టఁబడియున్న యాకుండిననగరి శత్రువులకుఁ జొరరానిదిగను. నితరులకుఁ దెలిసికొన సాధ్యముకానందువలన నగడ్డ

యను వలయాకారపు రేఖలతో కుండలీకరణము చేయఁబడి యెవ్వరికిని గ్రహింప సాధ్యము కానందువలన కుండలీకృత మైన మహాభాష్యమందలి కుండలీ గ్రంథమువలె మండినది.

శ్లో॥ ముఖపాణిపదాక్ష్ణి పంకజై
రచితాంగేష్వపరేషు చంపకైః ।
స్వయమాదిత యత్ర భీమజా
స్మరపూజాకుసుమస్రజః శ్రియమ్॥ ౯౬

ప వి. ముఖపాణిపదాక్ష్ణి । పంకజైః । రచితా । అంగేషు । అపరేషు । చంపకైః। స్వయమ్। ఆదిత । యత్ర । భీమజా । స్మరపూజాకుసుమస్రజః । శ్రియమ్।

టీక॥ ముఖపాణిపదాక్ష్ణి: ముఖ = ముఖమందును. పాణి = హస్తముల యందు, పద = అడుగులయందును, అక్ష్ణి = నేత్రములయందును, పంకజైః = తామరపుష్పములచే. రచితా = సృజింపబడినదియు, అపరేషు = ఇతరము లయిన యంగములయందు, చంపకైః = సంపెంగ పూలతో, రచితా = సృజింపఁబడినదియు నగు, భీమజా = దమయంతి, స్వయం = తాను, స్మరపూజాకుసుమస్రజః: స్మరపూజా = మన్మథపూజ కవసర మైన, కుసుమస్రజః = పుష్పమాలయొక్క, శ్రియం = శోభను, ఆదిత = పొందినది.

పుష్పమాలశోభను దమయంతి వహించిన దని చెప్పుటచే నన్య ధర్మమున కన్యమం దారోపణచే నేర్పడిన నిదర్శనాలంకారము.

ఆమెయొక్క ముఖాద్యంగములను పద్మాదులతో నభిన్నములుగఁ జెప్పుటవలన నభేదాతిశయోక్త్యలంకారము, ఈయతిశయోక్తిచేఁ బై విదర్శన యుత్థాపితము గాన నీరెంటికి నిట సంకరము.

సమాసములు:

ముఖపాణిపదాక్ష్ణి :- ముఖం చ పాణీ చ పదే చ అక్షిణీ చ ఏషాం సమాహారః = ముఖపాణిపదాక్షి, తస్మిన్ = ముఖపాణిపదాక్ష్ణి.

స్మరపూజాకుసుమస్రజః:- స్మరస్య పూజా = స్మరపూజా, స్మరపూజాయాః కుసుమస్రక్ = స్మరపూజాకుసుమస్రక్, తస్యాః = స్మరపూజాకుసుమస్రజః.

భావము :

ఆ దమయంతి ముఖమునందును, హస్తములయందును, పాదములయందును, పద్మములచేతను, ఇతరాంగములయందు చంపకపుష్పములచేతను సృజింపబడిన దై మన్మథపూజకు వలసిన పుష్పమాలయొక్క శోభను వహించినది.

శ్లో॥ జఘనస్తనభారగౌరవాత్
వియదాలంబ్య విహర్తుమక్షమాః।
ధ్రువమప్సరసోఽవతీర్య యాం
శతమధ్యాసత తత్సఖీజనః॥ ౯౭

ప. వి. జఘనస్తనభారగౌరవాత్ । వియత్ । ఆలంబ్య । విహర్తుమ్ । అక్షమాః। ధ్రువమ్। అప్సరసః। అవతీర్య। యాం। శతమ్। అధ్యాసత । తత్సఖీజనః.

టీక॥ జఘనస్తనభారగౌరవాత్: జఘన = పిఱుదలయొక్కయు, స్తన = స్తనములయొక్కయు, భారగౌరవాత్ = భారమువలన, వియత్ = ఆకాశమును, ఆలంబ్య = ఆధారము గావించుకొని, విహర్తుం = విహరించుటకు, అక్షమాః = అసమర్థురాండ్రైన, శతం = నూఱుగురు, అప్సరసః = అచ్చరలు, అవతీర్య = స్వర్గమునుండి దిగి, తత్సఖీజనః = ఆమెకు చెలికత్తెలై, యాం = ఏ దమయంతిని, అధ్యాసత = ఆశ్రయించి యుపాసనఁజేసిరి, ధ్రువం = నిశ్చయము.

ఇచ్చట దమయంతిచెలికత్తెను స్వర్గమునుండి దిగివచ్చిన యచ్చరలుగ భావించినందువలన నుత్ప్రేక్షాలంకారము. "ధ్రువమ్" అను వ్యంజకమును బ్రయోగించినందువలన నది వాచ్యము.

సమాసములు :

జఘనస్తనభారగౌరవాత్:- జఘనాని చ స్తనౌ చ ఏషాం సమాహారః = జఘనస్తనమ్, జఘనస్తనస్య భారః = జఘనస్తనభారః, గురోః భావః = గౌరవమ్, జఘనస్తనభారే గౌరవమ్ = జఘనస్తనభారగౌరవం, తస్మాత్ = జఘనస్తనభారగౌరవాత్.
అక్షమాః:- న క్షమాః = అక్షమాః.

తత్సఖీజనః:- సఖ్య ఏవ జనః = సఖీజనః, తస్యాః సఖీజనః = తత్స ఖీజనః.

భావము :

నూరుగు రప్సరసలా జఘనములయొక్కయు, స్తనములయొక్కయు భారమువలన నాకాశమందు విహరించుటకు శక్తిలేనివా రై భూలోకమునందలి కుండిననగరముఁ జేరి యా దమయంతికిఁ జెలికత్తె లై యామెను సేవించు చుండిరి. ఆమెచెలికత్తె లచ్చరలను మించిన సౌందర్యవతు లనుట ముఖ్యాశయము.

శ్లో॥ స్థితిశాలిసమస్తవర్ణతాం
న కథం చిత్రమయీ బిభర్తు యా।
స్వరభేదముపైతు యా కథం
కలితానల్పముఖారవా న వా॥ ౯౮

వ, వి స్థితిశాలిసమస్తవర్ణతాం। న। కథం। చిత్రమయీ। బిభర్తు। యా। స్వరభేదమ్। ఉపైతు। యా। కథం। కలితానల్పముఖారవా। న। వా।

టీక॥ చిత్రమయీ = ఆశ్చర్యముతో నిండినదియు, చిత్తరువులతో నిండినదియు నగు, యా = ఏ కుండిననగరము, స్థితిశాలిసమస్తవర్ణతాం: స్థితి = మర్యాద తోడను, స్థిరత్వముచేతను, శాలి = ప్రకాశించు, సమస్తవర్ణతాం = సమస్తము లయిన బ్రాహ్మణాదివర్ణములుగల్గియుండుటను, శుక్లనీలాదిసమ స్తవర్ణములుగల్గియుండుటను, కథం = ఎట్లు, న బిభర్తు = భరించదు. అనగా తప్పక భరించును. కలితానల్పముఖారవా: కలిత = చేయఁబడిన, అనల్ప = పెక్కైన, ముఖ = ముఖములయొక్క, ఆరవా = శబ్దముగలదియు. కలిత = చేయఁబడిన, అనల్పముఖ = పెక్కుముఖములుగల, బ్రహ్మ, శివ, కుమారస్వాములయొక్క, ఆరవా = శబ్దముగల దై, స్వరభేదం = ధ్వనిభేదమును, స్వర్గముతో సభేదమును, కథం = ఎట్లు, నోపైతు = పొందదు, తప్పక పొందఁగలదు.

ఇచ్చట బ్రాహ్మణాదివర్ణములకును, శుక్లాదివర్ణములకును సంబం ధించిన వృత్తాంతములును, పెక్కుముఖములవలని ధ్వనులును, పెక్కు

ముఖములు గల బ్రహ్మాదిదేవతల ధ్వనులను, రెండును బ్రకృతము లగుటవలన ప్రకృతశ్లేషాలంకారము. ఇందు పూర్వార్ధమున నొకశబ్ద ముచే రెండర్థములు వచ్చుటవలన నర్థశ్లేషయు నుత్తరార్ధమున రెండు శబ్దములవలన రెండర్థములు వచ్చుటవలన శబ్దశ్లేషయు నేర్పడినవి.

శ్లో॥ స్వరుచా౽ రుణయా పతాకయా
దినమర్కేణ సమీయుషోత్తృషః।
లిలిహుర్బహుధా సుధాకరం
నిశి మాణిక్యమయా యదాలయాః॥ ౯౯

వ, వి. స్వరుచా। అరుణయా। పతాకయా। దినమ్। అర్కేణ। సమీయుషా, ఉత్తృషః। లిలిహుః। బహుధా। సుధాకరం। నిశి। మాణిక్యమయాః। యదాలయాః.

టీక॥ మాణిక్యమయాః = పద్మరాగమణిమయము లైన, యదాలయాః = ఏ నగరమందలి గృహములు, దినం = పగటియందు, సమీయుషా = కలిగినటువంటి, అర్కేణ = సూర్యునిచే, ఉత్తృషః = దాహము పొందిన వై, స్వరుచా = తమకాంతులచే, అరుణయా = ఎఱ్ఱదనము బొందిన, పతాకయా = పెక్కేమచే, (అనగా నాలుకవలె నెఱ్ఱనైన ధ్వజముచేత నని యర్థము) సుధాకరం = చంద్రుని, బహుధా = పెక్కుమాఱులు, లిలిహుః = ఆస్వాదించినవి.

ఇచ్చట నెత్తైన పతాకలు చంద్రమండలమును స్పృశింపకపోయి నను స్పృశించినట్లు చెప్పుటవలన నతిశయోక్తి. ఎత్తుగా నెగురుచున్న పతాకలు దాహమువలన చంద్రమండలమును పిపాసను తీర్చుకొనుటకై యాస్వాదించుచున్నవో యనునట్లు భావింపఁబడినందువలన నుత్ప్రేక్ష లంకారము. వ్యంజకము ప్రయోగించనందువలన నది గమ్యము పద్మరాగమణిమయభవనముల కాంతులు పతాకయందు సంక్రమించుట వలన నెఱ్ఱనైనట్లు వర్ణించుటవలన తద్గుణాలంకారము. ఈ తద్గుణము చేతనే యుత్ప్రేక్షాలంకార ముత్థాపితము, కాన నారెంటికిని సంకరము.

సమాసములు :

స్వరుచాఁ:- స్వస్య రుక్ = స్వరుక్, తయా = స్వరుచా,
ఉత్తృషఃఁ:- ఉత్పన్నా తృట్ యాసాం తాఃఁ = ఉత్తృషఃఁ,
మాణిక్యమయాఃఁ:- మాణిక్యానాం వికారాఃఁ = మాణిక్యమయాఃఁ.
యదాలయాఃఁ:- యస్యామాలయాఃఁ = యదాలయాఃఁ.

భావము :

ఆ నగరమందలి పద్మరాగమణిమయగృహములు తమ కాంతిసంపర్కముచే నెఱ్ఱబారిన పతాకములు సూర్యకిరణముల వేడిమికి తమకు దాహ మేర్పడి నందువలననో యనునట్లు రాత్రులయందు చల్లని చంద్రమండలము నాస్వాదించినవి.

శ్లో॥ లిలిహే స్వరుచా పతాకయా
నిశి జిహ్వానిభయా సుధాకరమ్।
శ్రితమర్కకరైఃఁ పిపాసు య
న్నృపసద్మామలపద్మరాగజమ్॥ ౧౦౦

వ. వి. లిలిహే। స్వరుచా। పతాకయా। నిశి। జిహ్వానిభయా। సుధాకరమ్। శ్రితమ్। అర్కకరైఃఁ। పిపాసు। యన్నృపసద్మ। అమలపద్మరాగజమ్.

టీక॥ అమలపద్మరాగజమ్: అమల = నిర్మల మైన, పద్మరాగజమ్ = పద్మరాగమణులవలనఁ గల్గిన, యన్నృపసద్మ: యత్ = ఏ కుండిననగరమందలి, నృపసద్మ = రాజభవనము, అర్కకరైఃఁ = సూర్యకిరణములచే, శ్రితమ్ = వ్యాప్తమైన దై (అత ఏవ = ఱిందువలననే) పిపాసు = దప్పి కొనిన దై, స్వరుచా = తనకాంతితో లిప్త మైన, జిహ్వానిభయా = నాలుకతో సమాన మైన, పతాకయా = ధ్వజముచే, సుధాకరం = చంద్రుని, నిశి = రాత్రులందు, లిలిహే = ఆస్వాదించినవి.

"స్వరుచా పతాకయా" అని తన కాంతితో 'లిప్త మైన పతాకతో, అని చెప్పుటవలన తద్గుణాలంకారము.

"జిహ్వానిభయా పతాకయా" యని పతాకను జిహ్వాతో సమాన ముగఁ జెప్పినందువలన నుపమాలంకారము. తద్గుణాలంకారమునకును నుపమకును సంకరము.

సమాసములు :-

స్వరుచా:- స్వస్యాఃరుక్ యస్యాం సా = స్వరుక్, తయా = స్వరుచా.

జిహ్వానిభయా:-జిహ్వాయా నిభా = జిహ్వానిభా, తయా = జిహ్వానిభయా.

అర్కకరైఃఅర్కస్య కరాఃఅర్కకరాఃతైఃఅర్కకరైఃపిపాసుఃపాతుమిచ్ఛా = పిపాసు.

యన్నృపసద్మఃనృపస్య సద్మ = నృపసద్మ, యస్యాఃనృపసద్మ = యన్నృపసద్మ.

అమలపద్మరాగజమ్:- అమలాశ్చ తే పద్మరాగాశ్చ = అమలపద్మరాగాఃఅమలపద్మరాగేభ్యఃజాయత ఇతి = అమలపద్మరాగజమ్

భావము :

ఆ నగరమందు నిర్మల మగు పద్మరాగమణులచే నిర్మింపఁబడిన రాజ భవనము సూర్యకిరణములచేఁ దాపముఁ జెంది దప్పికొనినదై తమపద్మరాగ మణుల కాంతి నెట్టిదారి నాలుకవలె నున్న పతాకతో రాత్రి చంద్రు నాస్వాదించినది.

శ్లో॥ అమృతద్యుతిలక్ష్మ పీతయా
మిశితం యద్వలభీపతాకయా।
వలయాయితశేషశాయిన
స్సఖితామాదిత పీతవాససఃII ౧౦౧

ప. వి. అమృతద్యుతిలక్ష్మ । పీతయా । మిశితం। యద్వలభీపతాకయా । వలయాయితశేషశాయినఃసఖితామ్ । ఆదిత । పీతవాససఃఁ.

టీక॥ పీతయా = పసుపుపచ్చని, యద్వలభీపతాకయా; యత్ = ఏనగరము నందలి, వలభీ = కూటాగారముపైని, పతాకయా = ధ్వజముచే, మిలితం = కలిసిన, అమృతద్యుతిలక్ష్మ, అమృతద్యుతి, = చంద్రునియందలి

లక్ష్మ = కళంకము, వలయాయిత శేషశాయినః వలయాయిత = వలయాకా
రమైన, శేష = ఆదిశేషునిపై, శాయినః = శయనించుచున్న, పీతవాససః
= పీతాంబరుడైన విష్ణువునకు, సఖితాం = సాదృశ్యమును, ఆదిత =
గ్రహించెను.

పసుపుపచ్చని పతాకతో మిళిత మైన చంద్రకళంకము, వలయా
కారపు టాదిశేషునిపై శయనించు పీతాంబరుడగు విష్ణువుతో సదృశ
మని చెప్పుటవలన నుపమాలంకారము.

సమాసములు :

అమృతద్యుతిలక్ష్మ:- అమృతమయీ ద్యుతిః యస్య సః = అమృత
ద్యుతిః, అమృతద్యుతేః లక్ష్మ = అమృతద్యుతిలక్ష్మ.
యద్వలభీపతాకయా:- యస్యాం వలభీ = యద్వలభీ, యద్వలభ్యాం
పతాకా = యద్వలభీపతాకా, తయా = యద్వలభీపతాకయా.
వలయాయిత శేషశాయినః:- వలయ ఇవ ఆచరితః = వలయాయితః,
వలయాయితశ్చాసౌ శేషశ్చ = వలయాయిత శేషః, వలయాయిత శేషే
శేత ఇతి = వలయాయిత శేషశాయీ, తస్య = వలయాయిత శేషశాయినః.
పీతవాససః:- పీతం వాసః యస్య సః = పీతవాసాః, తస్య = పీతవాససః.

భావము :

ఆ కుండినన గరమందలి భవనముల కూటాగారములపైని పతాకలచే
చంద్రునిలోని కళంకము స్పృశింపబడుటవలన నాకళంకము వలయాకార మైన
యాదిశేషునిపై బవ్వళించిన పీతాంబరధారి యగు విష్ణుని సాదృశ్యమును
వహించినవి.

శ్లో॥ అక్రాంతక్రుతిపాతపూతరసనావిర్భూతభూరి స్తవా
జిహ్మబ్రహ్మముఖౌఘవిఘ్నితనవస్వర్గక్రియాకేళినా।
పూర్వం గాధిసుతేన సామిఘటితా ముక్తా ను మందాకినీ
యత్ప్రాసాదదుకూలవల్లిరనిలాందోలై రఖేలద్దివి॥ ౧౦౨

ప వి. అక్రాంతక్రుతిపాతపూతరసనావిర్భూతభూరి స్తవాఒజిహ్మబ్రహ్మముఖౌఘ
విఘ్నితనవస్వర్గక్రియాకేళినా। పూర్వం। గాధిసుతేన। సామిఘటితా।

ముక్తా । ను । మందాకినీ । యత్ప్రాసాదదుకూలవల్లిః । అనిలాందోలై ॥ అఖేలత్ । దివి ।

టీక॥ యత్ప్రాసాదదుకూలవల్లిః: యత్ = ఏకుందిననగరమందలి, ప్రాసాద = మేడలయందలి, దుకూలవల్లిః = పట్టువస్త్రపుపతాక, అక్రాంతక్రుతి పాఠపూతరసనావిర్భూతభూరి స్తవాఽజిహ్మబ్రహ్మముఖౌఘవిష్ణిత నవ స్వర్గక్రియాకేళినా: అక్రాంత = నిరంతరము, క్రుతిపాఠ = వేదపాఠ ముచే. పూత = పవిత్ర మైన, రసనా = నాలుకలనుండి, ఆవిర్భూత = వెల్వడిన, భూరి = అనేకము లైన, స్తవ = స్తోత్రములయందు, అజిహ్మ = కుంటువోని, బ్రహ్మ = బ్రహ్మయొక్క, ముఖ = ముఖముల యొక్క, ఓఘ = సమూహముచే, విష్ణిత = విష్ణముగావింపబడిన, నవస్వర్గ = నూతనస్వర్గమ యొక్క, క్రియాకేళినా = సృష్టిలీలగల్గిన, గాధిసుతేన = విశ్వామిత్రునిచే, పూర్వం = బ్రహ్మప్రార్థనకంటె మునుపు సామి = సగపాలు. ఘటితా = నిర్మింపబడినదియు, ముక్తా = వెనుక విడువబడినదియు నగు. మందాకినీ ను = ఆకాశగంగ యేమో యను నట్లు, అనిలాందోలై: = గాలియొక్క కదలికలచే. దివి = ఆకసమందు. అఖేలత్ = ఎగిరినది.

ఇచ్చట ప్రాసాదదుకూలవల్లి యాకాశగంగయో యసునట్లు ఉత్ప్రేక్షింపబడినది. కాన నుత్ప్రేక్షాలంకారము.

సమాసములు :

అక్రాంతక్రుతిపాఠపూతరసనావిర్భూతభూరి స్తవాఽజిహ్మబ్రహ్మముఖౌఘ విష్ణితనవస్వర్గక్రియాకేళినా:- అక్రాంతం క్రుతిపాఠః = అక్రాంతక్రుతి పాఠః. అక్రాంతక్రుతిపాఠేన పూతాః = అక్రాంతక్రుతిపాఠపూతాః, అక్రాంతక్రుతిపాఠపూతశ్చ తా రసనాశ్చ = అక్రాంతక్రుతిపాఠపూతర సనాః, అక్రాంతక్రుతిపాఠపూతరసనాభ్యః ఆవిర్భూతాః = అక్రాంతక్రుతి పాఠపూతరసనావిర్భూతాః, అక్రాంతక్రుతిపాఠపూతరసనావిర్భూతాశ్చ తే భూరిస్తవాశ్చ = అక్రాంతక్రుతిపాఠపూతరసనావిర్భూతభూరిస్తవాః. బ్రహ్మణః ముఖాని = బ్రహ్మముఖాని. బ్రహ్మముఖానామోఘాః. బ్రహ్మ ముఖౌఘాః, అక్రాంతక్రుతిపాఠపూతరసనావిర్భూతభూరిస్తవేషు అజిహ్మాః

= అక్రాంత క్రుతిపాతపూతరసనావిర్భూతభూరి స్తవాజిహ్మాః, అక్రాంత క్రుతిపాతపూతరసనావిర్భూతభూరి స్తవాజిహ్మశ్చ కే బ్రహ్మముఖౌఘాశ్చ = అక్రాంత క్రుతిపాతపూతరసనావిర్భూతభూరి స్తవాజిహ్మబ్రహ్మముఖౌఘాః, అక్రాంత క్రుతిపాతపూతరసనావిర్భూతభూరి స్తవాఒజిహ్మబ్రహ్మముఖౌఘైః విఘ్నితా = అక్రాంత క్రుతిపాతపూతరసనావిర్భూతభూరి స్తవాఒజిహ్మబ్రహ్మముఖౌఘవిఘ్నితా. నవశ్చాసౌ స్వర్గశ్చ = నవస్వర్గః, నవస్వర్గస్య క్రియా = నవస్వర్గక్రియా. నవస్వర్గక్రియైవ కేళిః = నవస్వర్గ క్రియాకేళిః. అక్రాంత క్రుతిపాత పూతరసనావిర్భూతభూరి స్తవాఒజిహ్మ బ్రహ్మముఖౌఘవిఘ్నితా నవస్వర్గక్రియాకేళిః యస్య సః = అక్రాంత క్రుతిపాతపూతరసనావిర్భూతభూరి స్తవాఒజిహ్మ బ్రహ్మముఖౌఘవిఘ్నిత నవస్వర్గక్రియాకేళిః. తేన = అక్రాంత క్రుతిపాతపూతరసనావిర్భూత భూరి స్తవాఒజిహ్మబ్రహ్మముఖౌఘవిఘ్నితనవస్వర్గక్రియాకేళినా.

గాధిసుతేన:- గాధేః సుతః = గాధిసుతః, తేన = గాధిసుతేన.

యత్పార్శ్వసాదదుకూలవల్లిః:- యస్యాం ప్రాసాదాః = యత్పార్శ్వసాదాః. యత్పార్శ్వసాదేషు దుకూలం వల్లిరివ = యత్పార్శ్వసాదదుకూలవల్లిః.

అనిలాందోళైః: అనిలస్య ఆందోళాః = అనిలాందోళాః, తైః = అనిలాందోళైః.

భావము :

ఆ కుండిననగరమందలి మేడలపై పట్టువస్త్రపటాక, నూతనస్వర్గ సృష్టికి బూనిన విశ్వామిత్రమహర్షిని నాయువ్యమమునుండి విరమింపఁజేయుటకు నిరంతరవేదపాఠములచే పవిత్ర మయిన నాలుకలుగల తన నలుమోములనుండి పెక్కుస్తోత్రములను బ్రహ్మవెల్వరించెను. ఆబ్రహ్మప్రార్థనవలన విశ్వామిత్ర మహర్షి నూతనస్వర్గసృష్టినుండి విరమించెను ఆయన నూతనసృష్టి కుపక్రమించి నపుడు సగపాలు నూతన మగు నాకాశగంగను సృజించి విడిచిపెట్టెను. ఆయాకాశ గంగ యేమైన నీభవనములపై దుకూలపతాకగా నిలిచియున్నదా యని యిఁట నుత్ప్రేక్షింపఁబడినది

శ్లో॥ యదతివిమలనీలవేశ్మరశ్మి
భ్రమరితభాశ్శుచిసౌధవస్త్రవల్లిః।
అలభత శమనస్వసుః శిశుత్వం
దివసకరాంకతలే చలా లుఠన్తీ॥ ౧౦౩

ప. వి. యదతివిమలనీలవేశ్మరశ్మిభ్రమరితభాః। శుచిసౌధవస్త్రవల్లిః। అలభత। శమనస్వసుః। శిశుత్వం। దివసకరాంకతలే। చలా। లుఠన్తీ.

టీక॥ యదతివిమలనీలవేశ్మరశ్మిభ్రమరితభాః: యత్ = ఏకుందిననగరియొక్క, అతివిమల = మిక్కిలి నిర్మలము లైన, నీల = ఇంద్రనీలమణిమయము లగు, వేశ్మ = గృహములయొక్క, రశ్మ = కిరణములచే, భ్రమరిత = భ్రమరములతో గూడినదిగా జేయబడిన, భాః = కాంతి గల్గిన. శుచి సౌధవస్త్రవల్లిః; శుచి = స్వభావముతో దెల్ల నైన, సౌధ = మేడలపైని, వస్త్ర = వస్త్ర మనెడి, వల్లిః = పతాక. దివసకరాంకతలే; దివసకర = సూర్యునియొక్క, అంకతలే = సమీపమందును - ఒడియందును, చలా = కదలుచు, లుఠంతీ = పొరలుచున్న దైన. శమనస్వసుః = యముని చెల్లెలైన యమునయొక్క. శిశుత్వం = శైశవమును, అలభత = పొందినది.

ఇంద్రనీలమణిమయగృహములపైన నా యింద్రనీలమణికాంతులచే నీల మైన వస్త్రవల్లి యమునయొక్క శైశవమును వహించిన దని చెప్పుటవలన విదర్శనాలంకారము. ఇంద్రనీలమణిమయగృహముల యొక్క నైల్య మాగృహములపైని వస్త్రముల కంటిన దని చెప్పుట వలన దద్గుణాలంకారము. ఆ మేడలపైని వస్త్రమును పతాకవల్లిగా రూపించుటవలన రూపకాలంకారము. కావున పైనిదర్శనాలంకారము రూపకతద్గుణములతో సంకీర్ణ మైనందువలన నామాటికి నిట సంకరము.

సమాసములు ;

యదతివిమలనీలవేశ్మరశ్మిభ్రమరితభాః:- విమలాశ్చ తే నీలాశ్చ = విమల నీలాః, అత్యంతం విమలనీలాః = అతివిమలనీలాః, అతివిమలనీల మయాని చ తాని వేశ్మాని చ = అతివిమలనీలవేశ్మాని. యస్యామతి విమలనీలవేశ్మాని = యదతివిమలనీలవేశ్మాని, యదతివిమలనీలవేశ్మనాం

రశ్మయః = యదతివిమలనీలవేశ్మరశ్మయః, యదతివిమలనీలవేశ్మరశ్మిభిః భ్రమరితా = యదతివిమలనీలవేశ్మరశ్మిభ్రమరితా, యదతివిమలనీలవేశ్మ రశ్మిభ్రమరితా భాః యస్యాస్సా = యదతివిమలవేశ్మరశ్మిభ్రమరితభాః. సౌధవప్రవల్లిః:- సౌధానాం వప్రం = సౌధవప్రం, సౌధవప్రమేవ వల్లిః = సౌధవప్రవల్లిః.

శమనస్వసుః:- శమనస్య స్వసా = శమనస్వసా, తస్యాః = శమనస్వసుః.

దివసకరాంకతలే:- దివసకరస్య అంకతలమ్ = దివసకరాంకతలమ్, తస్మిన్ = దివసకరాంకతలే.

భావము :

ఆ నగరమం దింద్రనీలమణిమయము లగు భవనములపై కట్టిన తెల్లని వప్రపతాక లా యింద్రనీలమణికాంతుల నంటి తుమ్మెదలతో గూడిన తీగవలె గానవచ్చుచు, సూర్యుని స్పృశించు మేడలపై నుండుటవలన సూర్యుని యెడిలో నుండి పొరలుచున్న బాలయమునయొక్క శైశవమును దాల్చినవిగ నుండినవి. సూర్యుడు యమునకు దండ్రి గాన దండ్రియొడియందు బిడ్డ యైన బాలయమున పొరలుచు డుట సహజము.

శ్లో॥ స్వప్రాణేశ్వరసర్మహర్మ్యకటకాతిథ్యగ్రహాయోత్సుకం
పాథోదం నిజకేళిసౌధశిఖరాదారుహ్య యత్కామినీ ।
సాక్షాదప్సరసో విమానకలితవ్యోమాన ఏవాఽభవ
ద్యన్న ప్రాప నిమేషమభ్రతరసా యాంతీ రసాదధ్వని॥ ౧౦౪

వ. వి. స్వప్రాణేశ్వరసర్మహర్మ్యకటకాతిథ్యగ్రహాయ । ఉత్సుకం । పాథోదం । నిజకేళిసౌధశిఖరాత్ । ఆరుహ్య । యత్కామినీ । సాక్షాత్ । అప్సరసః । విమానకలితవ్యోమానః । ఏవ । అభవత్ । యత్ । న । ప్రాప । నిమేషమ్ । అభ్రతరసా । యాంతీ । రసాత్ । అధ్వని ।

టీక॥ యత్కామినీ; యత్ = ఏకుండినసగరమందలి, కామినీ = కాంత, విమానకలితవ్యోమానః; విమాన = విమానముచే, కలిత = లంఘింపఁబడిన, వ్యోమానః = ఆకాశమునగల్గిన, సాక్షాత్ = ప్రత్యక్ష మైన, అప్సరసః =

అచ్చరగనే. అభిపత్ = ఆయెను. యత్ = ఏల యనగా. నిజకేళిసౌధ శిఖరాత్; నిజ = తన దైన. కేళిసౌధ = క్రీడాభవనముయొక్క, శిఖరాత్ = అగ్రభాగమునుండి, స్వప్రాణేశ్వరనర్మహర్మ్యకటకాతిథ్యగ్రహాయ; స్వప్రాణేశ్వర = తనప్రాణనాథునియొక్క. నర్మహర్మ్య = క్రీడాభవన ముయొక్క, కటకాత్ = పైభాగమునుండి. అతిథ్య = అతిథిసత్కార మును, విశ్రాంతిని. గ్రహాయ = పుచ్చుకొనుటకై, ఉత్సుకం = ఉద్య మించి వెళ్లుచున్న, పాథోదం = మేఘమును. ఆరుహ్య = ఎక్కి, రసాత్ = రాగముతో. యాంతీ = వెళ్లుచున్న దై, అధ్వని = మార్గమందు, అభ్రతరసా = మేఘవేగముచే. నిమేషం = రెప్పపాటును, న ప్రాప = పొందలేదు.

ఇచ్చట నగరాంగనకును, అమరాంగనకును భేదమున్నను రెప్ప పాటు లేనందువలనను, మేఘము నెక్కుటవలనను, గగనయానము చేసి నందువలనను నభేదము చెప్పుటవలన నభేదాతిశయోక్త్యలంకారము.

సమాసములు :

స్వప్రాణేశ్వరనర్మహర్మ్యకటకాతిథ్యగ్రహాయ :- ప్రాణస్య ఈశ్వరః = ప్రాణేశ్వరః, స్వస్య ప్రాణేశ్వరః = స్వప్రాణేశ్వరః, నర్మణః హర్మ్యం = నర్మహర్మ్యం, స్వప్రాణేశ్వరస్య నర్మహర్మ్యం = స్వప్రాణేశ్వరనర్మ హర్మ్యం, స్వప్రాణేశ్వరనర్మహర్మ్యస్య కటకః = స్వప్రాణేశ్వరనర్మ హర్మ్యకటకః, స్వప్రాణేశ్వరనర్మహర్మ్యకటకాత్ ఆతిథ్యమ్ = స్వప్రా ణేశ్వరనర్మహర్మ్యకటకాతిథ్యం, స్వప్రాణేశ్వరనర్మహర్మ్యకటకాతిథ్యస్య గ్రహః = స్వప్రాణేశ్వరనర్మహర్మ్యకటకాతిథ్యగ్రహః, తస్మై = స్వ ప్రాణేశ్వరనర్మహర్మ్యకటకాతిథ్యగ్రహాయ.

నిజకేళిసౌధశిఖరాత్ :- కేళేః సౌధః = కేళిసౌధః, నిజశ్చాసౌ కేళిసౌధశ్చ = నిజకేళిసౌధః, నిజకేళిసౌధస్య శిఖరం = నిజకేళిసౌధశిఖరమ్, తస్మాత్ = నిజకేళిసౌధశిఖరాత్.

యత్రాసినీ :- యస్యాః కాసినీ = యత్రాసినీ.

విమానకలితవ్యోమానః :- విమానేన కలితమ్ = విమానకలితమ్, విమానకలితం వ్యోమ యాసాం తాః = విమానకలితవ్యోమానః.

అభ్రతరసా :- అభ్రస్య తరః = అభ్రతరః, తేన = అభ్రతరసా.

భావము :

ఆకుండిననగరమందలి కామిని తనప్రాణనాథునిమేడపైన విశ్రాంతి పుచ్చు కొనుటకై తన విలాసభవనాగ్రమునుండి మేఘము నెక్కివెళ్లచు మేఘవేగమున తెప్పలను మాయలేదు. అందువలన నాకాంత సాక్షాత్తుగ నచ్చరయే యైనది ఏల యనగా నిప్పరసలు దేవతాస్త్రీలు గాన వారు నిమేషరహితలు,అనగా తెప్పపాటు లేనివారు. ఈకుండిననగరకామినియు మేఘముపై ప్రాణనాథు వింటికి పోవుతఱి త్రోవలో మేఘముయొక్క వేగమువలన తెప్పలను మాయనందువలన నాయ చ్చరతో సామ్యము వచ్చి యచ్చర యైనది.తెప్పపాటు లేకయుండుట,మేఘా కోహాశము,గగనయాన మను నీపట్మములవలన నామెకు సాక్షిదప్సరస్త్వము సిద్ధించినది.

శ్లో॥ వైదర్భీకేళిశైలే మరకతశిఖరాదుత్థితైరంశుదరైః
బ్రహ్మాండాఘాతభగ్నస్యదజమదతయా హ్రీధృతావాఙ్ముఖత్వైః।
కస్యా నోత్తానగాయా దివి సురసురభేరాస్యదేశం గతాగైర్
ర్యద్గ్రోగ్రాసప్రదానవ్రతసుకృతమవిశ్రాంతముజ్జృంభతే స్మ॥౧౦౫

వ. వి. వైదర్భీకేళిశైలే।మరకతశిఖరాత్।ఉత్థితైః।అంశుదరైః।బ్రహ్మాండాఘాత భగ్నస్యదజమదతయా। హ్రీధృతావాఙ్ముఖత్వైః। కస్యాః। నః। ఉత్తానగాయాః। దివి। సురసురభేః। ఆస్యదేశం। గతాగైర్ఃి। యద్గ్రోగ్రాసప్రదానవ్రతసుకృతమ్। అవిశ్రాంతమ్। ఉజ్జృంభతే। స్మ।

టీక॥ వైదర్భీకేళిశైలే; వైదర్భీ = దమయంతియొక్క, కేళిశైలే = క్రీడా పర్వతమందు, మరకతశిఖరాత్, మరకత = మరకతమణిమయ మైన, శిఖరాత్ = శిఖరమునుంచి, ఉత్థితైః = పైకి లేచినవియు, బ్రహ్మాండా ఘాతభగ్నస్యదజమదతయా; బ్రహ్మాండ = బ్రహ్మాండమునొక్క, ఆఘాత = దెబ్బచే, భగ్న = భంగము నొందిన, స్యదజ = వేగమువలని మదతయా = గర్వము గల్గియుండుటచే,హ్రీధృతావాఙ్ముఖత్వైః;హ్రీ = సిగ్గుచే, ధృత = ధరింపబడిన, అవాఙ్ముఖత్వైః = అధోముఖత్వము గల్గినవియు, (అత ఏవ = ఇందువలననే), దివి = స్వర్గమందు, ఉత్తా నగాయాః = వెల్లకిలబడి యూర్ధ్వముఖము గల్గిన, కస్యాః = ఒకనొక,

సురసురిభేః = దేవతలగోవుయొక్క, ఆస్యదేశం = ముఖప్రదేశమును, గతాగ్రైః: గత = పొందిన, అగ్రైః = అగ్రభాగములు గలవియు నగు, అంకురగ్రైః = మరకతకిరణము లనెడి దర్భములచే, యద్గోగ్రాస ప్రదానప్రవణసుకృతమ్: యత్ = ఏనగరమందలి, గోగ్రాస = గోవుల కాహారమునొసగుట, ప్రదానప్రవణ = ఇచ్చుట యను వ్రతమువలని, సుకృతం = పుణ్యము, అవిశ్రాంతం = ఎల్లప్పుడు,నోజ్జృంభతే స్మ = వర్ధిల్లకపోయినది. తప్పక వర్ధిల్లినది.

ఇచ్చట నత్యుత్తమాలంకార మని కొందఱు చెప్పుదురు. మరకత కిరణము లను దర్భలకు బ్రహ్మాండాఘాతసంబంధము లేకపోయినను, ఆ సంబంధము జెప్పుటవలన నతిశయోక్త్యలంకారము.

సమాసములు :

వైదర్భీకేళిశైలే:- కేళేః శైలః = కేళిశైలః, వైదర్భ్యాః కేళిశైలః = వైదర్భీకేళిశైలః = తస్మిన్, వైదర్భీకేళిశైలే

మరకతశిఖరాత్:- మరకతమయం చ తత్ శిఖరం చ = మరకతశిఖరం, తస్మాత్ = మరకతశిఖరాత్.

అంకురదర్భైః:- అంశవ ఏవ దర్భాః = అంకురదర్భాః, తైః = అంకురదర్భైః.

బ్రహ్మాండాఘాతభగ్నస్యదజమదతయా:- బ్రహ్మాండస్య ఆఘాతః = బ్రహ్మాండాఘాతః, బ్రహ్మాండాఘాతేన భగ్నః = బ్రహ్మాండాఘాతభగ్నః, స్యదాత్ జాయత ఇతి = స్యదజః, స్యదజశ్చాసౌ మదశ్చ = స్యదజమదః, బ్రహ్మాండాఘాతభగ్నః స్యదజమదః యేషాం తే = బ్రహ్మాండాఘాత భగ్నస్యదజమదాః, బ్రహ్మాండాఘాతభగ్నస్యదజమదానాం భావః = బ్రహ్మాండాఘాతభగ్నస్యదజమదతా, తయా = బ్రహ్మాండాఘాతభగ్న స్యదజమదతయా.

హ్రీధృతాఽవాఙ్ముఖత్వైః:- అవాక్ ముఖం యేషాం తే = అవాఙ్ముఖాః, అవాఙ్ముఖానాం భావః = అవాఙ్ముఖత్వం, హ్రియా ధృతం = హ్రీధృతం, హ్రీధృతమ్ అవాఙ్ముఖత్వం యేషాం తే = హ్రీధృతాఽవాఙ్ముఖత్వాః, తైః = హ్రీధృతాఽవాఙ్ముఖత్వైః.

ఉత్తానగాయాఃఁ ఉత్తానం గచ్ఛతీతి = ఉత్తానగా, తస్యాఃఁ = ఉత్తాన గాయాఃఁ.

సురసురభేఃఁ సురాణాం సురభిఃఁ =సురసురభిఃఁ, తస్యాఃఁ సురసురభేఃఁ.
ఆద్యదేశమ్ఁ ఆద్యస్య దేశఃఁ =ఆద్యదేశఃఁ, తం =ఆద్యదేశమ్ఁ.
గతాగ్రైఃఁ గతాని అగ్రాణి యేషాం తే =గతాగ్రాఃఁ, తైఃఁ =గతాగ్రైఃఁ. యద్గోగ్రాసప్రదానవ్రతసుకృతమ్ఁ, గవే గ్రాసఃఁ =గోగ్రాసఃఁ గోగ్రాసస్య ప్రదానమ్ =గోగ్రాసప్రదానమ్, గోగ్రాసప్రదానమేవ వ్రతమ్ =గోగ్రాస ప్రదానవ్రతం, గోగ్రాసప్రదానవ్రతస్య సుకృతమ్ =గోగ్రాసప్రదానవ్రత సుకృతమ్, యస్యాం గోగ్రాసప్రదానవ్రతసుకృతమ్, యద్గోగ్రాస ప్రదానవ్రతసుకృతమ్.

భావము :

ఆకుండినపురమందు దనుయంతీక్రీడాశైలమునొక్క మరకతమణి మయము లగు శిఖరమునుండి వెల్వడిన కిరణము లనెడు దర్భములు బ్రహ్మాండములకుఁ బోయి దానితో ధీనొని దానిదెబ్బవలన తిరుగుముఖము పెట్టుకొని సిగ్గుచే తలలు వంచిన వై తిరిగివచ్చుచు స్వర్గమున ఊర్ధ్వముఖము లై సంచరించుచున్న దేవతాగోవునోటఁ బడుచున్నవి. ఇట్లు కిరణపర్వము లెల్లప్పుడును బైకి బ్రహ్మాండమువలకు వ్యాపించి బ్రహ్మాండముతోటి యాఘాతముచే తిరిగి వచ్చుచు మార్గమధ్యమున స్వర్గమున ఉత్తానముఖము లై తిరుగు దేవగోవులనోటఁ బడుట వాడుక యైపోయినందువలన బ్రతిదినమును కుండినపురమందు గోగ్రాసప్రదాన మనెడి వ్రతమువలని పుణ్యము వర్ధిల్లుచుండినది. దేవలోకములోని గోవులు ఉత్తానము లై ఊర్ధ్వముఖములుగ నుండునని "ఉత్తానా వై దేవగవో వహంతి" యను శ్రుతి చెప్పుచున్నది.

శ్లో॥ విధుకరపరిరంభాదాత్తనిష్యందపూర్ణైఃఁ
శశిదృషదుపక్వపైరాలవాలైస్తరూణామ్ఁ।
విఫలితజలనేకప్రక్రియాగౌరవేణ
వ్యరచి స హృతచిత్తస్తత్ర భైమీవనేన॥ ౧౦౬

ప. వి విధుకరపరిరంభాత్ । ఆత్తనిష్యందపూర్ణైః । శశిదృషదువక్ష్మైః । ఆల వాలైః । తరూణామ్ । విఫలితజలసేక ప్రక్రియాగౌరవేణ । వ్యరచి । సః । హృతచిత్తః । తత్ర । భైమీవనేన.

టీక॥ తత్ర = ఆ కుండినన్నగరమందు, శశిదృషదుపక్ష్మైః; శశిదృషత్ = చంద్రకాంతమణులచే. ఉపక్ష్మైః = నిర్మింపఁబడినదియు, (అత ఏవ = ఇందువలననే) విధుకరపరిరంభాత్: విధుకర = చంద్రకిరణముల యొక్క, పరిరంభాత్ = సంపర్కమువలన, ఆత్తనిష్యందపూర్ణైః: ఆత్త = పొందఁబడిన, నిష్యంద = జలస్రావములచే, పూర్ణైః = నిండిన, తరూణాం = చెట్ల యొక్క, ఆలవాలైః = పాదులచే. విఫలితజలసేక ప్రక్రియాగౌరవేణ: విఫలిత = వ్యర్థము గావింపఁబడిన, జలసేకప్రక్రియా = జలసేచనప్రకారమందలి. గౌరవేణ = భారము గల్గిన, భైమీవనేన = దమయంతీవనముచే. సః = ఆ, హంసః = హంసము, హృతచిత్తః: హృత = హరింపఁబడిన, చిత్తః = మనస్సు గల్గినదిగ, వ్యరచి = చేయఁబడినది.

ఇచ్చట చెట్లపాదులకు చంద్రకాంతమణులనుండి జలస్రావసంబంధము లేకపోయినను, అది కల దని చెప్పుటవలన అతిశయోక్త్యలంకారము

సమాసములు:-

విధుకరపరిరంభాత్:- విధోః కరాః = విధుకరాః, విధుకరాణాం పరిరంభః, విధుకరపరిరంభః, తస్మాత్ = విధుకరపరిరంభాత్.

ఆత్తనిష్యంద పూర్ణైః:- ఆత్తాశ్చ తే నిష్యందాశ్చ = ఆత్తనిష్యందాః, ఆత్తనిష్యందైః పూర్ణాః = ఆత్తనిష్యందపూర్ణాః, తైః = ఆత్తనిష్యంద పూర్ణైః.

శశిదృషదుపక్ష్మైః:- శశినః దృషదః = శశిదృషదః, శశిదృషద్భిరుపక్ష్మాః = శశిదృషదుపక్ష్మాః, తైః = శశిదృషదుపక్ష్మైః.

విఫలితజలసేకప్రక్రియాగౌరవేణ:- జలస్య సేకః = జలసేకః, జలసేకస్య ప్రక్రియా = జలసేకప్రక్రియా, జలసేకప్రక్రియాయాం గౌరవం,

= జలసేక ప్రక్రియాగౌరవమ్. విఫలితం జలసేకప్రక్రియాగౌరవం యస్మిన్ తత్ = విఫలితజలసేక ప్రక్రియాగౌరవం, తేన = విఫలితజల సేక ప్రక్రియాగౌరవేణ.

హృతచిత్తః:- హృతం చిత్తం యస్య సః = హృతచిత్తః.

భైమీవనేన:- భీమస్య అపత్యం స్త్రీ = భైమీ, భైమ్యాః వనమ్ = భైమీ వనం, తేన = భైమీవనేన.

భావము :

ఆ కుండిననగరమందు దమయంతీవనమందు హంస దిగిన దై చంద్ర కాంతమణులచే గట్టబడిన చెట్లపాదులలో చంద్రకిరణసంబంధముచే స్రవించు జలములు నిండియుండుటవలన నా చెట్లకు నీళ్లుపోయుట వ్యర్థ మగుటచే నీళ్లు పోయు నవసరము లేకయే పెరుగుచున్న యా వనమును జూచి మిక్కిలి యాశ్చర్యపడిన దై యాశ్చర్యము నొందినది.

శ్లో॥ అథ కనకపత్రస్థత్రా తాం రాజపుత్రీం
సదసి సదృశభాసాం విస్ఫురంతీం సఖీనామ్।
ఉడుపరిషది మధ్యస్థాయిశీతాంశులేఖా
నుకరణపటులక్ష్మమక్షిలక్షీచకార॥ ౧౦౭

ప. వి. అథ। కనకపత్రః। తత్ర । తాం। రాజపుత్రీం। సదసి। సదృశ భాసాం। విస్ఫురంతీం। సఖీనామ్। ఉడుపరిషది। మధ్యస్థాయిశీతాంశు లేఖానుకరణపటులక్ష్మీమ్। అక్షిలక్ష్మీచకార.

టీక॥ అథ = వనదర్శనమునకు పిదప, కనకపత్రః = స్వర్ణమయ మగు హంస, తత్ర = ఆ వనమందు, సదృశభాసాం: సదృశ = తనకు సమాన మైన, భాసాం = సౌందర్యములు గల, సఖీనాం = చెలిక త్తెలయొక్క, సదసి = సభయందు, విస్ఫురంతీం = విశేషముగ ప్రకాశించుచున్నట్టి దియు, ఉడుపరిషది = నక్షత్రసంఘమునందు, మధ్యస్థాయిశీతాంశులేఖాను కరణపటులక్ష్మీం: మధ్యస్థాయి = నడుమ నున్నట్టి, శీతాంశు = చంద్రుని యొక్క, లేఖా = కళయొక్క, అనుకరణ = అనుకరణమందు, పటు = శక్తివంత మైన, లక్ష్మీం = శోభగల, తాం = ఆ, రాజపుత్రీం = భీమ

రాజపుత్రిక యైన దమయంతిని. అక్షిలక్షీచకార = కంటికిఁ గుఱిచేసి కొనెను. అనగా దర్శించెను.

మధ్యస్థాయిశీతాంశులేఖానుకరణపటులక్ష్మిగ దమయంతిని జెప్పుట వలన నుపమాలంకారము.

సమాసములు :

కనకపత్రః:- కనకమయాని పత్రాణి యస్య సః = కనకపత్రః.

రాజపుత్రీమ్:- రాజ్ఞః పుత్రీ = రాజపుత్రీ, తాం = రాజపుత్రీమ్.

సదృశభాసామ్:- సదృశీ భాః యాసాం తాః = సదృశభాసః, తాసాం = సదృశభాసామ్

ఉడుపరిషది:- ఉడూనాం పరిషత్ = ఉడుపరిషత్, తస్యామ్ = ఉడు పరిషది.

మధ్యస్థాయిశీతాంశులేఖానుకరణపటులక్ష్మీమ్:- మధ్యే తిష్ఠతీతి = మధ్య స్థాయినీ, శీతాంశోః లేఖా = శీతాంశులేఖా, మధ్యస్థాయినీ చాసౌ శీతాంశు లేఖా చ = మధ్యస్థాయిశీతాంశులేఖా, మధ్యస్థాయిశీతాంశులేఖాయాః అను కరణమ్ = మధ్యస్థాయిశీతాంశులేఖానుకరణమ్, మధ్యస్థాయిశీతాంశులే ఖానుకరణే పటుీ = మధ్యస్థాయిశీతాంశులేఖానుకరణ పటుీ, మధ్యస్థాయి శీతాంశులేఖానుకరణపటుీ లక్ష్మీః యస్యాః సా = మధ్యస్థాయిశీతాంశు లేఖానుకరణపటులక్ష్మీః, తాం = మధ్యస్థాయిశీతాంశులేఖానుకరణపటు లక్ష్మీమ్.

అక్షిలక్షీచకార:- అక్ష్ణోః లక్షీచకార = అక్షిలక్షీచకార.

భావము :

బంగారుతెక్కలు గలహంస యానమందు తనతో సాటియందము గల చెలిక త్తె నడుమఁ గూర్చొని నక్షత్రము మధ్య చంద్రలేఖవలె శోభించు చున్న యా రాజకుమారి యైన దమయంతిని జూచినది.

శ్లో॥ భ్రమణరయవికీర్ణస్వర్ణభాసా ఖగేన
క్వచన పతనయోగ్యం దేశమన్విష్యతాఽధః।
ముఖవిధుమదసీయం సేవితుం లంబమానః
శశిపరిధిరివోచ్చైర్మండలస్థేన తేనే॥ ౧౦౮

ప. వి భ్రమణరయవికీర్ణస్వర్ణభాసా । ఖగేన । క్వ । చన । పతనయోగ్యం । దేశమ్ । అన్విష్యతా । అధః । ముఖవిధుమ్ । అదసీయం । సేవితుం । లంబమానః । శశిపరిధిః । ఇవ । ఉచ్చైః । మండలః । తేన । తేనే ।

టీక॥ అధః = భూమిపై, క్వచన = ఒకానొకచోట, పతనయోగ్యం = వాలుటకు తగిన, దేశం = స్థానమును, అన్విష్యతా = వెదకుచున్న (అత ఏవ = ఇందువలననే) భ్రమణరయవికీర్ణస్వర్ణభాసా: భ్రమణ = చుట్టుటవలని, రయ = వేగమువలన, వికీర్ణ = వ్యాపించిన. స్వర్ణభాసా = బంగారుకాంతి గల్గిన. ఖగేన = హంసచే, అదసీయం = ఆమెకు సంబంధించిన. ముఖ విధుం = ముఖచంద్రుని, సేవితుం = సేవించుటకు. లంబమానః = దిగువకు జారుచున్న చై. శశిపరిధిరివ = చంద్రపరివేషమువలె. ఉచ్చైః = పైన, మండలః = మండలము, తేన = ఆ హంసచే, తేనే = చేయఁబడినది.

ఆకాశమున హంస దిగునపుడు చేసిన వలయమును దమయంతీ ముఖసేవకై దిగు చంద్రపరివేషముగ వర్ణించుటవలన నుత్ప్రేక్ష లంకారము.

ఆకాశమునుండి హంస భూమిపై వ్రాలుటకు గావించిన భ్రమణములు హంసస్వభావమును దెలుపును గాన స్వభావోక్తి. ఈ యుత్ప్రేక్ష - స్వభావోక్తుల కిట సంకరము.

సమాసములు :

భ్రమణరయవికీర్ణస్వర్ణభాసా:- భ్రమణస్య రయః = భ్రమణరయః. స్వర్ణస్య భాః = స్వర్ణభాః, భ్రమణరయేన వికీర్ణా = భ్రమణరయవికీర్ణా, భ్రమణరయవికీర్ణా స్వర్ణభాః యస్య సః = భ్రమణరయవికీర్ణస్వర్ణభాః, తేన = భ్రమణరయవికీర్ణస్వర్ణభాసా.

పతనయోగ్యమ్:- పతనస్య యోగ్యః = పతనయోగ్యః. తం = పతనయోగ్యమ్.

ముఖవిధుం:- ముఖం విధురివ = ముఖవిధుః, తం = ముఖవిధుమ్.

అదసీయమ్:- అముష్యాః అయమ్ = అదసీయః, తం = అదసీయమ్.

శశిపరిధిః:- శశినః పరిధిః = శశిపరిధిః.

భావము :

ఈ హంస భూమిపై వ్రాలుటకు దగిన ప్రదేశమును వెదకుచు నాకాశమున మండలాకారముగ దిరుగుచుండినది. అట్లు తిరుగుటవలని వేగముచే నా హంసయొక్క శరీరస్వర్ణకాంతి నలువైపుల వ్యాపించుచుండినది. అట్లు హంస యాకాశమున చేయు మండలాకారపు భ్రమణమునలన స్వర్ణకాంతి చుట్టును విరజిమ్ముటవలన నేర్పడిన పరిధి చంద్రపరివేషమువలె గానవచ్చుచు, దమయంతీముఖసేవకై చంద్రపరివేషము భూమికి దిగుచున్నదో యనునట్లు శోభించుచుండినది.

శ్లో॥ అనుభవతి శచీత్థం సా ఘృతాచీముఖాభిః
న సహ సహచరీభిర్నందనానందముచ్చైః ।
ఇతి మతిరుదయాసీత్పక్షిణః ప్రేక్ష్య భైమీం
విపినభువి సఖీభిస్సార్ధమాబద్ధఖేలామ్॥ ౧౦౬

ప. వి. అనుభవతి । శచీ । ఇత్థం । ఘృతాచీముఖాభిః । న । సహ । సహచరీభిః। నందనానందమ్ । ఉచ్చైఃః । ఇతి । మతిః । ఉదయాసీత్ । పక్షిణః । ప్రేక్ష్య । భైమీమ్ । విపినభువి । సఖీభిః । సార్ధమ్ । ఆబద్ధఖేలామ్.

టీక॥ విపినభువి = వనభూమియందు. సఖీభిఃసార్ధం = చెలిక త్తెలతోకూడ, ఆబద్ధఖేలామ్: ఆబద్ధ = అనుబద్ధ మైన, ఖేలాం = క్రీడలు గల్గిన, భైమీం = దమయంతిని, ప్రేక్ష్య = చూచి, పక్షిణః = హంసకు సా = ఆప్రసిద్ధ మయిన, శచీ = శచీదేవి, ఘృతాచీముఖాభిః = ఘృతాచి ముస్నగు నటువంటి, సహచరీభిస్సహ = చెలిక త్తెలతోడ, ఇత్థం = ఈ విధముగా, ఉచ్చైఃః = ఉత్కృష్ట మైన, నందనానందం = నందనవన సౌఖ్యమును, నానుభవతీతి = అనుభవించ దను, మతిః = బుద్ధి, ఉద యాసీత్ = ఉదయించినది.

ఇచ్చట నుపమేయ మైన దమయంతికి, ఉపమాన మగు శచీదేవి కంటెను ఆధిక్యము చెప్పబడినది. కాన వ్యతిరేకాలంకారము

సమాసములు :-

ఘృతాచీముఖాభిః:- ఘృతాచీ ముఖే యాసాం తాః = ఘృతాచీముఖాః, తాభిః = ఘృతాచీముఖాభిః.

సహచరీభిః:- సహ చరంతీతి = సహచర్యః, తాభిః = సహచరీభిః.

నందనానందమ్:- నందనస్య ఆనందః = నందనానందః, తం = నందనానందమ్

విపినభువి:- విపినస్య భూః = విపినభూః, తస్యాం = విపినభువి.

ఆబద్ధఖేలామ్:- ఆబద్ధః ఖేలః యయా సా = ఆబద్ధఖేలా, తామ్ = ఆబద్ధఖేలామ్.

భావము :

వనభూమియందు జెలిక త్తెలతో గలసి యాట లాడుకొనుచున్న దమయంతిని జూచి, ఇంద్రుని భార్య యగు శచీదేవి, ఘృతాచి మున్నగు చెలిక త్తెలతో నందనవనముసం దింతటిసుఖము ననుభవించుట లే దనెడి తలంపు హంసకు గల్గినది.

శ్లో॥ శ్రీహర్షం కవిరాజరాజిమకుటాలంకారహీరస్సుతం
శ్రీహీరస్సుషువే జితేంద్రియచయం మామల్ల దేవీ చ యమ్।
ద్వైతీయీకతయా మితోఽయమగమత్ తస్య ప్రబంధే మహా
కావ్యే చారుణి నైషధీయచరితే సర్గో నిసర్గోజ్వలః॥ ౧౧౦

ప. వి శ్రీహర్షం । కవిరాజరాజిమకుటాలంకారహీరః । సుతం । శ్రీహీరః । సుషువే । జితేంద్రియచయమ్ । మామల్ల దేవీ । చ । యమ్ । ద్వైతీయీకతయా । మితః । అయమ్ । అగమత్ । తస్య । ప్రబంధే । మహాకావ్యే । చారుణి । నైషధీయచరితే । సర్గః । నిసర్గోజ్వలః.

టీక॥ కవిరాజరాజిమకుటాలంకారహీరః; కవిరాజ = కవిశ్రేష్ఠులయొక్క, రాజి = పంక్తికి, మకుట = కిరీటములలో, అలంకార = భూషణ మైన, హీరః = వజ్రమణి యగు, శ్రీహీరః = శ్రీహీరుఁడు, జితేంద్రియచయం; జిత = జయింపఁబడిన, ఇంద్రియచయం = ఇంద్రియవర్గము

గల్గిన, యం = ఏశ్రీహర్షుని. సుషువే = పుట్టించెనో, మామల్ల దేవి చ = మామల్ల దేవియు. యం = ఎవనిని, సుషువే = కనెనో, తస్య = అతనియొక్క. ప్రబంధే = ప్రబంధ మయిన, చారుణి = అంద మైన, నైషధీయచరితే = నైషధీయచరిత్ర మను, మహాకావ్యే = మహాకావ్య మందు, ద్వైతీయీకతయా = రెండవదిగ, మితః = గణింప బడిన. నిసర్గోజ్జ్వలః; నిసర్గ = స్వభావముతోడనే, ఉజ్జ్వలః = ప్రకాశవంత మైన, అయం = ఈ, సర్గః = సర్గ. అగాత్ = కడచినది.

సమాసములు :

ద్వైతీయీకతయా:- ద్వితీయ ఏవ = ద్వైతీయీకః, ద్వైతీయీకస్య భావః = ద్వైతీయీకతా. తయా = ద్వైతీయీకతయా.

ఇట్లు

శ్రీమదాపస్తంబసూత్రాత్రేగోత్ర ఉడాలి నృసింహశాస్త్రి
తనూజ ఉడాలి సుబ్బరామశాస్త్రి విరచిత
నైషధీయచరితాంధ్రవ్యాఖ్యానమునందు
ద్వితీయ సర్గ సమాప్తము.

శ్రీ హర్షనైషధము

తృతీయసర్గ

శ్లో॥ ఆకుంచితాభ్యామథ పక్షితిభ్యాం
నభోవిభాగా త్తరసావతీర్య।
నివేశదేశాతతధూతపక్షః
పపాత భూమావుపభై మి హంసః॥ ౧

వ. వి. ఆకుంచితాభ్యామ్ । అథ। పక్షితిభ్యాం। నభోవిభాగాత్ । తరసా । అవతీర్య । నివేశదేశాతతధూతపక్షః । పపాత । భూమౌ । ఉపభైమి। హంసః ।

టీక॥ అథ = ఆహంస యాకాశమందు చుట్లు తిరిగినపిదప, ఆకుంచితాభ్యాం = ముడుచుకొనఁబడిన, పక్షితిభ్యాం = తెక్కలమొదళ్ళచే. నభోవిభాగాత్ = ఆకాశ దేశమునుండి, తరసా = వేగముతో. అవతీర్య = దిగి. నివేశదేశాతతధూతపక్షః: నివేశదేశ = దిగెడిప్రదేశమున, ఆతత = పఱువఁబడిన. ధూత = విదలించుకొనఁబడిన, పక్షః = తెక్కలుగల దై. ఉపభైమి = దమయంతియెనుట, భూమౌ = భూమియందు. పపాత = వాలినది.

ఇచ్చట నాకాశమునుండి భూమికి దిగునప్పుడు తెక్కలు ముడుచుకొనుట మున్నగు హంసలస్వభావము వర్ణింపఁబడినది. కాన స్వభావోక్త్యలంకారము.

సమాసములు :

నభోవిభాగాత్:- నభసః విభాగః నభోవిభాగః, తస్మాత్ = నభోవిభాగాత్.
నివేశదేశాతతధూతపక్షః:- నివేశస్య దేశః = నివేశదేశః, నివేశదేశే ఆతతౌ = నివేశదేశాతతౌ, నివేశదేశాతతౌ చ తౌ ధూతౌ చ = నివేశ

దేశాతతధూతౌ, నివేశదేశాతతధూతౌ పక్షౌ యస్య సః = నివేశదేశాతత ధూతపక్షః॥

ఉపభైమిః- భైమ్యాః సమీపే = ఉపభైమి.

భావము:-

ఆకాశమందుండి చుట్లు తిరిగినపిదప నాహంస తనఱెక్కల మొదళ్ళను ముడుచుకొని యాకసమునుండి వెంటనే దిగి, దిగినచోట తనఱెక్కలను తెఱచుకొని విచలించుకొని దమయంతి యెదుట వాలినది.

శ్లో॥ ఆకస్మికః పక్షిపుటాహతాయాః
క్షితేస్తదా యః స్వన ఉచ్చచార।
ద్రాగన్యవిన్యస్తదృశః స తస్యాః
సంభ్రాంతమంతఃకరణం చకార॥

వ. వి. ఆకస్మికః । పక్షిపుటాహతాయాః । క్షితేః । తదా । యః। స్వనః।ఉచ్చచార। ద్రాక్ । అన్యవిన్యస్తదృశః । సః । తస్యాః । సంభ్రాంతమ్ । అంతఃకరణం । చకార.

టీ క॥ తదా = ఆపక్షి భూమియందు వాలినపుడు, పక్షిపుటాహతాయాః: పక్షిపుట = ఱెక్కలజంటచే, ఆహతాయాః = కొట్టఁబడిన, క్షితేః = భూమినుండి. ఆకస్మికః = అకారణముగ, యః = ఏ, స్వనః = శబ్దము, ఉచ్చచార = ఉద్భవించినదో, సః = ఆశబ్దము, అన్యవిన్యస్తదృశః, అన్య = ఇతర విషయములయందు, విన్యస్త = ఉంచబడిన, దృశః = దృష్టి గల్గిన, తస్యాః = ఆదమయంతియొక్క, అంతఃకరణం = చిత్తమును, ద్రాక్ = వెంటనే, సంభ్రాంతమ్ = తత్తరపాటుతోఁ గూడినదిగ, చకార = చేసినది.

పక్షిపుటములతో భూమిని హంస కొట్టుట దానిస్వభావము. కాన నిట స్వభావోక్త్యలంకారము.

సమాసములు :-

ఆకస్మికః:- అకస్మాత్ భవతీతి = ఆకస్మికః.

పక్షిపుటాహతాయాః:- పక్షిణోః పుటః — పక్షిపుటః, పక్షిపుటేన ఆహతా = పక్షిపుటాహతా, తస్యాః = పక్షిపుటాహతాయాః.

అన్యవిన్యస్తదృశః:- అన్యస్మిన్ విన్యస్తే = అన్యవిన్యస్తే. అన్య విన్యస్తే దృశౌ యస్యాస్సా = అన్యవిన్యస్తదృక్, తస్యాః = అన్య విన్యస్తదృశః.

భావము :

ఆహంస భూమికి దిగినవెంటనే తనపెక్కులతో భూమిని కొట్టుటవలన నుద్భవించిన యాకస్మికద్వని విషయాంతరమందు లగ్న మగు దృష్టిగల యాదమయంతీచిత్తమును సంభ్రమింపఁజేసినది.

శ్లో॥ నేత్రాణి వైదర్భసుతాసఖీనాం
విముక్తతత్తద్విషయగ్రహాణి।
ప్రాపుస్తమేకం నిరుపాఖ్యరూపం
బ్రహ్మేవ చేతాంసి యతవ్రతానామ్॥ ౩

ప ద. నేత్రాణి । వైదర్భసుతాసఖీనాం । విముక్తతత్తద్విషయగ్రహాణి। ప్రాపుః। తమ్ । ఏకం । నిరుపాఖ్యరూపం । బ్రహ్మ । ఇవ । చేతాంసి । యతవ్రతానామ్

టీక॥ వైదర్భసుతాసఖీనామ్; వైదర్భసుతా = దమయంతియొక్క, సఖీనాం = చెలికత్తెలయొక్క, నేత్రాణి = కన్నులు, విముక్తతత్తద్విషయగ్రహాణి; విముక్త = విడువఁబడిన, తత్తద్విషయ = ఆయావిషయములయొక్క, గ్రహాణి = జ్ఞానములుగలవై. (విముక్త = విడువఁబడిన, తత్తద్విషయ = రూపరసాదివిషయములయొక్క, గ్రహాణి = సంసర్గములు గలవై.)ఏకం = ఒక్కటి యైన.(రెండవది లేని,)నిరుపాఖ్యరూపం = నిరుపాఖ్య = నిర్వచింప శక్యము కాని, రూపం = ఆకారము గల్గిన.(స్వరూపము గల్గిన,) తం = ఆముఁగిట నున్నహంసను,("తత్త్వమసి" యను

నెడ తత్పదార్థ మైనదానిని.) యతవ్రతానాం = యోగులయొక్క, చేతాంసి = మనస్సులు, బ్రహ్మైవ = పరమాత్మను వలె, ప్రాపుః = పొందిసవి.

ఇచ్చట హంసను పరమాత్మతోడన, సఖుల యింద్రియములను యోగిహృదయములతోడను బాహ్యవిషయములను రూపాదివిషయముల తోడను బోల్చుటవలన నుపమాలంకారము. అది శ్లేషానుప్రాణితము.

సమాసములు:

వైదర్భసుతాసఖీనామ్:విదర్భాణాం రాజా = వైదర్భః, వైదర్భస్య సుతా = వైదర్భసుతా, వైదర్భసుతాయాఃసఖ్యః = వైదర్భసుతాసఖ్యః, తాసాం = వైదర్భసుతాసఖీనామ్.

విముక్తతత్తద్విషయగ్రహాణి:- తే చ తే చ విషయాః = తత్తద్విషయాః, తత్తద్విషయాణాం గ్రహాః = తత్తద్విషయగ్రహాః, విముక్తాః తత్తద్విషయగ్రహాః యైస్తాని = విముక్తతత్తద్విషయగ్రహాణి.

నిరుపాఖ్యరూపమ్:- నిర్గతా ఉపాఖ్యా యస్య తత్ = నిరుపాఖ్యమ్, నిరుపాఖ్యం రూపం యస్య సః = నిరుపాఖ్యరూపః, తమ్ = నిరుపాఖ్యరూపమ్: నిరుపాఖ్యం రూపం యస్య తత్ = నిరుపాఖ్యరూపమ్, తత్ = నిరుపాఖ్యరూపమ్.

యతవ్రతానామ్:- యతం వ్రతం యేషాం తే = యతవ్రతాః, తేషాం = యతవ్రతానామ్.

భావము:

ఆహంస భూమిపై వ్రాలినపుడు దమయంతిచెలికత్తెల దృష్టులు ఇతర విషయములయందు లగ్నములై యుండినవి. ఆదృష్టులు హంస వ్రాలినపు డుద్భవించిన చప్పుడుచే నావిషయములను వీడిన వై విషయసంగములను బరిత్యజించిన యోగుల చిత్తము లనిర్వచనీయ మైన స్వరూపము గల బ్రహ్మను బొందినట్లు నిర్వచింప శక్యము గాని యాకారము గల హంసను బొందినవి. అనగా చెడలు తమదృష్టులను విషయాంతరములనుండి మరల్చి హంసాభిముఖములుగ గావించి రని భావము.

శ్లో॥ హంసం తనౌ సన్నిహితం చరంతం
మునేర్మనోవృత్తిరివ స్వికాయామ్।
గ్రహీతుకామాదరిణా శయేన
యత్నాదసౌ నిశ్చలతాం జగాహే॥

ప వి. హంసం। తనౌ। సన్నిహితం । చరంతం। మునేః । మనోవృత్తిః । ఇవ। స్వికాయామ్। గ్రహీతుకామా। అదరిణా। (ఆదరిణా)। శయేన। (ఆశయేన)। యత్నాత్। అసౌ। నిశ్చలతాం। జగాహే।

టీక॥ అసౌ = ఈ దమయంతి, మునేః = మునియొక్క. మనోవృత్తిరివ = చిత్తవృత్తివలె, స్వికాయాం = తన దైన, తనౌ = శరీరసమీపమందు [శరీరములోపల] సన్నిహితమ్ = ఉన్నదియు, (ఆవిర్భవించినదియు అనగా ప్రత్యక్ష మైనదియు) చరంతం = తిరుగుచున్నదియు. లేదా దేని నైనను భక్షించుచున్నదియు. (ఉనికి గలదియు) నగు, హంసం = హంసను, (పరమాత్మను) అదరిణా = భయము లేని, శయేన = హస్తముచే, (ఆదరిణా = సాదరమైన, ఆశయేన = చిత్తముచే, గ్రహీతుకామా = పట్టగోరిక గలదై, [ప్రత్యక్షముగ జేసికొన గోరినదై,) యత్నాత్ = ప్రయత్నమువలన, నిశ్చలతాం = నిశ్చలము లైన యంగములను గల్గియుండుటను, జగాహే = పొందినది.

ఇచ్చట దమయంతి మునిమనోవృత్తితో బోల్చబడుటవలన నుపమాలంకారము. అది శ్లిష్టపదముల నుపజీవించినది. కాన శ్లేషానుప్రాణితము

సమాసములు:

గ్రహీతుకామా:- గ్రహీతుం కామః యస్యాస్సా = గ్రహీతుకామా.
అదరిణా:- దరః అస్య అస్తీతి = దరీ, న దరీ = అదరీ. తేన = అదరిణా,
ఆదరిణా:- ఆదరః అస్య అస్తీతి = ఆదరీ. తేన = ఆదరిణా.

భావము:

ఇచ్చట దమయంతి హంసను పట్టువిధము యోగిచిత్తవృత్తి పరమాత్మను సాక్షాత్కరించుటతో బోల్చబడినది. ఆ దమయంతి తన శరీరముకడనుండి

యటు సటు దిరుగుచు, భూమిపై పడియున్న ధాన్యకణాదులను భక్షించుచు నున్న యాహంసను నిర్భయ మైన తనహస్తముతో, బట్టగోరిక గలదై, యోగిచిత్త వృత్తి తనశరీరమందు నెలకొనిన పరమాత్మను సాదర మగు నభిప్రాయముతో దర్శింప గోరినవిధముగ ప్రయత్నముతో నిశ్చలాంగి యైనది. యోగిమనో వృత్తియు పరమాత్మదర్శనమునకై నిశ్చల మగుచున్నది. నిశ్చల మగు మనో వృత్తి యున్నప్పుడే పరమాత్మదర్శనము గలుగును. శరీరాంగములను నిశ్చల ములుగ జేసికొనిననే హంసను బట్టుకొనుటకు వలనుపడును

శ్లో॥ తామింగితైరప్యనుమాయ మాయా
మయం నధైర్యాద్వియదుత్పపాత।
తత్పాణిమాత్మోపరిపాతుకం తు
మోఘం వితేనే ప్లుతిలాఘవేన॥ ౫

ప వి. తామ్। ఇంగితైః। అపి। అనుమాయ। మాయామ్। అయం। న। ధైర్యాత్। వియత్। ఉత్పపాత। తత్పాణిమ్। ఆత్మోపరిపాతుకం। తు। మోఘం। వితేనే। ప్లుతిలాఘవేన.

టీక॥ అయం = ఈ హంస, తాం = ఆ దమయంతి తన్ను పట్టుకొనుటకై కావించిన. మాయాం = కపటమును, ఇంగితైః = చేష్టలచే, అనుమాయాపి = ఊహించియు, ధైర్యాత్ = ధైర్యమును బొంది, వియత్ = ఆకాశమును గూర్చి, న ఉత్పపాత = ఎగురలేదు. ఆత్మోపరి పాతుకం; ఆత్మోపరి = తనపై, పాతుకం = పడనున్న, తత్పాణిం తు = ఆ దమయంతీహస్తమునో; ప్లుతిలాఘవేన; ప్లుతి = గంతులువేయుటలోని లాఘవేన = నేర్పుచే. మోఘం = వ్యర్థముగ. వితేనే = చేసెను.

సమాసములు :

తత్పాణిమ్:- తస్యాః పాణిః = తత్పాణిః, తమ్ = తత్పాణిమ్.
ఆత్మోపరిపాతుకమ్:- ఆత్మనః ఉపరి = ఆత్మోపరి. పతతీతి = పాతుకః, ఆత్మోపరి పాతుకః = ఆత్మోపరిపాతుకః, తమ్ = ఆత్మోపరిపాతుకమ్.

ప్లుతిలాఘవేన:- లఘోర్భావః = లాఘవమ్, ప్లుత్యాం లాఘవమ్ = ప్లుతిలాఘవమ్, తేన = ప్లుతిలాఘవేన.

భావము :

ఆ దమయంతి హంసను పట్టుకొనుటకై వన్నిన మాయను ఆమె యింగి తములచే నాహంస గ్రహించియు ధైర్యము బూని యాస్థలము వదలి యెగిరి పోలేదు ఆ దమయంతి తన్ను బట్టుటకై తనపై జాచిన చేతిని గంతులు వేయుటలోని తన నేర్పు తో వ్యర్థము గావించిన ధై యామెచేతికి దొఱికక తప్పించుకొనినది.

శ్లో॥ వ్యర్థీకృతం పత్రరథేన తేన
తథాఽవసాయ వ్యవసాయమస్యాః।
పరస్పరామర్పితహస్తతాళం
తత్కాలమాలీభిరహస్యతాలమ్॥ ౬

ప. వి. వ్యర్థీకృతం। పత్రరథేన। తేన। తథా। అవసాయ। వ్యవసాయమ్। అస్యాః। పరస్పరామ్। అర్పితహస్తతాళమ్। తత్కాలమ్। ఆలీభిః = అహస్యత। అలమ్.

టీక॥ అస్యాః = ఈదమయంతియొక్క, వ్యవసాయం = హంసను పట్టగోరిన ప్రయత్నమును, తేన = ఆ, పత్రరథేన = హంసచే, తథా = ఆ ప్రకారము, వ్యర్థీకృతమ్ = విఫలము గావింపబడినదానినిగ, అవసాయ = నిశ్చయించుకొని, తత్కాలమ్ = ఆకాలమున, పరస్పరాం = ఒండొరులయందు, అర్పితహస్తతాళమ్: అర్పిత = ఉంచబడిన, హస్త తాళమ్ = చేతుల చప్పట్లు గలుగునట్లుగా, ఆలీభిః = చెలిక త్తెలచే, అలం = మిక్కిలి, అహస్యత = నవ్వుట (జరిగినది).

సమాసములు :

వ్యర్థీకృతమ్:- అవ్యర్థః వ్యర్థః సంపద్యమానః కృతః = వ్యర్థీకృతః, తం = వ్యర్థీకృతమ్.

అర్పితహస్తతాళమ్:- హస్తయోః తాళః = హస్తతాళః, అర్పితః హస్త తాళః యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = **అర్పితహస్తతాళమ్.**
తత్కాలమ్:- స చాసౌ కాలశ్చ = తత్కాలః, తమ్ = **తత్కాలమ్.**
యద్వా-స ఏవ కాలః యస్య = **తత్కాలమ్.**

భావము :-

హంసను పట్ట నెంచిన దమయంతియొక్క ప్రయత్నము వ్యర్థ మయిన దని తెలిసికొని యా సమయమునం దామె చెలిక త్తెలు చేతులఁ జప్పట్లు కొట్టుచు మిక్కిలి పరిహసించిరి.

శ్లో॥ ఉచ్చాటనీయః కరతాళికానాం
దానాదిదానీం భవతీభిరేషః।
యాఽన్వేతి మాం ద్రుహ్యతి మహ్యమేవ
సాఽత్రేత్యుపాలంభి తయాఽఽళివర్గః॥ ౭

ప. వి. ఉచ్చాటనీయః । కరతాళికానాం । దానాత్ । ఇదానీం । భవతీభిః । ఏషః । యా । అన్వేతి । మాం । ద్రుహ్యతి । మహ్యమ్ । ఏవ । సా । అత్ర । ఇతి । ఉపాలంభి । తయా । ఆళివర్గః.

టీక॥ (హేసఖ్యః = ఓ చెలిక త్తెలారా।)భవతీభిః = మీచే, ఏషః = ఈహంస, కరతాళికానాం = చేతులచప్పట్లయొక్క, దానాత్ = దానమువలన, ఉచ్చాటనీయః కిమ్ = తఱుమవలసినదియా యేమి? అత్ర = ఈ చెలిక త్తెల మధ్య, యా = ఎవ్వతె, మాం = నన్ను, అన్వేతి = అనుసరించు చున్నదో, సా = ఆమె, మహ్యమేవ = నాకై, ద్రుహ్యతి = ద్రోహముఁ జేయుచున్నది, ఇతి = ఇట్లు, తయా = ఆ దమయంతిచే, ఆళివర్గః = చెలులసంఘము, ఉపాలంభి = నిందింపఁబడినది.

సమాసములు :

కరతాళికానామ్ :- కరైస్తాళికాః = కరతాళికాః, తసాం = కరతాళికానామ్
ఆళివర్గః :- ఆళీనాం వర్గః = ఆళివర్గః.

భావము :

"(ఓచెలులారా) మీరు చేతులు తట్టి యూహింసను తఱుమవలసి యున్నదా! ఈచెలికత్తెలలో నెవ్వతె నాకనుకూల మైనదో ఆపెయే నాకు ద్రోహము చేయుచున్నది" యని దమయంతి తనచెలికత్తెలను నిందించిన దై వారిని తనతో రానీయక వారించినది.

శ్లో॥ ధృతాల్పకోపా హసితే సఖీనాం
ఛాయేవ భాస్వంతమభిప్రయాతుః ।
శ్యామాఽథ హంసస్య కరానవాప్తే
ర్మందాక్షలక్ష్యా లగతి స్మ పశ్చాత్॥ ౮

ప. వి. ధృతాల్పకోపా । హసితే । సఖీనాం । ఛాయా । ఇవ । భాస్వంతమ్ । అభి ప్రయాతుః । శ్యామా । అథ । హంసస్య । కరానవాప్తేః । మందాక్షలక్ష్యా । లగతి । స్మ । పశ్చాత్ ।

టీక॥ అథ = తర్వాత, సఖీనాం = చెలికత్తెలయొక్క, హసితే = నవ్వునందు. ధృతాల్పకోపా, ధృత = ధరింపఁబడిన, అల్పకోపా = కొద్ది కోపము గల దై, భాస్వంతం = సూర్యుని గూర్చి, అభిప్రయాతుః = ఎదుట బోవుచున్న వానియొక్క, ఛాయేవ = నీడవలె, శ్యామా = నడిజవ్వనమునం దున్నదై (నల్లని దై), హంసస్య = హంసయొక్క, కరానవాప్తేః = హస్తప్రాప్తి లేనందువలన, మందాక్షలక్ష్యా: మందాక్ష = సిగ్గుచే, లక్ష్య ఉపలక్షింపఁదగిన దై, అనగా సిగ్గునొందిన దై; హంసస్య = సూర్యుని యొక్క, కరానవాప్తేః = కిరణస్పర్శము లేనందువలన, మందాక్షలక్ష్యా: మందాక్ష = దుర్బల దృష్టులచే, లక్ష్యా = (గ్రహింప సాధ్య మైన దై,) పశ్చాత్ = వెనుక, లగతి స్మ = (పట్టగల ననెడి యాశచే), వెళ్లు చుండినది.

ఇచ్చట దమయంతి సూర్యాభిముఖముగ నడచువానియొక్క నీడతో శ్లిష్టశబ్దసామ్యముచేఁ బోల్చబడినది. కాన శ్లేషోత్థాపిత మగు నుపమాలంకారము.

సమాసములు :

ధృతాల్పకోపా:- అల్పశ్చాసౌ కోపశ్చ = అల్పకోపః, ధృతః అల్పకోపః యయా సా = ధృతాల్పకోపా.

కరానవాప్తేః :- న అవాప్తిః = అనవాప్తిః, కరభ్యామనవాప్తిః = కరానవాప్తిః, తస్యాః = కరానవాప్తేః న అవాప్తిః = అనవాప్తిః, కరాణమనవాప్తిః = కరానవాప్తిః, తస్యాః = కరానవాప్తేః

మందాక్షలక్ష్యా :- లక్షితుం యోగ్యా = లక్ష్యా, మందాక్షేన లక్ష్యా = మందాక్షలక్ష్యా; లక్షితుం యోగ్యా = లక్ష్యా, మందాక్షైః లక్ష్యా = మందాక్ష లక్ష్యా.

భావము :

ఆదమయంతి చెలిక తెల్ల నవ్వుపైన గొలదియలుక పహించిన దై సూర్యుని కెదు రేగు వాని నీడవలె శ్యామ యై(నడిజవ్వనమునం దున్నదై)నల్లని దై హంస చేతికి దొఱకనందున సిగ్గు జెందిన దై (సూర్యకిరణములు సోకనందు వలన మంద మైన దృష్టికే గోచరము కాగల్గిన దై) దాని వెనుక వెళ్లు చుండినది.

శ్లో॥ శస్తా న హంసాభిముఖీ తవేయం
యాత్రేతి తాభిశ్ఛలహాస్యమానా ।
సాఽహ స్మ నైవాఽళకునీ భవేన్మే
భావిప్రియావేదక ఏష హంసః॥

ప. వి. శస్తా । న । హంసాభిముఖీ । తవ । ఇయం। యాత్రా । ఇతి । తాభిః । ఛల హాస్యమానా । సా । ఆహ । స్మ । న । ఏవ । అళకునీభవేత్ । మే । భావి ప్రియావేదకః। ఏషః । హంసః.

టీక॥ తవ = నీయొక్క, ఇయం = ఈ, హంసాభిముఖీ = హంసకునెదురైన, (సూర్యునకు నెదు రైన) యాత్రా = ప్రయాణము, న శస్తా = మంచిది కాదు; ఇతి = ఇట్లు, తాభిః = ఆచెలికత్తెలచే, ఛలహాస్యమానా: ఛల = వ్యాజవచనముచే, హాస్యమానా = పరిహసింపఁబడుచున్న దై, భావి ప్రియావేదకః; భావి = జరుగఁబోవు, ప్రియ = శుభములను, ఆవేదకః

= తెలుపునట్టి, ఏషః = ఈ. హంసః = హంస, మే = నాకు, నాఓ
శకునీ భవేదేవ = అపశకునము కానేరదు, మఱే మనగా–శకునమే కాగ
లదు. అనగా పక్షియే కాగలదు కాని సూర్యుడు కాజాలదు ఇతి = అని,
ఆహ స్మ = చెప్పుచుండినది.

ఇచ్చట హంసశబ్దముచే హంసను సూర్యుని శ్లేషభంగితో బోధిం
చుట వలన నిట సూర్యపర మగు నర్థము వ్యంగ్యము.

సమాసములు :

హంసాభిముఖీ - హంసస్య అభిముఖీ = హంసాభిముఖీ.

చలహాస్యమానా :– చలేన హాస్యమానా = చలహాస్యమానా.

అశకునీభవేత్ :– అనశకునః అశకునః సంపద్యమానః భవేత్ = అశ
కునీభవేత్.

భావిప్రియావేదక :– భావి చ తత్ ప్రియం చ = భావిప్రియం. భావి
ప్రియస్య ఆవేదకః = భావిప్రియావేదకః.

భావము :

ఓదమయంతీ "హంసాభిముఖముగ (సూర్యాభిముఖముగ) నీవు చేయునట్టి
ప్రయాణము శ్రేష్ఠ మైనది కాదు. హంసాభిముఖ మగు. (సూర్యాభిముఖ మగు)
ప్రయాణమువలన శ్రమసంతాపములు గల్గును.మఱియు నా ప్రయాణము శాస్త్ర
నిషిద్ధము". అని చెలికత్తెలు వ్యాజోక్తిచే నామెను పరిహసించుచుండిరి. అప్పు
డామె "ఈహంస (సూర్యుడు గాదు) నాకు జరుగనున్న శుభములను సూచించు
నట్టి భద్రపక్షి కావున నిది అపశకునమే కానేరదు. మఱే మనగా శకునమే
(పక్షియే) అగును కాని సూర్యుడు కాదు. సూర్యాభిముఖ మగు యాత్రయే ధర్మ
శాస్త్రనిషిద్ధము కాని హంసపక్ష్యభిముఖ మగు యాత్ర ధర్మశాస్త్రనిషిద్ధము కాదని
చెప్పుచుండినది.

శ్లో॥ హంసోఽప్యసౌ హంసగతేః సుదత్యాః
పురః పురశ్చారు చలన్ బభాసే ।
వైలక్ష్యహేతోర్గతిమేతదీయా
మగ్రేఽనుకృత్యోపహసన్నివాచ్చైః॥ ౧౦

వ. వి హంసః । అపి । అసౌ । హంసగతేః । సుదత్యాః । పురః। పురః । చారు । చలన్ । బభాసే । వైలక్ష్యహేతోః । గతిమ్ । ఏతదీయామ్। అగ్రే । అనుకృత్య । ఉపహసన్ । ఇవ । ఉచ్చైః ।

టీక॥ అసౌ = ఈ, హంసోఒపి = హంసయు, హంసగతేః = హంసనడక వంటి నడక గల్గిన, సుదత్యాః = మంచి పలువరుస గల్గిన దమయంతి యొక్క, పురఃపురః = ఎదుట నెదుట, అగ్రే = సమీపమున, చారు = చక్కగా, చలన్ = తిరుగుచు, వైలక్ష్యహేతోః = అయ్యో! ఈహంస గూడ న న్ననుకరించుచున్న దని దమయంతి కాశ్చర్యము కల్గుటకై, ఏతదీయాం = దమయంతికి సంబంధించిన, గతిం = నడకను, అనుకృత్య = అనుకరించి, ఉచ్చైః = అధికముగా, ఉపహసన్నివ = పరిహసించు చున్నదో యనునట్లు, బభాసే = ప్రకాశించెను.

ఆహంస దమయంతిముంగిట తిరుగుటకు పరిహసించుట కారణము కాకపోయినను కారణముగ చెప్పుటవలన నుత్ప్రేక్షాలంకారము. ఉత్ప్రేక్షావ్యంజక మగు నివశబ్దము ప్రయోగింపఁబడుటవలన నిది గమ్యము.

సమాసములు :

హంసగతేః :– హంసస్య గతిరివ గతిర్యస్యాస్సా = హంసగతిః, తస్యాః = హంసగతేః.

వైలక్ష్యహేతోః :– విలక్ష్యస్య భావః = వైలక్ష్యమ్. వైలక్ష్యమేవ హేతుః = వైలక్ష్యహేతుః. తస్మాత్ = వైలక్ష్యహేతోః.

ఏతదీయామ్ :– ఏతస్య ఇయమ్ = ఏతదీయా, తామ్ = ఏతదీయామ్.

భావము :

ఆహంసయు హంసవలె నడక గలిగిన యాదమయంతియెదుట చక్కగా నడచుచు నామెయెదుటనే యామెకాశ్చర్యము గలుగుటకై యామె నడక ననుకరించుచు పరిహసించుచున్నదో యనునట్లు తిరుగుచు శోభించినది.

శ్లో॥ పదే పదే భావిని భావినీ తం
యథా కరప్రాప్యమవైతి నూనమ్ ।
తథా సఖేలం చలతా లతాసు
ప్రతార్య తేనాచకృషే కృశాంగీ॥ ౧౧

ప. వి. పదే। పదే। భావిని। భావినీ। తం। యథా। కరప్రాప్యమ్। అవైతి। నూనం। తథా । సఖేలం । చలతా। లతాసు ।ప్రతార్య । తేన । ఆచకృషే । కృశాంగీ।

టీక॥ భావినీ = హంసను పట్టుటనే మనస్సునందు భావించుచున్న, కృశాంగీ = దమయంతి, భావిని = ఉంచఁబోవు, పదే పదే = అడు గడుగునందును, తం = ఆ హంసను, యథా = ఏవిధముగా. కరప్రాప్యం = చేతఁ బట్ట శక్య మయినదిగ, నూనం = నిశ్చయముగ, అవైతి = తెలుసుకొను చున్నదో, తథా = ఆవిధముగనే, సఖేలం = ఆటతోఁ కూడినట్లుగా, చలతా = నడచుచున్న. తేన = ఆ హంసచే, ప్రతార్య = మోసగింపఁబడి, లతాసు = తీగలమధ్యయందు, ఆచకృషే = లాగఁబడినది.

సమాసములు :

భావినీ:- భావయతీతి = భావినీ.

కరప్రాప్యమ్:- ప్రాప్తుం యోగ్యః = ప్రాప్యః, కరేణ ప్రాప్యః = కరప్రాప్యః, తం = కరప్రాప్యమ్.

సఖేలం:- ఖేలేన సహితం యథా తథా = సఖేలమ్.

కృశాంగీ:- కృశమ్ అంగం యస్యాస్సా = కృశాంగీ.

భావము :

హంసను పట్టుకొనుటనే భావన చేయుచున్న యా దమయంతి యడు గడుగునందును హంసను బట్టగల నని యేవిధముగా నిశ్చయించుకొనుచుండినదో యావిధముగనే యా హంస యాట లాడుచు నా దమయంతిని వంచించి తీగల లోనికి లాగికొని పోయిన ట్టి యేకాంతస్థలమున దాగినది.

శ్లో॥ రుషా నిషిద్ధాళిజనాం యదైనాం
ఛాయాద్వితీయాం కలయాంచకార।
తదా శ్రమాంభఃకణభూషితాంగీం
స కీరవన్మానుషవాగవాదీత్॥ ౧౨

ప. వి. రుషా । నిషిద్ధాళిజనాం । యదా । ఏనాం । ఛాయాద్వితీయాం । కలయాంచకార । తదా । శ్రమాంభఃకణభూషితాంగీం । సః । కీరవత్ । మానుషవాక్ । అవాదీత్.

టీక॥ రుషా = రోషముచే, నిషిద్ధాళిజనాం: నిషిద్ధ = నిషేధింపఁబడిన. ఆళిజనాం = చెలులు గలిగినదిగను. ఛాయాద్వితీయాం: ఛాయా = తననీడనే. ద్వితీయాం = తనకు రెండవదిగఁ గలదానినిగ, యదా = ఎప్పుడు, కలయాంచకార = తెలిసికొనినదో, తదా = అప్పుడు, శ్రమాంభఃకణ భూషితాంగీం: శ్రమాంభఃకణ = చెమటబొట్టులచే, భూషిత = అలంకృత మగు, అంగీం = శరీరము గల దమయంతిని. సః = ఆ హంస, కీరవత్ = చిలుకవలె, మానుషవాక్ = మనుష్యుల మాట గల్గిన దై, అవాదీత్ = పలికినది.

సమాసములు:

నిషిద్ధాళిజనామ్:- ఆళయ ఏవ జనాః = ఆళిజనాః, నిషిద్ధాః ఆళిజనాః యయా సా = నిషిద్ధాళిజనా, తాం = నిషిద్ధాళిజనామ్.

ఛాయాద్వితీయామ్:- ఛాయా ద్వితీయా యస్యాస్సా = ఛాయాద్వితీయా, తామ్ = ఛాయాద్వితీయామ్.

శ్రమాంభఃకణభూషితాంగీమ్:- శ్రమస్య అంభః = శ్రమాంభః, శ్రమాంభసః కణాః = శ్రమాంభఃకణాః. శ్రమాంభఃకణైః భూషితం అంగం యస్యాస్సా = శ్రమాంభఃకణభూషితాంగీ, తాం = శ్రమాంభఃకణభూషితాంగీమ్.

కీరవత్:- కీర ఇవ = కీరవత్.

మానుషవాక్:- మనుష్యస్య వాగివ వాక్ యస్య సః = మానుషవాక్.

భావము :

ఆ దమయంతి రోషముచే తన సఖీజనమును నిషేధించిన దై తననీడ యొక్కటియే రెండవదిగ గల్గిన దై చెమటబొట్లతో నలంకరింపఁబడిన శరీరము

కలదై యెప్పు డుండెనో యప్పు డాహంస చిలుకవలె మనుష్యవాక్కు గల దై యా దమయంతితో(బలికెను.

శ్లో॥ అయే కియద్యావదుపైషి దూరం
వ్యర్థం పరిశ్రామ్యసి వా కిమర్థమ్।
ఉదేతి తే భీరపి కిన్ను బాలే
విలోకయన్త్యా నఘనా వనాళీః॥ ౧౩

ప వి. అయే। కియత్। యావత్। ఉపైషి। వ్యర్థం। పరిశ్రామ్యసి। వా। కిమర్థమ్। ఉదేతి। తే। భీఃl అపి। కిం। ను। బాలే। విలోకయంత్యాఃl న। ఘనాఃl వనాళీఃl

టీక॥ అయే = ఓ దమయంతీ, వ్యర్థం = నిరర్థకముగా, కియత్ = ఎంత దూరము, యావదుపైషి = పోగలవు, కిమర్థమ్ = ఎందులకు, పరిశ్రామ్యసి వా = శ్రమపడుచున్నావుl ఘనాఃl = దట్టము లైన, వనాళీఃl = వనసంక్తులను, విలోకయంత్యాఃl = చూచుచున్న, తే = నీకు, భీరపి = భయ మైనను, నో దేతి = ఉదయించుటలేదాl

సమాసములు :

వనాళీఃl- వనానామాళయఃl = వనాళయఃl, తాఃl = వనాళీఃl

భావము :

ఓ దమయంతీ! వ్యర్థముగా నీ వెంతదూరము పోగలవు. ఎందులకు వ్యర్థముగ పరిశ్రమపడుచున్నావుl ఈ దట్టము లగు నరణ్యములను చూచుచున్న నీకు భయము కలుగుటలేదాl కావున ఆగుము. అని హంస దమయంతితో(బలికెను.

శ్లో॥ వృథాఽర్పయంతీమపథే పదం త్వాం
మరుల్లలత్పల్లవ పాణికంపైఃl
ఆలీవ పశ్య ప్రతిషేధతీయం
కపోతహుంకారగిరా వనాళీఃll ౧౪

ప. వి. వృథా। అర్పయంతీమ్। అపథే। పదం। త్వాం। మరుల్లలత్పల్లవ పాణికంపై ఃI ఆలీ। ఇవ। పశ్య। ప్రతిషేధతి। ఇయం। కపోత హుంకారగిరా। వనాళిఃI

టీక॥ వృథా = వ్యర్థముగ, అపథే = అమార్గమందును, అకృత్యమందును, పదం = పాదమును, ఉద్దేశమును, ఆర్పయంతీం = ఉంచుచున్న, త్వాం = నిన్ను, మరుల్లలత్పల్లవపాణికంపైఃI మరుత్ = గాలిచే, లలత్ = కదలుచున్న, పల్లవపాణి = చిగురుటాకు లను హస్తములయొక్క, కంపైఃI = కదలికలచేతను, కపోతహుంకారగిరాI కపోత = పావురముల యొక్క, హుంకారగిరా = హుంకారధ్వనిచేతను, ఇయం = ఈ, వనాళిఃI = వనపంక్తి, ఆలీవ = చెలిక త్తెవలె, ప్రతిషేధతి = నిషేధించుచున్నది, పశ్య = చూడుము.

ఇచ్చట వనపంక్తి చెలిక త్తెతో(బోల్చబడినది. కావున నుప మాలంకారము. అది "పల్లవపాణి" యను రూపకముతో సంకీర్ణము.

సమాసములు;-

అపథే:- న పంథాఃI = అపథమ్, తస్మిన్ = అపథే,

మరుల్లలత్పల్లవపాణికంపైఃI:- మరుతా లలంతఃI = మరుల్లలంతఃI, మరుల్లలంతశ్చ తే పల్లవాశ్చ = మరుల్లలత్పల్లవాఃI, మరుల్లలత్పల్లవా ఏవ పాణిఃI = మరుల్లలత్పల్లవపాణిఃI, మరుల్లలత్పల్లవపాణేః కంపాఃI = మరుల్లలత్పల్లవపాణికంపాఃI, తైఃI = మరుల్లలత్పల్లవపాణికంపైఃI. కపోతహుంకారగిరా:-కపోతస్య హుంకారఃI = కపోతహుంకారఃI, కపోత హుంకార ఏవ గీఃI = కపోతహుంకారగీఃI, తయా = కపోత హుంకారగిరా.

వనాళిఃI:- వనానామాళిఃI = వనాళిఃI.

భావము :

"అమార్గమందు నకృత్యమందును" నడుగుపెట్టిన నిన్ను గాలికి(గదలు చున్న చిగురుటాకు లను హస్తముల కదలికలచేతను, పావురముల హుంకార

నాదములచేతను వనపంక్తి యను చెలిక త్తె చారించుచున్నది. కావున నీ విక నాగుట మంచిది." అని హంస దమయంతితో (బలికెను.

శ్లో॥ ధార్యః కథంకారమహం భవత్యా
వియద్విహారీ వసుధైకగత్యా।
అహో శిశుత్వం తవ ఖండితం న
స్మరస్య సఖ్యా వయసాఒప్యనేన॥ ౧౫

ప. వి. ధార్యః। కథంకారమ్। అహం। భవత్యా। వియద్విహారీ। వసుధైకగత్యా। అహో। శిశుత్వం। తవ। ఖండితం। న। స్మరస్య। సఖ్యా। వయసా। అపి। అనేన.

టీక॥ వసుధైకగత్యా: వసుధా = భూమియందే, ఏకగత్యా = కేవలసంచారము గల్గిన, భవత్యా = నీచే. వియద్విహారీ = గగనసంచారి యగు నేను. కథంకారం = ఎట్లు, ధార్యః = పట్ట సాధ్య మగుదును, అనేన = ఈ. స్మరస్య = మన్మథునకు, సఖ్యా = మిత్ర మైన, వయసాఒపి = వయస్సు చేతను. తవ = నీయొక్క, శిశుత్వం = చిన్నతనము, న ఖండితమ్ = తొలగింప(బడలేదు, అహో = ఆశ్చర్యము.

ఇచ్చట పట్టుటకు సాధ్యము కా దను నధార్యత్వమునకు, వసుధా గతియు వియద్విహారమును హేతువులుగ(జెప్ప(బడుటవలన పదార్థ హేతుక కావ్యలింగాలంకారము.

శైశవము ఖండింప(బడక యుండుటకును "నధార్యత్వ" విశిష్ట వాక్యార్థము హేతువు గాన నిదియు కావ్యలింగము. కాన సజాతీయాలం కార సంకరము.

సమాసములు:

ధార్యః:- ధారయితుం శక్యః = ధార్యః.
వియద్విహారీ:- విహారః అస్య అస్తీతి = విహారీ, వియతి విహారీ = వియద్విహారీ.
వసుధైకగత్యా:- ఏకస్యాం గతిః = ఏకగతిః, వసుధాయామేకగతిః యస్యాస్సా = వసుధైకగతిః, తయా = వసుధైకగత్యా.
శిశుత్వమ్:- శిశోర్భావః = శిశుత్వమ్.

భావము :

ఓ దమయంతీ! భూసంచారిణి వగు నీవెట్లు గగనసంచారి యగు నన్ను బట్టగలవు? మన్మథుని నేస్త మగు యౌవనముచేతను నీ శైశవము తొలగలేదు. ఇది మిక్కిలి యాశ్చర్యకరము.

శ్లో॥ సహస్రపత్రాసనపత్రహంస
వంశస్య పత్రాణి పతత్రిణ: స్మ:।
అస్మాదృశాం చాటురసామృతాని
స్వర్లోకలోకేతరదుర్లభాని॥ ౧౬

ప. వి. సహస్రపత్రాసనపత్రహంసవంశస్య। పత్రాణి। పతత్రిణ:। స్మ:। అస్మాదృశాం। చాటురసామృతాని। స్వర్లోకలోకేతరదుర్లభాని.

టీక॥ సహస్రపత్రాసనపత్రహంసవంశస్య: సహస్రపత్ర = కమలమే, ఆసన = ఆసనముగా గల్గిన బ్రహ్మయొక్క, పత్ర = వాహనము లైన, హంస = హంసలయొక్క, వంశస్య = కులముయొక్కయు, [వెదురు యొక్కయు] పత్రాణి = వాహనము లైన, [ఆకులైన] పతత్రిణ: = పక్షులుగ, స్మ: = ఉన్నారము, అస్మాదృశాం = మావంటివారియొక్క, చాటురసామృతాని: చాటు = సుభాషితములయందలి, రస = శృంగారాది రసము లనెడు, అమృతాని = అమృతములు, స్వర్లోకలోకేతరదుర్లభాని: స్వర్లోక = స్వర్గమునందలి, లోక = జనులకంటె, ఇతర = ఇతరు లైన వారిచే, దుర్లభాని = పొంద సాధ్యముకానివి.

సమాసములు :

సహస్రపత్రాసనపత్రహంసవంశస్య:- సహస్రపత్రం ఆసనం యస్య స: = సహస్రపత్రాసన:, సహస్రపత్రాసనస్య పత్రహంసా: = సహస్రపత్రాసనపత్రహంసా:, సహస్రపత్రాసనపత్రహంసానాం వంశ: = సహస్రపత్రాసనపత్రహంసవంశ:, తస్య = సహస్రపత్రాసనపత్రహంసవంశస్య.

అస్మాదృశామ్ - అస్మానివ పశ్యంతీతి = అస్మాదృశః, తేషామ్ = అస్మాదృశామ్.

చాటురసామృతాని:- చాటుషు రసాః = చాటురసాః, చాటుర సేషు అమృతాని = చాటురసామృతాని.

స్వర్లోకలోకేతరదుర్లభాని:- స్వ ఏవ లోకః = స్వర్లోకః. స్వర్లోకే లోకాః = స్వర్లోకలోకాః, స్వర్లోకలోకేభ్యః ఇతరే = స్వర్లోకలోకేతరే. దుఃఖేన లబ్ధుం శక్యాని దుర్లభాని. స్వర్లోకలోకేతరైః దుర్లభాని = స్వర్లోకలోకేతరదుర్లభాని.

భావము :

ఓ దమయంతీ! మేము బ్రహ్మవాహనము లగు హంసలవంశస్థులము. మా చమత్కారవచనములయందలి శృంగారాదిరసములు స్వర్లోకవాసులకంటె నితరు లగు జనులకు దుర్లభములు.

శ్లో॥ స్వర్గాపగాహేమమృణాళినీనాం
నాలామృణాలాగ్రభుజో భజామః।
అన్నానురూపాం తనురూపబుద్ధిం
కార్యం నిదానాద్ధి గుణానధీతే॥ ౧౬

ప. వి. స్వర్గాపగాహేమమృణాళినీనాం। నాలామృణాలాగ్రభుజః। భజామః। అన్నానురూపాం। తనురూపబుద్ధిం। కార్యం। నిదానాత్। హి। గుణాన్। అధీతే।

టీక॥ స్వర్గాపగాహేమమృణాళినీనాం: స్వర్గాపగా = గంగానదియందలి, హేమమృణాళినీనాం = బంగారుతమ్మితీగలయొక్క, నాలామృణాలాగ్రభుజః; నాలా = కాడలయొక్కయు, మృణాల = గడ్డలయొక్కయు, అగ్ర = కొనలను, భుజః = తినెడివార మై, అన్నానురూపాం: అన్న = ఆహారమునకు, అనురూపాం = తగిన, తనురూపబుద్ధిం: తను = శరీరము యొక్కయు, రూప = సౌందర్యముయొక్కయు, బుద్ధిం = వృద్ధిని. భజామః = పొందుచున్నారము, తథాహి = అది యెట్లనగా, కార్యం =

ఉద్భవించెడి ద్రవ్యము- నిదానాత్ = మూలకారణమునుండి, గుణాన్ = గుణములను, అధీతే = పొందుచున్నది.

ఇచ్చట "కార్యం నిదానాద్ధి గుణానధీతే" యని కార్యము కారణము వలన గుణములను బొందు నను సామాన్యవచనముచే బంగారుతమ్మి కాడలు బంగారుతమ్మిగడ్డలు మున్నగువానిని భుజించుటవలన వాని కను గుణముగ బంగారుపెక్కలు మున్నగు శరీరరూపవృద్ధి కల్గిన దను విశేషము సమర్థింపఁబడుటవలన నర్థాంతరన్యాసాలంకారము.

సమాసములు :

స్వర్గాపగాహేమమృణాళినీనామ్:- స్వర్గస్య ఆపగా = స్వర్గాపగా, హేమమయాశ్చ తాః మృణాళిన్యశ్చ = హేమమృణాళిన్యః, స్వర్గాపగాయాః హేమమృణాళిన్యః = స్వర్గాపగాహేమమృణాళిన్యః, తాసాం = స్వర్గాపగాహేమమృణాళినీనామ్.

నాలామృణాలాగ్రభుజః:- నాలాశ్చ మృణాలాని చ = నాలామృణాలాని, నాలామృణాలానామగ్రాణి = నాలామృణాలాగ్రాణి, నాలామృణాలాగ్రాణాం భుజః = నాలామృణాలాగ్రభుజః.

అన్నానురూపామ్:- అన్నస్య అనురూపా = అన్నానురూపా, తామ్ = అన్నానురూపామ్.

తనురూపబుద్ధిమ్ :- తనుశ్చ రూపం చ = తనురూపే, తనురూపయోః బుద్ధిః = తనురూపబుద్ధిః, తామ్ = తనురూపబుద్ధిమ్.

భావము :

మేము స్వర్గంగయందలి బంగరు తామర తీగెలయొక్క కాడల కొనలను, గడ్డల కొనలను తినుచు నాయాహారమునకుఁ దగిన శరీరవృద్ధిని, సౌందర్యవృద్ధిని బొందుచున్నాము. ఉద్భవించునట్టి ద్రవ్యములు తమ తమ కారణముల నుండి రూపరసాదిగుణములను బొందును, కారణ మైన బంగారుతామరతీగెల కాడలు గడ్డలు కార్య మైన మాశరీరములకు వృద్ధిని కాంతిని గల్గించినవి.

శ్లో॥ ధాతుర్నియోగాదిహ నైషధీయం
లీలాసరస్సేవితుమాగతేషు ।
హైమేషు హంసేష్వహమేక ఏవ
భ్రమామి భూలోకవిలోకనోత్కః॥ ౧౮

ప. వి ధాతుః । నియోగాత్ । ఇహ । నైషధీయం । లీలాసరః । సేవితుమ్ । ఆగతేషు । హైమేషు । హంసేషు । అహమ్ । ఏకః । ఏవ । భ్రమామి । భూలోకవిలోకనోత్కః ।

టీ॥ ధాతుః = బ్రహ్మయొక్క, నియోగాత్ = ఆజ్ఞవలన, ఇహ = ఈభూలోక మందు, నైషధీయం = నలునికి సంబంధించిన, లీలాసరః = క్రీడాసరస్సును, సేవితుం = సేవించుటకు, ఆగతేషు = వచ్చిన, హైమేషు = బంగరు వన్నె గల, హంసేషు = హంసలయందు, అహం = నేను, ఏక ఏవ = ఒక్కడనే, భూలోకవిలోకనోత్కః: భూలోక = భూలోకమును, విలోకన = చూచుటయందు. ఉత్కః = కోరికగలవాడ నై, భ్రమామి = సంచరించుచున్నాను.

సమాసములు :

నైషధీయమ్ :- నిషధానాం రాజా = నైషధః, నైషధస్య ఇదం = నైషధీయమ్, తత్ = నైషధీయమ్.

లీలాసరః :- లీలార్థం సరః = లీలాసరః, తత్ = లీలాసరః.

భూలోకవిలోకనోత్కః :- భూరితి లోకః = భూలోకః, భూలోకస్య విలోకనం = భూలోకవిలోకనం. భూలోకవిలోకనే ఉత్కః = భూలోక విలోకనోత్కః.

భావము :

బ్రహ్మనియోగము ననుసరించి భూలోకమందలి నలుని విలాససరస్సును చూచుటకై వచ్చిన బంగారపుహంసలలో నే నొక్కడను మాత్రము మిగిలి భూలోకమును దర్శింప గోరిక గల్గి సంచరించుచున్నాను.

శ్లో॥ విధేః కదాచిత్ భ్రమణీవిలాసే
భ్రమాతురేభ్యస్స్వమహత్తరేభ్యః ।
స్కంధస్య విశ్రాంతిమదాం తదాది
భ్రామ్యామి నాఽవిభ్రమవిశ్వగోఽపి॥ ౧౯

ప. వి విధేఃకదాచిత్ । భ్రమణీవిలాసే । శ్రమాతురేభ్యః । స్వమహత్తరేభ్యః। స్కంధస్య । విశ్రాంతిమ్ । అదాం । తదాది । శ్రామ్యామి । న । అవిశ్రమ విశ్వగః । అపి ।

టీక॥ కదాచిత్ = ఒకప్పుడు, విధేః = బహ్మకు, భ్రమణీవిలాసే, భ్రమణీ = లోకములను జుట్టవలయు నను, విలాసే = వినోదమందు, శ్రమాతు రేభ్యః = శ్రమచే బాధపడుచున్న, స్వమహత్తరేభ్యః: స్వ = తనకుల మందలి, మహత్తరేభ్యః = మిక్కిలి పెద్దలకొఱకు, స్కంధస్య = (వారి) భుజశిఖరమునకు, విశ్రాంతిం = విశ్రాంతిని, అదామ్ = ఇచ్చి తిని, తదాది = అదిమొదలు, అవిశ్రమవిశ్వగోఽపిः అవిశ్రమ = విశ్రాంతి లేక, విశ్వగోఽపి = ప్రపంచమువఁ తిరుగుచున్నను, న శ్రా మ్యామి = శ్రమపడుటలేదు.

సమాసములు :

భ్రమణీవిలాసే :- భ్రమణీనాం విలాసఃభ్రమణీవిలాసః, తస్మిన్ భ్రమణీవిలాసే.

శ్రమాతురేభ్యః :- శ్రమేణ ఆతురాఃశ్రమాతురాః; తేభ్యఃశ్రమా తురేభ్యః.

స్వమహత్తరేభ్యః :- అత్యంతం మహాంతఃమహత్తరాః. స్వస్మాత్ మహత్తరాఃస్వమహత్తరాః, తేభ్యఃస్వమహత్తరేభ్యః.

తదాది :- తత్ ఆదిఃయస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = తదాది.

అవిశ్రమవిశ్వగః:- న విశ్రమఃయస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = అవిశ్రమమ్, విశ్వం గచ్ఛతీతి = విశ్వగఃఅవిశ్రమం విశ్వగఃఅవిశ్రమవిశ్వగః.

భావము :

ఒకనాడు బ్రహ్మ లోకములను జుట్టుటకై యుత్సాహము నొంద నా కంఠెను పెద్దవి యగు హంస లతనిని మోయుటలో శ్రమ జెందగా నేను వావికి విశ్రాంతి నొసంగి యాబ్రహ్మను మోయుచు విశ్వరామముగఁ బ్రపంచమును జుట్టుచున్నప్పటికిని యెట్టి పరిశ్రమను బొందక యున్నాను.

శ్లో॥ బంధాయ దివ్యే న తిరశ్చి కశ్చి
త్పాశాదిరాసాదితపౌరుషస్స్యాత్ ।
ఏకం వినా మాదృశి తన్నరస్య
స్వర్భోగభాగ్యం విరలోదయస్య॥ 20

ప. వి. బంధాయ । దివ్యే । న । తిరశ్చి । కశ్చిత్ । పాశాదిః । ఆసాదితపౌరుషః। స్యాత్ । ఏకం । వినా । మాదృశి । తత్ । నరస్య । స్వర్భోగభాగ్యం । విరలోదయస్య.

టీక॥ మాదృశి = నావంటి. దివ్యే = దేవలోకసంబంధము గల, తిరశ్చి = తిర్యగ్జంతువువిషయమున, విరలోదయస్య = అరుదైన జన్మము గల. నరస్య = మనుష్యునకు, (విరలోదయస్య: విర = రేఫము దొలగుట గల్గి, లోదయస్య = లకార మేర్పడుట గల్గిన నలునకు.) ఏకం = ఒక్కటి యైన, తత్ = ఆప్రసిద్ధ మగు, స్వర్భోగభాగ్యమ్: స్వర్భోగ = స్వర్గసుఖము నొసంగెడి, భాగ్యం = అదృష్టమును, వినా = విడచి, కశ్చిత్ = ఒక, పాశాదిః = బంధనసాధనము, బంధాయ = బంధించుటకు,ఆసాదిత పౌరుషః. ఆసాదిత = పొందింపబడిన. పౌరుషః = పౌరుషము గలదిగ. న స్యాత్ = కానేరదు.

సమాసములు :

దివ్యే :- దివి భవః = దివ్యః, తస్మిన్ = దివ్యే.
పాశాదిః :- పాశః ఆదిర్యస్య సః = పాశాదిః.
ఆసాదితపౌరుషః :- పురుషస్య కర్మ = పౌరుషమ్, ఆసాదితం పౌరుషం యస్య సః = ఆసాదితపౌరుషః.
స్వర్భోగభాగ్యమ్ :- స్వః భోగః = స్వర్భోగః, స్వర్భోగస్య భాగ్యమ్ = స్వర్భోగభాగ్యమ్,
విరలోదయస్య :- విరలః ఉదయః యస్య సః = విరలోదయః, తస్య = విరలోదయస్యః విగతః రః యస్మిన్ సః విరః, అస్య ఉదయః యస్మిన్ సః = లోదయః, విరశ్చాసౌ లోదయశ్చ = విలోదయః, తస్య = విరలోదయస్య.

భావము :

అరుదైన జన్మము గల నరునియొక్క అనగా విరలజన్మము గల నరునియొక్క (నరశబ్దమున రేఫము తొలగి అకార మేర్పడిన నలశబ్దవాచ్యుని యొక్క) స్వర్గసుఖము నొసంగెడి యదృష్టమును మించి తక్కిన బంధనసాధ నము లగు పొలాదులు దివ్యజంతు వగు నన్ను బంధించుటకు శక్తిమంతములు కావు.అనగా నన్ను బంధించుటకు స్వర్గసుఖాదృష్టము గల్గిన రేఫస్థానమున అకార మేర్పడిన నామము గల నరునకు (నలునకు) మాత్రమే శక్తి యుండును గాని తదితరుల కట్టిశక్తి యుండ దని శబ్దధర్మముచే విరలోచయశబ్దమువలన హంస దమయంతికి నలనామమును సూచించుచున్నది. మావంటి దివ్యపక్షులతో సంబం ధము స్వర్గసుఖసాధన మగు నదృష్టముచే గల్గును. కాని మఱియొకవిధముగ గలుగదు, మఱియు మావంటి దివ్యజన్మములతోటి సంబంధమే స్వర్గము. కాని దీనిని మించిన మఱొక స్వర్గ మేల యున్నది. నలుడు నన్ను బంధించుట మున్నగు వానిచే నట్టి యదృష్టము గలవాడు.

శ్లో॥ ఇష్టేన పూర్తేన నలస్య వశ్యా
స్స్వర్లోగమత్రాఽపి సృజన్త్యమర్త్యాః ।
మహీరుహా దోహదసేకశక్తే
రాకాలికం కోరకముద్గిరంతి॥ 19

వ. వి. ఇష్టేన । పూర్తేన । నలస్య । వశ్యాః । స్వర్లోగమ్ । అత్ర । అపి । సృజంతి । అమర్త్యాః । మహీరుహాః । దోహదసేకశక్తేః । ఆకాలికం । కోరకమ్ । ఉద్గిరంతి ।

టీక॥ ఇష్టేన = యాగముచేతను, పూర్తేన = తటాకాది నిర్మాణాదికముచేతను, వశ్యాః = లోబడినటువంటి, అమర్త్యాః = దేవతలు, నలస్య = నలునికి, అత్రాపి = ఈ భూలోకమందును, స్వర్లోగం = స్వర్గసుఖమును, సృజంతి = కల్పించుచున్నారు, మహీరుహాః = వృక్షములు, దోహదసేక శక్తేః; దోహద = అకాలమున పుష్పింపజేయు ద్రవ్యముయొక్కయు, సేక = జలసేచనముయొక్కయు, శక్తేః = సామర్థ్యమువలన, ఆకాలికం = అకాలమందలి, కోరకం = మొగ్గను, ఉద్గిరంతి = వెల్లగ్రక్కుచున్నవి.

దేవతలు భూలోకమునందు నలునకు స్వర్గసుఖమును గల్పించుట యను నుపమేయవాక్యార్థము. దోహదసేకశక్తివలన వృక్షము లకాలమున మొగ్గలు దొడుగు నను నుపమానవాక్యార్థముతో బింబప్రతిబింబభావము నొందినందువలన దృష్టాంతాలంకారము.

సమాసములు :-

వశ్యాః:- వశే భవాః = వశ్యాః.

స్వర్భోగమ్:- స్వః భోగః = స్వర్భోగః, తం స్వర్భోగమ్.

దోహదసేకశక్తేః:- దోహదశ్చ సేకశ్చ = దోహదసేకౌ, దోహదసేయోః శక్తిః = దోహదసేకశక్తిః, తస్యాః = దోహదసేకశక్తేః.

ఆకాలికమ్:- సమాస కాలౌ ఆద్యంతౌ అస్యేతి = ఆకాలికః. తమ్ = ఆకాలికమ్.

భావము :

నలుడు యాగములను సల్పుటచేతను, తటాకాదులను నిర్మించుటచేతను దేవత లతనికి వశ్యు లైయున్నారు. కావున భూలోకమందును నతనికి దేవతలు స్వర్గసౌఖ్యము నొసంగగలరు. అడెట్లనగా- వృక్షములు దోహదద్రవ్యముల చేతను నీరుపోయుటచేతను నకాలమందు మొగ్గలు వేయుచున్నవి గదా. కావున యాగాదిధర్మకార్యములప్రభావమువలన స్వర్గలోకమునందు బొందదగిన సౌఖ్యములను దేవతలు భూలోకమునందే నలునకు గల్పింపగలరు. అందులో నబ్బురము లేదు.

శ్లో॥ సువర్ణశైలాదవతీర్య తూర్ణం
స్వర్వాహినీవారికణావకీర్ణైః।
తం వీజయామః స్మరకేళికాలే
పక్షైర్నృపం చామరబద్ధసఖ్యైః॥ ౨౨

వ. వి. సువర్ణశైలాత్। అవతీర్య। తూర్ణం। స్వర్వాహినీవారికణావకీర్ణైః।
తం। వీజయామః। స్మరకేళికాలే। పక్షైః। నృపం। చామరబద్ధసఖ్యైః।

టీక॥ సువర్ణశైలాత్ = బంగారుకొండనుండి, తూర్ణం = శీఘ్రముగ. అవతీర్య = దిగి. స్వర్వాహినీవారికణావకీర్ణైః; స్వర్వాహినీ = ఆకాశగంగ యొక్క. వారికణ = నీటితుంపరలచే, అవకీర్ణైః = వ్యాప్తము లయిన. చామరబద్ధసఖ్యైః; చామర = విండామరలతో, బద్ధ = కట్టబడిన. సఖ్యైః = సామ్యము గల్గిన. పక్షైః = తొక్కలచే, స్మరకేళికాలే = సురతకాలమందు, తం = ఆ నదుని, వీజయామః = వీచుచున్నారము.

సమాసములు :

సువర్ణశైలాత్:- సువర్ణమయశ్చాసౌ శైలశ్చ = సువర్ణశైలః. తస్మాత్ = సువర్ణశైలాత్.

స్వర్వాహినీవారికణావకీర్ణైః:- స్వఃవాహినీ = స్వర్వాహినీ, స్వర్వాహిన్యాః వారికణాః = స్వర్వాహినీవారికణాః. స్వర్వాహినీవారికణైరవకీర్ణాః = స్వర్వాహినీవారికణావకీర్ణాః, తైః = స్వర్వాహినీవారికణావకీర్ణైః.

స్మరకేళికాలే:- స్మరస్య కేళిః = స్మరకేళిః, స్మరకేళేః కాలః = స్మరకేళికాలః. తస్మిన్ = స్మరకేళికాలే.

చామరబద్ధసఖ్యైః:- చామరేషు బద్ధం = చామరబద్ధం, చామరబద్ధం సఖ్యం యేషాం తే = చామబద్ధసఖ్యాః, తైః = చామరబద్ధసఖ్యైః.

భావము :

మేము మేరుపర్వతమునుండి దిగి యాకాశగంగయందు గ్రుంకులిడి యందలి నీటితుంపరలచే దడిసి చామరములతో సమానము లగు మూతొక్కలచే సురతకాలమం దానలునికి వీచెదము.

శ్లో॥ క్రియేత చేత్ సాధువిభక్తిచింతా
వ్యక్తిస్తదా సా ప్రథమాభిధేయా।
యా స్యోజసాం సాధయితుం విలాసై
స్తావత్క్షమానామపదం బహు స్యాత్॥ ౨౩

ప. ఎ. క్రియేత । చేత్ । సాధువిభక్తిచింతా । వ్యక్తిః । తదా । సా । ప్రథమాభిధేయా । యా । స్యోజసాం । సాధయితుం । విలాసైః । తావత్ । క్షమా । ఘనాపదం । బహు । స్యాత్.

టీక॥ సాధువిభక్తిచింతా: సాధు = సజ్జనులయొక్క, విభక్తి = విభాగమును గూర్చిన, చింతా = ఆలోచన. క్రియేత చేత్ = చేయఁబడినచో, సా = నఱఁ దను పేరుగల, వ్యక్తిః = వ్యక్తి. ప్రథమాభిధేయా: ప్రథమ = తొలిత. అభిధేయా = చెప్పఁదగినది, యా = ఏవ్యక్తి, స్వౌజసాం: స్వ = తనవి యైన, ఓజసాం = పరాక్రమములయొక్క, విలాసైః = వ్యాప్తులచే. తావత్ = అంతటి, బహు = ఎక్కు వైన, అనామపదమ్: అనామ = లొంగనటువంటి శత్రువులయొక్క, పదం = రాష్ట్రమును. సాధయితుం = స్వాధీనపఱచుకొనుటకు, క్షమా = శక్తి గలదిగ, స్యాత్ = కాఁగలదు; సాధు = చక్కగా. విభక్తిచింతా = సప్తవిభక్తుల చింత. క్రియేత చేత్ = చేయఁబడినయెడల, సా = ఆ. ప్రథమా = మొదటి దైన, వ్యక్తిః = విభక్తి. అభిధేయా = విచారింపదగినది, యా = ఏప్రథమావిభక్తి, స్వౌజసాం: సు ఔ జస్ అను ప్రత్యయములయొక్క, విలాసైః = విస్తారములచే, తావత్ = అంతటి, బహు = అనేక మగు, నామపదం = సుబంతపదమును, సాధయితుం = ఉద్భవింపఁజేయుటకు. క్షమా = శక్తము కాఁగలదు.

ఇచ్చట అభిధావృత్తి ప్రకృతనలవృత్తాంతమాత్రనియంత్రిత మయినందువలనను, అన్వయానుపపత్తి లేనందువలన లక్షణావృత్తి సంభవింపనందువలనను నప్రకృతవిభక్త్యర్థప్రతీతి ధ్వని యగుచున్నది.

సమాసములు:

సాధువిభక్తిచింతా:- సాధూనాం విభక్తిః = సాధువిభక్తిః, సాధువిభక్తేః చింతా = సాధువిభక్తిచింతా.

ప్రథమాభిధేయా:- అభిధాతుం యోగ్యా = అభిధేయా ప్రథమమభిధేయా = ప్రథమాభిధేయా.

స్వౌజసామ్:- స్వస్య ఓజాంసి = స్వౌజాంసి, తేషాం = స్వౌజసామ్.

అనామపదమ్:- నాస్తి నామో యేషాం తే = అనామాః, అనామానాం పదమ్ = అనామపదమ్, తత్ = అనామపదమ్.

విభక్తిచింతా:- విభక్తీనాం చింతా = విభక్తిచింతా.

స్వాజసామ్:- సుశ్చ ఔశ్చ జస్ చ = స్వా జ స ఃు, తే షా మ్ = స్వాజసామ్.

నామపదమ్:- నామ ఇతి పదమ్ = నామపదమ్, తత్ = నామపదమ్.

భావము :

సజ్జనుల విభాగము నాలోచించు నపు డానలుఁ డను వ్యక్తి మొదటఁ జెప్పఁదగినవాడు. ఏల యనగా; అతడు తన పరాక్రమములను వ్యాపింపఁజేసి తనకు లోఁబడకయున్న శత్రురాష్ట్రముల సాధింప సమర్థుడుగ నుండెను. విభక్తులను గూర్చి యాలోచించినపుడు ప్రథమావిభక్తి విచారింపఁదగిన దై యుండును. ఏల యనగా నావిభక్తి సుఔజస్ ప్రత్యయముల విస్తరణముచే సుబంతపదములను సాధింప సమర్థమై యుండునది.

శ్లో॥ రాజా స యజ్వా విబుధవ్రజత్రా
కృత్వాఽధ్వరాజ్యోపమయైవ రాజ్యమ్ ।
భుంక్తే శ్రితశ్రోత్రియసాత్కృతశ్రీఃు
పూర్వం త్వహో శేషమశేషమన్త్యమ్॥ ౨౪

ప. వి. రాజా । సఃు । యజ్వా । విబుధవ్రజత్రా । కృత్వా । అధ్వరాజ్యోపమయా । ఏవ । రాజ్యం । భుంక్తే । శ్రితశ్రోత్రియసాత్కృతశ్రీఃు । పూర్వం । తు । అహో । శేషమ్ । అశేషమ్ । అన్త్యమ్ ।

టీక॥ యజ్వా = శాస్త్రప్రకారము యాగము ననుష్ఠించినవాఁడును, శ్రితశ్రోత్రియసాత్కృతశ్రీఃు: శ్రిత = ఆశ్రయించిన, శ్రోత్రియ = వైదికులకు, అనగా వేదాధ్యయనముఁ గావించినవారికి, సాత్కృత = స్వాధీనము గావింపఁబడిన, శ్రీఃు = సంపదలు గలవాఁడును, రాజా = రంజకుఁడు నగు, సఃు = ఆ నలుఁడు, అధ్వరాజ్యోపమయైవ: అధ్వర = యాగము లయందలి, అజ్య = నేతితోటి, ఉపమయైవ = పోలికతోడనే, రాజ్యం = రాజ్యమును, విబుధవ్రజత్రా: విబుధ = దేవతలయొక్కయు, పండితుల యొక్కయు, వ్రజత్రా = సంఘమునకు స్వాధీనము, కృత్వా = కావించి, పూర్వం = మొదటఁ జెప్పఁబడిన యాగమందలి నేతిని, శేషం = హుతశేషమును, అనగా హోమముఁ జేయగా మిగిలిన దానిని,

భుంక్తే = భుజించుచున్నాడు, అంత్యం = వెనుక జెప్పబడిన రాజ్యమును. అశేషం = అఖండముగ. భుంక్తే = భుజించుచున్నాడు. పాలించుచున్నాడు) అహో = ఆశ్చర్యము.

ఇచ్చట "పూర్వం త్వహో శేషమశేషమ్ త్వన్త్యమ్" అని పూర్వభాగమును శేష మనియు నంత్యభాగమును శేషము కాదనియు చెప్పుట వలన విరోధస్ఫూర్తి యున్నది. కాన విరోధాభాసాలంకారము - శేష మనగా ఆజ్యశేష మనియు అశేష మనగా నఖండ మనియు నర్థము జెప్పుటవలన విరోధపరిహారము.

సమాసములు :

రాజా :– రంజయతీతి = రాజా.

యజ్వా :– యజతీతి = యజ్వా.

విబుధవ్రజత్రా :– విబుధానాం వ్రజః = విబుధవ్రజః, విబుధవ్రజస్య అధీనం = విబుధవ్రజత్రా.

అధ్వరాజ్యోపమయా :– అధ్వరే ఆజ్యం = అధ్వరాజ్యం, అధ్వరాజ్యేన ఉపమా = అధ్వరాజ్యోపమా, తయా = అధ్వరాజ్యోపమయా.

శ్రోత్రియసాత్కృతశ్రీః :– శ్రోత్రాశ్చ తే శ్రోత్రియాశ్చ = శ్రోత్రియాః, శ్రోత్రియానామధీనాకృతా = శ్రోత్రియసాత్కృతా, శ్రోత్రియసాత్కృతా శ్రీః యేన సః = శ్రోత్రియసాత్కృతశ్రీః.

భావము :–

ఆనలమహారాజు తన్నాశ్రయించిన వేదాధ్యేతలకు తనసంపదలను స్వాధీనము గావించెను. తర్వాత యాగమందలి యాజ్యమును బోలె రాజ్యమును దేవతలకును విద్వాంసులకును స్వాధీనము గావించెను. అందు దొలుత జెప్పబడిన యాజ్యములో శేషమును తర్వాత జెప్పబడిన రాజ్యమునందు నశేషమును భుజించుచున్నాడు. అనగా నాజ్యమునందు హోమము జేయగా మిగిలిన యాజ్యమున, రాజ్యమునందు నఖండరాజ్యము ననుభవించుచున్నాడని యాశయము. కాన పూర్వపు టాజ్యములోని మిగిలిన భాగమునకు శేషత్వము కడపటి జెప్పబడిన రాజ్యమున కశేషత్వము నవిరుద్ధము.

శ్లో॥ దారిద్ర్యదారిద్రవిణౌఘవర్షై
రమోఘమేఘవ్రతమర్థిసార్థే।
సంతుష్టమిష్టాని తమిష్టదేవం
నాథంతి కే నామ న లోకనాథమ్॥ ౩౫

ప. వి. దారిద్ర్యదారిద్రవిణౌఘవర్షైః। అమోఘమేఘవ్రతమ్। అర్థిసార్థే। సంతుష్టమ్। ఇష్టాని। తమ్। ఇష్టదేవం। నాథంతి। కే। నామ। న। లోకనాథమ్।

టీక॥ దారిద్ర్యదారిద్రవిణౌఘవర్షైః; దారిద్ర్య = పేదరికమును, దారి = ఖండించుటకై, ద్రవిణౌఘ = ధనరాశియొక్క, వర్షైః = వర్షమువంటి. అర్థిసార్థే = యాచకసంఘవిషయమున. అమోఘమేఘవ్రతమ్, అమోఘ = వ్యర్థము కాని. మేఘవ్రతం = మేఘముయొక్క వ్రతమును, అనగా ధనరాశిని వర్షించుట యను వ్రతమును ధరించిన, సంతుష్టం = దానములచే హర్షము జెందిన, ఇష్టదేవం = యజ్ఞములచే నారాధింప బడిన దేవతలు గల, తం = ఆ, లోకనాథం = లోకరక్షకు డగు నలువని, కే నామ = ఎవ్వరు. ఇష్టాని = ఇష్టములను. న నాథంతి = యాచించుట లేదు.

సమాసములు :-

దారిద్ర్యదారిద్రవిణౌఘవర్షైః :- దరిద్రస్య భావః = దారిద్ర్యం, దారిద్ర్యం దారయతీతి = దారిద్ర్యదారీ, ద్రవిణానామోఘః = ద్రవిణౌఘః. దారిద్ర్యదారీ చాసౌ ద్రవిణౌఘశ్చ = దారిద్ర్యదారిద్రవిణౌఘః, దారిద్ర్యదారిద్రవిణౌఘస్య వర్షాణి = దారిద్ర్యదారిద్రవిణౌఘవర్షాణి, తైః = దారిద్ర్యదారిద్రవిణౌఘవర్షైః.

అమోఘమేఘవ్రతమ్ :- న మోఘం = అమోఘం. మేఘస్య వ్రతమ్ = మేఘవ్రతమ్, అమోఘం మేఘవ్రతం యస్య సః = అమోఘమేఘవ్రతః. తమ్ = అమోఘమేఘవ్రతమ్.

అర్థిసార్థే :- అర్థినాం సార్థః = అర్థిసార్థః. తస్మిన్ = అర్థిసార్థే.

ఇష్టదేవమ్ :– ఇష్టాః దేవాః యేన సః = ఇష్టదేవః, తమ్ = ఇష్ట దేవమ్.

లోకనాథమ్ :– లోకస్య నాథః = లోకనాథః, తమ్ = లోకనాథమ్.

• భావము :

దారిద్ర్యమును నిర్మూలించెడి ధనరాసులను వర్షించుటచే యాచకసంఘ విషయమునం దమోఘ మగు మేఘవ్రతమును బూనినవాఁడును, యజ్ఞములచే దేవతల నారాధించినవాఁడును, దానములచే హర్షించినవాఁడును నగు నాలోకరక్షకుఁడగు నలుని ప్రపంచమం దెవ్వరు దేనిని యాచింపరు. అందఱును తమకు కావలసిన విషయములకై యతనిని యాచించువారే యని యాశయము.

శ్లో॥ అస్మత్కిల శ్రోత్రసుధాం విధాయ
రంభా చిరం భామతులాం నలస్య ।
తత్రానురక్తా తమనాప్య భేజే
తన్నామగంధాన్నలకూబరం సా॥ ౨౬

ప. వి. అస్మత్ । కిల । శ్రోత్రసుధాం । విధాయ । రంభా । చిరం । భాం । అతులాం । నలస్య । తత్ర । అనురక్తా । తం । ఆనాప్య । భేజే । తన్నామగంధాత్ । నలకూబరం । సా ।

టీక॥ సా = ఆప్రసిద్ధురా లైన, రంభా = రంభ, నలస్య = నలునియొక్క, అతులాం = సాటిలేని, భాం = సౌందర్యమును, అస్మత్ = నావలన, శ్రోత్రసుధాం = కర్ణామృతముగ, విధాయ = చేసికొని, తత్ర = ఆనలుని యందు, అనురక్తా = అనురాగముకల్గిన దై, తం = ఆనలుని, ఆనాప్య పొందలేక, తన్నామగంధాత్: తన్నామ = అతని నామమందలి, గంధాత్ = "నల" యను స్పర్శముండుటవలన, నలకూబరం = కుబేరునికుమారుఁ డైన నలకూబరుని, భేజే కిల = పొందెనుగదా.

సమాసములు :

శ్రోత్రసుధామ్ :– శ్రోత్రయోః సుధా = శ్రోత్రసుధా, తాం = శ్రోత్ర సుధామ్.

అతులామ్ :– అవిద్యమానా తులా యస్యాస్సా = ఆతులా, తామ్ = అతులామ్.

తన్నామగంధాత్ :– తస్య నామ = తన్నామ, తన్నామ్నః గంధః = తన్నామగంధః, తస్మాత్ = తన్నామగంధాత్.

భావము :

ఆప్రసిద్ధసౌందర్యనిధి యగు రంభ నలునియొక్క సాటిలేని సౌందర్యమును నావలన విని యానలునియం దనురక్తురా లై యాతనిని బొందజాలక యాతనినామములోని "నల"శబ్దిస్పర్శ యుండుటవలన కుబేరుని కుమారుడగు నలకూబరుని వరించినది. కావున నలునిసౌందర్యము రంభాదులకును నుపభోగ్యము కాలేదు.

శ్లో॥ స్వర్లోకమస్మాభిరితః ప్రయాతైః
కేళీషు తద్గానగుణాన్నిపీయ ।
హాహేతి గాయన్ యదశోచి తేన
నామ్నైవ హాహా హరిగాయనోఽభూత్॥ ౨౭

ప వి. స్వర్లోకమ్ । అస్మాభిః । ఇతః । ప్రయాతైః । కేళీషు । తద్గానగుణాన్ । నిపీయ । హా । హా । ఇతి । గాయన్ । యత్ । అశోచి । తేన । నామ్నా । ఏవ । హాహా । హరిగాయనః । అభూత్ ।

టీక॥ కేళీషు = వినోదక్రీడలయందు, తద్గానగుణాన్ : తత్ = ఆనలునియొక్క, గానగుణాన్ = గానమందలి గుణములను, నిపీయ = అనుభవించి, ఇతః = ఇక్కడనుండి, స్వర్లోకం = స్వర్గలోకమును గూర్చి, ప్రయాతైః = పోగా, అస్మాభిః = మాచే, హరిగాయనః = ఇంద్రునియొద్ద గాయకుడగు గంధర్వుడు, గాయన్ = పాడుచు, యత్ = ఎందువలన, హాహా ఇతి = హాహా యని, అశోచి = దుఃఖింపబడెనో, తేనైవ = అకారణముచేతనే, నామ్నా = పేరుచే, హాహా = హాహా యని, అభూత్ = అయెను.

ఇచ్చట నింద్రగాయకుడగు గంధర్వుని గూర్చి దుఃఖనిమిత్తసంబంధము లేకపోయినను దుఃఖనిమిత్తసంబంధము చెప్పుటవలన

నతిశయో క్త్యలంకారము. ఆయలంకారమువలన నలుని గానవిద్య గంధర్వులను గూడ నతిశయించిన దను వస్తువు వ్యంగ్య మగును గాన నలంకారమునే వస్తుధ్వని.

- సమాసములు :

స్వర్లోకమ్ :– స్వః ఇతి లోకః = స్వర్లోకః, తమ్ = స్వర్లోకమ్.
తద్గానగుణాన్ :– తస్య గానం = తద్గానం. తద్గానే గుణాః = తద్గాన గుణాః. తాన్ = తద్గానగుణాన్.
హరిగాయనః :– హరేః గాయనః = హరిగాయనః.

భావము :

వినోదసభలయందు నలుని గానమందలి స్వారస్యము ననుభవించి భూలోకమునుండి స్వర్గలోకమునకు బోయిన మేము దేవేంద్రుని సభ యందు గానముచేయు గంధర్వునిఁ జూచి (హాహా) యని యస్వారస్యమును వెళ్ళఁబెట్టుచు దుఃఖించితిమి. కాన నాటినుండి యింద్రగాయకుఁడగు గంధర్వుఁడు "హాహా" యను నామము నొందెను అనగా నలునిగానము వినిన మాకు స్వర్గములోనున్ని దేవేంద్రుని సభయందలి ప్రధానగాయకుఁడగు గంధర్వుని గానముపై రోత బుట్టినది అందువలన నతఁడు గానమఁ చేయునపుడు హాహాధ్వనులచే మానసు గును వెల్లడిఁజేయగా నదియే వానికి నాటినుండి పేరైన దని యాశయము.

శ్లో॥ శృణ్వన్ సదార స్తదుదారభావం
హృష్యన్ముహుర్లోమ పులోమజాయాః॥
పుణ్యేన నాఽఽలోకత నాకపాలః
ప్రమోదబాష్పావృతనేత్రమాలః॥ 3ర

ప. వి. శృణ్వన్ । సదారః । తదుదారభావం । హృష్యత్ । ముహుః । లోమ । పులోమజాయాః । పుణ్యేన । న । ఆలోకత । నాకపాలః । ప్రమోద బాష్పావృతనేత్రమాలః।

టీ ॥ నాకపాలః = ఇంద్రుఁడు. సదారః = భార్యతోఁ గూడినవాఁడై, తస్య = ఆ నలునియొక్క. ఉదారభావం = ఔదార్యమును, శృణ్వన్ = వినుచు. (కావునచే) ప్రమోదబాష్పావృతనేత్రమాలః ప్రమోదబాష్ప = ఆనంద

బాష్పములతో, ఆవృత = కప్పఁబడిన, నేత్రమూలః = నయనపంక్తి గల వాడై. పులోమజాయాః = శచీదేవియొక్క. ముహుః = పలుమాఱు. హృష్యత్ = నలునిపై ననురాగమువలన పికొఁదొడుచుకొనిన, లోమ = రోమాంచమును-అనగా గగుర్పాటును. పుణ్యేన = ఆమెయొక్క భాగ్యముచే, నాఒలోకత = చూడలేదు.

సమాసములు:

సదారః:- దారైస్సహ వర్తత ఇతి = సదారః.

తదుదారభావమ్:- ఉదారస్య భావః = ఉదారభావః, తస్య ఉదారభావః = తదుదారభావః, తం = తదుదారభావమ్.

ప్రమోదబాష్పావృతనేత్రమూలః:- ప్రమోదస్య బాష్పాః = ప్రమోద బాష్పాః. నేత్రాణాం మూలా = నేత్రమూలా. ప్రమోదబాష్పావృతా నేత్ర మూలా యస్య సః = ప్రమోదబాష్పావృతనేత్రమూలః.

భావము:

దేవేంద్రుఁడు తనభార్య యగు శచీదేవితోడఁ గూర్చొని నలుని త్యాగ శీలమును వినుచు నానందబాష్పములచే నావరింపఁబడిన నేత్రపంక్తుఁ గలవాఁడై యుండెను. ఈవిధముగ నతఁడు కనులు కప్పఁబడినవాడుగ నుండుట శచీదేవి యొక్క యదృష్టముగ నిందు భావింపఁబడినది. ఏల యనగా నలుని త్యాగశీలా దులను వినుటచే శచీదేవిశరీరమునందు పులకము లేర్పడినవి. ఆ పులకములమ దేవేంద్రుఁడు చూచినచో నామెకు నలునియం దనురాగ మేర్పడినదా యని సంశయము కలిగెడిది. కాని యానందబాష్పములచే దేవేంద్రుని కన్నులు కప్పఁ బడుటవలన నతనికి జూచుట కవకాశము లేకపోవుటవలన సంశయింపఁబడు ప్రమాదము శచీదేవికిఁ దప్పిపోయినది. అది యామెయదృష్టము.

శ్లో॥ సాఒపీశ్వరే శృణ్వతి తద్గుణౌఘాన్
ప్రసహ్య చేతోహరతోఒర్థశబ్దాన్।
అభూదపర్ణాంగుశిరుద్ధకర్ణా
కదా న కండూయనకైతవేన॥ 37

ష. వి సా । అపి । ఈశ్వరే । శృణ్వతి । తద్గుణౌఘాన్ । ప్రసహ్య । చేతో హరతః । అర్ధశంభుః । అభూత్ । అపర్ణా । అంగుళిరుద్ధకర్ణా । కదా । న । కండూయనకైతవేన ।

టీ॥ ఈశ్వరే = శివుడు, ప్రసహ్య = బలవంతముగ, చేతోహరతః; చేతః = మనస్సును. హరతః = హరించుచున్న, తద్గుణౌఘాన్ = ఆ నలుని యొక్కగుణసమూహములను, శృణ్వతీ సతి = వినుచుండగా, సా = ఆ ప్రసిద్ధ మైన, అర్ధశంభుః = శివుని యర్ధాంగి యగు, అపర్ణాఽపి = పార్వతియు, కదా = ఎప్పుడు. కండూయనకైతవేన: కండూయన = గోకుకొనుట యను, కైతవేన = మిషచే, అంగులిరుద్ధకర్ణా: అంగుళి = వ్రేళ్ళతో, రుద్ధ = మూయబడిన, కర్ణా = చెవిగలదిగ, నాఽభూత్ = కాలేదు?

సమాసములు :

తద్గుణౌఘాన్:- తస్య గుణాః = తద్గుణాః, తద్గుణానామోఘాః = తద్గుణౌఘాః, తాన్ = తద్గుణౌఘాన్.

చేతోహరతః:- చేతః హరన్తీతి = చేతోహరంతః. తాన్ = చేతోహరతః.

అర్ధశంభుః:- అర్ధం శంభోః = అర్ధశంభుః.

అంగులిరుద్ధకర్ణా:- అంగులిభిః రుద్ధః = అంగులిరుద్ధః, అంగులిరుద్ధః కర్ణః యస్యాస్యా = అంగులిరుద్ధకర్ణా.

కండూయనకైతవేన:- కండూయనమేవ కైతవమ్ = కండూయనకైతవమ్, తేన = కండూయనకైతవేన.

భావము :

శివుడు బలవంతముగ మనస్సును హరించు నలునిగుణములను వినుచుండగా నా ప్రసిద్ధురాలగు అర్ధశంభు వైన పార్వతి యా నలునిగుణములు తన చిత్తము నపహరించి తనయందు విశ్వాసమును గల్గించు ననుభయముతో నాగుణములు తనచెవిలో పడకుండుటకై యేనాడు చెవిని గోకుకొనుట యను నెపముతో మూసికొనలేదు; తప్పక చెవిని మూసికొనినది, లేచిచో నామెకుఁ జిత్తచలనమేర్పడెడిది.

శ్లో॥ అలం సజన్ ధర్మవిధౌ విధాతా
రుణద్ధి మౌనస్య మిషేణ వాణీమ్।
తత్కంఠమాలింగ్య రసస్య తృప్తాం
న వేద తాం వేదజడస్స వక్రామ్॥ ౩౦

ప. వి. అలం। సజన్। ధర్మవిధౌ। విధాతా। రుణద్ధి। మౌనస్య। మిషేణ। వాణీమ్। తత్కంఠమ్। ఆలింగ్య। రసస్య। తృప్తాం। న। వేద। తాం। వేదజడః। సః। వక్రామ్।

టీక॥ విధాతా = బ్రహ్మ. అలం = మిక్కిలి, ధర్మవిధౌ = ధర్మాచరణమందు. సజన్ = ఆసక్తుడగుచు, వాణీం = తనపత్ని యగు సరస్వతిని, వర్ణస్వరూపిణిని, మౌనస్య = వాఙ్నియమన మను వ్రతముయొక్క, మిషేణ = నెపముచే, రుణద్ధి = వారించుచున్నాడు. కింతు = కాని, వేదజడః = వేదాభ్యాసముచే జడత్వము నొందిన. (ఛాందసు డైన) సః = ఆ బ్రహ్మ, తత్కంఠమ్ = ఆతనికంఠమును, ఆలింగ్య = కౌగలించుకొని, (తత్కంఠమ్ = ఆతనిముఖమును. ఆలింగ్య = ఆశ్రయించి) రసస్య = ఆతనియందలి యనురాగమునకు-(శృంగారాదినవరసములకు) తృప్తాం = సంతోషించిన, (పోషణముఁ బొందిన) వక్రాం = ప్రతికూలముగ సంచరించుదానిని, (వక్రోక్త్యలంకారముతో యుక్తమైనదానిని,) న వేద = తెలిసికొనలేదు.

ఇచ్చట ప్రకృతసరస్వతీదేవివృత్తాంతముచే నప్రకృత మగు వర్ణాత్మక వాణీవృత్తాంతము ప్రతీయమానము గాన ధ్వని.

సమాసములు :

ధర్మవిధౌ:- ధర్మస్య విధిః = ధర్మవిధిః, తస్మిన్ = ధర్మవిధౌ.
తత్కంఠమ్:- తస్య కంఠః = తత్కంఠః, తం = తత్కంఠమ్.
వేదజడః:- వేదేన జడః = వేదజడః.

భావము :

బ్రహ్మ ధర్మాచరణమం దాసక్తి గలవాడై తన ధర్మపత్ని యగు సరస్వతీదేవిని (వాక్కును) మౌన మనెడి నెపముతో నలకథలను వినసీయక

యడ్డగించుచున్నాడు. కాని వేసజడు(డైన యా బ్రహ్మ నలునికంతమును గౌగలించుకొని (నలుని ముఖము నాక్రయించి) యనురాగముచే తృప్తి(జెంది నదియు (శృంగారాదిరసవర్గముచే(బోషణము నొందినదియు) నై, ప్రతికూల వర్తనము గల యా సరస్వతిని (వక్రోక్త్యలంకారనిర్భర మగు వాక్కును)తెలిసి కొనలేకపోయెను. ఆ నలుఁడు శృంగారాదిరసభరిత మగు సాహిత్యమునందు సమర్థు(డని యాశయము.

శ్లో॥ శ్రియ స్తదాలింగనభూర్న భూతా
వ్రతక్షతిః కా౽పి పతివ్రతాయాః ।
సమ స్తభూతాత్మతయా న భూతం
తదృర్తురీర్ష్యాకలుషాణునా౽పి॥ ౩౧

ప. వి. శ్రియః । తదాలింగనభూః । న । భూతా । వ్రతక్షతిః । కా । అపి । పతివ్రతాయాః । సమస్తభూతాత్మతయా । న । భూతం । తదృర్తుః । ఈర్ష్యాకలుషాణునా । అపి ।

టీక॥ పతివ్రతాయాః = పతివ్రత యైన, శ్రియః = లక్ష్మికి. తదృర్తుః = ఆమె భర్త యగు విష్ణువునకు. సమస్తభూతాత్మతయాః సమస్తభూత = సర్వ ప్రాణులకును, ఆత్మతయా = ఆత్మగా నుండుటచే. తదాలింగనభూః: తత్ = ఆనలుని. ఆలింగన = కౌగరించుటచే. భూః = ఏర్పడిన, కా౽పి = ఎవ్విధ మైనదియు, వ్రతక్షతిః = వ్రతభంగము-పాతివ్రత్యభంగము. న భూతా = కలుగలేదు, (అత ఏవ = ఇందువలననే) తదృర్తుః = ఆలక్ష్మికి భర్త యగు విష్ణువునకు, ఈర్ష్యాకలుషాణునా౽పి: ఈర్ష్యా = అసూయచేత నేర్పడు, కలుష = మాలిన్యముయొక్క, అణునా౽పి = లేశముచేతను, న భూతమ్ = లేదనుట.

ఇచ్చట శచీ సరస్వతీ లక్ష్ములకుఁ జిత్తచాంచల్యమును వర్ణించుటలో నలసౌందర్యాతిశయప్రకటనమందు తాత్పర్య మగుటవలనను,చిత్త చాంచల్యప్రకటనలో తాత్పర్యము లేనందువలనను ననౌచిత్యదోషము లేదు.

సమాసములు :

తదాలింగనభూః :– తస్య ఆలింగనమ్ = తదాలింగనమ్, తదాలింగనేన భవతీతి = తదాలింగనభూః.

వ్రతక్షితిః :– వ్రతస్య క్షితిః = వ్రతక్షితిః,

పతివ్రతాయాః :– పత్యౌ వ్రతం యస్యాస్సా = పతివ్రతా, తస్యాః = పతివ్రతాయాః.

సమస్తభూతాత్మతయా :– సమస్తాని చ తాని భూతాని చ = సమస్తభూతాని, సమస్తభూతానామాత్మా = సమస్తభూతాత్మా, సమస్తభూతాత్మనో భావః = సమస్తభూతాత్మతా, తయా = సమస్తభూతాత్మతయా.

తద్భర్తుః :– తస్యాః భర్తా = తద్భర్తా, తస్య = తద్భర్తుః.

ఈర్ష్యాకలుషాణునా :– ఈర్ష్యాయాః కలుషమ్ = ఈర్ష్యాకలుషమ్, ఈర్ష్యాకలుషస్య అణుః = ఈర్ష్యాకలుషాణుః, తేన = ఈర్ష్యాకలుషాణునా.

భావము:–

శ్రీదేవి యానలుని గౌగలించుకొని యాతని శరీరమునకు శోభాతిశయమును గల్గించుటచే నామె కేలాటి పాతివ్రత్యభంగము నేర్పడలేదు ఏల యనగా నామె భర్తయగు విష్ణువు సమస్తప్రాణికోటికి నాత్మయై యుండుటచే నలుడును విష్ణురూపుడగుటవలన నలుని గౌగలించుకొనినను, విష్ణువునే కౌగలించుకొనిన ట్లగుచున్నది. కావుననే యామెభర్తయగు విష్ణువునకు తనధర్మపత్నియగు లక్ష్మి నలుని యాలింగముజేసికొనుటవలన నిసుమంతయు నసూయ కలుగలేదు. నలుని శరీరము శోభాతిశయముతో గూడియున్న దని తాత్పర్యము.

శ్లో॥ ధిక్ తం విధేః పాణిమజాతలజ్జం
నిర్మాతి యః పర్వణి పూర్ణమిందుమ్ ।
మన్యే స విజ్ఞః స్మృతతన్ముఖశ్రీః
కృతార్ధమౌజ్ఝదృవమూర్ధ్ని యస్తమ్॥ ౩౨

ప. వి. ధిక్ । తం । విధేః । పాణిమ్ । అజాతలజ్జమ్ । నిర్మాతి । యః । పర్వణి । పూర్ణమ్ । ఇందుం । మన్యే । సః । విజ్ఞః । స్మృతతన్ముఖశ్రీః । కృతార్ధమ్ । ఔజ్ఝత్ । భవమూర్ధ్ని । యః । తమ్ ।

టీక॥ తమ్ = ఆ ప్రసిద్ధ మగు, అజాతలజ్జమ్: అజాత = ఉద్భవించని, అజ్జమీ = సిగ్గు గల్గిన. విధేః = బ్రహ్మయొక్క, పాణిం = హస్తము నుద్దే శించి, ధిక్ = "ఛీ" యను నింద తగినది, యః = ఏహస్తము, స్మృత తన్ముఖ శ్రీకపిః స్మృత = స్మరింప(బడిన, తన్ముఖ = ఆనలుని ముఖము యొక్క, శ్రీకపి = సౌందర్యము గలది యైనను, పర్వణీ = ప్రతి పూర్ణిమయందును, పూర్ణం = కళలతో పూర్ణ మైన, ఇందుం = చంద్రుని, నిర్మాతి = నిర్మించుచున్నది. సః = చెప్ప(బడు ఆహస్తము. విజ్ఞః = వివే ము గలదిగ, మన్యే = తలంతును. యః = ఏహస్తము, స్మృతతన్ముఖశ్రీః; స్మృత = స్మరింప(బడిన. తన్ముఖశ్రీ = ఆనలుని ముఖసౌందర్యము గల దై, తం = ఆచంద్రుని, కృతార్ధమ్, కృత = నిర్మింప(బడిన. అర్ధం = కొంతభాగము గలవానినే. భవమూర్ధ్ని = శివునితలపై, ఔజ్ఝత్ = వదలెను.

సమాసములు :

అజ్ఞాతలజ్జమ్ :-న జ్ఞాతా = అజ్ఞాతా, అజ్ఞాతా లజ్జా యస్య సః = అజ్ఞాత లజ్జః. తమ్ = అజ్ఞాతలజ్జమ్.

స్మృతతన్ముఖశ్రీః :- తస్య ముఖమ్ = తన్ముఖమ్, తన్ముఖస్య = శ్రీః తన్ముఖశ్రీః. స్మృతా తన్ముఖశ్రీః యేన సః = స్మృతతన్ముఖశ్రీః.

కృతార్ధమ్ :- కృతః అర్ధఃయస్య సః = కృతార్ధః, తమ్ = కృతార్ధమ్.

భవమూర్ధ్ని :- భవస్య మూర్ధా = భవమూర్ధా. తస్మిన్ = భవమూర్ధ్ని.

భావము :

ప్రతిపూర్ణిమయం(దు పూర్ణచంద్రుని సృజింప బ్రహ్మహస్తము మిక్కిలి నిందింప(దగి-దియు, సిగ్గులేనిదియు నగుచున్నది: ఏల యనగా నది నలునిముఖ సౌందర్యము తెలిసియు చంద్రుని సౌందర్య మంతటిది కాదని గ్రహించియు, మాటిమాటికి పున్నమలయందు బూర్ణచంద్రుని సృజించుచున్నది. కాని నలుని ముఖసౌందర్యమున్నట్లు దెప్పుటకొంతభాగము మా తమే సృజి.చ(బడిన యాచంద్రుని శివుని తలపై విడిచిన హస్తముమాత్రము వివేకవంత మని భావిం తును. నలునిముఖము మిక్కిలి యందముతో(గూడిన దనుట ముఖ్యాశయము.

శ్లో॥ నిలీయతే హ్రీవిధురః స్వజైత్రం
శ్రుత్వా విధుస్తస్య ముఖం ముఖాన్నః ।
సూరే సముద్రస్య కదాఒపి పూరే
కదాచిదభ్రభ్రమదభ్రగర్భే॥ ౨౩

ప. వి. నిలీయతే । హ్రీవిధురః । స్వజైత్రం । శ్రుత్వా । విధుః । తస్య। ముఖం। ముఖాత్ । నః । సూరే । సముద్రస్య । కదా । అపి । పూరే । కదాచిత్ । అభ్రభ్రమదభ్రగర్భే।

టీక॥ విధుః = చంద్రుడు. స్వజైత్రం = తన్ను జయించు స్వభావము గల. తస్య = ఆ నలునియొక్క, ముఖం = మోమును. నః = మాయొక్క, ముఖాత్ = ముఖమునుండి, శ్రుత్వా = విని, హ్రీవిధురః: హ్రీ = లజ్జచే, విధురః = దుఃఖితుడై, కదాపి = ఒకప్పుడు (అమావాస్యలయందు), సూరే = సూర్యునియందును, కదాపి = ఒకానొకప్పుడు, సముద్రస్య = కడలియొక్క, పూరే = ప్రవాహమందును, కదాచిత్ = ఒకానొకప్పుడు, అభ్రభ్రమదభ్రగర్భే: అభ్ర = ఆకాశమందు, భ్రమత్ = తిరుగుచున్న, అభ్ర = మేఘములయొక్క, గర్భే = ఉదరమందును, నిలీయతే = దాగుకొనుచున్నాడు.

ఇచ్చట సూర్యునియందును, సముద్రప్రవాహమునందును, మేఘములమధ్యమందు చంద్రుడు దాగుట స్వాభావిక మైనను నలుని ముఖసౌందర్యముచే నోడి సిగ్గుజెందుట యను హేతువుచే దాగినట్లు భావించుటవలన నిట నుత్ప్రేక్షాలంకారము. వ్యంజక ప్రయోగము లేనందువలన నది గమ్యము.

సమాసములు :

హ్రీవిధురః :— హ్రియా విధురః = హ్రీవిధురః.

స్వజైత్రమ్:— జయతీతి = జైత్రం, స్వస్య జైత్రం = స్వజైత్రం, తత్ = స్వజైత్రమ్.

అభ్రభ్రమదభ్రగర్భే :— అభ్రే భ్రమంతి = అభ్రభ్రమంతి, అభ్రభ్రమంతి చ తాని అభ్రాణి = అభ్రభ్రమదభ్రాణి, అభ్రభ్రమదభ్రాణాం గర్భః = అభ్రభ్రమదభ్రగర్భః, తస్మిన్ = అభ్రభ్రమదభ్రగర్భే.

భావము :

చంద్రుడు, నలునిముఖము సౌందర్యమున తన్ను జయించు నని మావ
లన విని సిగ్గుచే దుఃఖించినవాడై యొకప్పుడు- అనగా నమావాస్యలయందు
సూర్యునియందును నొకప్పుడు సముద్రప్రవాహములయందును నొకప్పుడు
మింట దిరిగెడి మేఘముల మధ్యను దాగుకొనుచున్నాడు.లోకమునం దోడిన
వారు తమముఖములను బయటికి జూపక కొంతకాలము మఱుగులయం
దుండుట ప్రసిద్ధము గదా. అమావాస్యలయందు చంద్రుడు సూర్యునితో
గలియుటయు సముద్రమం ఎతడు జన్మించుటయు ప్రసిద్ధములు.

శ్లో॥ సంజ్ఞాప్య నః స్వధ్వజభృత్యవర్గాన్
దైత్యారిరత్యబ్జనలాస్యనుత్యై ।
తత్సంకుచన్నాభిసరోజపీతా
ద్ధాతుర్విలజ్జం రమతే రమాయామ్॥ ౩౪

ప. వి. సంజ్ఞాప్య । నః । స్వధ్వజభృత్యవర్గాన్ । దైత్యారిః । అత్యబ్జనలాస్య
నుత్యై । తత్సంకుచన్నాభిసరోజపీతాత్ । ధాతుః । విలజ్జం । రమతే ।
రమాయామ్.

టీక॥ దైత్యారిః = విష్ణువు. స్వధ్వజభృత్యవర్గాన్: స్వధ్వజ = తనచెక్క
మగు గరుడునియొక్క, భృత్యవర్గాన్ = సేవకుల మైన, నః = మమ్ము
లను, అత్యబ్జనలాస్యనుత్యై: అత్యబ్జ = పద్మమును మించిన, నలాస్య
= నలుని ముఖముయొక్క, నుత్యై = స్తుతికొఱకు. సంజ్ఞాప్య =
ఆదేశించి, తత్సంకుచన్నాభిసరోజపీతాత్: తత్ = ఆ స్తుతిచే, సంకుచత్
= ముకుళించుచున్న, నాభిసరోజ = నాభికమలముచే, పీతాత్ = పానము
చేయబడుటవలన మఱుగుపడిన. ధాతుః = బ్రహ్మవలన, విలజ్జం =
లజ్జాసాధనము లేకుండ, రమాయాం = లక్ష్మియందు, రమతే = క్రీడించు
చున్నాడు.

ఇచ్చట బ్రహ్మ మఱుగుపడుటవలన విష్ణువు లక్ష్మితో రమించు
సంబంధము లేకపోయినను నాసంబంధ మున్నట్లు చెప్పుటచే నతిశయో
క్త్యలంకారము.

సమాసములు:-

స్వధ్వజభృత్యవర్గాన్:- స్వస్య ధ్వజః = స్వధ్వజః, స్వధ్వజస్య భృత్యాః = స్వధ్వజభృత్యాః, స్వధ్వజభృత్యానాం వర్గాః = స్వధ్వజభృత్యవర్గాః. తాన్ = స్వధ్వజభృత్యవర్గాన్.

దైత్యారిః:- దైత్యానామరిః = దైత్యారిః.

అత్యబ్జనలాస్యనుత్యై:- అతిక్రాంతమబ్జం = అత్యబ్జం, నలస్య ఆస్యమ్ = నలాస్యమ్, అత్యబ్జం చ తత్ నలాస్యం చ = అత్యబ్జనలాస్యమ్, అత్యబ్జనలాస్యస్య నుతిః = అత్యబ్జనలాస్యనుతిః. తస్యై = అత్యబ్జనలాస్యనుత్యై.

తత్సంకుచన్నాభిసరోజపీతాత్:- తయా సంకోచతీతి = తత్సంకుచత్, నాభేః సరోజమ్ = నాభిసరోజమ్, తత్సంకుచత్ చ తత్ నాభిసరోజం చ = తత్సంకుచన్నాభిసరోజమ్, తత్సంకుచన్నాభిసరోజేన పీతః = తత్సంకుచన్నాభిసరోజపీతః, తస్మాత్ = తత్సంకుచన్నాభిసరోజపీతాత్.

విలజ్జమ్:- విగతా లజ్జా యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = విలజ్జమ్.

భావము :

విష్ణువు తనధ్వజ మైన పక్షీరా జగు గరుత్మంతుని సేవకుఁ మైన మమ్ము లను పద్మాతిశాయి యగు నలముఖమును నుతింప నాదేశింపగా నతని నాభికమ లము ముడుచుకొనిపోయినది. అందువలన నానాభికమలమందలి బ్రహ్మ మఱుగు పడెను దానివలన విష్ణువునకు లక్ష్మితో నేకాంతస్థితి లభించినది ఆ యవకాశ మును బుస్కరించుకొని విష్ణువు లక్ష్మితో లజ్జాభీతి లేక రమించుచుండెను. ఇచ్చట గరుత్మంతుని సేవకు లగు హంసలు నలుని ముఖమును నుతింప దొడగ గనే కమలము సిగ్గుఁజెంది ముడుచుకొనిపోవుట యేర్పడిన దని యాశయము.

శ్లో॥ రేఖాభితాన్యే గణనాదివాస్య
ద్వాత్రింశతా దంతమయీభిరంతః ।
చతుర్దశాఽష్టాదశ చాత్ర విద్యా
శ్చేదాఽపి సంతీతి శఠంస వేధాః॥ ౩౪

ప. వి. రేఖాభిః । ఆస్యే । గణనాత్ । ఇవ । అస్య । ద్వాత్రింశతా । దంత మయీభిః । అంతః । చతుర్దశ । అష్టాదశ । చ । అత్ర । విద్యాః । ద్వేధా । అపి । సంతి । ఇతి । కళంబు । వేదాః.

టీక॥ అస్య = ఈ నలుసియొక్క, ఆస్యే = ముఖమందు, దంతమయీభిః = దంతరూపము లైన, ద్వాత్రింశతా = ముప్పదిరెండైన, రేఖాభిః = రేఖ లచే, గణనాత్ = లెక్కించుటవలన, చతుర్దశ = పదునాలుగును, అష్టాదశ చ = పదునెనిమిదియు నగు, విద్యాః = విద్యలు, ద్వేధా ఒపి = రెండు విధములుగను, అంతః = లోపల, సంతి = ఉన్నవి, ఇతి = అని, వేదాః = బ్రహ్మ, కళంసేవ = ప్రశంసించెనో యనునట్లుండినది.

ముప్పదిరెండు దంతరేఖలు చతుర్దశవిద్యలకును, అష్టాదశవిద్యలకును పరిగణనహేతువు కాకపోయినను పరిగణనహేతువుగఁ జెప్పఁబడుటవలన నుత్ప్రేక్షాలంకారము.వ్యంజక మగు నివళబ్దము ప్రయుక్తముగాన నది వాచ్యము.

శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పమను నారంగములు; ఋక్-యజు-సామాథర్వము లను నాలుగు వేదములు; మీమాంస, న్యాయవిస్తరము, పురాణము, ధర్మశాస్త్రము మను నాలుగు విద్యలు కలసి చతుర్దశ విద్య లని యొకమతము.

పై చతుర్దశవిద్యలతో నాయుర్వేద - ధనుర్వేద - గాంధర్వార్థ శాస్త్రము లను నాలుగును కల్పినచో నష్టాదశ విద్య లనియు మఱియొక మతము.

సమాసములు:-

ద్వాత్రింశతా:- ద్వాభ్యాం సంకలితాః త్రింశత్ = ద్వాత్రింశత్, తాభిః = ద్వాత్రింశతా.

దంతమయీభిః:- దంతానాం వికారాః = దంతమయ్యః, తాభిః = దంతమయీభిః.

చతుర్దశ:- చతసృభిః సంకలితాః దశ = చతుర్దశ.

అష్టాదశ:- అష్టభిస్సంకలితాః దశ = అష్టాదశ.

భావము :

ఈ నలుని ముఖమునందు ముప్పదిరెండు దంతములు గలవు. ఒక మతము ననుసరించి వదునాలు గైన విద్యలు నలునియం దున్న వనియు, మఱి మతము ననుసరించి వదునెనిమి దైన విద్యలు, నలునియందున్న వనియు బ్రహ్మ లెక్కించిన గీతలుగ నాముప్పదిరెండు దంతములు కానవచ్చుచుండినవి. పదునాలుగును బదునెనిమిదియుఁ గలిసినచో ముప్పదిరెం డగును గదా; కావున నా రెండు సంఖ్యలను సూచించుటయే ముప్పదిరెండుదంతముల సంఖ్యకుఁ బ్రయోజన మని భావము.

శ్లో॥ శ్రియౌ నరేంద్రస్య నిరీక్ష్య తస్య
స్మరామరేంద్రావపి న స్మరామః ।
వాసేన సమ్యక్ క్షమయోశ్చ తస్మిన్
బుద్ధౌ న దధ్మః ఖలు శేషబుద్ధౌ॥ ౩౬

వ. వి. శ్రియౌ । నరేంద్రస్య । నిరీక్ష్య । తస్య । స్మరామరేంద్రౌ । న । స్మరామః । వాసేన । సమ్యక్ । క్షమయోః । చ । తస్మిన్ । బుద్ధౌ । న దధ్మః । ఖలు । శేషబుద్ధౌ.

టీక॥ తస్య = ఆనలమహారాజుయొక్క. శ్రియౌ = సౌందర్యమును, సంపదను, నిరీక్ష్య = చూచి, స్మరామరేంద్రావపి: స్మర = మన్మథుని, అమరేంద్రావపి = దేవేంద్రునికూడ, న స్మరామః = స్మరింపము; (కిం చ = మఱియు) తస్మిన్ = ఆ నలమహారాజునందు, క్షమయోః = భూమికిని, ఓర్పునకును. సమ్యక్ = చక్కగా, వాసేన = ఉనికియుండుటచే, శేష బుద్ధౌ: శేష = ఆదిశేషుని, బుద్ధౌ = బుద్ధభగవానుని, బుద్ధౌ = బుద్ధియందు, న దధ్మః = ధరింపము.

ఇచ్చట రెండు శ్లోలను, రెండు క్షమలను ప్రకృతములు గాన, కేవలప్రకృతగోచర మగు శ్లేషాలంకారము. దీనివలన సౌందర్యాది గుణములచే నలుఁడు మన్మథుని ఇంద్రుని. ఆదిశేషుని. బుద్ధదేవుని మించినవాఁ డను వ్యతిరేకాలంకారము వ్యంగ్యము. సౌందర్యసంపదలకు

క్రమముగ మన్మథ-దేవేంద్రులతోడను. క్షితికమలకుఁ గ్రమముగ నాదిశేష బుద్ధదేవులతోడను నన్వయ ముండుటవలన యథాసంఖ్యాలం కారము. శ్లేషయథాసంఖ్యముల కిట సంకరము.

• సమాసములు :

శ్రియౌ:- శ్రీశ్చ శ్రీశ్చ, శ్రియౌ, తే = శ్రియౌ.
స్మరామరేంద్రౌ:- అమరాణామింద్రః = అమరేంద్రః, స్మరశ్చ, అమ రేంద్రశ్చ = స్మరామరేంద్రౌ, తౌ = స్మరామరేంద్రౌ.
క్షమయోః- క్షమా చ క్షమా చ = క్షమే, తయోః = క్షమయోః.
శేషబుద్ధౌ:- శేషశ్చ బుద్ధశ్చ = శేషబుద్ధౌ, తౌ = శేషబుద్ధౌ.

భావము :

ఆ నలమహారాజుయొక్క సౌందర్యమును జూచి మన్మథుని సంపదను జూచి దేవేంద్రుని మనము లెక్కించము. అట్లే యాతని భూభరణశక్తిని గాంచి భూమిని మోయు నాదిశేషుని, ఆతని సహనశక్తిని గాంచి బుద్ధభగవానుని లెక్కించము. సౌందర్యాదిగుణములచే నా నలుఁడు మన్మథాదులను మించి యున్నాడు.

శ్లో॥ వినా పతత్రం వినతాతనూజై
స్సమీరణై రీక్షణలక్షణీయైః।
మనోభిరాసీదనణుప్రమాణై
ర్న నిర్జితా దిక్కృతమా తదశ్వైః॥ ౩౭

ప వి. వినా । పతత్రం । వినతాతనూజైః । సమీరణైః । ఈక్షణలక్షణీయైః । మనోభిః । ఆసీత్ । అనణుప్రమాణైః । న । నిర్జితా । దిక్ । కతమా । తదశ్వైః.

టీక॥ పతత్రం వినా (సితైః) = తొక్కలి లేకయున్న, వినతాతనూజైః; వినతా = వినతాదేవియొక్క, తనూజైః = కుమారు లయినవియు, (అనగా తొక్కలి లేని గరుత్మంతు లైనవియును,) ఈక్షణలక్షణీయైః; ఈక్షణ = నయనములచే, లక్షణీయైః = చూడఁదగిన, సమీరణైః = వాయువు లైనవియును, అనణుప్రమాణైః = అణుప్రమాణము లేని,

మనోభిః = మనస్సు లైనవియును నగు తదశ్వైః = ఆ నలుని గుఱ్ఱము లచే, కతమా దిక్ = ఏ దిక్కు, న నిర్జితా = లంఘింపఁబడలేదు.

ఇచ్చట నలాశ్వములకు గరుత్మంతులతోడను, వాయువులతో డను, మనస్సులతోడను నభేదరూపణముఁ జేయుటవలన రూపకాలం కారము. పత్రాదుల లేమిని చెప్పుటవలన న్యూనాభేదరూపకము.

సమాసములు :

వినతాతనూజైః:- వినతాయాః తనూజాః = వినతాతనూజాః, తైః = వినతాతనూజైః. ఈక్షణలక్షణీయైః:- లక్షితుం శక్యాః = లక్షణీయాః, ఈక్షణైః లక్షణీయాః = ఈక్షణలక్షణీయాః, తైః = ఈక్షణలక్షణీయైః. అనణుప్రమాణైః:- అణు ప్రమాణం యేషాం తాని = అణుప్రమాణాని, న అణుప్రమాణాని = అనణుప్రమాణాని, తైః = అనణుప్రమాణైః. తదశ్వైః:- తస్య అశ్వాః = తదశ్వాః, తైః = తదశ్వైః.

భావము :

నలుని గుఱ్ఱములు వేగమునందు తెక్కలులేని గరుత్మంతులుగను, కిను లచే చూడఁదగిన వాయువులుగను, అణుప్రమాణము లేని మనస్సులుగ నుండిన వై యేదిక్కు నవి లంఘింపలేదు. అనగా నవి సమస్తదిక్కులను లంఘించినవి. గరుత్మంతుఁడు, వాయువు, మనస్సు వేగమున సాటిలేనివి. కాని నలాశ్వములు వేగములో వానితో సాటి యై యన్ని దిక్కులను లంఘించినవి.

శ్లో॥ సంగ్రామభూమీషు భవత్యరీణా
మస్త్రైర్నదీమాతృకతాం గతాసు।
తద్బాణధారాపవనాశనానాం
రాజవ్రజీయైరసుభిస్సుభిక్షమ్ ॥ 3ళా

ప. వి. సంగ్రామభూమీషు। భవతి। అరీణామ్। అస్త్రైః। నదీమాతృకతాం। గతాసు। తద్బాణధారాపవనాశనానాం। రాజవ్రజీయైః। అసుభిః। సుభిక్షమ్।

టీక॥ అరీణాం = శత్రువులయొక్క, అస్రైః = రక్తములచే, నదీమాతృకాం = నదులనే తల్లిగా గల్గియుండుటను (అనగా నదీజలములచే బాగు సస్యము లను గల్గియుండుటను) గతాసు = పొందినట్టి, సంగ్రామ భూమిషు = యుద్ధభూములయందు, తద్బాణధారాపవనాశనానాం; తత్ = ఆ నలుని యొక్క, బాణధారా = శరపరంపర లనెడి, పవనాశనానాం = గాలిని భుజించెడి సర్పములకు, రాజవ్రజీయైః = రాజసంఘమున కు సంబంధించిన, అసుభిః = ప్రాణవాయువులచే, సుభిక్షమ్ = కఱవు లేకయుండుట, (అనగా నాహారసమృద్ధి) భవతి = అగుచున్నది.

ఇచ్చట సంగ్రామభూములను సస్యక్షేత్రములుగను, రక్తప్రవాహములను నదీప్రవాహములుగను, శరపరంపరలను సర్పములుగను రూపించుటవలన రూపకాలంకారము.

సమాసములు :

సంగ్రామభూమీషు:- సంగ్రామస్య భూమ్యః = సంగ్రామభూమ్యః, తాసు = సంగ్రామభూమీషు.

నదీమాతృకాం:- నద్యేవ మాతా యాసాం తాః = నదీమాతృకాః, నదీ మాతృకాణాం భావః = నదీమాతృకతా, తాం = నదీమాతృకతాం.

తద్బాణధారాపవనాశనానామ్:- తస్య బాణాః = తద్బాణాః, తద్బాణానాం ధారాః = తద్బాణధారాః, పవనః అశనం యేషాం తే = పవనాశనాః, తద్బాణధారా ఏవ పవనాశనాః = తద్బాణధారాపవనాశనాః, తేషాం = తద్బాణధారాపవనాశనానామ్.

రాజవ్రజీయైః -రాజ్ఞాం వ్రజాః = రాజవ్రజాః, రాజవ్రజానా మిమే = రాజవ్రజీయాః, తైః = రాజవ్రజీయైః.

సుభిక్షమ్:- భిక్షాణాం సమృద్ధిః = సుభిక్షమ్.

భావము :

శత్రువులయొక్క రక్తప్రవాహములచే నదీమాతృకములుగా నైన యుద్ధభూములయందు నలుని శరపరంపర లనెడి సర్పములకు రాజసమూహముల ప్రాణములచే నాహారసమృద్ధి యేర్పడినది.

శ్లో॥ యశో యదస్యాజని సంయుగేషు
కండూలభావం భజతా భుజేన।
హేతోర్గుణాదేవ దిగాపగాళీ
కూలంకషత్వవ్యసనం తదీయమ్॥

ప. వి. యశః। యత్। అస్య। అజని। సంయుగేషు। కండూలభావం। భజతా। భుజేన। హేతోః। గుణాత్। ఏవ। దిగాపగాళీకూలంకషత్వవ్యసనం। తదీయమ్.

టీక॥ సంయుగేషు = యుద్ధములయందు, కండూలభావం = దురదను, భజతా = పొందుచున్న. అస్య = ఈ నలుని యొక్క, భుజేన = భుజముచే. యత్ = ఏ, యశః = కీర్తి, అజని = పుట్టింపబడినదో, తదీయం = ఆ కీర్తికి సంబంధించిన. దిగాపగాళీకూలంకషత్వవ్యసనమ్; దిగాపగాళీ = దిక్కు లనెడు నదుల యొక్క, కూలంకషత్వ = గట్టుల నొరయుట యను విషయమున, వ్యసనం = ఆసక్తి, హేతోః = కారణమైన, భుజస్య = భుజముల యొక్క, గుణాదేవ = గుణముల వలన, అనగా దురద యను గుణము వలన (ఆగతమ్ = వచ్చినది.)

దిగాపగాళీకూలంకషత్వవ్యసనమునకు నలభుజగతకండూతి కారణము కాకపోయినను కారణముగ నుత్ప్రేక్షింపబడుటవలన నుత్ప్రేక్షాలంకారము. వ్యంజకప్రయోగము లేనందువలన నిది గమ్యము.

సమాసములు :-

కండూలభావం:- కండూం లాతీతి = కండూలః, కండూలస్య భావః = = కండూలభావః, తం = కండూలభావమ్.

దిగాపగాళీకూలంకషత్వవ్యసనమ్;-దిశామాపగాః = దిగాపగాః, దిగాపగానామాళీ = దిగాపగాళీ, కూలం కషతీతి = కూలంకషం, దిగాపగాళ్యాః కూలంకిషం = దిగాపగాళీకూలంకిషం, దిగాపగాళీకూలంకషస్య భావః = దిగాపగాళీకూలంకషత్వమ్.
తదీయమ్ = తస్య ఇదమ్ = తదీయమ్.

భావము :

యుద్ధములయందు శత్రువుల జయించవలయునను గండూతి గల్గిన యీ నలుడనిభుజములచే సంపాదింపబడిన యశస్సు దిక్కు లనెడి నదుల గట్టు నొరయు చున్నది. అట్లు గట్టు నొరయుటలో నా యశస్సున కాసక్తి గల్గుటకు కారణము హేతుగుణములు కార్యమందు సంక్రమించుస్వభావమే. యశస్సునకు కారణ మైనది కండూతితో గూడిన భుజములు. కావున కారణము లయిన భుజముల యం దున్న కండూతి (దురద) యను గుణము కార్య మైన యశస్సునందు సంక్రమించినది.

శ్లో॥ యది త్రిలోకీ గణనాపరా స్యాత్
తస్యాస్సమాప్తిర్యది నాయుషః స్యాత్।
పారేపరార్ధం గణితం యది స్యాత్
గణేయనిశ్శేషగుణోఽపి స స్యాత్॥ ౪౦

ప. వి। యది। త్రిలోకీ। గణనాపరా। స్యాత్। తస్యాః। సమాప్తిః। యది। న। ఆయుషః। స్యాత్। పారేపరార్ధం। గణితం। యది। స్యాత్। గణేయ నిశ్శేషగుణః। అపి। సః। స్యాత్।

టీక॥ త్రిలోకీ = మూఁడులోకములు, గణనాపరా = నలగుణములను లెక్కించుటకు నాసక్తి గలదిగ, స్యాద్యది = అయినచో, తస్యాః = ఆమూడు లోకములయొక్క, ఆయుషః = ఆయువునకు, సమాప్తిః = పరిపూర్తి, న స్యాద్యది = కానిచో, పారేపరార్ధమ్ = కడపటి సంఖ్య యగు పరార్ధ మున కావలివైపువఱకును, గణితం యది స్యాత్ = లెక్కింపబడినచో, (తదా = అప్పుడు) సోఽపి = ఆనలుఁడును, గణేయనిశ్శేషగుణః: గణేయ = లెక్కింపవగిన, నిశ్శేష = సమస్త మైన, గుణః = గుణము కలవాఁడగ, స్యాత్ = అగును.

ఇచ్చట నలగుణములకు గణేయత్వసంబంధము లేకపోయినను గణేయత్వసంబంధము చెప్పబడుటవలన నతిశయోక్త్యలంకారము.

సమాసములు :

త్రిలోకీ :– త్రయాణాం లోకానాం సమాహారః = త్రిలోకీ.

గణనాపరా :– గణనాయాం పరా = గణనాపరా.

పారేపరార్ధమ్ :– పరార్ధస్య పారే = పారేపరార్ధమ్.

గణేయనిఃశేషగుణాః :– గణితుం శక్యాః = గణేయాః, నిర్గతః శేషః యేభ్యస్తే = నిఃశేషాః, నిఃశేషాశ్చ తే గుణాశ్చ = నిఃశేషగుణాః, గణేయాః నిఃశేషగుణాఃయస్య సః = గణేయనిఃశేషగుణః.

భావము :

ఆనలమహారాజుయొక్క గుణములు పెక్కులు అని లెక్కింప సాధ్యములు గావు ఒకవేళ లెక్కింప దలచినచో మూడులోకములలోని ప్రజలందును లెక్కింపబూనవలయును.వారి కాయుస్సు పూర్తిజెందరాదు.అనగా వారు మరణము లేనివారై యుండవలయును.వారును సంఖ్యలకు పరమావధి యగు పరార్ధమును మించి యెంచవలయును. అట్లు చేయగల్గినచో నలునిగుణములను నిఃశేషముగ లెక్కింపవచ్చును.అనగా నలునియందు దయాదాక్షిణ్యాదిగుణములు పెక్కులు గల వని యాశయము.

శ్లో॥ అవారితద్వారతయా తిరశ్చా
మంతఃపురే తస్య నివిశ్య రాజ్ఞః ।
గతేషు రమ్యేష్వధికం విశేష
మధ్యాపయామః పరమాణుమధ్యాః॥ ౪౧

వ. వి. అవారితద్వారతయా । తిరశ్చామ్ । అంతఃపురే । తస్య । నివిశ్య । రాజ్ఞః। గతేషు । రమ్యేషు । అధికం । విశేషమ్ । అధ్యాపయామః । పరమాణు మధ్యాః ।

టీ ॥ తిరశ్చామ్ = తిర్యగ్జాతివు లైన మావంటి పశువులకు. అవారితద్వారతయా: అవారిత = అడ్డగింపబడని, ద్వారతయా = ద్వారమందలి ప్రవేశము కల్గియుండుటచే, తస్య = ఆ నలమహారాజుయొక్క. అంతఃపురే = అంతఃపురమందు. నివిశ్య = ఉండి, పరమాణుమధ్యాః పరమాణు =

మిక్కిలి సన్న మైన, మధ్యాః = నడుములు గల్గిన స్త్రీలను, రమ్యేషు = అందము లైన, గతేషు = నడకలయందు, అధికం = అధిక మైన, విశేషం = విశేషమును. అధ్యాపయామః = నేర్పింతుము.

సమాసములు :

అవారితద్వారతయా :– న వారితం = అవారితం, అవారితం ద్వారం యేషాం తే = అవారితద్వారాః, అవారితద్వారాణాం భావః = అవారిత ద్వారతా. తయా = అవారితద్వారతయా.

పరమాణుమధ్యాః :– పరో మా యస్మాత్తత్ = పరమం, పరమం చ తత్ అణు చ = పరమాణు, పరమాణు మధ్యం యాసాం తాః = పర మాణుమధ్యాః, తాః = పరమాణుమధ్యాః.

భావము :

ఇంతియ కాము.మాకు నలుని యంతఃపుర స్త్రీలతోడను బరిచయ మున్నది. ఏల యనగా మేము తిర్యగ్జృంభువుల మగుటవలన మా కంతఃపు మందు ప్రవేశ మున కెట్టినిషేధము లేదు. అందువలన మేము నలునియంతిపురమునం దుండి సన్ననినడుములు గల యందలి స్త్రీలకు నందము లైన నడకలయందలి యపూ ర్వము లగు విశేషములను నేర్పించుచుందుము.

శ్లో॥ పీయూషధారాఽనధరాభిరంత
స్తాసాం రసోవన్వతి మజ్జయామః ।
రంభాదిసౌభాగ్యరహఃకథాభిః
కావ్యేన కావ్యం సృజతాఽఽదృతాభిః॥ ౪౨

ప వి. పీయూషధారాఽనధరాభిః । అంతః । తాసాం। రసోవన్వతి। మజ్జయామః। రంభాదిసౌభాగ్యరహఃకథాభిః । కావ్యేన । కావ్యం । సృజతా । ఆదృతాభిః ।

టీక॥ పీయూషధారాఽనధరాభిః; పీయూషధారా = అమృతధారలకంటె అనధ రాభిః = ఎక్కువ కానివియను కావ్యం = కావ్యమును, సృజతా = రచించుచున్న, కావ్యేన = కవ్రుచే, ఆదృతాభిః = ఆదరింపబడిన వియును, రంభా-సౌభాగ్యరహఃకథాభిః; రంభాది = రంభమున్నగు నవ్వ

స్త్రీల, సౌభాగ్య = పతి ప్రేమవలన నేర్పరు, రహఃకథాభిః = రహస్య వృత్తాంతవర్ణనలతో, తాసాం = ఆస్త్రీలయొక్క, అంతః = హృదయమును, రసోదన్వతి = శృంగార రసమయసాగరములయందు, మజ్జయామః = ముంచెదము.

సమాసములు :

పీయూషధారాఽనధరాభిః :- పీయూషస్య ధారాః = పీయూషధారాః, న అధరాః = అనధరాః, పీయూషధారాభ్యః అనధరాః = పీయూషధారానధరాః, తాభిః = పీయూషధారాఽనధరాభిః.

రసోదన్వతి :- రసానాముదన్వాన్ = రసోదన్వాన్, తస్మిన్ = రసోదన్వతి

రంభాదిసౌభాగ్యరహఃకథాభిః :- రంభా ఆదిః యాసాం తాః = రంభాదయః, రంభాదీనాం సౌభాగ్యం = రంభాదిసౌభాగ్యం, రహసి కథాః = రహఃకథాః, రంభాదిసౌభాగ్యస్య రహఃకథాః = రంభాదిసౌభాగ్యరహఃకథాః, తాభిః = రంభాదిసౌభాగ్యరహఃకథాభిః.

కావ్యేన :- కవేరపత్యం పుమాన్ = కావ్యః, తేన = కావ్యేన.

కావ్యమ్ :- కవేః కర్మ = కావ్యమ్, తత్ = కావ్యమ్.

భావము :

మేము నలుని యంతఃపురస్త్రీల నమృతంపుధారల కేమాత్రము తీసిపోనివియు, కావ్యమును రచించు కవిపుత్రుడగు భుక్రునిచేతను నాదరింపబడినవియు, రంభ మున్నగు నచ్చరలకుఁ దమ తమ ప్రియులతో నేర్పడిన రహస్యపు వలపులను వర్ణించునవియు నగు కథలచే శృంగారరససముద్రములయందు ముంచుచు నానందపఱచుచుందుము.

శ్లో॥ కాభిర్న తత్రాభినవస్మరాజ్ఞా
విశ్వాసనిక్షేపవణిక్ క్రియేఽహమ్ ।
జిహ్రేతి యన్నైవ కుతోఽపి తిర్య
క్కశ్చిత్తిరశ్చస్రపతే న తేన॥ ౪౩

ప. వి. కాభిః। న। తత్ర । అభినవస్మరాజ్ఞావిశ్వాసనిక్షేపవణిక్। క్రియే । అహమ్। జిహ్రేతి । యత్ । న । ఏవ । కుతః । అపి । తిర్యక్ । కః । చిత్ । తిరశ్చః । త్రపతే । న । తేన ।

టీక॥ (కించ = మఱియు) యత్ = ఎందువలన, తిర్యక్ = తిర్యగ్గంతువులకుఁ జెందిన పక్షి, కుతోఽపి = ఏజనమునుండియు, న జిహ్రేతి = సిగ్గుపడదో, తిరశ్చోఽపి = తిర్యగ్గంతువువలన, కశ్చిత్ = ఏ జనమును, న త్రపతే = సిగ్గుపడదో, తేన = ఆకారణముచే, తత్ర = ఆ యంతఃపురమందలి, కాభిః = ఏస్త్రీలచే, అభినవస్మరాజ్ఞావిశ్వాసనిక్షేపవణిక్; అభినవ = అపూర్వ మైన, స్మరాజ్ఞా = రతిరహస్యవృత్తాంత మను, విశ్వాసనిక్షేప: విశ్వాస = నమ్మకముతో, నిక్షేప = రక్షింపఁదగిన ధనమునకు, వణిక్ = రక్షకుఁ డగు వైశ్యుఁడుగ, అహం = నేను, న క్రియే = చేయఁ బడలేదు?

సమాసములు :

అభినవస్మరాజ్ఞావిశ్వాసనిక్షేపవణిక్:-స్మరస్య ఆజ్ఞా = స్మరాజ్ఞా, అభినవా చ సా స్మరాజ్ఞా చ = అభినవస్మరాజ్ఞా, విశ్వాసేన రక్ష్యః నిక్షేపః = విశ్వాసనిక్షేపః, అభినవస్మరాజ్ఞైవ విశ్వాసనిక్షేపః = అభినవస్మరాజ్ఞా విశ్వాసనిక్షేపః, అభినవస్మరాజ్ఞావిశ్వాసనిక్షేపస్య వణిక్ = అభినవ స్మరాజ్ఞావిశ్వాసనిక్షేపవణిక్.

భావము :

లోకమునఁ దిర్యగ్గంతు వగు నావంటి పక్షి యెవనివలనను సిగ్గుపడదు. అట్లే యేజనమును దిర్యగ్గంతువువలన సిగ్గుపడదు. కావున నిది నాకంతఃపుర స్త్రీల పరిచయమునకు మిగుల నుపయోగపడినది. అందువలన నంతఃపురము నందలి స్త్రీలు తమకు సంబంధించిన రతిరహస్యవృత్తాంతములను నాయొద్ద నెట్టి సంకోచము లేక చెప్పఁగల్గిడివారు. కావుననే నేను వారిచే తమరతిరహస్య వృత్తాంతము లనెడి గోప్యము లగు ధనములకు కుదువలకు వైశ్యునివలె రక్షకుఁడుగఁ జేయబడి వారికి మిక్కిలి విశ్వాసపాత్రుఁడుగ నుంటిని.

శ్లో॥ వార్తా చ సాఽసత్యపి నాన్యమేతి
యోగాదరంధ్రే హృది యాం నిరుంధే।
విరించినానాననవాదధౌత
సమాధిశాస్త్రశ్రుతిపూర్ణకర్ణ ॥ ౪౪

ప. వి. వార్తా। చ। సా। అసతీ। అపి। న। అన్యమ్। ఏతి। యోగాత్। అరంధ్రే। హృది। యాం। నిరుంధే। విరించినానాననవాదధౌతసమాధిశాస్త్రశ్రుతిపూర్ణకర్ణః.

టీక॥ విరించినానాననవాదధౌతసమాధిశాస్త్రశ్రుతిపూర్ణకర్ణః; విరించి = బ్రహ్మయొక్క, నానా = పెక్కులైన, ఆనన = ముఖములతోటి, వాద = వ్యాఖ్యానములచే. ధౌత = పరిశుద్ధముగా జేయబడిన, సమాధిశాస్త్ర = యోగశాస్త్రముయొక్క, శ్రుతి = శ్రవణముచే, పూర్ణ = నిండిన, కర్ణః = చెవులుగల, (అహం = నేను) యోగాత్ = చిత్తవృత్తినిరోధమను యోగమువలన, అరంధ్రే = అవకాశము లేని, హృది = హృదయమందు, యాం = ఏ వార్తను, నిరుంధే = అడ్డగించుచున్నానో, సా = ఆ, వార్తా చ = లోకవృత్తాంతముకూడ, అసత్యపి = వినోదముకొఱకు జెప్పబడుటచే నసత్య మయినను, అన్యం = మఱియొక పురుషుని, నైతి = పొందదు.

ఇచ్చట లోకవార్తానిరోధమునకు విరించినానాననవాదధౌతసమాధిశాస్త్రశ్రుతిపూర్ణకర్ణత్వము హేతువు గాన పదార్థహేతుకకావ్యలింగాలంకారము.

సమాసములు :

అసతీ:- న సతీ = అసతీ.

అరంధ్రే:- అవిద్యమానం రంధ్రం యస్మిన్ తత్ = అరంధ్రమ్, తస్మిన్ = అరంధ్రే.

విరించినానాననవాదధౌతసమాధిశాస్త్రశ్రుతిపూర్ణకర్ణః:- నానావిధాని చ తాని ఆననాని చ = నానాననాని, విరించేః నానాననాని = విరించినానాననాని,

విరించినానాననై ః వాదః = విరించినాననవాదః, విరించినాననవాదేన ధౌతం = విరించినాననవాదధౌతం, సమాధేః శాస్త్రమ్ = సమాధిశాస్త్రమ్, విరించినాననవాదధౌతం చ తత్ సమాధిశాస్త్రం చ = విరించినాననవాదధౌతసమాధిశాస్త్రం, విరించినాననవాదధౌతసమాధిశాస్త్రస్య శ్రుతిః = విరించినాననవాదధౌతసమాధిశాస్త్రశ్రుతిః, విరించినాననవాదధౌతసమాధిశాస్త్రశ్రుత్యా పూర్ణా = విరించినాననవాదధౌతసమాధిశాస్త్రశ్రుతిపూర్ణా, విరించినాననవాదధౌతసమాధిశాస్త్రశ్రుతిపూర్ణా కర్ణా యస్య సః = విరించినాననవాదధౌతసమాధిశాస్త్రశ్రుతిపూర్ణకర్ణః.

భావము :

నేను బ్రహ్మయొక్క నానాముఖములవలని వ్యాఖ్యానముచే బరిశుద్ధ మై వెలసిన యోగశాస్త్రమును చక్కగా వినినవాడను. కావుననే వినోదమునకై యొరులచే జెప్పబడిన యసత్య మగు లోకవృత్తాంతమును గూడ నొరుల జెవులకు సోకనీయక నా యోగాభ్యాసపటిమవలన నెట్టియవకాశము లేని నా హృదయమున గాపాడగలను. కావున నాతో జెప్పిన వినోదవిషయమే యిట్టి కట్టుదిట్టము లతో గాపాడబడినపుడు సత్యవిషయ మెట్లు గాపాడబడునో వేఱుగ జెప్పనవసరము లేదు. కావున నేను మిగుల విశ్వాసపాత్రుడను.

శ్లో॥ నలాశ్రయేణ త్రిదివోపభోగం
తవాఽనవాప్యం లభతే బతాన్యా।
కుముద్వతీవేందుపరిగ్రహేణ
జ్యోత్స్నోత్సవం దుర్లభమంబుజిన్యాః॥ ౪౫

ప. వి. నలాశ్రయేణ । త్రిదివోపభోగం । తవ । అనవాప్యం । లభతే । బత । అన్యా । కుముద్వతీ । ఇవ । ఇందుపరిగ్రహేణ । జ్యోత్స్నోత్సవం । దుర్లభమ్ । అంబుజిన్యాః ।

టీక॥ తవ = నీకు, అనవాప్యం = పొంద శక్యముగాని, త్రిదివోపభోగమ్: త్రిదివ = స్వర్గముయొక్క. ఉపభోగం = అనుభవమును, అనగా స్వర్గసుఖభోగమును, అంబుజిన్యాః = తామరతీగెకు, దుర్లభం = పొంద శక్యముగాని, జ్యోత్స్నోత్సవం = చంద్రికాభోగమును, ఇందు

పరిగ్రహేణ = చంద్రుని పరిగ్రహించుటవలన, కుముద్వతీవ = కలువ తీగెవలె, నలాశ్రయేణ = నలుని పరిగ్రహించుటచే, అన్యా = మఱి యొకతె, లభతే = పొందుచున్నది. బత = కష్టము.

దమయంతీ తదన్యలకు అంబుజినీకుముద్వతులతో నౌపమ్య ముండుటవలన నుపమాలంకారము.

సమాసములు :

నలాశ్రయేణ:- నల ఏవ ఆశ్రయః = నలాశ్రయః, తేన = నలాశ్రయేణ.

త్రిదివోపభోగమ్:- త్రిదివస్య ఉపభోగః = త్రిదివోపభోగః, తమ్ = త్రిదివోపభోగమ్.

అనవాప్యమ్:- అవాప్తుం శక్యః = అవాప్యః, న అవాప్యః = అనవాప్యః, తమ్ = అనవాప్యమ్.

కుముద్వతీ:- కుముదమస్యాః అస్తీతి = కుముద్వతీ.

ఇందుపరిగ్రహేణ:- ఇందోః పరిగ్రహః = ఇందుపరిగ్రహః, తేన = ఇందుపరిగ్రహేణ.

జ్యోత్స్నోత్సవమ్:- జ్యోత్స్నాయాః ఉత్సవః = జ్యోత్స్నోత్సవః, తమ్ = జ్యోత్స్నోత్సవమ్.

అంబుజిన్యాః:- అంబుజమస్యాః అస్తీతి = అంబుజినీ. తస్యాః = అంబుజిన్యాః.

భావము :

చంద్రపరిగ్రహము లేనందువలన పద్మినికి చంద్రికోత్సవము దుర్లభము. చంద్రపరిగ్రహము కల్గినందువలన కలువకు చంద్రికోత్సవము సులభ మగుచున్నది. ఇట్లు పద్మినికి దుర్లభ మైన చంద్రికోత్సవము చంద్రపరిగ్రహముచే కుముదినికి లభించినట్లు, నీకు నలపరిగ్రహము లేనందువలన దుర్లభ మైన స్వర్గ సదృశభోగమును నలపరిగ్రహముచే మఱియొకతె యనుభవించును. నీవంటివారి కది దుర్లభ మగుట మిక్కిలి కష్ట మయిన విషయము.

శ్లో॥ తన్నైషధానూఢతయా దురాపం
శర్మ త్వయాఽస్మత్కృతచాటుజన్మ।
రసాలవల్ల్యా మధుపానువిద్ధం
సౌభాగ్యమాప్తవసంతయేవ॥ ౪౬

అ. వి. తత్। నైషధానూఢతయా। దురాపం। శర్మ। త్వయా। అస్మత్కృత చాటుజన్మ। రసాలవల్ల్యా। మధుపానువిద్ధమ్। సౌభాగ్యమ్। ఆప్తవ సంతయా। ఇవ।

టీక॥ (కించ = మఱియు) తత్ = ప్రసిద్ధమైన, అస్మత్కృతచాటుజన్మ: అస్మత్ = మాచే, కృత = చేయఁబడిన, చాటు = ప్రియవచనములనుండి, జన్మ = ఉత్పత్తిగల్గిన, శర్మ = సుఖము, త్వయా = నీచేత, ఆప్తవ సంతయా: ఆప్త = పొందఁబడని, వసంతయా = వసంతఋతువు గల్గిన, రసాలవల్ల్యా = మామిడితీగచే, మధుపానువిద్ధమ్: మధుప = తుమ్మెదలచే, అనువిద్ధం = అనుసరింపఁబడిన, సౌభాగ్యమివ = సౌందర్యమువలె, నైషధాఽనూఢతయా: నైషధ = నలునిచే, అనూఢ తయా = వివాహమాడఁబడనందుచే, దురాపమ్ = దుర్లభమైనది.

ఆప్తవసంత యగు రసాలవల్లికిని నైషధానూఢదమయంతికి నుపమానోపమేయభావముఁ జెప్పుటవలన నుపమాలంకారము.

సమాసములు :

నైషధానూఢతయా:- నిషధానాం రాజా = నైషధ:, న ఊఢా = అనూఢా, అనూఢాయాఃభావ: = అనూఢతా, నైషధేన అనూఢతా = నైషధా నూఢతా, తయా = నైషధానూఢతయా.

దురాపమ్:- దుఃఖేన ఆప్తుం శక్యమ్ = దురాపమ్.

అస్మత్కృతచాటుజన్మ:- అస్మాభిఃకృతాని = అస్మత్కృతాని. అస్మ త్కృతాని చ తాని చాటూని చ = అస్మత్కృతచాటూని. అస్మత్కృత చాటుభ్యఃజన్మ యస్య తత్ = అస్మత్కృతచాటుజన్మ.

రసాలవల్ల్యా:- రసాల ఏవ వల్లీ = రసాలవల్లీ. తయా = రసాలవల్ల్యా.

మధుపానువిద్ధమ్:- మధు పిబంతీతి = మధుపాః, మధుపైరనువిద్ధమ్ = మధుపానువిద్ధమ్.

అప్రాప్తవసంతయా:- న ప్రాప్తః అప్రాప్తః, అప్రాప్తః వసంతః యయా సా = అప్రాప్తవసంతా, తయా = అప్రాప్తవసంతయా.

భావము :

వసంతఋతువును బొందని సహకారలతకు తుమ్మెదలతో గూడిన సౌందర్య మెట్లు దుర్లభమో అట్లే నీకును నలుని పరిణయమాడనందుచే మేము చెప్పిన ప్రియవచనములనుండి యేర్పడిన సుఖము దుర్లభము. మామిడి తీగెలపై వసంతము రానంతవరకును తుమ్మెదలు వాలుటచే నేర్పడు శోభ దుర్లభము. అట్లే నలుని పెండ్లియాడనంతవరకును మేము చెప్పిన స్వర్గతుల్య సౌఖ్యము నీకు లభింపదు. కావున నలుని పరిణయమాడుటకు నీవు ప్రయత్నింపవలయును.

శ్లో॥ తస్యైవ వా యాస్యసి కిం న హస్తం
దృష్టం విధేః కేన మనః ప్రవిశ్య।
అజాతపాణిగ్రహణాఽసి తావ
ద్రూపస్వరూపాతిశయాశ్రయశ్చ॥ ౪౭

ప. వి. తస్య। ఏవ। వా। యాస్యసి। కిం। న। హస్తం। దృష్టం। విధేః। కేన। మనః। ప్రవిశ్య। అజాతపాణిగ్రహణా। అసి। తావత్। రూపస్వరూపాతిశయాశ్రయః। చ।

టీక॥ యద్వా = లేదా, తస్యైవ = ఆ నలునియొక్కయే, హస్తం = చేతిని, కిం న యాస్యసి = ఏల పొందవు? కేన = ఎవనిచే, విధేః = బ్రహ్మయొక్క, మనః = మనస్సు, ప్రవిశ్య = ప్రవేశించి, దృష్టం = చూడబడినది, (కుతః = ఎందువలన ననగా) తావత్ = ఇంతవరకును, అజాతపాణిగ్రహణా: అజాత = నెరవేరని, పాణిగ్రహణా = వివాహము కలదిగ, అసి = అగుచున్నావు, రూపస్వరూపాతిశయాశ్రయశ్చ: రూప = సౌందర్యమును, స్వరూప = స్వభావము నను నీరెంటియొక్క, అతిశయ = ఆధిక్యమునకు, ఆశ్రయశ్చ = ఆశ్రయ మయినదానవు.

సమాసములు :

అజాతపాణిగ్రహణా:- న జాతమ్ = అజాతమ్, పాణౌ గ్రహణమ్ = పాణిగ్రహణమ్, అజాతం పాణిగ్రహణం యస్యాస్సా = అజాత పాణిగ్రహణా.

రూపస్వరూపాతిశయాశ్రయః:- రూపం చ స్వరూపం చ = రూప స్వరూపే, రూపస్వరూపయోరతిశయః = రూపస్వరూపాతిశయః, రూప స్వరూపాతిశయస్య ఆశ్రయః = రూపస్వరూపాతిశయాశ్రయః.

భావము :

లేదా నీవానలుని హస్తమున కేల బోవు? తప్పక పోగల వనియే తోచుచున్నది. బ్రహ్మహృదయమును బ్రవేశించి జరుగఁగల విషయము నెవ రెఱింగెను? అనగా దైవానుకూల్యము కూడ నీ విషయమం దుండవచ్చును. మఱియు నీ కింతవఱకును పెండ్లి కాలేదు గదా. సౌందర్యస్వభావములకు నీయం దేమి తక్కువ. అన్నియు సమగ్రముగ నీయం దొనఁగూడియున్నవి. కావున నీ వతనిచేతియందుఁ బడగలవు.

శ్లో॥ నిశా శశాంకం శివయా గిరీశం
శ్రియా హరిం యోజయతః ప్రతీతః।
విధేరపి స్వారసికః ప్రయాసః
పరస్పరం యోగ్యసమాగమాయ॥ ౪౮

ప. వి. నిశా। శశాంకం। శివయా। గిరీశం। శ్రియా। హరిం। యోజయతః। ప్రతీతః। విధోః। అపి। స్వారసికః। ప్రయాసః। పరస్పరం। యోగ్యసమాగమాయ।

టీక॥ నిశా = రాత్రితో, శశాంకం = చంద్రుని, శివయా = పార్వతితో, గిరీశం = శివుని, శ్రియా = లక్ష్మితో, హరిం చ = విష్ణువును, యోజయతః = కూర్చుచున్న, విధేః = బ్రహ్మయొక్క, ప్రయాసోఽపి = ప్రయత్నమును, పరస్పరం = ఒండొరులకు, యోగ్యసమాగమాయ =

అనురూపుల కలయికకై, స్వారసికః = స్వాభావికముగ నేర్పడినదిగ, ప్రతీతః = తెలియఁబడినది.

సమాసములు :

స్వారసికః:- స్వరసేన ప్రవృత్తః = స్వారసికః.

యోగ్యసమాగమాయ:- యోగ్యయోస్సమాగమః = యోగ్యసమాగమః. తస్మై = యోగ్యసమాగమాయ.

భావము :

అనురూపు లగు వధూవరులను గలుపుటలో ప్రయత్నము స్వభావసిద్ధముగనే యుండు నని ప్రసిద్ధము. ఏల యనగా- ఆ బ్రహ్మ రాత్రితో చంద్రుని, పార్వతితో శివుని, లక్ష్మితో విష్ణువును గలిపి యున్నాడు. ఈ దృష్టాంతములవలన బ్రహ్మకు ననురూపులను గలుపుటలో స్వాభావిక మయిన ప్రయత్న ముండు నని తెలియుచున్నది. కావున నవ్విధముగనే నీతో నలుని గూర్చు నని తోచుచున్నది.

శ్లో॥ వేలాతిగస్త్రైణగుణాబ్ధివేణీ
న యోగయోగ్యాఽసి నలేతరేణ।
సందృర్భ్యతే దర్భగుణేన మల్లీ
మాలా న మృద్వీ భృశకర్కశేన॥ ౪౯

ప. వి. వేలాతిగస్త్రైణగుణాబ్ధివేణీ । న । యోగయోగ్యా । అసి । నలేతరేణ । సందృర్భ్యతే । దర్భగుణేన । మల్లీమాలా । న।మృద్వీ । భృశకర్కశేన ।

టీక॥ వేలాతిగస్త్రైణగుణాబ్ధివేణీ: వేలా = హద్దును, అతిగ = మించినటు వంటి, (అనగా నెల్లలేని) స్త్రైణ = స్త్రీలకు సంబంధించిన, గుణ = గుణము లనెడు, అబ్ధి = సముద్రముయొక్క, వేణీ = ప్రవాహ మైన, [త్వం = నీవు] నలేతరేణ = నలునికంటె భిన్న మగు వానితో, యోగ యోగ్యా = సంబంధమున కర్హురాలుగ, నాఽసి = కావు. [తథా హి = అది యట్లే యగును, ఏల యనగా] మృద్వీ = మృదు వైన, మల్లీ మాలా = మల్లెపూలదండ, భృశకర్కశేన = మిక్కిలి కఠిన మైన, దర్భగుణేన = దర్భమయ మైన దారముతో, న సందృర్భ్యతే = కట్టఁబడదు.

ఇచ్చట దమయంతీ నలేతరులకు, మల్లీమాలా–దర్భగుణములతో బింబప్రతిబింబభావమున సామ్యము సంపాదించుటవలన దృష్టాంతాలంకారము. అది యుభయవాక్యార్థములయందును నజ్ క్రియార్థగోచర మగుట వలన వ్యతిరేకముఖ మగు దృష్టాంతాలంకారము.

సమాసములు :–

వేలాతిగస్థైర్యగుణాబ్ధివేణీ:– వేలామతిగచ్ఛంతీతి = వేలాతిగాః, స్థైర్యమిమే = స్థైర్యాః, స్థైర్యాశ్చ తే గుణాశ్చ = స్థైర్యగుణాః, వేలాతిగాశ్చ తే స్థైర్యగుణాశ్చ = వేలాతిగస్థైర్యగుణాః, వేలాతిగస్థైర్యగుణా ఏవ అబ్ధిః = వేలాతిగస్థైర్యగుణాబ్ధిః. వేలాతిగస్థైర్యగుణాబ్ధేః వేణీ = వేలాతిగస్థైర్యగుణాబ్ధివేణీ.

యోగయోగ్యా:– యోగస్య యోగ్యా = యోగయోగ్యా.

దర్భగుణేన:– దర్భమయశ్చాసౌ గుణశ్చ = దర్భగుణః, తేన = దర్భగుణేన.

మల్లీమాలా:– మల్లీనాం మాలా = మల్లీమాలా.

భృశకర్కశేన:– భృశం కర్కశః = భృశకర్కశః, తేన = భృశకర్కశేన.

భావము :

నీ వెల్లలేని స్థైర్యగుణము లను సముద్రమునకు ప్రవాహ మైనదానవు. కావున నీవంటి కన్యకు నలునికంటె భిన్న మయినవాఁ డెవ్వడును వివాహమున కర్హుఁడు గాడు. కావున నీవు నలుని వివాహమాడుట యుక్తము. లోకమున మల్లెదండలను మిగుల కఠిన మయిన దర్భలదారముతో నెవ్వరును కట్టరు. మృదు వైన మల్లెదండకు మృదు వైన దార మెట్లు తగునో యట్లే నీవంటి గుణవంతురాలికి నలునివంటి గుణవంతుడే యర్హుఁడు.

శ్లో॥ విధిం వధూసృష్టిమప్యచ్ఛమేవ
తద్యానయుగ్యే నలకేళియోగ్యామ్।
త్వన్నామవర్ణా ఇవ కర్ణపీతా
మయాఽస్య సంక్రీడతి చక్రచక్రే॥ ౫౦

ప. వి. విధిం। వధూసృష్టిమ్। అపృచ్ఛమ్।ఏవ। తద్యానయుగ్యః। నలకేళియోగ్యామ్। త్వన్నామవర్ణాః। ఇవ। కర్ణపీతాః। మయా। అస్య। సంక్రీడతి। చక్రచక్రే।

టీక॥ [కించ = మఱియు] విధిం = బ్రహ్మను, నలకేళియోగ్యామ్: నల = నలునియొక్క, కేళి = క్రీడకు. యోగ్యం = తగిన, వధూసృష్టిం = స్త్రీ సృష్టిని గూర్చి, తద్యానయుగ్యః: తత్ = ఆ బ్రహ్మయొక్క, యాన = రథమునకు, యుగ్యః = ఈడ్చునట్టి జంతువుగ, అహం = నేను, అపృచ్ఛమేవ = అడిగినాడను. మయా = నాచే, అస్య = అతని రథము యొక్క, చక్రచక్రే: చక్ర = చక్రములయొక్క, చక్రే = సమూహము, సంక్రీడతి సతి = శబ్దించుచుండగా, త్వన్నామవర్ణాః: త్వత్ = నీయొక్క, నామ = పేరునందలి, వర్ణాః = అక్షరములు. కర్ణపీతా ఇవ = చెవులచే విన(బడినవిగ నుండినవి.

సమాసములు :

వధూసృష్టిమ్:- వధ్వాః సృష్టిః = వధూసృష్టిః, తామ్ = వధూసృష్టిమ్.
తద్యానయుగ్యః:- తస్య యానమ్ = తద్యానమ్. యుగం వహతీతి = యుగ్యః, తద్యానస్య యుగ్యః = తద్యానయుగ్యః.

నలకేళియోగ్యామ్:- నలస్య కేళిః = నలకేళిః, నలకేళేః యోగ్యా = నలకేళియోగ్యా. తాం = నలకేళియోగ్యామ్.

త్వన్నామవర్ణాః:- తవ నామ = త్వన్నామ, త్వన్నామ్నః వర్ణాః = త్వన్నామవర్ణాః.
కర్ణపీతాః:- కర్ణాభ్యాం పీతాః = కర్ణపీతాః.

భావము :

నేను బ్రహ్మకు రథమును లాగువాడనుగ బరిచితుడ నై నలునికేళికి ఒగిన స్త్రీసృష్టిని గూర్చి యడిగితిని. అతని రథచక్రములు శబ్దించుచుండగా 'దమయంతి' యను నీపేరునందలి యక్షరములనే బ్రహ్మ పలికినట్లుగ నేను వింటిని. కావున నిన్ను నలునకు దగిన వధువుగ బ్రహ్మ సృజించెను.

శ్లో॥ అన్యేన పత్యా త్వయి యోజితాయాం
విజ్ఞత్వకీర్త్యా గతజన్మనో వా।
జనాపవాదార్ణవముత్తరీతుం
విధా విధాతుః కతమా తరీ స్యాత్॥ ౫౧

ప. వి. అన్యేన। పత్యా। త్వయి। యోజితాయాం। విజ్ఞత్వకీర్త్యా। గతజన్మనః। వా। జనాపవాదార్ణవమ్। ఉత్తరీతుం। విధా। విధాతుః। కతమా। తరీ। స్యాత్।

టీక॥ (కించ = మఱియు) అన్యేన = నలునికంటె నితరు డైన, పత్యా = భర్తతో, త్వయి = నీవు, యోజితాయాం సత్యాం = కూర్చబడినదానవు కాగా, విజ్ఞత్వకీర్త్యాః విజ్ఞత్వ = వివేకవంతు డను భావమువలన నేర్పడిన, కీర్త్యా = యశస్సుచే, గతజన్మనః: గత = గతించిన, జన్మనః = జన్మముగల, విధాతుర్వా = బ్రహ్మకు గూడ, జనాపవాదార్ణవమ్: జన = జనులయొక్క, అపవాద = అపవాద మను, అర్ణవం = సముద్ర మును, ఉత్తరీతుం = దాటుటకు, కతమా విధా = ఏవిధమయిన, తరీ = ఓడ, స్యాత్ = ఉండును.

సమాసములు :

విజ్ఞత్వకీర్త్యాః- విజ్ఞస్య భావః = విజ్ఞత్వమ్, విజ్ఞత్వేన కీర్తిః = విజ్ఞత్వ కీర్తిః, తయా, విజ్ఞత్వకీర్త్యా.
గతజన్మనః:- గతం జన్మ యస్య సః = గతజన్మా, తస్య = గతజన్మనః

జనాపవాదార్ణవమ్:- జనానామపవాదః = జనాపవాదః, జనాపవాద ఏవ అర్ణవః = జనాపవాదార్ణవః, తమ్ = జనాపవాదార్ణవమ్.

భావము :

ఏ నొకవేళ బ్రహ్మ నలునికంటె భిన్న మయిన భర్తతో గూర్చినచో చిరకాలము విజ్ఞానవంతు డను కీర్తితో జన్మము గడుపుకొనుచున్న యతడు తప్పక జనాపవాదమునకు గుఱి కాగలడు. అతని కీ జనాపవాద మను సముద్ర

మును తరించుటకు నెవ్వీధ మైన యోడ ల భిం చు ను ? అనగా నెవ్వీధ మైన యోడయు లభింపదు. జనాపవాదసాగరమున నత డు తప్పక మునుగవలసియే యుండును. కాన నీకు నలేతరు డెవ్వడును భర్త కాఁజాలడు.

శ్లో॥ ఆస్తాం తదప్ర స్తుతచింతయాఽలం
మయాఽపి తన్వీ శ్ర మితాఽతివేలమ్।
సోఽహం తదాగః పరిమార్ష్టుకామ
స్త్వదీప్సితం కిం విదధేఽభిధేహి॥ ౫౭

ప. వి. ఆస్తాం। తత్। అప్రస్తుతచింతయా। అలం। మయా। అపి। తన్వీ। శ్రమితా। అతివేలమ్। సః। అహం। తత్। ఆగః। పరిమార్ష్టుకామః। తవ। ఈప్సితం। కిం। విదధే। అభిధేహి।

టీక॥ తత్ = ఆ ముందు జెప్పఁబడిన విషయము, ఆస్తామ్ = ఉండనిమ్ము, అప్రస్తుతచింతయా = అప్రకృతవిషయము నాలోచించుటతో, అలం = చాలును, [కింతు = కాని] హేతన్వి = ఓ కృశాంగీ, మయా = నాచే, అతివేలమ్ = మిక్కిలి, శ్రమితా = కష్టము నొందింపఁబడినదానవుగ, అసి = అగుచున్నావు, తత్ = ఆ శ్రమను బెట్టుట యను, ఆగః = అపరాధమును, పరిమార్ష్టుకామః = పోగొట్టుకొనఁ గోరిన, సోఽహం = అట్టి నేను, తవ = నీయొక్క, ఈప్సితమ్ = ఇష్టమును, కిం = దేనిని, విదధే = చేయుదును, అభిధేహి = చెప్పుము.

సమాసములు :

అప్రస్తుతచింతయా:- న ప్రస్తుతమ్ = అప్రస్తుతమ్, అప్ర స్తుతస్య చింతా = అప్రస్తుతచింతా, తయా, అప్రస్తుతచింతయా.

అతివేలమ్:- వేలమతిక్రాంతం యథా తథా = అతివేలమ్.

పరిమార్ష్టుకామ:- పరిమార్ష్టుం కామః యస్య సః = పరిమార్ష్టుకామః.

భావము :

ఆవిషయ మిఁక నుండనిమ్ము. అప్రస్తుత మగు నావిషయములను గూర్చి యాలోచింపఁ బనిలేదు. ప్రస్తుతవిషయముల నాలోచించుకొనెదము. కృశాంగి వైన

నీవు నావలనఁ జాల శ్రమ పరుచఁబడితివి. నే నాయపరాధముఁ దొలగించుకొను టకై నీ కేదైనను ప్రియముఁ జేయనెంచుచున్నాను. దేనిఁ జేయఁగోరుచువో తెలుపుము.

శ్లో॥ ఇతీరయిత్వా విరరామ పత్రీ
స రాజపుత్రీహృదయం బుభుత్సుః ।
హ్రదే గభీరే హృది చావగాఢే
శంసంతి కార్యావతరం హి సంతః॥ ౫౩

ప. వి. ఇతి । ఈరయిత్వా । విరరామ । పత్రీ । సః । రాజపుత్రీహృదయం । బుభుత్సుః । హ్రదే । గభీరే । హృది । చ । అవగాఢే । శంసంతి । కార్యావతరం । హి । సంతః ।

తీక॥ సః = ఆ, పత్రీ = హంస, ఇతి = ఇట్లు, ఈరయిత్వా = చెప్పి, రాజపుత్రీహృదయం: రాజపుత్రీ = భీమనరేంద్రుని పుత్రిక యగు దమయంతి యొక్క, హృదయం = చిత్తమును, బుభుత్సుః = తెలిసికొనఁ గోరిన దై, విరరామ = ఊరక యుండెను. (తథాహి = అది యట్లే కాఁదగును, ఏలయనగా) సంతః = కార్యముఁ దెలిసిన సత్పురుషులు, గభీరే = లోతైన, హృది = హృదయము, హ్రదే = కొలను, అవగాఢే = ప్రవేశించి చూడఁ బడినది కాగా, కార్యావతరం; కార్య = స్నానాదికార్యముల యొక్కయు, కర్తవ్య మైన రహస్యవచనము యొక్కయు,) అవతరం = అవతరణమును (ప్రస్తావనను,) శంసంతి = చెప్పుదురు.

సత్పురుషులు హృదయము, హ్రదము ప్రవేశించి చూడఁబడిన పుడే కార్యావతరమును చెప్పుదు రను సామాన్యార్థముచే రాజపుత్రీ హృదయమును దెలియఁ గోరి హంస మాట్లాడుట విరమించె ననుఁ విశేషము సమర్థింపఁబడుటవలన నిట నర్థాంతరన్యాసాలంకారము.

సమాసములు :

రాజపుత్రీహృదయమ్:- రాజ్ఞః పుత్రీ = రాజపుత్రీ, రాజపుత్ర్యాః హృదయమ్ = రాజపుత్రీహృదయమ్, తత్ = రాజపుత్రీహృదయమ్.

బుధుత్సుః :— బోద్ధుమిచ్ఛుః = బుధుత్సుః.
కార్యావతరమ్ :— కార్యస్య అవతరః = కార్యావతరః. తమ్ = కార్యావతరమ్.

భావము :

ఇవ్విధముగ హంస దమయంతికిఁ జెప్పి యామె హృదయమును దెలియఁ గోరి మఱల మాట్లాడక యూరక యుండినది, కార్యజ్ఞురా లైన దియు (లోతైన దియు,) నగు హృదయమును [జలాశయమును,] తెలిసికొనక [ప్రవేశింపక,] కార్యప్రస్తావమును [స్నానాదికార్యారంభమునుఁ] జేయరు. కావున హంస దమయంతీ హృదయమును దెలిసికొనునంతవరకును నలప్రస్తావముఁ జేయకయుండినది.

శ్లో॥ కించిత్తిరశ్చీనవిలోలమౌలి
ర్విచింత్య వాచం మనసా ముహూర్తమ్।
పతత్రిణం సా పృథివీంద్రపుత్రీ
జగాద వక్త్రేణ తృణీకృతేందుః॥ ౫౪

ప. వి. కించిత్, తిరశ్చీనవిలోలమౌలిః, విచింత్య, వాచం, మనసా, ముహూర్తమ్, పతత్రిణం, సా, పృథివీంద్రపుత్రీ, జగాద, వక్త్రేణ, తృణీకృతేందుః.

టీక॥ కించిత్తిరశ్చీనవిలోలమౌలిః; కించిత్ = కొంచము, తిరశ్చీన = స్వభావముచే నడ్డముగా నుంచఁబడినదియు, విలోల = నలిగినదియు నగు, మౌళిః = తలపైని వెండ్రుకలముడి గల దై, వక్త్రేణ = ముఖముచే, తృణీకృతేందుః; తృణీకృత = తిరస్కరింపఁబడిన, ఇందుః = చంద్రుడుగల, పృథివీంద్రపుత్రీ = పృథివీంద్ర = భీమనరపాలునియొక్క, పుత్రీ = కుమార్తె యగు దమయంతి, ముహూర్తం = కొంతకాలము, మనసా = మనస్సుచే, వాచం = చెప్పఁ దగిన విషయమును, విచింత్య = ఆలోచించి, పతత్రిణం = పక్షినిఁ గూర్చి, జగాద = పలికెను.

సమాసములు :-

కించిత్తిరశ్చీనవిలోలమౌలిః :- కించిత్ తిరశ్చీనా = కించి త్తిరశ్చీనా. విలోలా చ సా మౌలిశ్చ = విలోలమౌలిః, కించి త్తిరశ్చీనా విలోలమౌలిః యస్యాస్సా = కించి త్తిరశ్చీనవిలోలమౌలిః.

పృథివీంద్రపుత్రీ :- పృథివ్యాః ఇంద్రః = పృథివీంద్రః. పృథివీంద్రస్య పుత్రీ = పృథివీంద్రపుత్రీ.

తృణీకృతేందుః :- అతృణం తృణం సమ్పద్యమానః కృతః = తృణీ కృతః. తృణీకృతః ఇందుః యేన సః = తృణీకృతేందుః.

భావము :

ఆహంస మాట్లాడి యూరక యుండగనే యాదమయంతి కొంచెము కాలము తల నడ్డముగా వాల్చి నలిగిన జడముడిగలదై ముహూర్తకాలము హంసకు జెప్పదలచిన విషయమును గూర్చి యాలోచించి చెప్పినది. అత్తఱి పరిశ్రమచే నలిగిన తలముడి గలిగి తలవాల్చి యాలోచనచేయుచున్న యాదమయంతి మోము చంద్రు నతిశయించి మిక్కిలి రమణీయముగ నుండినది.

శ్లో॥ ధిక్చాపలే వత్సిమవత్సలత్వం
యత్ప్రేరణాదు త్తరళీభవన్త్యా।
సమీరసంగాదివ నీరభంగ్యా
మయా తటస్థ స్త్వముపద్రుతోఽసి॥ ××

ప. వి. ధిక్ । చాపలే । వత్సిమవత్సలత్వం। యత్ప్రేరణాత్। ఉత్తరళీభవంత్యా। సమీరభంగాత్ । ఇవ । నీరభంగ్యా । మయా । తటస్థః । త్వమ్ । ఉపద్రుతః । అసి ।

టీ॥ చాపలే = చపలకార్యమందు, వత్సిమవత్సలత్వం: వత్సిమ = బాల్యము వలన గలిన, వత్సలత్వం = ఆసక్తిని గూర్చి. ధిక్ = ఛీ యని విందిం చుట యుక్తము [ఏల యనగా]. యత్ప్రేరణాత్: యత్ = ఏచాపలా సక్తియొక్క, ప్రేరణాత్ = ప్రేరణమువలన, ఉత్తరళీభవంత్యా = చంచల మైన, మయా = నాచేత, సమీరభంగాత్ = గాలిదెబ్బవలన, ఉత్త

రభీభవంత్యా = ఇటు నటు కదలుచున్న, నీరభంగ్యేవ = నీటియలచేత వలె, తటస్థః = ఉదాసీన మైనదియు [గట్టునందుండునదియు నగు.] త్వం = నీవు, ఉపద్రుతః = ఉపద్రవము చేయఁబడినవాఁడవుగ, అసి = అగుచున్నావు.

బాల్యాసక్తి ప్రయుక్తచాపలప్రేరిత యగు దమయంతికి సమీర భంగప్రయుక్తనీరభంగికిని; తటస్థహంసకును తటస్థవృక్షమునకు నౌప మ్యము జెప్పుటవలన నుపమాలంకారము.

సమాసములు:

చాపలే :– చపలస్య కర్మ = చాపలమ్, తస్మిన్ = చాపలే.

వత్సిమవత్సలత్వమ్ :– వత్సస్య భావః = వత్సిమా, వత్సలస్య భావః = వత్సలత్వమ్, వత్సిమ్నా వత్సలత్వమ్ = వత్సిమవత్సలత్వమ్.

యత్ప్రేరణాన్ :– యస్య ప్రేరణమ్ = యత్ప్రేరణమ్; తస్మాత్ = యత్ప్రేరణాత్.

ఉత్తరలీభవంత్యా :– అనుత్తరలా ఉత్తరలా భవంతీ = ఉత్తరలీ భవంతీ, తయా = ఉత్తరలీభవంత్యా.

సమీరభంగాత్ :– సమీరస్య భంగః, సమీరభంగః, తస్మాత్ = సమీర భంగాత్.

నీరభంగ్యా :– నీరస్య భంగిః = నీరభంగిః. తయా = నీరభంగ్యా.

తటస్థః :– తటే తిష్ఠతీతి = తటస్థః.

భావము :

దమయంతి హంసను గూర్చి యిట్లు చెప్పుచున్నది–హంసను పట్టుట మున్నగుకార్యములు నాపలములు. బాల్యమువలన వానియం దాసక్తి యేర్పడు చున్నది. అట్టి యాసక్తి మిక్కిలి గర్హింపఁదగినది. ఏల యనగా–ఆచాపలాసక్తి వలన నేను ప్రేరితురా లై, గాలితాకిడివలన నిటు నటు కదలుచున్న నీటియలలచే తటస్థ మైన వృక్షము బాధింపఁబడినట్లు తటస్థుఁడ వైన నీవు బాధింపఁబడి తివి. అలలతాకిడిచే తటస్థ మైన [గట్టునందున్న] వృక్షము పడిపోవుట సహ జము. అట్లే తటస్థ మైన [ఉదాసీనుఁడ వైన] నీవును బాధింపఁబడితివి. కాన దానిని సహింపఁ గోరితి నని యాశయము,

శ్లో॥ ఆదర్శతాం స్వచ్ఛతయా ప్రయాసి
సతాం స తావత్ఖలు దర్శనీయః ।
ఆగః పురస్కుర్వతి సాఽఽగసీం మాం
యస్యాఽఽత్మనీదం ప్రతిబింబితం తే॥ ౫౬

ప వి. ఆదర్శతాం । స్వచ్ఛతయా । ప్రయాసి । సతాం । సః । తావత్ । ఖలు । దర్శనీయః । ఆగః । పురస్కుర్వతి । సాఽఽగసీం । మాం । యస్య । ఆత్మని । ఇదం । ప్రతిబింబితం । తే ।

టీక॥ స్వచ్ఛతయా = నిర్మలముగ నుండుటచే, ఆదర్శతాం = అద్దముగ నుండుటను, ప్రయాసి = పొందుచున్నావు, [కుతః = ఏల యనగా] యస్య = ఏస్వచ్ఛ మైన, తే = నీకు సంబంధించిన, సాగసీం = అపరాధ ముతో గూడిన, మాం = నన్ను, పురస్కుర్వతి = పూజించుచున్నటు వంటి, (ఎదుట నుంచుకొనుచున్నటువంటి) ఆత్మని = బుద్ధియందును, (స్వరూప మందును,) ఇదం = నాకు సంబంధించిన దైన, ఆగః = అపరాధము, ప్రతిబింబితం = ప్రతిఫలించినది, సః = ఆయర్థము, సతాం = సత్పురుషులకు, తావత్ = మొదట, దర్శనీయః = దర్శింపదగినది.

ఇచ్చట హంస యావర్శ మయిన దని చెప్పుటవలన రూపకా లంకారము.

తెల్లవారగనే తొలుత గోరోచనమును, చందనమును, బంగా రును, మృదంగమును, అద్దమును, మణిని గురుపును, అగ్నిని, సూర్యునిఁ జూచుట శ్రేయస్కర మను శాస్త్రము ననుసరించి యిచ్చట స్వచ్ఛతాదిగుణములచే నద్దముగా వర్ణిత మగు హంసను జూచుట భావి శుభాశంసక మని సూచితము.

సమాసములు :-

ఆదర్శతామ్ :- ఆదృశ్యతే పురోగతవస్తురూపమస్మిన్నితి = ఆదర్శః, ఆదర్శస్య భావః = ఆదర్శతా, తామ్ = ఆదర్శతామ్.
సాఽఽగసీమ్ :- ఆగసా సహ వర్తత ఇతి = సాగాః, తాం = సాఽఽగసీమ్.

భావము :

ఓ హంసా! స్వచ్ఛత్వ మను గుణము నీయం దుండుటవలన నీయందు నెదుట నున్న వస్తువులు ప్రతిఫలించును. కాన నద్దముగ నీ వైతివి. అపరాధిని యగు నన్ను నీవు ముం దుంచుకొనుటవలన నాయపరాధము నీయందు ప్రతిబిం బించినది.అద్దమున నెదుట నున్న వస్తువులు వానిధర్మములు ప్రతిబింబించుట సహజము కదా.కాన నీయపరాధ మెద్దియును లేదు.నాయపరాధమే నీయెద సంక్రమించినది. అద్దము వలె పరమపరిశుద్ధ మైనదానవు. తెల్లవారగనే తొలిత దర్శింవఁదగిన వస్తువులలో నద్దము కూడ నొక్కటిగఁ బేర్కొనఁబడినది.కాన నట్టియద్ద మైన నీవు ప్రథమదర్శనీయుఁడ వై పూజ్యఁ దగుచున్నావు.

శ్లో॥ అనార్యమప్యాచరితం కుమార్యా
భవాన్ మమ క్షామ్యతు సౌమ్య తావత్।
హంసోఽపి దేవాంశతయాఽసి వంద్యః
శ్రీవత్సలక్ష్మేవ హి మత్స్యమూర్తిః॥ ౫౭

ప వి. అనార్యమ్। అపి। ఆచరితం। కుమార్యాః। భవాన్। మమ। క్షామ్యతు। సౌమ్య। తావత్। హంసః। అపి। దేవాంశతయా। అసి। వంద్యః। శ్రీవత్సలక్ష్మ। ఇవ। హి। మత్స్యమూర్తిః।

టీక॥ హేసౌమ్య = ఓసౌమ్యుఁడా। భవాన్ = పూజ్యఁడ వైన నీవు, కుమార్యాః = బాలిక యగు, మమ = నాయొక్క. అనార్యం = దుష్ట మైన, ఆచరితం = నడవడికను. అనగా నిన్నుపద్రవపఱచుట యను చేష్టిత మును, క్షామ్యతు = క్షమింపుము. హంసోఽపి = హంసపక్షి యైనను, (త్వం = నీవు) దేవాంశతయా = భగవదంశముగ నుండుటచే, మత్స్య మూర్తిః = మత్స్యశరీరము గల్గియున్నను, శ్రీవత్సలక్ష్మేవ = (శ్రీవత్స మను చిహ్నమును ధరించిన) విష్ణువువలె, వంద్యః = నమస్కరింపఁ దగినవాఁడవుగ, అసి = అగుదువు.

ఇచ్చ తిర్యగ్జంతు వైన హంసకు మత్స్యమూర్తి యగు విష్ణు వుతో సామ్యము చెప్పుటవలన నుపమాలంకారము.

సమాసములు :

అనార్యమ్ :- న ఆర్యం = అనార్యం, తత్ = అనార్యమ్.

దేవాంశతయా :- దేవస్య అంశః = దేవాంశః, దేవాంశస్య భావః = దేవాంశతా, తయా = దేవాంశతయా.

శ్రీవత్సలక్ష్మ :- శ్రీవత్స ఇతి లక్ష్మ యస్య సః = శ్రీవత్సలక్ష్మ.

మత్స్యమూర్తిః :- మత్స్యః మూర్తిః యస్య సః = మత్స్యమూర్తిః.

భావము :

ఓసౌమ్యుడా! పూజ్యుడవైన నీవు బాలిక యగు నాయొక్క తుంటరినడవడికను క్షమింపుము. అజ్ఞానముచే నిన్ను బాధించితిని. హంసవైన నీవు పక్షివైనను భగవదంశ మగుటచే నెల్లప్పుడు నమస్కరింపఁ దగినవాఁడవు. ఏలయనగా,మత్స్యమూర్తి యైనను శ్రీమహావిష్ణువు లోకమునకు వంద్యుడే యగుచున్నాడు.

శ్లో॥ మత్ప్రీతిమాధిత్ససి కాం త్వదీక్షా
ముదం మదక్ష్ణోరపి యాతిశేతామ్ ।
నిజామృతైర్లోచనసేచనాద్వా
పృథక్కిమిందుః సృజతి ప్రజానామ్॥ ౫౮

ప. వి. మత్ప్రీతిమ్ । ఆధిత్ససి । కాం।త్వదీక్షాముదమ్ । మదక్ష్ణోః । అపి । యా । అతిశేతామ్ । నిజామృతైః । లోచనసేచనాత్ । వా । పృథక్ । కిమ్ । ఇందుః । సృజతి । ప్రజానామ్ ।

టీక॥ కాం = ఏ, మత్ప్రీతిం = నా కిష్ట మయిన విషయమును, ఆధిత్ససి = చేయఁగోరుచున్నావు, యా = ఏప్రీతివిషయ మైన కార్యము, మదక్ష్ణోః = నాకన్నులకు, త్వదీక్షాముదం = నిన్నుఁ జూచు సంతోషమును, అతిశేతామ్ = మించును. ఇందుః = చంద్రుఁడు, ప్రజానాం = జనులకు, నిజామృతైః; నిజ = తనయందలి, అమృతైః = అమృతములచే, లోచనసేచనాత్ = నేత్రములను దడుపుటకంటె, పృథక్ = వేఱుగా, కిం వా = ఏమి, సృజతి = చేయుచున్నాఁడు.

ఇచ్చట హంసదర్శనజన్యనేత్రానందమునకును చంద్రదర్శన జన్యనేత్రానందమునకును బింబప్రతిబింబభావముచే సామ్యము జెప్పుట వలన దృష్టాంతాలంకారము.

సమాసములు :

మత్ప్రీతిమ్ :- మమ ప్రీతిః = మత్ప్రీతిః, తామ్ = మత్ప్రీతిమ్.

త్వదీక్షాముదమ్ :-తవ ఈక్షా = త్వదీక్షా, త్వదీక్షాయాః ముత్ = త్వదీక్షా ముత్, తామ్ = త్వదీక్షాముదమ్.

మదక్ష్ణోః :- మమ అక్షిణీ = మదక్షిణీ, తయోః = మదక్ష్ణోః.

నిజామృతైః :- నిజాని చ తాని అమృతాని చ = నిజామృతాని, తైః = నిజామృతైః.

లోచనసేచనాత్ :- లోచనయోః సేచనమ్ = లోచనసేచనమ్, తస్మాత్ = లోచనసేచనాత్.

భావము :

ఓహంసా! నీవు నాకుఁ బ్రీతిగొల్పు పనిని దేనిని చేయఁ గోరుచున్నావు, ఆప్రియ మైన కార్యము నానేత్రములకు నిన్నుజూచుచుండుటచేఁ గల్గు నానంద మును గూడ మించియుండును;నాకు నిన్నుజూచుటవలనఁ గల్గు సంతోషమును మించినది మఱియొండు లేదు గదా. చంద్రుఁడు తన యమృతధారలచే ప్రజల నేత్రములకుఁ జలువ నొసంగుటకంటె మఱొకటి యమి చేయఁగలఁడు.అట్లే నీవును నీదర్శనానందమును మించిన మఱియొక యిష్టమును దేనినిఁ చేయుదువు. దానిని మించిన ప్రియ మైన వస్తు వేదియు నాకు లేదని యాశయము.

శ్లో॥ మనస్తు యం నోజ్ఝతి జాతు యాతు
మనోరథః కంఠపథం కథం సః ।
కా నామ బాలా ద్విజరాజపాణి
గ్రహాభిలాషం కథయేదభిజ్ఞా॥ ౫౯

ప. వి. మనః । తు । యం । న । ఉజ్ఝతి । జాతు । యాతు । మనోరథః । కంఠ పథం । కథం । సః । కా । నాము । బాలా । ద్విజరాజపాణిగ్రహాభిలాషం । కథయేత్ । అభిజ్ఞా ।

టీక॥ మనః = నామనస్సు, యం = ఏమనోరథమును, జాతు = ఒకప్పుడును, నోజ్ఝతి = విడువదో, సః = ఆ, మనోరథః = కోరిక, కంథపథమ్ = వాఙ్మార్గమును (సమీపభూమిని) కథం = ఎట్లు, యాతు = పొందును, కుతః = ఏల యనగా, అభిజ్ఞా = వివేకముగల, కా నామ బాలా = ఏ తొయ్యలి, ద్విజరాజపాణిగ్రహాభిలాషమ్; ద్విజరాజ = చంద్రునియొక్క, పాణిగ్రహ = చేతితో గ్రహణము నందలి, అభిలాషం = కోరికను, (ద్విజ = ఓపక్షీ! రాజపాణిగ్రహాభిలాషమ్, రాజ = రాజైన నలుని యొక్క, పాణిగ్రహ = పాణిగ్రహణ మందలి, అభిలాషమ్ = కోరికను) కథయేత్ = చెప్పును.

మనస్సు మనోరథమును బట్టుకొనినందువలన నది వెలుపలికి వచ్చుట దుష్కర మను వాక్యార్థమునకును; ఏవివేకవతి చంద్రుని జేత బట్ట నెంచు నను వాక్యార్థమునకును బింబప్రతిబింబభావాపన్న మగు నౌపమ్య ముండుటవలన దృష్టాంతాలంకారము.

సమాసములు :

కంథపథమ్ :- కంథస్య పంథాః = కంథపథః, తమ్ = కంథపథమ్.

ద్విజరాజపాణిగ్రహాభిలాషమ్ :- ద్విజానాం రాజా = ద్విజరాజః, పాణినా గ్రహః = పాణిగ్రహః, ద్విజరాజస్య పాణిగ్రహః = ద్విజరాజపాణిగ్రహః, ద్విజరాజపాణిగ్రహే అభిలాషః = ద్విజరాజపాణిగ్రహాభిలాషః, తమ్ = ద్విజరాజపాణిగ్రహాభిలాషమ్.

భావము :

నలుఁడు బరిణయ మాడవలయు ననుకోరికను మనస్సు పట్టియుంచినది. కావున నాకోరిక మనస్సును వీడి కంథమునొద్దకు వచ్చుటకే సాధ్యము కాక యున్నది. లోన బంధింపఁబడిన వస్తువు వెలుపలికి రాజాలదు గదా! కావున నల విషయక మనోరథముఁ జెప్పఁజాలకున్నాను. లోకమున వివేకము గల యే స్త్రీ చంద్రునిఁ జేతితోఁ బట్టగల నని చెప్పను. (ఏబాలిక రాజును వివాహమాడఁగల నని చెప్పఁగలదు) కావున చంద్రునిఁ జేతఁ బట్టుట యెంత కష్టమో నలుని బరిణయమాడుటయు నంత కష్ట మయినది.

శ్లో॥ వాచం తదీయాం పరిపీయ మృద్వీం
మృద్వీకయా తుల్యరసాం స హంసః ।
తత్యాజ తోషం పరపుష్టఘుష్టే
ఘృణాం చ వీణాక్వణితే వితేనే॥ ౬౦

ప. వి. వాచం । తదీయాం । పరిపీయ । మృద్వీం । మృద్వీకయా । తుల్యరసాం। సః । హంసః । తత్యాజ । తోషం । పరపుష్టఘుష్టే । ఘృణాం । చ । వీణా క్వణితే । వితేనే ।

టీక॥ సః = ఆ, హంసః = హంస, మృద్వీకయా = ద్రాక్షతో, తుల్యరసాం = సమాన మగు రుచిగల, మృద్వీం = మధురాక్షరములతో గూడిన, తదీయాం = ఆదమయంతికి సంబంధించిన, వాచం = వాక్కును, పరిపీయ = మిక్కిలి శ్రద్ధతో నాలకించి, పరపుష్టఘుష్టే: పరపుష్ట = కోకిల యొక్క, ఘుష్టే = కూతయందు, తోషం = సంతోషమును, తత్యాజ = వదలిపెట్టెను, వీణాక్వణితే = వీణానాదమందు, ఘృణాం చ = ఏవ గింపును, వితేనే = చేసెను.

సమాసములు :

తదీయామ్ :- తస్యాః ఇయం = తదీయా, తామ్ = తదీయామ్.

తుల్యరసామ్ :- తుల్యః రసః యస్యాస్సా = తుల్యరసా, తామ్ = తుల్య రసామ్.

పరపుష్టఘుష్టే:- పరైః పుష్టాః = పరపుష్టాః, పరపుష్టానాం ఘుష్టమ్ = పరపుష్టఘుష్టమ్, తస్మిన్ = పరపుష్టఘుష్టే.

వీణాక్వణితే :- వీణాయాః క్వణితమ్ = వీణాక్వణితమ్, తస్మిన్ = వీణాక్వణితే.

భావము :

ఆహంస ద్రాక్షవలె మధుర మైన దమయంతిపలుకును మిక్కిలి శ్రద్ధతో నాలకించిన పై కోకిల కూజితమందు సంతోషమును వదలుకొనినది. వీణానాద మందు విరక్తి నొందినది; ఆమెపలుకులు కోకిలకూజితమును వీణానాదమును మించి మధుర మైయుండినవి.

శ్లో॥ మందాక్షమందాక్షరముద్రము క్త్వా
తస్యాం సమాకుంచితవాచి హంసః।
తచ్ఛంసితే కించన సంశయాలు
ర్గిరా ముఖాంభోజమయం యుయోజ॥ ౬౧

ప వి. మందాక్షమందాక్షరముద్రమ్ । ఉక్త్వా । తస్యాం । సమాకుంచితవాచి। హంసః । తచ్ఛంసితే । కిం । చన । సంశయాలుః । గిరా ।ముఖాంభోజమ్। అయం । యుయోజ ।

టీక॥ తస్యాం = ఆ దమయంతి, మందాక్షమందాక్షరముద్రమ్: మందాక్ష = సిగ్గుచే, మందాక్షరముద్రః; మంద = సందేహము గొల్పు, అక్షర ముద్రం = అక్షరవిన్యాసము గలుగునట్లుగా, సమాకుంచితవాచి సత్యాం; సమకుంచిత = ఉపసంహరింపఁబడిన, వాచి = వాక్కుగలదిగ. సత్యాం = కాగా, అయం = ఈ హంస, తచ్ఛంసితే; తత్ = ఆదమయంతి యొక్క, శంసితే = వచనమందు, కించన = కొంచెము, సంశయాలుః = సందేహించుచున్న దై, ముఖాంభోజం = పద్మమువంటి తన ముఖ మును, గిరా = వాక్కుతో. యుయోజ = కూర్చినది, అనగా మాట్లా డిన దని యర్థము.

సమాసములు :

మందాక్షమందాక్షరముద్రమ్ :– మందాక్షేన మందా = మందాక్షమందా, అక్షరాణాం ముద్రా = అక్షరముద్రా, మందాక్షమందా అక్షరముద్రా యస్మిన్ కర్మణి తదయథా భవతి తథా = మందాక్షమందాక్షరముద్రమ్.

సమాకుంచితవాచి :– సమాకుంచితా వాక్ యయా సా = సమాకుంచిత వాక్, తస్యాం = సమాకుంచితవాచి.

తచ్ఛంసితే :– తస్యాః శంసితమ్ = తచ్ఛంసితమ్, తస్మిన్ = తచ్ఛం సితే.

ముఖాంభోజమ్ :– ముఖమంభోజమివ = ముఖాంభోజమ్. తత్ = ముఖాంభోజమ్.

భావము :

ఆదమయంతి సిగ్గుతో స్పష్టములు గాని పలుకులు గొన్ని పలికి యుప సంహరించుకొనగా నాహంస యా పెపలుకును గొంచెము సంశయించుచు, దాను పలుక దొడగెను.

శ్లో॥ కరేణ వాంఛేవ విధుం విధర్తుం
యమిత్థమార్తా ఽఽదరిణీ తమర్థమ్।
పాతుం శ్రుతిభ్యామపి నాధికుర్వే
వర్ణం శ్రుతేర్వర్ణ ఇవాంతిమః కిమ్॥ ౬౨

ప. వి. కరేణ । వాంఛా । ఇవ । విధుం । విధర్తుం । యమ్ । ఇత్థమ్। ఆర్త । ఆద రిణీ । తమ్ । అర్థమ్ । పాతుం । శ్రుతిభ్యామ్ । అపి । న । అధికుర్వే, వర్ణం । శ్రుతేః । వర్ణః । ఇవ । అంతిమః ।కిమ్.

టీక॥ (హే భైమి! = ఓదమయంతీ,) కరేణ = హస్తముచే. విధుం = చంద్రుని విధర్తుం = పట్టుటకు, వాంఛేవ = కోరికవలె. యం = ఏ, అర్థం = విషయమును, ఇత్థమ్ = "ద్విజరాజ పాణిగ్రహాభిలాష" మిత్యాదిగ, ఆద రిణీ = ఆదరముగల్గిన దానవై, ఆర్త = పలుకుచున్నావో, తమర్థమ్ = ఆవిషయమును, అంతిమః = కడపటి దైన, వర్ణః = శూద్రవర్ణము, శ్రుతేః = వేదముయొక్క, వర్ణమివ = అక్షరమును వలె, శ్రుతిభ్యాం = చెవులతో, పాతుమపి = వినుట కైనను, నాధికుర్వే కిమ్ = అధికారము గల్గియుండనా యేమి?

భావము :

ఓదమయంతీ! చేతితో చంద్రుని బట్టుకోరిక వంటి దని చెప్పుచు "ద్విజ రాజపాణిగ్రహాభిలాషమ్" అని సంధిగ్ధముగ మిగుల శ్రద్ధతో నీవు పలికిన విషయమును, వేదాక్షరమును శూద్రునివలె వినుటకు నే నధికారిని గానా? అట్లగుచో నావిషయ మును స్పష్టము వివరింపవలసినది.

శ్లో॥ అర్థ్యతే వా కిమియచ్ఛవత్యా
చిత్తైకపద్యామపి వర్తతే యః।
యత్రాంధకారః ఖలు చేతసోఽపి
జిహ్మేతరైర్బ్రహ్మ తదప్యవాప్యమ్॥ ౬౩

ప. వి. అర్థాప్యతే । వా । కిమ్ । ఇయత్ । భవత్యా । చిత్తైకపద్యామ్ । అపి । వర్తతే । యః । యత్ర । అంధకారః । ఖలు । చేతసః । అపి । జిహ్మేతరైః । బ్రహ్మ । తత్ । అపి । అవాప్యమ్ ।

టీక॥ హేభైమి = ఓదమయంతీ! భవత్యా = నీచే, ఇయత్ = ఇంతవరకును. కిం వా అర్థాప్యతే = ఏల ద్విజరాజపాణిగ్రహము వలె దుర్లభ మని చెప్పఁబడుచున్నది, యః = ఏయర్థము, చిత్తైకపద్యామపి = మనస్సనెడి యొంటికాలితో సంచరింప శక్య మగు మార్గమందును, వర్తతే = కలదు, యత్ర = ఏబ్రహ్మవిషయమునందు, చేతసోఽపి = మనస్సునకును, అంధకారః = చీకటియో, తదపి = ఆబ్రహ్మయు, జిహ్మేతరైః = కుటిలస్వభావము లేని సాధువులచే, అవాప్యమ్ = పొందశక్య మైనది.

మనస్సునకుఁ గానరాని బ్రహ్మమే సాధుశీలురచే పొంద శక్య మైనప్పుడు మనస్సునందే యున్న యా నలమహారా జనెడి యర్థము పొంద శక్య మగు నని చెప్పనేల యని కైముతికన్యాయముచే నర్థ ప్రాప్తియున్నందువలన నిచ్చట నర్థాపత్త్యలంకారము.

సమాసములు:

చిత్తైకపద్యామ్:-ఏకః పాదః యస్యాం సా = ఏకపదీ, చిత్తమేవ ఏకపదీ = చిత్తైకపదీ, తస్యాం = చిత్తైకపద్యామ్.

జిహ్మేతరైః :- జిహ్మాత్ ఇతరే = జిహ్మేతరే, తైః = జిహ్మేతరైః,

అవాప్యమ్ :- అవాప్తుం శక్యమవాప్యమ్.

భావము :

ఓదమయంతీ! ద్విజరాజపాణిగ్రహణమువలె నలుఁ డనెడి యర్థము దుర్లభ మని యేల చెప్పెదవు? ఒకపాదముచే సంచరింపఁ దగిన మార్గమువలె నితరులకు చొరరాని మనోమార్గమునం దాయర్థ మున్నదిగదా! "యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ" ఇత్యాది శ్రుతివచనముల ననుసరించి బ్రహ్మము మనస్సునకును గోచరము గాదు;అట్టి మనోగోచరము గాని బ్రహ్మయు సాధువులకు సులభముగ గోచర మగుచున్నది.అట్టిచిత్తభూమియం దున్న యర్థము గోచరించుట లేదనుట లేదు.ఆది యింకను సులభము, కావున నలుఁడు నీహృదయమం దున్నాఁడు. కాన నతడు నీకు మిక్కిలి సులభుఁడు, అతఁడు దుర్లభుఁ డని నీవు భావింపఁబలదు.

శ్లో॥ ఈశాణిమైశ్వర్యవివర్తమధ్యే
లోకేశలోకేశయలోకమధ్యే।
తిర్యంచమప్యంచ మృషానభిజ్ఞ
రసజ్ఞతోపజ్ఞసమజ్ఞమజ్ఞమ్॥ ౬౪

ప. వి. ఈశాణిమైశ్వర్యవివర్తమధ్యే। లోకేశలోకేశయలోకమధ్యే। తిర్యంచమ్। అపి। అంచ। మృషానభిజ్ఞరసజ్ఞతోపజ్ఞసమజ్ఞమ్। అజ్ఞమ్।

టీక॥ ఈశాణిమైశ్వర్యవివర్తమధ్యే: ఈశ = శివునియొక్క, అణిమా = అణిమ యనఁబడు, ఐశ్వర్య = విభూతికి, వివర్త = రూపాంతర మగు, మధ్యే నడుమగలదానా, (అనగా నొక్కళోదరీ!) లోకేశలోకేశయలోకమధ్యే! లోకేశ = బ్రహ్మయొక్క, లోకేశయ = లోకమునందు నివసించు, లోక = జనములయొక్క, మధ్యే = మధ్యమునందు, అజ్ఞం = జ్ఞానము లేనట్టి, తిర్యంచమ్ = పశియైన. (మాం = నన్ను) మృషానభిజ్ఞరసజ్ఞతోపజ్ఞసమజ్ఞమ్: మృషా = అసత్యమును, అనభిజ్ఞ = తెలియనట్టి, రసజ్ఞతా = నాలుక గల్గియుండుటయొక్క ఉపజ్ఞ = మొదటి జ్ఞానమువలని, సమజ్ఞం = కీర్తి గల్గిన వానినిగ, అంచ = తెలిసికొనుము.

సమాసములు :

ఈశాణిమైశ్వర్యవివర్తమధ్యే:- అణిమేత్యైశ్వర్యం = అణిమైశ్వర్యమ్, ఈశస్య అణిమైశ్వర్యమ్ = ఈశాణిమైశ్వర్యమ్. ఈశాణిమైశ్వర్యస్య వివర్తః = ఈశాణిమైశ్వర్యవివర్తః, ఈశాణిమైశ్వర్యవివర్తః మధ్యః = యస్యాస్సా = ఈశాణిమైశ్వర్యవివర్తమధ్యా. తస్యాస్సంబుద్ధిః = ఈశాణిమైశ్వర్యవివర్తమధ్యే.

లోకేశలోకేశయలోకమధ్యే:- లోకస్య ఈశః = లోకేశః; లోకేశస్య లోకః = లోకేశలోకః. లోకేశలోకే శేరత ఇతి = లోకేశలోకేశయాః, లోకేశలోకేశయాశ్చ తే లోకాశ్చ = లోకేశలోకేశయలోకాః. లోకేశలోకేశయలోకానాం మధ్యః = లోకేశలోకేశయలోకమధ్యః, తస్మిన్ = లోకేశలోకేశయలోకమధ్యే.

మృషానభిజ్ఞరసజ్ఞతోపజ్ఞసమజ్ఞమ్:- మృషా అనభిజ్ఞా = మృషానభిజ్ఞా. మృషానభిజ్ఞా రసజ్ఞా యస్య సః = మృషానభిజ్ఞరసజ్ఞః. మృషానభిజ్ఞ

రసజ్ఞస్య భావః = మృషానభిజ్ఞరసజ్ఞతా, మృషానభిజ్ఞరసజ్ఞతాయాః ఉపజ్ఞా = మృషానభిజ్ఞరసజ్ఞతోపజ్ఞమ్, మృషానభిజ్ఞరసజ్ఞతోపజ్ఞేన సమజ్ఞా యస్య సః = మృషానభిజ్ఞరసజ్ఞతోపజ్ఞసమజ్ఞః, తమ్ = మృషానభిజ్ఞర సజ్ఞతోపజ్ఞసమజ్ఞమ్.

అజ్ఞమ్:- జానాతీతి = జ్ఞః, న జ్ఞః = అజ్ఞః, తమ్ = అజ్ఞమ్.

భావము :

శివుని యష్టవిభూతులలో నొక్క టైన యణిమ యను విభూతి మిక్కిలి సూక్ష్మ మైనది. అట్టి యణిమకు రూపాంతర మగు మధ్యప్రదేశముగల యోద మయంతీ, అనగా సన్నని కొను గల యోదమయంతీ, బ్రహ్మలోకమందు నివసించు జనుల మధ్య పక్షిగ నున్న న న్నసత్యము తెలియని జిహ్వా గల్గి నట్లుగా మొట్టమొదట, బ్రపంచమున వెల్లడి యైన కీర్తితో నొప్పిన వానినిగ, దెలిసికొనుము. అనగా బ్రహ్మలోకమందలి ప్రజలలో నసత్యము, జెప్పనివా డుగ, దొలుత నేను ప్రతిష్ఠను బొందితిని. కాన నే నసత్యవాదిని కాను. నేను చెప్పునది యంతయు సత్య మని గ్రహించుము.

శ్లో॥ మధ్యే శ్రుతీనాం ప్రతివేశినీనాం
సరస్వతీ వాసవతీ ముఖే నః।
హ్రియేవ తాభ్యశ్చలతీయమద్ధా
పథాన్న సంసర్గగుణేన బద్ధా॥ 53

ప. వి. మధ్యే । శ్రుతీనాం । ప్రతివేశినీనాం । సరస్వతీ । వాసవతీ । ముఖే। నః । హ్రియా । ఇవ । తాభ్యః । చలతి । ఇయమ్ । అద్ధాపథాత్ । న । సంసర్గ గుణేన । బద్ధా ।

టీక॥ (కించ = మఱియు) ప్రతివేశినీనాం = ప్రక్క నున్న. శ్రుతీనాం = వేద ములకు, మధ్యే = మధ్యభాగమునందు, వాసవతీ = నివాసము గల్గిన, ఇయం = ఈ, నః = మాయొక్క, ముఖే = ముఖమం దున్న, సరస్వతీ = వాక్కు, సంసర్గగుణేన = సంబంధ మను నుత్తమధర్మముచేతను, దారముచేతను, బద్ధా (సతీ) = కట్టబడిన దై, తాభ్యః = ఆశ్రుతుల

వలన, ప్రాయేవ = సిగ్గుచేతనో యనునట్లు, అద్ధాపథాత్ = సత్యమార్గ మునుండి, న చలతి = కదలదు.

సమాసములు :

అద్ధాపథాత్:- అద్ధా పంథాః = అద్ధాపథః, తస్మాత్ = అద్ధాపథాత్.
సంసర్గగుణేన:- సంసర్గ ఇతి గుణః = సంసర్గగుణః. తేన = సంసర్గ గుణేన.

భావము :

ప్రక్క-నున్న శ్రుతులమధ్య మానోట నున్న సరస్వతి వసించుచున్నది. మేము బ్రహ్మలోకమునం దుండుటవలన శ్రుతులు మాకు సన్నిహితములు. కావున మానోట నున్న సరస్వతికిని నవి సన్నిహితములు. కావున పరమపవిత్రము లగు శ్రుతుల సహవాసగుణముచే (ప్రాటిచే) నాసరస్వతి బంధింపఁబడిన దై యాశ్రుతులవలని లజ్జచేతనో యనున ట్లెప్పుడును సత్యమార్గమునుండి చలింపదు. కావున మావాక్కులు సత్యముగనే యుండును.

శ్లో॥ పర్యంకతాపన్నసరస్వదంకాం
లంకాపురీమప్యభిలాషి చిత్తమ్।
కుత్రాఽపి చేద్వస్తుని తే ప్రయాతి
తదప్యవేహి స్వశయే శయాలు॥ ౬౬

ప. వి. పర్యంకతాపన్నసరస్వదంకాం। లంకాపురీమ్। అపి। అభిలాషి। చిత్తమ్। కుత్ర। అపి। చేత్। వస్తుని। తే। ప్రయాతి। తత్। అపి। అవేహి। స్వశయే। శయాలు।

టీక॥ కుత్రాపి = ఏద్వీపాంతరమందు నున్నట్టి దైన, వస్తుని = వస్తువునందు అభిలాషి = కోరిక గల్గిన, తే = నీయొక్క, చిత్తం = మనస్సు, పర్యంకతాపన్నసరస్వదంకామ్, పర్యంకతా = శయనించుటకుఁ దగిన మంచముగ నుండుటను, ఆపన్న = పొందిన, సరస్వత్ = సముద్రమును, అంకాం = చిహ్నముగా గల్గిన, లంకాపురీమపి = లంకాపట్టణమును గూడ, ప్రయాతి చేత్ = పొందినచో, తదపి = ఆసముద్రమధ్యమం దున్నట్టి యానగరమును గూడ, స్వశయే = తన దగు నరచేతియందు, శయాలు = ఉన్నదిగ, అవేహి = తెలిసికొనుము.

సమాసములు:

పర్యంకతాపన్నసరస్వదంకామ్:- పర్యంకస్య భావః = పర్యంకతా, పర్యంకతామాపన్నః = పర్యంకతాపన్నః, పర్యంకతాపన్నశ్చాసౌ సరస్వాంశ్చ = పర్యంకతాపన్నసరస్వాన్, పర్యంకతాపన్నసరస్వాన్ అంకః యస్యాస్సా = పర్యంకతాపన్నసరస్వదంకా, తామ్ = పర్యంకతాపన్న సరస్వదంకామ్.

అభిలాషి:- అభిలాషః అస్య అస్తీతి = అభిలాషి.

స్వశయే:- స్వస్య శయః = స్వశయః, తస్మిన్ = స్వశయే.

భావము :

ఓదమయంతీ! నీమనస్సు ద్వీపాంతరములయందున్న వస్తువును, గోరినను బొందఁగలదు. సముద్రముచేఁ జుట్టఁబడిన దై యాసముద్రమును మంచము గావించు కొనిన లంకానగరమును గోరినచో నాలంకానగరము నీయరచేతియం దున్న దనియే భావించుము. అట్టి సముద్రదుర్గస్థ మయిన లంకా నగరము గూడ నీకు సులభము.

శ్లో॥ ఇతీరితా పత్రరథేన తేన
హ్రీణా చ హృష్టా చ బభాణ భైమీ।
చేతో న లం కామయతే మదీయం
నాన్యత్ర కుత్రాఽపి చ సాభిలాషమ్॥ ౬౭

ప. వి. ఇతి । ఈరితా । పత్రరథేన । హ్రీణా । చ । హృష్టా । చ । బభాణ । భైమీ । చేతః । న । లంకామ్ । అయతే । మదీయం । న । అన్యత్ర । కుత్ర । అపి । చ । సాభిలాషమ్.

టీక॥ తేన = ఆ, పత్రరథేన = హంసచే, ఇతి = ఈవిధముగా, ఈరితా = చెప్పఁబడిన, భైమీ = దమయంతి, హ్రీణా = సిగ్గుఁ జెందిన దై, హృష్టా చ = సంతోషించినదియు నై, బభాణ = పలికినది, మదీయం = నా దైన, చేతః = మనస్సు, లంకాం = లంకానగరమును, నాఽయతే = పొందుట లేదు, (నలం = నలుని, కామయతే = కోరుచున్నది,) అన్యత్ర

= మఱియొక చోట, కుత్రాఒపి = ఎచ్చటను, సాభిలాషమ్ = అభిలాష గలదిగ. న = లేదు.

సమాసములు:

సాభిలాషమ్:- అభిలాషేణ సహ వర్తత ఇతి సాభిలాషమ్.

భావము:

ఈవిధముగా హంసచే జెప్పఁబడిన దమయంతి తానే తన మనస్సునందున్న విషయమును జెప్పుటకు సంకోచము గల్గుటవలన సిగ్గుఁ జెందిన దై నలునిఁ బరిణయ మాడుటకు సంతోషించిన దై నామనస్సు లంకను బొందుట లేదు, మఱేమన నలుని గోరుచున్నది యని "చేతో న లంకామయతే మదీయ" మ్మని"నలం-కామయతే-న-లంకామ్-అయతే-" యన్నట్లే షభంగిమతోఁ జెప్పుచు దానికంటె భిన్నమైన విషయము నభిషించుట లేదని పలికినది.

శ్లో॥ విచింత్య బాలాజనశీలశైలం
లజ్జానదీమజ్జదనంగనాగమ్।
ఆచష్ట విస్పష్టమభాషమాణా
మేనాం స చక్రాంగపతంగశక్రః॥ ఉ॥

ప. వి. విచింత్య । బాలాజనశీలశైలం । లజ్జానదీమజ్జదనంగనాగమ్ । ఆచష్ట । విస్పష్టమ్ । అభాషమాణామ్ । ఏనాం । సః । చక్రాంగపతంగశక్రః ।

టీక॥ విస్పష్టం = స్పష్టముగా, అభాషమాణాం = మాట్లాడకున్నటువంటి. (అనగా శ్లేషవచనములచే సందిగ్ధముగ మాట్లాడుచున్నటువంటి)ఏనాం = ఈదమయంతిని. సః = ఆ, చక్రాంగపతంగశక్రః, చక్రాంగపతంగ = హంసపక్షులకు, శక్రః = ఇంద్రునివంటి దైన హంస, బాలాజనశీల శైలమ్, బాలాజన = ముగ్ధస్త్రీజనము యొక్క. శీల = నడవడిక యను, శైలం = పర్వతమును, లజ్జానదీమజ్జదనంగనాగమ్; లజ్జ = సిగ్గనెడి, నదీ = నదియందు. మజ్జత్ = మునుగుచున్న, అనంగనాగమ్ = మన్మథ గజము గఁదిగ, విచింత్య = ఆలోచించి, ఆచష్ట = పలికినది.

ఇచ్చట "ఉదయద్యౌవనా ముగ్ధా లజ్జావిజితమన్మథా" యనెడి ముగ్ధాలక్షణము దమయంతియందు సమన్వయింపఁబడినది.

సమాసములు :

బాలాజనశీలశ్శైలమ్:- బాలా ఏవ జనాః = బాలాజనాః, బాలాజనానాం శీలమ్ = బాలాజనశీలమ్. బాలాజనశీలమేవ శ్శైలః = బాలాజనశీలశ్శైలః, తం = బాలాజనశీలశ్శైలమ్.

లజ్జానదీమజ్జదనంగనాగమ్ :- లజ్జైవ నదీ = లజ్జానదీ, లజ్జానద్యాం మజ్జన్ = లజ్జానదీమజ్జన్, అనంగ ఏవ నాగః = అనంగనాగః, లజ్జానదీ మజ్జంశ్చాసౌ అనంగనాగశ్చ = లజ్జానదీమజ్జదనంగనాగః, తమ్ = లజ్జా నదీమజ్జదనంగనాగమ్.

అభాషమాణా:- న భాషమాణా = అభాషమాణా, తాం = అభాషమాణామ్.

చక్రాంగపతంగశక్రః:- చక్రాంగా ఇతి పతంగాః = చక్రాంగపతంగాః, చక్రాంగపతంగానాం శక్రః = చక్రాంగపతంగశక్రః.

భావము;-

ఆ దమయంతి శ్లేషభంగిమలతో మాట్లాడుటవలన నామె యాశయము సందిగ్ధముగనే యుండినది. ఆమె ముగ్ధ యగుటవలన నాపెశీలము పర్వతము వలె దుర్భేద్యము. దానికి తోడుగ మన్మథగజము గూడ నాపెలజ్జాభావముచే విజితుడై యాపెలజ్జ యను నదియందు మునిగిపోయెను. కావున ముగుదల యొక్క యిట్టి శీలమును హంస పర్యాలోచించి పలికినది.

శ్లో॥ నృపేణ పాణిగ్రహణే స్పృహేతి
నలం మనః కామయతే మమేతి।
ఆశ్లేషి న శ్లేషకవేర్భవత్యాః
శ్లోకద్వయార్థస్సుధియా మయా కిమ్॥ 64

ప. వి. నృపేణ । పాణిగ్రహణే । స్పృహా । ఇతి । నలం । మనః । కామయతే। మమ । ఇతి । ఆశ్లేషి । న । శ్లేషకవేః । భవత్యాః । శ్లోకద్వయార్థః । సుధియా । మయా । కిమ్ ।

టీక॥ శ్లేషకవేః = శ్లేషభంగిమతో మాట్లాడునట్టి, (అనగా ననేకార్థము లగు శబ్దములను బ్రయోగించుచున్న) భవత్యాః = నీకు, నృపేణ = నలమహా రాజుతో, పాణిగ్రహణే = వివాహమాడుట యందు, స్పృహేతి =

కోరిక యని. మమ = నాయొక్క, మనః = మనస్సు, నలం = నలుని, కామయతే ఇతి = కోరుచున్నదని, శ్లోకద్వయార్థః; "ద్విజరాజపాణిగ్ర హేత్యాది"ఘటితశ్లోకముయొక్కయు, "చేతో న లంకామయతే" ఇత్యాది ఘటితశ్లోకముయొక్కయు. (అనగా "మనస్తు యం నోజ్ఝతి" (59) "ఇతీరితా పత్రరథేన" (67) యను రెండుశ్లోకములయొక్కయు నర్థము) సుధియా = పండితుడ నైన, మయా = నాచే, నాఒఒశ్లేషి కిమ్ = గ్రహింపబడలేదా ఏమిః

సమాసములు :-

నృపేణ:- నృన్ పాతీతి = నృపః, తేన = నృపేణ.

పాణిగ్రహణే;- పాణేః గ్రహణమ్ = పాణిగ్రహణమ్, తస్మిన్ = పాణిగ్రహణే.

శ్లేషకవేః:- శ్లేషస్య కవిః = శ్లేషకవిః, తస్య = శ్లేషకవేః.

శ్లోకద్వయార్థః:- శ్లోకయోః ద్వయమ్ = శ్లోకద్వయమ్, శ్లోకద్వయస్య అర్థః = శ్లోకద్వయార్థః.

సుధియా:- శోభనా ధీః యస్య సః = సుధీః, తేన = సుధియా.

భావము:-

ఓ దమయంతీ! నీవు శ్లేషకవివి. ఏల యనగా, "కా నామ బాలా ద్విజ రాజపాణిగ్రహాభిలాష" మను శ్లోకభావముచే రాజునందు గోరికను బ్రకటించి తివి. తర్వాత 'చేతో న లంకామయతే' యను శ్లోకభావముచే చిత్తము నలుని కోరుచున్న దని యొక యర్థమును వెల్లడించితివి. తర్వాత "ద్విజరాజ!"యను సంబోధనాంతవిభాగముచే "న లం కామ్ - అ యతే" యను విభాగముచేతను తద్భిన్నార్థములను బ్రకటించితివి. కాన శ్లేషకవి యగు నీవు తలబెట్టిన యా రెండుశ్లోకముల యర్థమును విద్వాంసుడ నైన నేను గ్రహింపలేకపోలేదు. శ్లిష్ట పదములతో గూఢము గావింపబడిన నీయాశయమును నేను గ్రహించితిని.

శ్లో॥ త్వచ్చేతసః స్థైర్యవిపర్యయం తు
సంభావ్య భావ్యస్మి తదజ్ఞ ఏవ।
లక్ష్యే హి బాలాహృది లోలశీలే
దరాపరాద్ధేషురపి స్మరః స్యాత్॥ ౭౦

ప. వి. త్వచ్చేతసః । స్థైర్యవిపర్యయం । తు । సంభావ్య । భావీ । అస్మి । తదజ్ఞః । ఏవ । లక్ష్యే । హి । బాలాహృది । లోలశీలే । దరాపరాద్ధేషుః । అపి । స్మరః । స్యాత్ ।

టీక॥ కింతు = అయినచో, త్వచ్చేతసః = నీ చిత్తముయొక్క, స్థైర్య విపర్యయమ్; = అస్థిరత్వమును, సంభావ్య = సందేహించి, తదజ్ఞః = ఆ శ్లోకద్వయార్థమును దెలియనివాడనుగ, భావీ = కాబోవుచు, అస్మి = ఉన్నాను, హి = ఏల యనగా, లోలశీలే = చంచలస్వభావము గల్గిన, బాలాహృది = ముగ్ధ యగు స్త్రీయొక్క హృదయ మను, లక్ష్యే = గుటీయందు, స్మరోఒపి = మన్మథుడును, దరాపరాద్ధేషుః; దర = కొంచెము, అపరాద్ధ = తప్పిపోయిన, ఇషుః = బాణము గలవాడుగ, స్యాత్ = అగును.

పై రెండు శ్లోకార్థములు నాకు దెలిసిన పైనను నీ చిత్తము యొక్క చాంచల్యమును శంకించి తెలియనివాడనుగనే యున్నాడను అను విశేషార్థమును చంచలస్వభావము గల స్త్రీహృదయమందు మన్మథుడును గుటితప్పు నను సామాన్యార్థముచే సమర్థించుటవలన సర్థాంతర న్యాసాలంకారము.

సమాసములు;-

త్వచ్చేతసః:- తవ చేతః = త్వచ్చేతః, తస్య = త్వచ్చేతసః.
స్థైర్యవిపర్యయం:- స్థిరస్య భావః = స్థైర్యమ్, స్థైర్యస్య విపర్యయః = స్థైర్యవిపర్యయః, తమ్ = స్థైర్యవిపర్యయమ్.
బాలాహృది:- బాలాయాః హృత్ = బాలాహృత్. తస్మిన్ = బాలాహృది.

లోలశీలే:- లోలం శీలం యస్య తత్ = లోలశీలమ్, తస్మిన్ = లోలశీలే.
దరాపరాద్ధేషుః;- దరమపరాద్ధః = దరాపరాద్ధః. దరాపరాద్ధః ఇషు యస్య సః = దరాపరాద్ధేషుః.

భావము:-

నాకు వాస్తవములో పై రెండుశ్లోకముల యర్థము తెలియును. దాని యర్థముల ననుసరించి నీవు నలుని వరింతు వని గ్రహింపవలసియున్నది. కాని ముగ్ధ యగు నీ హృదయము చంచలము. కాన నొకక్షణమునం దున్నట్టి యుద్దేశ్యము మఱి యొకక్షణమం దుండుట యరుదు. కావున శ్లోకార్థములు తెలిసియు, నీ చిత్త చాంచల్యము బురస్కరించుకొని యా శ్లోకార్థములను దెలియనివానివలెనే యున్నాడను. మిక్కిలి చంచల మైన ముగ్ధాహృదయమును గుఱిపెట్టికొని మన్మథుడు బాణప్రయోగము జేసినను నది యా హృదయమును దాకక కొంచెము తప్పిపడుచున్నది. కాన నేను మాత్ర మెట్లు నీ యాశయమును దృఢముగ దెలిసికొనగలను.

శ్లో॥ మహీమహేంద్రః కిల నైషధేందు
స్తద్బోధనీయః కథమిత్థమేవ।
ప్రయోజనం సాంశయికం ప్రతీదృక్
పృథగ్జనేనేవ స మద్విధేన॥ ౭౧

ప. వి మహీమహేంద్రః। కిల। నైషధేందుః। తత్। బోధనీయః। కథమ్। ఇత్థమ్। ఏవ। ప్రయోజనం। సాంశయికం। ప్రతి। ఈదృక్। పృథక్ జనేన। ఇవ। సః। మద్విధేన।

టీక॥ నైషధేందుః = నలచంద్రుడు, మహీమహేంద్రః ఖలు = భూమికి దేవేంద్రుడు గదా, తత్ = అందువలన, సః = ఆ నలుడు, పృథగ్జనేనేవ = సాధారణజనముచేతవలె, మద్విధేన = నావంటి విద్వాంసునిచే. ఈదృక్ = ఇట్టి, సాంశయికం = సందేహగ్రస్త మైన, ప్రయోజనం ప్రతి = కార్యమును గూర్చి, ఇత్థమేవ = ఇట్లు సందిగ్ధముగ, కథం = ఎట్లు, బోధనీయః = బోధింప దగినవాడు.

సమాసములు:-

మహీమహేంద్రః:- షష్ఠ్యాః మహేంద్రః = మహీమహేంద్రః.
నైషధేందుః:- నిషధానాం రాజా = నైషధః, నైషధః ఇందురివ = నైషధేందుః.

సాంశయికం:- సంశయస్య విషయః = సాంశయికః, తమ్ = సాంశయికమ్.

మద్విధేన:- అహం విధా యస్య సః = మద్విధః, తేన = మద్విధేన.

భావము:-

నలమహారాజు భూమికి దేవేంద్రుడు. ఇట్లు సందేహగ్రస్తమైన విషయమును సామాన్యజనమువలె నావంటి విద్వాంసుడాతని కెట్లు బోధింపగలడు ఇంతవరకును నీవు మనస్సును విప్పి నీ కోరికను జెప్పకయుంటివి. కావున నావంటి విజ్ఞుడు ప్రయత్నించుటకు దగినవిధముగ నీవు నీ నిశ్చితాశయమును వెల్లడింపుచవలయును.

శ్లో॥ పితుర్నియోగేన నిజేచ్ఛయా వా
యువానమన్యం యది వా వృణీషే।
త్వదర్థమర్థిత్వకృతిప్రతీతిః
కీదృఙ్మయి స్యాన్నిషధేశ్వరస్య॥ ౪౨

ప. వి. పితుః । నియోగేన । నిజేచ్ఛయా । వా । యువానమ్ । అన్యం । యది। వా । వృణీషే । త్వదర్థమ్ । అర్థిత్వకృతిప్రతీతిః । కీదృక్ । మయి । స్యాత్ । నిషధేశ్వరస్య।

టీక ॥ పితుః = తండ్రియొక్క, నియోగేన = ఆజ్ఞచే గాని. నిజేచ్ఛయా = స్వేచ్ఛచేత గాని, అన్యం = నలునికంటె భిన్నమయిన, యువానం = యువకుని, యది వృణీషే = వరించినచో, తదా = అప్పుడు, నిషధేశ్వరస్య = నిషధదేశప్రభువగు నలునకు, మయి = నా విషయమునందు, త్వదర్థం = నీకై, అర్థిత్వకృతిప్రతీతిః; అర్థిత్వ = యాచకత్వమును, కృతి = పొందుటయందలి, ప్రతీతిః = విశ్వాసము, కీదృక్ = ఏవిధముగా, స్యాత్ = ఉండగలదు.

సమాసములు :-

నిజేచ్ఛయా:- నిజా చ సా ఇచ్ఛా చ = నిజేచ్ఛా, తయా = నిజేచ్ఛయా.

ఆర్థిత్వకృతిప్రతీతిః :- ఆర్థినః భావః = అర్థిత్వం, అర్థిత్వస్య కృతిః = అర్థిత్వకృతిః, అర్థిత్వకృతౌ ప్రతీతిః = అర్థిత్వకృతిప్రతీతిః. నిషధేశ్వరస్య :- నిషధానామీశ్వరః = నిషధేశ్వరః, తస్య = నిషధేశ్వరస్య.

భావము :-

ఓ దమయంతీ ! నీవు తండ్రియాజ్ఞచేతనో లేదా స్వేచ్ఛతోడనో నలుని కంటె భిన్నమయిన మఱియొక యువకుని నొకవేళ వరించినచో నీవిషయమున నలునివంటి మహారాజునకు దౌత్యము వహించిన నాయం దెట్టి విశ్వాసముండ గలదు ? అనగా నెట్టి విశ్వాసము నుండజాలదు. కావున నీవు తొలుత నిశ్చితాశ యము గల్గి వర్తింపవలయును.

శ్లో॥ త్వయాఽపి కిం శంకితవిక్రియేఽస్మి
న్నధిక్రియే వా విషయే విధాతుమ్।
ఇతః పృథక్ ప్రార్థయసే తు యద్యత్
కుర్వే తదుర్వీపతిపుత్రి సర్వమ్॥ ౪౩

ప. వి. త్వయా । అపి। శంకితవిక్రియే। అస్మిన్ । అధిక్రియే । వా। విషయే । విధాతుమ్ । ఇతః । పృథక్ । ప్రార్థయసే । తు । యత్ । యత్ । కుర్వే । తత్ । ఉర్వీపతిపుత్రి । సర్వమ్ ।

టీ॥ హే ఉర్వీపతిపుత్రి = ఓ భీమనరపాలుని పుత్రికా ! త్వయాఽపి వా = నీ చేతనైనను, కిం = దేనిని, విధాతుం = చేయుటకు, శంకితవిక్రియే: శంకిత = సందేహింపఁబడిన, విక్రియే = విపర్యయము గల్గిన, అస్మిన్ = ఈ, విషయే = రాజసాణిగ్రహణవిషయమునందు, [అహం = నేను,] అధిక్రియే = నియోగింపఁబడుదును; కింతు = కాని, ఇతః = దీనికంటె, పృథక్ = వేఱుగా, యత్ యత్ = దేనిని దేనిని, ప్రార్థయసే = కోరుదువో, తత్ = అట్టి, సర్వమ్ = సకలమును, కుర్వే = చేయుదును.

సమాసములు :-

శంకితవిక్రియే :- శంకితా విక్రియా యస్మిన్ సః = శంకితవిక్రియః, తస్మిన్ = శంకితవిక్రియే.

ఉర్వీపతిపుత్రి:- ఉర్వ్యాఃపతిః = ఉర్వీపతిః, ఉర్వీపతేః పుత్రీ = ఉర్వీపతిపుత్రీ, తస్యాస్సంబుద్ధిః = ఉర్వీపతిపుత్రి!

భావము :-

ఓ దమయంతీ ! నీ వొకవేళ నీ హృదయమందలి రహస్యమును జెప్పకొల్లకపోయినచో మఱియొక కార్యమును దేనిని చెప్పినను నా వాగ్దానమును నిలుపుకొనుటకై చేయఁగలను. సందిగ్ధమైన రాజపాణిగ్రహణవిషయమునందేమి చేయుటకు నీవు నన్ను నియమించెదవు? నీవును సందిగ్ధమగు నిట్టి విషయమునందు నన్ను నియమింప వనియే భావించుచున్నాను.

శ్లో। శ్రవఃప్రవిష్టా ఇవ తద్గిరస్తా
విధూయ వైమత్యధుతేన మూర్ధ్నా।
ఊచే హ్రియా విశ్లథితానురోధా
పునర్ధరిత్రీపురుహూతపుత్త్రీ॥ ౭౪

ప.వి. శ్రవఃప్రవిష్టాఃఇవ। తద్గిరఃతాఃవిధూయ। వైమత్యధుతేన। మూర్ధ్నా। ఊచే। హ్రియా। విశ్లథితానురోధా। పునఃధరిత్రీపురుహూతపుత్త్రీ।

టీక॥ ధరిత్రీపురుహూతపుత్రీ; ధరిత్రీపురుహూత = భూమికి దేవేంద్రుఁడగు భీమ నృపాలునియొక్క. పుత్రీ = కుమార్తె యగు దమయంతి, శ్రవఃప్రవిష్టా ఇవ = చెవులయందుఁ బ్రవేశించినవో యను నట్లున్న, తద్గిరః = హంసవచనములను. వైమత్యధుతేన; వైమత్య = అసమ్మతిచే, ధుతేన = విదిలింపఁబడిన. మూర్ధ్నా = తలచే. విధూయ = నిషేధించి. హ్రియా = సిగ్గుచే, విశ్లథితానురోధా: విశ్లథిత = సడలింపబడిన, అనురోధా = బెట్టుగలదై, పునరపి = మఱల, ఊచే = పలికినది,

సమాసములు :-

శ్రవఃప్రవిష్టాఃశ్రవసోఃప్రవిష్టాఃశ్రవఃప్రవిష్టాఃతాఃశ్రవఃప్రవిష్టాఃతద్గిరఃతస్యగిరఃతద్గిరఃతాఃతద్గిరఃతద్గిరఃతాఃతద్గిరఃతద్గిరఃతాఃతద్గ

వైమత్యధుతేన :—విమతేర్భావః = వైమత్యమ్, వైమత్యేన ధుతమ్ = వైమత్యధుతమ్, తేన = వైమత్యధుతేన.

విశ్లథితానురోధా :- విశ్లథితః అనురోధః యస్యాస్సా = విశ్లథితానురోధా.

ధరిత్రీపురుహూతపుత్రీ :— ధరిత్ర్యాః పురుహూతః = ధరిత్రీపురుహూతః, ధరిత్రీపురుహూతస్య పుత్రీ = ధరత్రీపురుహూతపుత్రీ.

భావము :

ఆ హంస నుడివిన మాటలు చెవిసోకినవో లేవో వెంటనే యాదమయంతి యసమ్మతితో దలను విదిలించి యాహంసను మాట్లాడనీక నిరోధించినది. ఆహంస వన్నిన మాటలనేర్పుచే దమయంతి తన కిక నలునిప్రాప్తి యుండ దేమో యని సందేహించి తన సిగ్గును బెట్టును వదలిపెట్టుకొని తనమనస్సున దాగియున్న నలాభిలాషను వెల్లడిచేయుటకై పలుకదొడగినది.

శ్లో॥ మదన్యదానం ప్రతి కల్పనా యా
వేద త్త్వదీయే హృది తావదేషా।
నిశోఽపి సోమేతరకాంతశంకా
మోంకారమగ్రేసరమస్య కుర్యాఃll ౭౫

ప వి. మదన్యదానం । ప్రతి । కల్పనా । యా। వేదః । త్వదీయే । హృది । తావత్ । ఏషా । నిశః । అపి । సోమేతరకాంతశంకామ్ । ఓంకారమ్। అగ్రేసరమ్ । అస్య । కుర్యాఃl

టీక ॥ మదన్యదానంప్రతి; మత్ = నాకు. అన్యదానం ప్రతి - ఇతరులకు దానము చేయుటను గూర్చి. యా = ఏ, కల్పనా = ఊహ గలదో, ఏషా = ఇది. త్వదీయే = నీదైన. హృది = మనస్సునందు. వేదః = వేద మనుట, తావత్ = సత్యమే, నిశోఽపి = రాత్రికిని, సోమేతరకాంతశంకామ్; సోమేతర = చంద్రునికంటె నితర మైన, కాంత = ప్రియునియొక్క, శంకాం = సందేహమును. అస్య = ఈ వేదమునకు, అగ్రేసరం = ముందు నడచునట్టి, ఓంకారం = ప్రణవముగా, కుర్యాఃl = చేయుము.

ఇచ్చట మదన్యదానకల్పన వేదముతోడను రాత్రికి సోమేతర కాంతకల్పనను ఓంకారముతోడను రూపించుటవలన రూపకాలంకారము.

సమాసములు :

మదన్యదానమ్ :- అన్యస్మై దానమ్ = అన్యదానమ్, మమ అన్యదానమ్ = మదన్యదానమ్.

సోమేతరకాంతశంకామ్ :- సోమాత్ ఇతరః = సోమేతరః, సోమేతరశ్చాసౌ కాంతశ్చ = సోమేతరకాంతః, సోమేతరకాంతస్య శంకా = సోమేతరకాంతశంకా, తామ్ = సోమేతరకాంతశంకామ్.

అగ్రేసరమ్ :- అగ్రే సరతీతి = అగ్రేసరః, తమ్ = అగ్రేసరమ్.

భావము :

ఓహంసా! నన్నితరులకు దానముజేయుటను గూర్చి నీవు చేయునట్టి యూహ సత్యముగ వేదమే.నీయూహ యను నీవేదమునకు తొలుత నుంచ దగిన యోంకారముగ రాత్రికి చంద్రునికంటె భిన్న మగు కాంతునితోటి సంబంధ కల్పన నుంచవలసినది. వేదప్రారంభము ఓంకారముతో జరుగును.అట్లే నన్నొ రుల కిత్తు రనెడి కల్పన యను వేదమునకు. రాత్రికి జంద్రేతరకాంతకల్పన ఓంకార మగుచున్నది.రాత్రికి చంద్రునికంటె నితరు డైనవానిని గాంతుని గల్పించుట యెంతటి యసంభవమో నాకును నలునికంటె భిన్న మైనవానిని గాంతుని గావించుటయు నంటి అసంభవము. కావున నేను నలునికంటె నితరుని వరించను.

శ్లో॥ సరోజినీమానసరాగవృత్తే
రనర్కసంపర్కమతర్కయిత్వా।
మదన్యపాణిగ్రహశంకితేయ
మహో మహీయస్తవ సాహసిక్యమ్॥ ౩-

ప. వి. సరోజినీమానసరాగవృత్తేః । అనర్కసంపర్కమ్ । అతర్కయిత్వా । మదన్యపాణిగ్రహశంకితా । ఇయమ్ । అహో । మహీయః। తవ। సాహసిక్యమ్ ।

టీక॥ సరోజినీమానసరాగవృత్తేః; సరోజినీ = తామరపూవుయొక్క, మానస రాగ = మనస్సునందలి యనురాగముయొక్క, వృత్తేః = స్థితికిని, (తామరపూవులోపల నున్న యెట్టఁదనమునకును) అనర్క-సంపర్కమ్; అనర్క = సూర్యభిన్న మైనవానియొక్క, సంపర్కమ్ = సంబంధ మును, అతర్కయిత్వా = ఆలోచింపక, తవ = నీకు, ఇయం = ఈ, మదన్యపాణిగ్రహశంకితా: మత్ = నాకు, అన్య = ఇతరులయొక్క, పాణిగ్రహ = పరిణయమును గూర్చి, శంకితా = సందేహము గల్గి యుండుట, మహీయః = మిక్కిలి గొప్ప దైన, సాహసిక్యమ్ = సాహసకృత్యము, అహో = ఆశ్చర్యము.

సరోజినీమానసరాగవృత్తికి సూర్యేతరసంసర్గము నాలోచింపక యుండుటకును; దమయంతికి నలేతరపాణిగ్రహశంకకును బింబప్రతి బింబభావముచే నౌపమ్యముఁ జెప్పుటవలన దృష్టాంతాలంకారము.

సమాసములు :

సరోజినీమానసరాగవృత్తేః :- మానసస్య రాగవృత్తిః = మానసరాగ వృత్తిః, సరోజిన్యాః మానసరాగవృత్తిః = సరోజినీమానసరాగవృత్తిః, తస్యాః = సరోజినీ మానసరాగవృత్తేః.

అనర్కసంపర్కమ్ :- న అర్కః = అనర్కః, అనర్కస్య సంపర్కః = అనర్కసంపర్కః, తమ్ = అనర్కసంపర్కమ్.

మదన్యపాణిగ్రహశంకితా:- అన్యస్య పాణిగ్రహః = అన్యపాణిగ్రహః, మమ అన్యపాణిగ్రహః = మదన్యపాణిగ్రహః, మదన్యపాణిగ్రహస్య శంకీ = మదన్యపాణిగ్రహశంకీ, మదన్యపాణిగ్రహశంకినః భావః = మదన్యపాణిగ్రహశంకితా.

మహీయః :- అత్యంతం మహత్ = మహీయః,

సాహసిక్యమ్ :- సాహసమస్యాఽస్తీతి = సాహసీ, సాహస్యేవ = సాహసికః, సాహసికస్య భావః = సాహసిక్యమ్.

భావము :

ఓహంసా నేను నలునికంటె నితరునిఁ బరిణయమాడఁగల నని నీకు సందేహ మున్నది. కాని యిది గొప్ప సాహస మయిన విషయము. తామరపూవు

లోని రాగమునకును (ఎఱ్ఱనమునకును) సూర్యసంసర్గమే కారణము. సూర్యేతరసంపర్గము కారణము కానేరదు నీకు నాయెడ నేర్పడిన సంశయము తామరలోని యెఱ్ఱదనమునకు సూర్యేతరసంపర్గము కారణ మగునా కాదా యని యాలోచింపమితో సమానము. కావున నాకు నలేతరపాణిగ్రహమునందుఁ గోరిక లేదు.

శ్లో॥ సాధు త్వయాఽతర్క్య తదేకమేవ
స్వేనానలం యత్కిల సంశ్రయిష్యే।
వినాఽమునా స్వాత్మని తు ప్రహర్తుం
మృషాగిరం త్వాం నృపతౌ న కర్తుమ్॥ ౭౭

ప. వి. సాధు। త్వయా। అతర్క్య। తత్ । ఏకమ్ । ఏవ । స్వేన । అనలం। యత్ । కిల। సంశ్రయిష్యే। వినా। అమునా । స్వాత్మని । తు। ప్రహర్తుం। మృషాగిరం । త్వాం। నృపతౌ। న। కర్తుమ్।

టీ॥ కింతు = మఱే మనగా, స్వేన = స్వేచ్ఛచే, అనలం = నలునికంటె భిన్న మయినవానిని, (అగ్నిని) సంశ్రయిష్యే = పొందఁగల నని, యత్ = ఏది, త్వయా = నీచే, అతర్క్య = ఊహింపఁబడినదో, తత్ = అది, ఏకమేవ = ఒక్కటియే, సాధు = చక్కగా, అతర్క్య = ఆలోచింపఁబడినది, కింతు = కాని, అమునా = ఈ నలునిచే, వినా = లేక, స్వాత్మని = స్వవిషయమున, ప్రహర్తుం = హింసించు కొనుటకు, అనలం (= నలభిన్నుని) అగ్నిని, సంశ్రయిష్యే = ఆశ్రయింపగలను. నృపతౌ = నలుని విషయమునందు, త్వాం = నిన్ను, మృషాగిరం = అసత్య వాక్కగలవానినిగ, కర్తుం = చేయుటకు, న = కాదు.

సమాసములు:

అనలమ్ :- న నలః = అనలః, తమ్ = అనలమ్.
స్వాత్మని :- స్వస్య ఆత్మా = స్వాత్మా, తస్మిన్ = స్వాత్మని.
మృషాగిరమ్ :- మృషా గీః యస్య సః = మృషాగీః, తమ్ = మృషాగిరమ్.

భావము :

నేను అనలుని నలభిన్నునఁ (అగ్నిని) బొందఁగల నని నీవు తర్కిం చిన విషయము వాస్తవ మైనదే, ఏల యనగా నటాఁడు లభ్యము గానపుడు నేను అనలుని = అగ్నినిఁ బ్రవేశించి యాత్మహత్యను జేసికొనక తప్పదు. నీకు నలునియొద్ద నసత్యవచనత్వదోష మాపాదింపవలయు ననుఁ నుద్దేశ్యముతో ననలప్రవేశముఁ జేయుటలేదు. మఱే నునగా నలుఁడే నాకు శరణము. అతడు శరణము గానప్పుడు మరణమే శరణ్యము. నీవు అతని యిష్టమును నెఱవేర్తు నని చేసిన వాగ్దానము భంగ మైనను సహింపవలసినది. కాని నిన్ను నలుని విషయమున నసత్యవాదిగఁ జేయుట నాతలంపు కాదు.

శ్లో॥ మద్విప్రలభ్యం పునరాహ యస్త్వాం
తర్కస్స కిం తత్ఫలవాచి మూకః ।
అశక్యశంకవ్యభిచారహేతు
ర్వాణీ న వేదా యది సంతు కే తు॥ ౭౮

ప. వి. మద్విప్రలభ్యం । పునః । ఆహ । యః । త్వాం । తర్కః । సః । కిం, తత్ఫలవాచి । మూకః । అశక్యశం కవ్యభిచారహేతుః। వాణీ। న । వేదాః। యది । సంతు । కే । తు ।

టీక॥ యః = ఏ, తర్కః = ఊహ, త్వాం = నిన్ను, మద్విప్రలభ్యం = నాచే వంచింపఁదగినవానినిగ, ఆహ = చెప్పుచున్నదో, సః = ఆతర్కము, తత్ఫలవాచి; తత్ = ఆతర్కముయొక్క, ఫల = ఫలమును, వాచి = చెప్పుటయందు, మూకః కిం = మూగ యైనదా (అనగా శక్తిలేనిదా యేమి ?) అశక్యశంకవ్యభిచారహేతుః; అశక్యశంక = శంకింప సాధ్యము గాని, వ్యభిచారహేతుః = వంచింపఁ గోరిక గల్గిన, వాణీ = వాక్యము, న వేదా యది = ప్రమాణము గానిచో, (తర్హి = అప్పుడు) కే తు = ఏవి, వేదాస్సంతు = ప్రమాణము లగుచున్నవి.

సమాసములు :

మద్విప్రలభ్యమ్ :- విప్రలబ్ధుం యోగ్యః = విప్రలభ్యః, మయా విప్ర లభ్యః = మద్విప్రలభ్యః, తమ్ = మద్విప్రలభ్యమ్.

ఫలవాచి :- ఫలస్య వాక్ = ఫలవాక్, తస్యాం = ఫలవాచి,
అశక్యశంకవ్యభిచారహేతుః :- న శక్యా = అశక్యా, అశక్యా శంకా యస్మిన్ సః = అశక్యశంకః, వ్యభిచారస్య హేతుః = వ్యభిచారహేతుః, అశక్యశంకః వ్యభిచారహేతుః యస్యాస్సా = అశక్యశంకవ్యభిచార హేతుః.

భావము:-

నీవు నలునితో రాయబారము చేసిన పిదప ఒకవేళ నే నతని నొల్లక మఱి యొకరిని బ్రేమించినచో నిన్ను వంచించిన ట్లగు నని సూచించితివి. కాని దానికి బ్రసక్తి లేదు నేను నిన్ను మోసగింతు నేమో యని నీవు గావించిన యూహ అట్టి మోసమునకు ఫలము నేల చెప్పదు. నేను నిన్ను మోసగించుటచే బొందు ఫల మేమియును లేదు. మోస ముండు నని శంకించుటకు వీలులేని మాటయే ప్రమాణము గానప్పుడు ప్రపంచమున మఱి యెవ్వి ప్రమాణములు కాగలవు. కావున నీవు నామాటను శంకించుట తగదు.

శ్లో॥ అనైషధాయైవ జుహోతి కిం మాం
తాతః కృశానౌ న శరీరశేషామ్।
ఈష్టే తనూజన్మతనోస్తథాఽపి
మత్ప్రాణనాథస్తు నలస్స ఏవ॥ ౭౯

ప. వి అనైషధాయ। ఏవ। జుహోతి। కిం। మాం। తాతః। కృశానౌ। న। శరీరశేషామ్। ఈష్టే। తనూజన్మతనోః। తథా। అపి। మత్ప్రాణనాథః। తు। నలః। సః। ఏవ।

టీక॥ తాతః = నాతండ్రి, మాం = నన్ను, అనైషధాయైవ = నలునికంటె భిన్న మైనవానికి, జుహోతి కిమ్ = దానము జేయునా ఏమి? తదా = అట్లు దానము జేయునప్పుడు, శరీరశేషాం = శరీరమే మిగిలిన, (అనగా మరణించిన నన్ను) కృశానౌ = అగ్నియందు, న జుహోతి కిమ్ = హుతము జేయడా యేమి? సః = ఆతండ్రి, తనూజన్మతనోః; తనూజన్మ = కుమార్తెయొక్క, తనోః = శరీరమునకు, ఈష్టే = పాలకుడగుచున్నాడు, తథాపి = శరీరమునకు దండ్రి స్వామి యైనను,

మత్ప్రాణనాథస్తు = నా ప్రాణములకు రక్షకుఁడు. సః = ఆ, నల ఏవ = నలమహారాజే (అగుచున్నాఁడు).

సమాసములు:-

అనైషధాయ:- నిషధానాం రాజా = నైషధః, న నైషధః = అనైషధః, తస్మై = అనైషధాయ.

శరీరశేషామ్:- శరీరం శేషః యస్యాస్సా = శరీరశేషా, తాం = శరీర శేషామ్.

తనూజన్మతనోః:-తన్వాం జన్మ యస్య సః = తనూజన్మా, తనూజన్మనః తనుః = తనూజన్మతనుః, తస్యాః = తనూజన్మతనోః.

మత్ప్రాణనాథః:- మమ ప్రాణాః = మత్ప్రాణాః, మత్ప్రాణానాం నాథః = మత్ప్రాణనాథః.

భావము:-

నాతండ్రి నలునికంటె నితరునకు నన్ను దానముజేయునాఁ ఒకవేళ అట్లు దానముచేయుపక్షమునం దాతఁడు మృతిచెందిన నాయొక్క శరీరము నగ్ని యందు దగ్ధముఁ గావింపఁడా! తప్పక గావించవలసినదే. ఏల యనగా నాతండ్రి నా శరీరమునకు స్వామి. కాని నా ప్రాణములకు నలుఁడే నాథుఁడు. ప్రాణము లకుఁ దండ్రి కారణము గాఁడు. కాన నీవు నామాటయందు విశ్వాసము నుంచ వలయును.

శ్లో॥ తదేకదాసీత్వపదాదుదగ్రే
మదీప్సితే సాధు విధిత్సతా తే।
అహేళినా కిం నళినీ విధత్తే
సుధాకరేణాఽపి సుధాకరేణ॥ ౮౦

ప. వి. తదేకదాసీత్వపదాత్। ఉదగ్రే। మదీప్సితే। సాధు। విధిత్సతా। తే। అహేళినా। కిం। నళినీ। విధత్తే। సుధాకరేణ। అపి। సుధాకరేణ।

టీక॥ తదేకదాసీత్వపదాత్: తదేక = ఆ నలుని కొక్కనికే, దాసీత్వ = దాసిగా నుండుట యను, పదాత్ = అధికారమునకంటె, ఉదగ్రే = అధిక మైన,

మదీప్సితే = నా కోరిక యగు పత్నీత్వవిషయమునందు. తే = నీకు, విధిత్సతా = చేయుటకుఁ గోరిక, సాధు = యుక్తము, నళినీ = తామర పూవు, సుధాకరేణాఽపి = అమృతకిరణుఁడైనను. అహ్నా = సూర్యభిన్నుఁడైన, సుధాకరేణ = చంద్రునితో, కిం = దేనిని, విధ తే = చేయుచున్నది.

ఇచ్చట దమయంతీనలవాక్యార్థమునకును, నళినీహ్నావాక్యార్థము నకును బింబప్రతిబింబభావముచే నౌపమ్యముఁ జెప్పుటవలన దృష్టాంతా లంకారము.

సమాసములు:-

తదేకదాసీత్వపదాత్:-సః ఏకః = తదేకః, దాస్యాః భావః = దాసీత్వం, తదేకస్య దాసీత్వమ్ = తదేకదాసీత్వమ్, తదేకదాసీత్వమేవ పదమ్ = తదేకదాసీత్వపదం, తస్మాత్ = తదేకదాసీత్వపదాత్.

మదీప్సితే:- మమ ఈప్సితమ్ = మదీప్సితమ్, తస్మిన్ = మదీప్సితే.

విధిత్సతా:- విధాతుమిచ్ఛుః = విధిత్సుః, విధిత్సోః భావః = విధిత్సతా.

అహ్నా:- న హ్నాః = అహ్నాః, తేన = అహ్నా.

సుధాకరేణ:- సుధామయాః కరాః యస్య సః = సుధాకరః, తేన = సుధాకరేణ.

భావము:-

ఓ హంసా! ఆ నలునికి దాసిగా నుండుటకంటె నించుక యధిక మైనట్టి పత్నీత్వ మను విషయమును నీవు చేయ గోరుట మంచిది. అట్లు చేసినచో నా మనోరథమును బూరించినట్లే యగును. తామరపూవు చంద్రుఁడమృతకిరణు డని భావించి యతనిని ప్రేమించుట లేదు. ఏల యనగా నతఁడమృతకిరణుడే గాని సూర్యుఁడు గాఁడు. సూర్యుడైనప్పుడే పద్మము వికసించును. సూర్యభిన్నమయిన చంద్రునితో పద్మిని కెట్లు ప్రయోజనము లేదో యట్లే నాకును నలేతరునితోఁ బ్రయోజనము లేదు. కావున నిక్కముగా నలుని నేను వరింతును.

శ్లో॥ తదేకలుబ్ధే హ్యది మేఽస్తి లబ్ధుం
చింతా న చింతామణిమప్యనర్ఘ్యమ్।
విత్తే మమైకస్సకలత్రిలోక్యాం
సారో నిధిః పద్మముఖస్స ఏవ॥ ౯౧

ప. వి. తదేకలుబ్ధే। హ్యది । మే। అస్తి । లబ్ధుం । చింతా । న । చింతామణిమ్ । అపి । అనర్ఘ్యమ్ । విత్తే । మమ । ఏకః। సకలత్రిలోక్యాసారః । నిధిః । పద్మముఖః । సః । ఏవ ,

టీక॥ (కించ = మఱియు) తదేకలుబ్ధే; తదేక = అనలుని యందే, లుబ్ధే = ఆశగల్గిన, మే = నాయొక్క, హ్యది = హృదయమందు, అనర్ఘ్యం = వెలలేవి, చింతామణిమపి = చింతామణిని గూడ, లబ్ధుం = పొందుటకు, చింతా = విచారము, నాస్తి = లేదు, (తథా = అట్లే) విత్తే = ధనవిషయమందును, మమ = నాకు, సకలత్రిలోక్యాసారః = సమస్తములైన మూఁడు లోకములయందును శ్రేష్ఠుఁడైన, పద్మముఖః = పద్మమువంటి ముఖము గల్గిన, స ఏవ = అనలుఁడే, (పద్మముఖః = పద్మము మొదలైన, నిధిశ్చ = నిధియు).

సమాసములు:-

తదేకలుబ్ధే:- సః ఏకః = తదేకః, తదేకస్మిన్ లుబ్ధమ్ = తదేకలుబ్ధమ్, తస్మిన్ = తదేకలుబ్ధే.

అనర్ఘ్యమ్:- అవిద్యమానః అర్ఘ్యః యస్య సః = అనర్ఘ్యః, తమ్ = అనర్ఘ్యమ్.

సకలత్రిలోక్యాసారః:- త్రయాణాం లోకానాం సమాహారః = త్రిలోకీ, సకలా చ సా త్రిలోకీ చ = సకలత్రిలోకీ. సకలత్రిలోక్యాః సారః = సకలత్రిలోక్యాసారః.

పద్మముఖః:- పద్మమివ ముఖం యస్య సః = పద్మముఖః; లేదా పద్మం ముఖే యస్య సః = పద్మముఖః

భావము:-

నా హృదయ మా నలునియందే యాసక్తి గల్గియున్నది. కాన నమూల్యమగు చింతామణిరత్నమును గూడఁ బొందుటకు నా కుద్దేశములేదు. ద్రవ్యవిష

యమునందు గూడ బహ్మముఖు డగు నా నలు డొక్కడే సమస్తము లగు మూడులోకములలోను పద్మాదినిధిగ నా కున్నాడు. కావున నా నలుని వదలి మఱి యేవస్తువును నేను కోరదలచలేదు.

శ్లో॥ శ్రుతశ్చ దృష్టశ్చ హరిత్సు మోహా
ధ్యాతశ్చ నీరంధ్రితబుద్ధిధారమ్।
మమాద్య తత్ప్రాప్తిరసువ్యయో వా
హస్తే తవాఽఽస్తే ద్వయమేవ శేషః॥ ౮౨

ప. వి. శ్రుతః। చ। దృష్టః। చ। హరిత్సు। మోహాత్। ధ్యాతః। చ। నీరంధ్రితబుద్ధిధారమ్। మమ। అద్య। తత్ప్రాప్తిః। అసువ్యయః। వా। హస్తే। తవ। ఆస్తే। ద్వయమ్। ఏవ। శేషః।

టీక॥ (కిం బహునా = పెక్కుమాటలచే నేమి ప్రయోజనము) సః = ఆనలుడు, శ్రుతశ్చ = (దూతలవలనను, ద్విజులవలనను, స్తుతిపాఠకులవలనను, గాయకులవలనను) వినబడియున్నాడు, మోహాత్ = భ్రాంతివలన, హరిత్సు = దిక్కులయందు, దృష్టశ్చ = చూడబడియునున్నాడు, (తథా = అట్లే,) నీరంధ్రితబుద్ధిధారమ్: నీరంధ్రిత = త్రెంపులేని, బుద్ధిధారమ్ = బుద్ధిప్రవాహము గలుగునట్లుగా, ధ్యాతశ్చ = చింతింపబడియు నున్నాడు; మమ = నాకు, అద్య = ఇప్పుడు. తత్ప్రాప్తిః = నలప్రాప్తియో, అసువ్యయో వా = ప్రాణత్యాగమో, ద్వయమేవ = రెండే (రెంటిలో నొక్కటియే) శేషః = మిగిలియున్నది. (న చ = అదియు) తవ = నీయొక్క. హస్తే = హస్తమందు, ఆస్తే = ఉన్నది.

ఇచ్చట 'తత్త్వమసి' యను మహావాక్యఘటక మగు తచ్ఛబ్దార్థమును శ్రవణ మనన నిదిధ్యాసనములు జేసిన వ్యక్తికి బ్రహ్మప్రాప్తి రూప మగు మోక్షము గుర్వధీన మను వ్యర్థాంతరప్రతీతి ధ్వని యగుచున్నది.

సమాసములు:

నీరంధ్రితబుద్ధిధారమ్:- బుద్ధేః ధారా = బుద్ధిధారా, నీరంధ్రితా బుద్ధిధారా యస్మిన్ కర్మణి తదయథా భవతి తథా = నీరంధ్రితబుద్ధిధారమ్.

తత్ప్రాప్తిః :- తస్య ప్రాప్తిః = తత్ప్రాప్తిః.
అసువ్యయః :- అసూనాం వ్యయః = అసువ్యయః.

భావము:

పెక్కుమాట లేల: నే నా నలమహారాజును గూర్చి దూత ద్విజ వందిముఖ ములచే వింటిని. ఆతనియందలి మోహమువలన నన్నిదిక్కులయందును నత నిని జూచితిని. అనన్యబుద్ధితో నతనిని బెక్కుమాఱులు ధ్యానించితిని. ప్రకృతము నా కతనిప్రాప్తియో ప్రాణత్యాగమో తప్పదు. ఈరెంటిలో నేది యైనను నీచేతియందే యున్నది. సాధకుడు 'తత్త్వమసీతి' మహావాక్యార్థోపదేశమును గురుముఖమువలన బడసి, తచ్ఛబ్దార్థమును శ్రవణ మనన నిదిధ్యాసనములు గావించి మోక్షము బడయుట గుర్వధీన మను విషయము ధ్వనింపబడినది.

శ్లో॥ సంచీయతామాశ్రుతపాలనోత్థం
మత్ప్రాణవిక్రాణనజం చ పుణ్యమ్।
నివార్యతామార్య వృథా విశంకా
భద్రేఽపి ముద్రేయమయే భృశం కా॥ ౮౩

వ. వి. సంచీయతామ్ । ఆశ్రుతపాలనోత్థమ్ । మత్ప్రాణవిక్రాణనజం । చ । పుణ్యమ్ । నివార్యతామ్ । ఆర్య । వృథా । విశంకా । భద్రే । అపి । ముద్రా । ఇయమ్ । అయే । భృశం । కా ।

టీక॥ (హేహంస = ఓహంసా) ఆశ్రుతపాలనోత్థమ్: ఆశ్రుత = ప్రతిజ్ఞ గావింపబడిన విషయమును, పాలన = కాపాడుటవలన, ఉత్థమ్ = ఉద్భవించిన, మత్ప్రాణవిక్రాణనజమ్: మత్ప్రాణ = నాప్రాణములను, విక్రాణన = దానము చేయుటవలన, జం = కల్గిన, పుణ్యం = పుణ్యము, సంచీయతాం = సంపాదింపబడుగాత, హేఆర్య = ఓపూజ్యుడా, వృథా = వ్యర్థ మైన, విశంకా = సందేహము, నివార్యతామ్ = వారింపబడును గాత, అయే = ఓయీ, భద్రేఽపి = ముందుగ జెప్పబడిన పుణ్యరూపవిషయమందును, భృశం = మిక్కిలి, కా = ఏమి, ఇయం = ఈ, ముద్రా = ఉపేక్ష: (అనగా మంచివిషయమం దౌదాసీన్యము తగదని యర్థము).

సమాసములు:

ఆశ్రుతపాలనోత్థమ్:- ఆశ్రుతస్య పాలనం = ఆశ్రుతపాలనమ్, ఆశ్రుత పాలనాత్ ఉత్థా యస్య తత్ = ఆశ్రుతపాలనోత్థమ్.

మత్పాణివిత్రాణనజమ్:- మమ ప్రాణాః. = మత్పాణాః, మత్పాణా నాం విత్రాణనమ్ = మత్పాణివిత్రాణనమ్, మత్పాణివిత్రాణనాత్ జాయతే ఇతి = మత్పాణివిత్రాణనజమ్.

భావము:

ఓహంసా! నీవు ప్రతిజ్ఞను కాపాడుకొని నాకు ప్రాణదానము గావించుటవలని పుణ్యమును సంపాదింపుము. ఓపూజ్యుడా! వ్యర్థమయిన సంశయమును వదలిపెట్టుము. పుణ్యరూప మైన శ్రేయస్సు విషయమునందిట్టి యౌదాసీన్యము నీకు దగదు. కావున నాకు నలప్రాప్తి యగుటకు ద్వరితముగ ప్రయత్నింపుము.

శ్లో॥ అలం విలంఘ్య ప్రియ విజ్ఞ యాచ్ఞాం
కృత్వాఒపి వామ్యం వివిధం విధేయే।
యశఃపథాదాశ్రవతాపదోత్థాత్
ఖలు స్ఖలిత్వా స్తఖలోక్తిఖేలాత్॥ లా౪

ప. వి. అలం। విలంఘ్య। ప్రియ। విజ్ఞ। యాచ్ఞాం। కృత్వా। అపి। వామ్యం। వివిధం। విధేయే। యశఃపథాత్। ఆశ్రవతాపదోత్థాత్। ఖలు। స్ఖలిత్వా। అస్తఖలోక్తిఖేలాత్।

టీక॥ హేప్రియ = ఓప్రీతిని, గొల్పువాడా! విజ్ఞ = విశేషము, దెలిసినవాడా, యాచ్ఞాం = మా ప్రార్థనను, విలంఘ్య = అతిక్రమించి, అలం = చాలును, విధేయే = లోబడిన జనమునందు, వివిధం = నానావిధ మైన, వామ్యం = వక్రత్వమును, కృత్వాఒపి = చేసియు, అలం = చాలును, ఆశ్రవతాపదోత్థాత్ = ఆశ్రవతా = వాగ్దానమును నిలబెట్టుకొనుట యను, పద = స్థానమునుండి, ఉత్థాత్ = ఉత్పన్న మైనదియు, అస్తఖలోక్తిఖేలాత్; అస్త = నిరసింపబడిన, ఖలోక్తి = అసత్యాలాప మను, ఖేలాత్ =

వినోదము గల్గిన, యశఃపథాత్ = కీర్తిమార్గమునుండి, స్ఖలిత్వా ఖలు = జారుటవలదు.

పాచప్రారంభమున "అలం" మున్నగు నిపాతములను ప్రయోగింపఁగూడదు. కాని యానిపాతము ఉద్వేగజనకము లైనప్పుడే యానిషేధము. కావున నిషేధార్థకము లగు 'అలం, ఖలు'నిపాతముల నిట నుపయోగించుటయందు దోషములేదు.

సమాసములు:

యశఃపథాత్:- యశసః పంథాః = యశఃపథః, తస్మాత్ = యశఃపథాత్.

ఆశ్రవతాపదోత్థాత్:-ఆశ్రవస్య భావః = ఆశ్రవతా, ఆశ్రవతాయాః పదం = ఆశ్రవతాపదం, ఆశ్రవతాపదాత్ ఉత్థా యస్య సః, ఆశ్రవతాపదోత్థః, తస్మాత్ = ఆశ్రవతాపదోత్థాత్.

అస్తఖలోక్తిఖేలాత్:- ఖలానాముక్తిః = ఖలోక్తిః, ఖలోక్తిరేవ ఖేలః = ఖలోక్తిఖేలః, అస్తః ఖలోక్తిఖేలః యేన సః = అస్తఖలోక్తిఖేలః, తస్మాత్ = అస్తఖలోక్తిఖేలాత్.

భావము:

ఓప్రియ మైన హంసా! విజ్ఞుఁడ వైన నీవు నాయాప్రార్థనను భంగపఱుపకుము. వినీత మైన నావంటివారివిషయమున వక్ర మైన మార్గము నవలంబింప వలదు. అసత్యసంభాషణాదులతోఁ గూడిన వినోదవికారములకు దూర మై ప్రతిజ్ఞానిర్వహణమువలనం గలుగు నట్టి యశోమార్గమునుండి తప్పవలదు.

శ్లో॥ స్వజీవమప్యార్తముదే దదద్భ్యస్
తవ త్రపా నేదృశబద్ధముష్టేః।
మహ్యం మదీయాన్యదసూనదిత్సోః
ధర్మ్యాత్ కరాద్భ్రశ్యతి కీర్తిధౌతాత్॥ ౮౫

ప. వి. స్వజీవమ్ । అపి । ఆర్తముదే । దదద్భ్యః । తవ । త్రపా । న । ఈదృశ బద్ధముష్టేః । మహ్యం । మదీయాన్ । యత్ । అసూన్ । అదిత్సోః । ధర్మ్యాత్ । కరాత్ । భ్రశ్యతి । కీర్తిధౌతాత్ ।

టీ॥ హేహంస = ఓహంసా! ఈదృశబద్ధముష్టేః; ఈదృశ = ఇటునంటి. బద్ధముష్టేః = పిడికిలిని వదలని (అనగా లుబ్ధుడైన) తవ = నీకు. ఆర్తముదే; ఆర్త = దీనులయొక్క. ముదే = సంతోషముకొఱకు. స్వజీవమపి = తమప్రాణమును సైతము, దదద్భ్యః = ఇచ్చుచున్నట్టి జీమూతవాహనాదులవలన, త్రపా = సిగ్గు, న = లేదా. యత్ = ఏల యనగా, మదీయాన్ = నాయవి యైన, అసూన్ = ప్రాణములను. మహ్యం = నాకు. అదితోఽనః = ఈయఁ గోరని, తవ = నీకు. కీర్తి ధౌతః; కీర్తి = కీర్తిచే. ధౌతః = శుభ్ర మైన. ధర్మః = ధర్మము, కరాత్ = చేతినుండి భ్రశ్యతి = పడిపోవును.

సమాసములు :

స్వజీవమ్ :- స్వస్య జీవః = స్వజీవః, తమ్ = స్వజీవమ్.

ఆర్తముదే :- ఆర్తానాం ముత్ = ఆర్తముత్, తస్యై = ఆర్తముదే.

ఈదృశబద్ధముష్టేః :- బద్ధా ముష్టిః యస్య సః = బద్ధముష్టిః, ఈదృశశ్చాసౌ బద్ధముష్టిశ్చ = ఈదృశబద్ధముష్టిః, తస్య = ఈదృశబద్ధముష్టేః.

మదీయాన్ : మమ ఇమే = మదీయాః, తాన్ = మదీయాన్.

అదితోఽనః :- దాతుమిచ్ఛుః = దిత్సుః, న దిత్సుః = అదిత్సుః, తస్య = అదితోఽనః.

కీర్తిధౌతః :- కీర్త్యా ధౌతః = కీర్తిధౌతః.

భావము :

ఓ హంసా! ఇంత పిడికిలిని వదలని లుబ్ధుడ వైన నీకు ప్రాణములను సైతము దీనుల కర్పించి వారి నుద్ధరించు జీమూతవాహనాదులవలన సిగ్గు కలుగ లేదా? నలమహారాజు నాకు ప్రాణములవంటివాఁడు. అతనికి నా విషయముఁ జెప్పి యొప్పించి యతనిని నాకు వశ్యుని గావించినచో నీవు నాకు ప్రాణముల విచ్చినట్లే యగును. కావున నీ వతనికి నా విషయముఁ జెప్పి నన్ను వివాహ మాడునట్లు జేసినచో నేను జీవింతును, లేదా నేను ప్రాణములను విడుతును. కావున నీపు నలుని నా విషయమందు సమ్మతపరచినచో నా ప్రాణముల నీవు నా కిచ్చినవాఁడవు కాగలవు.

శ్లో॥ దత్వాఽఽత్మజీవం త్వయి జీవదేఽపి
ఋద్ధ్యామి జీవాధికదే తు కేన।
విధేహి తన్మాం త్వదృణేష్వశోద్ధుం
మముద్రదారిద్ర్యసముద్రమగ్నామ్॥

ప. వి.దత్వా । ఆత్మజీవం । త్వయి । జీవదే । అపి । ఋద్ధ్యామి । జీవాధికదే । తు। కేన । విధేహి । తత్। మాం। త్వదృణేషు। అశోద్ధుమ్ । అముద్ర దారిద్ర్యసముద్రమగ్నామ్ ।

టీక॥ జీవదే = ప్రాణము నొసంగెడి, త్వయి = నీవిషయమందు, ఆత్మ జీవం = నా ప్రాణమును, దత్వాఽపి = ఇచ్చియు, ఋద్ధ్యామి = ఋణము దీర్చి ఋద్ధిని బొందగలను, కింతు = కాని, జీవాధికదే; జీవ = ప్రాణమునకంటెను, అధిక = అతిశయించిన వస్తువును (నలుని), దే = ఇచ్చునట్టి, త్వయి = నీవిషయమున, కేన = దేనిచే, ఋద్ధ్యామి = ఋణ విముక్తి చే ఋద్ధిని బొందగలను, తత్ = అందువలన, మాం = నన్ను, త్వదృణేషు = నీఋణసముద్రమందు, అశోద్ధుం = ఋణవిముక్తి జేయలేక యుండుటకు, అముద్రదారిద్ర్యసముద్రమగ్నామ్; అముద్ర = అపరిమితమైన, దారిద్ర్య = పేదరికమను, సముద్ర = సాగరమందు, మగ్నాం = మునిగినదానినిగ, విధేహి = చేయుము.

సమాసములు :

ఆత్మజీవమ్ :- ఆత్మనః జీవః = ఆత్మజీవః, తమ్ = ఆత్మజీవమ్.
జీవదే :- జీవం దదాతీతి = జీవదః, తస్మిన్ = జీవదే.
జీవాధికదే :- జీవాత్ అధికః = జీవాధికః, జీవాధికం దదాతీతి = జీవాధికదః, తస్మిన్ = జీవాధికదే.
త్వదృణేషు :- తవ ఋణాని = త్వదృణాని, తేషు = త్వదృణేషు.
అముద్రదారిద్ర్యసముద్రమగ్నామ్ :- దరిద్రస్య భావః = దారిద్ర్యం. అవిద్యమానా ముద్రా యస్య తత్ = అముద్రం, అముద్రం చ తత్ దారిద్ర్యం చ = అముద్రదారిద్ర్యమ్, అముద్రదారిద్ర్యమేవ సముద్రః = అముద్రదారిద్ర్యసముద్రః, అముద్రదారిద్ర్యసముద్రే మగ్నా =

అముద్రదారిద్ర్యసముద్రమగ్నా, తామ్ = అముద్రదారిద్ర్యసముద్ర మగ్నామ్.

భావము ;

ఓ హంసా ! ప్రాణ మిచ్చినట్టి నీకు మరల నా ప్రాణ మొసంగి ఋణ విముక్తి పొందవచ్చును. కాని ప్రాణమునకంటెను మిగుల నధికుడైన నల మహారాజు నొసంగిన నీయొక్క ఋణము నే నెట్లు తీర్చి శుద్ధి బొందగలను? ఇది యేవిధముగను శక్యము కాదని తోచుచున్నది. నే నీవిధముగనే నీఋణ ములయందు శుద్ధి పొందకయుండవలసి యున్నది. అట్లు నీ ఋణములను తీర్చు టకు శక్యముగాని యపరిమిత మగు దారిద్ర్యసముద్రమునందు నన్ను ముంచి వేయుము. అనగా నలుని నాకు జతపఱచి యందువలన నన్ను నీకు ఋణగ్రస్తు రాల గావించి దానిని తీర్చలేనంతటి దారిద్ర్యసాగరమునందు ముంచివేయుము. నీవు నలుని నాకు గూర్చుట మహోపకారము. దానికి నే నెంతనో ఋణపడ వలసి యుండును అట్టి ఋణమును తీర్చుట మిక్కిలి కష్టతరము.

శ్లో॥ క్రీణీష్వ మజ్జీవితమేవ పణ్యా
మన్యన్న చేద్వస్తు తదస్తు పుణ్యమ్।
జీవేశదాతర్యది తే న దాతుం
యశోఽపి తావత్ప్రభవామి గాతుమ్॥ ౮౭

ప. వి క్రీణీష్వ । మజ్జీవితమ్ । ఏవ । పణ్యమ్ । అన్యత్ । న । చేత్ । వస్తు । తత్ । అస్తు । పుణ్యమ్ । జీవేశదాతః । యది । తే । న। దాతుం । యశః । అపి । తావత్ । ప్రభవామి । గాతుమ్।

టీ॥ హేజీవేశదాతః = ప్రాణనాథుని దానము జేసిన యో హంసా ! మ జ్జీవిత మేవ = నా జీవిత మే యను, పణ్యం = అమ్మదగిన వస్తువును, క్రీణీష్వ = కొనుము, అన్యత్ = మఱియొకటి దీనికి తుల్య మైన, వస్తు = వస్తువు, నాఽస్తి చేత్ = లేనిచో, తత్ = అప్పుడు, పుణ్యం = సుకృతము, అస్తు = ఉండనిమ్ము, (కించ = మఱియు), తే = నీకు, దాతుం = దేనినైన నిచ్చుటకు, న ప్రభవామి = శక్తురాలను గానిచో,

తావత్ = అప్పుడు, యశోఒపి = నీ కీర్తిని గాని. గాతుం = గానము చేయుటకు, ప్రభవామి = శక్తురాల నగుదును.

సమాసములు :

మజ్జీవితమ్ :- మమ జీవితమ్ = మజ్జీవితమ్.

జీవేశదాతుః :- జీవస్య ఈశః = జీవేశః. జీవేశస్య దాతా = జీవేశదాతా, తస్య = జీవేశదాతుః.

భావము :

ప్రాణనాథుని దానము జేయునట్టి యో హంసా ! నా జీవితమునే నీవు కొనుము. నీవు చేయునట్టి యుపకారమునకు సమానవస్తువే లేనిచో నప్పుడు పుణ్యము నీ కుండును. నీ యుపకారమునకుఁ దగిన ప్రత్యుపకారముఁ జేయలేక పోయినచో గడపటికి పీకీ నైనను గానముఁ జేయగలను. అట్టి ప్రసిద్ధికొఱకైనను మపకరింపుము.

శ్లో॥ వరాటికోపక్రియయాఒపి లభ్యా
న్నేభ్యాః కృతజ్ఞానథ వాఒఒద్రియంతే।
ప్రాణైః పణైః స్వం నిపుణం భణంతః
క్రీణంతి తానేవ తు హంత సంతః॥ రా

ప. వి. వరాటికోపక్రియయా । అపి , లభ్యాన్ । న । ఇభ్యాః । కృతజ్ఞాన్ , అథ । వా । ఆద్రియంతే । ప్రాణైః । పణైః । స్వం । నిపుణం । భణంతః । క్రీణంతి । తాన్ । ఏవ । తు । హంత । సంతః ।

టీక॥ అథ వా = లేదా, వరాటికోపక్రియయాఒపిః వరాటికా = గవ్వెత్తు, ఉపక్రియయాఒపి = ఉపకారము చేతను, లభ్యాన్ = పొందదగిన, కృతజ్ఞాన్ = ఉపకారస్మృతి గలవారిని, ఇభ్యాః = ధనికులు, నాఒఒద్రియంతే = ఆదరించరు, సంతస్తు = సజ్జనులో, స్వమ్ = తమ్మ. నిపుణం = సమర్థముగ, భణంతః — చెప్పుచున్నవారై, తానేవ = ఆ కృతజ్ఞులనే, ప్రాణైః = ప్రాణము లనెడి, పణైః = మూల్యములచే, క్రీణంతి = కొనుచున్నారు, హంత = సంతోషము.

సమాసములు :

వరాటికోపక్రియయా :- వరాటి కాపరిఘతా ఉపక్రియా = వరాటికోప క్రియా, తయా = వరాటికోపక్రియయా.

కృతజ్ఞాన్ :- కృతం జానంతీతి = కృతజ్ఞాః, తాన్ = కృతజ్ఞాన్.

భావము :

లోకమున గవ్వెత్తు నుపకారమును గావించినప్పటికిని కృతజ్ఞతను బ్రకటించెడి జనులను ధనికులు చక్కగ నాదరించరు. కాని సజ్జను లట్టి కృతజ్ఞులను గూర్చి చతురముగ మాట్లాడుచు తమ ప్రాణము లొడ్డియైనను వారిని దగ్గరకుఁ జేరదీయుచున్నారు. కావున ధనములతో నేమి ప్రయోజనము ? సజ్జనుడవైన నీవును కృతజ్ఞురాలనైన నన్ను దగ్గరఁ జేర్చుకొని యుపకరింప వేడుదును.

శ్లో॥ స భూభృదష్టావపి లోకపాలా
స్తైర్మే తదేకాగ్రధియః ప్రసేదే।
న హీతరస్మాద్ఘటతే యదేత్య
స్వయం తదాప్తిప్రతిభూర్మమాభూః॥ ౮౯

వ. వి. సః । భూభృత్ । అష్టౌ । అపి । లోకపాలాః । తైః । మే । తదేకాగ్రధియః । ప్రసేదే । న । హి । ఇతరస్మాత్ । ఘటతే । యత్ । ఏత్య । స్వయం । తదాప్తిప్రతిభూః । మమ । అభూః ।

టీక॥ (కించ = మఱియు,) సః = ఆ, భూభృత్ = రాజైన నలుఁడు, అష్టావపి = ఎనిమిదియు నైన, లోకపాలాః = ఇంద్రాదిలోకపాలుర స్వరూపుఁడు, (అత ఏవ = కావుననే,) తదేకాగ్రధియః; తత్ = అతనియందు, ఏకాగ్ర = ఒక్కటి యాసక్త మైన, ధియః = బుద్ధి గల్గిన, మే = నాకు తైః = ఆ లోకపాలురచే, ప్రసేదే = ప్రసన్న మగుట (సంభవించినది). ఇతరస్మాత్ = మఱియొక విధముగా, (త్వం = నీవు) స్వయం = తనంతట, ఏత్య = వచ్చి, మమ = నాకు, తదాప్తిప్రతిభూః; తత్ = ఆ నలునియొక్క, ఆప్తి = ప్రాప్తికి, ప్రతిభూః = ప్రతినిధిగ, (సంధాయకుఁడవుగా), అభూరితి యత్ = అయితి వనుచు దేని కలదో తత్ = అది, న ఘటతే హి = సరిపడదు.

సమాసములు :

తదేకాగ్రధియః :- ఏకమ్ అగ్రం యస్యాస్సా = ఏకాగ్రా, తస్మిన్నే కాగ్రా = తదేకాగ్రా, తదేకాగ్రా ధీః యస్యాః సా, తదేకాగ్రధీః, తస్యాః = తదేకాగ్రధియః.

తదాప్తిప్రతిభూః:- తస్య ఆప్తిః = తదాప్తిః, తదాప్తేః ప్రతిభూః = తదాప్తిప్రతిభూః.

భావము :

ఆ నలమహారాజు ఇంద్రాద్యష్టదిక్పాలుర యంశమున సంభవించినవాడు. "అష్టాభిర్లోకపాలానాం మాత్రాభిర్నిర్మితో నృపః" యను స్మృతివచనము ననుసరించి రాజు ఇంద్రాదిదిక్పాలుర యంశముచే సృజింపబడు నని తెలియుచున్నది. కావుననే నలుని నిరంతరము ధ్యానముచేయుచున్న నాకు లోకపాలు రందఱును బ్రసన్నులై యుందురు. నలుని ధ్యానము జేసినప్పటికి నానలుఁడు లోకపాలుర యంశములచే సంభూతుఁడగుటవలన వారి నందఱిని ధ్యానము జేసినట్లే యగుచున్నది. కాన నా నలుని ధ్యానించుటచే వారందఱను ధ్యానింపఁబడినవారై నా విషయమునఁ బ్రసన్నులైరి. లేనిచో నీవు వచ్చి యీవిధముగ నాకు నలప్రాప్తికి సాధన మగుట దుర్లభము. ఆ లోకపాలుర యనుగ్రహముచేతనే నీ కీ విధమైన బుద్ధి యేర్పడి నాకు సహకరింప విచ్చేసితివి.

శ్లో॥ అకాండమేవాఽఽత్మభువాఽఽర్జితస్య
భూత్వాఽపి మూలం మయి వీరణస్య ।
భవాన్న మే కిం నళదత్వమేత్య
కర్తాఽహృదశ్చందనలేపకృత్యమ్॥ ౯౦

ప. వి. అకాండమ్ । ఏవ । ఆత్మభువా । ఆర్జితస్య । భూత్వా । అపి । మూలమ్। మయి । వీరణస్య । భవాన్ । న। మే । కిం । నళదత్వమ్ । ఏత్య । కర్తా। హృదః । చందనలేపకృత్యమ్।

టీక॥ హే హంస = ఓ హంసా ! విః = పక్షివైన, భవాన్ = నీవు, అకాండమేవ = అసమయమునందే, (ఆకస్మికముగ) ఆత్మభువా = కామునిచే,

మయి = నా విషయమున, ఆర్జితస్య = కల్పింప(బడిన, రణస్య = బాణ ప్రహారములతో(గూడిన యుద్ధమునకు, మూలం = మూలముగా, భూత్వాఽపి = అయినప్పటికిని, (అకాండ = కాండ లేక, ఆత్మభువా = బ్రహ్మచే, ఆర్జితస్య = సృజింప(బడిన, వీరణస్య = తృణవిశేషమునకు, మూలం = వేరుగ, భూత్వా = ఏర్పడి) నలదత్వం = నలమహారాజును లభింప(జేయుటను. (వట్టివేరుగ నుండుటను) ఏత్య = పొంది. హృదః = చిత్తమునకు, (వక్షస్థలమునకు.) చందనలేపకృత్యమ్ = చందనమును బూయుటవలని జల్లదనమును. (చందనలేపమును,) కర్తా న కిం = చేయవా యేమి ?

"వీరణస్య" యను నెడ విఃరణస్య యను విభాగము ననుసరించియు"వీరణ"యని యవిభక్తదశ ననుసరించియు శబ్దశ్లేష. అవ్విధముగనే "అకాండమ్" అను నెడ "నలదత్వ" మను నెడ నర్థశ్లేష. "నలదత్వమేత్య" యని ప్రకృత మగు నలదాతకును నప్రకృత మగు నుశీరమునకును అభేదము నధ్యవసించి హంసయందు నారోపిత మగు నుశీరత్వము ప్రకృత మగు హంసయొక్క తాదాత్మ్యముచే చందనలేపకృత్య మను ప్రకృతకార్యమున కుపయోగి యగుటవలన నిట పరిణామాలంకారము. ఆరోపింపబడునది ప్రకృతక్రియోపయోగి యగుచో పరిణామాలంకారము. అది ప్రకృతశ్లేషప్రతిభచే నుత్థాపితము గాన నా శ్లేషతో దీనికి సంకరము.

భావము :

ఓ హంసా ! నీవు ఆకస్మికముగ మన్మథుడు నా విషయమునందు గావించిన శరప్రహారములతో గూడిన యుద్ధమునకు నుద్దీపకుడుగ మూల మైనప్పటికిని (శాఖాదులు లేక బ్రహ్మ సృజించినట్టి వీరణ మను దృణమునకు వేరై) నలుని లభింప(చేయుటవలన నలదత్వమును (వట్టివేరుగ నుండుటను) పొంది, నా హృదయమునకు చందనలేపమువలని ప్రయోజన మగు జల్లదనమును గల్గించవా! నా వక్షస్థలమునకు జందన మల్దవా! వట్టివేరు చందనమున మిళిత మయినప్పుడు చల్లదన మతిశయించును. కాన వట్టివేరుగ నున్న నీవు చందనలేపమున కిట్లగా నుంచి దాని ప్రయోజన మగు జల్లదనము(గల్పింప సమర్థుడవు గావా ?

శ్లో॥ అలం విలంబ్య త్వరితుం హి వేలా
కార్యే కిల స్థైర్యసహే విచారః।
గురూపదేశం ప్రతిభేవ తీక్ష్ణా
ప్రతీక్షతే జాతు న కాలమార్తిః॥ ౯౧

ప. వి. అలం । విలంబ్య । త్వరితుం । హి । వేలా । కార్యే । కిల । స్థైర్య సహే । విచారః । గురూపదేశం । ప్రతిభా । ఇవ । తీక్ష్ణా । ప్రతీక్షతే। జాతు । న। కాలమ్ । ఆర్తిః.

టీక॥ (హే హంస = ఓ హంసా,) విలంబ్య = ఆలస్యము గావించి, అలం = చాలును, త్వరితుం = త్వరపడుటకు. వేలా హి = సమయము గదా, స్థైర్యసహే = ఆలస్యమును సహించునట్టి, కార్యే = పనియందు, విచారః కిల = విమర్శ యుండును, తీక్ష్ణా = నిశితమైన, ప్రతిభా = ప్రజ్ఞ, గురూపదేశమివ = గురువుయొక్క యుపదేశమును వలె, ఆర్తిః = బాధ; జాతు = ఒకప్పుడును, కాలం = కాలమును, న ప్రతీక్షతే = ఎదురు చూడదు.

పూర్వార్ధమున "కార్యే కిల స్థైర్యసహే విచారః" యను సామాన్యార్థమునే "అలం విలంబ్య త్వరితుం హి వేలా" యను విశేషార్థము సమర్థింపఁబడుటవలన నర్థాంతరన్యాసాలంకారము. ఉత్తరార్ధమున "గురూపదేశం ప్రతిభా" యను దానితో, "కాలమార్తిః" యనుదానికి "ఇవ" శబ్దముచే నౌపమ్యముఁ జెప్పుటవలన నుపమాలంకారము - ఈ రెండలంకారములకు నిట సంసృష్టి.

సమాసములు:-

స్థైర్యసహే:- స్థైర్యం సహత ఇతి = స్థైర్యసహమ్, తస్మిన్ = స్థైర్యసహే.
గురూపదేశమ్:- గురోః ఉపదేశః = గురూపదేశః, తం = గురూపదేశమ్.

భావము:-

ఓ హంసా! నీవు ఆలస్యముఁ జేయవలదు. ఇది త్వరపడుటకు సమయము. ఆలస్యముఁ జేయఁదగిన విషయమందు విమర్శ తగును. ఈ కార్య

మందు విచారము తగదు. తీక్ష్ణ మైన ప్రతిభ గురూపదేశమునకై తొందర పడును. కాన గురూపదేశమున కాలస్య మేర్పడినచో, ప్రతిభ దాని నెదురు చూడదు. అవ్విధముగనే బాధ యొకప్పుడును కాలమును సహింపదు. కావున సీవు వెంటనే కార్యమునకు బూనుకొనవలయును.

శ్లో॥ అభ్యర్థనీయస్స గతేన రాజా
త్వయా న ఋద్ధాంతగతో మదర్థమ్।
ప్రియాఽస్యదాక్షిణ్యబలా
త్కృతో హి తదోదయేదన్యవధూనిషేధః॥ ౯౨

వ. వి అభ్యర్థనీయః। సః। గతేన। రాజా। త్వయా। న। ఋద్ధాంతగతః। మదర్థమ్। ప్రియాస్యదాక్షిణ్యాదిలాత్కృతః। హి। తదా। ఉదయేత్। అన్యవధూనిషేధః।

టీక॥ గతేన = ఇచ్చటనుండి వెళ్ళిన, త్వయా = నీచే, సః = ఆ, రాజా = నలమహారాజు, ఋద్ధాంతగతః = అంతఃపురమునం దున్నవాడై, మదర్థం = నాకొఱకు, న అభ్యర్థనీయః = ప్రార్థింపఁ దగడు, హి = ఏల యనగా, తదా = ఆకాలమందు, ప్రియాఽఽస్యదాక్షిణ్యబలాత్కృతః; ప్రియా = ప్రియురాండ్రయొక్క, ఆస్యదాక్షిణ్య = ముఖదాక్షిణ్యముచే, బలాత్కృతః = బలవంతము జేనైన, అన్యవధూనిషేధః; అన్యవధూ = ఇతర స్త్రీలయొక్క, నిషేధః = నిషేధము, ఉదయేత్ = కలుగ వచ్చును.

సమాసములు:-

అభ్యర్థనీయః:- అభ్యర్థయితుం యోగ్యః = అభ్యర్థనీయః.

ఋద్ధాంతగతః:- ఋద్ధాంతం గతః = ఋద్ధాంతగతః.

మదర్థమ్:- మహ్యమ్ = మదర్థమ్.

ప్రియాస్యదాక్షిణ్యబలాత్కృతః:- ప్రియాణామాస్యాని = ప్రియాస్యాని, ప్రియాస్యానాం దాక్షిణ్యం = ప్రియాస్యదాక్షిణ్యం, ప్రియాస్యదాక్షిణ్యేన బలాత్కృతః = ప్రియాస్యదాక్షిణ్యబలాత్కృతః.

అన్యవధూనిషేధః:- అన్యా చ సా వధూశ్చ = అన్యవధూః, అన్యవధ్వాః నిషేధః = అన్యవధూనిషేధః.

భావము:-

నీ విచ్చిటనుండి వెళ్ళి యంతఃపురమం దున్నప్పు డారాజును నాకై ప్రార్థింపవలదు. ఏల యనగా నంతఃపురమందలి ప్రియురాండ్రముఖదాక్షిణ్యముచే బలవంతపుచఁబడినవాఁడై వారియెదుట మఱియొకస్త్రీనిఁ బరిగ్రహించు విషయము నతఁడు త్రోసివేయవచ్చును కాన నావిషయమును సరియైన సందర్భమునం దతనికిఁ దెలుపవలయును.

శ్లో॥ ఋద్ధాంతసంభోగనితాంతతృప్తే
న నైషధే కార్యమిదం నిగాద్యమ్।
ఆపాం హి తృప్తాయ న వారిధారా
స్వాదుస్సుగంధిస్స్వదతే తుషారా॥ ౯౩

ప. వి. ఋద్ధాంతసంభోగనితాంతతృప్తే। న। నైషధే। కార్యమ్। ఇదం। నిగాద్యమ్। అపాం। హి। తృప్తాయ। న। వారిధారా। స్వాదుః। సుగంధిః। స్వదతే। తుషారా।

టీక॥ (కించ = మఱియు) ఋద్ధాంతసంభోగనితాంతతృప్తే: ఋద్ధాంత = అంతఃపురస్త్రీలతోటి, సంభోగ = సంభోగముచే, నితాంత = మిక్కిలి, తృప్తే = తృప్తిఁజెందియున్న, నైషధే = నలునివిషయమున, ఇదం = ఈ కార్యము, న నిగాద్యమ్ = చెప్పఁదగదు, హి = ఏల యనగా, అపాం = ఉదకములకు, తృప్తాయ = తృప్తిఁ బొందినవానికి, స్వాదుః = మధురమైన, సుగంధిః = పరిమళముగల దైన, తుషారా = చల్లని, వారిధారా = ఉదకధార, న స్వదతే = రుచించదు

సంభోగతృప్తు డయిన నలుని వాక్యార్థమునకును నుదకతృప్తు డయిన పిపాసుని వాక్యార్థమునకును బింబప్రతిబింబభావముచే నౌపమ్యము జెప్పుటవలన దృష్టాంతాలంకారము.

సమాసములు:-

ఋద్ధాంతసంభోగనితాంతతృప్తే:-ఋద్ధాంతే సంభోగః = ఋద్ధాంతసంభోగః, నితాంతం తృప్తః = నితాంతతృప్తః, ఋద్ధాంతసంభోగే నితాంతతృప్తః

==ఋద్ధాంతసంభోగనితాంతతృప్తఃతస్మిన్ = ఋద్ధాంతసంభోగనితాంత తృప్తే.

నైషధేఃనిషధానాం రాజా = నైషధఃతస్మిన్ = నైషధే.

వారిధారాఃవారీణాం ధారా = వారిధారా.

సుగంధిఃశోభనఃగంధఃయస్యాస్సా = సుగంధిఃభావము:-

అంతఃపురస్త్రీలసంభోగముచేఁదనివిఁదీరిన నలునియొద్ద నావిషయమును జెప్పవలదు. ఏల యనగా, దాహము తీరునట్లు నీరుఁగ్రోలినవారికి రుచియుఁ పరిమళమును చల్లఁదనమును గల నీరుగూడ రుచింపదు.

శ్లో॥ విజ్ఞాపనీయా న గిరో మదర్థాఃక్రుధా కదుష్ణే హృది నైషధస్య।పిత్తేన దూనే రసనే సితాఽపితిక్తాయతే హంసకులావతంస॥ ౯౪

ప. వి. విజ్ఞాపనీయాఃనగిరఃమదర్థాఃక్రుధాకదుష్ణేహృదినైషధస్యపిత్తేనదూనేరసనేసితాఅపితిక్తాయతేహంసకులావతంస

టీక॥ హేహంసకులావతంస = ఓ హంసల వంశమునకు భూషణమైనవాఁడా నైషధస్య = నలునియొక్క, హృది = మనస్సు. క్రుధా = కోపముచే. కదుష్ణే సతి = కొంచెము వేడి కల్గి యుండఁగా. మదర్థాఃనాకొఱకు నైన, గిరఃమాటలు, నవిజ్ఞాపనీయాఃవిన్నవింపఁదగవు,(హి = అది యెట్లనగా,) పిత్తేనపిత్తదోషముచే, దూనేదూషింపఁబడిన, రసనే = రసనేంద్రియమునందు (నాలుకయందు), సితాఽపి = చక్కెరయు, తిక్తాయతే = చేదుగా నాచరించును.

ఇచ్చట కదుష్ణనలహృదయమునకును పిత్తదూనరసనకును బింబ ప్రతిబింబభావముచే నౌపమ్యమున్నది కాన దృష్టాంతాలంకారము.

సమాసములు:-

విజ్ఞాపనీయాః:- విజ్ఞాపయితుం యోగ్యాః = విజ్ఞాపనీయాః.
మదర్థాః:- మహ్యమిమే = మదర్థాః.
కదుష్ణే:- ఈషదుష్ణమ్ = కదుష్ణమ్, తస్మిన్ = కదుష్ణే.
నైషధస్యః:- నిషధానాం రాజా = నైషధః, తస్య = నైషధస్య.
తిక్తాయతే:- తిక్తా ఇవ ఆచరతే = తిక్తాయతే.
హంసకులావతంసః:- హంసానాం కులమ్ = హంసకులమ్, హంస కులస్య అవతంసః = హంసకులావతంసః తస్య సంబుద్ధిః = హే హంస కులావతంస.

భావము:-

హంసల వంశమున కంతటికిని భూషణ మైన యో హంసా! నలుని హృదయము కోపముచే వేడి యై యున్నప్పుడు నావిషయమును జెప్పవలదు. ఏల యనగా చక్కెర తియ్యగ నున్నను పైత్యదోషముచే జెడిన నాలుక పైన చేదుగనే కనుపట్టును. కావున నతడు కోపించియున్నప్పుడు నీమాట లాతనికి రుచింపక నన్నే దిరస్కరింపవచ్చును.

శ్లో॥ ధరాతురాసాహి మదర్థయాచ్ఞా
కార్యా న కార్యాంతరచుంబిచిత్తే।
తదాఽర్థితస్యానవబోధనిద్రా
బిభర్త్యవజ్ఞాచరణస్య ముద్రామ్॥ ౯౫

ప. వి. ధరాతురాసాహి । మదర్థయాచ్ఞా । కార్యా । న । కార్యాంతరచుంబిచిత్తే । తదా । అర్థితస్య । అనవబోధనిద్రా । బిభర్తి । అవజ్ఞాచరణస్య । ముద్రామ్।

టీక॥ ధరాతురాసాహి; ధరా = భూమికి, తురాసాహి = ఇంద్రుడైన నలుడు, కార్యాంతరచుంబిచిత్తే సతి; కార్యాంతర = ఇతరకార్యములచే, చుంబి = స్పృశింపబడిన, చిత్తే సతి = మనస్సుకలిగి యుండగా, మదర్థయాచ్ఞా; మదర్థ = నా ప్రయోజనమున కైన, యాచ్ఞా = యాచన, న కార్యా = చేయదగదు, హి = ఏల యనగా, తదా = ఇతరవిషయాసక్తి గల్గినపుడు, అర్థితస్య = యాచింపబడిన యా నలునియొక్క, అనవబోధ

నిద్రా: అనవబోధ = విషయము తెలియక యుండుట యను, నిద్రా = నిద్రయే, అవజ్ఞాచరణస్య = నిరాకరించుటకు, ముద్రాం = చిహ్న మగుటను, బిభర్తి = భరించుచున్నది.

సమాసములు :

ధరాతురాసాహిః- తురు సాహయతీతి = తురాషాట్, ధరాయాః తురాషాట్ = ధరాతురాషాట్, తస్మిన్ = ధరాతు రాసాహి.

మదర్థయాచ్ఞా :- మమ అర్థః యస్యాం సా = మదర్థా, మదర్థా చ సా యాచా చ = మదర్థయాచ్ఞా.

కార్యాంతరచుంబిచిత్తే :- అన్యత్ కార్యం = కార్యాంతరమ్, కార్యాంతరే చుంబి = కార్యాంతరచుంబి, కార్యాంతరచుంబి చిత్తం యస్య సః = కార్యాంతరచుంబిచిత్తః, తస్మిన్ = కార్యాంతరచుంబిచిత్తే.

అనవబోధనిద్రా :- న అవబోధః = అనవబోధః, అనవబోధ ఏవ నిద్రా = అనవబోధనిద్రా.

అవజ్ఞాచరణస్య :-అవజ్ఞాయాః ఆచరణమ్ = అవజ్ఞాచరణమ్, తస్య = అవజ్ఞాచరణస్య.

భావము :-

భూలోకదేవేంద్రుఁడగు నలుఁడు కార్యాంతరాసక్తుఁడై యున్నప్పుడు నా కార్యమును గూర్చి యాతనిని నీవు ప్రార్థింపవలదు. అట్లు నీ వతని నర్థించినచో నాత డావిషయమును గమనింపకపోవుట యను నిద్రలో నుండి నా ప్రార్థనను నిరాకరింపవచ్చును.

శ్లో॥ విజ్ఞేన విజ్ఞాప్యమిదం నరేంద్రే
తస్మాత్త్వయాఽస్మిన్ సమయం సమీక్ష్య।
ఆత్యంతికాసిద్ధివిలంబసిద్ధ్యోః
కార్యస్య కార్యస్య శుభా విభాతి॥ ౯౬

ప. వి. విజ్ఞేన । విజ్ఞాప్యమ్ । ఇదం । నరేంద్రే । తస్మాత్ । త్వయా । అస్మిన్ । సమయం । సమీక్ష్య ఆత్యంతికాసిద్ధివిలంబసిద్ధ్యోః । కార్యస్య । కా । ఆర్యస్య । శుభా । విభాతి ।

టీక॥ తస్మాత్ = ఆకారణమువలన, విజ్ఞేన = వివేకి యగు, త్వయా = నీచే, సమయం = కాలమును, సమీక్ష్య = చూచి, ఇదం = ఈకార్యము. అస్మిన్ = ఈ నలుని విషయమున, విజ్ఞాప్యం = విన్నవింపఁదగినది, హేహంస = ఓ హంసా, కార్యస్య = కార్యమునకు, ఆత్యంతికాసిద్ధి విలంబసిద్ధ్యోః; ఆత్యంతికాసిద్ధి = అత్యంతము లేకపోవుటకును, విలంబసిద్ధి = ఆలస్యముగ సిద్ధించుటకును మధ్యలో, ఆర్యస్య = వివేకి వైన, తే = నీకు, కా = ఎయ్యది, శుభా = మంచిదిగా, విభాతి = స్ఫురించుచున్నది.

సమాసములు :

విజ్ఞేన :- విజానాతీతి = విజ్ఞః, తేన = విజ్ఞేన.

విజ్ఞాప్యమ్ :- విజ్ఞాపయితుం యోగ్యమ్ = విజ్ఞాప్యమ్.

నరేంద్రే :- నరాణామింద్రః = నరేంద్రః, తస్మిన్ = నరేంద్రే

ఆత్యంతికాసిద్ధివిలంబసిద్ధ్యోః :- అత్యంత ఏవ = ఆత్యంతికః, న సిద్ధిః = అసిద్ధిః, ఆత్యంతికా చ సా అసిద్ధిశ్చ = ఆత్యంతికాసిద్ధిః, విలంబేన సిద్ధిః = విలంబసిద్ధిః, ఆత్యంతికాసిద్ధిశ్చ విలంబసిద్ధిశ్చ = ఆత్యంతికాసిద్ధివిలంబసిద్ధీ, తయోః. ఆత్యంతికాసిద్ధివిలంబసిద్ధ్యోః.

భావము :

ఆకారణమువలన వివేకవంతుఁడ వైన నీవు సరియగు సమయమును గమనించి యీ కార్యమును రాజునకు నివేదింపవలయును. ఇందు పనికి నాలస్యమేర్పడు నని భావింపవలదు. పని యన్నివిధముల నెరవేరకపోవుటకంటె నాలస్య మైనను బని జరుగుట మనకు ముఖ్యము. తొందరపడినచో కార్యమునకే భంగము వాటిలవచ్చును. కార్యభంగ-కార్యాలస్యములలో నెయ్యది మే లని తోచుచున్నది; కావున కార్యము నెఱవేరుట కవసర మైన ప్రతీక్ష యనివార్యమే.

శ్లో॥ ఇత్యుక్తవత్యా యదలోపి లజ్జా
సాఽనౌచితీ చేతసి నశ్చకాస్తు ।
స్మరస్తు సాక్షీ తదదోషతాయా
మున్మాద్య యత్తత్తదవీవదత్తామ్॥ ౯౭

ప. వి. ఇతి । ఉక్తవత్యా । యత్ । అలోపి । లజ్జా । సా । అనౌచితీ । చేతసి । నః । చకాస్తు । స్మరః । తు । సాక్షీ । తదదోషతాయామ్ । ఉన్మాద్య । యః । తత్ । తత్ । అపీవదత్ । తామ్ ।

టీక॥ ఇతి = ఇట్లు, ఉక్తవత్యా = చెప్పిన, తయా = ఆ దమయంతిచే, లజ్జా = సిగ్గు, అలోపీతి యత్ = విడిచిపెట్టబడిన దనుట యేది కలదో, సా = ఆ, అనౌచితీ = అనౌచిత్యము, కథం = ఎట్లు. నః = వినెడి మా యొక్క, చేతసి = మనస్సునందు, చకాస్తు = ప్రకాశించును; కింతు = కాని, తదదోషతాయాం; తత్ = ఆ సిగ్గు వదలుటలోని, అదోష తాయాం = నిర్దుష్టత్వమునకు, స్మరః = మన్మథుడు, సాక్షీ = ప్రమా ణము, యః = ఏమన్మథుడు, తాం = ఆ దమయంతిని, ఉన్మాద్య = ఉన్మత్తురాలను గావించి, తత్తత్ = ఆయా యనుచిత విషయములను, అపీవదత్ = పలికించెను.

సమాసములు :

ఉచితస్య భావః = ఔచితీ, న ఔచితీ = అనౌచితీ.

తదదోషతాయామ్ :- దోషస్య భావః = దోషతా, తస్య అదోషతా = తదదోషతా, తస్యామ్ = తదదోషతాయామ్.

భావము :

ఈ విధముగ హంసతో దమయంతి పలుకుటవలన నామెకు లజ్జాత్యాగము వలని యనౌచిత్యమునకు మన్మథుడే సాక్షి యగుచున్నాడు. ఏల యనగా నా మన్మథుడా దమయంతి నున్మత్తురాలను గావించి పెక్కువిధము లైన యను చితవచనములను మాట్లాడింప జేసెను. కావున నీ యనౌచిత్యము స్మరుని వలన నేర్పడినదే కాని దమయంతీస్వభావముచే నేర్పడ లేదు. కాన ననౌచిత్య మునకు బ్రసక్తి లేదు.

శ్లో॥ ఉన్మత్తమాసాద్య హరః స్మరశ్చ
ద్వావప్యసీమాం ముదముద్వహేతే ।
పూర్వః స్మరస్పర్ధితయా ప్రసూనం
నూనం ద్వితీయో విరహాధిదూనమ్ ॥ కా

ప.వి. ఉన్మత్తమ్ । ఆసాద్య । హరః । స్మరః । చ । ద్వౌ । అపి । అసీమామ్ । ముదమ్ । ఉద్వహేతే । పూర్వః । స్మరస్పర్ధితయా । ప్రసూనం । నూనం , ద్వితీయః । విరహాధిదూనమ్।

టీక॥ హరః = శివుడును, స్మరశ్చ = మన్మథుడును. ద్వావపి = ఇఱువురును, ఉన్మత్తమ్ = ఉమ్మెత్తను. ఉన్మత్తని, ఆసాద్య = పొంది, అసీమాం = ఎల్లలేని, ముదం = సంతోషమును, ఉద్వహేతే అనుభవించుచున్నారు, కింతు = కాని, తత్ర = వారిలో, పూర్వః = ముందు జెప్పబడిన శివుడు, స్మరస్పర్ధితయా = మన్మథునకు శత్రువుగ నుండుటచే, ప్రసూనం = ఉమ్మెత్తపూవును (గ్రహించుచున్నాడు,) నూనం = నిశ్చయము. ద్వితీయస్తు = రెండవవాడైన మన్మథుడు, విరహాధిదూనమ్; విరహాధి = విరహసంతాపముచే, దూనం = సంతాపము జెందుచున్న యున్మత్తుని (గ్రహించుచున్నాడు).

ఇచ్చట హరస్మరుల కభేదాధ్యవసాయముచే సమానధర్మత్వమేర్పడినది. విశేషణములు శ్లిష్టములుగ నుండుటవలనను, ప్రకృతాప్రకృత గోచరముగ నుండుటవలనను నిచట నుభయశ్లేష. ఆశ్లేషవలన హరునివలె స్మరుడును నున్మత్తప్రియుడను నుపమాలంకారధ్వని.

సమాసములు :

అసీమామ్ :– న సీమా యస్యాస్సా = అసీమా, తాం = అసీమామ్.

స్మరస్పర్ధితయా = స్మరస్య స్పర్ధీ = స్మరస్పర్ధీ, స్మరస్పర్ధినః భావః = స్మరస్పర్ధితా, తయా స్మరస్పర్ధితయా.

విరహాధిదూనమ్ :– విరహస్య ఆధిః = విరహాధిః, విరహాధినా దూనః = విరహాధిదూనః, తమ్ = విరహాధిదూనమ్.

భావము :

శివుడును మన్మథుడు నిఱువురు నున్మత్తు నాశ్రయించి యపరిమిత మగు నానందము ననుభవించుచున్నారు. అందు శివుడు – ఉన్మత్తు ననగా– ఉమ్మెతచెట్టును, మన్మథుడు ఉన్మత్తు ననగా విరహబాధచే నున్మాదము

బొందినవానిని బట్టుకొనుచున్నా రనియాశయము. కావున శివునికివలె మన్మథునకు నున్మత్తుడిష్టుడు కాన మన్మథుడెల్లప్పుడు నున్మత్తులతో నాటలాడుచుండుటవలననే ప్రకృతము నన్నున్మత్తను గానించి యాట్లాడుచున్నాడు.

శ్లో॥ తథాభిధాత్రీమథరాజపుత్రీం
నిర్ణీయ తాం నైషధబద్ధరాగామ్।
అమోచి చంచూపుటమౌనముద్రా
విహాయసా తేన విహస్య భూయః॥ ౯౯

ప. వి తథా। అభిధాత్రీమ్। అథ। రాజపుత్రీం। నిర్ణీయ। తాం। నైషధబద్ధ రాగామ్। అమోచి। చంచూపుటమౌనముద్రా। విహాయసా। తేన। విహస్య। భూయః।

టీక॥ అథ = పిదప; తథా = అట్లు, అభిధాత్రీం = చెప్పుచున్న, తాం = ఆ, రాజపుత్రీం = రాకుమార్తెను, నైషధబద్ధరాగామ్; నైషధ = నలుని యందు, బద్ధ = అనుబద్ధమైన, రాగామ్ = అనురాగము గలదిగ, నిర్ణీయ = నిశ్చయించి, తేన = ఆ, విహాయసా = పక్షిచే, విహస్య = నవ్వి, భూయః = మరల, చంచూపుటమౌనముద్రా; చంచూపుట = ముక్కు పుటములయొక్క, మౌనముద్రా = మాటలాడక యుండుట, అమోచి = విడువబడినది.

సమాసములు :

రాజపుత్రీం :- రాజ్ఞః పుత్రీ = రాజపుత్రీ, తాం = రాజపుత్రీమ్.

నైషధబద్ధరాగామ్ :- నిషధానాం రాజా = నైషధః, బద్ధః రాగః యస్యాస్యా = బద్ధరాగా, నైషధే బద్ధరాగా = నైషధబద్ధరాగా, తాం = నైషధబద్ధరాగామ్.

చంచూపుటమౌనముద్రా :- చంచ్వోః పుటౌ = చంచూపుటౌ, చంచూపుట ద్వైర్మౌనమ్ = చంచూపుటమౌనమ్, చంచూపుటమౌనమేవ ముద్రా = చంచూపుటమౌనముద్రా, తాం = చంచూపుటమౌనముద్రామ్.

భావము :

అవ్విధముగ మాట్లాడుచున్న రాకుమా ర్తెను నలునియం దనుర క్తురాలుగ నిర్ణయించి యాహంస నవ్వి మఱల మాట్లాడుటకై తన ముక్కుల పుటములను తెరచినది.

శ్లో॥ ఇదం యది క్ష్మాపతిపు త్రి త త్త్వం
పశ్యామి తన్న స్వవిధేయమస్మిన్।
త్వాముచ్చకై స్తాపయతా నృపం చ
పంచేషు ణైవాఽజని యోజనేయమ్॥ ౧౦౦

ప. వి. ఇదం। యది। క్ష్మాపతిపుత్రి। త త్త్వం। పశ్యామి। తత్। న। స్వవిధే యమ్। అస్మిన్। త్వామ్। ఉచ్చకై ఃి। తాపయతా। నృపం। చ। పంచేషుణా। ఏవ। అజని। యోజనా। ఇయమ్।

టీక॥ హే క్ష్మాపతిపుత్రి! = ఓ రాజపుత్రీ! ఇదం = నీవు చెప్పిన యీ విష యము, త త్త్వం యది = సత్యమే యైనచో, అస్మిన్ = ఈ విషయ మందు, స్వవిధేయమ్ = నా కర్తవ్యమును, న పశ్యామి = కాంచుటలేదు, కింతు = కాని, త్వాం = నిన్ను, నృపం చ = రాజును, ఉచ్చకై ఃి = మిక్కిలి, తాపయతా = సంతాపపఱచుచున్న, పంచేషుణై వ = మన్మథుని చేతనే, ఇయం = ఈ, యోజనా = మీ యిరువురి కలయిక, అజని = ఏర్పడినది.

సమాసములు :

క్ష్మాపతిపుత్రి :- క్ష్మాయాఃి పతిఃి = క్ష్మాపతిఃి, క్ష్మాపతేఃి పుత్రీ = క్ష్మాపతి పుత్రీ. తస్యాస్సంబుద్ధిఃి = హేక్ష్మాపతిపుత్రి.

స్వవిధేయమ్ :- విధాతుం యోగ్యం = విధేయమ్, స్వస్య విధేయమ్ = స్వవిధేయమ్, తత్ = స్వవిధేయమ్.

పంచేషుణా :- పంచ ఇషవఃి యస్య సఃి = పంచేషుఃి, తేన పంచేషుణా.

భావము ;

ఓ రాజపుత్రీ! నీవు చెప్పిన దంతయు సత్య మైనచో నిఁక నీ విషయ మందు నా కర్తవ్య మెద్దియును లేదు. నిన్ను నలుని మిక్కుటముగ సంతా పము గావించుచున్న మన్మథుఁడే మీ యిరువురి కలయికకుఁ గారణము.

శ్లో॥ త్వద్బద్ధబుద్ధేర్బహిరింద్రియాణాం
తస్యోపవాసవ్రతినాం తపోభిః।
త్వామద్య లబ్ధ్వాఽమృతతృప్తిభాజాం
స్వం దేవభూయం చరితార్థమస్తు॥ ౧౦౧

ప. వి. త్వద్బద్ధబుద్ధేః। బహిరింద్రియాణాం। తస్య। ఉపవాసవ్రతినాం। తపోభిః। త్వామ్। అద్య। లబ్ధ్వా। అమృతతృప్తిభాజాం। స్వం। దేవభూయం, చరితార్థమ్। అస్తు।

టీక॥ (కింతు = కాని) త్వద్బద్ధబుద్ధేః, త్వత్ = నీయందు, బద్ధ = ఆసక్తమైన, బుద్ధేః = చిత్తము గల్గిన, తస్య = ఆ నలునియొక్క, ఉపవాసవ్రతినాం = ఉపవాసవ్రతములతో గూడిన, తపోభిః = తపములచే, అద్య = ఇప్పుడు, త్వాం = నిన్ను, లబ్ధ్వా = పొంది, అనగా నావలన బొందినట్లుగ నిశ్చయించుకొని, అమృత = అమృతముచే గల్గిన, తృప్తి = తృప్తిని, భాజాం = పొందిన, బహిరింద్రియాణాం = బహిరింద్రియములకు, స్వం = తమ దైన, దేవభూయమ్ = ఇంద్రియత్వము, దేవత్వము, చరితార్థమ్ = సఫలముగ, అస్తు = అగును గాత.

ఇచ్చట నింద్రియ పరమైన యర్థముచే నభిధావృత్తి నిరుద్ధమైనందువలన దేవపర మగు నర్థప్రతీతి ధ్వని యగుచున్నది.

సమాసములు :

త్వద్బద్ధబుద్ధే :- బద్ధా బుద్ధిః యస్య సః = బద్ధబుద్ధిః, త్వయి బద్ధబుద్ధిః = త్వద్బద్ధబుద్ధిః, తస్య = త్వద్బద్ధబుద్ధేః.
బహిరింద్రియాణామ్ :- బహిర్భవానీంద్రియాణి = బహిరింద్రియాణి, తేషాం = బహిరింద్రియాణామ్.
ఉపవాసవ్రతినామ్ :- ఉపవాసాశ్చ వ్రతాని చ = ఉపవాసవ్రతాని, ఉపవాసవ్రతాన్యేషాం సంతీతి = ఉపవాసవ్రతీని. తేషామ్, ఉపవాసవ్రతినామ్.
అమృతతృప్తిభాజామ్ :- అమృతస్య తృప్తిః = అమృతతృప్తిః, అమృతతృప్తిం, భజంతీతి = అమృతతృప్తి భాంజి, తేషాం = అమృతతృప్తిభాజామ్.

దేవభూయమ్ :- దేవస్య భావః = దేవభూయమ్.

చరితార్థమ్ :- చరితః అర్థః యేన తత్ = చరితార్థమ్.

భావము :

నీ ధ్యానమందే యాసక్తి గల యా నలుని యింద్రియములు విషయాంతరములను వదలిపెట్టిన వై యుపవాసవ్రతములు మున్నగు తపములచే నిన్ను నేటికి నావలనఁ బ్రత్యక్షము గావించుకొని యమృతపానముచే నేర్పడు తృప్తి ననుభవించుచు తమ యింద్రియత్వమును(దేవత్వమును) సఫలపఱచుకొనుగాత.

శ్లో॥ తుల్యాఽవయోర్మూర్తిరభూన్మదీయా
దగ్ధా పరం సాఽస్య న తాప్యతేఽపి।
ఇత్యభ్యసూయన్నివ దేహతాపం
తస్యాతనుస్త్వద్విరహాద్విధత్తే॥ ౧౦౨

ప. వి. తుల్యా । ఆవయోః । మూర్తిః । అభూత్ । మదీయా । దగ్ధా । పరం । సా । అస్య । న । తాప్యతే । అపి । ఇతి । అభ్యసూయన్ । ఇవ । దేహతాపం । తస్య । అతనుః । త్వద్విరహాత్ । విధత్తే ।

టీక॥ ఆవయోః = మన యిఱువురికిని, మూర్తిః = శరీరము, తుల్యా = సమానముగ, అభూత్ = ఉండినది, మదీయా = నాదైన, సా పరం = ఆ శరీరము మాత్రము, దగ్ధా = కాల్చఁబడినది, అస్య = ఈ నలుని యొక్క, సా తు = శరీరమో, న తాప్యతేఽపి = తాపమునుఁ గూడఁ బొందింపఁబడలేదు, ఇతి = ఈకారణమువలన, అభ్యసూయన్నివ = అసూయఁబడుచున్నాడో యనునట్లు, అతనుః = మన్మథుఁడు, త్వద్విరహాత్ = నీ విరహ మను నవకాశమును బుచ్చుకొని, తస్య = ఆ నలునకు దేహతాపం = శరీరతాపమును, విధత్తే = చేయుచున్నాఁడు.

సమాసములు:

మదీయా:- మమ ఇయమ్ = మదీయా.

దేహతాపమ్:- దేహస్య తాపః = దేహతాపః, తమ్ = దేహతా.మ్.

భావము:-

నలునకును నాకును శరీరము సమానము. కాని నాశరీరము భస్మము చేయఁబడినది. నలునిశరీరమునకు తాపము గూడఁ గలుగలే దను నసూయ తోడనో యనునట్లు మన్మథుఁడు నీ విరహముఁ బురస్కరించుకొని యీనలునకు మిక్కిలి శరీరసంతాపమును గల్గించుచున్నాఁడు. కావున నలునిఁ బరిణయమాడ వలయునను నీకోరిక సిద్ధిమార్గమునం దున్నది.

శ్లో॥ లిపిం దృశా భిత్తివిభూషణం త్వాం
నృపః పిబన్నాదరనిర్నిమేషః।
చక్షుర్జలై రార్జితమాత్మచక్షూ
రాగం స ధత్తే రచితం త్వయా ను॥ ౧౦౩

వ. వి. లిపిం। దృశా। భిత్తివిభూణం। త్వాం। నృపః । పిబన్। ఆదరనిర్నిమేషః।
చక్షుర్జలైః । ఆర్జితమ్ । ఆత్మచక్షూరాగం । సః । ధత్తే । రచితం ।
త్వయా । ను ।

టీక॥ హేభైమి = ఓ దమయంతీ। సః = ఆ, నృపః = రాజైన నలుఁడు, భిత్తి విభూషణం = గోడపై నియలంకార మగు,లిపిం = చిత్రమయ మైన,త్వాం = నిన్ను,ఆదరనిర్నిమేషః; ఆపర = ఆదరముచే, నిర్నిమేషః = ఱెప్ప పాట్లు లేనివాఁడై, దృశా = నేత్రముచే, పిబన్ = చూచుచు. చక్షుర్జలైః = (ఱెప్పపాట్లు లేక చూచుటచే నేర్పడిన) కన్నీళ్లచే, ఆర్జితం = సంపాదింపఁబడినదియో, త్వయా ను = నీచేతఁ గాని, రచితం = కల్పింపఁబడినదియో యగు. ఆత్మచక్షూరాగమ్; ఆత్మ = తనయొక్క, చక్షూరాగం = నేత్రములలోని యెఱ్ఱదనమును (అనురాగమును) ధత్తే = ధరించుచున్నాఁడు.

సమాసములు :-

భిత్తివిభూషణమ్:- భిత్తేః విభూషణమ్ = భిత్తివిభూషణమ్, తత్ = భిత్తివిభూషణమ్.

ఆదరనిర్నిమేషః:- నిర్గతాః నిమేషాః యస్య సః = నిర్నిమేషః, ఆదరేణ నిర్నిమేషః = ఆదరనిర్నిమేషః

చక్షుర్జలైః:- చక్షుషోః జలాని = చక్షుర్జలాని, తైః = చక్షుర్జలైః.
ఆత్మచక్షూరాగమ్:- ఆత్మనః చక్షుషీ = ఆత్మచక్షుషీ, ఆత్మచక్షుసోః రాగః = ఆత్మచక్షూరాగః, తమ్ = ఆత్మచక్షూరాగమ్.

భావము :

ఓ దమయంతీ! గోడపైన నలంకారముగ వ్రాయఁబడిన నీ చిత్రమును శ్రద్ధతోఁ జూచుటవలన నలునినేత్రములలో నీళ్లు క్రమ్ముచున్నవి. ఆ కన్నీళ్ళచే నాతని నేత్రము లెట్టఁబడుచున్నవి. ఈ యెట్టఁదనమునకు కారణము కన్నీళ్లో లేక నీవో తెలియుట లేదు. ఇది చక్షుఃప్రీతి యనెడి మన్మథావస్థ.

శ్లో॥ పాతుర్దృశా ఽలేఖ్యమయీం నృపస్య
త్వామాదరాదస్తనిమీలయాస్తి।
మమేదమిత్యశ్రుణి నేత్రవృత్తేః
ప్రీతేర్నిమేషచ్ఛిదయా వివాదః॥ ౧౦౪

ప. వి. పాతుః । దృశా । ఆలేఖ్యమయీం । నృపస్య । త్వామ్ । ఆదరాత్ । అస్తనిమీలయా । అస్తి । మమ। ఇదమ్ । ఇతి। అశ్రుణి । నేత్రవృత్తేః। ప్రీతేః । నిమేషచ్ఛిదయా । వివాదః ।

టీక॥ అస్తనిమీలయా; అస్త = తొలగిన, నిమీలయా = నిమేషములు గల్గిన, దృశా = దృష్టిచే, ఆలేఖ్యమయీం = చిత్రమయ మైన, త్వాం = నిన్ను, ఆదరాత్ = ఆసక్తివలన, పాతుః = చూచుచున్న, నృపస్య = నలమహారాజుయొక్క, నేత్రవృత్తేః = నయనవ్యాపారమునకును, ప్రీతేః = చక్షుఃప్రీతికిని, నిమేషచ్ఛిదయా; నిమేష = ఱెప్పపాట్లయొక్క ఛిదయా = విచ్ఛేదముతో, (నేత్రవృత్త్యా = నయనవ్యాపారముతో) అశ్రుణి = కన్నీటివిషయమునందు, ఇదం = ఈ కన్నీరు, మమ = నావలనఁ గల్గినది, ఈ కన్నీరు నావలనఁ గల్గినది, ఇతి = అని, వివాదః = కలహము, అస్తి = ఉన్నది.

పూర్వశ్లోకమునందు చెప్పిన "చక్షుఃప్రీతి" యను మన్మథావస్థను మఱియొకవిధమున నిందు చెప్పుచున్నాడు.

సమాసములు :

ఆలేఖ్యమయీమ్:- ఆలేఖ్యస్య వికారః = ఆలేఖ్యమయీ, తామ్ = ఆలేఖ్యమయీమ్.

అస్తనిమీలయా:- అస్తా నిమీలా యస్యాస్సా = అస్తనిమీలా, తయా = అస్తనిమీలయా.

నేత్రవృత్తేః:- నేత్రయోర్వృత్తిః = నేత్రవృత్తిః, తస్యాః = నేత్రవృత్తేః.

నిమేషచ్ఛిదయా:- నిమేషాణాం చ్ఛిదా = నిమేషచ్ఛిదా, తయా = నిమేషచ్ఛిదయా.

భావము:

తెప్పపాట్లు లేక చిత్రగత యగు నిన్ను మిగుల నాదరముతో చూచుచున్న నలునియొక్క నేత్రవ్యాపారమునకును, చక్షుఃప్రీతికిని, తెప్పపాట్లతో కన్నీటివిషయమున వివాద మేర్పడినది. ఆ కన్నీరు నావలనగల్గిన దని నయన వ్యాపారము చెప్పగా. నావలనఁ గల్గినదని చక్షుఃప్రీతియుఁ జెప్పుచున్నది. అట్లే నిమేషచ్ఛేదము గూడ నీ కన్నీరు నావలనఁ బొడమిన దని వివాదపడినది. ఇట్లు కన్నీటివిషయమున చక్షుఃప్రీతి మున్నగువానికి పరస్పరవివాద మేర్పడినది. అనగా గాఢ మైన చక్షుఃప్రీతి యేర్పడిన దని యాశయము.

శ్లో॥ త్వం హృద్గతా భైమి బహిర్గతాఽపి
ప్రాణాయితా నాసి కయాఽస్య గత్యా।
న చిత్తమాక్రామతి తత్ర చిత్ర
మేతన్మనో యద్భవదేకవృత్తి॥ ౧౦౫

ప. వి. త్వం। హృద్గతా। భైమి। బహిర్గతా। అపి। ప్రాణాయితా। న। అసి। కయా। అస్య। గత్యా। న। చిత్తమ్। ఆక్రామతి। తత్ర। చిత్రమ్। ఏతత్। మనః। యత్। భవదేకవృత్తి।

టీక॥ హే భైమిః = ఓ దమయంతీ! త్వం = నీవు, బహిర్గతాఽపి = బయట నున్నను, హృద్గతా = మనస్సునందు నున్నావు, అస్య = ఈ నలునకు,

కయా = ఏ. గత్యా = ప్రకారముచే, ప్రాణాయితా = ప్రాణమువలె నాచరించుదానవుగా, నాసి = కావు? (యతః = ఏల యనగా, ప్రాణోఽపి = ప్రాణము గూడ, నాసికయా = ముక్కునుండి, ఆస్యగత్యా = ముఖమార్గముచే, (ఉచ్ఛ్వాస నిశ్వాసరూపముచే) బహిర్గత మైనను నంతర్గత మై యున్న దని శబ్దశ్లేష). తత్ర = ఆ ప్రాణముగ నాచరించు విషయమునందు, చిత్రమ్ = ఆశ్చర్యరసము, చిత్తమ్ = మనస్సును, నాక్రామతి = ఆక్రమించుట లేదు. (కుతః = ఏల యనగా) యత్ = ఎందువలన, ఏతత్ = ఈ, మనః = నలుని మనస్సు, భవదేకవృత్తిః భవదేక = నీయందే, వృత్తి = ఉనికి గల్గినది, లేదా, భవత్ = నీవే, ఏకా = ముఖ్యమైన, వృత్తి = జీవిక గలదిగ నున్నది.

బహిర్గతాఽపి హృద్గతా యనునెడ విరోధాభాసాలంకారము. నాసికయాఽఽస్య గత్యా యనునెడ శబ్దశ్లేష. విరోధాభాసశబ్దశ్లేషల కిట సంకరము.

సమాసములు:

హృద్గతా:– హృత్ గతా = హృద్గతా.

బహిర్గతా:– బహిః గతా = బహిర్గతా.

ప్రాణాయితా:– ప్రాణ ఇవ ఆచరితా = ప్రాణాయితా.

భవదేకవృత్తిః– భవత్యేవ = భవదేకా. భవదేకస్యాం వృత్తిః యస్య తత్ = భవదేకవృత్తిః లేదా ఏకా చ సా వృత్తిశ్చ = ఏకవృత్తిః, భవతీ = ఏకవృత్తిః యస్య తత్ = భవదేకవృత్తి

భావము:

ఓ దమయంతీ: నీవు బయట నున్నను లోపల నున్నదానవే. ఆనలునకు నీవు ప్రాణముగ నేల యుండవు? కాని నీవు ప్రాణ మైనను నాశ్చర్యము గలుగుట లేదు. ఏల యనగా నాతని చిత్తముగూడ నీయందే యున్నది. లేదా యాతని చిత్తమునకు నీవే జీవికవు. కావున జీవిత మైనది ప్రాణ మగుటలో నాశ్చర్యము లేదు. ఏల యనగా– ప్రాణాధారమే జీవితము.

శ్లో॥ అజస్రమారోహసి దూరదీర్ఘాం
సంకల్పసోపానతతిం తదీయామ్।
శ్వాసాన్న వర్షత్యధికం పునర్య
ద్ధ్యానాత్తవ త్వన్మయతాం తదాప్య॥ ౧౦౬

ప. వి అజస్రమ్ । ఆరోహసి। దూరదీర్ఘామ్। సంకల్పసోపానతతిం । తదీయామ్। శ్వాసాన్ । సః । వర్షతి । అధికం । పునః । యత్ । ధ్యానాత్ । తవ। త్వన్మయతాం । తత్ । ఆప్య ।

టీ॥ దూరదీర్ఘామ్ = మిక్కిలి విశాల మైన, తదీయాం = ఆనలునికి సంబంధించిన, సంకల్పసోపానతతిమ్; సంకల్ప = మనోరథము లను, సోపాన మెట్ల యొక్క, తతిం = పంక్తిని, అజస్రం = ఎల్లప్పుడు, ఆరోహసి ఎక్కుచున్నావు, శ్వాసాన్ పునః = నిట్టూర్పులనో, సః = ఆ నలుడు, అధికం = అధికముగా, వర్షతీతి యత్ = వర్షించుచున్నా డనుట యేది కలదో, తత్ = ఆ శ్వాసవర్షము, తవ = నీయొక్క, ధ్యానాత్ = ధ్యానమువలన, త్వన్మయతాం = నీ స్వరూపముగ నుండుటను, ఆప్య = పొంది, నూనం = నిశ్చయము.

కారణ మగు సోపానారోహణము దమయంతియందును, కార్య మైన శ్వాసవర్షణము నలుని యందును జెప్పుటవలన కార్యకారణము లకు వైయధికరణ్య మేర్పడినది. కాన నసంగత్యలంకారము.

"ధ్యానాత్తవ త్వన్మయతాం తదాప్య" అనునెడ నలునకు దమ యంతీ తాదాత్మ్య మపేక్షితము. ఆ యపేక్షకు నీ యసంగత్య లంకారము మూలము. ఈ యసంగత్యపేక్షల కిట సంకరము.

భావము :

ఓ దమయంతీ! నీవు నలునికి సంబంధించిన మనోరథసోపానములను గడు విశాలము లైనవాని నెక్కుచుండగా నలుడు నిట్టూర్పులు విడుచుచున్నాడు. అతడు నిరంతరము నిన్ను ధ్యానించుటచే నీ రూపమును బొందియున్నాడు. కనుక నీపు విడువవలసిన నిట్టూర్పుల నాతడు వదలుట సరిపడి యున్నది. లేనిచో మెట్లెక్కువారొకరు, శ్వాసములను విడుచువారు మరియొక్కరుగా నుండుట సరిపడదు గదా.

శ్లో॥ హృత్తస్య యాం మంత్రయతే రహస్త్వాం
తాం వ్యక్తమామంత్రయతే ముఖం యత్।
తద్వైరిపుష్పాయుధమిత్రచంద్ర
సఖ్యోచితీ సా ఖలు తన్ముఖస్య॥ ౧౦౭

ప. వి. హృత్ । తస్య । యాం । మంత్రయతే । రహః । త్వామ్ । తాం । వ్యక్తమ్ । ఆమంత్రయతే । ముఖం । యత్ । తద్వైరిపుష్పాయుధమిత్ర చంద్రసఖ్యోచితీ । సా । ఖలు । తన్ముఖస్య ।

టీక॥ తస్య = ఆ నలునియొక్క, హృత్ = హృదయము, యాం = ఏ, త్వాం = నిన్నుగూర్చి, రహః = రహస్యమున, మంత్రయతే = సంభాషించుచున్నదో, తాం = అట్టి, త్వాం = నిన్ను, ముఖం = ముఖము అనగా నోరు, వ్యక్తం = బహిరంగముగ, ఆమంత్రయతే = సంభాషించుచున్నది, సా = ఆ రహస్యప్రకటనము, తద్వైరిపుష్పాయుధమిత్ర చంద్రసఖ్యోచితీ ఖలు: తత్ = అ నలునికి, వైరి = శత్రు వైన, పుష్పాయుధ = మన్మథునకు, మిత్ర = మిత్రుడైన, చంద్ర = చంద్రునితోటి సఖ్య = చెలిమికి, ఔచితీ ఖలు = ఔచిత్యముగదా.

ఇచ్చట ముఖము గావించిన రహస్యప్రకటనమునకు చెప్పబడిన వైరము హేతువు గాకపోయినను దానిని హేతువుగ జెప్పుటవలన నుత్ప్రేక్ష. వ్యంజకప్రయోగము లేనందువలన నది యిట గమ్యము.

సమాసములు :

తద్వైరిపుష్పాయుధమిత్రచంద్రసఖ్యోచితీ :- తస్య వైరీ = తద్వైరీ, పుష్పమాయుధః యస్య సః = పుష్పాయుధః, తద్వైరీ చాసౌ పుష్పాయుధశ్చ = తద్వైరిపుష్పాయుధః, తద్వైరిపుష్పాయుధస్య మిత్రమ్ = తద్వైరిపుష్పాయుధమిత్రమ్. తద్వైరిపుష్పాయుధమిత్రం చాసౌ చంద్రశ్చ = తద్వైరిపుష్పాయుధమిత్రచంద్రః, తద్వైరిపుష్పాయుధమిత్రచంద్రేణ సఖ్యమ్ = తద్వైరిపుష్పాయుధమిత్రచంద్రసఖ్యమ్. తద్వైరిపుష్పాయుధమిత్రచంద్రసఖ్యస్య ఔచితీ = తద్వైరిపుష్పాయుధమిత్రచంద్ర సఖ్యోచితీ.

భావము :

అతని హృదయము రహస్యమునందు నీతో మాట్లాడుచుండగా నతని ముఖము నీతో బహిరంగమున మాట్లాడుచు రహస్య భేదనము గావించుచున్నది. కాని యిది యుచితమే. ఏల యనగా నలునకు శత్రువు మన్మథుఁడు. ఆతనికి మిత్రుఁడు చంద్రుఁడు. ఆతనికి మిత్రము ముఖము. కాన వైరిమిత్రమిత్రము వైరియే గదా. కాన ముఖము వైరముతో రహస్యప్రకటనము గావించినది. అది దానికిఁ దగినదే.

శ్లో॥ స్థితస్య రాత్రావధిశయ్య శయ్యాం
మోహో మనస్తస్య నిమజ్జయంతీ।
ఆలింగ్య యా చుంబతి లోచనే సా
నిద్రాఽధునా న త్వదృతేఽంగనా వా॥ ౧౦౮

వ. వి. స్థితస్య । రాత్రౌ । అధిశయ్య । శయ్యాం । మోహో । మనః । తస్య । నిమజ్జయంతీ । ఆలింగ్య । యా । చుంబతి । లోచనే । సా । నిద్రా । అధునా । న । త్వదృతే । అంగనా । వా ।

టీక॥ రాత్రౌ = రాత్రియందు, శయ్యాం = పడకను, అధిశయ్య = అధిష్ఠించి, స్థితస్య = ఉన్నటువంటి, తస్య = ఆ నలునియొక్క, మనః = మనస్సును, మోహో = సుఖమువలని పరవశత్వమునందు, నిమజ్జయంతీ సతీ = ముంచుచున్న, యా = ఏనిద్ర, ఆలింగ్య = కౌగలించుకొని, లోచనే = నేత్రములను, చుంబతి = ముద్దిడుకొనుచున్నదో, సా = ఆ నిద్రా = నిద్ర, త్వదృతే = నీవు లేక, అనగా నీ విరహమువలన, అధునా = ఇప్పుడు, న = లేదు, త్వదృతే = నీకంటె భిన్న మయిన, అంగనా వా = వనిత గాని, న = లేదు.

ఇచ్చట నిద్రానిషేధమువలన జాగర మను మన్మథావస్థయు, అన్యస్త్రీనిషేధమువలన నరతి యను మన్మథావస్థయుఁ జెప్పఁ బడినవి.

మఱియు నిట ప్రకృతము లగు నిద్రకును స్త్రీకిని ఆలింగనాది ధర్మసామ్యమును బురస్కరించుకొని యౌపమ్యము కానవచ్చుచున్నది. కాన కేవలప్రకృతవిషయక మగు తుల్యయోగితాలంకారము.

భావము :

ఏ నిద్ర రాత్రియందు పడకపై బరుండియున్న యా నలునియొక్క మనస్సును సుఖపారవశ్యమునందు ముంచుచు నతని గౌగలించుకొని కన్నుల మూసిదుకొనుచున్నదో యట్టి నిద్ర నీ విరహమువలన నాతనికి వచ్చుటలేదు. మఱియు నింకొక స్త్రీయు నతని కిప్పుడు లేదు.

శ్లో॥ స్మరేణ నిస్తక్ష్య వృథైవ బాణై
లావణ్యశేషాం కృశతామనాయి।
అనంగతామప్యయమాప్య మానః
స్పర్ధాం న సార్ధం విజహాతి తేన॥ ౧౦౯

వ. వి. స్మరేణ। నిస్తక్ష్య। వృథా। ఏవ। బాణైః। లావణ్యశేషాం। కృశతామ్। అనాయి। అనంగతామ్। అపి। అయమ్। ఆప్యమానః। స్పర్ధాం। న। సార్ధం। విజహాతి। తేన।

టీక॥ అయం = ఈ నలుడు, స్మరేణ = మన్మథునిచే, నిస్తక్ష్య = చెక్కబడి, వృథైవ = వ్యర్థముగనే. లావణ్యశేషాం = సౌందర్యమే శేషముగ గల్గిన, కృశతాం = చిక్కిపోవుటను, అనాయి = పొందింపబడెను, అనంగతాం = ఈవిధముగ కృశాంగత్వమును (మన్మథత్వమును), ఆప్యమానోఽపి = పొందింపబడుచున్నప్పటికిని. తేన సార్ధం = ఆ మన్మథునితో, స్పర్ధాం = తగవును. న జహాతి = విడుచుటలేదు.

ఇచ్చట మన్మథుడు చెక్కినలుని కృశాంగుని గావించె ననుట వలన "కార్శ్య" మను మన్మథావస్థ వర్ణింపబడినది.

మఱియు శరీరము కృశించినను సౌందర్యము తగ్గలే దని చెప్పుటవలన కారణ ముండియు కార్యము సంభవించలే దను విశేషో క్త్యలంకారము.

సమాసములు :-

లావణ్యశేషామ్ :- లావణ్యం శేషః యస్యాస్సా = లావణ్యశేషా, తాం = లావణ్యశేషామ్.

అనంగతామ్ :— ఈషదంగం యస్య సః = అనంగః, అనంగస్య భావః = అనంగతా, తామ్ = అనంగతామ్.

అనంగతామ్ :— ఆవిద్యమానమంగం యస్య సః = అనంగః, అనంగస్య భావః = అనంగతా, తామ్ = అనంగతామ్.

భావము :

మన్మథుఁడు తన బాణములచేఁ జెక్కి వ్యర్థముగ నలుని సౌందర్య శేషునిఁ గావించెను. ఎంతఁ జెక్కినను శరీరము కృశించినది కాని సౌందర్యము తగ్గలేదు; ఆ నలుని జెక్కుటచే నంగములను గృశింపఁ జేసి యనంగునిఁ గావించినప్పటికిని యా నలుఁడు మన్మథునితో స్పర్ధ వీడలేదు. అంగము కృశించినను స్పర్ధకు మూలమైన సౌందర్యము కృశించనందువలన నంగమును జెక్కుట వ్యర్థమైన దని యాశయము.

శ్లో త్వత్ప్రాపకాత్త్రిస్యతి నైనసోఽపి
త్వయ్యేష దాస్యేపి న లజ్జతే యత్।
స్మరేణ బాణైరతితక్ష్య తీక్ష్ణై
ర్లూనస్స్వభావోఽపి కియాన్ కిమస్య॥ ౧౧౦

ప. వి త్వత్ప్రాపకాత్। త్రస్యతి। న। ఏనసః। అపి। త్వయి। ఏషః। దాస్యే। అపి। న। లజ్జతే। యత్। స్మరేణ। బాణైః। అతితక్ష్య। తీక్ష్ణైః। లూనః। స్వభావః। అపి। కియాన్। కిమ్। అస్య।

టీక॥ స్మరేణ = మన్మథునిచే, తీక్ష్ణైః = వాడియైన, బాణైః = బాణములచే, (శరీరమ్ = శరీరము) అతితక్ష్య = మిక్కిలి చెక్కఁబడి, అస్య = ఈ నలునియొక్క, స్వభావోఽపి = శీలముగూడను, కియాన్ = కొంచెము, లూనః కిమ్ = చెక్కఁబడినదా యేమిఁ, యత్ = ఏల యనగా, త్వత్ప్రాపకాత్ = నిను బొందించెతి, ఏనసోఽపి = పాపము నుండియు, న త్రస్యతి = భయపడుట లేదు, ఏషః = ఈనలుఁడు, త్వయి = నీయెడ, దాస్యేఽపి = దాస్యము విషయమునందును, న లజ్జతే = సిగ్గుపడుటలేదు.

సమాసములు :

త్వత్ప్రాపకాత్ :- తవ ప్రాపకమ్ = త్వత్ప్రాపకం, తస్మాత్ = త్వత్ప్రాపకాత్.

భావము :

మన్మథుడు తన వాడియైన బాణములచే శరీరమును జెక్కుచు దానితో బాటు నలుని పాపభీతిమున్నగు శీలమునుగూడ చెక్కివేసెనా? ఏల యనగా నానలుడు నిన్ను బొందుటకై యెంతపాపమునైనను చేయుటకు వెనుదీయుటలేదు. మఱియు నీకు దాస్యమువహించుటకును సిగ్గుపడుటలేదు.

శ్లో॥ స్మారం జ్వరం ఘోరమపత్రపిష్ణోః
స్నిగ్ధాగదంకారచయే చికిత్సౌ।
నిదానమౌనాదవిశద్విశాలా
సాంక్రామికీ తస్య రుజేవ లజ్జా॥ ౧౧౧

అ. వి. స్మారం । జ్వరం । ఘోరమ్ । అపత్రపిష్ణోః । స్నిగ్ధాగదంకారచయే । చికిత్సౌ । నిదానమౌనాత్ । అవిశత్ । విశాలా। సాంక్రామికీ।తస్య ।రుజా। ఇవ । లజ్జా.

టీక॥ ఘోరం = భయంకరమైన, స్మారం = మన్మథునికి సంబంధించిన, జ్వరం = జ్వరమును గూర్చి, చికిత్సౌ = చికిత్సజేయునట్టి, స్నిగ్ధాగదంకార చయే; స్నిగ్ధ = ప్రియమైన, అగదంకార = వైద్యులయొక్క, చయే = సంఘమందు, నిదానమౌనాత్; నిదాన = రోగకారణమును గూర్చి, మౌనాత్ = చెప్పనందువలన, అపత్రపిష్ణోః = లజ్జాశీలము, తస్య = ఆ నలునకు, విశాలా = గొప్పదైన, లజ్జా = సిగ్గు, సాంక్రామికీ = ఒకరినుండి యొకరికి సంక్రమించునట్టి, రుజేవ = వ్యాధివలె, అవిశత్ = ప్రవేశించినది.

"అక్షిరోగోహ్యపస్మారః క్షయః కుష్ఠం మసూరికా దర్శనాత్ స్పర్శనాత్ దానాత్ సంక్రామంతి నరాన్నరమ్" అను వైద్యశాస్త్రము ననుసరించి నేత్రరోగము, మూర్ఛ, క్షయ,కుష్ఠము, మసూచి మున్నగు

వ్యాధులు దక్షినాదులచే నొకనినుండి మఱియొకనికి సంక్రమించు చుండును. కాన లజ్జయు నట్టిసాంక్రామికరోగమువలె భావింపఁబడినది.

సమాసములు :

స్మారమ్ :- స్మరస్య అయం = స్మారః, తమ్ = స్మారమ్.

అపత్రపిష్ణోః :- అపత్రపా శీలం యస్య సః = అపత్రపిష్ణుః, తస్య = అపత్రపిష్ణోః.

స్నిగ్ధాగదంకారచయే :- అగదస్య కారాః = అగదంకారాః, స్నిగ్ధాశ్చ తే అగదంకారాశ్చ = స్నిగ్ధాగదంకారాః స్నిగ్ధాగదంకారాణాం చయః = స్నిగ్ధాగదంకారచయః, తస్మిన్ = స్నిగ్ధాగదంకారచయే.

నిదానమౌనాత్ :- నిదానే మౌనమ్ = నిదానమౌ మె, తస్మాత్ = నిదాన మౌనాత్.

సాంక్రామికీ :- సంక్రమః ప్రయోజనమస్యాస్సా = సాంక్రామికీ.

భావము :

ఈఘోరమైన మన్మథజ్వరమునకుఁ జికిత్స చేయగల ప్రియమైన వైద్యసంఘ ముండియు, రోగకారణమును జెప్పనందువలన, మిగుల లజ్జాశీలుఁడగు నీ నలమహారాజునకు గొప్ప లజ్జ యంటువ్యాధివలెఁ బ్రవేశించినది.

శ్లో॥ బిభేతి రుష్టాఽసి కిలేత్యకస్మాత్
స త్వాం కిలోపేత్య హసత్యకాండే ।
యాంతీమివ త్వామనుయాత్య హేతో
రుక్తస్త్వయేవ ప్రతివక్తి మోఘమ్॥ ౧౧౨

ప. వి. బిభేతి । రుష్టా । అసి। కిల। ఇతి। అకస్మాత్। సః । త్వాం । కిల ।ఉపేత్య। హసతి । అకాండే । యాంతీమ్ । ఇవ । త్వామ్ । అనుయాతి। అహేతోః। ఉక్తః । త్వయా । ఇవ । ప్రతివక్తి । మోఘమ్ ।

టీక। సః = అనువాఁడు, అకస్మాత్ = ఆకస్మికముగ, రుష్టాఽసి కిలేతి = కోపముఁ జెందితివా యని, బిభేతి = భయపడును; అకాండే = అకాల మందు, త్వామ్ = నిన్ను, ఉపేత్య కిల = పొందెనో యని, హసతి =

నవ్వుచున్నాఁడు, అహేతోః = ఆకస్మికముగ, యాంతీమివ = వెళ్లు చున్నావో యనునట్లున్న, త్వాం = నిన్ను, అనుయాతి = వెంబడించు చున్నాడు, త్వయా = నీచేత, ఉక్త ఇవ = చెప్పఁబడినాడో యనునట్లు, మోహం = విషయము లేకయే (వ్యర్థముగా) ప్రతివక్తి = బదులు చెప్పుచున్నాఁడు.

"ఉన్మాదశ్చిత్తవిభ్రమః" యను లక్షణలక్షిత మైన యున్మాదా వస్థ వర్ణితము.

భావము :

ఆ నలుఁడు నీవలన నున్మాదావస్థకు లోఁబడినవాఁడై యాకస్మికముగ నీవు కోపబడితివా యని భయపడును; ఆకస్మికముగ నిన్ను బడసినట్లు భ్రాంతి పడి నవ్వును; అకారణముగా నీవు వెళ్లుచున్నావో యని భావించి వెంటఁ బడును; నీవు నన్ను బిలిచినట్లు భావించి బదులు చెప్పును. ఇవి యంతయు నాతని యున్మాదకృత్యములు.

శ్లో॥ భవద్వియోగాభిదురార్తిధారా
యమస్వసుర్మజ్జతి నిశ్చరణ్యాః ।
మూర్ఛామయద్వీపమహాంధ్యపంకే
హా హా మహీభృద్భటకుంజరోఽయమ్॥ ౧౧౩

ప వి. భవద్వియోగాభిదురార్తిధారాయమస్వసుః । మజ్జతి । నిశ్చరణ్యాః । మూర్ఛామయద్వీపమహాంధ్యపంకే । హా । హా । మహీభృద్భటకుంజరః । అయమ్ ।

టీ॥ భవద్వియోగాభిదురార్తిధారాయమస్వసుః: భవత్ = నీయొక్క, వియోగ = విరహమువలని, అభిదుర = అవిచ్ఛిన్న మైన, ఆర్తిధారా = దుఃఖ పరంపర లను, యమస్వసుః = యమునానదియొక్క, మూర్ఛామయ ద్వీపమహాంధ్యపంకే మూర్ఛామయ = మూర్ఛావస్థారూప మైన, ద్వీప = దీవియందలి, మహాంధ్య = మహా మోహ మను, పంకే = బురదయందు, అయం = ఈ, మహీభృత్భటకుంజరః; మహీభృత్భట = రాజవీరు డను, కుంజరః = గజము, నిశ్చరణ్యాః = రక్షకుఁడు లేనివాడై, మజ్జతి = మునుగుచున్నాడ; హా హా = కష్టము.

ఇచ్చట నార్తిధారను యమునతో రూపించుట వలన రూపకాలం కారము.

ఆర్తిధార యనగా దుఃఖపరంపర. అది కవి సమయము ననుస రించి యంధకారమువలె నుండునుగాన నల్లనియమునతో రూపింపఁబడి నది. కాన రూపకము.

"మహీభృత్పటకుంజరః" అను నెడ రాజవీరుఁడగు నలుఁడు కుంజరముగా రూపింపఁబడుటవలనను రూపకము ఇందు మూర్ఛావస్థ వర్ణితము.

శ్లో। సవ్యాపసవ్యత్యజనాద్విరుక్తైః
పంచేషుబాణైః పృథగార్తితాసు।
దశాసు శేషా ఖలు తద్దశా యా
తయా నభః పుష్ప్యతు కోరకేణ॥ ౧౧౪

ప ఏ. సవ్యాపసవ్యత్యజనాత్। విరుక్తైః। పంచేషుబాణైః। పృథక్। ఆర్తి తాసు। దశాసు। శేషా। ఖలు। తద్దశా। యా। తయా। నభః। పుష్ప్యతు। కోరకేణ।

టీక॥ సవ్యాపసవ్యత్యజనాత్; సవ్య = ఎడమచేతినుండియు, అపసవ్య = కుడిచేతినుండియు, త్యజనాత్ = విడుచుటవలన, విరుక్తైః = రెండింత లైన-అనగా పది యైన, పంచేషుబాణైః; పంచేషు = అయిదు బాణములు గల మన్మథుఁడియొక్క, బాణైః = అమ్ములచే, పృథక్ = ప్రత్యే కముగా, ఆర్తితాసు = పుట్టింపఁబడిన, దశాసు = అవస్థలయందు. అనగా-చక్షుఃప్రీతి-మనస్సంగ-సంకల్ప-జాగర-కృశతా-అరతి-లజ్జాత్యాగ ఉన్మాద-మూర్ఛలతోఁ గూడిన దశలయందు. శేషా = మిగి లిన, యా - ఏ. తద్దశా ఖలు = చెప్పఁదగిన యా దశమదశ యనున దేది కలదో, తయా = ఆదశ యను, కోరకేణ = మొగ్గచే, నభః = ఆకాశము, పుష్ప్యతు = పుష్పించును గాత.

ఇచ్చట మన్మథదశలలో దశమదశ యమంగళకర మైనది. కాన నది యిట ప్రస్తావిత మై నిషేధింపఁబడినది.

సమాసములు :-

సవ్యాపసవ్యత్యజనాత్ :- సవ్యశ్చ – అపసవ్యశ్చ = సవ్యాపసవ్యౌ. సవ్యాపసవ్యాభ్యాం త్యజనమ్ = సవ్యాపసవ్యత్యజనమ్, తస్మాత్ = సవ్యాపసవ్యత్యజనాత్.

ద్విరుక్తైః :- ద్విః ఉక్తాః = ద్విరుక్తాః, తైః = ద్విరుక్తైః.

పంచేషుబాణైః :- పంచ ఇషవః యస్య సః = పంచేషుః. పంచేషోః బాణాః = పంచేషుబాణాః, తైః = పంచేషుబాణైః.

భావము:-

ఆమన్మథుడు పంచబాణుడగుటవలన నతడు, ఎడమచేతితోడను, కుడిచేతితోడను బాణములను పట్టుటచే నవి రెండింతలై పదియైనవి. ఇట్లు మన్మథుని పంచబాణములుచేసినట్లుకు పది మన్మథావస్థలు కల్పింపబడినవి. ఆ పది మన్మథావస్థలలోను కడపటి యవస్థ యమంగళకరమైనది. కాన నాదశ యను మొగ్గచే నాకాశమును పుష్పించును గాత. అనగా నాదపటిదశ దశమదశ ఆకాశపుష్పముతో సమానమై యసంభవమగు గాత. కాన నట్టి దశకు నలుడు గుబికొని ఏడ్పింపబడును గాత.

శ్లో॥ త్వయి స్మరాధేస్సతతా౽స్మి తేన
ప్రస్థాపితో భూమిభృతా౽స్మితేన।
ఆగత్య భూతస్సఫలో భవత్యా
భావప్రతీత్యా గుణలోభవత్యాః॥ ౧౧౫

ప.వి. త్వయి । స్మరాధేః । సతతా । అస్మి । తేన । ప్రస్థాపితః । భూమిభృతా । అస్మితేన । ఆగత్య । భూతః । సఫలః । భవత్యాః । భావప్రతీత్యా । గుణలోభవత్యాః ।

టీక॥ (అహమపి = నేనును) త్వయి = నీ విషయమునందు, స్మరాధేః = కామదుఃఖమువలన, సతతా = ఎల్లప్పుడును, అస్మితేన = దుఃఖించు నట్టి, తేన = ఆ, భూమిభృతా = నలమహారాజుచే, ప్రస్థాపితో౽స్మి = ప్రయాణము జేయింపబడితిని, ఆగత్య = నీకడకు వచ్చి, గుణలో

భవత్యాః = గుణములయం దాదరముగల్గిన, భవత్యాః = నీయొక్క.
భావప్రతీత్యా = భావము తెలియుటచే, సఫలః = కార్యసిద్ధి గలవాడను గ,
భూతః = అయితిని.

సమాసములు:-

స్మరాధేః :- స్మరస్య ఆధిః = స్మరాధిః, తస్మాత్ = స్మరాధేః.

సఫలః :- ఫలేన సహ వర్తత ఇతి = సఫలః.

భావప్రతీత్యా :- భావస్య ప్రతీతిః = భావప్రతీతిః, తయా = భావప్రతీత్యా.
గుణలోభవత్యాః :- గుణేషు లోభః = గుణలోభః, గుణలోభః అస్యాః అస్తీతి = గుణలోభవతీ, తస్యాః = గుణలోభవత్యాః.

భావము:-

నీవిషయమునం దెల్లప్పుడును మన్మథునివలని పీడచే నిత్యదుఃఖితుడ నైన యానలుడు పంపగా నేను నీకడకు వచ్చితిని. గుణములను గ్రహించు నీయొక్క భావము గ్రహించి సఫలుడ నైతిని. నలుడు దేనికై నీకడకు నన్ను బంపెనో యాకార్యము నీవలన సిద్ధించినది.

శ్లో॥ ధన్యాఽసి వైదర్భి గుణైరుదారై
ర్యయా సమాకృష్యత నైషధోఽపి।
ఇతః స్తుతిః కా ఖలు చంద్రికాయా
యదబ్ధిమప్యుత్తరళీకరోతి॥ ౧౧౬

వ.వి. ధన్యా। అసి। వైదర్భి। గుణైః। ఉదారైః। యయా। సమాకృష్యత। నైషధః। అపి। ఇతః। స్తుతిః। కా। ఖలు। చంద్రికాయాః। యత్। అబ్ధిమ్। అపి। ఉత్తరళీకరోతి।

టీక॥ హే వైదర్భి! = ఓదమయంతీ! (వైదర్భీతి), ధన్యాఽసి = ధన్యురాలవైతివి. యయా = ఏసిచేత, ఉదారైః = ఉత్కృష్టము లగు, గుణైః = సౌందర్యాదిగుణములచేత, (శ్లేషప్రసాదాది గుణములచే)-(బంధసాధనము లగుత్రాళ్ళచే), నైషధోఽపి = నలుడు గూడ. సమాకృష్యత = చక్కగా స్వాధీనపఱుచుకొనబడెను; చంద్రికాయాః = వెన్నెలకు,

ఆబ్ధిమపి = గంభీరంబైన సముద్రుని గూడ, ఉత్తరళీకరోతీతి యత్ = కలతపెట్టుట యనునది యేది గలదో, ఇతః = దీనికంటె (నధికముగా) స్తుతిః = వర్ణన, కా ఖలు = ఏమి యగును.

ఇచ్చట దనుయంతీనలాటకు చంద్రికా సముద్రములతో బింబ ప్రతిబింబభావముచే నౌపమ్యము చెప్పుటవలన దృష్టాంతాలంకారము.

సమాసములు:

ఉత్తరళీకరోతి:-అనుత్తరళముత్తరళం సంపద్యమానం కరోతి = ఉత్తరళీకరోతి.

భావము:

ఓదమయంతీ! నీగుణము లుత్కృష్టములు, ఆగుణములచే మహాగంభీరుడగు నలమహారాజు నీవైపున కాకర్షింపబడెను. వెన్నెల గంభీరమైన సముద్రమును కలతపఱచుటలో నేమి యతిశయ మున్నది? ఏమియు లేదు.

శ్లో॥ నలేన భాయాః శశినా నిశేవ
త్వయా స భాయాన్నిశయా శశీవ।
పునః పున స్తద్యుగయుగ్విధాతా
స్వభ్యాసమా స్తే ను యువాం యుయుక్షుః॥ ౧౧౭

ప.వి. నలేన। భాయాః। శశినా। నిశా। ఇవ। త్వయా। సః। భాయాత్। నిశయా। శశీ। ఇవ। పునః। పునః। తద్యుగయుక్। విధాతా। స్వభ్యాసమ్। ఆస్తే। ను। యువాం। యుయుక్షుః।

టీక॥ శశినా = చంద్రునిచే. నిశేవ = రాత్రివలె, [త్వం = నీవు]. భాయాః = ప్రకాశింపుము; సోఽపి = ఆనలుడును, నిశయా = రాత్రిచే, శశీవ = చంద్రుండువలె. భాయాత్ = ప్రకాశించును. పునః పునః = మాటి మాటికి, తద్యుగయుక్, తత్ = ఆరాత్రిచంద్రులయొక్క, యుగ = జంటను, యుక్ = కూర్చునట్టియు, యువాం = మిమ్ముల నిద్దరిని, యుయుక్షుః = కూర్చుటోవునట్టియు. విధాతా బ్రహ్మ, స్వభ్యాసం = అభ్యాసాతిశయమందు, ఆస్తే ను = కలడా యేమి.

నలదమయంతులకు శశిశిలతోడను దమయంతీనలులకు నిశాశశులతోడను నౌపమ్యము జెప్పుటవలన నుపమాలంకారము. నలు నితో గమయంతియు దమయంతితో నలుడును బ్రకాశింతు రని చెప్పుట వలన నన్యోన్యాలంకారము. అది పైన జెప్పబడిన యుపమాద్వ్యయ ముచే ననుప్రాణితము గాన వానితో దీనికి సంకరము.

నిశాచంద్రుల యోజనయందలి యభ్యాసము దమయంతీనలుల యోజనార్థము గాక పోయినను, తదర్థ మనుట యుత్ప్రేక్ష ఈ యుత్ప్రేక్ష కా యలంకారముల సంకరముతో సంకరము.

సమాసములు:-

తద్యుగయుక్ :- తయోః యుగమ్ = తద్యుగమ్, తద్యుగం యున క్తీతి = తద్యుగయుక్.

స్వభ్యాసమ్ :- అభ్యాసస్య సమృద్ధిః = స్వభ్యాసమ్.

యుయుక్షుః :- యోక్తుమిచ్ఛుః = యుయుక్షుః.

భావము :

ఓదమయంతీ! చంద్రునిచే రాత్రివలె నీవు నలునిచేత బ్రకాశింపుము. రాత్రిచే జంద్రుడువలె నీచే నా నలుడు ప్రకాశించును.మాటిమాటికిని నిశాచంద్రు లను గలుపునట్టి బ్రహ్మ మీయిద్దటిని గలుపుటకై యంచి యభ్యాసము నిప్పటి కిని జేసికొనుచున్నాడా ఏమి యని తోచుచున్నది. కాచో మాటిమాటికిని నిశా చంద్రుల నతడు కలుపుచుండుటకు బ్రయోజనమేమి యుండును?

శ్లో॥ స్తనద్వయే తన్వి పరం తవైవ
పృథౌ యది ప్రాప్స్యతి నైషధస్య।
అనల్పవైదగ్ధ్యవివర్ధినీనాం
పత్రావళీనాం రచనా సమాప్తిమ్॥ ౧౧౮

ప.వి. స్తనద్వయే । తన్వి । పరం । తవ । ఏవ । పృథౌ । యది । ప్రాప్స్యతి। నైషధస్య । అనల్పవైదగ్ధ్యవివర్ధినీనాం । పత్రావళీనాం । రచనా। సమాప్తిమ్ ।

టీక॥ (కించ = మఱియు) నైషధస్య = నలునియొక్క. అనల్పవైదగ్ధ్యవివర్ధినీనాం: అనల్ప = అధికమైన, వైదగ్ధ్య = నేర్పును, వివర్ధినీనాం = వర్ధిల్ల జేయునట్టి, పత్రావళీనాం = మకరికాదిపత్రావళులయొక్క, రచనా = నిర్మాణము, సమాప్తిం = సంపూర్ణత్వమును, ప్రాప్స్యతి యది = పొందగల్గినచో, హేతన్వి = ఓసుందరీ! వృథా = వికాల మైన, తవైవ = నీదియే యైన, స్తనద్వయే పరం = చనుదోయియందే పొంద గలుగును.

సమాసములు :-

స్తనద్వయే :- స్తనయోః ద్వయమ్ = స్తనద్వయమ్, తస్మిన్ = స్తనద్వయే.

నైషధస్య :- నిషధానాం రాజా = నైషధః, తస్య = నైషధస్య.

అనల్పవైదగ్ధ్యవివర్ధినీనామ్ :- న అల్పమ్ = అనల్పమ్, విదగ్ధస్య భావః = వైదగ్ధ్యమ్, అనల్పం చ తత్ వైదగ్ధ్యం చ = అనల్పవైదగ్ధ్యమ్, అనల్పవైదగ్ధ్యం వివర్ధయంతీతి = అనల్పవైదగ్ధ్యవివర్ధిన్యః, తాసామ్ = అనల్పవైదగ్ధ్యవివర్ధినీనామ్.

పత్రావళీనామ్ :- పత్రానామావళ్యః = పత్రావళ్యః. తాసాం = పత్రావళీనామ్

భావము :

నలమహారాజు మకరికాదిపత్రరచనలు జేయుటయందు గడునేర్పరి. అతని యా నేర్పు పరిపూర్ణత జెందవలయు ననినచో నతడు నీ చనుగవపై యామకరికాది పత్రరచన గావించవలయును. అప్పుడే యాతని పత్రావళీరచనా కౌశలము పరిపూర్ణత నొందగలదు.

శ్లో॥ ఏకస్సుధాంశుర్న కథంచన స్యా
త్తత్పక్షిమ స్తవ్సన్నయనద్వయస్య ।
త్వల్లోచనా నేచనక స్తదస్తు
నలాస్యశీతద్యుతిసద్వితీయః॥ ౧౧౯

ప. వి. ఏకః । సుధాంశుః । న । కథం । చన । స్యాత్ । తృప్తిక్షమః । త్వన్నయనద్వయస్య । త్వల్లోచనాసేచనకః । తత్ । అస్తు । నలాస్యశీతద్యుతిసద్వితీయః ।

టీక॥ ఏకః = ఒక, సుధాంశుః = చంద్రుడు, త్వన్నయనద్వయస్య = నీ రెండు నేత్రములకును. కథంచన = ఏవిధముగనైనను, తృప్తిక్షమః; తృప్తి = తృప్తిపఱుచుటయందు, క్షమః = తగినవాడుగ, నస్యాత్ = కానేరడు, తత్ = అందువలన, నలాస్యశీతద్యుతిసద్వితీయః, నలాస్య = నలునిముఖ మనెడు, శీతద్యుతి = చంద్రునితో, సద్వితీయః = రెండవదానితో గూడినవాడై, త్వల్లోచనాసేచనకః; త్వల్లోచన = నీ నేత్రములకు, ఆసేచనకః = అనంతతృప్తిని గల్గించువాడుగ, అస్తు = ఉండును గాత.

సమాసములు:

సుధాంశుః :- సుధామయాః అంశవః యస్య సః = సుధాంశుః.

నయనద్వయస్య :- నయనయోః ద్వయమ్ = నయనద్వయమ్, తస్య = నయనద్వయస్య.

త్వల్లోచనాసేచనకః :- తవ లోచనే = త్వల్లోచనే, త్వల్లోచనయోరాసే చనకః = త్వల్లోచనాసేచనకః.

నలాస్యశీతద్యుతిసద్వితీయః:- నలస్య ఆస్యమ్ = నలాస్యమ్, శీతా ద్యుతిః యస్య సః = శీతద్యుతిః, నలాస్యమేవ శీతద్యుతిః = నలాస్యశీతద్యుతిః, ద్వితీయేన సహావర్తత ఇతి = సద్వితీయః, నలాస్యశీతద్యుతినా సద్వి తీయః = నలాస్య శీతద్యుతిసద్వితీయః.

భావము:-

ఓ దమయంతీ! నీకనుగవకు నొకచంద్రు డెవ్విధముగను సంతోష షమును గల్గింపలేడు. కావున నలముఖచంద్రుని రెండవచంద్రునిగా జేసికొని సుధాంశువు నీ నేత్రములకు రెంటికి ననంత మగు నానంద మొసంగు గాత.

శ్లో॥ అహో తపఃకల్పతరుర్నలీయ
స్త్వత్పాణిజాగ్రస్ఫురదంకురశ్రీః ।
త్వద్భూయుగం యస్య ఖలు ద్విపత్రీ
తవాధరో రజ్యతి యత్ఫలంబః॥ ౧౩౦

ప. వి. **అహో** । తపఃకల్పతరుః । నలీయః । త్వత్పాణిజాగ్రస్ఫురదంకురశ్రీః । త్వద్భ్రూయుగం । యస్య । ఖలు : ద్విపత్రీ । తవ । అధరః । రజ్యతి । యత్కలంబః.

టీక॥ నలీయః = నలునికి సంబంధించిన, తపఃకల్పతరుః = తపస్సనెడి కల్ప వృక్షము, త్వత్పాణిజాగ్రస్ఫురదంకురశ్రీః; త్వత్ = నీయొక్క, పాణిజ = గోళ్లయొక్క, అగ్ర = కొనలచేత, స్ఫురత్ = ప్రకాశించు, అంకురశ్రీః = మొలకల శోభగలది, యస్య = ఏకల్పవృక్షమునకు, త్వద్భ్రూయుగమ్ = నీకనుబొమల జంటయే, ద్విపత్రీ = మొదట నేర్పడు రెండాకులు, తవ = నీయొక్క, అధరః = క్రిందిపెదవి, యత్కలంబః, యత్ = ఏనలతపఃకల్పవృక్షమునకు, కలంబః = చిగురుజొంపము, అహో = ఆశ్చర్యము.

సమాసములు ;

తపఃకల్పతరుః :- తప ఏవ కల్పతరుః = తపఃకల్పతరుః.

నలీయః :- నలస్య అయం = నలీయః

త్వత్పాణిజాగ్రస్ఫురదంకురశ్రీః :- పాణౌ జాయంత ఇతి = పాణిజాః, తవ పాణిజాః = త్వత్పాణిజాః. త్వత్పాణిజానామగ్రాణి = త్వత్పాణిజాగ్రాణి, అంకురాణాం శ్రీః = అంకురశ్రీః. త్వత్పాణిజాగ్రైః స్ఫురంతీ అంకురశ్రీః యస్య సః = త్వత్పాణిజాగ్రస్ఫురదంకురశ్రీః.

త్వద్భ్రూయుగమ్ :- భ్రువోర్యుగమ్ = భ్రూయుగమ్, తవ భ్రూయుగమ్ = త్వద్భ్రూయుగమ్.

ద్విపత్రీ :- ద్వయోః పత్రయోస్సమాహారః = ద్విపత్రీ.

యత్కలంబః :- యస్య కలంబః = యత్కలంబః.

భావము :-

నలుని తపఃకల్పవృక్షమునకు నీ నఖాగ్రములే యంకురములు. నీ కనుబొమల జంటయే తొలుత నేర్పడు రెండాకులు. నీయధరమే చిగురు జొంపము, వీనిచే నాతపఃకల్పవృక్షము తనయంతట నెట్టినే వెలయుచున్నది.

శ్లో॥ యస్తే నవః పల్లవితః కరాభ్యాం
స్మితేన యః కోరకితస్తవాఽస్తే ।
అంగప్రదిమ్నా తవ పుష్పితో యః
స్తనశ్రియా యః ఫలితస్తవైవ॥ ౧౨౧

ప. వి. యః। తే। నవః। పల్లవితః। కరాభ్యాం। స్మితేన। యః। కోరకితః। తవ, ఆస్తే। అంగప్రదిమ్నా। తవ। పుష్పితః। యః। స్తనశ్రియా। యః। ఫలితః। తవ। ఏవ ।

టీక॥ యః = ఏ, నవః = నూతనమైన కల్పవృక్షము, తే = నీయొక్క, కరాభ్యాం = చేతులచే, పల్లవితః = చిగురించినదో, యః = ఏకల్పవృక్షము, తవ = నీయొక్క, స్మితేన = చిఱునగవుచే, కోరకితః = మొగ్గలు దొడిగిన దై, ఆస్తే = ఉన్నదో, యః = ఏ కల్పవృక్షము, తవ = నీయొక్క, అంగప్రదిమ్నా; అంగ = శరీరముయొక్క, ప్రదిమ్నా = మెత్తదనముచే, పుష్పితః = పుష్పములు దొడిగినదో, యః = ఏకల్పవృక్షము, తవైవ = నీయొక్కయే, స్తనశ్రియా = చనుదోయి చెన్నుచే, ఫలితః = ఫలములను దొడిగినదో.

పూర్వశ్లోకమందును నీశ్లోకమందును నలతపస్సునందు కల్పవృక్షత్వమును దమయంతీసఖీదులయందు కల్పవృక్షావయవత్వమును రూపింపఁజేయుట వలన సావయవరూపకాలంకారము. అవయవి యగు కల్పవృక్షము అవయవము లగు దమయంతీసఖీగ్రాదులు భిన్నదేశస్థితిగల్గియుండుట వలన నసంగత్యలంకారము. కార్యకారణములకు భిన్నదేశత్వమును జెప్పినచో నసంగతి యని దాని లక్షణము ఇచ్చట నవయవి యగు నలతపః కల్పవృక్షమునకును, అవయవము లగు సఖీంకరాదులకును కార్యకారణభావము.

సమాసములు:-

పల్లవితః:- పల్లవాః అస్య సంజాతా ఇతి = పల్లవితః.
కోరకితః:- కోరకాః అస్య సంజాతా ఇతి = కోరకితః.
పుష్పితః:- పుష్పాణి అస్య సంజాతానీతి పుష్పితః

స్తనశ్రియాఁ:— స్తనయోఃశ్రీఃస్తనశ్రీఃతయాస్తనశ్రియా.
ఫలితఃఃఫలాన్యస్య సంజాతానీతిఫలితఃఃభావము:-

ఆ నలకవఃకల్పవృక్షము నీ చేతులచేఁ జిగురించినది. అది నీ చిఱు నగవుచే మొగ్గలు దొడిగినది. అది నీశరీరమార్దవముచే పుష్పములఁ దొడిగినది. నీచనుదోయిచెన్నుచే నా వృక్షము ఫలములను దొడిగినది.

శ్లో॥ కంసీకృతాసీత్ఖలు మండలీందో
స్సంసక్తరశ్మిప్రకరా స్మరేణ।
తులా చ నారాచలతా నిజైవ
మిథోఽనురాగస్య సమీకృతౌ వామ్॥ ౧౭౨

ప. వి. కంసీకృతా। ఆసీత్। ఖలు। మండలీ। ఇందోఃసంసక్తరశ్మిప్రకరా। స్మరేణ। తులా। చ। నారాచలతా। నిజా। ఏవ। మిథోఽనురాగస్య। సమీకృతౌ। వామ్।

టీక॥ స్మరేణ = మన్మథునిచే, వాం = మీ యిఱువురిలో, మిథోఽనురాగస్య = ఒండొరుల యనురాగముయొక్క, సమీకృతౌ = సమానము గావించుట యందు, సంసక్తరశ్మిప్రకరాఃసంసక్త = సమకూర్పఁబడిన, రశ్మి = కిరణము లనెడి దారములయొక్క, ప్రకరా = సమూహముగల్గిన, ఇందోఃచంద్రునియొక్క, మండలీ = వర్తుల మైన మండలము, కంసీకృతా = తూచుట కుపయోగపడు లోహపాత్రముగఁ జేయఁబడినది, నిజా = తన దైన, నారాచలతైవ = తీగెవలెఁ బొడుగైన బాణలత, తులా చ = త్రాసుకు నడ్డముగ నుండెడి కట్టెగను, (కృతా = చేయఁబడినది).

ఇచ్చట నిందుమండలి మున్నగువానియందు లోహపాత్రత్వాది ధర్మములను రూపించుటచేతనే మన్మథునియందు తోలనకర్తృత్వము సిద్ధించుచున్నది. కాన నేకదేశవివర్తిరూపకము.

సమాసములు :-

కంసీకృతా:— అకంసఃకంసఃసంపద్యమానాకృతా = కంసీకృతా.

సంపక్తరశ్మిప్రకరా:— రశ్మీనాం ప్రకరాః = రశ్మిప్రకరాః, సంపక్తాః రశ్మిప్రకరాః యస్యాం సా = సంపక్తరశ్మిప్రకరా.

నారాచలతా:— నారాచ ఏవ లతా = నారాచలతా.

మిథోఽనురాగస్య— మిథః అనురాగః = మిథోఽనురాగః, తస్య = మిథోఽనురాగస్య.

భావము:—

మన్మథుడు మీ యిఱువురి యనురాగములను సమములగా గావించుటకై కిరణము లను దారములతో గూర్పబడిన చంద్రమండలమును లోహపాత్రగా జేసెను. తన సన్నని బాణమును తక్కెడకు గట్టెకి యడ్డకొయ్యను గావించెను. ఈ విధముగా జంద్రుని లోహపుదట్టగను, తనబాణమును దులాదండముగను గావించి మీ యిఱువురి ప్రేమను మన్మథుడు తూచి సమములు గావింపగ ప్రయత్నించెను.

శ్లో॥ సత్త్వస్రుతస్వేదమధూత్థసాంద్రే
తత్పాణిపద్మే మదనోత్సవేషు।
లగ్నోత్థితా స్త్వత్కుచపత్రరేఖా
స్తన్నిర్గతా స్తం ప్రవిశంతు భూయః॥ ౧౨౩

వ. వి. సత్త్వస్రుతస్వేదమధూత్థసాంద్రే। తత్పాణిపద్మే। మదనోత్సవేషు। లగ్నోత్థితాః। త్వత్కుచపత్రరేఖాః। తన్నిర్గతాః। తం। ప్రవిశంతు। భూయః।

టీక॥ (కించ = మఱియు), మదనోత్సవేషు = మన్మథోత్సవములయందు, సత్త్వస్రుతస్వేదమధూత్థసాంద్రే: సత్త్వ = మనోవికారముచే, స్రుత = స్రవించిన, స్వేద = చెమట యను, మధూత్థ = తేనెపెరచే, లేదా మైనముచే, సాంద్రే = నీరంధ్ర మైన, తత్పాణిపద్మే: తత్ = ఆ నలుని యొక్క, పాణిపద్మే = పద్మమువంటి హస్తమునందు, లగ్నోత్థితాః; లగ్న = సంక్రమించినవై, ఉత్థితాః = పైకి లేచినవియు, తన్నిర్గతాః: తత్ = ఆ నలుని పాణిపద్మమునుండి, నిర్గతాః = వెలువడిన, త్వత్కుచ

పత్రరేఖాః; త్వత్ = నీయొక్క, కుచపత్రరేఖాః = స్తనములయందలి మకరికాదిపత్రరేఖలు. భూయః = మరల. తం = ఆ పద్మమువంటి హస్తమును ప్రవిశంతు = ప్రవేశించును గాత.

సమాసములు ;

సత్త్వస్రుతస్వేదమధూత్థసాంద్రే :– సత్త్వేన స్రుతః = సత్త్వస్రుతః సత్త్వస్రుతశ్చాసౌ స్వేదశ్చ = సత్త్వస్రుతస్వేదః, సత్త్వస్రుతస్వేద ఏవ మధూత్థమ్ = సత్త్వస్రుతస్వేదమధూత్థమ్, సత్త్వస్రుతస్వేద మధూత్థేన సాంద్రమ్ = సత్త్వస్రుత స్వేదమధూత్థసాంద్రమ్,

తత్పాణిపద్మే:– పాణిః పద్మమివ = పాణిపద్మమ్, తస్య పాణిపద్మమ్ = తత్పాణిపద్మమ్ తస్మిన్ = తత్పాణిపద్మే.

మదనోత్సవేషు:– మదనస్య ఉత్సవాః = మదనోత్సవాః, తేషు = మదనోత్సవేషు.

లగ్నోత్థితాః:– లగ్నాశ్చ తే ఉత్థితాశ్చ = లగ్నోత్థితాః.

త్వత్కుచపత్రరేఖాః:– కుచయోః పత్రాణి = కుచపత్రాణి, తవ కుచ పత్రాణి = త్వత్కుచపత్రాణి, త్వత్కుచపత్రాణ్యేవ రేఖాః = త్వత్కుచపత్రరేఖాః.

తన్నిర్గతాః:– తస్మాత్ నిర్గతాః = తన్నిర్గతాః.

భావము :–

మఱియు మన్మథోత్సవములయందు ననగా సురతక్రీడలయందు సత్త్వమను మనోవికారమువలన స్రుతమైన చెమట యను మైనముచే సందు లేక పూయఁబడిన నలుని పాణిపద్మమందు నీ స్తనతలమునుండి యతికినవియు నలునిచే తొలుత వ్రాయఁబడినవియు నగు మకరికాదిపత్రరేఖలు మరల నా నలునిహస్తమునే పొందును గాత. నలునిచే దమయంతీస్తనతటములపై మకరికాదిపత్ర రచనలు చేయఁబడియున్నవి సురతకాలమునందు శరీరమున స్వేద మేర్పడుట వలన నా స్వేదముచే నలునిహస్తము సందులేక మైనపుపూత వేయఁబడిన ట్లుండును. సురతకాలమున నలునికరస్పర్శచే దమయంతీస్తనమండలములపై ని వ్రత్రరేఖలు నలునిచేతి కంటుకొనును. తొలుత నా మకరరేఖలు నలునిహస్తముచే రచింపఁబడిన వై యుండును. అవి మరల నలునిహస్తమునే సురతకేళివశమున

బొందుచుండును. కారణమున కార్యమునకు లయము గాన నలుని హస్తముండి వెల్వడిన మకరికాదిరేఖలు మఱల నలుని హస్తమునే పొందుట సంభవించును. ఈ విధముగ మకరికాదిరేఖలు నలుని హస్తమునే పొందును గాక యని హంస యిట్లు దీవించుచున్నది.

శ్లో॥ బంధాఢ్యనానారతమల్లయుద్ధ
ప్రమోదితైః కేళివనే మరుద్భిః।
ప్రసూనవృష్టిం పునరుక్తముక్తాం
ప్రతీచ్ఛతం భైమి యువాం యువానౌ॥ ౧౨౪

ప ద వి. బంధాఢ్యనానారతమల్లయుద్ధప్రమోదితైః । కేళివనే । మరుద్భిః । ప్రసూనవృష్టిం । పునరుక్తముక్తాం । ప్రతీచ్ఛతం । భైమి । యువాం । యువానౌ ।

టీక॥ (కించ = మఱియు) హే భైమి = ఓ దమయంతీ, బంధాఢ్యనానారత మల్లయుద్ధ ప్రమోదితైః; బంధ = కామశాస్త్రప్రసిద్ధము లగు వివిధ బంధములచే, ఆఢ్య = సమగ్ర మైన, నానారత = నానావిధసురత రూప మైన, మల్లయుద్ధ = వీరరణమున, ప్రమోదితైః = పరిమళము గల (సంతోషముగల), కేళివనే = ఉద్యానమండలి, మరుద్భిః = వాయువు లచే (దేవతలచేత), పునరుక్తముక్తాం; పునరుక్త = దట్టముగా, ముక్తాం = విడువఁబడిన, ప్రసూనవృష్టిం = పుష్పవర్షమును, యువానౌ = యువతియు యువకుడు నగు, యువాం = మీ రిరువురు, ప్రతీచ్ఛతం = పుచ్చుకొనుదురు గాత.

సమాసములు;-

బంధాఢ్యనానారతమల్లయుద్ధప్రమోదితైః :- బంధైరాఢ్యం = బంధాఢ్యం, నానావిధం చ రతం చ = నానారతమ్. బంధాఢ్యం చ తత్ నానారతం చ = బంధాఢ్యనానారతమ్, బంధాఢ్యనానారతమేవ మల్లయుద్ధమ్ = బంధాఢ్యనానారతమల్లయుద్ధమ్, బంధాఢ్యనానారతమల్లయుద్ధేన ప్రమోదితాః, బంధాఢ్యనానారతమల్లయుద్ధప్రమోదితైః, తైః = బంధాఢ్యనానారతమల్లయుద్ధప్రమోదితైః

కేళివనే :- కేళేః వనమ్ = కేళివనమ్, తస్మిన్ = కేళివనే.

ప్రసూనవృష్టిమ్ :- ప్రసూనాం వృష్టిః = ప్రసూనవృష్టిః, తామ్ = ప్రసూనవృష్టిమ్

పునరుక్తముక్తామ్ :- పునః ఉక్తమ్ = పునరుక్తమ్, పునరుక్తం యథా తథా ముక్తా = పునరుక్తముక్తా, తామ్ = పునరుక్తముక్తామ్.

భైమి :- భీమస్య అపత్యం స్త్రీ = భైమీ, తస్యాః సంబుద్ధిః = హేభైమి.

యువానౌ :- యువా చ యువతిశ్చ = యువానౌ.

భావము :-

కామశాస్త్రమందు వ్యాఘ్రతాదికరణము లను బంధములు, ఉత్తానకాదు లను నానాసురతములు జెప్పబడియున్నవి. ఆ బంధములతో నిండిన నానాసుర తరూప మైన మల్లయుద్ధముచే నుద్యానవనమందలి వాయువులు తావి నొందును (దేవతలు హర్షము నొందెదరు). యుద్ధములయందు విజయము నొందినవారిపై దేవతలు పుష్పవర్షమును గురిపింతురు. అవ్విధముగనే యీ సురతయుద్ధమున బెనగులాడి విజయ మందిన యువకు లగు మీ రిరువురును కేళీవనమందలి వాయువులచే (దేవతలచే) దట్టముగ గురిపించెడి పుష్పవర్షమును గ్రహిం తురు గాత.

శ్లో॥ అన్యోన్యసంగమవశాదధునా విభాతాం
తస్యాపి తేఽపి మనసీ వికసద్విలాసే ।
ప్రష్టుం పునర్మనసిజస్య తనుం ప్రవృత్త
మాదావివ ద్వ్యణుకకృత్పరమాణుయుగ్మమ్॥౧౨౫

ప. వి అన్యోన్యసంగమవశాత్ । అధునా । విభాతామ్ । తస్య । అపి । తే । అపి । మనసీ । వికసద్విలాసే । ప్రష్టుం । పునః । మనసిజస్య । తనుం । ప్రవృత్తమ్ । ఆదౌ । ఇవ । ద్వ్యణుకకృత్ । పరమాణుయుగ్మమ్ ।

టీక॥ (కించ = మఱియు) అధునా = ఇప్పుడు, అన్యోన్యసంగమవశాత్; అన్యోన్య = ఒండొరులయొక్క, సంగమ = కలయికయందలి, వశాత్ = పరతంత్రతవలన, వికసద్విలాసే; వికసత్ = వర్ధిల్లుచున్న, విలాసే

= ఉల్లాసముగల, తస్యాపి = అతనియొక్కయు, తేఒపి = నీ యొక్కయు, మనసీ = మనస్సులు రెండును, మనసిజస్య = మన్మథుని యొక్క, తనుం = శరీరమును, పునః = మరల, స్రష్టుం = సృజించు టకు, ప్రవృత్తం = ఉద్యుక్తమైనదియు, (కావుననే) ఆదౌ = మొదట, ద్వ్యణుకకృత్, ద్వ్యణుకం = (రెండు పరమాణువులచేఁ బుట్టిన) ద్వ్యణుకమును, కృత్ = జేయునట్టి, పరమాణుయుగ్మమివ = పరమాణువుల జంటయో యనునట్లు, విభాతమ్ = ప్రకాశించును గాత.

ఈశ్వరేచ్ఛచే రెండు పరమాణువుల కలయికచే ద్వ్యణుకాదిక్రమ ముగఁ బ్రపంచసృష్టి యేర్పడు నని తార్కికమతము. ఆ మతమునందు మనస్సు పరమాణుస్వరూపము గాన నలదమయంతుల మనస్సులు రెండు రెండు పరమాణువు లై మనసిజుఁ డగు మన్మథుని శరీరమును సృజించుటకు ద్వ్యణుకమును నిర్మించును. దానివలన మన్మథుఁడు (కాముఁడు) జనన మొంది విజృంభించు నని యుద్దేశము.

సమాసములు :-

అన్యోన్యసంగమవశాత్ :- అన్యోన్యయోస్సంగమః = అన్యోన్యసంగమః, అన్యోన్యసంగమస్య వశః = అన్యోన్యసంగమవశః, తస్మాత్ = అన్యోన్యసంగమవశాత్.

వికసద్విలాసే :- వికసన్ విలాసః యయోస్తే = వికసద్విలాసే.

మనసిజస్య :- మనసి జాయత ఇతి = మనసిజః, తస్య = మనసిజస్య.

ద్వ్యణుకకృత్ :- ద్వౌ అణూ యస్య తత్ = ద్వ్యణుకమ్ ద్వ్యణుకం కరోతీతి = ద్వ్యణుకకృత్.

పరమాణుయుగ్మమ్ :- పరమశ్చాసౌ అణుశ్చ = పరమాణుః, పరమాణోః యుగ్మమ్ = పరమాణుయుగ్మమ్.

భావము :

నలుఁడును సీవును నొండొరులతో కలియుటవలన మిగుల నుల్లాసము నొందిన మీ యిరువురి మనస్సులు, మనస్సునఁ బుట్టునట్టి మన్మథునియొక్క శరీరమును సృజించుటకు నుద్యుక్తములై దానికి మూల మైన ద్వ్యణుకమును సృజించు పరమాణువుల జంటగ ప్రకాశించును గాత.

శ్లో॥ కామఃకౌసుమచాపదుర్జయమముం జేతుం నృపం త్వాం ధను
ర్వల్లీమవ్రణవంశజామధిగుణామాసాద్య మాద్యత్యసౌ।
గ్రీవాలంకృతిపట్టసూత్రలతయా పృష్ఠే కియల్లంబయా
భ్రాజిష్ణుం కషరేఖయేవ నివసత్సింధూరసౌందర్యయా॥ ౧౨౬

ప. వి. కామఃl కౌసుమచాపదుర్జయమ్l అముంl జేతుంl నృపంl త్వాంl ధను
ర్వల్లీమ్l అవ్రణవంశజామ్l అధిగుణామ్l ఆసాద్యl మాద్యతిl
అసౌl గ్రీవాలంకృతిపట్టసూత్రలతయాl పృష్ఠేl కియల్లంబయాl భ్రా
జిష్ణుంl కషరేఖయాl ఇవl నివసత్సింధూరసౌందర్యయాl

టీక॥ అసౌ = నలుని జయింప గోరినట్టి యీ, కామః = మన్మథుడు, కౌసుమచాపదుర్జయమ్; కౌసుమచాప = పుష్పధనస్సుచే, దుర్జయమ్ = జయింప సాధ్యము కాని, అముం = ఈ, నృపం = నలుని, జేతుం = జయించుటకు, అవ్రణవంశజామ్; అవ్రణవంశ = మంచివంశమునందు, అవ్రణ = పురుగుకొట్టనట్టి, వంశ = వెదురునందు, జాం = పుట్టినట్టి, అధిగుణామ్ = అధిక మైన సౌందర్య మను గుణము గల్గిన, (ఎక్కు పెట్టబడిన యల్లెత్రాడుగల్గిన), నివసత్సింధూరసౌందర్యయా; నివసత్ = అనువర్తించుచున్న, సింధూర = అ కుచదళలో నాళములవలన విసర బడిన సిందూరముయొక్క, సౌందర్యయా = సౌందర్యముగల, కష రేఖయా = కాలాంతరమందు సిందూరము సంక్రమించినదా లేదా యను పరీక్షకొఱకు జేయబడిన యొరిపిడిగీతయో యనునట్లున్నదై, పృష్ఠే = మెడవెనుక, కియత్ = కొంచెముగా, లంబయా = వ్రేలాడుచున్న, గ్రీవాలంకృతిపట్టసూత్రలతయా; గ్రీవా = కంఠమునకు, అలంకృతి = అలంకరణ మైన, పట్టసూత్రలతయా = పట్టుదారపు తీగెచే, భ్రాజిష్ణుం = ప్రకాశించుచున్న, త్వాం = నిన్ననెడి, ధనుర్వల్లీం = ధనుర్లతను, ఆసాద్య = పొంది. మాద్యతి = సంతోషించుచున్నాడు.

త్వామేవ ధనుర్వల్లీమ్—అను నెడ రూపకము.

గ్రీవాలంకృతిపట్టసూత్రలతను కషరేఖయో యని భావించుట వలన నుత్ప్రేక్ష.

"అవ్రణవంశజామ్-అధిగుణామ్" అనునెడ శ్లేష. శ్లేషోత్ప్రేక్ష
లతో రూపములనకు సంకరము.

సమాసములు :

కౌసుమచాపమ్ :- కుసుమస్య అయం = కౌసుమః, కౌసుమః చాపః
యస్య సః = కౌసుమచాపః. తం = కౌసుమచాపమ్.

దుర్జయమ్ :- దుఃఖేన జేతుం శక్యః = దుర్జయః, తమ్ = దుర్జయమ్.
ధనుర్వల్లీమ్ :- ధనురేవ వల్లీ = ధనుర్వల్లీ, తామ్ = ధనుర్వల్లీమ్.
అవ్రణవంశజామ్ :- న వ్రణః యస్మిన్ సః = అవ్రణః, అవ్రణ
శ్చాసౌ వంశశ్చ = అవ్రణవంశః, అవ్రణవంశాత్ జాయత ఇతి =
అవ్రణవంశజా, తామ్ = అవ్రణవంశజామ్.

అధిగుణామ్ :- అధికృతః గుణః యస్యాం సా = అధిగుణా, తామ్ =
అధిగుణామ్.

గ్రీవాలంకృతిపట్టసూత్రలతయా :- గ్రీవాయాః అలంకృతిః = గ్రీవాలం
కృతిః, పట్టమయం చ తత్ సూత్రం చ = పట్టసూత్రమ్, పట్టసూత్ర
మేవ లతా = పట్టసూత్రలతా, గ్రీవాలంకృతిశ్చాసౌ పట్టసూత్రలతా చ =
గ్రీవాలంకృతిపట్టసూత్రలతా, తయా = గ్రీవాలంకృతిపట్టసూత్రలతయా.
కియల్లంబయా:- కియత్ యథా తథా లంబా = కియల్లంబా, తయా =
కియల్లంబయా.
కషరేఖయా:- కషస్య రేఖా = కషరేఖా, తయా = కషరేఖయా.

నివసత్సింధూరసౌందర్యయా:- సింధూరస్య సౌందర్యమ్ = సింధూర
సౌందర్యమ్, నివసత్ సింధూరసౌందర్యం యస్యాస్సా = నివసత్సింధూర
సౌందర్యా, తయా = నివసత్సింధూరసౌందర్యయా.

భావము :

మన్మథుడు తనపూవిల్లుచే జయింపసాధ్యముకాని యా గుణాని జయించు
టకు సర్వాంశములందు బుట్టిన (పురుగుగొట్టని వెదురునందు బుట్టిన) గుణవంతు
రాలైన (ఎక్కువెట్టబడిన యల్లెత్రాడుగల) అంకురదశలో వెదురుమొక్కల
లోని కంటుకొనెడు సిందూరపు సౌందర్యము గల్గి కాలాంతరమున సింధూరపు
వ్యాప్తిని పరిశీలించుటకు గావింపబడిన యొరిపిడిగీతగా నూహింపదగిన దై

మెడవెనుక ప్రేలాడు కంఠాలంకరణ మగు పట్టుదారపు కుచ్చులతో శోభించు నిన్నే, తీగెవిల్లుగా జేసికొని మిగుల హర్షించుచున్నాడు. వింటికి దగిన వెదురుకట్టను బరీక్షించుటకై బంగారు నొరసి పరీక్షించునట్లు దానిని గూడ నొరసి పరీక్షించి సిందూరము రాలినచో నది చక్కగా బండినట్లు నిర్ణయింతురు. అప్పుడు దానిని వింటికుపయోగింతురు.

శ్లో॥ త్వద్గుచ్ఛావళిమౌక్తికాని గుళికాస్తం రాజహంసం విభో
ర్వేధ్యం విద్ధి మనోభువఃస్వమపి తాం మంజుం ధనుర్మంజరీమ్।
యన్నీత్యాంకనివాసలాలితతమజ్యాభుజ్యమానం లస
న్నాభీమధ్యబిలా విలాసమఖిలం రోమాళిరాలంబతే॥ ౧౨౭

ప. వి. త్వద్గుచ్ఛావళిమౌక్తికాని। గుళికాఃl తం। రాజహంసమ్। విభోఃl వేధ్యం। విద్ధి। మనోభువఃl స్వమ్। అపి। తామ్। మంజుం। ధనుర్మంజరీమ్। యన్నిత్యాంకనివాసలాలితతమజ్యాభుజ్యమానం। లసన్నాభీమధ్యబిలా। విలాసమ్। అఖిలమ్। రోమాళిఃl ఆలంబతే।

టీక॥ విభోఃl = వ్యాపకుడగు. మనోభువఃl = మన్మథుడను (లక్ష్యవేద్ధుఃl = గుఱి గొట్టువానికి,) త్వద్గుచ్ఛావళిమౌక్తికానిఃl త్వత్ = నీయొక్క, గుచ్ఛావళి = ముత్యాలహారములలో నొకటి యగు హారమునొక్క, మౌక్తికాని -- ముత్యములు, గుళికాఃl = గుండ్రుగను. తం = ఆ, రాజహంసమ్ = రాజశ్రేష్ఠ డగునలుడనెడి కలహంసను, వేధ్యం = కొట్టదగిన గుఱిగను. స్వమపి = తనను, తామ్ = చెప్పబోవునట్టి. మంజుం = మనోహర మైన, ధనుర్మంజరీమ్ = ధనుర్లతగను, విద్ధి = తెలిసికొనుము, యన్నిత్యాంకనివాసలాలితతమజ్యాభుజ్యమానంఃl యత్ = ఏ ధనుర్లతయొక్క, నిత్య = నిరంతరము, అంక = ఒడియందు, నివాస = నివాసముచే, లాలితతమ -: మిగుల లాలింపబడిన. జ్యా = వింటినారిచే, భుజ్యమానం = అనుభవి పబడుచున్నటువంటి, అఖిలం = సమస్త మైన, విలాసం = శోభను— అనగా నల్లె త్రాటుపలె నుండుటను, లసన్నాభీమధ్యబిలాఃl లసత్ = ప్రకాశించుచున్న, నాభీ = పొక్కిలి యను, మధ్యబిలా = గుండ్లు బెట్టెడి గుంతగల్గిన, రోమాళిఃl = రోమపంక్తి. ఆలంబతే = పొందుచున్నది.

ఇచ్చట ముత్యములు మన్నగువానియందు గుళికాద్యవయవత్వము రూపింపఁబడుటవలన,అవయవి యగు కామునియందు వేధకత్వరూపణము గమ్య మగును. కాన నేఁ దేళవివర్తిసావయవరూపకము.

- సమాసములు :

త్వద్గుచ్ఛావళిమౌక్తికాని:- తవ గుచ్ఛావళిః = త్వద్గుచ్ఛావళిః, త్వద్గుచ్ఛావళేః మౌక్తికాని = త్వద్గుచ్ఛావళిమౌక్తికాని.

రాజహంసమ్:- రాజ్ఞాం హంసః = రాజహంసః, తమ్ = రాజహంసమ్.

హంసానాం రాజా = రాజహంసః తమ్ = రాజహంసమ్

వేధితుం యోగ్యః = వేధ్యః, తమ్ = వేధ్యమ్.

ధనుర్మంజరీమ్ = ధనురేవ మంజరీ = ధనుర్మంజరీ, తామ్ = ధనుర్మంజరీమ్.

యస్నిత్యాంకనివాసలాలితతమాభుజ్యమానమ్:- అంకే నివాసః = అంకనివాసః, నిత్యం అంకనివాసః = నిత్యాంకనివాసః, యస్యాః నిత్యాంకనివాసః = యస్నిత్యాంకనివాసః. అత్యంతం లాలితా = లాలితతమా, యస్నిత్యాంకనివాసేన లాలితతమా = యస్నిత్యాంకనివాసలాలితతమా, యస్నిత్యాంకనివాసలాలితతమా చ సా జ్యా చ = యస్నిత్యాంకనివాసలాలితతమజ్యా, యస్నిత్యాంకనివాసలాలితతమజ్యయా భుజ్యమానః = యస్నిత్యాంకనివాసలాలితతమజ్యాభుజ్యమానః, తమ్ = యస్నిత్యాంకనివాసలాలితతమజ్యాభుజ్యమానమ్.

లసన్నాభీమధ్యబిలా:- లసతీ చ సా నాభీ చ = లసన్నాభీ. మధ్యే బిలం = మధ్యబిలమ్, లసన్నాభ్యేవ మధ్యబిలం యస్యాస్సా = లసన్నాభీమధ్యబిలా.

రోమాళిః:- రోమామాళిః = రోమాళిః.

ణ

భావము:-

గుఱిఁగొట్టెడి మన్మథునకు నీ ముత్యాలసరమందలి ముత్యము లే గుండ్లనియు, రాజశ్రేష్ఠుఁడగు నలుడే గుఱి యైన రాజహంస యనియు. నీవు మన్మథుని ధనుర్లత యనియు నిరంతరము నీయొద్ద నివసించి లాలింపఁబడు చున్నదై, పొక్కిలి యనెడి గుండ్లు పెట్టెడి స్థానము గల్గిన నీ సొగసు వింటి

నారిగను దెలియుము. ఇట్లు మన్మథుఁడు నిన్నాయుదముగఁ జేసికొని నలునిఁ గొట్టును.

శ్లో॥ పుష్పేషుశ్చికురేషు తే శరచయం స్వం ఫాలమూలే ధనూ
రౌద్రే చక్షుషి యజ్జితస్తనుమనుభ్రాష్ట్రిం చ యశ్చిక్షిపే।
నిర్విద్యాశ్రయదాశ్రమం స వితనుస్త్వాం తజ్జయాయాధునా
పత్రాళిస్త్వదురోజశైలనిలయా తత్పర్ణశాలాయతే॥ ౧౨౮

ప. వి. పుష్పేషుః। చికురేషు। తే। శరచయం। స్వం। ఫాలమూలే। ధనుః। రౌద్రే। చక్షుషి। యజ్జితః। తనుమ్। అనుభ్రాష్టం। చ। యః। చిక్షిపే। నిర్విద్య। ఆశ్రయత్। ఆశ్రమం। సః। వితనుః। త్వాం। తజ్జయాయ। అధునా। పత్రాళిః। త్వదురోజశైలనిలయా। తత్పర్ణశాలాయతే।

టీ॥ యః = ఏ, పుష్పేషుః = పూవిలుతుఁడు, యజ్జితః; యత్ = ఏ నలునిచే, జితః = జయింప బడినవాఁడై, నిర్విద్య = ఈర్ష్యచే జీవిత విష్పలత్వబుద్ధినిఁబొంది, తే = నీయొక్క, చికురేషు = కురులయందు, స్వం = తనదైన, శరచయం = బాణసముహమైనపుష్పరాశిని, ఫాలమూలే = నొసటిమూలమునందు, ధనుః = చాపమును, రౌద్రే = రుద్రసంబంధము గల, చక్షుషి = నేత్రమను, అనుభ్రాష్ట్రిం = మంగలమందు, తనుం = శరీరమును, చిక్షిపే = పడవేసెనో, సః = ఆమన్మథుఁడు, వితనుః = శరీరము లేనివాఁడై, అధునా = ఇప్పుడు, తజ్జయాయ = ఆనలుపి జయించుటకొఱకు, త్వాం = నీవనెడి, ఆశ్రమం = ఆశ్రమమును, ఆశ్రయత్ = ఆశ్రయించెను. త్వదురోజశైలనిలయా; త్వత్ = నీయొక్క, ఉరోజ = స్తనము లనెడి, శైల = పర్వతములను, నిలయా = ఆశ్రయముగాఁ గల్గిన, పత్రాళిః = మకరికాదిపత్రసమూహము, (పర్ణసమూహము), తత్పర్ణశాలాయతే; తత్ = అతనికి, పర్ణశాలాయతే = పర్ణశాలవలె నాచరించుచున్నది.

ఇచ్చట నుపమానము లగు శరచాపాదు లుపాత్తము లై యుపమేయము లగు పుష్పభ్రూలతాదు లనుపాత్తము లై నిగీర్ణము లైనందు

వలన వానితో నభేదాధ్యవసాయము గావించి నందు వలన భేదమునం దభేదాతిశయోక్త్యలంకారము.

"తల్పర్ణశాలాయతే" యనునెడ నుపమాలంకారము. ఆయుపమా లంకారముచే, "త్వామాశ్రమమ్" అను రూపకాలంకార ముత్థాపితము.

"కామః...నిర్వేద్యాశ్రయదాశ్రమమ్మ" నునెడ గమ్యోత్ప్రేక్ష.

పైనఁజెప్పిన యలంకారములతో దీనికి సంకరము.

సమాసములు :-

పుష్పేషుః :- పుష్పాణి ఇషవః యస్య సః = పుష్పేషుః.

శరచయమ్ :- శరాణాం చయః = శరచయః, తమ్ = శరచయమ్.

ఫాలమూలే :- ఫాల్యా మూలమ్ = ఫాలమూలమ్, తస్మిన్ = ఫాల మూలే.

అనుభ్రాష్టమ్ :- భ్రాష్టేర్ = అనుభ్రాష్టర్‌మ్.

వితనుః :- విగతా తనుః యస్య సః = వితనుః,

తజ్జయాయ :- తస్య జయః = తజ్జయః, తస్మై = తజ్జయాయ.

పత్రాళిః :- పత్రాణామాళిః = పత్రాళిః.

త్వదురోజశైలనిలయా :- తవ ఉరోజౌ = త్వదురోజౌ, త్వదురోజావేవ శైలౌ = త్వదురోజశైలౌ, త్వదురోజశైలౌ నిలయౌ యస్యాః సా = త్వదురోజశైలనిలయా.

తత్పర్ణశాలాయతే :- తస్య పర్ణశాలా = తత్పర్ణశాలా, తత్పర్ణశాలా ఇవ ఆచరతి = తత్పర్ణశాలాయతే.

భావము :-

మన్మథుఁడు నలుఁచే నోడింపఁబడినవాఁడై యసూయచేఁ దనజీవితము వ్యర్థ మని భావించి విరక్తుఁడై తపముఁ గావించుట కాశ్రమమును బ్రవేశించెను. అతఁడు విరక్తుఁడు కాగనే నీకురులయందు తన బాణములైన పుష్పము లను నీ నొసటిమూలమందు తన ధనస్సును (కనుబొమలను) రుద్రునకు సంబంధించి మండుచున్న మంగళ మనెడి మూడవ కంటియందు తనశరీరమును బడద్రోసి తాను శరీరరహితుఁడై యానలుని జయించుటకొఱకై నీవనెడి యాశ్రమమును బ్రవేశించెను. ఆతనికి నీస్తనతటములపై వ్రాయబడిన మకరికాదివత్రములు పర్ణశాలలయి యుండినది.

శ్లో॥ ఇత్యాలపత్యథ పతత్రిణి తత్ర భైమీం
సఖ్యశ్చిరా త్తదనుసంధిపరాః పరీయుః ।
శర్మాఽస్తు తే విసృజ మామితి సోఽప్యుదీర్య
వేగాజ్జగామ నిషధాధిపరాజధానీమ్॥ ౧౨౯

ప. వి. ఇతి । ఆలపతి । అథ । పతత్రిణి । తత్ర । భైమీమ్ । సఖ్యః । చిరాత్ । తదనుసంధిపరాః । పరీయుః । శర్మ । అస్తు । తే । విసృజ । మామ్ । ఇతి । సః । అపి । ఉదీర్య । వేగాత్ । జగామ । నిషధాధిపరాజధానీమ్

టీక॥ తత్ర = ఆ, పతత్రిణి = హంస, భైమీం = దమయంతిని గూర్చి, ఇతి = ఇట్లు, ఆలపతి = పలుకుచుండగా, అథ = తర్వాత, చిరాత్ = చాలకాలమునుండి, తదనుసంధిపరాః: తత్ = ఆదమయంతిని, అనుసంధి = వెదకుటయందు, పరాః = ఆసక్తిగల్గిన, సఖ్యః = చెలికత్తెలు, పరీయుః = ఆమెను జుట్టిరి, సోఽపి = ఆ హంసయు, తే = నీకు, శర్మ = సుఖము, అస్తు = కలుగును గాత, మాం = నన్ను, విసృజ = విడువుము, ఇతి = అని, ఉదీర్య = చెప్పి, వేగాత్ = వేగముగా, నిషధాధిపరాజధానీమ్, నిషధాధిప = నిషధదేశపురాజైన నలునియొక్క, రాజధానీమ్ = ప్రధాననగరమును గూర్చి, జగామ = వెళ్లెను.

సమాసములు:

భైమీమ్ :- భీమస్య అపత్యం స్త్రీ = భైమీ, తామ్ = భైమీమ్.

తదనుసంధిపరాః :- తస్యాః అనుసంధిః = తదనుసంధిః, తదనుసంధౌ పరాః = తదనుసంధిపరాః.

నిషధాధిపరాజధానీమ్ :- నిషధానామధిపః = నిషధాధిపః, రాజానః ధీయంతే అస్యామితి = రాజధానీ, నిషధాధిపస్య రాజధానీ = నిషధాధిపరాజధానీ, తామ్ = నిషధాధిపరాజధానీమ్.

భావము:

ఈవిధముగా దమయంతితో హంస పలుకుచుండగా చాలకాలమునుండి దమయంతిని వెదకుచున్న చెలికత్తెలు చుట్టుకొనిరి. అప్పుడు హంస దమయంతిని గూర్చి నీకు శుభమగు గాత, నన్ను విడిచిపెట్టు మని పలికి వేగముగా నలుని రాజధానిని గూర్చి పయనము గావించెను.

శ్లో॥ చేతోజన్మశరప్రసూనమధుభిర్వ్యామిశ్రతామాశ్రయత్
ప్రేయోదూతపతంగపుంగవగవీహ్రేయంగవీనం రసాత్,
స్వాదం స్వాదమసీమ మృష్టసురభి ప్రాప్తోఽపి తృప్తిం న సా
తాపం ప్రాప నితాంతమంతరతులామానర్చ మూర్ఛామపి॥ ౧౩౦

ప ద వి. చేతోజన్మశరప్రసూనమధుభిః । వ్యామిశ్రతామ్ । ఆశ్రయత్ । ప్రేయోదూతపతంగపుంగవగవీహ్రేయంగవీనం । రసాత్ । స్వాదంస్వాదమ్ । అసీమ । మృష్టసురభి । ప్రాప్తా । అపి । తృప్తిం । న । సా । తాపం । ప్రాప । నితాంతమ్ । అంతః । అతులామ్ । ఆనర్చ । మూర్ఛామ్ । అపి ।

టీ॥ సా = ఆదమయంతి, చేతోజన్మశరప్రసూనమధుభిః; చేతోజన్మ = మన్మథునియొక్క, శర = బాణము లైన, ప్రసూన = పుష్పముల యొక్క, మధుభిః — రసములచేతను, తేనెలచేతను, అతులాం = సాటి లేని, వ్యామిశ్రతామ్ = మేళనమును, ఆశ్రయత్ = పొందిన (తేనెతో గలసిన) అసీమ = అపరిమిత మైన, మృష్టసురభిః; మృష్ట = పరిశుద్ధ మైన, (కపటములేని) సురభి = శ్రావ్య మైనదియు (పరిమళయుక్త మును) న గు, ప్రేయోదూతపతంగపుంగవగవీహ్రేయంగవీనమ్: ప్రేయః = ప్రియు డైన నలునియొక్క, దూత = సందేశహరుఁ డగు, పతంగపుంగవ = పక్షిశ్రేష్ఠముయొక్క, గవీ = మాట యను, హ్రేయం వీనమ్ = ముందుదినమునాటి యావుపాలవలన నుత్పన్న మగు నేతిని, రసాత్ = రాగమువలన, స్వాదంస్వాదమ్ = మాటిమాటికి రుచి జూచి, అంతఃతృప్తిం = లోన తనివిని, ప్రాప్తాఽపి = పొందియు, నితాంతం = మిక్కిలి, తాపమ్ = సంతాపమును, న ప్రాప = పొందలేదు, మూర్ఛామపి = మూర్ఛను గూడ, నానర్చ = పొందలేదు.

"గవీహ్రేయంగవీన" మ్మనునెడ హంసవచనములను నవ్య గోఘృతముతో నభిన్నముగ రూపించుటవలన ఏపకము.

మధుమిశ్రమైన ఘృతము విష మని శాస్త్రమున్నను నట్టి విషపానము గావించియు తాపమును మూర్ఛను బొందలేదని చెప్పుట వలన విరోధాలంకారము. ఈ విరోధాలంకారము పూర్వోక్తమగు రూపకముచే నుత్థాపితము. ఈ రెంటికిని సంకరము.

సమాసములు:-

చేతోజన్మశరప్రసూనమధుభిః:- చేతసి జన్మ యస్య సః = చేతోజన్మా. చేతోజన్మనః శరాః = చేతోజన్మశరాః, చేతోజన్మశరా ఏవ ప్రసూనాని = చేతోజన్మశరప్రసూనాని, చేతోజన్మశరప్రసూనానాం మధూని = చేతో జన్మశరప్రసూనమధూని, తైః = చేతోజన్మశరప్రసూనమధుభిః.

ప్రేయోదూతపతంగపుంగవగవీహ్రీయంగవీనమ్ :- ప్రేయసః దూతః = ప్రేయోదూతః, పుమాన్ గౌః = పుంగవః, పతంగేషు పుంగవః = పతంగపుంగవః, ప్రేయోదూతశ్చాసౌ పతంగపుంగవశ్చ = ప్రేయో దూతపతంగపుంగవః, ప్రేయోదూతపతంగపుంగవస్య గౌః = ప్రేయో దూతపతంగపుంగవగవీ, హ్యాః గోదోహోద్భవం ఘృతమ్ = హ్రీయగ వీనమ్, ప్రేయోదూతపతంగపుంగవగవ్యేవ హ్రీయంగవీనమ్ = ప్రేయోదూతపతంగపుంగవగవీహ్రీయంగవీనమ్, తత్ = ప్రేయోదూత పతంగపుంగవగవీహ్రీయంగవీనమ్

అసీమ :- అవిద్యమానా సీమా యస్య తత్ = అసీమ, తత్ = అసీమ.

మృష్టసురభి :- మృష్టం చ తత్ సురభి చ = మృష్టసురభి, తత్ = మృష్టసురభి.

అతులామ్ :- అవిద్యమానా తులా యస్యాస్తాం = అతులా, తామ్ = అతులామ్.

భావము :

ఆ దమయంతి మన్మథునిబాణము లగు పుష్పములనుండి స్రవించు మక రంద మను తేనెతో మిళిత మైనట్టి ప్రియు డగు నలుడు పంపిన హంసవచన మను నేతిని బానముచేసి లోన మిక్కిలి తృప్తిని బొందినది. కాని మధుమిశ్ర ఘృతము విషమైనను, నా విషమును బానము చేయుటవలన నెట్టి తాపమును మూర్ఛను బొందలేదు. తేనె నేతితో కలసినచో విష మగును. అట్టి విషమును బానముజేసియు దమయంతి తాపమూర్ఛల బొందకుండుట యాశ్చర్యకరము.

శ్లో॥ తస్యాస్తదా వ్యోమ్ని వియతి బంధుమనుప్రజంత్యా
స్తదాబాష్పవారి నచిరాదవధిర్బభూవ।
పార్శ్వేఽపి విప్రచకృషే తదనేన దృష్టే
రారాదపి వ్యవదధే న తు చిత్తవృత్తేః॥ ౧౩౧

వ. వి. తస్యాః । దృశః । వియతి । బంధుమ్ । అనువ్రజంత్యాః । తద్బాష్ప వారి । నచిరాత్ । అవధిః । బభూవ, పార్శ్వే । అపి । విప్రచకృషే । తత్ । అనేన । దృష్టేః । ఆరాత్ । అపి । వ్యవదధే । న । తు । చిత్త వృత్తేః ।

టీక॥ వియతి = ఆకాశమందు, బంధుం = బంధువును, అనువ్రజంత్యాః = వెంబడించుచున్న, తస్యాః = ఆ దమయంతియొక్క, దృశః = దృష్టికి, తద్బాష్పవారి; తత్ = ఆ దమయంతియొక్క. బాష్పవారి = కన్నీరు (బంధువియోగజన్య మైనది), నచిరాత్ = కొంతకాలము, అవధిః = ఎల్లగా, బభూవ = అయెను. తత్ = అట్లు కన్నీరు వచ్చుట వలన, అనేన = ఈ హంసచే, పార్శ్వేఽపి = ప్రక్కయందును (సమీపమందును, విప్రచకృషే = దూరమున నుండినట్లాయెను. చిత్తవృత్తేస్తు = మనోవృత్తికి, ఆరాదపి = దూరస్థితియందును, న వ్యవదధే = దూరస్థితి లేకయుండెను.

ఇచ్చట సమీపస్థ మైన హంస కన్నీటివలన దూరస్థముగను దూరస్థ మైనను చిత్తవృత్తికి సమీపస్థముగను చెప్పుటవలన విరోధాభాసాలంకారము.

సమాసములు :

తద్బాష్పవారి :- తస్యాః బాష్పవారి = తద్బాష్పవారి.
చిత్తవృత్తేః :- చిత్తస్య వృత్తిః = చిత్తవృత్తిః, తస్యాః = చిత్త వృత్తేః.

భావము :

ఆ హంస మింటి కెగయగనే దమయంతిదృష్టి బంధువును సాగనంపునపు డాప్తులు వెంటబోవువిధముగ నా హంసను వెంబడించి పోసాగినది. కాని బంధుజనవియోగముచే నేర్పడిన కన్నీరు వెంటవెళ్ళి వదలిపెట్టుస్థలమున కెల్లగా నుండినది. "ఓదకాంతాత్ ప్రియం పాంథమనువ్రజేత్త"ను శాస్త్రము ననుసరించి బంధుజనము ప్రయాణము జేయు నప్పుడు జలము కనబడునంత వరకు వెంటవెళ్ళుట సంప్రదాయము. ఆ హంసను వెంబడించి పోవు దృష్టికి కన్నీరే యవధి యైనది. కన్నీరు క్రమ్మగనే దృష్టి ముందు పోజాలదు. కావున

హంస సమీపమునం దున్నను కన్నీటివలన దూరస్థముగ గనఁబడుచుండినది. అయ్యది దూరస్థమైన పిదప మనోవృత్తికి మాత్రము సన్నిహితముగనే యుండెను. అనగా నాప్తమైన హంస తన్ను విడువగనే దమయంతికి దుఃఖము కలిగిన దని యాశయము.

శ్లో॥ అస్తిత్వం కార్యసిద్ధేః స్ఫుటమథ కథయన్ పక్షియోః కంపభేదై
రాఖ్యాతా వృత్తమేతన్నిషధనరపతౌ సర్వమేకః ప్రతస్థే।
కాంతారే నిర్గతాఽసి ప్రియసఖి పదవీ విస్మృతా కిన్ను ముగ్ధే
మారోదీరేహి యామేత్యుపహృతవచసో నిన్యురన్యాం వయస్యాః॥

ప. వి. అస్తిత్వం। కార్యసిద్ధేః। స్ఫుటమ్। అథ। కథయన్। పక్షియోః। కంప భేదైః। ఆఖ్యాతా। వృత్తమ్। ఏతత్। నిషధనరపతౌ। సర్వమ్। ఏకః। ప్రతస్థే। కాంతారే। నిర్గతా। అసి। ప్రియసఖి। పదవీ, విస్మృతా। కిం। ను। ముగ్ధే। మా। రోదీః। ఏహి। యామ। ఇతి। ఉపహృత వచసః। నిన్యుః। అన్యాం। వయస్యాః।

టీక॥ ఏకః = (హంస-దమయంతులలో) నొక్కఁడైన హంస. పక్షియోః = రెక్కలయొక్క, కంపభేదైః = కదలికలలోని విశేషములచే, కార్యసిదేః = కార్యసాఫల్యమునకు, అస్తిత్వం = స్థితిని, స్ఫుటం = స్పష్టముగా, కథయన్ = సూచించుచు, వృత్తం = జరిగిన, ఏతత్ = ఈ విషయమును, సర్వం = సమస్తమును, నిషధనరపతౌ = నలమహారాజు విషయమున, ఆఖ్యాతా = చెప్పఁగలదై, ప్రతస్థే = బయలుదేరినది; అన్యాం = వారిద్దరిలో మఱియొకతె యైన దమయంతిని, వయస్యాః = చెలికత్తెలు, హే ప్రియసఖి = ఓ ప్రియమైన చెలీ, ముగ్ధే = ముగుదా! (అమాయకురాలా!), కాంతారే = అడవియందు, నిర్గతా = వెడలినదానవు గ, అసి = అగుచున్నావు, పదవీ = త్రోవ, విస్మృతా కిన్ను = మఱువఁబడినదా యేమి? మా రోదీః = ఏడవకుము, ఏహి = రమ్ము, యామ = వెళ్ళుదము, ఇతి = అని, ఉపహృతవచసః; ఉపహృత = ఒసంగఁబడిన, వచసః = మాటలు గలవారై, నిన్యుః = కొనిపోయిరి.

సమాసములు :

అస్తిత్వమ్ :- అస్తే భావః = అస్తిత్వం, తత్ = అస్తిత్వమ్.

కార్యసిద్ధేః :- కార్యస్య సిద్ధిః = కార్యసిద్ధిః, తస్యాః = కార్యసిద్ధేః.

ప్రియసఖి :- ప్రియా చ సా సఖీ చ = ప్రియసఖీ, తస్యాః సంబుద్ధిః = హే ప్రియసఖి

ఉపహృతవచసః :- ఉపహృతాని వచాంసి యాభిస్తాః = ఉపహృత వచసః.

వయస్యాః :- వయసా తుల్యాః = వయస్యాః.

భావము :

ఈ విధముగ హంసచమయంతులు నొండొరుల వీడ్కొనిరి. వారిలో హంస తనపెక్కుల కదలికలతోడనే కార్యము సఫల మగు నని సూచించుచు దమయంతితో జరిగిన విషయము నంతయు నలమహారాజున కెరింగించుటకై బయలుదేరెను. పిదప దమయంతిని జెలులు సమీపించి "ఓ ప్రియసఖీ! అదవి నేల చొచ్చితివి. త్రోవను మఱచితివా! ఏడవకుము. రమ్ము-ఇంటికి వెళ్లుదమని యోదార్చుచు తమవెంట పిలుచుకొని వచ్చిరి.

శ్లో॥ సరసి నృపమపశ్యద్యత్ర తత్తీరభాజః
స్మరతరళమశోకానోకహాస్యోపమూలమ్ ।
కిసలయదళతల్పమ్లాపినం ప్రాప తం స
జ్వలదసమశరేషుస్పర్ధి పుష్పర్ధిమౌశేః॥ ౧౩౩

ప. వి. సరసి । నృపమ్ । అపశ్యత్ । యత్ర । తత్తీరభాజః । స్మరతరళమ్ । అశోకానోకహస్య । ఉపమూలమ్ । కిసలయదళతల్పమ్లాపినం । ప్రాప । తం । సః । జ్వలదసమశరేషుస్పర్ధిపుష్పర్ధిమౌశేః ।

టీక॥ సః = ఆ హంస, యత్ర = ఏ కొలనియందు, నృపమ్ = రాజును, అపశ్యత్ = చూచెనో, తత్తీరభాజః: తత్ = ఆ కొలనుయొక్క, తీర = గట్టును, భాజః = పొందిన, జ్వలదసమశరేషుస్పర్ధిపుష్పర్ధిమౌశేః; జ్వలత్ = మండుచున్న, అసమశర = మన్మథునియొ క్క, ఇషు = బాణ

ముఖతో, స్పర్శి = సమానము లగు, పుష్ప = పుష్పములయొక్క, ఋద్ధి = వృద్ధియే, మౌళేః = శిఖరముగా గల్గిన, అశోకానోకహస్య = అశోక వృక్షముయొక్క, ఉపమూలమ్ = మొదలునకు సమీపమున, స్మరతర ళమ్; స్మర = మన్మథునిచే, తరళం = చంచలమైన, కిసలయదళతల్ప మ్లాపినమ్; కిసలయదళ = చిగురుటాకులయొక్క, తల్ప = పడకను, మ్లాపినం = కదులునట్లు చేయుచున్న, తమ్ = ఆ, నృపం = నలమహా రాజును, ప్రాప = పొందినది.

సమాసములు:-

తత్తీరభాజః :- తస్య తీరమ్ = తత్తీరమ్, తత్తీరం భజతీతి = తత్తీర భాక్, తస్య = తత్తీరభాజః.

స్మరతరళమ్:- స్మరేణ తరళః = స్మరతరళః. తమ్ = స్మరతరళమ్.

అశోకానోకహస్య:- అశోక ఇతి అనోకహః = అశోకానోకహః తస్య = అశోకానోకహస్య.

ఉపమూలమ్:- మూలస్య సమీపే = ఉపమూలమ్.

కిసలయదళతల్పమ్లాపినమ్:- కిసలయాని చ తాని దళాని చ = కిసలయ దళాని, కిసలయదళాన్యేవ తల్పమ్ = కిసలయదళతల్పమ్, కిసలయదళ తల్పం మ్లాపయతీతి కిసలయదళతల్పమ్లాపీ, తమ్ = కిసలయదళ తల్పమ్లాపినమ్.

జ్వలదసమశరేషుస్పర్ధిపుష్పర్ధిమౌళేః:- అసమాః శరాః యస్య సః = అసమశరః, అసమశరస్య ఇషవః = అసమశరేషవః, జ్వలంతశ్చ తే అసమశరేషవశ్చ = జ్వలదసమశరేషవః, జ్వలదసమశరేషుభిః స్పర్ధినీ = జ్వలదసమశరేషుస్పర్ధినీ, పుష్పాణాం ఋద్ధిః = పుష్పర్ధిః, జ్వలదస మశరేషుస్పర్ధినీ చ సా పుష్పర్ధిశ్చ = జ్వలదసమశరేషుస్పర్ధిపుష్పర్ధిః, జ్వలదసమశరేషుస్పర్ధిపుష్పర్ధిః మౌళిః యస్య సః = జ్వలదసమశరేషు స్పర్ధిపుష్పర్ధిమౌళిః, తస్య = జ్వలదసమశరేషుస్పర్ధిపుష్పర్ధిమౌళేః.

భావము:

ఆ హింస యాకసమున బయనము గావించి తొలుత తాను నలమహా రాజును గాంచిన కొలనిగట్టున మొలచిన ద్రై మన్మథునియొక్క జ్వలించు

బాణములతో సమాన మగు షష్పసంపత్తి గల్గిన యశోకవృక్షముక్రింద చిగురు పాన్పుపై బరుండి దానిని దనవిరహతాపముచే, వాడునట్లు చేయుచు కామ చాంచల్యము నొందిన నలమహారాజును గాంచెను.

శ్లో॥ పరవతి దమయంతి త్వాం న కించిద్వదామి
ద్రుతముపనమ కిం మామాహ సా శంస హంస।
ఇతి వదతి నలేఽసౌ తచ్ఛశంసోపనమ్రమ్రః
ప్రియమను సుకృతాం చ స్వస్పృహాయా విలంబః॥ ౧౩౪

ప. వి పరవతి। దమయంతి। త్వాం। న। కిం। చిత్। వదామి। ద్రుతమ్। ఉపనమ। కిం। మామ్। ఆహ। సా। శంస। హంస। ఇతి। వదతి। నలే। అసౌ। తత్। శశంస। ఉపనమ్రమ్రః। ప్రియమ్। అను। సుకృతాం। చ। స్వస్పృహాయాః। విలంబః।

టీక॥ పరవతి = పరాధీన మగు, దమయంతి = ఓ దమయంతీ! త్వాం = నిన్ను గూర్చి, కించిత్ = కొంచెము గూడ, నవదామి = చెప్పను, (కించ = మఱియు) హేహంస = ఓ హంసా, ద్రుతం = శీఘ్రముగ, ఉపనమ = రమ్ము, సా = ఆ దమయంతి, మాం = నన్ను గూర్చి, కిమ్ = దేనిని, ఆహ = పలుకుచున్నది, శంస = చెప్పుము, ఇతి = ఇట్లు' నలే = నలమహారాజు, వదతి = చెప్పుచుండగా, అసౌ = ఈ హంస, ఉపనమ్రమ్రః = సమీపమును బొంది, తత్ = దాని నంతయు, శశంస = చెప్పెను, సుకృతామ్ = పుణ్యవంతులకు, ప్రియమను = ఇష్టమైన వస్తువును గురించి, స్వస్పృహాయాః = తమకోరికకే, విలంబః = ఆలస్యము.

"హంస నలునకు కార్యసిద్ధిని జెప్పెనను" విశేషార్థము "సాధువులు కోరుటలోనే యాలస్యము గాని, కోరినచో కార్యసిద్ధికి దడవు జరుగ"దను సామాన్యార్థముచే సమర్థింపబడుటవలన నర్థాంతరన్యాసాలంకారము.

సమాసములు:

పరవతి:— పరః అస్యాః అస్తీతి = పరవతీ, తస్యాస్సంబుద్ధిః = హే పరవతి!

భావము:—

"ఓ పరతంత్ర మయిన దమయంతీ! నిన్ను నేను వించించను. ఓ హంసా! శీఘ్రముగ దిగిరమ్ము. ఆ దమయంతి నన్ను గూర్చి నీతో నేమి చెప్పినది. దానిని జెప్పుము." అని నలుడు హంసను జూడకయే భ్రాంతితో హంసను సంబోధించి పలుకుచుండగా నట్టితరుణమున వాస్తవముగనే యీహంస యతని ముంగిట దిగి దమయంతీవృత్తాంతము నంతయును జెప్పెను. సాధువు లేవిషయమును గూడ సాధారణముగా గోరరు. వారు దేని నైనను గోరుట లోనే యాలస్యము. కాని వాము గోరినచో కార్యసిద్ధిలో నాలస్య మేర్పడదు.

శ్లో॥ కథితమపి నరేంద్రశ్శంసయామాస హంసం
కిమితి కిమితి పృచ్ఛన్ భాషితం స ప్రియాయాః।
అధిగతమతివేలానందమార్ద్వీకమత్తః
స్వయమపి శతకృత్వస్తత్తథాన్వాచచక్షే॥ ౧౩౫

ప. వి. కథితమ్ । అపి । నరేంద్రః । శంసయామాస । హంసం । కిమ్ । ఇతి । కిమ్ । ఇతి । పృచ్ఛన్ । భాషితం । సః । ప్రియాయాః । అధిగతమ్ । అతివేలానందమార్ద్వీకమత్తః । స్వయమ్ । అపి । శతకృత్వః । తత్ । తత్ । తథా । అన్వాచచక్షే ।

టీక॥ సః = ఆ, నరేంద్రః = నలమహారాజు. కథితమపి = తనకు హంసచే చెప్పబడినను. ప్రియాయాః = ప్రియురా లగు దమయంతియొక్క. భాషితం = మాటను, కిమితి, కిమితి = ఏమి యేమి యని, పృచ్ఛన్ = అడుగుచు. హంసం = హంసను, శంసయామాస = మరల మరల చెప్పించుచుండెను, (కించ = మఱియు), అతివేలానందమార్ద్వీకమత్తః: అతివేల = పారము లేని, ఆనంద = సంతోష మను, మార్ద్వీక = ద్రాక్షమద్యముచే. మత్తః = మదించినవాడై, అధిగతం = చక్కగా

గ్రహింప(బడిన, తత్ = ఆ హంస చెప్పిన విషయమును, స్వయమ పి = తానును, శతకృత్వః = పెక్కు-మాఱులు, తథా = ఆ హంస చెప్పిన విధముగనే, అన్వాచచక్షే = అనువదించుచుండెను.

సమాసములు :

నరేంద్రః :- నరాణామింద్రః = నరేంద్రః.

అతివేలానందమార్ద్వీకమత్తః :- వేలామతిక్రాంతః = అతివేలః, అతివేలశ్చాసౌ అనందశ్చ = అతివేలానందః, మృద్వీకాయాః వికారః = మార్ద్వీకమ్, అతివేలానంద ఏవ మార్ద్వీకమ్ = అతివేలానందమార్ద్వీకమ్, అతివేలానందమార్ద్వీకేన మత్తః = అతివేలానందమార్ద్వీకమత్తః.

భావము :

ఆ నలమహారాజు హంస తనకు(జెప్పిన ప్రియురాలివిషయమునే మాటి మాటికి నడుగుచు నా హంసచే మఱి మఱి చెప్పించుచుండెను. మరియు నపాన మగు నానంద మను ద్రాక్షపండ్లమద్యముచే మదము(జెందిన వాడై హంస చెప్పుటవలన తాను చక్కగా గ్రహించిన దమయంతీవృత్తాంతమును దాను గూడ పెక్కు-మాఱు హంస చెప్పిన విధముగనే పలుకుచుండెను.

శ్లో॥ శ్రీహర్షం కవిరాజరాజిమకుటాలంకారహీరస్సుతం
శ్రీహీరస్సుషువే జితేంద్రియచయం మామల్లదేవీ చ యమ్
తార్తీయాకతయా మితోఽయమగమత్తస్య ప్రబంధే మహా
కావ్యే చారుణి నైషధీయచరితే సర్గో నిసర్గోజ్వలః॥ ౧౩౬

ప. వి. శ్రీహర్షం । కవిరాజరాజిమకుటాలంకారహీరః । సుతం । శ్రీహీరః । సుషువే । జితేంద్రియచయం । మామల్ల దేవీ । చ । యమ్ । తార్తీయాకతయా । మితః । అయమ్ । అగమత్ । తస్య । ప్రబంధే । మహాకావ్యే । చారుణి । నైషధీయచరితే । సర్గః । నిసర్గోజ్వలః ।

టీక॥ కవిరాజరాజిమకుటాలంకారహీరః; కవిరాజ = కవిశ్రేష్ఠు. రాజి = పరంపరయొక్క, మకుట = మకుటములకు, అలంకార = భూషణమైన,

హీరః = వజ్రమణి యగు, శ్రీహీరః = శ్రీహీరుఁడను విద్వాంసుఁడు, జితేంద్రియచయం; జిత = జయింపఁబడిన, ఇంద్రియ = చక్షురాదీంద్రియములయొక్క, చయం = సమూహము గల్గిన, శ్రీహర్షమ్ = శ్రీహర్షుఁడను నామము గల్గిన, యం = ఏ, సుతం = కుమారుని, సుషువే = పుట్టించెనో, మామల్ల దేవీ చ = మామల్ల దేవి యనుతల్లియు, యం = ఏ, సుతం = కుమారుని, సుషువే = కనెనో, తస్య = అతని యొక్క, ప్రబంధే = ప్రకృష్టబంధము గల్గిన, చారుణి = చమత్కృతి సముల్లసిత మైన, నైషధీయచరితే: నైషధీయ = నలునకు సంబంధించిన, చరితే = చరిత్రయైన, అనగా నైషధీయమను నామము గల, మహాకావ్యే = మహాకావ్యమందు, తార్తీయీకతయా = మూడవదిగ, మితః = లెక్కింపఁబడిన, నిసర్గోజ్జ్వలః; నిసర్గ = స్వభావముచే, ఉజ్జ్వలః = ప్రకాశమాన మగు, సర్గః = సర్గ, అగమత్ = సమాప్తిని బొందినది.

సమాసములు :

కవిరాజరాజిమకుటాలంకారహీరః :- కవీనాం రాజానః = కవిరాజాః, కవిరాజానాం రాజిః = కవిరాజరాజిః, కవిరాజరాజేః మకుటాని = కవిరాజరాజిమకుటాని. కవిరాజరాజిమకుటానామలంకారః = కవిరాజరాజిమకుటాలంకారః. కవిరాజరాజిమకుటాలంకారశ్చాసౌ హీరశ్చ = కవిరాజరాజిమకుటాలంకారహీరః.

జితేంద్రియచయమ్ - ఇంద్రియాణాం చయః = ఇంద్రియచయః, జితః ఇంద్రియచయః యేన సః = జితేంద్రియచయః, తమ్ = జితేంద్రియచయమ్.

తార్తీయీకతయా :- తృతీయ ఏవ తార్తీయీకః, తార్తీయీకస్య భావః = తార్తీయీకతా, తయా = తార్తీయీకతయా.

నైషధీయచరితే :- నిషధానాం రాజా = నైషధః, నైషధస్య ఇదమ్ = నైషధీయమ్. నైషధీయం చ తత్ చరితం చ = నైషధీయచరితమ్, తస్మిన్ = నైషధీయచరితే

నిసర్గోజ్వలః :- నిసర్గేణ ఉజ్వలః = నిసర్గోజ్వలః.

భావము :

కవిరాజులశ్రేణికి మౌళిభూషణ మగు వజ్రమణి యైన శ్రీహీరు డను విద్వాంసుడును, మామల్ల దేవియు నింద్రియనిగ్రహము గావించిన శీలవంతు డైన శ్రీహర్ష డను పుత్రు డనిరి. అతని ప్రబంధ మగు మహాకావ్యమైన నైషధీయ చరితమునందు మూడవదిగ లెక్కింపఁబడిన స్వభావసుందర మగు సర్గ సమాప్తి నొందినది.

ఇట్లు

శ్రీ మదాపస్తంబసూత్రాఽఽత్రేయగోత్ర

శ్రీ మదుడాలి నృసింహాశాస్త్రి

తనూజ

శ్రీ విక్రమసింహపురీవేదసంస్కృతకలాశాలాప్రధానోపాధ్యాయ

సుబ్బరామశాస్త్రి విరచిత

నైషధీయచరితాంధ్రవ్యాఖ్యానమున

తృతీయసర్గ సమాప్తము

500

561

302



Check List

Book Number	SYMROIC112	Date	19/08/92
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	CI, 500, 501		
Missing Pages	NO		
Prepared By	Sandhya	Cutting By	Sandhya
Scanned By	Sruthi	Pages	509